
జ్ఞాన యోగం

# విజ్ఞాన వీచికలు – ఆధ్యాత్మిక తరంగాలు



**ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్**

**www.freegurukul.org**


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

**Free Gurukul**

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని మోహన్ పబ్లికేషన్స్ వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్: www.mohanpublications.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో మోహన్ పబ్లికేషన్స్ వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/Whatsapp: 9042020123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్:

http://www.mohanpublications.com/



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

సహస్రాధిక ఉచిత తెలుగు
ఇ - గ్రంథములకు
వీక్షించండి...

WWW. MOHAN
PUBLICATIONS.COM

==========================

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,
మంత్రశాస్త్రాది గ్రంథములకు

**మోహన్ పబ్లికేషన్స్,**

కోటగుమ్మం,
అజంతాహోటల్ ఎదుట,
రాజమండ్రి - 533 101.
తూర్పుగోదావరిజిల్లా
ఆంధ్రప్రదేశ్ - ఇండియా.

# విజ్ఞాన వీచికలు - ఆధ్యాత్మిక తరంగాలు

రచన :

**స్వామి మధుసూదన సరస్వతి**

ప్రకాశకులు :

**మోహన్ పబ్లికేషన్స్**

అజంతా హోటల్ ఎదురుగా, కోటగుమ్మం, రాజమండ్రి

కాపీరైట్ **2005** వెల : రూ॥ **200-00**

# విజ్ఞాన వీచికలు - ఆధ్యాత్మిక తరంగాలు
**(VIGNANA VEECHIKALU - ADHYATMIKA TARANGALU)**

ప్రథమ ముద్రణ (First Edition)

© **ప్రకాశకులు**

*సంపాదన - శుద్ధప్రతి :*
**గోళ్ళమూడి దుర్గాప్రసాద్**
*చేబ్రోలు (గుంటూరు జిల్లా)*

*ఈ గ్రంథంలోని భావాలన్నీ రచయితవి. వీటికి మా బాధ్యత లేదు* - **పబ్లిషర్స్**

*ఇందులోని భావాలను నేను ఏ వ్యక్తిని, కులాన్ని, మతాన్ని, ప్రత్యేక సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని రాసినవి కావు. ఈ దేశ పౌరుడిగా ఎప్పుడు ఏ భావాలు నా మదిలో కలిగితే వాటిని భారత లేదా ప్రపంచ సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని భావప్రాకట్య హక్కుతో వెలువరించాను. ఈ భావాలు ఎవరినైనా బాధించినట్లయితే నేను సదా క్షంతవ్యుడిని.* - ***రచయిత***

*ప్రకాశకులు :*
**మోహన్ పబ్లికేషన్స్, రాజమండ్రి**

**"విజ్ఞాన వీచికలు - ఆధ్యాత్మిక తరంగాలు"** అనే పేరుతో నా ద్వారా ప్రకృతి పలికించిన ఈ కృతిని శ్రీ మహా కామేశ్వరీ పీఠాధిపతులు, శ్రీ శ్రీయానందనాథ నామాంకితులు, నాడీజ్యోతిష-ఆగమ-వాస్తు-యంత్ర-తంత్ర-శ్రీ విద్యాశిరోమణులు, పాదుకాంతదీక్షితులు, ప్రచండ ఆధ్యాత్మికాదిత్యులు, సాక్షాత్ మహాకామేశ్వర, మహాకామేశ్వరీ స్వరూపులు **శ్రీ యద్దనపూడి అయ్యన్నపంతులు** (విశాఖపట్టణం) వ్యవహార నామాంకితులు అయిన ఆదిదంపతులకు అంకితమిస్తున్నాను.

4-3-2005 **స్వామి మధుసూదన సరస్వతి**

శుక్రవారం హనుమకొండ

# విషయసూచిక

1. మౌనం
2. ధ్యానదర్శనం
3. ప్రార్థన
4. స్వధర్మం - పరధర్మం
5. హాస్పిటల్
6. వృద్ధాప్యం
7. అన్వేషణ
8. ఘోర సందేహవాది - ధ్యానం
9. శ్రద్ధ - సందేహం
10. శ్రద్ధా
11. సురభి - సుమనం
12. ఇలా కూడా అవుతుంది
13. మనిషి చుట్టూ ఉండే కాంతిపుంజం
14. మృత్యుకళ
15. సంసారం - దర్పణం
16. జీవనయాత్ర
17. వివేకమే రక్ష
18. జెన్ తత్త్వకథలు
19. వాసన - పరమాత్మ
20. ధర్మసత్రం
21. భక్తిసాధన
22. భక్తి - జ్ఞానం
23. భక్త-భక్తి-భగవానుడు
24. ఇంట్లో లేడా దేవుడు
25. దేవుడూ! నువ్వెవరు?
26. దేవుణ్ణి చూపిస్తారా?
27. మతాలు - దేవుడు
28. విజ్ఞానము - ఛాందసము
29. విద్యార్థి - శిష్యుడు
30. కర్మ - స్వభావం
31. అనంతానందం
32. చంపలేకపోయాడు

WWW.MOHANPUBLICATIONS.COM

33. ధన్యవాదమా! ఎందుకు?
34. పరిణామ సిద్ధాంతం
35. అస్థిత్వం - ఉపయోగం
36. భూతాల నిలయం
37. సూర్యుడు
38. సైన్సు - మతము
39. బొట్టెందుకు పెట్టుకోవాలి?
40. స్నేహం - ప్రేమ - శ్రద్ధ
41. పూజ - జపం - ధ్యానం
42. ధ్యానమహిమ
43. ఎవరికి లభిస్తాడు పరమాత్మ?
44. శివ రుద్ర స్వరూపాలు
45. అజాగరూకత
46. ఏప్రెల్ ఫూల్
47. డబ్బు
48. స్మరణ
49. విశ్వం
50. లోకోద్ధరణ
51. గురుత్వం
52. అమానిత్వం
53. సుఖాశ
54. లోలోపల
55. ప్రేయసీ ప్రలాపం
56. పండుగలు
57. శివరాత్రి
58. వేదవాణి
59. నవమి
60. మృత్యువు
61. వినయం
62. సాధన
63. పనికిరానివాడు ఎవడూ లేడు
64. గుణదోషాలు
65. శాంతి
66. దానం

WWW.MOHANPUBLICATIONS.COM

67. సనాతన సత్యం నూతన శబ్దాలలో
68. సూర సౌరభం
69. భగవద్గీత
70. ఆదిదంపతుల సరస సంభాషణ
71. లక్ష్మీపార్వతుల సరస సంభాషణ
72. నీ పాదార్చకుల తోడి నెయ్యము
73. జిల్లెలమూడి అమ్మ మాటలు
74. వాగ్ వైఖరి
75. మీరూ మీరా కాగలరా?
76. గాజుకండ్లు
77. మానవజన్మ ప్రాశస్త్యం
78. వింత వృక్షాల విచిత్రవనం
79. వేదాలలో పశుహింస ఉన్నదా?
80. సంస్కృతి - సభ్యత
81. నాలుగు తలల బ్రహ్మ
82. జీవితం
83. అద్దం
84. ముక్తి క్రమికమా? ఆకస్మికమా?
85. సమయం
86. ఆశ్చర్యం
87. కైవల్యం
88. కాలరూప లక్ష్మణుడు
89. మనసు మర్మం
90. స్వగురుం ప్రణమ్య
91. ఖాళీపడవ
92. రతి ఎరిగిన రాయంచ
93. మృత్యుదేవత
94. భిన్నత్వంలో ఏకత్వం
95. మాయ
96. త్యాగేనైకే అమృతత్వమానశుః
97. భారత సావిత్రీ స్తోత్రం
98. తత్త్వం - సత్యం
99. రబియా
100. వర్ధంతి
101. సృష్టి - నాటకం

WWW.MOHANPUBLICATIONS.COM

# మీరు చదువుతారా ఈ పుస్తకం?

అయితే ముందు ఈ విషయం వినండి. "ఇందులో నేను రాసినవన్నీ పచ్చి అబద్ధాలు". ఇంతవరకు ఎవరూ సత్యాన్ని శబ్దాల ద్వారా తెలుసుకోలేదు. ఎవరు తెలుసుకున్నా సత్యాన్ని, జీవితంలో జీవించే సాక్షాత్కరించుకున్నారు. ఎవరైతే తెలుసుకుని ఆ సత్యాన్ని ఇతరులకు తెలియజేద్దామని ప్రయత్నించారో వారందరికీ అర్థమైన విషయం ఒకటే; అదే - "ఏది చెప్పినా, ఏది రాసినా అదంతా పచ్చి అబద్ధం, సత్యమెప్పటికీ శబ్దరూపాన్ని సంతరించుకోలేదు". ఏదైతే శబ్దాకారాన్ని సంతరించుకుంటుందో అది తన నిరాకార సత్తాను అనివార్యంగా పోగొట్టుకుంటుంది.

ఎవరైనా ఆకాశాన్ని చిత్రిద్దామని ప్రయత్నిస్తే, అందులో తయారయ్యేది ఆకాశం ఎంతమాత్రం కాదు. అన్నింటికీ నివాసమైంది ఆకాశం. కానీ చిత్రంలో ఏమీ పట్టవు. పైగా చిత్రమే ఆకాశంలో ఉంది. ఈ చిత్రంలో ఉన్న ఆకాశం లాంటిదే శబ్దాలలో వెలువరించే సత్యం కూడా.

"THE TAO THAT CAN BE TRODEN IS NOT THE ENDURING AND UNCHANGING TAO". విచారించగల మార్గమేదీ అవికార పథం కాదు. అందుకే చైనా తత్త్వశాస్త్రాన్ని 'తావో' అంటారు. అంటే "The pathless path" మార్గం కాని మార్గం అని అర్థం. విచారించగల (నడవగల) మార్గమేదైతే ఉందో, అందులో ఏనాటికీ గమ్యం చేరలేము. ఎందుకంటే ఇంకెవరి వద్దకన్నా వెళ్ళాలంటే నడవాలి కాని, స్వయంగా తమవద్దకు వెళ్ళడానికి, నడవవలసిన పనిలేదు. కనుక స్వాత్మప్రాప్తి కొరకు వివరించబడ్డ మార్గాలన్నీ పచ్చి అబద్ధాలు.

తనను తాను వెతకదలచినవాడు అన్ని మార్గాలు విడిచిపెట్టాలి. తనవరకు ఏ మార్గము వెళ్ళదు. అసలు నిజానికి తనను చేరడానికి మార్గం అవసరం లేదు. అన్నిట నడవడం మాని నిలిచినవాడికి వాడి ఆత్మ లభిస్తుంది.

కాలాబద్ధ పరివర్తనశీల వస్తుసముదాయాస్థితమైనదే బోధ. కాలాతీత అవికార సత్యానికి సంబంధించిన బోధ ఏదీ లేదు. ఇది మీకు అర్థం కాలేదని నాకు తెలుసు. ఇప్పుడు అర్థమయ్యేలా చెబుతాను వినండి .... ఒంట్లో నలతగా ఉండి మధ్యాహ్నమే మీరు ఇంటికి వచ్చి భోజనం చేసి పడుకొని నిద్రపోదామని ప్రయత్నిస్తున్నారు. భోజనానికి వచ్చిన పిల్లవాడు స్కూలు వెళ్లిపోయాడు. తన భోజనం ముగించిన మీ భార్య, లోపల గిన్నెలు కడుగుతూ ఉంటే మీకు ఆ శబ్దం వినిపిస్తోంది. మెల్లగా నిద్రలోకి జారుకున్నారు. ఏ స్థితిలో మీరు ఈ ప్రపంచాన్ని విడిచి నిద్రలోకి వెళ్లారో, మళ్లీ నిద్రలేచేసరికి అవన్నీ అలాగే ఉంటే, ఒక 4-5

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


నిముషాలకన్నా ఎక్కువసేపు నిద్రపోలేదని గ్రహించగలరు. అలా కాకుండా స్కూలుకు వెళ్లిన పిల్లవాడు ఇంట్లో కనిపించి, మీ భార్య బైట ఎవరితోనో మాట్లాడుతూ ఉండటం మీకు వినిపిస్తే, దానినిబట్టి మీరు చాలాసేపు నిదురించారని గ్రహించగలరు. ఈ విధంగా జరిగిన మార్పులను, అంతకుముందు ఉన్న వస్తువుల స్థితితో పోల్చుకోవడం వల్ల మీకు వాటి బోధ (జ్ఞానం) కలిగింది. కానీ కాలాతీతమైన మార్పు లేని స్థితిని దేనితో పోల్చుకోగలరు? మరి దాని బోధ ఎలా సాధ్యమౌతుంది? అది అనుభవానికి వచ్చినా (స్వరూపంగా) దానిని మాటలలో పెట్టడం అసంభవమౌతుంది. ఈ అసంభవమైన విషయాన్ని వివరించడానికి తత్త్వశాస్త్రంలో వేల గ్రంథాలు ఉన్నాయి. అంటే అవన్నీ అబద్ధాలేనన్నమాట.

శబ్దాలకు, మాటలకు అందేది కాదు సత్యం. కాకపోతే ఆ సత్యాన్ని శబ్దాల ద్వారా చూపించడానికి మాత్రం ప్రయత్నించవచ్చు. ఆ ప్రయత్నమే నేను కూడా చేశాను. నాకు ఏమీ తోచక ఈ గ్రంథం రాశాను. ఇది ఏ రకంగానన్నా మీకు ఉపయోగపడితే సంతోషమే. ఉపయోగపడకపోయినా నేను చేయగలిగింది ఏమీ లేదు.

మానవుడు నిరంతరం ఏవో నూతనానుభవాలు అన్వేషిస్తూనే ఉంటాడు. సాటివారి సహకారంతో తన శక్తిసామర్థ్యాలు వినియోగించి తన అన్వేషణ సఫలం చేసుకోవడవానికి ప్రయత్నిస్తూనే ఉంటాడు. మానవుడిలో ఉన్న ఈ ప్రవృత్తిని ఆధారంగా చేసుకునే సమాజ స్వరూపం పరిణతి చెందుతోంది.

నా భావాలు ప్రస్తుత సాంఘిక ఆచారాలకు వ్యతిరేకం కాదు. కానీ అలా అని వాటిని అనుసరించేవి అంతకన్నా కావు. స్వంతబుద్ధి ఉంది కనుక ఉపయోగించాను. ఏదో నాటికి సమాజ స్వరూపం వీటికి అనుగుణంగా మారకపోదు. అంతవరకు ఆయా ఆచారాలు పాటించే ప్రజలకు నా భావాలు బాధను కలిగిస్తే క్షంతవ్యుణ్ణి.

రవీంద్రనాథ్ టాగూర్ జీవితంలో ఒక వింత సంఘటన జరిగింది. ఆయన మొదట బెంగాలీ భాషలో గీతాంజలి రచించాడు. తరువాత దానిని స్వయంగా ఆయనే ఇంగ్లీషులోకి అనువదించాడు. ఆంగ్లం తన మాతృభాష కాదు గనక, తాను బెంగాలీ భాషలో చెప్పిన విషయం ఆంగ్లంలో సరిగ్గా వ్యక్తీకరించగలిగానా లేదా అని అనుమానం వచ్చి పి.ఎఫ్. ఆండ్రూస్‌కు గీతాంజలి ఆంగ్ల అనువాదం చూపాడట. ఆయన క్షుణ్ణంగా చదివి అంతా బాగుంది గానీ నాలుగు స్థలాలలో భాషలో తప్పులున్నాయి దిద్దుకోమన్నాడట. ఆంగ్లభాషా విద్వాంసుడైన ఆండ్రూస్ మాటను శిరసావహించి ఆయన సూచించిన చోట దిద్దుకున్నాడు.

ఆ తరువాత యూరప్‌లో ఆయన ఒక చిన్న కవి సమ్మేళనంలో మొదటి సారిగా ఆంగ్ల గీతాంజలిని వినిపించాడు. అక్కడ కవులంతా అవాక్కయిపోయారు. 'మీట్స్' అనే ఒక యువకవి లేచి నిలబడి "అద్భుతం, పరమాద్భుతం ; మీ కవిత నోబెల్ ప్రైజ్‌కు యోగ్యమైంది. తప్పక ఏదో రోజు అది నోబెల్ ప్రైజ్‌ను పొంది తీరుతుంది" అన్నాడు. (ఆయన భవిష్యవాణి అక్షరాలా నిజమైంది). ఆ తరువాత ఆయనన్నాడు - "ఈ యుగంలో ఇంతకన్నా ఇక గొప్ప కవిత ఉండబోదు. కానీ నాలుగు స్థలాల్లో తప్పు ఉంది, అవి దిద్దితే బాగుంటుంది". మీట్స్ చూపిన ఆ నాలుగు స్థలాలు చూసి రవీంద్ర ఆశ్చర్యపోయాడు. ఆ నాలుగు పదాలు తనవి కావు, అవి ఆండ్రూస్ దిద్దినవి. ఈ విషయం తెలుసుకుని 'మీట్స్' మీరు మొదట రాసిన పదాలు భాషాదృష్టిలో తప్పయినా, కావ్యదృష్టిలో అవి సరియైనవి, అవే తిరిగి రాయమన్నాడట.

అన్యరచయితలు రాసినట్లుగా, తప్పులుంటే పెద్దలు తెలియజేయండి, రెండవ ముద్రణలో సరిదిద్దుకుంటానని నేనను. ఇంకొక క్షణంలో ఏం జరుగుతుందో తెలియని అజ్ఞానిని నేను, రేపు తప్పులు దిద్దుకుంటానని ఎలా చెప్పగలను? పైగా వంద పదాలలో ఒకటి రెండు తప్పులుంటే దిద్దుకోవచ్చు. కానీ నా భాషలో ఒక్కటైనా ఒప్పు వుంటుందని నేననుకోను. కనుక సరిదిద్దదలచితే ఏ మహాత్ముడన్నా మళ్లీ ఈ వ్యాసాలు తిరిగి రాయాలి. ఇందులోని భావాలు మాత్రం 'వ్యాసోచ్ఛిష్టం' - ఎందరో మహాత్ములు విడిచిన ఎంగిలి మాత్రమే. కనుక ప్రసాదంగా స్వీకరిస్తారో లేక తుచ్ఛమని విడుస్తారో మీ ఇష్టం.

చేబ్రోలు
18-5-2003

**స్వామి మధుసూదన సరస్వతి**

WWW.MOHANPUBLICATIONS.COM

# 1. మౌనం

కళ (Art) ను సృజించే (create) వారి కన్నా అనుభవించేవారే అదృష్టవంతులు. తన అనుభవాన్ని ప్రకటించ (express) వలసిన అవసరం లేకుండా అరిగించుకోగలిగిన వాడు సాగరంలాగా గంభీరుడు.

ఆధ్యాత్మికంగా చూస్తే హిమాలయాలలాగా ఉన్నతంగా ఎదిగిన కళా ప్రకటన కూడా కడుపులో ఇముడ్చుకోలేక బైటకు పంపే త్రేన్పే. (Even the highest art is a paramental belching) అంటే స్థూల ప్రపంచంలో ప్రకటించేది ఎంత ఉన్నతమైనదీ, గొప్పదీ అయినా, అది హృదయంలోనో బుద్ధిలోనే వాయుశూలగా మారి తప్పని పరిస్థితిలో ప్రకటితమైనదే నన్నమాట.

అంటే మాట్లాడేవారంతా అస్వస్థులు, మౌనంగా ఉంటేవారంతా స్వస్థులు అని కాదు నా ఉద్దేశ్యం. రెండు కారణాలవల్ల మనస్సు శూన్యమౌతుంది. "తయోపక్షయాచ్చ" - పూర్ణానుభూతిని శాండిల్యమహర్షి భక్తి అంటాడు. అది ఉదయిస్తే జ్ఞానం క్షీణమౌతుందంటాడాయన. కనుక బ్రహ్మవిత్ జ్ఞాని కాదు, అజ్ఞాని అన్నమాట. కానీ అందులో పూర్ణత్వం ఉంది. ఇక రెండవవారు మాట్లాడటానికి ఏమీ లేకపోవడంవల్ల కూడా మాట్లాడరు.

నిజానికి నీలో ఉన్నదంతా నువ్వు ప్రకటిద్దామన్నా ప్రకటించలేవు. మరి అటువంటప్పుడు ఎందుకు ఈ శ్రమ? సోక్రటీస్ అనేవాడు - నేను యవ్వనంలో ఉన్నప్పుడు "నేనన్నీ ఎరుగుదును" అనుకునేవాడిని. ప్రౌఢత్వం సంతరించుకున్నాక "కొంచెమే ఎరుగుదును" అనే సంగతి గ్రహించగలిగాను. ఇప్పుడు వృద్ధాప్యంలో "నేనేమీ ఎరుగను" అనే సంగతి స్పష్టంగా అర్థమైంది.

ఆయన ఈ మాట అన్నరోజే "డెల్ఫీ" దేవత ఆలయంలో "సోక్రటీస్ మహాజ్ఞాని" అనే మాటలు వినిపించాయట. ఈ మాట సోక్రటీస్‌తో అంటే ఆయన నవ్వుతూ నేను "మహాజ్ఞానిని అనుకునే రోజులలో డెల్ఫీ దేవత మాట్లాడుతుందేమో నని చూశాను, అప్పుడు మాట్లాడలేదు. కానీ ఇప్పుడు నేను పరమ అజ్ఞానిని అని తెలుసుకున్నాక నాకు ఆవిడ సర్టిఫికెట్ ఎందుకు? అన్నాడట. వారు డెల్ఫీ దేవత గుడిలో ఈ మాట చెప్పగానే మళ్ళీ ఇలా మాటలు వినిపించాయి. "తాను పరమ అజ్ఞానిని అని తెలుసుకోవడమే జ్ఞానం, అందుకే ఆయనను జ్ఞాని అన్నాను".

ఒకవేళ నిజంగా నీకేదైనా తెలిసినా, అది చెబితే అర్థం చేసుకునేదెవరు? ఒక మహాత్ముడంటాడు - "నన్ను అర్థం చేసుకోగలవారితోనే నేను మాట్లాడతాను" (I speak to them those who understand me). కానీ నిన్ను అర్థం చేసుకునేవారు నీకు దొరకొద్దా! వారికోసం ఎక్కడని వెతుకుతావు. అందుకే ఉపనిషత్తు "భవతే

నాతివాది'' సత్యాన్ని ఎరిగినవాడు మౌని అవుతాడు అంటుంది. అసలు ఘర్షణ లేనిది మౌనంలోనే. మౌనమే పరమాంగీకారం. చిత్రకారుడి చిత్రం లాంటి ఈ ప్రపంచాన్ని అంగీకరిచనిది, నీవు చిత్రకారుడి లాంటి పరమాత్మనెలా స్వీకరించగలవు? అందుకే మౌనం.

WWW.MOHANPUBLICATIONS.COM

## ౨. ధ్యాన దర్శనం

కొందరు మాకు ఫలానా మహాత్ముడు కలలో (లేదా ధ్యానంలో) దర్శన మిచ్చాడు ; మేము ఎంతో ప్రాముఖ్యం కలవారం అందువల్లే ఆయన మమ్మల్ని ఎంచుకున్నాడు అంటూ ఉండటం మనం వింటాము. కొందరేమో ఇది విని, ఎన్నో ఏండ్లుగా మేము ధ్యానం చేస్తున్నాము, మాకు కొన్నిసార్లు ఎవరో కనిపించారనో లేక ఏనాడూ ఏ అనుభూతి కలగలేదు కనుక మా ధ్యానం ఫలించలేదని బాధపడతారు. ఈ స్వప్నాలలోనూ ధ్యానాలలోనూ మహాత్ములు (లేదా దేవతలు) ఇచ్చే దర్శనం అనేక రకాలుగా ఉంటుంది.

ఎవరైనా మహాత్ముల ఉపన్యాసాలకు రెండు మూడింటికి వెళ్లివస్తారు. ఆ సంస్కారం మనస్సులో బలపడుతుంది. మనస్సు ఆ సంస్కారపు బరువు భరించలేదు. ఏదో రకంగా దాన్ని వదిలించు కోడానికి ప్రయత్నిస్తుంది. అప్పుడే ఆ మహాత్ముడిని స్వప్నంలోనో, ధ్యానంలోనో సృష్టిస్తుంది. ఇది మొదటి రకమైన దర్శనం. ఇందులో మన పైత్యమే తప్ప అన్యమేమీ లేదు.

ఇక రెండవ రకమైనది - గురుదేవులలాంటి విశ్వవిఖ్యాతుడైన మహాత్ముడి ఉపన్యాసాలు విన్నారు. ఆయనకు దగ్గరగా వెళ్ళాలనిపిస్తుంది, వారితో మాట్లాడా లనిపిస్తుంది, నిరంతరం వారి సేవలోనే ఉండాలనిపిస్తుంది. కానీ ఇది సాధ్యం కాదు. ఈ కోరికను మనస్సులో బలంగా తొక్కిపడతాము. ఈ కోరికే స్వప్నంలోనో ధ్యానంలోనో బయటపడుతుంది. ఆ మహాత్ముడితో మాట్లాడు తున్నట్టుగా, ఆయనతో చనువుగా ఉన్నట్టుగా కనిపిస్తుంది.

ఇక మూడవ రకమైనది, చైతన్యంతో వార్తాలాపం. ఆ మహాత్ముడు తాను సూచించిన ధ్యానమార్గంలో కొంతదూరం ప్రయాణించినవారిని సూక్ష్మంగా ఇంకా ముందుకు నడపడానికి చేస్తున్న ప్రయత్నం. బద్ధకంవల్లగానీ, ధ్యానంలో శరీర తాదాత్మ్యం వదిలిపోతుంటే కలిగిన భయంవల్లగానీ ఈ సాధకుడు ఆ మహాత్ముడి నుండి (లేదా సాధననుండి) దూరంగా వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు, లేదా ఇంకా చేతన మనస్సుయొక్క స్థాయిలోనే నిలిచి ఉంటున్నాడు. అప్పుడు ఆ మహాత్ముడు చేసే హెచ్చరిక లేదా పిలుపు ఈ దర్శనం.

గురుశిష్యుల సంబంధం ఒక జన్మది కాదు. అనేక జన్మలలో ఆ గురువు వల్ల మార్గదర్శనం పొందిన శిష్యులు ఇనుప ముక్కలలాగా మళ్ళీ ఆ మహాత్ముడనే అయస్కాంతం వైపుకు ఆకర్షింపబడతారు. ఈ దర్శనాలు మళ్లీ ఈ శిష్యులు అవే పాత పట్టాలపైకి రావడానికి సూచనలు. నాలుగో రకానికి చెందిన ఈ దర్శనాలు ఇప్పటివరకు వివరించినవాటికన్నా ఉన్నతమైనవి.

ఇక ఐదవ స్థాయికి చెందిన దర్శనాలు - ఇవి భవిష్యత్తుకు సూచనలు. ఆ మహాత్ముడిని ఈ జన్మలో మనం ఎరుగకున్నా, సాధకులమై ఉంటే ఆయన స్వప్నంలోనో, ధ్యానంలోనో దర్శనమిచ్చి మనను సాధనలో ముందుకు నడపడం జరుగుతుంది. ఆయనెవరో తెలియకున్నా కండ్లుమూసిన మరుక్షణం మరలమరల దర్శనమిస్తుంటే తప్పక ఆయన స్థూలంగా మనకు భవిష్యత్తులో దర్శనమిస్తాడని తెలుసుకోవచ్చు.

కానీ తనకు ఎదురవుతున్న ఈ దృశ్యం వీటిలో ఏ స్థాయికి చెందింది అనే విషయం సాధకుడు గుర్తించలేడు. వాటిని ఏదో ఒక స్థాయిలోకి వేయడానికి కూడా తాను ప్రయత్నించకూడదు. జాగ్రదవస్థలో చేతనులమై ప్రతి పనిలోనూ ప్రతిక్షణం సాక్షిత్వాన్ని నిలుపుకోగలిగితే, శరీరము మనసు నిద్రించినా ఆ 'చేతన శక్తి' కొనసాగుతుంది. అప్పుడే స్వప్న దృశ్యాలకు జాగ్రత్ దృశ్యాలకు భేదం చెప్పగలం. అప్పటివరకు జాగ్రదవస్థలో కూడా మనం పంచేంద్రియాలతో గ్రహించేది మన సంస్కారాల రూపాలే గానీ స్థూల ప్రపంచం కాదు.

పోను పోను ఈ సంస్కారాలనే చెత్త జారిపోగా మొదటిస్థాయికి చెందిన స్వప్నాలు అంతమవుతాయి. చైతన్యజీవనం గడిపే మహాత్ముడు పూర్ణుడై వర్తమానంలోనే జీవిస్తాడు కనుక, జాగ్రదవస్థలో ఆయన చేసే పనులతో మనస్సు పూర్ణమై తృప్తి చెందుతుంది. ఎవరింటికో అతిధిగా వెళ్ళాము. అక్కడ భోజనం ఎంతో రుచికరంగా ఉంది - ఇంకాస్త తినాలనిపించినా వారేమనుకుంటారో అనే బాధతో సరిగా తినలేదు. ఈ విధంగా అనుభవం అసంపూర్ణమైంది. మనస్సు రాత్రి కలలో దీనిని పూర్తి చేద్దామని చూస్తుంది.

మనస్సు సైనికుడి లాంటిది. అసంపూర్తిని ఇది ఏనాడూ ఇష్టపడదు. ముప్పయిరెండు పండ్లలో ఒకటి ఊడిపోతే చాలు, నాలుక మళ్ళీ మళ్ళీ ఆ ఖాళీ స్థలాన్ని తడుముతుంది. ఆ పన్ను ఉన్నన్ని రోజులు మనస్సు పట్టించుకోలేదు. ఇప్పుడది లేదు కనుక అసంపూర్తిని వేలెత్తి చూపుతుంది.

మానసిక శాస్త్రవేత్తలు అసంపూర్తిని ఇష్టపడని మనస్సు మనకు పూర్వీకులైన కోతులనుండే సంక్రమించిదంటారు. ఒక కోతి చూస్తుండగా మనం ఒక పుల్లతో గుండ్రంగా ఒక వృత్తాన్ని కొంతవరకు గీసి చాటుకు వెళ్ళిపోతే, ఆ కోతి చెట్టు దిగివచ్చి ఆ చక్రాన్ని పూర్తిచేస్తుంది.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


కనుక చేతనవంతులమై పనిచేస్తే మనస్సుకు పూర్ణత్వం సిద్ధిస్తుంది. ఆ విధంగా మొదటిజాతికి చెందిన స్వప్నాలు వదిలిపోతాయి. ఇక ఇదే చైతన్యజీవనం ముందుకు కొనసాగిననాడు రెండవరకపు కలలు కూడా అంతమవుతాయి. వర్తమానంలో పూర్ణుడైనవాడు భవిష్యత్తు గురించి ఆలోచించడు. అవసరాల పూర్తికి మాత్రమే అతడు కృషిచేస్తాడు గాని కోరికలలో జీవించడు. కోరికలు లేనివాడు అత్యంత సామాన్యమైన, ప్రకృతి సిద్ధమైన జీవితం గడుపుతాడు. చక్కటి తిండి, చల్లని నీరు, కంటినిండా నిద్ర ఈ మూడూ ఆయనకు చాలు.

చివరకు మూడవ రకం కలలు కూడా అంతమవుతాయి. గురుశిష్యుల చైతన్యాలు ఎంతో దగ్గరగా వస్తాయి కనుక ఇక స్వప్నంలో ఎవరినో కలుసుకోవలసిన పని ఉండదు. వర్తమానంలో జీవించే సాధకుడికి భవిష్యత్తులాగే భూతంతో కూడా పని ఉండదు. అనేక జన్మలలో తనచే సేవించబడ్డ గురుదేవుడు ఎదురుగా ఉండగా, భూత సంస్కారాలతో పని ఏముంది? కనుక నాలుగవ రకపు కలలు అంతమౌతాయి. బద్ధకించక, భయపడక సాధన చేస్తే గురుదేవులకు మళ్ళీ మళ్ళీ నిన్ను మేల్కొలపవలసిన పనిలేదు. కనుక ఆ చివరి రకపు స్వప్నాలు కూడా అంతమౌతాయి.

స్వప్నం ఎంత మధురమైనదైనా, ఏ స్థాయికి చెందినదైనా అది అసత్యమే కనుక ఇందులో గర్వించవలసిన పనిలేదు. ఈ స్వప్నాలన్నీ సాధనా మార్గంలోని అసంపూర్ణతను సూచించేవిగా గుర్తించి, సత్యప్రాప్తికి పురోగమించవలసిందే.

## ౩. ప్రార్థన

ఏ పూజలు చేయలేకపోతున్నాము, ధ్యానం చేద్దామంటే మనస్సు నిలవడం లేదు, మాల తిప్పుదామంటే మంత్రాలు తెలియదని దిగులు పడకండి. మీ ఈ విషాదమే ప్రార్థన. మీరు ఎలుగెత్తి ఆర్తితో హృదయాంతరాళాల నుండి ఏడవగలిగితే అదే ప్రార్థన. సాధన కన్నీటినుండి ప్రారంభమై కన్నీటితోనే అంతమవుతుంది. ఒక్క కన్నీటి పుష్పాలే మీ సొంతం, తక్కినవన్నీ పరాయిపూలే. మనం పూజాదులకొరకు ఎన్ని ఏర్పాట్లు చేసినా అవన్నీ స్థూలమైనవే. కానీ శ్రేష్ఠమైనది సూక్ష్మమైన భావం, సూక్ష్మతరంగాలు ఉవ్వెత్తున మనస్సులో లేవాలి. స్థూలమైన కన్నీళ్లుగానూ గీతాలుగానూ మారాలి. హృదయ సంగీతం స్థూలమై నృత్యంగా మారాలి. ఆ భావమే భక్తి.

ఈ హృదయసంగీతం అందరికి వినిపించదు. కండ్లనుండి అశ్రుధారలు ప్రవహించాలని కూడా లేదు, కండ్లు చెమర్చితే చాలు. కండ్లు చెమర్చాలని లేదు, హృదయం ఆర్ద్రమైతే చాలు. ఈ హృదయార్ద్రతే ప్రార్థన.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



ఈ చెట్లయొక్క నిశ్శబ్దమే వాటియొక్క ప్రార్థన. ఈ పక్షుల యొక్క గానమే వాటియొక్క ప్రార్థన. ఆకాశంలో మేఘాలు తీస్తున్న పరుగులే వాటియొక్క ప్రార్థన. నదులు సముద్రంవైపు పరుగులు తీస్తూ చేస్తున్న ఝుంకారాలే వాటి ప్రార్థనలు. ఆకాశం ధ్యానైకగమ్యమై నిరంతర నిశ్శబ్ద ప్రార్థనలో మునిగి ఉంది. ఈ ప్రకృతిలో, పంచభూతాలలో ఏ ప్రాణీ ముందు ఏర్పాట్లు చేసుకొని ప్రార్థన చేయదు. అలా చేసేది ఒక్క మనిషి మాత్రమే. ప్రకృతికి ప్రార్థన సత్యం. అయితే మనిషి ప్రార్థన నేర్చుకొని చేస్తాడు. అందుకే అది అతడి హృదయం నుండి రాదు. అందుకే అది నాటకమవుతుంది, అసత్యమవుతుంది. నిజానికి ప్రార్థన నిత్యనవీనం, సరళం, అది జీవనస్రవంతి. వర్షపునీటి చినుకుల శబ్దాలలో, ఆకాశం యొక్క గాంభీర్యంతో, వృక్షశాఖల నిబద్ధ నృత్యాలతో ప్రతిక్షణం ప్రార్థన కొనసాగుతుంది. ఒక మనిషి మందిరాలు కడతాడు, దేవతా మూర్తులను చెక్కుతాడు, మంత్రాలు రచించి పఠిస్తాడు లేదా నిశ్శబ్దంగా గోడల ముందు రోజుకు ఏడుసార్లు నిలబడి తనలో తానే యాంత్రికంగా గొణుక్కుంటాడు లేదా వారం అంతా పాపం చేసి, మొక్కుబడి తీర్చటానికన్నట్టు అందంగా తయారై ఆదివారం ఉదయం సైంధవ ప్రార్థనలు చేస్తాడు. ఈ సృష్టి అంతా ప్రతిక్షణం ప్రార్థనలో లీనమౌతుంటే, అహర్నిశలు సహజంగా పరమాత్మతో లయమౌతుంటే, ప్రార్థనను కూడా ఒక క్రియగా మార్చాడు మానవుడు. మనం ఉన్నదే పరమాత్మలో నైతే ఆయననుండి ఎలా బయటపడగలం?

మనమేదైనా పరమాత్మతో చెప్పాలి, వేడుకోవాలి అనిపిస్తే చెప్పవచ్చు. కానీ ఇలా వేడుకోవడానికి ప్రార్థనకు ఏ సంబంధం లేదు. నిజానికి ఆ సర్వజ్ఞుడికి తెలియదా నీకేం కావాలో? కనుక అది అడగకుండానే పూర్తి అవుతుంది. కానీ ఆయన సమక్షంలో ఏమైనా చెప్పుకోవాలనిపిస్తే వెనుకాడవద్దు. చెప్పిన మాటలో ఆయనయొక్క అపరాధం ఉంటే, పొరపాటు ఉంటే ఫరవాలేదు, క్షమాపణ వేడుకోవచ్చు.

"బక్ గయాహుఁ జునూఁమే క్యా క్యా కుచ్ ; కుచ్ న సంఘే ఖుదాకరే కోయీ". జునూ అంటే ఉన్మత్తత, మైకం, పిచ్చి. భక్తుడంటున్నాడూ - "భక్తి పిచ్చిలో మైకంలో నీ వద్ద ఏమేమి వాగానో నాకు తెలియదు, స్వామీ క్షమించాలి".

సహజమైన ఈ మత్తు, మైకం కొరకు ఈ మూర్ఖప్రపంచం ఎంత క్రియాకాండ, పద్ధతి ఏర్పాటుచేసిందో చూడండి. దీని వెనుక ఎంత గణితం ఏర్పాటు చేసిందో! ఇన్ని మాలల మంత్రజపం చేయాలి, ఇంత నామజపం చేయాలి. ఈ విధంగా ఈ మంత్రాలే చదువుతూ అభిషేకం చేయాలి. అంతమే లేదు ఈ నియమాలకు, పద్ధతులకు. మీకు తెలుసునో లేదో, 'కుశలత' అనే శబ్దం,

WWW.MOHANPUBLICATIONS.COM

ఈ భక్తిపై ఏర్పడ్డ శాస్త్రం నుండే వచ్చింది. అరణ్యానికి వెళ్ళి పూజ, యజ్ఞాది క్రతువులకు కావలసిన అందమైన, శ్రేష్ఠమైన కుశగ్రాసాన్ని తెచ్చేవాణ్ణే కుశలుడంటారు. ఈ పదం ఇప్పుడు ఎంత ప్రాధాన్యతను పొందిందంటే, కుశగ్రాసం ఇప్పుడు ఎవరూ తేవడంలేదు కానీ ఎవరన్నా ఏ కార్యంలోనైనా తమయొక్క చాతురిని తెలివిని ప్రదర్శిస్తే వాణ్ణి కుశలుడంటారు.

కానీ నిజానికి ప్రార్థనకు కుశలతకు సంబంధమే లేదు. ప్రార్థన, నిర్దోషత సరళత పవిత్రత శీలంతో సంబంధం కలిగి ఉన్నది. కుశలుడు (తెలివిగలవాడు), బుద్ధిని విపరీతంగా ఉపయోగించేవాడు ఎప్పుడూ ప్రార్థన చేయలేడు. గణితం లెక్కలతో ఎప్పుడూ పరమాత్మను చేరలేము. ఎక్కడైతే లెక్కపత్రం వచ్చిందో అక్కడ ప్రేమ ఉండదు. ఆ సంబంధాలు తెగిపోతాయి. గణితమెప్పుడూ ప్రపంచానికే పనికి వస్తుంది. ఇచ్చి పుచ్చుకోవడానికి ప్రేమకు ఏ సంబంధం లేదు. ప్రేమమార్గమే విచిత్రమైనది.

పరమాత్మ ప్రేమలో మునిగి లేచినవాడికి లోలోపల ధ్యానప్రవంతి నడుస్తూ ఉంటుంది. వీరు జాగ్రత్ స్వప్న సుషుప్తావస్థలలో వేటిలో ఉన్నా ఆ లోపలి సంగీతం వినిపిస్తూనే ఉంటుంది. అది వారి శ్వాసలో ఒకటై నిలిచి ఉంటుంది.

"పని హరిన ధరై సిరగాగర" - ఊరి చెరువునుండి మంచినీటికుండ తలపై పెట్టుకు తెస్తున్న ఇంటి కోడలిని వర్ణిస్తున్నారు. చేతితో తలపై ఉన్న ఆ కడవను పట్టుకోనన్నా పట్టుకోదు. తన స్నేహితురాళ్ళతో మాట్లాడుతుంటుంది, పాటలు పాడుతుంటుంది, ఒళ్ళంతా కదలిపోగా పకపకా నవ్వుతుంది, దారిన వచ్చేపోయేవారితో ఎకసెక్కాలాడుతుంది, కానీ ఎక్కడా ఆగకుండా నడుస్తూనే ఉంటుంది. కానీ ఆవిడ ధ్యానం అంతా ఆ కడవపైనే ఉంటుంది. ఆవిడ ఎన్ని పనులు చేసినా ఏకాగ్రత మాత్రం కడవనుండి తొలగదు. ఎండాకాలం రాత్రిపూట ఆరుబయట తల్లి తన బిడ్డపై చేయివేచి ఆదమరచి నిద్రిస్తున్నది. ఆకాశంలో మేఘాలు భయంకరంగా గర్జించినాయి. రోడ్డుపైన పెద్దఆ హారన్ మోగిస్తూ ఒక లారీ వేగంగా వెళ్ళిపోయింది. అయినా ఆవిడకు నిద్రాభంగం కాదు. కానీ ఆవిడ బిడ్డ చిన్నగా సన్నగా ఏవో శబ్దాలు చేసి కొద్దిగా కదిలాడు. వెంటనే ఆవిడకు మెలకువ వస్తుంది. వాణ్ణి చిచ్చుకొడుతూ నిద్రలోకి పంపిస్తుంది. ధ్యానం యొక్క ఒక సన్ననిదారం ఆవిడను ఆ పసివాడితో బంధించి పెట్టింది. అది ఎంతో సూక్ష్మమైన దారం, కానీ అది చాలు.

ఈ విధంగా అఖండంగా పరమాత్మ యొక్క ధ్యానం నిలిచి ఉండటం కూడా ఆయనయొక్క కృపయే.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


# 4. స్వధర్మం - పరధర్మం

ఈ సృష్టిలోని ప్రతి వ్యక్తికి ఒక వ్యక్తిత్వం ఉంటుంది. ఆ వ్యక్తిత్వంలో జీవించడమే వ్యక్తికి ఆనందం. అందునుండి పడిపోవడమే దుఃఖం. ఈ స్వధర్మంలో జీవించడం ఉత్తమం లేదా మరణించడమైనా శ్రేయస్కరం. పరుల వ్యక్తిత్వంలో జీవచ్ఛవంలా బ్రతుకుతాడు. కానీ అదే తన స్వధర్మ నిర్వహణలో కాలుజారినా అసఫలతను పొందినా, పరధర్మంలో సఫలతను పొందటం కన్నా క్షేమమని భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్మ చెబుతాడు.

ఈ సువిశాల సృష్టిలో ఏ ఒక్క వ్యక్తియొక్క ధర్మం ఇంకొకరి ధర్మం కాదు. ఆఖరికి సొంత తండ్రియొక్క ధర్మం కూడా తనయుడి ధర్మం కాదు. గురువు ధర్మం కూడా శిష్యుడి ధర్మం కాదు. ఇక్కడ ధర్మం అంటే స్వభావం. ప్రకృతిలోని ప్రతి వ్యక్తిలోనూ అంతఃప్రకృతి బీజంలాగా మూసుకుపోయి ఉంటుంది. అవికసితమై (Potential) ఉంటుంది. ప్రతి బీజం ప్రకృతిలో ప్రకటించబడాలని ఆతృతపడుతూ ఉంటుంది. తాను అంకురమవ్వాలని, మొక్క అవ్వాలని, పుష్పించాలనీ ఎదురుచూస్తుంది. అందుకు కావలసిన సరియైన వాతావరణం, సారవంతమైన భూమి, చల్లని వర్షం కోరుకొంటుంది. ఏ రోజైతే ఆ బీజం పుష్పంగా మారుతుందో అప్పుడే అది పరమాత్మ చరణసన్నిధికి చేరడానికి యోగ్యతను సంతరించుకొంటుంది. పరమాత్మ చరణాలను చేరే అర్హత ఒక్క ఈ స్వధర్మమనే పుష్పానికి తప్ప మామూలు పూలకు లేదు. మన ఈ హృదయపుష్పం విచ్చుకోనంత వరకు సంతాపం, దుఃఖం, నిస్పృహ, ఆతృత మనసుకు తప్పవు. గులాబీమొక్క మల్లెపూవును వికసింపజేయడానికి ప్రయత్నిస్తే ఎలా ఉంటుందో అలాగే ఉంటుంది - పరధర్మాన్ని అనుసరిద్దామని ప్రయత్నించే వ్యక్తియొక్క పరిస్థితి. ఈ పరిస్థితిలో ఏ ధర్మాన్ని అనుసరించని జడుడైన వ్యక్తి యొక్క దుఃఖస్థితికి, పరధర్మాన్ని అనుసరించే వ్యక్తియొక్క దుఃఖం రెండింతలు ఉంటుంది. ఎంత ప్రయత్నించినా గులాబీ మల్లె కాలేదు, మల్లె గులాబి కాలేదు. పైగా గులాబీమొక్క మల్లెను వికసింపచేసే ఈ ప్రయత్నంలో అసఫలతను పొందటమే కాక ఇటు గులాబీలను వికసింపచేసే సమయాన్ని, శక్తిని కూడా వ్యర్థం చేసుకుంటుంది. హంసనడకను నేర్వ ప్రయత్నించిన కాకి తన నడకను కూడా మరచి కుంటినట్లుగా అవుతుంది. చిన్నదయినా మల్లెకుండే స్థానం మల్లెకుంది, గులాబీకుండే స్థానం గులాబీకుంది. గులాబీ మొక్క గులాబీపూవును కూడా వికసింపచేయలేకపోయినా ఫరవాలేదు, తన స్వధర్మంలో అలా పచ్చగా నిలవడంలో కూడా ఆనందముంది. తోటమాలి గులాబీమొక్కకు మల్లెను గ్రుచ్చి ప్రజలను మోసం చేయగలడేమో కాని ప్రతిక్షణం తన మోసం అతడిని ముల్లులా గుచ్చుతూనే ఉంటుంది. సత్యప్రాప్తి తృప్తిని

WWW.MOHANPUBLICATIONS.COM

కలుగజేస్తుంది, కానీ స్వప్నం కాదు. తాను చేసే పనివల్ల రాబోయే ఫలితాన్ని గురించి ఆలోచించడం కన్నా ముందు ఆ పని తన ధర్మం యొక్క పరిధిలోకి వస్తుందా లేదా అని ఆలోచించడం ముఖ్యం. మన ధర్మం (స్వభావం) అనుసరించి మనం ఏం కాగలమో ముందు బాగా ఆలోచించి తరువాత అందుకు ప్రయత్నించాలి.

మనం పరధర్మమనే ముసుగును కప్పుకోవడానికి కారణాలు రెండు, అవేమిటంటే ....

ఒకటి - అసలు మనకు స్వధర్మమేమిటో తెలియదు. మనం అనేక గులాబీ మొక్కలు ఇంతకుముందు చూసిన కారణంగా ఈ గులాబీమొక్కకు కూడా ఆ పూలే పూస్తాయని గ్రహించగలం. కాని ప్రతిమనిషి ఒక ప్రత్యేకమైన కొత్త మొక్కలాంటివాడు. అతడిని పోలినవాడు ఈ సృష్టిలో మరి ఒకడు లేడు. అతడికన్నా ముందు జన్మించిన కోట్లమందిలో గాని, ఇకముందు రాబోయే కోట్లమంది వ్యక్తులలో గాని అతడిని పోలినవాడు మరొకడు లేడు. అతడి వేలిముద్ర ఇంకెవరి వేలిముద్రతో సరిపోదు. కొన్ని పోలికలు ఇతరులతో కలిసినా అతడు అతడే. కనుక అతడి ధర్మం అనే పుష్పం పూర్తిగా వికసించేవరకు అది 'ఇలా' ఉంటుందని, అతడికిగానీ లేక ఇతరులకుగానీ సంపూర్ణంగా తెలియదు. అందుకే జీవితమంతా గడచిపోతుంది. వ్యక్తి చేతిలో సమయం అంతా ఖర్చు అయిపోతుంది. మరణమాసన్నమవుతుంది. అయినా సరే తానేమవ్వడానికి పుట్టాడో మాత్రం తెలుసుకోలేడు. అర్జునుడికి కురుక్షేత్ర సంగ్రామ సమయంలో ఎనభై సంవత్సరాలు దాటాయి. అయినా ఆయనకు అంతవరకు తన స్వధర్మం ఏమిటో తెలియదు. కానీ శిష్యుడికి కూడా తెలియకుండానే అతడిలో అంతర్గతంగా ఉండే స్వధర్మం గ్రహించగల సమర్థ సద్గురువు లభించడం బహుజన్మ సుకృతం. ఇలా శిష్యుడి స్వధర్మాన్ని గుర్తించి అతడిని వికసింపజేసే సద్గురువులు అందరికీ లభించరు. ఆర్యసమాజాన్ని స్థాపించిన మహర్షి దయానంద సరస్వతులవారు సద్గురువును వెతుకుతూ తన జీవితంలో ఇరవైఆరు సంవత్సరాలు వ్యర్థం చేసుకున్నారు. నా వరకు నేను నా స్వధర్మాన్ని గుర్తించలేక మానసిక అలజడితో ఎక్కడా (పరధర్మంలో) ఇమడలేక పది సంవత్సరాలు కాలికి బలపం కట్టుకు తిరగడం జరిగింది. కనుక పరధర్మమనే ముసుగు కప్పుకోడానికి కారణం మన స్వధర్మాన్ని సులభంగా గుర్తించలేకపోవడం.

ఇక స్వధర్మాన్ని గుర్తించలేకపోవడానికి రెండవ కారణం - మన నాలుగు వైపులనుండి మనలను ప్రలోభంలో పడేలా చేస్తున్న పరధర్మం. ఇంకా గులాబీ పూవు విచ్చుకోలేదే కానీ, దాని ప్రక్కన కమలం విచ్చుకుంది. ఇంకొక ప్రక్క మల్లెలు విచ్చుకున్నాయి. మరొకప్రక్క జాజులు విచ్చుకున్నాయి. ఇంక ఈ

మొక్క ఒక పూవు రంగును, ఇంకొకదాని వాసనను, మరొకదాన్ని రూపాన్ని, మరొక ప్రక్కనుండి మృదుత్వాన్ని అరువుతెచ్చుకుంటుంది. లౌకికంగానైతే కంప్యూటర్‌విద్య నేర్చినవారికి ఉద్యోగాలు దొరుకుతున్నాయి, మంచి జీతం లభిస్తున్నది అని గనుక తెలిస్తే తనకు ఇష్టమున్నా లేకపోయినా, తాను నేర్చుకుంటాడు. పారలౌకికంగానైతే ఇది ఎలా ఉంటుందంటే - శ్రీరామకృష్ణ పరమహంస కథ వినగానే ఆయనలాగే కాశీ మందిరంలో పూజారులమైతే బాగుండుననుకుంటాము. వివేకానందుడి కథ వినగానే అమెరికా వెళ్ళి ఇంగ్లీషులో ఉపన్యాసమిద్దామనుకుంటాము. పరధర్మం ఆకర్షణీయంగా ఉంటుంది. ఎందుకంటే అందులో భద్రత (security) ఉన్నది. ఇంతకుముందు ఎవరో ఆ మార్గాన వెళ్ళారు కనుక మనకు వారి కాలి గుర్తులు కనిపిస్తాయి. దారిచూపే చిత్రాలు (Road maps) లభిస్తాయి. మనకు తెలుసు బుద్ధుడుఏమి చేశాడో, కనుక మనంకూడా అలాగే కూర్చుంటాం. కృష్ణుడిలాగా మురళి మోగిద్దామనుకుంటాము. స్వామి చిన్మయానంద తలకు గుడ్డ చుట్టాడు కనుక మనం కూడా చుడతాము. కానీ ఈ సృష్టిలో ఒకరే శంకరాచార్యులు అయినారు, ఒకే వివేకానందుడు, ఒకే స్వామి చిన్మయానంద ఉత్పన్నమైనారు. సృష్టిలో పునరుక్తి లేదు. పరమాత్మయొక్క సృజనశీలత అనంతం (Infinite creativity) ఎన్ని కోట్ల సంవత్సరాలు ఆయన సృష్టిచేసినా మళ్లీ ప్రతి జీవుణ్ణి క్రొత్తగానే సృష్టించగలడు. ఆయనకు కాపీ కొట్టవలసిన పనిలేదు. మనం ఇంకొకరిలా ఉందామని చూస్తే కార్బన్ కాపీలం మాత్రమే కాగలము. కానీ ఇతరుల మార్గం రాజమార్గమైనా అది మనకు ఉపయోగించదు. ఎందుకంటే మనం వెళ్ళవలసింది కూర్మాపురమైతే, రాజమార్గం మత్స్యాపురానికి వెళుతుంది. పరధర్మ మార్గంలో మనము తప్పిపోము. ఎందుకంటే అసలు సరియైన మార్గంలో ఉన్నవారే తప్పిపోగలరుగాని, అసలు మార్గమే అది కానప్పుడు తప్పిపోయే ప్రసక్తి ఏది? కాని స్వధర్మం మనకు అజ్ఞాతమైనా అపరిచితమైనా, అందులో తప్పిపోయే అవకాశాలు ఉన్నా అదే ఉత్తమమంటున్నాడు పరమాత్మ. కానీ పరధర్మం ఎంత గొప్పగా ఉన్నా దాన్ని అనుసరించడం భయహేతు వన్నారు. ఎందువల్ల? ఎందుకంటే - ఇది ఆత్మహత్యతో సమానమైనది. మామూలుగా మనం ఆత్మహత్య అనే పదం బలవంతంగా శరీరాన్ని విడిచిపెట్ట డానికివాడతాము. కానీ అందువల్ల ఆ జీవుడు మళ్లీ ఇంకొక శరీరం పొంది ముందుకు సాగిపోగలడు. కానీ అదే మీ జీవితంలో పరధర్మాన్ని అనుసరిస్తూ సహజంగా మరణించడమే నిజమైన ఆత్మహత్య. మనది కాని ధర్మాన్ని అను సరించడంవల్ల స్వసంస్కారాలు అంతం చేసుకోడానికి మనకు వచ్చిన అవకాశం వినియోగించుకోకపోగా బలవంతంగా అన్యసంస్కారాలు నేర్చుకున్నవారమై ప్రకృతి మార్గం నుండి వేరై మనను మనమే మోసం చేసుకుంటున్నాము.

అయితే కొందరనవచ్చు - మీరు సంప్రదాయాలకు, గురువులు పెద్దలు చూపే బాటలో నడవాలని చెప్పే శాస్త్రాలకు వ్యతిరేకమా అని. కాదు. అనుకరణ-అనుసరణ అనే రెండు పదాల అర్థాన్ని బాగా గ్రహించడానికి ప్రయత్నించండి. అనుకరణ అంటే 'మిమిక్రి' - భౌతికంగా ఇతరులలో కనిపిస్తున్న లక్షణాలను, అలవాట్లను కాపీ కొట్టడానికి ప్రయత్నించడం. రెండవది అనుసరణ - అంటే పెద్దల యొక్క ఆశయాలను, ధర్మాలను అర్థం చేసుకొని వారినుండి జ్ఞానాన్ని గ్రహించి మన సంస్కారాలకు అనుగుణమైన స్వధర్మమార్గంలో ప్రయాణించడంలో జ్ఞానాన్ని విచక్షణను ఉపయోగించడం. గురువు అడుగుజాడలలో నడవమంటే ఆయన కాలి గుర్తులలోనో, ఆయన చెప్పులలోనో కాళ్ళుపెట్టి నడవమనో కాదు అర్థం. ఆయన వేలు పట్టుకు వేళ్ళాడక, ఆ వేలు చూపుతున్న మార్గంలో నడవడం.

సూఫీ సంప్రదాయంలో "రబ్బీమోడికాయ్" కుమారుడు "రబ్బీనూర్" సూఫీ పీఠాన్ని అధిరోహించిన తరువాత ఆ పీఠాన్ని సేవించే వందలాది భక్తులు "రబ్బీనూర్" తన తండ్రి పద్ధతులను కాక కొత్త పద్ధతులను అనుసరించడం చూసి ఇదేమిటని అడిగారు.

వారితో ఆయన ఇలా అన్నారు - "నేను సరిగ్గా మా నాన్నగారిలాగే చేస్తున్నాను. ఆయన ఎవరినీ కాపీ కొట్టలేదు. కనుక నేను కూడా ఎవరినీ కాపీ కొట్టను". అనుకరణ (Imitation) కాదు కావలసింది, అనుసరణ (Follow up). జెన్ సంప్రదాయంలోని ఒక మహాత్ముడు 'జోషు' అనేవాడు, "బుద్ధిడిపేరు ఉచ్చరిస్తే వెళ్ళి నోరు కడుక్కురండి, మార్గంలో బుద్ధుడు కనిపిస్తే వెంటనే చంపేయండి" అని అనేవాడు. కానీ ఆయన రోజూ బుద్ధుణ్ని పూజించేవాడు. ఇది మనకు విచిత్రంగా కనిపించవచ్చు. కాని బుద్ధుణ్ణి అనుసరించడమంటే బుద్ధత్వం పొందటమే కానీ (స్వధర్మమార్గంలో నడచి), బుద్ధుడి భజన చేయడం కాదు. బుద్ధుడు మరణశయ్యపై ఇచ్చిన సందేశం కూడా అదే. "అప్పో దీవో భవ" (Be a light onto yourself) స్వప్రకాశులు కండి. నీ మార్గంలో నీవే దీపానివి కావాలి. ఇతరులెవరూ కాంతిని ఇవ్వలేరు.

మరి మన స్వధర్మం ఏమిటో తెలుసుకోవడం ఎలా? You beware and you will find your discipline movement into movement. జెన్ మహాత్ములంటారు - మీరు మీ స్వధర్మం తెలుసుకోడానికి మార్గం చెబితే అది కూడా పరధర్మానికే దారితీస్తుంది. కనుక చైతన్యవంతులై మిమ్మల్ని మీరు ప్రతిక్షణం జాగ్రత్తగా వీక్షిస్తూ బ్రతకండి. మీలో లోపాలు ఏమిటో అర్థమవుతాయి. వాటిని దాటాలంటే ఏ నియమాలు పాటించాలో కూడా మీకు అర్థమవుతుంది.

WWW.MOHANPUBLICATIONS.COM

# 5. హాస్పిటల్

ఈ సంసారం ఒక ఆసుపత్రి. కనుక భవరోగంతో దుఃఖంతో అలమటిస్తున్న ప్రజలను చూసి నిరాశపడవలసిన పనిలేదు. ఇక్కడకు ఆరోగ్యవంతులు వస్తే బాధపడాలి కాని, రోగులు వస్తే కాదు. ఇక్కడ ఆరోగ్యం బాగుపడ్డవారు వెళ్ళిపోక తప్పదు. అంతా రోగులు నిండి ఉన్నందుకు హాస్పిటల్‌ను తిట్టవలసిన పనిలేదు. ఇక్కడనుండి బాగుపడి వెళ్లిపోతున్నవాళ్లను చూసి వాళ్లు పారిపోతున్నారనుకోవలసిన అవసరం కూడా లేదు. రోగులున్నంతవరకు హాస్పిటల్ ఉండక తప్పదు. ఇదీ సంసారం యొక్క స్వభావం.

ఎవరో ఒకరో ఇద్దరో మాత్రమే ఇక్కడనుండి బాగుపడి పోతున్నారు. "వారి కొరకేనా ఈ హాస్పిటల్!" అనుకోవలసిన పని అసలే లేదు. ఇక్కడ సరియైన డాక్టరు (గురువు) చేతిలో పడ్డవారు ఆయన మాట విని ఆయన చెప్పినట్టుగా ఆహార నియమాలు పాటిస్తూ మందులు పుచ్చుకుంటూ ఉంటే ఎవరైనా బయటపడవచ్చు. కానీ సామాన్యంగా ఈ హాస్పిటల్‌తోటీ, ఇక్కడ ఆయనకు దొరికిన మంచంతోటీ, ఇక్కడి డాక్టర్లు, నర్సులు, వార్డు బోయ్‌లతోటీ ఎంతగా వాళ్లు అతుక్కుపోతారంటే అసలు బయటకు పోవడానికి వారు సిద్ధంగా లేరు. అందుకే వారు డాక్టర్లు చెప్పిన మందులు వాడరు.

ఇంకా కొందరుంటారు. వారు హాస్పిటల్‌ను (ప్రపంచాన్ని) అసహ్యించుకుంటూ ఉంటారు. దీనిలో నుండి బయటపడదామని చూస్తూ ఉంటారు. వీరు కూడా డాక్టరు (గురువు) చెప్పినట్టు వినరు. ఎన్ని రోజులు ఉండాలో, ఎన్ని మందులు వాడాలో వారు ఆ నియమాలు పాటించరు. ఒకరోజు ఎవరికీ చెప్పకుండా పారిపోతారు (సంసారంతో విసిగి ఓడిపోయి, బాధ్యతలు వదిలి ఏ హరిద్వారానికో వెళతారు).

ఆరోగ్యం బాగుపడినవారు ఇక్కడే ఉండి తమ సోదరులకు సేవ చేయవచ్చు కదా, వాళ్లు ఎందుకు పోవాలి అని అడుగుతుంటారు కొందరు. ఆరోగ్యం బాగుపడినవారు (ముక్తి పొందినవారు) అందరూ సేవ చేయలేరు. వైద్యం చేయడానికి వ్యక్తి తాను ఆరోగ్యంగా ఉండటం మాత్రమే సరిపోదు. తనకు వైద్యం చేసే విధానం (జ్ఞానం) కూడా తెలిసి ఉండాలి. అంటే అతను డాక్టరై ఉండాలి.

అందుకే బుద్ధుడు మహాత్ములను రెండుగా విభజించి చెబుతాడు. మొదటి వారు "అర్హతులు", రెండవవారు "బోధిసత్వులు". అర్హతులు కూడా చైతన్యానుభూతి కలవారే కాని వారు గురువులు కాలేరు. బోధిసత్వులు గురువులు కూడా కాగలరు.

WWW.MOHANPUBLICATIONS.COM

దీనిని బట్టి బౌద్ధమతవంలో రెండు శాఖలు ఏర్పడ్డాయి. అవి "హీనయాన" "మహాయానా"లు. యానం అంటే పడవ. హీనయానం అంటే చిన్నపడవ. "అర్హతులు" చిన్న పడవలుగా మారారు. వారు మాత్రమే దాని ద్వారా భవసాగరాన్ని దాటగలరు. ఇంకా ఎవరికి అందులో స్థలం లేదు. ఇక బోధిసత్వులు పెద్ద పడవలుగా మారారు. వారు ఎంతమందినైనా ఈ "హాస్పిటల్" (భవసాగరం) నుండి బయట పడవేయగలరు.

## 6. వృద్ధాప్యం

ఈ వృద్ధాప్యం మృత్యుదేవత యొక్క దూతిక. అది చెవి వద్దకు వచ్చి ప్రజలతో ఇలా అంటుంది (చెవి దగ్గరే ముందు వెంట్రుకలు తెల్లబడతాయి) - "ఓ ప్రజలారా! జాగ్రత్తగా వినండి ; మిమ్మల్ని నేను ఆవహిస్తున్నాను, ఇక మీకు కొద్దిగానే సమయం మిగిలి ఉంది, వెంటనే ప్రయత్నిస్తే నన్ను, నా యజమాని మృత్యువును తప్పించుకొనగలరు. (ఏమిటా ప్రయత్నం - వెంటనే మార్కెట్ నుండి నల్లరంగు తెప్పించుకొని వెంట్రుకలకు రంగు వేసుకోవడమా? కాదు). మా నుండి తప్పించుకునే ప్రయత్నమేమిటంటే - నువ్వు ఇక పరస్త్రీ, పరద్రవ్యాల యొక్క పాపమయ ఇచ్ఛను త్యజించు. ఆ పరమాత్మ పునీత చరణాలను భజించు. అయితే భక్తులు వృద్ధులు కారా? మరణించరా? కాదు ఈ శరీర ధర్మమే మరణం కనుక ఎవరూ దానిని తప్పించుకోలేరు. కానీ భగవద్భజనలో తన్మయులైనవారికి శరీరభావమే ఉండదు. కనుక వారిని ఇవి బాధించలేవు. పైగా నిరంతర భగవత్ స్మరణవల్లనే అంత్యకాలంలో భగవత్ స్మరణ సాధ్యమౌతుంది. అంత్యకాలంలో భగవత్‌స్మరణ ముక్తికి హేతువై పునర్జన్మ రాహిత్యాన్ని కలిగిస్తుంది. కనుక ఆ భక్తుడు జరామరణాల నుండి కూడా బయట పడతాడు.

'జర' అనే ఈ సంస్కృతపదం 'జృవయోహానిః' అనే ధాతువు ఆధారంగా క్షీణావస్థను సూచిస్తోంది. శరీరంలోని సర్వాంగాలలో శిథిలత, క్షీణత రావడం. జర అంటే హిందీలో కొద్దిగా అని అర్థం. అంటే ఆ వయసులో ఒక్క తృష్ణ తప్ప అన్నీ కొద్దిగానే మిగులుతాయి. కొద్దిగానే కనిపిస్తుంది, వినిపిస్తుంది. కొద్దిదూరమే నడవగలరు. ఆహారం కూడా మితంగానే తీసుకోగలరు. దీనినే గుజరాతీ భాషలో "ఘట్‌పన్" అంటారు. అంటే అంతా తగ్గటమే, పెరగటమంటూ లేనేలేదు.

యువకులు ఈ వృద్ధులను చూసి నవ్వుతారు. కానీ తమకు కూడా ఒకరోజు ఆ దశ కలుగుతుంది అనే సంగతి మరచిపోగూడదు. పూదోటలో

WWW.MOHANPUBLICATIONS.COM

రాలిపోతున్న పూలను చూసి మొగ్గలు నవ్వినంత మాత్రాన వాటికి మాత్రం సమయం రాదా? కనుక వయోపరిమితి లేకుండా సాధనా తత్పరులమై పరమాత్మను భజిద్దాం రండి.

## 7. అన్వేషణ

పరమాత్మను వెదకడానికి చాలామంది బయలుదేరారు. కానీ వెతకలేక పోయారు. ఎందుకంటే వారు మూల్యం చెల్లించడానికి సిద్ధంగా లేరు. వారు అప్పనంగానే పరమాత్మను పొందుదామని చూశారు. కొద్దిగా కూడా ఖర్చు కాకూడదు - తాము కాస్త కూడా శ్రమపడకూడదు - తమ కాలిలో ఒక ముల్లు కూడా విరగకూడదు - కానీ పరమాత్మ లభించాలి. అందుకే పొందాలని ఆకాంక్ష ఉన్నా చేతికి ఏమీ దొరకదు. దొరకలేదు కనుక ఆ నక్కకు మల్లే అందని ద్రాక్ష పండ్లు పుల్లన.

పరమాత్మ అంటూ ఉంటే లభించేవాడే; లభించలేదు కనుక పరమాత్మ లేడు అంటారు కొందరు. వారే నాస్తికులవుతారు. ఏ మూల్యం చెల్లించకుండా ఆస్తికులవడం వీలు కాలేదు; అందుకే ఏమీ చెల్లించకుండా నాస్తికులైనారు.

ఏ నాస్తికుణ్ణైనా తేరిపార చూడండి - అతడిలో ఓడిపోయిన, పారిపోయిన ఆస్తికుడు కనిపిస్తాడు. ఏదో ఒక జన్మలో ఏదో ఒక యాత్రలో అతను ప్రయత్నించి ఉంటాడు. కానీ ఆ ప్రయత్నంలో తాను అంతం కాకుండా ప్రయత్నించి ఉంటాడు. పూజా సామగ్రితో పళ్లెం నింపి ఉంటాడు, అందులో ఒక దీపం వెలిగించి ఉంటాడు; కానీ తన అహంకారమనే వత్తిని వెలిగించటానికి సిద్ధపడి ఉండడు. అందుకే అది వ్యర్థమైంది. అందమైన పూలతో పరమాత్మను అర్చించి ఉంటాడు, కానీ తన ప్రాణాలనే పూలను హారంగా వేసి ఉండడు. తన హృదయంలో పూసిన పూలవ్వాలి గానీ అవి చెట్లకు పూసినవైతే వాటివల్ల ప్రయోజనమేమిటి? భజనలు చేసి ఉంటాడు, కానీ వాటిలో అతడి స్వరం లేదు. అతడి స్వంత పాట ఒకటీ లేదు. అందులో అతడి హృదయస్పందనలు ఉండి ఉండవు. అన్నీ అరువు తెచ్చుకున్నవే, ఔపచారికాలే గాని అందులో హార్దికత ఉండి ఉండదు, కొంచెమైనా ఉన్మత్తత ఉండి ఉండదు.

నిజానికి ఉన్మత్తతే ప్రేమపదానికి దారితీస్తుంది. ఉన్మత్తస్థితి కలగనంతవరకు అది ప్రేమ కాదు. ఉన్మత్తత లేని ప్రేమ నపుంసకం ; అది అసహ్యం కన్నా నిమ్నమైంది. పరమాత్మ లభించని విషాద ఘడియలలో ఒక రకమైన సాంత్వన కలుగుతుంది. మనస్సంటుంది - ఉంటే లభించేవాడే కదా,

WWW.MOHANPUBLICATIONS.COM

కనుక లేనే లేడు. ఇక మొదలవుతుంది ఘర్షణ, అదే నాస్తికత. ఆ మనిషి అంటాడు - పరమాత్మ ఎక్కడ? ఉంటే ప్రమాణమేది?

ఎవరి దగ్గరయితే చెల్లించదగ్గ మూల్యముందో వారివద్ద ప్రమాణం ఉంది. సమర్పణకు సిద్ధమైనవాడికే ఏదైనా లభిస్తుంది. ఇవ్వడం కూడా, ఆయనలో మార్పులు లేవు కనుక కొంత ఇచ్చి కొంత పొందే ప్రసక్తే లేదు. పూర్తిగా అహంకారాన్ని, వ్యక్తిత్వాన్ని సమర్పించి పరిపూర్ణ పరమాత్మను పొందు.

అహంకారాన్ని మిగుల్చుకున్నవాడు ఎంత పరుగెత్తినా, ఎన్ని ఉపన్యాసాలిచ్చినా అన్నీ వ్యర్థమే. అతడు ఎన్ని తర్కాలు చేసినా, ఎంత విచారణ జరిపినా, ఎన్ని పూజలు చేసినా, ఎన్ని తంత్రాలు మంత్రాలు చేసినా, ఎన్ని ఆసనాలు వేసినా అన్నీ వ్యర్థమే అవుతాయి.

చేయవలసింది ఒకే పని. ప్రాణాలన్నింటినీ ఆయన చరణాల వద్ద సమర్పించడం.

## 8. ఘోర సందేహవాది - ధ్యానం

ప్రతి సాధకుడు ఒక సందేహవాదే. సాధన చేస్తుండగా సందేహం రావడం ఖాయం. ఈ సందేహాలు అనంతంగా సాగిపోతాయి. కనిపించినవారినల్లా సందేహాలు అడుగుతాడు. కొన్ని జవాబులకు తృప్తిపడతాడు. కొన్ని ప్రశ్నలు మళ్లీ మళ్లీ అడగవలసి ఉంటుంది. కానీ అతడు ఘోర సందేహవాది అయ్యేవరకు ముక్తి లేదు. ఘోర సందేహమంటే సందేహంపైన సందేహం కలగడం. కాలిలో విరిగిన ముల్లును ఇంకో ముల్లు మాత్రమే తొలగించగలిగినట్లుగా సందేహాన్ని సందేహమే తొలగించగలదు. మామూలు సందేహాలన్నీ కుంటివే. వాటిలో నపుంసకత్వం ఉంది. కానీ ఘోర సందేహం సందేహాలలోకెల్లా పరాకాష్ట. ఏ సందేహాలయితే నేను సాధువుల ముందుంచుతున్నానో వీటివల్ల ఏమన్నా ఉపయోగం ఉందా? దీనివల్ల నేను సంపాదించగలిగేది ఏమిటి? సందేహాలు పొందినవాడు ఏమన్నా ఇంతవరకు పొందాడా? అని ప్రశ్నించుకోగలిగిననాడు సందేహాలయొక్క నిరర్థకత బోధపడిననాడు, సాధకుడు ధ్యానంలోకి వెళ్ళగలుగుతాడు.

సందేహవాది ఏమీ సాధించలేడు. ఒక గొప్ప విచారకుడు ఇల్లు గడవక సైనికుడుగా మారాడు. కమాండర్ ఎడమవైపుకు తిరగమని ఆజ్ఞాపిస్తే అందరూ తిరిగేవారు కానీ అతడు ఆలోచిస్తూ నిలబడేవాడు. "తిరగాలా వద్దా? అసలు ఎందుకు తిరగాలి? తిరిగితే ఎడమవైపే ఎందుకు తిరగాలి? ఇందువల్ల వచ్చే లాభం ఏమిటి? ఇలాగే నిలబడినచోటే తిరుగుతూ ఉండటం ఎందుకు? దానికన్నా ఊరికే నిలబడడం ఉత్తమం కదా!'' అనుకునేవాడు. ఇతడు ఇక్కడ పనికిరాడని

WWW.MOHANPUBLICATIONS.COM

**ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు**
**మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.**



కమాండర్ అతణ్ణి తీసుకువెళ్ళి వంటింట్లో కూర్చోబెట్టాడు. అతడికి బఠానీ గింజలు ఏరే పని ఇచ్చాడు. పెద్దగింజలన్ని ఒకప్రక్కన, చిన్న గింజలన్ని ఒక ప్రక్కన ఉంచాలి. పని అప్పజెప్పిన గంట తర్వాత కమాండర్ వంటింటికి వచ్చి చూస్తే అతడు ఇంకా పని మొదలు పెట్టలేదు. ఏదో లోతుగా ఆలోచిస్తూ గంభీర ముద్రలో కనిపించాడు. "ఏమైంది, ఇంకా పని మొదలు పెట్టలేదేమిటి?'' అని కమాండర్ అడిగితే "పెద్దవన్నీ ఒకప్రక్కన, చిన్నవన్నీ ఒకప్రక్కన పెట్టమన్నారు, బాగానే ఉంది, కానీ కొన్ని మధ్యసైజువి ఉన్నాయి, వాటినేమి చెయ్యాలి? విషయము అర్థము కానప్పుడు ఎలా పనిచెయ్యాలి?'' అని మీరొస్తే చెబుతారని ఎదురుచూస్తూ కూర్చున్నానన్నాడు.

సందేహం విషం లాగా కృత్యాన్ని కబళిస్తుంది. లౌకికమైన విషయాలే సందేహాలవల్ల కుంటుపడుతూ ఉంటాయి. మరి ధ్యానమేమో పరమకృత్యం. అది అత్యంత శిఖరం. మరి సందేహవాది లౌకికంగానే కర్మ చెయ్యలేకపోతే, బయట స్థూలంగానే ఎడమవైపుకు తిరగలేకపోతే, లోపలికి తిరగడానికి చాలా అవస్థ పడాలి.

ఆధ్యాత్మికరంగంలోకి అడుగుపెట్టిన సందేహవాదులు "ఇంతవరకు మేము భౌతిక పదార్థమే తెలుసుకున్నాము, ఇప్పుడు తత్త్వాన్ని తెలుసుకోదలచాము'' అంటారు. కానీ ఇది నిజం కాదు. నిజమైన సందేహవాది అంటాడు - "ఏమో ఎవరికి తెలుసు, అసలు పదార్థం కూడా ఉందో లేదో?'' ప్రస్తుతం తాను అనుభవిస్తున్నదంతా ఒక స్వప్నమేమో, ఈ వ్యవహారం, మాట్లాడటం మొదలైన దంతా స్వప్నంలో కూడా సాధ్యమవుతుంది. ఆ క్షణానికి అది సత్యంగా భాసిస్తుంది కూడా, కానీ నిజానికి అక్కడ ఏ పదార్థము లేదు.

ఒకవేళ ఈ జాగ్రదవస్థను సత్యంగా నమ్మినా, జాగ్రదవస్థలో మాత్రం పదార్థం చూసిందెవ్వడు? నేను ఎక్కడో శరీరం లోపం ఉన్నాను, ఈ పదార్థాలేమో బయట ఉన్నాయి. ఈ పదార్థాలు ఎప్పుడైనా లోపలికి వెళ్ళాయా? మనం ఏనాడూ పదార్థాలను చూడలేదు, ఆయా చిత్రాలు (ఫోటోలు) మాత్రమే లోపలికి వెళుతున్నాయి. మన కంట్లో జరుగుతున్న ఒక విచిత్ర ప్రక్రియ నాధారంగా చేసుకునే కదా మానవుడు కెమెరాను రచించిది. కనుక మన మస్తిష్కాన్ని చేరే చిత్రాలనే చూశాము కానీ అసలు పదార్థాలను ఏనాడూ చూడలేదు. మరి చూడని పదార్థాలు ఉన్నాయని నమ్మడం ఎలా? దీనికి ప్రమాణం లేదు.

కనుక సందేహవాది పదార్థాల యొక్క అస్థిత్వాన్నే నమ్మలేనప్పుడు పరమాత్మ అస్థిత్వాన్ని ఎలా నమ్మగలడు?

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



కానీ నిజానికి పదార్థాన్ని తెలుసుకోవడం చాలా కష్టం. పరమాత్మను తెలుసుకోవడం చాలా సులభం. ఎందుకంటే పదార్థాం బయట ఉంది. పరమాత్మ లోపల ఉన్నాడు. పరమాత్మ దగ్గరగా ఉన్నాడు, పదార్థం దూరంగా ఉంది. నీవే స్వయంగా పరమాత్మవు. పదార్థమేమో అనాత్మ (సంసారం). పరమాత్మ ఒక వస్తువు కాదు తెలుసుకోవడానికి. ఆయన తెలుసుకోబడే పదార్థం కాదు. తెలుసుకునేవాడు, అదే నీవు ఆ చైతన్యానివి, ఈ సందేహిస్తున్నవాడే పరమాత్మ.

సందేహమే పరమాత్మ అయితే ఇక వాడిపై ఎలా సందేహించగలవు? ఎందుకంటే ఈ సందేహించేవాడెవడో లోపల ఉండితీరాలి కదా! వాడు లేకపోతే సందేహించడం సాధ్యం కాదు కనుక సందేహించగల శక్తిగా నిలిచినవాణ్ణి సందేహించడం అసంభవమౌతుంది.

ముల్లా నసీరుద్దీన్ స్నేహితులతో మాటల్లో పడి వారు ఉబ్బేస్తూ ఉంటే ఉబ్బిపోయి ముప్పై, నలభైమంది స్నేహితులను ఇంటికి భోజనానికి తీసుకువచ్చాడు. ఇంటి ముంగిటి దాకా వచ్చిన తరువాతగాని తాను చేసిన పొరపాటు ఏమిటో అర్థం కాలేదు. వారిని బయట నిలబెట్టి ఇంట్లోకి వెళ్ళి భార్యతో తాను ఇంట్లో లేనని వారితో చెప్పమన్నాడు. మాతోబాటే వచ్చి ఇంట్లోకి ప్రవేశించినవాడు లేడంటావేమిటి అని వారంతా ఆవిడతో వాదం పెట్టుకున్నారు. ఈ వాదం అంతా వింటున్న నసీరుద్దీన్ మళ్ళీ ఒకసారి మత్తులోకి వచ్చి కిటికీలో నుండి తల బయటకుపెట్టి, ముల్లాగాడు దొడ్డిదారిగుండా బయటకు వెళ్ళిపోయాడయ్యా, లేడు, వెళ్ళిపోండి అన్నాడు.

మనం ఎవరిని కాదన్నా మన అస్థిత్వాన్ని కాదనలేము. కనుక ఇంక అనుమానాలు విడచి, సందేహాలను సందేహించే ఘోరసందేహవాదులమై మన స్వస్వరూపంలో నిలవడానికి ధ్యానైకగమ్యులమవుదాం రండి.

## 9. శ్రద్ధ - సందేహం

శ్రద్ధ - సందేహాలలో విరోధం లేదు. సందేహం శ్రద్ధ వరకు చేరడానికి ఎక్కవలసిన అనివార్యమైన మెట్టు. సందేహమే రానివాడికి శ్రద్ధ ఎలా కలుగుతుంది? సందేహం ప్రకటం గాని హృదయంలో శ్రద్ధ పొడసూపదు. మన శ్రద్ధ దారి తప్పకుండా సందేహం మేల్కొలుపుతుంది. సందేహం శ్రద్ధకు సేవకుడు, రక్షకుడు. సందేహం వెంటలేని శ్రద్ధ స్వచ్ఛమైనది కాదు. సందేహం శ్రద్ధను గుడ్డివిశ్వాసంగా మారకుండా చూస్తుంది. సందేహం శ్రద్ధ కండ్లను శుభ్రం చేస్తూ దాని కంటిలో కాటుకగా మారి ఉంటుంది.

WWW.MOHANPUBLICATIONS.COM

నిజానికి ఈ సందేహమనే సేవకుడు, శ్రద్ధ చేస్తుండగా మధ్యలో వచ్చేవాడు కాడు. శ్రద్ధ కన్నా ముందే సందేహం వస్తుంది. సాధ్యమైనన్ని సందేహాలు ఉత్పన్నమై అసంతృప్తి పొందిన తరువాత గానీ శ్రద్ధ అనే సూర్యుడు ఉదయించడు. ఒకసారి ఉదయించిన ఈ సూర్యుడికి ఇక అస్తమయం లేదు. ఒకవేళ ఏ వ్యక్తినైనా గురువుగా భావించి ఆయనవద్దకు చేరిన కొంతకాలానికి ఆయనపై సందేహం కలిగిందంటే నిజంగా మనకు ఆయనపై ఏనాడూ శ్రద్ధ కలగలేదని గ్రహించండి. ముందు ఆయనను గుడ్డిగా విశ్వసించి ఆయన వద్దకు చేరాము కనుక తరువాత సందేహం కలిగింది.

నిజమైన శ్రద్ధ సందేహానికి భయపడదు. సందేహాన్ని అంగీకరిస్తుంది. సందేహం వల్లే శ్రద్ధా కృపాణం పదునెక్కుతుంది. శ్రద్ధ, సందేహాన్ని కూడా ఉపయోగించుకోగల సమర్థత కలిగి ఉంటుంది.

సందేహం శ్రద్ధ అనే బీజం చుట్టూ ఉండే పొర (తొడుగు) లాంటిది. బీజం పై పొర బీజం యొక్క శత్రువు కాదు. సరియైన, సారవంతమైన, సమర్థ వంతమైన భూమి (సద్గురువు) లభించనంతవరకు, ఈ సందేహమనే పొర శ్రద్ధాబీజాన్ని రక్షిస్తుంది. సరియైన భూమి (సద్గురువు) లభించిననాడు ఈ సందేహమనే పొర శాశ్వతంగా తొలగిపోయి లేత శ్రద్ధాంకురం ఆవిర్భవిస్తుంది. తనను ఇన్నాళ్ళు రక్షించిన సందేహమనే పొరకు కృతజ్ఞతలు తెలుపుకుంటుంది.

అసలు శ్రద్ధ పరిపూర్ణం కానంతవరకు సందేహం అంతం కాదు. ఎందుకంటే సందేహించేవాడు అంతం కానంతవరకు సందేహాలు అంతం కావు. ఈ విషయం అర్థం కావాలంటే ముందు ఇది చదవండి - "నీ విధి గుర్తించావో లేదో, నీ శ్రద్ధాసక్తులు పూర్తిగా కేంద్రీకృతమైనప్పుడు పరిపూర్ణ ప్రశాంతి ఉంటుంది. ఆ శ్రద్ధాసక్తులకు హద్దులు లేవు, కేంద్రం లేదు, శ్రద్ధాసక్తులు చూపించే 'నేను' కూడా లేదు. ఆ శ్రద్ధ, ఆ ఆసక్తి, ఆ ప్రశాంతత అది ఒక ధ్యానస్థితి'' అంటారు శ్రీ జిడ్డు కృష్ణమూర్తి. అంటే శ్రద్ధాసక్తులు దృఢమైనప్పుడు, పరిపూర్ణమైనప్పుడు ఆ శ్రద్ధావంతుడనైన నేను అనే అహంకారం అంతమైపోతుంది. ఆ శ్రద్ధ ధ్యానంగా మారిపోతుంది. కనుక వ్యక్తిత్వం (నేను) లేనే లేకపోతే ఇక సందేహించేది ఎవరు?

కనుక సందేహాలన్నీ శ్రద్ధలో సమాహితమౌతాయి. శ్రద్ధ ధ్యానంలో సమాహితమౌతుంది. ఏదైనా వస్తువునుగానీ, పరిస్థితినిగానీ, వ్యక్తినిగానీ వేరువేరు భాగాలుగా, అంగాలు విడదీసి చూసినప్పుడు సందేహాలు కలుగుతాయి. ఆయా వస్తువులను, పరిస్థితులను, వ్యక్తులను సంపూర్ణంగా, సమగ్రంగా దర్శించగలగడం శ్రద్ధ. ఇది లోతైననాడు, సంపూర్ణమైననాడు ఈ శ్రద్ధ ధ్యానంగా మారిపోతుంది. ఇక అక్కడ శ్రద్ధ లేదు, సందేహమూ లేదు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


# 10. శ్రద్ధా

శ్రద్ధ అనేది ఒకరకమయిన పిచ్చి. కాని ఏకొద్ది మంది ధన్యులకో గాని ఈ పిచ్చి ప్రాప్తం కాదు. ఇది లభించని వాళ్లు నిజంగా భాగ్యహీనులు. జీవితంలోని అన్నిటికన్నా గొప్ప సంపద ఈ శ్రద్ధ. ఎందుకంటే దీని సహాయంతోటే ఇంద్రియాతీతమైన తత్వం వెదకడం మొదలవుతుంది.

శ్రద్ధ లేనివారు ఇంద్రియాలవద్దే ఆగిపోతారు. కన్నులతో చూడగలిగిన దానితో, చెవితో వినగలిగినవానితో, శరీరంతో స్పృశించ గలిగినదానితో, నాలుకతో రుచి చూడగలిగినదానితో, ముక్కుతో వాసన చూడగలిగినదానితో, వ్యక్తి తృప్తిపడిపోతాడు. ఇది ఇంద్రియ సీమ. ఇది చాలా సంకుచితమైంది; సత్యమేమో సర్వవ్యాపకం.

ఇంద్రియాలు టీ స్పూనులయితే, అస్తిత్వం (Existence) మహాసాగరం. ఈ టీస్పూనుతో ఎవరన్నా సముద్రాన్ని కొలవగలరా? టీస్పూనులో సాగర దర్శనం కాదు. కాని టీస్పూనులో ఉన్నది కూడా సముద్రమే అనటంలో సందేహంలేదు; కాని గుణభేదం ఏర్పడింది. ఎక్కడ సముద్రం యొక్క అలలు తుఫానులు, ఆ గాంభీర్యం, ఆ లోతు, హిమాలయ పర్వతాలు దానిలో వదిలినా కనిపించని ఆ స్థితి! ఈ టీస్పూనులో ఆ లోతు లేదు, అలలు లేవు, వాటి లయబద్ధ నృత్యాలు లేవు, ఆ తుఫానులు కూడ ఉండవు. చూడండి- యిది కూడ ఆ సముద్రజలమే అయినా ఎంత గుణపరివర్తన జరిగిందో! పరిమాణము గుణము మాత్రమే కాదు, ఉపయోగం కూడ తగ్గింది. సముద్రంలో మనం మునగగలం, టీస్పూనులో కాదు.

ఇది ఇంద్రియస్థితి. వీటిలో మనకు కనిపించేది ఆ విరాట్ యొక్క అంశమే కాని అది అత్యంత క్షుద్రాంశం. దానిలో కలపటానికి అనంతమైన జల సముదాయం దొరకకపోతే దానిని సముద్రమని మనం ఏనాటికి పిలవలేము.

కాని అదృశ్యమైనది ఏది పొందాలన్నా శ్రద్ధ అవసరం. శ్రద్ధ అంటే ఏదైతే ఇంకా చూడలేదో దానిపై నమ్మకం. శ్రద్ధ అంటే తెలియనిదానిలోకి దిగటానికి నడుంకట్టే సాహసం.

అందుకే ఈ శ్రద్ధను పిచ్చితనమన్నాం. బౌద్ధికులు (బుద్ధికి ప్రాధాన్యం ఇచ్చేవారు) తమకు తెలిసింది, తమ ఇంద్రియాలకు అందేది అయినదాంట్లో నిలిచిపోతారు. దానిని దాటితే విరాట్ అనే అరణ్యం ఉంటుంది. దానిలో తప్పిపోతామేమోనని వారు భయపడతారు. ఆ సాహసానికి సిద్ధపడే స్థితిని శ్రద్ధ అంటారు.

WWW.MOHANPUBLICATIONS.COM

శ్రద్ధలో సాహసం వున్నా ఖచ్చిత గ్యారంటీ లేదు. ఎవరిస్తారు గ్యారంటీ ? ఇందులో జీవిత భీమ (Life Insurance) కూడాలేదు. ఈ సాహసంలో వ్యక్తి గమ్యాన్ని చేరవచ్చు, చేరలేకపోవచ్చు. పోని అది పొందలేకపోయినా క్షేమంగా వెనక్కు తిరిగివస్తాడన్న నమ్మకం కూడా లేదు. సాగరాన్ని చేరిన నది లాగ విరాట్‌ను చేరినవారు ఎవరూ తిరిగి రాలేదు. కాని ప్రతి నదీ సాగరంగా మారే సౌభాగ్యాన్ని పొందింది.

అందుకే శ్రద్ధను ఒక రకమయిన పిచ్చితనమన్నాం. కొంచెమన్నా ఈ పిచ్చి ఉన్నవారే ఈ లోకంలో సుఖంగా బ్రతకగలరు. నిజానికి కొంచమైన శ్రద్ధ లేనిది బ్రతుకు దుర్భరమౌతుంది. మీ ఆవిడ చేత మీరు ఒక దోశ తినగలరా? ఏమో ఆవిడ విషం కలిపిందేమో! రోడ్డుపై నడవగలరా? మీ శత్రువు ఎవరన్నా మిమ్మల్ని చంపడానికి ఎదురుగా వున్న మూలలో లారీ సిద్దంగా ఉంచాడేమో! ఏ కప్పు కిందైనా పడుకోగలరా? అది మీపై కూలిపోతుందేమో! ఈ విధంగా ఊపిరి పీలవడం కూడా దుర్భరమౌతుంది. కాని అదే జీవితాన్ని శ్రద్ధతో నింపుకుంటే, శక్తి చిన్నదైనా ఆకాంక్ష విశాలమైంది అవుతుంది. మానవుడు తనకు ఎంతో దూరంగా ఉన్న తారలను చేరుకోవడానికి ప్రయత్నిస్తాడు. ఆకాశంలో పక్షిలాగా ఎగరటానికి ప్రయత్నిస్తాడు.

ఒక రైతు శ్రద్ధ ఉంటేనే పొలంలో విత్తనాలు చల్లుతాడు. లేదా ఎవడికి తెలుసు అవి మొలకెత్తుతాయో లేదో! అన్ని విత్తనాలు అన్ని కాలలో మొలకెత్తవు అని వదిలేస్తాడా? నిన్నటివరకు అయినట్లు రేపు అవుతుందో లేదో! ఈ రోజయితే సూర్యుడు ఉదయించాడు, కాని రేపు ఉదయిస్తాడో లేదో? వీటికి ఎవరూ జవాబు ఇవ్వలేరు. అలా అని పనులు మానుకోలేం.

నిజానికి ఈ సూర్యుడు ఏదో ఒక రోజు ఉదయించడని కూడా శాస్త్రజ్ఞులు అంటారు. దీపంలో నూనె అయిపోగానే దీపం అరిపోవడం సహజం. అలాగే సూర్యుడిలోని శక్తి కూడా రోజురోజుకు క్షీణిస్తోంది. మనకు వెలుగునిచ్చినంతమేరకు ఆయన తగ్గిపోతున్నాడు. మరి ఆయన ఆరిపోయే దినం రేపేనేమో? అయినా రేపు సూర్యనారాయణుడు ఉదయిస్తాడనే శ్రద్ధతోనే ఈ రోజు మనం సుఖంగా నిద్రిస్తున్నాం.

నమ్మకం లేని వర్షాన్ని, సూర్యుణ్ణి, విత్తనాలను నమ్ముకొని కనిపించని రేపటి పంటపై ఆశతో, చేతిలో ఉన్న కాసిని గింజలను నేలపాలు జేస్తాడు రైతు. కాని బుద్ధిమంతులు చెప్పే సామెత ఏమిటి - "పొదలో ఉన్న రెండు పక్షులకన్నా చేతిలో ఉన్న ఒక పక్షి ఉత్తమం" అని కదా! కాని శ్రద్ధావంతుడు చేతిలోఏమి ఉన్నా, ఎంత ఉన్నా, ఇంకా కనిపించనిదాని కొరకు దానిని త్యాగం చేస్తాడు.

WWW.CHINNAPUBLICATIONS.COM

అప్పుడే వికాసం సాధ్యమవుతుంది. బుద్ధిమంతుల మాట విన్నావంటే జడుడివౌతావు. పిచ్చివాళ్ళ మాట విను.

ఈ లోకంలో బలహీనులు మాత్రమే శ్రద్ధా, విశ్వాసం అనే ముసుగు వేసుకుంటారని కొందరి అభిప్రాయం. కాని అది సరియైంది కాదు. నిజానికి శ్రద్ధాళువే శక్తిశాలి. శ్రద్ధ లేనివాడే బలహీనుడు. అతడు తన బలహీనతను కప్పిపుచ్చుకోవటానికి తర్కాన్ని ఆశ్రయిస్తాడు. అతడంటాడు - ఎప్పటివరకైతే నాకు ప్రమాణం లభించదో, అంతవరకు నేనెలా ఒప్పుకోను? కాని శ్రద్ధాళు వంటాడు- "జీవితంలో కొన్ని విషయాలను ఒప్పుకుంటే కాని ప్రమాణం లభించదు". నీవు ఒప్పుకోకపోతే అసలు ప్రమాణమే లభించదు.

ఉదాహరణకు ప్రేమ విషయం తీసుకోండి - "ప్రేమ అనేది ఒకటి ఉందని నాకు ప్రమాణం లభిస్తేనే ప్రేమిస్తాను". అప్పుడు మనం ఏమంటాం? ప్రేమ అనేది ఒక భావన నాయనా, అది అనుభవమే కాని దానికి ప్రమాణం లేదు. వెంటనే ఆ మూర్ఖుడంటాడు - లేదు లేదు ముందు నేను ప్రేమశాస్త్రాన్ని అర్థం చేసుకున్న తరువాత, అందులో పొరపాటు లేదని నిర్ణయించుకున్న తరువాత, అన్ని రకాలుగా దాన్ని పరీక్షించిన తరువాత ప్రేమిస్తాను. లోకంలో అంతా ఆ వ్యక్తిలా తయారవుతే ఈ ప్రపంచంలో అసలు ప్రేమనేదే ఉండదు. శ్రద్ధాళువుల కారణంగానే ప్రేమ ఈ జగత్తులో ఇంకా బ్రతికి ఉంది. ఆ శ్రద్ధాళువులంటారు - "ముందు ప్రేమిద్దాం, తరువాత తీరికగా పరీక్షించుకోవచ్చు".

శ్రద్ధ ఒక దుస్సాహసం. ఇది బలహీనులకు చేతనయ్యేది కాదు. అత్యంత శక్తిశాలులలకు మాత్రమే ఇది సాధ్యమవుతుంది. వారే సుఖించగలరు చివరికి. ఒక స్వామి నాకు ఒకసారి ఒక చక్కటి కథ చెప్పాడు. ఒక వ్యక్తి తన ఎనిమిది సంవత్సరాల కుర్రవాణ్ణి వెంటబెట్టుకొని కాలినడకన తీర్థయాత్రలకు ప్రయాణ మయ్యాడు. ఒక కీకారణ్యముగుండా వారు సాగిపోతున్నారు. అది సంధ్యా సమయం. ఆదిత్యుడి తేజస్సు క్షీణించింది. చెట్లయొక్క దట్టమైన ఆకుల సందుగుండా నీరెండ నీరసంగా పడుతోంది. పడమటి దిక్కు ఎఱ్ఱనైంది. గూళ్ళకు చేరుకుంటున్న పక్షులు కోలాహలంగా అరుస్తున్నాయి. నెమళ్లు నృత్యం చేస్తున్నాయి; జింకలు, కుందేళ్ళు గంతులు వేస్తున్నాయి. మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగిస్తూ ఎంతో మనోహరంగా ఉంది వాతావరణం. తండ్రి వెనుక నడుస్తున్న పిల్లవాడు అందమైన పొదలను చూసి ఆగిపోయాడు. ఆ పూలపై పరిభ్రమిస్తున్న తుమ్మెదలను చూస్తూ మైమరచిపోయాడు. చీకటి పడకముందే అడవి దాటాలని ఆతృతపడుతున్న తండ్రి, తనయుడు వెనుక వస్తున్నాడో లేదో చూసుకోకుండా వేగంగా ముందుకు సాగాడు. ఒక పది నిముషాల తరువాత కొడుకు వెంటలేడని

WWW.MOHANPUBLICATIONS.COM

గ్రహించి, వెనక్కు వచ్చి వెతకడం మొదలుపెట్టాడు. తండ్రిని కానక తనయుడు అడవిలో తప్పిపోయాడు. అడవిలో క్రమక్రమంగా చీకట్లు అలముకుంటున్నాయి. తండ్రీ కొడుకులిద్దరూ హడావుడిగా కంగారుగా గుండెనిండా దిగులు నిండగా ఒకరినొకరు వెతుక్కుంటున్నారు. ఆ వెతకడంలో తనయుడు ఒక ఎత్తయిన మట్టిదిబ్బ మీదికి చేరుకున్నాడు. క్రింద అంతా చీకటిగా ఉన్నా, ఎత్తుగా ఉన్న కారణంగా ఆ దిబ్బమీద ఇంకా కొంత వెలుతురు ఉంది. ఆ దిబ్బ క్రిందికి చేరిన తండ్రికి కుమారుడు కనిపించాడు. ఆనందంతో పిచ్చిగా కేక వేశాడు. "అరేయ్ బాబూ, నేనిక్కడున్నానురా!" తండ్రి పిలుపు వినిపించినా క్రింద చీకటిగా ఉన్నందువల్ల తనయుడికి తండ్రి కనిపించలేదు. "ఎక్కడున్నావు నాన్నా! నువ్వు నాకు కనిపించడం లేదు" అంటూ బిగ్గరగా ఏడవడం మొదలెబెట్టాడు. తండ్రి అంటాడు - ఏడవకురా బాబు, నేను సరిగ్గా నీ క్రింద నిలబడి వున్నాను, సూటిగా క్రిందికి దూకెయ్యి, నేను పట్టుకుంటాను అన్నాడు దృఢకాయుడు, ఆజాను బాహుడైన ఆ తండ్రి. కాని కనిపించని తండ్రి మాట నమ్మి దూకడం ఎలా? నాన్న పట్టుకోలేకపోతే, లేదా ఆయన ఉన్నచోట నేను దూకలేకపోతే గాయాలు తగలవూ! ఏ రాతికైనా తగిలి తల పగిలిపోతుందేమో! ఇలా జరిగిపోతున్నది, తనయుడి తార్కిక ఆలోచన. ఇలాగే కొద్దిసమయం గడిస్తే ఆ దిబ్బమీదున్న వెలుతురు కూడా క్షీణిస్తుంది. ఆ తరువాత ఆ రాత్రికి వారు కలుసుకోవడం అసంభవం. ఆకలితో అలమటిస్తూ, చలికి వణుకుతూ, ఆ పసివాడు రాత్రికి ఆ అడవిలో గడపాల్సిందే. ప్రారబ్ధం సరిగా లేకపోతే అసలు ఆ కాళరాత్రిలో అతడిని ఏ క్రూరమృగమైనా భక్షించవచ్చు. మంచిచెడులను, జరుగబోయే అనర్థాన్ని తర్కిస్తూ అక్కడ ఉండిపోవడం మంచిదా? లేక కనపడని ఆ తండ్రిని నమ్మి గుడ్డిగా క్రిందకు దూకి, ఆ తండ్రి వెచ్చని ఒడిలో, ఆయన సంరక్షణలో కరిగిపోయి సుఖాన్ని అనుభవించడం మంచిదా?

శ్రద్ధ ఒక రకమయిన పిచ్చి. నాలుగువైపులా ఎడారి ఉన్నా, ఎక్కడా పచ్చదనం కనిపించకపోయినా శ్రద్ధ పచ్చదనం కనిపిస్తుందని నమ్ముతుంది, పూలు వికసిస్తాయని విశ్వసిస్తుంది. ఒక్క చుక్క నీరు లేకపోయినా తృష్ణ తీరుతుందని నమ్ముతుంది. నాలుగువైపుల ఆకులు రాలుతున్నా శ్రద్ధలో అంతా వసంతమే. శ్రద్ధలో సదా వసంతఋతువే ఉంటుంది. శ్రద్ధ వసంత ఋతువునొక్కదాన్నే ఎరుగుతుంది.

హిందూ సాంప్రదాయంలో సన్యాసులకు కాషాయం నిర్ణయించబడింది. హిందీలో ఈ రంగును 'వాసంతరంగు' అంటారు. ఇది వసంతంయొక్క రంగు. సన్యాసంలో వసంతసౌందర్యముంది, వసంతం యొక్క యౌవనం ఉంది.

WWW.MOHANPUBLICATIONS.COM

పరమాత్మ అనే వసంతం యొక్క ఆశ వుంది. ఇది ఉదయిస్తున్న సూర్యుడి రంగు. ఉజ్వల భవితవ్యానికి ప్రతీకం. ఇది దేశం కోసం ప్రాణాలొడ్డిన వీరుల రంగు. ఈ రంగులో వారు ఎంతగా తన్మయులౌతారంటే, అపరిచితుడైన పరమాత్మ కొరకు వారు శరీరం, మనస్సు, ప్రాణం, ఇంద్రియాలన్నీ సమర్పిస్తారు.

శ్రద్ధ, బూడిదతో కూడా నిప్పు గురించి మాట్లాడిస్తుంది. నిప్పును వెతుకుతుంది. అంతా మృత్యువు వ్యాపించిన మరుస్థితిలో శ్రద్ధ అమృతం యొక్క రహస్యాన్ని వెతుకుతుంది.

నిజానికి ఈ ప్రపంచంలో మృత్యువు తప్ప ఏముంది? కొందరు చనిపోయారు, కొందరు చనిపోతున్నారు, ఇంకా కొందరు చనిపోతారు. ఈ సంసారంలో మృత్యువు కాక నిశ్చతమైనది వేరొకటి లేదు. శ్రద్ధను వదిలిపెట్టి చూస్తే ఒక్క మృత్యువే యథార్థం. మిగిలినదంతా శ్రద్ధ. జన్మ తరువాత నిశ్చితమైనది మృత్యువొక్కటే ; తక్కినదంతా అనిశ్చితమే. పుట్టిన ప్రతివాడు చస్తాడని ఖచ్చితంగా చెప్పవచ్చు. కాని ఏం చేస్తాడు, ఏమౌతాడు, ఏం సాధిస్తాడు అంటే ఎవరు చెప్పలేరు.

నిజమైన తర్కవాది ఒక్క మృత్యువులో తప్ప ఇంక దేనిలోనూ విశ్వాసం ఉంచకూడదు. ఎందుకంటే తక్కినవన్నీ అనిశ్చితమే. అందుకే పశ్చిమ దేశాలలో తర్కవాదం బాగా పెరిగిపోయి, నిరాశామేఘాలు కమ్ముకొని చివరకి జీవితం నిస్సారమని ఎంచి ఆత్మహత్యలకు లోనౌతున్నారు. జీవితమంతా అర్థహీనమైనవారు మృత్యువులోనే శరణు పొందుతున్నారు.

శ్రద్ధ అంటే - తుఫాను యొక్క భయంకరమైన అలలతో చిక్కిన వాన. ఎప్పుడు మునిగిపోతుందో తెలియకుండా ఉన్న స్థితిలో, కాప్టెన్‌కూడా నిరాశకు లోనయిన సందర్భంలో, శ్రద్ధావంతుడు తీరాన్ని గురించి మాట్లాడతాడు. తీరాన్ని చేరగలమని విశ్వసిస్తాడు. నువ్వు శ్రద్ధావంతుణ్ణి ముంచలేవు. ఎందుకంటే అతడు మునిగినా తీరాన్ని (చేరుతాడు) చేరగలడు.

ఒక శ్రద్ధావంతుడైన వ్యక్తి ఒక ఓడలో తన భార్యను వెంటబెట్టు కొని ప్రయాణిస్తున్నాడు. సముద్రం మధ్యలో భయంకరమైన తుఫాను ప్రబలింది. ఇక అందరు ప్రాణాల మీద ఆశలు వదులుకున్నారు. పడవంతా ఊగిపోతోంది. ఆ వ్యక్తి మాత్రం ఆనందంగా చిరునవ్వు చెరగని ముఖంతో కూర్చొని ఉన్నాడు. ఆయన భార్య కంగారుగా అడిగింది. మీరేమిటండీ అంత నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారు. అయ్యో! మన పిల్లలను అనాథలుగా చేసి మనం ఈ నడి సముద్రంలో మునిగి మరణించవలసిందేనా? అని విలపించటం మొదలుపెట్టింది. ఆ వ్యక్తి ముఖంలో రంగులు మారాయి. కాసేపు గంభీరంగా ఏదో ఆలోచిస్తూ

WWW.MOHANPUBLICATIONS.COM

ఉండిపోయాడు. తరువాత జేబులో నుండి పిస్తోలు తీసి ఆవిడకు గురిపెట్టాడు. ఆవిడతో అన్నాడు--ఈ గురిపెట్టిన తుపాకీ చూస్తే నీకేమనిపిస్తుంది? అంత విషాదస్థితిలో కూడా ఆవిడ నవ్వి “పరాచికాలకు ఇది సమయమటండీ! ఆ పిస్తోలు ఇంకెవరి చేతిలోనన్నా ఉంటే నాకు భయంగానీ, నావారైన మా చేతిలో వుంటే నాకేం భయం ” అంది. అతడు నవ్వుతూ తుపాకిని జేబులో పెట్టుకొని “ ఈ తుఫాను కూడా నా ప్రియతముడి చేతులోని తుపాకీలాంటిదే ” అన్నాడు.

ఓడ తుఫానులో చిక్కుకుంది. తుఫాను అలే ఓడగా మారింది. శ్రద్ధావంతుడికి తరంగమే పడవగా మారుతుంది. అమావాస్య రాత్రిలో కూడ శ్రద్ధ పౌర్ణమిని చూస్తుంది.

పరమాత్మవైపు తిరిగినవారినే శ్రద్ధ వెతుకుతుంది. పరమాత్మ నుండి దూరంగా ప్రయాణించదలుచుకున్నవారే తర్కాన్ని వెతుకుతారు. పరమాత్మవైపు ప్రయాణించదలుచుకున్నవారు శ్రద్ధను నమ్ముకుంటారు.

మన బుద్ధి ప్రమాణానికి అందేదాన్ని తర్కమంటారు. చాలామంది తమ బుద్ధికి అందేదాన్ని స్వీకరిస్తారు. కానీ పరమాత్మ మన బుద్ధికి అతీతుడు. బుద్ధి కన్నా పెద్దవాడు, బుద్ధికన్నా లోతైనవాడు, బుద్ధి కన్నా మొదటివాడు. అందుకే పరమాత్మ బుద్ధి ప్రమాణానికి, తర్కానికి అందడు. తనకు అందలేదు కనుక బుద్ధి, పరమాత్మ అనేవాడే లేడంటుంది.

నిజానికి బుద్ధి ప్రమాణానికి అందేవన్నీ క్షుద్రవస్తువులే. రాళ్ళు రప్పలు మొదలైన స్థూల భౌతికవస్తువులే బుద్ధి తర్కానికి అందుతాయి. సూక్ష్మతత్వాలు అందవు. డబ్బులు బుద్ధి ప్రమాణానికి అందుతాయి, ప్రేమ అందదు. పదవి, ప్రతిష్ఠ బుద్ధి ప్రమాణానికి అందుతాయి - కావ్యం, సౌందర్యం, సంగీతం అందవు.

శ్రద్ధ అనేది బుద్ధి ప్రమాణానికి అందని తత్వంవైపు ప్రయాణం. జీవితంలో బుద్ధి ప్రమాణానికి అందనివి చాలా వున్నాయి. అలా అందకపోవటమే మంచిది. లేకపోతే జీవితమందా వ్యర్థమయ్యేది. అన్నీ ప్రమాణానికి అందేవయితే బుద్ధికి అతీతమయినవి ఏవీ ఉండవు. మరి అప్పుడు బుద్ధిని ఎక్కడ సమర్పించగలం? నీ బుద్ధి శరణు పొందవలసిన చరణాలు కావాలి కదా!

శ్రద్ధ అంటే ... నాలో దాహం వుంది కనుక జలమనేది ఖచ్చితంగా వుంది. ఇంతకుమించి ఇంకే ప్రమాణం కావాలి? నీరెక్కడుందో ఇంకా తెలియదు, నీరు కనిపించడం లేదు. దగ్గరలో ఎక్కడైనా ఉన్నట్టు వార్త కూడా లేదు. కాని నాలో దాహం ఉంది. నీరనేది లేనిదే నాకు దాహం కలుగదు. కనుక ఖచ్చితంగా నీరు ఎక్కడో వుండే తీరాలి. భోజనం లేనిదే ఆకలి ఎలా వుంది? అలాగే నాలో

WWW.MOHANPUBLICATIONS.COM

పరమాత్మ దర్శన లాలసత, కోరిక వున్నాయి కనుక ఖచ్చితంగా పరమాత్మ ఉండి తీరాలి. లేకపోతే నాకు ఈ లాలసత ఎలా కలుగుతుంది?

శ్రద్ధ వస్తువును బయట వెతకదు. లోపల ఆ వస్తువు ప్రాప్తియొక్క ఆకాంక్షను చూడటం ద్వారా వస్తువుందని నిర్ధారిస్తుంది. ఇక మొదలవుతుంది వెతకడం.

పిల్లవాడు పుట్టినప్పుడు శ్వాస పీలవడం ఎలాగో కూడా అతనికి తెలియదు. ఇప్పటివరకు వాడు ఊపిరి పీల్చలేదు. 9 నెలలు తల్లి గర్భంలో వుంటూ తల్లి పీల్చే శ్వాసతోనే కాలం గడిపాడు. పిల్లవాడు తల్లి గర్భంలో నుండి బయటికి వచ్చిన కొన్ని మొదటి క్షణాలు తల్లిదండ్రులకు, డాక్టర్లకు పెద్ద అలజడి. పిల్లవాడు ఏడుస్తాడో? లేడో? వాడు ఏడవకపోతే వీళ్ళు ఏడవాలి, వాడు ఏడిస్తే వీళ్ళు నవ్వాలి. ఎందుకంటే ఏడవటం ద్వారానే ఊపిరి పీలుస్తాడు. ఏడవటం ద్వారా వాడు గొంతుయొక్క ద్వారాన్ని శుభ్రం చేసుకుంటాడు. వాడి ఊపిరితిత్తులు ఒక్కసారిగా తెరుచుకుంటాయి, ఊపిరి పీలవడం మొదలవుతుంది. మరి ఇంతవరకు వాడు ఊపిరి పీల్చలేదు కదా మరి ఇప్పుడెలా నేర్చుకున్నాడు? ఎవరు నేర్పారు వాడికి శ్వాసించడం? వాడికి లోపల బ్రతకాలనే ఆకాంక్ష ఉండటంవల్లనే వాడు శ్వాసించ గలిగాడు. ఆకాంక్ష ఉంది కనుకనే జీవనం వుంది. ఇదే శ్రద్ధ.

పిల్లవాడికి ఆకలి అయింది. వాడు తల్లి స్తన్యాన్ని వెతకటం మొదలెడతాడు. ఆకలి వుంది కనుక స్తన్యం కూడా ఉండి తీరాలి. వాడు ఇంతకుముందు ఎప్పుడూ స్తన్యపానం చేయలేదు. కాని ఇప్పుడు ఎవరూ నేర్పకుండానే పాలు త్రాగగలుగు తున్నాడు. ఇది ఎంత చమత్కారం! ఇందులో శిక్షణవ్యవస్థ లేనేలేదు. శిక్షణ వ్యవస్థ ఉంటే ఎంతో ప్రమాదం. కిండర్‌గార్టెన్ స్కూల్లోకి పంపాలంటే 3-4 సంవత్సరాలు పడుతుంది. అప్పుడుగాని వాడు పాల తాగడం నేర్చుకోడు. అప్పుడు ఇంకేం నేర్చుకుంటాడు? వాడు అప్పటికి చచ్చి ఊరుకుంటాడు. ఆ పరమాత్మ యొక్క విచిత్ర సృష్టి చూడండి. తల్లి ఉంటుందని విశ్వాసం, ఆవిడ స్తన్యంలో పాలుంటాయనే శ్రద్ధ. నీ హృదయంలో పరమాత్మ యొక్క ఆకాంక్ష ఉంటే ఖచ్చితంగా ఆయన ఉండి తీరాలి. ఇదే శ్రద్ధ.

మొదట నాకు స్తన్యం యొక్క ప్రమాణం కావాలని పిల్లవాడు తర్కించడు. పాలయొక్క ప్రమాణం అడగడు. పాలల్లో ఉండే పౌష్టికత యొక్క ప్రమాణం అడగడు. కాని అన్ని ప్రమాణాలు వాడికి లభిస్తాయి.

తర్కంలో మొదట ప్రమాణం, తరువాత అనుభవం ఉంటుంది. శ్రద్ధలో మొదట అనుభవం, తరువాత ప్రమాణం ఉంటుంది.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


నాకు ఆ పరమాత్మయొక్క దర్శనం లభించాలని ప్రార్థించండి. నేను గుడ్డివాణ్ణి, కాని ప్రకాశం గురించి మాట్లాడతాను. గుడ్డితనంలో కూడ ప్రకాశంపై విశ్వాసం. ఈ శ్రద్ధవల్లే అంధత్వం అంతమౌతుంది.

ఈ ప్రపంచంలో అన్నిటికి మూలం శ్రద్ధ. ఎవరి దగ్గరయితే శ్రద్ధ వుందో వారు ధనవంతులు. శ్రద్ధ లేనివారికంటే దరిద్రులు ఈ ప్రపంచంలో లేరు. ఎవరి దగ్గరయితే శ్రద్ధ వుందో వారి దగ్గర వసంతముంది.

అంతా శ్రద్ధను వెంటబెట్టుకు పుడతారు. తర్కం, ఇక్కడికి వచ్చాక నేర్చుకుంటారు. శ్రద్ధ పరమాత్మ వద్దనుండి తెచ్చుకుంటారు. శ్రద్ధ ఎవరూ నేర్చుకోవలసిన పనిలేదు. కాని తర్కం నేర్చుకు తీరాలి.

తర్కానికి శాస్త్రముంది. శ్రద్ధకు ఏ శాస్త్రమూ లేదు. తర్కం నేర్వడానికి విశ్వవిద్యాలయాలున్నాయి, శ్రద్ధకు ఏ విశ్వవిద్యాలయం లేదు. శ్రద్ధ నేర్చుకోవలసిన అవసరం లేదు. అది మనవెంటబెట్టుకు వచ్చాం. కానీ ఇక్కడికి వచ్చాక దాన్ని ఎలా ఉపయోగించుకోవాలో మర్చిపోయాం. విపరీతంగా తర్కం నేర్చుకోడమే శ్రద్ధను మర్చిపోవడానికి కారణం అయింది.

ఆ తర్కాన్ని వదిలిపెట్టండి. శ్రద్ధాద్వారాలు తెరవండి. కొద్ది సమయం వరకు మీ బుద్ధికి విశ్రాంతినీయండి. అమాయకులు కండి, పసివాళ్ళవండి. ఈ అమాయకత్వంలోనే సర్వాధిక మహత్వపూర్ణ అనుభూతులు మీ జీవితంలోనికి దిగివస్తాయి. ఈ శ్రద్ధాద్వారం గుండా ప్రేమ ప్రవేశిస్తుంది. సౌందర్యం ప్రవేశిస్తుంది, సత్యం ప్రవేశిస్తుంది. ఏదో ఒకరోజు ఈ ద్వారం గుండానే పరమాత్మ కూడా ప్రవేశిస్తాడు. శ్రద్ధయే నీ హృదయంలోనికి పరమాత్మ ప్రవేశించే ద్వారం.

## 11. సురభి - సుమనము

**హర్ సుమన్ కా సురభిసే యహ అన్‌లిఖా అనుబంధ్ ।**
**అనిల్ కో సోంపేబినా యదిమై ఝురూం సౌగంధ్ ॥**

ప్రతి పుష్పానికి సుగంధంతో ఒక వ్రాయని అనుబంధం (Unwritten contract) ఉంది. అదేమిటంటే తనలోని ఈ సుగంధాన్ని గాలికి అందించనంతవరకు తాను రాలదట.

“విలియమ్ రేక్” ఒక మానసిక వైద్యుడు (Psychriatist) . ఆయన ఒక రోగికి కొద్ది రోజుల నుండి మనోవిశ్లేషణ (Psycho Analysis) చేస్తున్నాడు. రోజూ ఆ రోగిని ఆయన మూడు గంటలకు రమ్మన్నాడు. ఒకరోజు ఆ రోగికి ఆలస్యం అయింది. గం. 3-15 నిముషాలకు ఆ రోగి రొప్పుతూ లోపలికి వచ్చి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


"క్షమించండి, ఆలస్యం అయింది'' అన్నాడు. విలియమ్ రేక్ నవ్వుతూ "నువ్వు సరిగ్గా సమయానికి వచ్చావు లేదా నేను ఇక నా పని మొదలుపెట్టేవాణ్ణి'' అన్నాడు. ఆ రోగి ఆశ్చర్యంగా చూసి "మీరు మనోవిశ్లేషణ చేసేది నాకు, నేను రాకపోతే మరెలా చెయ్యగలరు?'' అన్నాడు. ఆయన "పూలు నిర్జనస్థలంలో సుగంధాలు వెదజల్లుతూ మీరు దాన్ని అర్థం చేసుకోగలరు. కానీ ఒక వ్యక్తి ఆ పని చేస్తే మీరు అర్థం చేసుకోలేరా? నీవు నాకొక నిమిత్తానివి మాత్రమే. నేను చేసే ఈ పని నీ కొరకు కాదు, ఇది నా ఆనందం కొరకు''. నట్టడవిలో జనసంచారం లేనిచోట పూవు సుగంధాలు వెదజల్లుతుంటే దానినెవరూ పిచ్చిది అనరు. కానీ మనిషిని అంటారు. అడవికాచిన వెన్నెల అనే సామెత ఉండనే ఉంది కదా!

పూజ్యగురుదేవులు జీవన్ముక్తులై కూడా ఎన్నో సంవత్సరాల నుండి తంత్రప్రచారం చేస్తున్నారు. ఎందుకు? కారణమేమిటి? సిద్ధార్థుడు బుద్ధుడైన తర్వాత కూడా నలభై సంవత్సరాల వరకు జ్ఞానప్రచారంలోనే ఉన్నాడు. ఆలోచించండి - ఈ మహాత్ములకు ఇంకా శరీరంతో ఉండవలసిన పని ఏమిటి? మహావీర జైనుడు పరినిర్వాణం పొంది తీర్థంకరుడైన తర్వాత కూడా ఇలాగే శరీరంతో ఉన్నాడు.

ఈ పనికిరాని చెత్తకుండి లాంటి శరీరాన్ని మోస్తూనే ఉన్నాడు, కారణ మేమిటి? పరమసత్యాన్ని ఎరిగిన మహాత్ముడికి మరుక్షణం వాసనా రాహిత్య మవుతుంది. అక్కడినుండి కరుణ ఉత్పన్నమౌతుంది. వాసనలో ఉన్న శక్తే కరుణలో పనికి వస్తుంది.

మనం వాసనలో జీవిస్తాం. అదే మన జీవితం. వాసన అంటే మనం ఏదో పొందటానికి జీవిస్తాం; అదే కరుణగా మారినప్పుడు ధార వెనక్కు తిరుగుతుంది. ఇక, పుచ్చుకునే దగ్గర ఇవ్వడం మొదలుపెడతాం. కానీ విచిత్రం చూడండి - వాసనలు, కోరికలతో నిండి వున్నవాణ్ణి మనం సామ్రాట్టు అంటాం. కరుణామూర్తి అయి జీవించేవారిని భిక్షు, బికారి, ఫకీరు మొదలైన పేర్లతో పిలుస్తాం.

పట్టెడన్నమో, రెండు రొట్టెలో అడగటానికి వచ్చి ఇంటిముందు నిలబడ్డ బుద్ధుడు మన కండ్లకు భిక్షువు. అయినా కూడా అందుకు ఒప్పుకుంటాం. ఆయన మననుండి పుచ్చుకునేది చాలా విలువ తక్కువది. ఇచ్చేదేమిటో మనకు కనిపించదు. ఆ కనిపించని వస్తువేమో అమూల్యమైంది. ఆయన మనకు ఏదో ఇస్తున్నాడని తెలిస్తే అసలు మనం దాన్ని స్వీకరించడానికి ముందుకు రాము. దానికి మన అహంకారం అడ్డువస్తుంది. అందుకే ఆ కరుణామయుడు ఎంతో విలువైంది మనకు ఇస్తూ కూడా తాను బికారిలాగా నటిస్తాడు. ఆయన మనదగ్గర రెండు రొట్టెలు అడుక్కుంటే మన అహంకారానికి సంతుష్టి కలుగుతుంది.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


నిర్వాణ ఉపనిషత్ ఋషి "కరుణైవ కేలిః" (ఆ మహాత్ముడికి కరుణ ఒక క్రీడ) అంటాడు. కరుణ అంటే ఇతరులకు ఇవ్వడానికి జీవించడం. వాసన అంటే ఇతరుల నుండి స్వీకరించడానికి జీవించడం. వాసన బికారి, కరుణ సామ్రాట్టు. కానీ ఎవ్వరు ఇవ్వగలరు? ఎవడిదగ్గరయితే ఉందో అతడే ఇవ్వగలడు. మనం జీవితం అంతా అడుక్కుంటూనే బతుకుతున్నాం. ప్రేమ అడుక్కుంటున్నాము, ధనం అడుక్కుంటున్నాము, కీర్తి కూడా అడుక్కుంటున్నాము. గొప్ప గొప్ప రాజకీయ నాయకులు కూడా అడుక్కునేవారే. వారు ఓట్లు అడుక్కుంటున్నారు. రెండు రోజులు అతడి పేరు రోజువారి పేపరులో రాకపోతే అతణ్ణి అందరు మరచిపోతారు.

1917వ సంవత్సరంలో రష్యాలో లెనిన్ పదవికి వచ్చాడు. ఆయనకన్నా ముందు ప్రధానమంత్రిగా ఉన్న 'కరెన్స్కీ' 1960 వరకు బ్రతికే ఉన్నాడు. ఆయన చనిపోయినపుడు మాత్రమే ప్రజలకు ఆయన ఇంకా బతికే ఉన్నాడు అనే సంగతి తెలిసింది. ఒకప్పుడు రష్యాలోకెల్లా ప్రముఖుడైనవాడు, అమెరికాలో ఒక మూల అనామకుడిలాగా పచారీకొట్టు పెట్టుకొని చివరివరకు బతికాడు. ఆయనను పట్టించుకున్నవాడు లేడు. కానీ బికారిలాగా బతికిన బుద్ధుడు అందరి హృదయాలలో శాశ్వతంగా నిలచిపోయాడు. అడుక్కుతినేవాడిని ఎవరూ గుర్తు పెట్టుకోరు. ఇచ్చేవాడే శాశ్వతంగా నిలుస్తాడు. కనుక పైకి గొప్పవాళ్ళలాగా కనిపించే రాజకీయనాయకులు బికారులైతే అడుక్కుతినేవాళ్ళుగా కనిపించే మహాత్ములు సామ్రాట్టులు.

కరుణ ఆ మహాత్ములకు క్రీడ. కరుణ వారియొక్క 'పని' అనలేదు. ఎందుకంటే కర్మలో ఆనందం లేదు, క్రీడలో ఉంది. ఉదయం పూట చల్లని పిల్లగాల్పులలో సుగంధాన్ని ఆస్వాదిస్తూ అలా వ్యాహ్యాళికి వెళ్ళే వ్యక్తిని ఏ పనిమీద వెళుతున్నావు, ఎక్కడికి వెళుతున్నావంటే - ఆయన ఎక్కడికీ వెళ్లడంకొరకు నడవడం లేదు, "నాకే గమ్యం లేదు, ఊరికే అలా నడవడంలోనే ఆనందం ఉంది" అంటాడు. అదే వ్యక్తి పదిగంటలకు అదే దారిగుండా ఆఫీసుకు వెళుతున్నాడు, కానీ ఇప్పటి ఈ నడక క్రీడ కాదు, అది పని. అందులో ఆనందం లేదు. బుద్ధిహీనులు తమ క్రీడను కూడా పనిగా మార్చుకుంటారు. మహాత్ములు పనిని కూడా క్రీడగా మారుస్తారు.

కరుణ వారికి బరువు కాదు. అది క్రీడ. ఏ మహాత్ముడూ నేను ఇంతమందిని నిర్వాణమార్గంలో పెడతాననుకోడు. అలా అనుకుంటే వారు కూడా దుఃఖితులు కాక తప్పదు. ఈ అజ్ఞాన నిద్రలో ఉన్న జీవులను మేల్కొల్ప ప్రయత్నిస్తాం. మేల్కొంటే సంతోషం, లేకున్నా మాకు వచ్చే నష్టం ఏమీ లేదు. వారు మేలుకోకపోతే నెత్తికొట్టుకుంటూ బాధపడటం మాత్రం జరుగదు.

మహాత్ముడు తనవద్ద వున్న ఆనందం నలుగురికి పంచుతాడు. కర్మ పూర్తి కాకపోతే, ఫలం ఇవ్వకపోతే శ్రమంతా వ్యర్థమైనట్లు లెక్క. కానీ క్రీడలో గొడవ ఏమీ లేదు. ఆట ఎక్కడయినా ఆపవచ్చు. దానిలో ఫలితం గురించిన ఆలోచనే లేదు. శ్రమయొక్క ప్రసక్తి లేదు. కానీ కర్మలో అయితే ఫలాకాంక్ష నుండి బయటపడటం చాలా కష్టం. అదే కనుక క్రీడ అయితే ఫలం గొడవే లేదు.

భగవద్గీతలో కృష్ణపరమాత్మ చెప్పినదానికన్నా ఉపనిషత్ ఋషి ఒక అడుగు ముందుకు వెళ్ళి చెబుతున్నాడు - ఫలాకాంక్ష రహిత కర్మ గనుక కర్మ అయ్యేట్లయితే దానిలో తప్పక ఫలాకాంక్ష వచ్చి చేరుతుంది. కనుక కృష్ణుడు వాడిన కర్మ అన్న పదానికి క్రీడ అని అర్థం చెప్పాలి. అందుకే ఋషి "కరుణ ఆ మహాత్ముడికి కర్మ కాదు క్రీడ" అంటాడు. ఆయనలో తృప్తిని కోరే ఆకాంక్ష కానీ, భవిష్యత్తులో పూర్తి కావలసిన ఇచ్ఛ కానీ, ధనుస్సుపైన ఎక్కుపెట్టవలసిన వాసన అనే బాణం కానీ, ఛేదించవలసిన లక్ష్యం కానీ ఏదీ లేదు. అది ఒక ఆట. అందులో నృత్యం ఉంది. ఆనందం అతిశయించగా వచ్చే కిలకిలారావాలు ఉన్నాయి.

ఆయన హృదయంలో నిండిన ఆనందం పొంగి పొర్లి బయటకు వస్తున్నది. మొక్కలపై విరిసిన గులాబీలు తమ సుగంధాన్ని అప్రయత్నపూర్వకంగా వెదజల్లుతున్నాయి. ఆ మొక్కలు ఎవరన్నా మా అందాలు చూస్తున్నారా? మా సుగంధాలు ఆఘ్రాణిస్తున్నారా? అని ఆలోచించడం లేదు. ఒకవేళ జనులు వస్తుంటే, ఆ వచ్చేవారిలో చక్రవర్తులెవరైనా ఉన్నారా, వారికే ఈ సుగంధం ఇద్దాము, బీదవారినుండి ఈ సుగంధాన్ని దాచిపెడదాం అని అనుకోవడం లేదు. అవి ఎవరివల్లా ప్రేరేపించబడవు (Un addressed). వాటిక తమ అందాన్ని, సుగంధాన్ని దోచిపెట్టడమే తెలుసు. అది ఒక క్రీడ.

చైనాలో జన్మించిన మహానుభావుడు 'లా ఓత్సే', అరణ్యంలో ఒక కాలిబాట పక్కనున్న చెట్టుకింద కూచుని ఏదో మాట్లాడుతున్నాడు. దారివెంట వెళ్ళే వ్యక్తి ఒకడు ఆశ్చర్యపోతూ ఆయనతో ఇలా అన్నాడు - "ఇక్కడ నాకు వింటున్నవాళ్లు ఎవరూ కనిపించడం లేదు, మరి ఎవరికి చెబుతున్నారు?" ఆయనన్నాడు - "నాలో ఆవిర్భవించినదాన్నే నేను బయటపెడుతున్నాను". ప్రస్తుతం దీన్ని వినేవారు ఎవరూ లేకపోతేనేం? ఇంకెప్పుడన్నా రారా? ఈ ఆకాశం, ఈ గాలులు, ఈ చెట్లు, ఈ పక్షులు నా మాటలను దాచిపెడతాయి, వినగలవాడు వచ్చినప్పుడు తప్పక అవి ఈ విషయాన్ని అందిస్తాయి. ఇటువంటి మహాత్ములు పనిచేయడానికి కాదు, క్రీడించటానికి జీవిస్తారు. వారికి జీవితం ఒక సంగ్రామం కాదు, నృత్యం.

WWW.MOHANPUBLICATIONS.COM

# 12. ఇలా కూడా అవుతుంది

ఈ శరీరం ఒక ఖైదు. ఈ పంజరంలో జీవుడు సింహం లాగా బంధింపబడి ఉన్నాడు. చాలాకాలం నుండి బంధింపబడి ఉన్నాడు. ఈ పంజరమే తన ఇల్లనుకుంటున్నది ఆ సింహం. అలా అనుకుంటున్నా బాగానే ఉండేది. కానీ పంజరమే తాననుకుంటున్నది 'దేహోऽహం' - శరీరమే నేను.

అది దానిలో నుండి బయటపడాలంటే తానే ప్రయత్నించాలి. ఇంకెవరూ దానికి ముక్తినివ్వలేరు. సహాయం మాత్రం చెయ్యగలరు. అందుకే సద్గురువొచ్చి దానిని తట్టి, కొట్టి దానిలోని శౌర్యాన్ని మేల్కొలుపుతాడు. గాఢనిద్రలో ఉన్నదాన్ని లేపడానికి అదే మార్గం.

ఈ సంసారంలో అధికాంశానికి చెందిన వ్యక్తుల యొక్క సమస్య ఏమిటంటే వారు కర్మలో లేదా సాధనలో ప్రవృత్తులు కావాలంటే లోభమైనా వుండాలి, భయమైనా ఉండాలి. వ్యక్తిలో వివేకం ఉండాలి అని చెప్పడం ఎంతో సులభమే కాని ఈ సంసారంలో కోటానుకోట్ల మందిలో వేళ్ళపై లెక్కించదగ్గవారు మాత్రమే వివేకం వల్ల ప్రేరితులవుతున్నారు. కనుక వ్యక్తియొక్క అంతఃకరణలో దాగున్న లోభ, భయ ప్రవృత్తులను అంతం చేయ ప్రయత్నించడం కంటే వాటిని సదుపయోగం చేయడం మంచిది. గురువు భయప్రవృత్తిని ఆధారంగా చేసుకునే శిష్యుణ్ణి మేలుకొలుపుతాడు. ఈ సాధనలు చెయ్యకపోతే పతనమౌతావు, కొన్ని వేల జన్మలవరకు నీకు ముక్తి ఉండదు అని భయపెడతాడు. లేదా ఇది చేశావంటే ఆ ఉత్తమలోకాలు, అఖండానందం పొందుతావు అని ఆశ పెడతాడు. ఈ భయప్రవృత్తిని పెంచడం కొరకు ఒక్కొక్కసారి గురువుకు శిష్యుణ్ణి బాధపెట్టక తప్పదు కూడా. వాడి అహంకారాన్ని నాశనం చెయ్యడానికి గురువు, వాడు విలవిలలాడుతున్నా దెబ్బపై దెబ్బ కొడుతుంటాడు. దీనిని కబీర్‌దాసు కుండలు చేయడంతో పోలుస్తాడు. చక్రంపై తిరుగుతున్న పచ్చికుండయొక్క ఆకారాన్ని సంసిద్ధం చేయడం కొరకు ఒక చేతిని లోపలినుండి ఆధారంగా నిలిపి రెండచేత్తో కొడుతూ ఉంటాడు. అలాగే గురువు ఒకప్రక్క శిష్యుడికి అవసరమైన ప్రేమ, అప్యాయతలను అందిస్తూ కూడా అతడి బద్ధకాన్ని, అలసత్వాన్ని నిర్లక్ష్యాన్ని తొలగించడం కొరకు కఠినంగా కూడా ప్రయత్నిస్తాడు.

ఇదే నిద్రిస్తున్న సాధకుణ్ణి లేపే ఉపాయం. ఈ విధంగా నిద్రలేచిన చైతన్యశక్తితో శరీరం సహకరించదు. శరీరానికి ఆ చైతన్యప్రవంతిని తట్టుకోగల శక్తిలేదు. శరీరం చిన్నది, సర్వవ్యాపకత్వం అందులో ఎలా ఇమడగలదు? ఒక చిన్నగదిలో అనంతాకాశాన్ని బంధించగలరా ఎవరైనా? కనుక ఈ శక్తియొక్క స్ఫురణతో శరీరంలో ఉత్పాతం మొదలవుతుంది.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


బైబిల్ పాత నిబంధన (Old Testament) గ్రంథంలో ఒక విచిత్రమైన కథ ఉన్నది. 'జాకబ్' అనే అతడు ఈశ్వరుని వెతకడం మొదలుపెడతాడు. అతడు తన మొత్తం ఆస్తిని అమ్మేవేసి భార్య, పిల్లలు, సేవకులు, స్నేహితులు మొదలైనవారినందరిని దూరంగా పంపిస్తాడు. ఒక ఏకాంత నదీతీరంలో ఈశ్వరుడికొరకు ఎదురుచూస్తూ కూర్చుంటాడు. ఈశ్వరుడు దర్శనం ఇస్తాడు చివరికి.

కానీ విచిత్రం, జాకబ్ ఈశ్వరుడితో కుస్తీ పట్టడం మొదలుపెట్టాడు. ఒక రాత్రి అంతా వారి యుద్ధం నడిచింది. ఉదయానికి జాకబ్ పూర్తిగా ఓడిపోయాడు. ఇక ఈశ్వరుడు వెళ్ళిపోతుంటే జాకబ్ ఆయన కాళ్ళు పట్టుకొని 'నన్ను ఆశీర్వదించు' అన్నాడు.

ఈశ్వరుడు : నీ పేరేమిటి?

జాకబ్ : నన్ను జాకబ్ అంటారు.

ఈశ్వరుడు : ఈ రోజునుండి నీ పేరు జాకబ్ కాదు 'ఇజరాయల్'.

పాత నిబంధనలోని ఈ కథ (భాగవతంలోని కృష్ణ జాంబవంతుల యుద్ధం లాగా) సాధకుడి సాధన ఘర్షణకు ప్రతిబింబం. జీవత్వం లొంగిపోవటానికి ఒప్పుకోలేదు. శరీరం తన అంతాన్ని కోరుకోదు. అందుకే ఈ పరిచ్ఛిన్నత్వం అనంతంతో యుద్ధం చేస్తుంది. జీవత్వం త్వరగా (ఓడిపోతే) ఓటమినొప్పుకుంటే సమాధి కలుగుతుంది, శాంతి వ్యాపిస్తుంది. పరమాత్మే గురువై మీకు దీక్షనిస్తాడు, మీ పేరు మారుస్తాడు. ఈశ్వరుడు ఆశీర్వదిస్తాడు.

కానీ ఒక్కొక్కసారి పూర్ణజ్ఞానప్రాప్తి తరువాత కూడా శరీరంలో ఉత్పాతం ఆగదు. జ్ఞానం కలగకముందు (సాధనా సమయంలో) ఇలా జరగటం సహజం. ఎందుకంటే మీ సాధనను శరీరం ఇష్టపడదు కనుక. ఉదాహరణకు వెయ్యి వాట్ కరెంటును తట్టుకోగల కరెంటువైరులో మూడువేల వాట్ కరెంటును ప్రవహింప జేస్తే ఏమవుతుందో ఇక్కడా అదే అవుతుంది. కానీ కొందరి విషయంలో సమాధి కలిగినా ఈ తుఫానులు ఆగవు.

ప్రపంచప్రసిద్ధి గాంచిన తత్వవేత్త శ్రీ జిడ్డు కృష్ణమూర్తిగారి విషయంలో ఇలాగే జరిగింది. పరమజ్ఞానం ప్రాప్తించిన నలభైఏండ్ల తరువాత కూడా వారి శరీరం ఎంతో బాధపడుతూ ఉండేది. ఆయన అర్థరాత్రి అరుస్తూ లేచేవాడు. అరవడం అనడం కన్నా గర్జిస్తూ లేచేవాడంటే బాగుంటుంది. నలభైఏండ్ల నుండి ఆయన్ను తలనొప్పి విడువలేదు. కాస్త తగ్గేది, మళ్లీ వచ్చేది కానీ శాశ్వతంగా మాత్రం నయమయ్యేది కాదు. నొప్పి ఎంతో ప్రగాఢమై తల బద్దలవుతుందేమో అన్న స్థితి వచ్చేది.

జిడ్డు కృష్ణమూర్తిగారు నలభైఏండ్లు ఎన్నో బాధలు అనుభవించారు. అప్పుడప్పుడు ఇలా కూడా అవుతుంది. సామాన్యంగా సమాధి కలిగితే సాధనా దశలోని బాధలు తొలగిపోతాయి. కానీ వీరి విషయంలో అలా జరగకపోవటానికి ఒక కారణం ఉంది. అదేమిటంటే వారు సమాధి కొరకు ఎంతో శ్రమించారు. థియోసాఫీకి చెందిన కొందరు తత్త్వవేత్తలు ఆయన్ను పెంచారు. వారు ప్రపంచాన్ని ఉద్ధరించగల ఒక జగద్గురువున సృజించ ప్రయత్నించారు. వారు ఈ ప్రపంచానికి మరో బుద్ధుణ్ణి ఇద్దామనుకున్నారు. వారి చేష్టలవల్లే (ఈయన కూడా వారితో బాటు శ్రమించాడు కనుకనే) ఒక గొప్ప తత్త్వవేత్త ఉత్పన్నమైనాడు

కానీ ఆయన సహజ యోగమార్గంలో ప్రయాణించి ఉంటే బహుశ ఇంకొక రెండు జన్మలైనా పట్టేవేమో ఈ స్థితిని చేరుకోవడానికి. ఆయన ఆతృత కారణంగా సహజంగా రెండు, మూడు జన్మలలో జరగవలసిన ప్రక్రియ ఎంతో శీఘ్రంగా ఆకస్మికంగా జరిగింది. ఆయనైతే దాటాడు కానీ శరీరం అందుకు సిద్ధంగా లేదు. బాగా పొగరెక్కిన గుఱ్ఱం, రౌతు పడిపోయిన విషయం పట్టించుకోకుండా పరుగిడుతుంటే కళ్లాలు చేతులకు చుట్టుకుపోయి దారివెంట అతడు ఈడ్వ బడినట్టుగా ఈ శరీరం ఆయన సాధనావేగాన్ని అందుకొని ప్రయాణించలేక పోయింది.

కృష్ణమూర్తిగారు తన డైరీలో ఇలా వ్రాశారు - "విపరీతమైన ఈ తలనొప్పితో నేను రాత్రులు నిద్రపోలేకుండా ఉన్నాను. నాలో నేను ఎవరో గర్జించడం చూస్తాను. రాత్రంతా ఈ విధంగా ఘర్షణ జరుగుతుంది. ఆ తరువాత విచిత్ర అనుభవాలు కలుగుతాయి. అంతా ప్రశాంతమౌతుంది. అన్నివైపులనుండి వరాల వర్షం కురుస్తుంది. నలుదిక్కుల కమలాలు విచ్చుకుంటాయి''.

కొందరు సాధకులకు ఈ స్థితి కలగటం సహజం. లోపలి సింహం ఖైదునుండి బయటపడాలని చూస్తున్నది. దానికి నృత్యం చెయ్యాలని ఉంది. కానీ లోపల స్థలం ఎక్కడ? కానీ ఈ ఘర్షణలను అణచడానికి ప్రయత్నించకుండా సహజంగా భావించి ముందుకు వెళ్ళినవాడే ఆనంద చుంబిత ఆహ్లాదనీయ సమాధి స్థితికి చేరుకుంటాడు.

## 13. మనిషి చుట్టూ ఉండే కాంతిపుంజం

1937లో టిబెట్, చైనాల నవుమనున్న "బోకాన్" పర్వతాలలోని ఒక గుహలో 716 రాతి రికార్డులు (గ్రామఫోను రికార్డుల లాంటివి) లభించాయి. అవి దాదాపు పదమూడు వేల సంవత్సరాలు క్రిందటివని పురావస్తు శాస్త్రవేత్తలు నిర్ణయించారు.

WWW.MOHANPUBLICATIONS.COM

అవి అన్నీ అచ్చంగా గ్రామఫోను రికార్డులలాగా ఉండటమే కాక అవి ఏవో రికార్డులు అనడానికి సందేహం లేదని శాస్త్రవేత్తలు నిర్ణయించారు. కానీ అవి ఏ యంత్రంపైన వినవచ్చో నిర్ణయింపలేకపోయారు. రష్యా వైజ్ఞానికుడు డా॥ సర్జిఎవ్ వాటిపై ఎన్నో సంవత్సరాలు పరిశోధనలు చేసి ఈ విషయాలు వివరించాడు.

అంటే పదమూడువేల సంవత్సరాల క్రితం కూడా మానవుల సైన్సు రాళ్లపై ఏదో సంగ్రహించి ఉంచగలిగిందా? అపుడు మనం ఇతిహాసాలను మళ్ళీ తిరగవ్రాయాలి.

జపాన్‌యొక్క ఒక పర్వతశిఖరంపై ఇరవైఅయిదువేల సంవత్సరాల క్రిందటి రాతి విగ్రహాలున్నాయి. వాటిని "జోబూ" అంటారు. మొన్నటివరకు ఆ విగ్రహాలను అర్థం చేసుకోవడం చాలా కష్టంమైంది. కాని ఇప్పుడు సాధ్యమయింది. మానవుడు చంద్రుడిమీదకు ప్రయాణమైన రోజున ఆ రహస్యం బయటపడింది. వ్యోమగాములు (Astronats) కట్టుకున్న దుస్తులలాంటివే ఈ మూర్తులు ధరించాయి. అంటే ఆ రూపాలతో రాళ్ళు మలచబడ్డాయి. ఇక ఇపుడు ఇరవైఅయిదువేల సంవత్సరాల పూర్వమే మానవుడు వ్యోమగమనం చేశాడని ఒప్పుకోక తప్పడం లేదు.

మానవుడు ఇపుడు పరిశోధించి కనుగొంటున్నవన్నీ మొదటిసారిగా కనుగొంటున్నాననుకోవడం పొరపాటు. మనిషి ఇవన్నీ ఎన్నోసార్లు కనుగొంటు న్నాడు, మరచిపోతున్నాడు. ఈ విషయాలన్నీ విన్న తర్వాత మనకంటె కొన్ని వేల సంవత్సరాల పూర్వం జన్మించిన మహర్షులు చెప్పిన విషయాలు, చేసిన ప్రక్రియలు, ఉపదేశించిన మంత్రాలు అన్నీ అర్థం లేనివని వారికంటే మాకే ఎక్కువ తెలుసునన్న అహంకారం విడివడక తప్పదు.

ఈ రోజు ధ్వని విజ్ఞానం (Acoustics) ఆ మహర్షులు వివరించిన కొన్ని రహస్యాల సామీప్యానికి చేరుకుంటున్నది. ఇందులో ఒక రహస్యమేమిటంటే, ఈ జగత్తులో ఒకసారి ఉత్పన్నమైన శబ్దం ఎప్పటికీ అంతం కాదు. అనంత ఆకాశంలో అది దాచిపెట్టబడుతుంది. రష్యాలో ఈ విషయమై గత ముప్ఫయి అయిదు సంవత్సరాలలో అనేక ప్రయోగాలు జరుగుతున్నాయి.

వారేమంటున్నారంటే, ఎవరన్నా సద్భావాలు గల వ్యక్తి కండ్లు మూసుకొని నీళ్లతో నిండిన ఒక కుండను చేత్తో కొన్ని క్షణాలు పట్టుకుంటే, ఆ నీటియొక్క గుణంలో మార్పు వస్తుందంటున్నారు, రష్యా వైజ్ఞానికుడు శ్రీ కామినియేవ్, అమెరికా వైజ్ఞానికుడు డా॥ రుడోల్ఫ్. "ఆ జలంలో ఎటువంటి రసాయనిక (Chemical) మార్పు రాదు కానీ ఆ నీటియొక్క గుణంలో ఏదో మార్పు వస్తుంది. శుభప్రద ఆకాంక్షలు, శుభభావనలు గల వ్యక్తిచే స్పృశింపబడిన నీటిని విత్తనాలపై

WWW.MOHANPUBLICATIONS.COM

చల్లితే అవి త్వరగా మొలకెత్తుతాయి. మామూలు జలంతో పెరిగిన మొక్కలకంటే త్వరగా పెరుగుతాయి. అంతేకాదు ఆ మొక్క ఎంతో ఆరోగ్యవంతంగా కనిపిస్తుంది'' అన్నారు.

"కామినియేవ్'' మామూలు జలాన్ని ఖూనీలు, హత్యలు చేసిన వ్యక్తి ద్వారా మానసిక రోగాలతో నిక్షిప్తమైన వ్యక్తిద్వారా, దుష్టభావాలు గల వ్యక్తిద్వారా విత్తనాలపై చల్లించి చూశాడు. అదే జాతికి చెందిన బీజాలు అంతే సారవంతమైన భూమిలో ఉంచినా కూడా కొన్ని అసలు అంకురించలేదు, అంకురించినవి బలహీనంగానూ రోగభూయిష్టంగానూ ఉన్నాయి.

మనం ఇప్పటివరకు అనుకుంటున్నట్లు నీటిలో రసాయనిక తత్వం మాత్రమే కాదు, ఇంకా మనకు తెలియనిది చాలా ఉన్నదని అర్థమవుతుంది. ఇటువంటి మార్పు ఒక్క నీటిలో మాత్రమే కాదు, పంచభూతాలన్నిటిలోనూ ఉంటుంది. మంత్రాల యొక్క ప్రాథమిక ఆధారం ఇదే. శుభభావనతో కూడిన మంత్రం మనచుట్టూ నాలుగువైపుల గుణాత్మకమైన మార్పును కలగజేస్తుంది. (Qualitative transformation జరుగుతుంది). ఆ మంత్రంతో నిండి ఉన్న వ్యక్తి మన ప్రక్కనుండి వెళ్ళినా అతడు మనం నడిచే ఆకాశం (Space) లో గాక ఇంకొక ప్రత్యేకమైన ఆకాశంలో నడుస్తాడు. ఆయన చుట్టూ ఒక ప్రత్యేక ఆకాశ పరిధి ఏర్పడుతుంది. (A definite quality of space is created).

"కిరలియన్'' అనే ఒక రష్యన్ శాస్త్రవేత్త "high frequency photography" ని కనుగొన్నాడు. బహుశా ఇది మునుముందు గొప్పగా గుర్తించ బడుతుంది. ఈ హై ఫ్రీక్వెన్సీ కెమెరాతో గనుక ఫోటో తీస్తే ఆ వ్యక్తియొక్క రూపమే గాక అతడిలో నుండి బయటకు వస్తున్న కిరణాలు కూడా ఫోటోలో పడతాయి. ఆ వ్యక్తి క్రూరమైన ఆలోచనలు కలవాడైతే, అతని కాంతి మండలం కుంచించుకుని పోయి, రోగభూయిష్టమై, అరాజకమై కనిపిస్తుంది. ఎవరో పిచ్చివాడు గీసిన గీతల లాగా ఉంటాయి. అదే శుభభావనలు, మంచి సంకల్పాలు గలవాడి చిత్రమైతే అతడి కాంతిపుంజం లయబద్ధమై, సమాంతరమై (రిథమిక్, సిమెట్రికల్) ఉంటుంది.

"కిరలియన్'' మహాశయుడంటాడు- ఈ ఫోటోల ద్వారా ఆరునెలల ముందే రాబోయే జబ్బులను గుర్తించవచ్చు. ఆ జబ్బుయొక్క ప్రభావం అతడి కాంతి పుంజంపై ముందే కనిపిస్తుంది. అతడు మరణానికి దగ్గర ఉన్నవాడైతే అతడి కాంతిపుంజం తగ్గుతూ పోతుందట. వ్యక్తిలో ఉండే కరుణ, ప్రేమ, రాగం, ద్వేషం మొదలైనవి కూడా దీని ద్వారా గుర్తించవచ్చుట. ఈ ఫోటోల ద్వారా కాన్సర్ లాంటి జబ్బులను రాకముందే తెలుసుకొని అరికట్టవచ్చు నంటున్నారీయన.

WWW.MOHANPUBLICATIONS.COM

ఈ విద్యుత్ వర్తులాకార మండలం ఒక్క మనిషికే కాదు, అన్ని ప్రాణమున్న జీవరాసులకు ఉంటుందట. (Electro dynamic field). ఈ విధంగా మన చిత్రకారులు మహాత్ముల, దేవతల, తలల వెనుక చూపించే కాంతిచక్రాలలో ఎంతో సత్యమున్నదని తెలుస్తున్నది. మనిషి మరణించిన మూడురోజులకు గాని అతడి అభామండలం పూర్తిగా అంతం కాదట. అందుకేనేమో మనం, వ్యక్తి మరణించిన మూడురోజులకు ఎంతో ప్రాముఖ్యత నిస్తాము.

ఇంతవరకు ధ్యానం ద్వారా సూక్ష్మదృష్టిని పొందినవారు మాత్రమే ఆ కాంతి పుంజాలను చూడగలిగేవారు. కానీ 1930లో బ్రిటీష్‌వైజ్ఞానికులు కొన్ని రసాయనిక ప్రక్రియలు నిర్మించారు. ఏ వ్యక్తికైనా ఆ యంత్రం గుండా చూస్తే ఇతరుల కాంతి పుంజం కనిపిస్తుంది.

గాయత్రీమంత్రం ఈ అభామండలాన్ని (Cirlce of light) మార్చే ప్రక్రియ. దీనివల్ల ఒక ప్రత్యేకమైన 'ఎలక్ట్రో డైనమిక్ ఫీల్డ్' ఏర్పడుతుంది. ఈ విధంగా ఎంత అధిక సంఖ్యలో మంత్రం ఎంతమంది పునశ్చరణ చేస్తే అంతగా దీని ప్రభావం సమిష్టిమీద పడుతుంది. విశ్వశాంతికి అదే మూలం.

## 14. మృత్యుకళ

మృత్యుకళ నేర్పే మేము, జీవితానికి విరోధులము కాము. జీవితాన్ని తెలుసుకోడానికి, జీవించడానికి మృత్యువే ద్వారం. అందుకే జీవించదలచిన ప్రతి వ్యక్తి ఈ మృత్యుకళ నేర్వక తప్పదు. ధ్యానమే మృత్యుద్వారం. మరణించడం అనే కళను కరతలామలకం చేసుకున్నవాడే చక్కగా జీవించగలడు. మరణంతోనేఉ జీవితం అంతమౌతుంది అనే భ్రాంతిలో ప్రజలు ఉన్నారు. మృత్యువు ఒక వరమేగాని శాపం కాదు. మృత్యువు తర్వాత జీవితం ప్రారంభమౌతుంది అని చెప్పక తప్పదు.

జీవితం, మృత్యువు రెండూ కాలమనే తరాజుకు రెండు పళ్లాలు. ఎప్పుడూ చావకుండా బ్రతకాలనుకున్నా ఒక పళ్లెం బరువెక్కుతుంది. భారమైన జీవితాన్ని గడపలేక చద్దామనుకున్నా ఇంకొక పళ్లెం బరువెక్కుతుంది. ఏ రోజైతే జీవితం మృత్యువుతో పాటు జీవించడానికి రాజీపడుతుందో ఆ జీవనం పరమజీవన మవుతుంది. తననుండి పరుగెత్తేవాడినే మృత్యువు కాటేస్తుంది. తనను కౌగలించు కునేవాడిని ఏమీ చేయలేదు. అతడు మృత్యుంజయుడై పోతాడు. మృత్యువు ఎవరినైతే వెతుకుతుందో వారు ఎక్కడికి పరిగెత్తినా తాను తరిమి పట్టుకోగలదు. కానీ ఎవరైతే మృత్యువును వెతుకుతారో వారు అనంతకాలం వరకు వెతికినా వారికి మృత్యువు కనిపించదు. మృత్యువును జయించడం కానీ, దాటడం కానీ

ఎవరూ చేయలేరు. మృత్యువును ఎరగటమే దానిని జయించడం. మృత్యుజ్ఞానమే శక్తి, ముక్తి, విజయం ; మృత్యుజ్ఞానమే మృత్యువును విలీనం చేస్తుంది.

ధ్యానం అంటే తనంతట తాను మృత్యువులోకి ప్రవేశించడం. స్వేచ్ఛగా మృత్యువులోకి ప్రవేశించేవాడికి మృత్యువు బంధం కాదు. మృత్యుకళ అయిన ఈ ధ్యానమే అతడికి మధురజీవనాన్ని ప్రసాదిస్తుంది. ఉచ్ఛ్వాస నిశ్వాసాలే జీవన మృత్యువులు. ఇవి రెండు పాదాలు. వీటిని బాగా అర్థం చేసుకున్నవాడే మహాజీవనంలోకి ప్రవేశిస్తాడు. అస్థిత్వగత యోగిక ప్రయోగాలద్వారా స్వాను భవంతో ఈ సృష్టి రహస్యాన్ని తెలుసుకోవడమే జీవన పరమావధి.

ఒకసారి ధ్యానంలో నేను శరీరం కాదు అనే అనుభవం కలిగిందా, ఇక మృత్యువు అంతమైనట్లే. శరీరం నుండి బయటకు వచ్చి స్పష్టంగా శరీరాన్ని ఒక వస్తువులాగా చూడగలుగుతాము. ఇదేదో దార్శనిక తాత్వికచింతన కాదు. జీవితమేమిటి? మృత్యువేమిటి? అని విచారిస్తూ (ఆలోచిస్తూ) కూర్చున్నవారు ఎప్పుడూ ఆ ముడినుండి బయటపడలేరు. ఇది ఒక అస్థిత్వ అన్వేషణ (Existential approach). ధ్యానం ద్వారా "నేను జీవనాన్ని, మృత్యువును కాను, లోకంలో మృత్యువు పేరుతో చెప్పుకోబడే సంఘటన తరువాత కూడా నేను ఉంటాను" అనే విషయం తెలుస్తుంది. ఇందులోకి ప్రవేశించాలి, దీనిలో జీవించాలి; అంతేకాని ఇది ఏమిటి అని ఆలోచిస్తూ కూర్చుంటే ఎన్ని జన్మలకూ దీనికి జవాబు లభించదు.

ఎవరైతే జన్మ మృత్యువుల గురించి ఆలోచించి వ్రాశారో అదంతా చెత్తే. కానీ యోగం ఈ విషయంలో చెప్పినదంతా సత్యం. ఎందుకంటే యోగం చెప్పేదంతా అస్థిత్వవాది (Existentialist) జీవిత అనుభవం. "ఆత్మ అమరమైనది" అనేదొక సిద్ధాంతం (theory) లేదా ఆదర్శం (ideology) కాదు. ఇది కొందరు మహాత్ముల అనుభవం. ఆ అనుభవంవైపుకు నడిచినవారికే అది దర్శనమిస్తుంది.

## 15. సంసారం - దర్పణం

రిజాయీ అనే జెన్ ఫకీర్ ఒక దుప్పటి కప్పుకొని పౌర్ణమినాటి చంద్రుణ్ణి చూస్తున్నారు. అది ఒక అసాధారణమైన రాత్రి ; ఆ వైశాఖ పౌర్ణమినాడే సిద్ధార్థుడు బుద్ధుడైనాడు. ఈ పున్నమిరాత్రిలోనే "రిజాయీ" కూడా ఆనందబ్రహ్మ స్వరూపుడైనాడు. బౌద్ధులు ఈ బ్రహ్మైక్యస్థితిని "మహాపరినిర్వాణం" అంటారు. అంటే దేశకాలలకు అతీతమైపోవడమన్నమాట. అందుకనే ఆ రోజు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


చల్లని వెన్నెలరాత్రి ఒక దుప్పటి కప్పుకొని కూర్చునిఉన్నాడు రిజాయీ. ఆ పౌర్ణమి ఆయనకు తేజోవంతమైన బుద్ధుడి రూపాన్ని స్మరింపచేస్తున్నది. ఇంతలో ఒక దొంగ ఆయన కుటీరంలోకి ప్రవేశించాడు. ఆయన ఆ దొంగను చూసి మెల్లగా లేచి వెళ్ళి అతడిని పట్టుకున్నాడు. ఇలా అన్నాడు - "తమ్ముడూ! నన్ను క్షమించు". ఆ దొంగకు ఇతడంటున్నదేమిటో అర్థం కాలేదు. అతడు కంగారుపడిపోయి ఆయన చేతిని విడిపించుకొని పారిపోదామని ప్రయత్నించాడు. ఆయనన్నాడు - "ఆగాగు! నువ్వు ఇలా వెళ్లిపోయావంటే నేను జీవితాంతం దుః ఖించవలసి వస్తుంది, ఇదిగో ఈ దుప్పటి తీసుకువెళ్లు". ఆయన దుప్పటి తీసి దొంగకిచ్చాడు. ఆయన ఆ దుప్పటికింద నగ్నంగా ఉన్నాడు. ఆయన ఒంటిపైన ఒక్క గోచీగుడ్డ తప్ప ఏమీ లేదు. ఆయన స్థిరాస్థులన్నీ కూడా ఆ ఒక్క దుప్పటే, మరి ఇంకేమీ లేవు. ఆయనను ఆ అవతారంలో చూసి దొంగ కూడా ఒక్క క్షణం తటపటాయించాడు. ఆహా! దొంగను కూడా తన పనిలో ఒక్క క్షణం ఆలోచించేలా చేసిన ఆ మహాత్ముడి శక్తిని ఏమనాలి? దొంగ ఆ దుప్పటిని తీసుకోవడానికి తటపటాయిస్తుంటే ఆయన నవ్వి ఇలా అన్నాడు - "ఆహా! నువ్వెంత మహాత్ముడివి, నన్నెంత భాగ్యవంతుణ్ణి చేశావు. ఇంతవరకు నా కుటీరంలోకి ఏ దొంగా ప్రవేశించలదు. దొంగలు ధనవంతుడి ఇంట్లోనే కదా ప్రవేశించేది! అంటే నువ్వు నన్ను లక్షాధికారిని చేశావన్నమాట, సామ్రాట్టుని చేశావన్నమాట! ఈ రోజు నువ్వు నాకిచ్చింది వెలలేనిది. నీవు నాకిచ్చిన ప్రతిష్ట, గౌరవం ముందు ఈ దుప్పటి విలువెంత? వెళ్ళు! ఈ నా చిన్న కానుకను కాదనకుండా తీసుకువెళ్ళు ... ఆ! ఇంకొక విషయం బాగా గుర్తుంచుకో. నువ్వు నా ఇంటికి వచ్చిన పద్ధతి ఏ మాత్రం బాగా లేదు. ఒకటి రెండు రోజులు ముందుగా నువ్వు వస్తున్నట్టు తెలియజేసి ఉంటే నీ కొరకు ఏదైనా సిద్ధం చేసి ఉంచేవాణ్ణి. ఈసారి వచ్చేటప్పుడు ఒక ఉత్తరమన్నా వ్రాసి రా. ఇంత చలిలో, రాత్రి సమయంలో నువ్వు వచ్చి ఏమీ తీసుకుపోనంటే నేనెలా ఒప్పుకోగలను? కనుక నన్ను ఏడిపించకుండా దయచేసి ఈ దుప్పటి తీసుకువెళ్ళు".

ఆ దొంగ కింకర్తవ్య విమూఢుడైనాడు. అతడికి ఏం చేయాలో అర్థం కాలేదు. అతడు తన అనుభవంలో ఎందరినో చూశాడు, ఎందరో ఇండ్లలో దొంగతనాలు చేశాడు, అనేకసార్లు పట్టుబడ్డాడు కూడా! కానీ ఇలాంటి వ్యక్తిని అతడు మొదటిసారిగా చూస్తున్నాడు. ఆ దొంగకు ఏం చేయాలో తోచక చివరకు ఆ దుప్పటి తీసుకొని పరుగెత్తాడు. అతడు ద్వారంలో నుండి బయటికి వచ్చాడో లేదో వెనకనుండి రిజాయి గొంతు వినిపించింది. "ఒరేయ్ బాబూ! ధన్యవాదం అన్నా చెప్పివెళ్లరా! కొంచెం మర్యాద, మన్నన నేర్చుకో! వచ్చేటప్పుడు ద్వారం

WWW.MOHANPUBLICATIONS.COM

మూసిఉంటే తెరుచుకొని వస్తివి, మరి వెళ్లేటప్పుడు మళ్ళీ మూసివెళ్ళాలని తెలియదా?'' దొంగకు నోట మాటలేదు. గుటకలు మింగుతూ వెనక్కు తిరిగి ద్వారం మూసి ఇక అక్కడ ఆగకుండా పరుగెత్తాడు.

కొద్దిరోజుల తర్వాత ఇంకేదో దొంగతనం చేస్తూ ఉండగా ఆ దొంగ రాజభటులకు పట్టుబడ్డాడు. వాడి ఇంటిని సోదా చెయ్యగా దొంగసొత్తులో వారికి "రిజాయి'' దుప్పటి కూడా కనిపించింది. ఆ రోజులలో "రిజాయి'' జపాను దేశంలో చాలా ప్రసిద్ధుడు. ఎందరో రాజులు, చక్రవర్తుల లాంటివారే వచ్చి ఆయన చరణాలవద్ద తలవంచి నమస్కరించేవారు. ఆయనెంత ప్రసిద్ధుడో ఆయన దుప్పటి కూడా అంతే ప్రసిద్ధం. ఆ మహాత్ముడివద్ద ఇంకే వస్తువు ఉండేది కాదు. కనుక కొన్ని లక్షలమంది కొన్ని సంవత్సరాలుగా ఆయన ఈ దుప్పటి కప్పుకోవడం చూస్తూ ఉఆన్నరు. న్యాయాధికారి ఆ దుప్పటి చూస్తూనే గుర్తుపట్టి ఉగ్రుడైపోయాడు. ఆయనన్నాడు - "దుర్మార్గుడా! అయితే నువ్వు ఈ మహాత్ముడిని కూడా విడువలేదన్నమాట. నువ్వు చేసిన ఇతర దొంగతనాలను క్షమించవచ్చుగాని ఇది మాత్రం క్షమించరాని నేరం''. దొంగ అన్నాడు - "లేదండి, ఈ దుప్పటి మాత్రం నేను దొంగిలించలేదు, ఆ మహాత్ముడే నాకు ఇది ఇచ్చాడు''. న్యాయాధికారన్నాడు - "దొంగకెవడ్రా వస్తువులు పట్టుకెళ్ళమని ఇచ్చేది? అయినా సరే ఆయనను (రిజాయి) పిలిపించి అడుగుతాను, నీ మాటలలో ఎంత నిజముందో అప్పుడు బయటపడుతుంది. ఒకవేళ నువ్వు చెప్పింది నిజమైతే, ఇదొక్కటే కాదు, నువ్వు చేసిన దొంగతనాలన్నీ క్షమించి విడిచిపెడతాను. కానీ ఒకవేళ దుప్పటి కూడా నువ్వు దొంగిలించినట్టుగా తెలిసిందా ఇక నిన్ను శిరచ్ఛేదం చేయిస్తాను''.

రిజాయిని న్యాయస్థానానికి పిలిపించారు. "ఏమిటీ! ఈయనా, ఛఛ ఈయన దొంగ కావడం ఏమిటండి, పైగా ఈయన ఎంత మంచివాడంటే పిలవకుండానే నా ఇంటికొచ్చాడు, చూశారా ఎంత నిరహంకారో. పైగా ఈయనకు నా మాటంటే ఎంత గౌరవమో తెలుసా? ఏదో పని ఉండి తొందరగా వెళుతుంటే కూడా కాస్త తలుపు వేసి వెళ్ళమంటే తలుపు వేసి మరీ వెళ్ళాడు. ఈయన నా దుప్పటి దొంగిలించలేదు, నేను ఇచ్చాను. అప్పటికీ వీరు వద్దంటే వద్దన్నారు. తీసుకోవడానికి సిగ్గుపడి పారిపోదామని కూడా చూశాడు కానీ నేను బలవంతంగా ఈయనను దుప్పటి తీసి ఇచ్చాను''.

రిజాయి ఇలా అనేసరికి న్యాయాధికారి దొంగను వదిలేశాడు. రిజాయి వెళ్ళిపోతుంటే ఈ దొంగ ఆయనవెంట వెళ్ళటం మొదలుపెట్టాడు. ఆయనన్నాడు- "ఇప్పుడు నా వద్ద నువ్వు తీసుకుపోదామన్నా ఏమీ లేదు, మరి నా వెంటపడి

WWW.MOHANPUBLICATIONS.COM

ఎందుకు వస్తున్నావు?'' దొంగ అన్నాడు - "మీ దగ్గర తీసుకోవడానికి రావడం లేదు, ఇద్దామని ఇస్తున్నాను. మీరు నా అహంకారాన్ని తీసుకోండి, ఇక జీవితాంతం మీ చరణసేవ చేస్తూ కాలం గడుపుతాను''.

సంసారం దర్పణం. జాగ్రత్తగా చూస్తే అందులో మన ముఖమే కనిపస్తుంది. దొంగలో కూడా రిజాయి మహాత్ముడిని చూడగలిగాడు. అందుకే ఆ దొంగ రిజాయిలో దేవుణ్ణి చూశాడు. ఆలోచించండి - ప్రస్తుతం ఒక మనిషి దొంగగా కనిపిస్తున్నాడంటే అతడు దొంగగా మారడానికి దారితీసిన పరిస్థితులు ఏమిటో, అతడెవరో, ఒకరి అక్రమ సంతానమేమో, రోడ్డుమీద పారేస్తే చిన్న రొట్టెముక్కకు కూడా మొహం వాచిపోయి మనిషిలా కాక ఊరకుక్కగా బ్రతికాడేమో! ఏనాడు ఇతరుల ప్రేమ, ఆప్యాయతలకు నోచుకోలేదేమో! ఒకవేళ అతడికి అభించిన పరిస్థితులలో నేనుంటే - అతడు దొంగమాత్రమే అయినాడు. మరి నేను తాగుబోతును, వ్యభిచారిని కూడా అయ్యేవాడినేమో. అతడిలో లోపాలు వెతికేముందు హృదయాన్ని తరచి చూసుకోండి. మనకు చెడిపోయే అవకాశాలు రాక చెడిపోలేదేమో. ఎన్నిసార్లు విస్కీ తాగుదామనుకుని కూడా ధైర్యం చాలక మానేశానేమో. కనుక అతడెరో కాదు మనముందు ఉంచబడ్డ అద్దం. ఒక్కసారి ముఖం చూసుకోండి మీకే తెలుస్తుంది.

## 16. జీవనయాత్ర

జీవనయాత్రకు, సాంసారికయాత్రకు ఎంతయినా భేదం ఉంది. సాంసారిక యాత్ర అంటే భౌతికమైన స్థూల ప్రయాణం. జీవనయాత్ర అంటే అనాదికాలం నుండి జీవుడు చేస్తున్న ఆధ్యాత్మిక యాత్ర. భౌతికయాత్రలో కాలం గడుస్తున్న కొద్దీ లక్ష్యానికి దగ్గరవుతాము. క్రమక్రమంగా ఉత్సాహం పెరుగుతుంది. ఎందుకంటే గమ్యం ఇంక ఎంతో దూరం లేదన్న విషయం వారికి బాగా తెలుసు. కానీ మన ఆధ్యాత్మిక యాత్ర పూర్తి వ్యతిరేకంగా తయారయ్యింది. ఎంతెంతగా మనం నడుస్తున్నామో అంతంతగా మనం లక్ష్యం నుండి దూరం అవుతున్నాము. క్రమక్రమంగా బాల్య, కౌమార, యవ్వన, వృద్ధావస్థలు వరుస తప్పకుండా కలుగుతుంటే, నిరాశ చోటుచేసుకుంటున్నదే కాని తృప్తి, ఆనందం మనకు దృగ్గోచరం కావడం లేదు. అంటే మనం లక్ష్యం నుండి దూరం అవుతున్నామనే విషయం స్పష్టం అవుతున్నది. నడుస్తున్నకొద్దీ గంతవ్యం దూరమౌతుందంటే, మనం దారితప్పి ఉంటామనేది స్పష్టం. ఇందులో సందేహం లేదు.

ఈ జీవనయాత్రా చిత్రాన్ని "వినయపత్రిక'' అనే గ్రంథంలో ఎంతో వ్యంగ్యాత్మకంగా శ్రీ తులసీదాసు చిత్రిస్తాడు. ఆ యాత్రావర్ణనలో బాసటగా

శ్రీరామచంద్రుణ్ణి వేడుకుంటాడు - "స్వామీ! ఈ జీవుడు విచిత్రయాత్రను చేయలేకపోతున్నాడు. మీరే సహాయం చేసి అతణ్ణి గమ్యం చేర్చండి". ఈ గీతం ద్వారా తులసీ సాధకులను మేల్కొలుపుతున్నాడు.

రామనామ జపం చేస్తూ జీవనయాత్ర సాగించు. ఏం జీవనయాత్రలో రామనామం జపించకపోతే వచ్చే ఇబ్బంది ఏమిటి? నువ్వు రామనామం పలకకపోతే 'వెట్టి'లో పడిపోతావు. పూర్వం రోజులలో రాజులు, జమీందార్లు, కూలీ ఇవ్వకుండానే ప్రజలతో పనులు చేయించుకునేవారు. (ఇప్పుడు కూడా కొన్ని మారుమూల ప్రాంతాలలో అలాగే జరుగుతున్నది). అలా జీతం ఇవ్వని పనిని వెట్టి అనేవారు. మీరు ఈ దేశం (ప్రాంతం) యొక్క పౌరులు కనుక ఈ పనులు చెయ్యటం మీ కర్తవ్యం, ఇక దానికి మీకు జీతాలెందుకు అనేవారు. మీరు రామనామం జపించకపోతే, ఈ సంసారంలో వెట్టి చేయిస్తారంటున్నాడు తులసీ. అయితే రామనామ జపంవల్ల వెట్టి ఏ విధంగా తొలగిపోతుంది? ఊహించండి - ఆ రాజ్యంలోని ప్రజలనందరినీ పట్టుకుపోయి వెట్టి చేయిస్తున్నారు. రాజభటులు మీ వద్దకు కూడా వచ్చారు. మీరు రామనామం జపిస్తుంటే, ఈ దేశపు పౌరులు కాదని రామరాజ్య పౌరులని భ్రమించి, అన్యరాజ్య పౌరుడితో పనిచేయించుకునే హక్కు తమకు లేదని గ్రహించి మిమ్మల్ని వదిలివేస్తారు. దీనిలో ఇంకా లోతైన వ్యంగ్యం ఏమిటంటే, పూర్వకాలంలో వెట్టి చేయించుకున్నా అప్పుడప్పుడు సెలవు కూడా లభించేది. ఈ సంసారపు వెట్టి కొన్ని వేల సంవత్సరాల నుండి చేస్తున్నా విశ్రాంతి మాత్రం లేదు. దీనిలో నుండి బయటపడటం మహాకష్టం. ఉదయం నుండి సాయంకాలం వరకు మనం చేస్తున్న అసంఖ్యాకమైన పనులకు ఏమైనా ఫలితం వస్తున్నదా? లేదు. కనుక అది వెట్టి కాక మరేమిటి? పుట్టినప్పటినుండి (అనేక జన్మలలో) ఇలా నిర్విరామంగా పనిచేస్తూనే ప్రతి యాత్రికుడు తనయొక్క యాత్ర సుఖప్రదంగా జరగాలని కోరుకొంటాడు. నడిచివెళ్లడం చాలా శ్రమ కనుక ఎవరైనా మోసుకెళ్లేవారు దొరుకుతారేమో వారి భుజాలమీదికి ఎక్కుదామని ప్రయత్నిస్తాడు. ఈ శరీరమే డోలీ అంటాడు. డోలీ పల్లకి కాదు. ఇది ఒక చిన్న ఉయ్యాలతొట్టి లాంటిది, దాన్ని పూర్వకాలంలో తాళ్లతో బలమైన వాసానికి (వెదురుబొంగుకు) వ్రేలాడదీసి మోసుకెళ్లేవారు. శరీరమనే డోలీలో కూర్చుని ఈ యాత్రికుడు తన ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణిస్తున్నాడు. ఒక వాహనం ఉందనుకోగానే ఇంకేం హాయిగా ప్రయాణం జరుగుతుందనుకుంటాం. మరి అదేదో దైవాధీనం డొక్కు ప్రయివేటు లేదా ఆర్.టి.సి. బస్సయి, డ్రైవరు తన ఇష్టమొచ్చినట్లుగా ఆపుతూ ఉంటే, కుదుపులకే బస్సు ఏ ముక్కకాముక్క విడిపోతుందేమో అనిపిస్తే, బస్సు వెనకాలే యముడు తన దున్నపోతును

WWW.MOHANPUBLICATIONS.COM

పరుగెత్తించగా, దాని మెడలో గంటల చప్పుడు వినపడుతుంటే - ఈ విధంగా ఊహించుకోండి ఇక. తులసీదాసు అంటారు - అప్పుడే ఆనందించకండి, ఇంకా వర్ణన కాలేదు. డోలీని వ్రేలాడగట్టిన వెదురుబొంగు పాతది, పుచ్చుది. ఏ క్షణాన విరిగి పడిపోతుందో తెలియదు.

ఇక వ్రేలాడగట్టబడియున్న ఉయ్యాలతొట్టి త్రికోణాకారంలో ఉంది. అది నాలుగు మూలలు గలదైతే సుఖంగా ఉండేది. త్రికోణం కావటంవల్ల మోకాళ్లు పట్టుకుపోతున్నా ముడుచుకొని కూర్చోవలసిందే. త్రికోణాకారమంటే దీని అర్థం, ఈ శరీరం సత్వ, రజస్, తమో గుణాలతో తయారయింది. ఇది పుచ్చిన కర్ర లాంటిది, అనిత్యమైన శరీరం ఎప్పుడు రాలిపోతుందో తెలియదు.

వెంటనే ఒక భక్తుడు లేచి తులసీదాసుని ప్రశ్నించాడు. “మరి చేయించుకునే వాడివి చక్కగా సుఖంగా ఉండే డోలి చేయించుకోక పనికిరానిది ఎందుకు చేయించావయ్యా?” “ఇది నేను చేయించుకున్న డోలీ అయితే నాకు సుఖంగా ఉన్నదే చేయించేవాణ్ణి, కానీ ఇది నాకు దానంలో వచ్చింది” అని తులసీ అన్నాడు. అయితే ఎవరిచ్చారు దానం?

‘కరమ్‌చంద్’ గారు ఇది నాకు దానంగా ఇచ్చారు. అంటే ఈ జీవుడు అనేక జన్మలలో ఏఏ కర్మలు చేశాడో, అవే ఇప్పుడు ప్రారబ్ధవశాన ఫలవంతమై ఈ ప్రత్యేక శరీరం ఏర్పడిది. ‘కర్మ’కు ప్రక్కన ‘చంద్’ను చేర్చి నామవాచకంగా మార్చి అక్కడికీ తృప్తిచెందక ‘కుటిల’ అనే విశేషణాన్ని చేరుస్తున్నాడు తులసీ.

దానమిచ్చినవాణ్ణి కుటిలుడనేంత తక్కువస్థాయికి చెందినవాడా తులసీ? కాదు. నిజానికి వస్తువునుబట్టి దానంయొక్క గొప్పదనం బయటపడదు. దానియొక్క ఉపయోగాన్ని బట్టి ఉంటుంది. ఇది అర్థం కావాలంటే ఇతిహాస పుటలలో రాయబడ్డ ఔరంగజేబు యొక్క కృపణతను గురించి చదవాలి. ఔరంగజేబుకు గొప్ప లోభి అనే పేరుండేది. సాహిత్యమంటే అతడికి పడేదే కాదు. అతడి పాలనా సమయంలో సాహిత్యపోషణ జరగక, చాలా అధోగతి పాలయింది సరస్వతి. కవులు, పండితులు, విద్వాంసులు అంతా చేరి అతడి మనస్సు మారేటట్లుగా ఒక చక్కటి ఆలోచన చేశారు. వీణాది వాయిద్యాలు, పుస్తకాలు, ఒక పాడెమీద వేసి కుట్టి దాన్ని కోలాహలంగా రాజభవనం ముందునుండి తీసుకువెళ్లారు. ఔరంగజేబు ‘ఏమిటిది’ అని అడిగితే “మహారాజా! అవి లలితకళలు, వాటికి పోషణ లేక మరణం సంభవించింది. అందుకే స్మశానానికి తీసుకువెళుతున్నారు అన్నారు. అందుకు వెంటనే మళ్ళీ - “అది లేవకుండా లోతుగా పాతిపెట్టండి” అన్నాడట ఔరంగజేబు. ఈ విషయం విన్న తరువాత ఒక కవి, అయినా సరే నిండు సభలో నేను కవిత్వం చెబుతాను ; తన ప్రతిష్ఠ

WWW.MOHANPUBLICATIONS.COM

నిలుపుకోవడం కొరకైనా, నాకు పారితోషికం ఇవ్వడా ఏమిటి? అన్నాడు. అను కున్నట్టుగానే నిండుసభలో సభాసదుల పొగడ్తలు అందుకున్న కవిని సత్కరించక తప్పనిసరి పరిస్థితిలో, తాను ఈ కవికి ఒక ఏనుగును బహూకరిస్తున్నట్లుగా ప్రకటించాడు. ఆజ్ఞాపత్రాన్ని తీసుకువెళ్లి ఏనుగుశాల అధిపతికిస్తే, వాడు కూర్చుంటే లేవలేనంత శక్తిహీనమైన ముసలి ఏనుగును ఒకదాన్ని ఒప్పజెప్పాడు. ఇదిగో ఇటువంటివాడే కుటిలుడనబడతాడు. దానం పొందినవాడు ఆ వస్తువును పొంది సుఖసంతోషాలు అనుభవించాలి, దుఃఖం కాదు. ఇప్పుడు వాడు ఏనుగు నెక్కడం కాదు, ఏనుగే వాణ్ణి ఎక్కేటట్లుంది. దీనిపై కూర్చునే సుఖం నాకు కలగకపోగా దీన్ని ఇంకా బ్రతికినన్ని రోజులు పోషించాలి కదా అని అనుకుంటూ మళ్లీ దర్బారుకు వచ్చి వ్యంగ్యాత్మకంగా ఇలా అన్నాడు.

తైమూర్‌లంగ్ ఈ దేశానికి వచ్చినప్పుడు దీన్ని కొన్నాడు, బాబర్ దీన్ని ఎన్నో యుద్ధాలలో వాడాడు, అక్బరు కాలంలో దీనికి విశ్రాంతి ఇవ్వబడింది. అటువంటి ఏనుగును మీరు ఈ కవిరాజుకు ఇచ్చి ఎంతో కృప చూపించారు అన్నాడు. ఆ విధంగా చివరికి ఆ కవి తన బహుమతిని సంపాదించాడు.

ఇదేవిధంగా ఈ 'కరమ్‌చంద్' మనకు ఈ శరీరమనే డోలీని ఇచ్చినా, అది మనను మోసేటట్టుగా లేదు. మనమే దానిని మోయాల్సి వస్తోంది. ఆత్మసేవ కొరకు వచ్చిన శరీరాన్ని జీవుడు సేవించే దుస్థితి ఇది. ఈ శరీరసేవలో (స్నాన, పాన, ఆహార, క్షుర కర్మాది) రోజూ మనం ఎంతకాలం వ్యర్థం చేస్తున్నామో ఆలోచించండి. పైగా ఆ కరమ్‌చంద్ ఇచ్చిన ఈ దానం మార్చనూలేము, వదలనూ లేము. ఎంత చెడ్డది, పనికిరానిదైతే మాత్రం దీనితోనే ప్రస్తుతం నడపాలి గానీ, అలా బాధపడుతూ కూర్చుంటే ఎలా అంటే తులసీ అంటాడు. అప్పుడే దీని వర్ణన కాలేదు, ఇంకా వినండి అంటున్నాడు.

డోలీ ఉంటే దాన్ని మోసేవారుండాలి కదా! ఈ శరీరమనే డోలీని మోయడానికి పదకొండుమంది ఉన్నారు కూలీలు. పదకొండు బేసిసంఖ్య. నాలుగు ఉంటే అటు ఇద్దరు, ఇటు ఇద్దరు ఉండవచ్చు, పది ఉంటే రెండువైపులా అయిదుగురిని ఉంచవచ్చు. కానీ పదకొండును పంచడం ఎలా? పదకొండంటే అయిదు జ్ఞానేంద్రియాలు, అయిదు కర్మేంద్రియాలు, ఒక మనస్సు - వీటివల్లే కదా శరీరమనే డోలీ ముందుకు సాగుతున్నది.

మామూలు భౌతిక ప్రయాణంలో పల్లకీ మోసేవారు నలుగురు ఒకేవైపు నడుస్తారు, కనుక ఇబ్బంది లేదు. కానీ ఈ జీవన ప్రయాణంలో పదకొండు మంది బోయీలు తలా ఒకప్రక్కకు లాగుతున్నారు (ఇంద్రియాలు, మనస్సు ఎప్పుడూ ఒకవైపు ప్రయాణించవు). కనుక ఘర్షణ మొదలు. పైగా ఈ మనస్సు

WWW.MOHANPUBLICATIONS.COM

మహా పెంకి వెధవ. ఒక్కక్షణం కూడా తీరికగా ఉండదు, ఎప్పుడూ కుప్పిగంతులే, ఎప్పుడూ స్థానం మారుస్తూనే ఉంటాడు. కాసేపు కంటితో కలిస్తే, కాసేపు చెవితో ఉంటాడు. వీరంతా (ఇంద్రియాలు) మాయ అనే మదిర (నాటుసారా) తాగి విపరీతంగా ఊగిపోతున్నారు.

జీవనయాత్రలో ఈ బోయీలు బాగా కుదించి కుదించి ఎత్తేస్తున్నారు. ఆ జీవుడి బాధ దుర్భరం. వెంటనే ఒకరన్నారు - మరి సేవకులను మీ వశంలో ఉంచుకోవాలి, వారిని కోప్పడండి. తులసీదాసంటాడు - వారు అడిగినంత జీతం నేను ఇస్తేనే కదా వారు నా అదుపులో ఉండేది, లేదా వారు ఉత్శృంఖులవటం సహజమే. కాని ఇంద్రియాలు కోరే విషయవస్తువులు (జీతాలు) అన్నీ ఇన్నీ కాదు కదా. కనుక అవి అన్నీ ఇవ్వడం కూడా అసంభవమే. నా దగ్గర ప్రయాణం మధ్యలో అంత డబ్బెక్కడనుండి వస్తుంది? అయితే పోనీ వారికి మీ గ్రామం వెళ్లాక కోరినంత డబ్బు (విషయానందం) ఇస్తాననండి. దీనికి తులసీ ఇచ్చిన జవాబు అత్యంత వ్యంగ్యంగా ఉంది. చదవండి -

మార్గంలో మార్గవ్యయం ఇవ్వడానికి డబ్బు లేదు. పైగా నాకసలు నా గమ్యమేమిటో కూడ గుర్తులేదు. ఇక నేను వారిని ఎక్కడకు చేర్చమని అడగాలి? ఈ ప్రపంచంలో ప్రతి వ్యక్తిని మీ జీవితలక్ష్యం ఏమిటని అడగండి. తనకు తెలియదంటాడు. పుట్టాం కనుక బతుకుతున్నాం. ఆకలయితే తింటాం, నిద్రొస్తే పడుకుంటాం. సుఖాల ఇచ్ఛ కలిగితే భోగిస్తాం అంటారే కాని, అసలు ఎందుకు జీవిస్తున్నారంటే ఎవరూ చెప్పలేరు. మరి ఈ దుస్థితిలో వాడేమి చెయ్యగలడు?

వ్యక్తి ఎక్కడికి వెళ్లాలో తెలియక మార్గమధ్యంలో ఉండగా, ఏ ధామం చేరాలో ఆ పరంధాముడే వచ్చి నా వెంట రమ్మంటే ఇక కావలసింది ఏముంది! స్వామీ ఇక నేను దారితప్పకుండా ఈ జీవుడికి మీరే మార్గం, మీరే గమ్యం, మీరే మార్గదర్శనం చేసే గురువు, సర్వం మీరే.

ఇది జీవనయాత్ర. యాత్ర మనం చేస్తున్నమాట నిజమే కాని, గమ్యం చేరుతున్నట్లుగా లేము. సాధన చేస్తున్నా సఫలమౌతున్నట్లు కనిపించకపోతే ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. అది ఏమిటంటే -

1) అసలు మనం సరియైన సాధన ఎన్నుకున్నామా? మనం మన అనంత జీవయాత్రలో ఇప్పటికి ఎక్కడికి వచ్చాం? ప్రస్తుతం ఇప్పుడు ఎక్కడున్నాం? అనే విషయం ముందు గ్రహించాలి. ఉత్తమమైన సాధన ఏమిటో కనుక్కొని అది చేస్తాననుకోగూడదు. నేను ఉన్న స్థితిలో నాకు పనికివచ్చే సాధన ఏమిటి అనేది గ్రహించి దానిని అనుసరించడం ముఖ్యం. లేదా మార్గంలో మనం ఎన్ని రోజులు నడిచినా గమ్యం చేరలేము. అది మనయొక్క పొరపాటే కాని శాస్త్రం

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


లేదా గురువుయొక్క తప్పు కాదు. ఒక పల్లెటూరు నుండి పట్టణానికి వచ్చిన వ్యక్తి అక్కడ ఒక ఉపన్యాసంలో విమాన ప్రయాణమే అన్నిటికన్నా ఉత్తమమని విన్నాడు. తన గ్రామానికి విమానంపై వెళ్లాలని, ఇంకే వాహనం ఎక్కకూడదని గట్టిగా నిర్ణయించుకున్నాడు. కాని వారి గ్రామానికి ఎడ్లబండి మార్గం తప్ప అన్య శరణ్యం లేదు. ఇక చెప్పండి అతడు ఎప్పటికైనా తన గ్రామం చేరగలడా? కనుక సాధనలో ఏది ముఖ్యం (ఉత్తమం) అని ఆలోచించక, తన సంస్కారాలకు అనుగుణంగా ఉండే సాధన ఎన్నుకోవాలి.

2) సాధన చేస్తున్నా మనం అన్ని నియమాలు పాటిస్తున్నామా అనేది రెండవ విషయం. సాధన (సత్సంగం) అనే పడవ మనల్ని సంసారసాగరం దాటించటానికి సమర్థమైనదైనా, మనం కుదురుగా పడవవాడి సూచనలు పాటిస్తూ కూర్చున్నప్పుడే అది సంభవం. లేదా మార్గమధ్యంలో మునగటం తథ్యం. "గురూపదేశ" పడవలో 'అహంకార'మనే బరువు తేకండి. లేదా అహంకారమనే లంగరు లాగకుండా, మమత్వమనే కట్టుత్రాడు విప్పకుండా సాధన అనే నావను నడప ప్రయత్నించామా అది ఏనాటికి కదలదు. అమావాస్యపు కారుచీకటిలో (అజ్ఞానాంధకారంలో) పడవ ముందుకు వెళుతున్న భావం మాత్రం కలుగుతుంది.

ఇదే విషయాన్ని మానస రామాయణంలో తులసీ ఇంకొక ప్రత్యేక శైలిలో చెబుతారు. మాయ అనేది మానసిక రోగం. దీనికి మొట్టమొదట సరియైన వైద్యుణ్ణి వెతకండి.

1) "సద్గురు వైద్య" - భవరోగానికి మందువేసే వైద్యుడు సద్గురువు.

2) "రఘుపతి భగతి భగతి సంజీవిని మూరి" - భగవద్భక్తి అనే మందు ఆయన వేస్తాడు.

3) "అనుపాన శ్రద్ధామతి పూరీ" భక్తి అనే మందుతో పాటు శ్రద్ధ అనే అనుపానం ఇవ్వాలి.

4) "బచన విశ్వాస" - ఆ గురువు మాటలో విశ్వాసం ఉండాలి.

5) "సంజమన బిషయకై ఆసా" - విషయవస్తువులపై త్యాగమేమో పథ్యం.

వీటిలో ఏ ఒక్కటి తక్కువైనా, సాధన నడుస్తున్నట్లనిపించినా, గమ్యం నుండి రోజురోజుకు దూరమౌతామే కాని దగ్గరవం.

గురువును వరించగానే సరికాదు, రోగాన్ని బట్టి అతడు నిర్ణయించిన ఔషధాన్ని నీవు సరిగ్గా వాడకపోతే అందులో వైద్యుడి (గురువు) తప్పేమున్నది?

కనుక మనం అనుసరించవలసిన సాధన ఏమిటో నిర్ణయించుకోవడం ఎంత ముఖ్యమో, ఆ తరువాత నియమాలు పాటిస్తూ, ఈ జీవనపథ యాత్రలో పయనించడం కూడ అంతే ముఖ్యం.

WWW.MOHANPUBLICATIONS.COM

# 17. వివేకమే రక్ష

"You be aware and you will find your discipline moment to moment". "నువ్వు చేతనుడవై ప్రతిక్షణం వివేకంతో జీవించు. అదే నీకు క్రమశిక్షణై నిలుస్తుంది''.

ఒక సేల్సు మేనేజరు ప్రతి పనిని (plan) ప్రణాళికాబద్ధం చేసి జాగ్రత్తగా ఆ ప్రణాళిక ననుసరించి పనిచేయడాన్ని నమ్మేవాడు. ఆయన రవి అనే తన సేల్సు రిప్రజంటేటివ్‌తో అన్నాడు - "నువ్వు విజయవాడ రైల్వేస్టేషన్ నుండి గోల్కొండలో బయలుదేరి హైదరాబాదు వెళతావు. స్టేషన్లో సరిగ్గా గం. 1-00కు దిగుతావు. స్టేషన్‌లోనే నీకు భోజనం చేయడానికి టైము ఉంటుంది. వారు 20 రూపాయలు తీసుకొని పెరుగుతో సహా భోజనం పెడతారు. అక్కడనుండి ఆబిడ్స్‌కు డైరెక్టుగా నీకు బస్సు దొరుకుతుంది. అక్కడి మన కష్టమర్ల నుండి ఆర్డర్స్ బుక్ చేసుకోడానికి మొత్తం రెండు గంటలు పడుతుంది. మళ్లీ 4 గంటలకు స్టేషన్‌కు రా, మళ్లీ శాతవాహనలో వెనక్కు వచ్చేయి''. పాపం ఆ రిప్రజంటేటివ్ తల గోక్కుంటూ సరేనన్నాడు.

రెండోరోజు మధ్యాహ్నం ఆ మేనేజరుకు ఫోను వచ్చింది. "సార్ నేను రవిని మాట్లాడుతున్నాను. ఇక్కడ స్టేషనులో భోజనం రేట్లు పెరిగాయి. 20 రూపాయలు కాదట, 25 రూపాయలట, పైగా పెరుగులేదట, ఏం చెయ్యాలి?

క్రమశిక్షణ పేరుతో లేనిపోని అనవసరమైన చెత్తనంతా మనస్సులో నింపితే వారు తమ వివేకాన్ని ఉపయోగించడం మరిచిపోతారు.

అందుకే నిర్వాణోపనిషత్ ఋషి అన్నీ వదిలాడు. అతడివద్ద వివేకం తప్ప ఇంకేమి లేదు. "వివేక రక్షా''. అందుకే ఆ వివకమే అతడి రక్ష అంటారు. ఇక అతడికి నీతి, నియమం, మర్యాద, నరకం, శిక్ష మొదలైనవాటినుండి భయంగానీ, లౌకిక, పారలౌకిక స్వర్గాది సుఖాల నుండి ప్రలోభన - ఆకాంక్షలు గానీ లేనేలేవు. ఒక వ్యవస్థలో ఏం చెయ్యాలో ముందే నిర్ణయించబడుతుంది. ఎటునుంచి వెళ్ళాలి? ఎక్కడికి వెళ్లాలి? ఏ విధంగా వెళ్ళాలి? ఎందువల్ల అంటే మన చేతనత్వంపై మనకే నమ్మకం లేదు. అందుకే నిరంతరం భవిష్యత్తుని గురించి చింతిస్తూ ఉంటాం. ఏమవుతుందో, ఇది ఎలా ముగుస్తుందో అంటూ ఉంటాం ప్రతి పనిలోనూ. ఏం! ఆ రాబోయే క్షణంలో అవసరమైనట్లుగా నేను వివేకంతో నిర్ణయించి ముందుకు సాగగలను అనే నమ్మకం మీకు లేదా? నిన్న మననం చేసిందే ఈ రోజు, రేపు కూడా మళ్లీమళ్లీ చేద్దామని ప్రయత్నిస్తాం. ఎందుకంటే అది మనకు అలవాటైంది కనుక సులభంగా కనిపిస్తుంది. కానీ సన్యాసి ఈ క్షణమే జీవించాలి. అతడు భూతాన్ని మొయ్యడు. ఎందుకంటే

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


అది శ్రమ ; శవాలు మోయవలసిన పని మనకు లేదు. భవిష్యత్తు కొరకు ప్రణాళికలు తయారుచేసుకోడు. ఎందుకంటే గుడ్డివాడు మాత్రమే భవిష్యత్ ప్రణాళికలు చేసుకుంటాడు. చూడగల కండ్లు ఉండగా అప్పటికప్పుడు చూసి నిర్ణయించలేవా?

గుడ్డివాడొకడు ఫకీరుతో "నేను ఫలానా గ్రామం వెళ్లాలి, నాకు తప్పిపోకుండా మార్గం చెప్పు, నాకేదన్నా విధి చెప్పి దాని ద్వారా నేను ఈ కండ్లుగలవారి ప్రపంచంలో సుఖంగా జీవించేటట్టు చేయి" అన్నాడు. దానికా ఫకీరు "లేదు, నేను నీకు ఎటువంటి విధి విధానం చెప్పను, ఎటువంటి మార్గం, ఉపాయం చూపను" అన్నాడు. ఆ గుడ్డివాడు "మీరు ఫకీరులు కదా! నాపై తప్పక కరుణ చూపుతారనుకున్నాను, ఫకీరులది కరుణస్వభావం కదా! నన్ను దరిజేర్చకపోతారా అనుకున్నాను" అన్నాడు. ఫకీరు నవ్వుతూ "నీపై కరుణ కలిగింది కనుకనే నీకు మార్గం చూపదలచలేదు, ఉపాయమేదీ చెప్పదలచలేదు. నేను నీకు కండ్లు వచ్చే ఉపాయమే చెబుతాను. ఎన్నాళ్లు ఇలా ఇంకొకరు చెప్పేదారిలో నడుస్తావు, స్వయంగా చూసి నడవడం నేర్చుకో" అన్నాడు.

మనం కొందరు ఒట్టుపెట్టుకునేవారిని చూస్తాం. అతడంటాడు - "ఒట్టు! ఇక జీవితంలో నేను ఎప్పుడూ కోపదించుకోనని ప్రమాణం చేస్తాను". అలా ప్రమాణం చేసేవాడు ఒక క్రోధి అనేదానిలో సందేహం లేదు. తాను క్రోధి అనే సంగతి అతడికి కూడా తెలుసు. అంతేకాదు ప్రతిజ్ఞ అనే అడ్డుగోడ కట్టకపోతే అది వెల్లువలాగా బయటకు వస్తుందని కూడా తెలుసు. ఇన్ని తెలిసి అతడు ప్రతిజ్ఞ చేస్తాడు. కానీ ఎవడన్నా తిట్టడం మొదలుపెట్టగానే, కోపం అతడి ప్రతిజ్ఞ అనే ఆవరణను దాటి బయటకు వస్తుంది. మళ్లీ ఇంతకన్నా కఠినమైన ప్రతిజ్ఞలు చేస్తాడు. అయినా క్రోధం నుండి బయటపడటం మాత్రం చేతకాదు. ఎందుకంటే ఈ ప్రతిజ్ఞ మనస్సులోని ఏ భాగమైతే చేసిందో అది మనస్సుయొక్క ప్రకటమైన భాగం మాత్రమే. ఇంకా మనకు తెలియని పెద్దభాగం ఒకటి మనస్సుది ఉంది. దీనిని చేతన మనస్సు (Conscious mind) అంటారు. అచేతన మనస్సు (Unconscious mind), సమష్టి మనస్సు (Total mind) అని మొత్తం మనస్సును విడదీయవచ్చు. అచేతన మనస్సులో మనకు తెలియకుండానే ఎన్నో సంస్కారాలు, కోరికలు దాగి ఉన్నాయి. ఎవరన్నా తిట్టినప్పుడు అచేతన మనస్సులో దాగిఉన్న క్రోధ సంస్కారాలు ప్రకటమౌతాయి. ప్రతిజ్ఞచేసిన చేతనమనస్సు ఈ ప్రవాహంలో ఎక్కడికో కొట్టుకుపోతుంది. ఆ తరువాత ఎంతోసేపటికి మళ్లీ అది ఇకిలిస్తూ ద్వారం దగ్గరకు వస్తుంది, పశ్చాత్తాపపడుతుంది, జరిగిపోయినదానికి విచారిస్తుంది. అయ్యో ఎంతపని జరిగిపోయింది! అంటుంది.

ఉదయం 4 గంటలకు లేవాలి అని నిర్ణయించుకుని పడుకుంటారు ;

తెల్లవారుఝామున తెలివిరాగానే పక్కకు తిరిగి పడుకుంటాం. ఈ రోజు లేవలేకపోతే ఏం? రేపు లేస్తాలే అంటుంది మనస్సు. ఇక్కడ కూడా నిర్ణయించిన చేతన మనస్సు చాలా చిన్నది, బలహీనమైంది. నిర్ణయాన్ని మరచిన అచేతన మనస్సు పెద్దది. మనిషికి అనేక మనస్సులు ఉన్నాయి. (Multi Psychic personality) ఒకేసారి మనిషి అనేక వ్యక్తులుగా ప్రవర్తిస్తాడు. ఈ గ్రూపులో (గుంపులో) ఒక వ్యక్తి (ఒక మనస్సు) 4 గంటలకు లేవాలని నిర్ణయించుకుంటాడు. తక్కిన ఒకరిద్దరు నోరు మూసుకొని పడుకోవయ్యా అంటారు.

నియమాలు పెట్టుకు జీవించేవారు ఎప్పుడూ సత్యాన్ని పొందలేరు. అలా అని మేము నియమాలను భంగం చేయమనడం లేదు. మర్యాదను అతిక్రమించ మనడం లేదు. ఆ ఫకీరు కూడా అంధుడికి కండ్లు వచ్చేవరకు కర్ర పారవేయ మనలేదు. కానీ కర్రనే కండ్లు అనుకుంటే వచ్చిపడుతుంది ఇబ్బంది. నియమాలు, మర్యాదలు, ప్రతిజ్ఞలు, కట్టుబాట్లు ఇవే సర్వస్వం కాదు. పరమసత్యాన్ని గ్రహిస్తే వ్యవహారంలో కూడా వివేకం కలుగుతుంది. అప్పుడు ఇవేవీ అవసరం లేదు. ఇక కండ్లు తెరుచుకున్నాక కూడా (జ్ఞానం కలిగాక కూడా) కర్రపట్టుకునే ఉండమంటారు కొందరు. పైగా "యద్యత్ ఆచరతి శ్రేష్ఠః" - శ్రేష్ఠులు ఎలా ఆచరిస్తే వారి అనుయాయులూ అలాగే అనుసరిస్తారు కనుక, ఇవి మా కొరకు కాదు లోక సంగ్రహార్థం అంటారు. నిజంగా వారు మహాత్ములైతే చెప్పింది నిజమే, కానీ వారిలో చాలామంది ఛాందసులైన సంప్రదాయవాదులు - వారు అజ్ఞానులు - కానీ జ్ఞానులమనుకుంటారు. వారు ఒక ప్రత్యేకమైన పద్ధతిలో అలవాటుపడి ఉంటారు (Adiction). అది వదలటానికి సిద్ధం కారు.

చైనాలో ఒక 'జెన్‌మాస్టర్' తన గురువుగారి జన్మదినోత్సవ వేడుకలు చేసుకుంటున్నాడు. ఈ విషయం విని ప్రజలు ఆశ్చర్యపోయారు. వారికి తెలిసినంతవరకు ఈ మహాత్ముడు ఎవరినీ అనుసరించడు. అటువంటిది అతడికి గురువు ఉండటమేమిటి? ఆ విషయం వారు ఆయనను అడుగగా - "అవును, ఆ పరమగురువు నన్ను ఆయన శిష్యుడిగా స్వీకరించనన్నాడు ; అందుకే ఆయన నాకు గురువు, నేను ఆయన శిష్యుణ్ణి" అన్నాడు. ప్రజలకు ఈ పిచ్చి జవాబు అసలే అర్థం కాలేదు. "ఆయన నిన్ను తన శిష్యునిగా స్వీకరించకపోతే అసలు నువ్వు ఆయన శిష్యుడివెట్లా అయినావు? ఆయన నీకు గురువెలా అయ్యాడు?" అన్నారు. "అవును, ఆయన నన్ను ఆయనను అనుకరించనివ్వలేదు- నన్ను ఆయన కార్బన్ కాపీ కానివ్వలేదు. నాలో ఉన్న ప్రదీపశక్తిని ఆయన చూడగలిగాడు, అందుకే నన్ను శిష్యుడిగా చేసుకుని నియమాలు, క్రమశిక్షణలలో పెట్టి నాలో దీపం వెలగకుండా చేయడం ఆయనకు ఇష్టం లేదు. అందుకే నా మొహాన

WWW.MOHANPUBLICATIONS.COM

నన్ను పారేసి నీ ఏడుపేదో నువ్వేడువ్ స్వయంజ్యోతివి కమ్మని అన్నాడు. అందుకే ఆయన నాకు గురువు. ఆయన నన్నెంతో ప్రేమించాడు, అందుకే నన్ను కాదన్నాడు'' అన్నాడు. ఈ మార్గాన్ని అర్థం చేసుకోవడం చాలా కష్టం. తక్కిన తత్వాలన్నీ గద్యాలయితే, ఇది మాత్రం పద్యం. పద్యాలలో భావాలకన్నా అనుభూతులే ఎక్కువగా ఉంటాయి. అవి అన్నీ మనస్సుకు అందవు. సామాన్యంగా ప్రజలు ఎప్పుడూ సర్వవిధాల సిద్ధమై ఉన్నదాన్నే (Readymade) కోరుకొంటారు. ఏదైనా వస్తువును సిద్ధం చేయాలంటే చాలా శ్రమపడాలి. కానీ నిజమైన మహాత్ముడు శిష్యుణ్ణి తన ప్రత్యర్థిగానో, పాలివాడుగానో భావించడు. ప్రేమించేవాడు ప్రియతముణ్ణి బంధిద్దామనుకోడు, పైగా స్వతంత్రుణ్ణిగా చేస్తాడు. శిష్యుడు తననే అనుసరించాలి అనేవాడు అహంకారి, జ్ఞాని కాడు. గురువు శిష్యుణ్ణి వివేకవంతుడిగా మార్చేవరకే వెంట ఉంటాడు. ఆ తరువాత అతడు స్వయంప్రకాశకుడౌతాడు. ఇక శిష్యుడు గురువును ప్రేమించాలి, గౌరవించాలి కానీ ఆయనను అనుకరించకూడదు. పైకి కనిపించే భౌతికరూపం, ఆయన చేష్టలు మాత్రమే గురువు కాదు. గురుత్వం ఇంకేదో ఉంది, దానిని అనుకరించడం ఎవరికీ సాధ్యం కాదు. భౌతికమైన ఆయన లక్షణాలను అనుకరిస్తే నువ్వు నీ వ్యక్తిత్వాన్ని కోల్పోతావు. కనుక వివేకంతో ప్రతిక్షణం చేతనవంతంగా బ్రతుకుతూ కర్తవ్యాకర్తవ్యాన్ని గ్రహిస్తూ ఉంటే అదే మనకు క్రమశిక్షణవుతుంది. అది ఇతరులు పెట్టిందైతే బంధమవుతుంది. నీలో లేస్తున్న కామం, క్రోధం, లోభం మొదలైనవి నీకు తెలుస్తూ ఉంటే అవి నిన్ను ఏమీ చేయలేవు. వాటి ప్రవాహంలో కొట్టుకు పోయినప్పుడే హాని. కనుక కోపగించుకోననే ప్రతిజ్ఞ కన్నా వివేకంతో దానిని గ్రహించటం ముఖ్యం. సంసారమనే నిద్రలో ఉన్నవాడు అపరాధం చేసి తీరతాడు, ఎటువంటి నియమాలు అతణ్ణి ఆపలేవు. అందుకే పిచ్చివాడు ఎవరినన్నా హత్యచేస్తే కోర్టు వాడిని క్షమిస్తుంది. వాడి పిచ్చి బాగయ్యేట్టు చూడటం ముఖ్యం కానీ వాణ్ణి బంధించి ఉంచటం కాదు. అలాగే ఈ సంసారంలో నుండి మేలుకోవడం ముఖ్యం, నియమ నిబంధనలలో ఉండటం కాదు.

## 18. జెన్ తత్త్వకథలు

బౌద్ధధర్మం యొక్క రూపాంతరణే ఈ జెన్ తత్త్వం. బౌద్ధమతం ఒక మహావృక్షమైతే దానికి పూసిన సుగంధపుష్పాలు జెన్ తత్వవేత్తలు. బుద్ధుడు వాడిన భాష 'పాళి'. సంస్కృతంలోని ధ్యానశబ్దం పాళీ భాషలో 'ఝాన్'గా రూపాంతరం చెందింది.

దక్షిణభారతవాసియైన "బోధిధర్మ'' అనే మహాత్ముడు చైనా వెళ్లినప్పుడు

ఈ పదాన్ని వెంట తీసుకువెళ్లాడు. చైనా భాషలో 'ఝ' అన్న అక్షరానికి సమాన అక్షరం లభించలేదు. అందుకే వారు దానిని వ్రాద్దామని ప్రయత్నిస్తే అది 'చాన్'గా మారింది. చైనాభాషలోనూ జపాన్‌భాషలోనూ అక్షరాలు ఉండవు, చిహ్నాలు (characters) ఉంటాయి. ఈ రెండు భాషలలోనూ చిహ్నాలు ఒక్కటైనా ఉచ్చారణ వేరుగా ఉంటుంది. బౌద్ధమతం ఎప్పుడైతే జపాన్‌కు పాకిందో అక్కడ ధ్యానానికి వారు చైనాలో వాడిన 'చాన్' అనే చిహ్నము 'జెన్'గా ఉచ్చరించబడింది. మన భారతీయ భాషలలో తెలుగు, బెంగాలి భాషలు ఎంతో తీయనివి, కారణం వీటికి ఉకారాంత, ఒకారాంతాలు వాడబడతాయి. బెంగాలీలు 'రామ' శబ్దాన్ని 'రోమ'గానూ, 'చక్రవర్తి'ని 'చక్రోబర్తి'గానూ, 'ఓ'కారాన్ని చేర్చి ఉచ్చరిస్తారు. అలాగే చైనీభాషలోని 'చాన్' జపానుభాషలో 'జెన్'గా వ్యవహరించబడటంతో, బౌద్ధమతం దీనికి మూలమైనా స్వయంప్రతిపత్తిని నిలుపుకున్న ఈ తత్వం 'జెన్' అనే పేరుతో ప్రసిద్ధికెక్కింది.

జెన్ తత్వాన్ని వివరించడం కష్టం. ఎందుకంటే జెన్ అసలు ఒక తత్వమే కాదు. దీన్ని దర్శనమనడానికి అంతకన్నా వీలులేదు. ఇది సాధనాసంపత్తితో మొదలు కాదు, బ్రహ్మజిజ్ఞాసతో అంతం కాదు. జైనతత్వంలో లాగా దీనిలో తీర్థంకరుల పరంపరగానీ, హిందూతత్వంలోలా గురుపరంపర, అవతార పరంపర గానీ లేదు. ఇస్లామ్, క్రైస్తవ మతాలలాగా ఇందులో చేయవలసిన ప్రార్థన లేదు, ప్రవక్తలు లేరు, మతగ్రంథం లేదు. ఇందులో దేవుడి ప్రసక్తి లేదు. అలాగని దీనిని నాస్తికమతమనడానికి వీలులేదు. ఇందులో బ్రహ్మచర్య సన్యాసాది దీక్షలు, ప్రత్యేకమైన రంగుబట్టలు లేవు. ఆ పరమసత్యప్రాప్తి కొరకు చేయవలసిన సాధనలు- శ్రవణ, మనన, నిధిధ్యాసలు అంతకన్నా లేవు. శ్రవణం చేయడానికి మతగ్రంథం లేదు, చెప్పేవారు లేరు, ఇక శ్రవణం చేసేదెలా? భూతకాలాన్ని, ఆ సంస్కారాలను వెంటనే విడిచిపెట్టమంటుంది జెన్. ఇక మరి మననమెలా సాధ్యం? ఏ గురువు ఏ శిష్యుడికి ధ్యాన పద్ధతిని చెప్పలేదు. ఇక ఇందులో ధ్యానం ఎలా సాధ్యమవుతుంది? అయినా సరే జెన్ తత్వంలో వికసించినన్ని జీవన్ముక్త పుష్పాలు మరే తత్వంలోనూ వికసించలేదు. ఇది ఎలా సాధ్యమయ్యింది అని అడిగినవారికి ఈ చిన్నచిన్న జీవితకథల వల్ల అర్థమవుతుంది. రండి ప్రారంభిద్దాం -

## 1) వ్యక్తిత్వం - ఉపయోగం :

ఒకరోజు గురువు "ఇసాన్", ఆయన శిష్యులు టీ ఆకులు ఏరుతున్నారు. అదే సమయంలో ఇసాన్ క్యాజాన్ అనే ఒక ముఖ్యశిష్యుణ్ణి పిలిచి "రోజంతా నీ గొంతు విన్నాను కానీ నిన్ను చూడలేదు" అన్నాడు. క్యాజాన్ మాట్లాడకుండా

WWW.MOHANPUBLICATIONS.COM

అక్కడ ఉన్న ఒక టీ మొక్కను పట్టుకొని గట్టిగా కదిలించాడు.

అప్పుడు ఇసాన్ "నీకు ఉపయోగం ఉంది కానీ వ్యక్తిత్వం లేదు'' అన్నాడు. ఏమిటీ! ఏమన్నారు మళ్లీ చెప్పండి అన్నాడు క్యాజాన్. ఇసాన్ నిశ్శబ్దంగా ఉండిపోయాడు. అప్పుడు మళ్లీ క్యాజాన్ "మీకు వ్యక్తిత్వం ఉంది, ఉపయోగం లేదు'' అన్నాడు. ఈ గురుశిష్యుల మధ్య జరిగిన సంభాషణ వినగానే పదిమంది శిష్యులు జీవన్ముక్తులైనారు.

ఇది ఒక అందమైన కథ. ఇవి కథలుకావు, జెన్ మహాపురుషుల జీవితంలో జరిగిన సంఘటనలు. క్యాజాన్ పరిపక్వతను చేరుకున్నాడని గురువు ఇసాన్ గ్రహించాడు. ఈ విషయం పరీక్షించడానికే శిష్యుడిని పిలిచి ప్రకృతిలో ఏకమైపోయిన నిన్ను, నేను రోజంతా గ్రహించగలిగాను. కానీ స్థూలంగా మాత్రం చూడలేదు అన్నాడు. శిష్యుడు క్యాజాన్ ఆ విషయాన్ని ఒప్పుకుంటూ మాటలతో కాక చేష్టలతో జవాబిచ్చాడు. చెట్టు కదిలించాడు. గాలి వీచడం మీకు వినిపిస్తుంది. టీ ఆకుల గలగలలే అందుకు సాక్షం కానీ మీరు దానిని చూడలేరు. అహంకారం అంతమైన నేను గాలిలాగా సంచరిస్తున్నాను. మీరు నా అస్థిత్వాన్ని గుర్తించగలరు గానీ అహంకారాన్ని చూడలేరు అన్నాడు.

అప్పుడు గురువు ఇసాన్ "నిన్ను నువ్వు ఉపయోగించుకోవడం ఎలాగో ఎరుగుదువు కానీ నీవెవరో నీవెరుగవు. రెండు రోజులుగా నువ్వు టీ ఆకులు తుంచడం చూస్తున్నాను ; ఆ పనిని ఎంతో కుశలతతో చేస్తున్నావు కాని దానికి సాక్షత్వం వహించే వ్యక్తిత్వం మాత్రం నాకు కనబడలేదు'' అన్నాడు.

క్యాజాన్ - "ఏమిటీ! ఏమన్నారు?'' అన్నాడు. క్యాజాన్‌కి చెముడు లేదు. ఆయన ఇసాన్ చెప్పింది వినకపోవడంవల్ల ఈ ప్రశ్న వేయలేదు. ఈ ప్రశ్నలో ఇసాన్ అన్నమాటలోని లోపాన్ని చూపిస్తున్నాడు. నేను నా అహంకారమే నశించిందని చెప్పాను కదా. అహంకారమే వ్యక్తిత్వం. తాను శూన్యమైతే కాని పూర్ణుడు కాడు. అహంకారం గుండా సమస్తప్రకృతి ప్రకటం కాలేదు. తన అహంకారం (నేను) నాశనమైతేనే జడచేతనాల గుండా ఆ మహాత్ముడు ప్రకటమౌతాడు. స్థూలదృష్టికి ఆ వ్యక్తి పనిచేస్తున్నట్టున్నా ఆయన ఏనాడో అంతమైనాడు. ఆ శరీరం గుండా ప్రకటమౌతున్నది ప్రకృతి గనుక, జరుగుతున్న ప్రతి పని పరహితమై ఉంటుంది. కానీ దానిని వీక్షిస్తున్న, దాని వెనుక నిలిచి ఉన్న వ్యక్తిత్వం మాత్రం ఉండదు. ఇది తెలిసి కూడా మీరు నన్ను ఆ ప్రశ్న ఎలా వేశారు? అనేది క్యాజాన్ ప్రశ్న. ఇసాన్ నిశ్శబ్దాన్ని వహించాడు. అప్పుడు క్యాజాన్ అన్నాడు - "మీకు వ్యక్తిత్వం ఉంది ఉపయోగం లేదు. మీరు కూడా పరమతత్వాన్ని పొందారు అనడానికి మీ నిశ్శబ్దమే ప్రమాణం 'భవతే నాది వాది' అంటుంది

WWW.MOHANPUBLICATIONS.COM

ఉపనిషత్తు. కానీ మీ సత్యప్రాప్తి మీకే ఉపయోగించింది కానీ ఇంకెవరికీ పనికిరాలేదు. నిశ్శబ్దమైన ఆత్మసాక్షాత్కారం, ఇతరులకు మార్గదర్శకమవ్వాలంటే అది గీత (గానం)గా మారాలి. మీరు ప్రకృతితో తాదాత్మ్యం చెందినా, పూర్ణత్వ సిద్ధి కలిగినా, మీకు దానిని ప్రకటించే విధానం తెలియదు. అందుకే మీ వల్ల లోకానికి ఉపయోగం లేదు.

అణువణువునా చైతన్యం ప్రకటమౌతున్న మహాత్ముల నోటినుండి వెలువడ్డ ప్రతి వాక్కు ఒక మహామంత్రమే. అంతర్గతంగా ఉన్న మధ్యబిందువును ఉపయోగానికి తీసుకురావడం ఎలాగా, దానిని మిత్రులతో పంచుకోవడం ఎలా అనేది వినగానే పదిమంది శిష్యులు సిద్ధిపొందారు.

మోక్షము మార్గము కాదు, ఒక సంఘటన. ఇదేదో కొన్ని ఏండ్ల సాధన తరువాత చేరవలసిన గమ్యం కాదు. మనం ఎప్పుడూ ముక్తులమే. బంధం మనయొక్క భ్రమమాత్రమే. కనుక భ్రమ వదలటానికి ఏండ్లయినా పట్టవచ్చు, లేదా మనం సిద్ధమైతే ఈ క్షణమే ఈ సుదీర్ఘనిద్రనుండి మేల్కొనవచ్చు. అంతేగాని కాలపరిధిలోకి వచ్చే లౌకికకర్మ కాదిది.

## 2. ప్రవచనమొక రోగం :

డైజీ ముక్తిపొందిన తరువాత శిష్యులతో ఇలా అన్నాడు - "ఇకనుండి నేను మీకు ఉపన్యాసాలు చెప్పదలచుకోలేదు. ఎందుకంటే ఈ ప్రవచనమొక రోగం". ఇది వినగానే ఒక సన్యాసి లేచి నిలబడి డైజి వద్దకు వచ్చాడు. డైజి వెంటనే తన గదిలోకి వెళ్లిపోయాడు.

ఇంకొకసారి డైజి ఇల్లు చిమ్ముతున్నాడు. "జోషూ" ఆయనను అడిగాడు ప్రజ్ఞను వ్యక్తం (manifest) చేయడం ఎలా? అని.

డైజి అన్నాడు - "ప్రజ్ఞను ఎలా వ్యక్తం చేయగలం మనం?" రెండవరోజు జోషూ ఇల్లు చిమ్ముతుండటం చూసి డైజి అడిగాడు - "ప్రజ్ఞను వ్యక్తం చేయడం ఎలా?" జోషూ చేతిలోని చీపురుకట్టను క్రిందపెట్టి పెద్దగా నవ్వుతూ చప్పట్లు చరిచాడు.

డైజీ తన గదిలోకి వెళ్లిపోయాడు.

జెన్ తత్వవేత్తలు మాట్లాడే భాష వేరు. పదాలప్రక్కనే పదరహిత అర్థాలు ఎన్నో దాగుంటాయి. మనం భాషాతీతులం, పదాతీతులం అయి అనంత నిశ్శబ్దంలోకి ప్రవేశించగలిగినపుడే జెన్ అర్థమవుతుంది.

జెన్ ఎటువంటి నిబంధనలను విధించదు. అది మీకు చైతన్యదృష్టిని ఇస్తుంది. ఆ దృష్టి (awareness) తో మీరే బాధ్యతను స్వీకరించి మీ నీతిని నిర్ణయించుకోవాలి.

WWW.MOHANPUBLICATIONS.COM

తక్కిన మతాలన్నీ మీకు జీవనప్రవాహాన్ని ఎదురీదే విధానాలు నేర్పుతాయి. జెన్ ప్రకృతి ప్రవాహంతో పాటుగా ప్రవహించగల సమర్పణను విశ్రాంతిని నేర్పుతుంది. ఈ జీవననది సహజంగానే సముద్రాన్ని చేరుతుంది. దానికి ఏ ప్రయత్నము, సంకల్పమూ అవసరం లేదు. సంపూర్ణ సహజత్వం, అమాయకుడి లోని కపటరాహిత్య పసితనం మాత్రమే కావాలి. అందుకే జెన్ మహాత్ములు ఉపదేశాలు చేసే డాంబిక గురువులుగా గాక నిత్యజీవితానికి అవసరమైన బట్టలుతకడం, ఇళ్లు చిమ్మడం లాంటి చిన్న చిన్న పనులు చేస్తూ కనిపిస్తారు. వికసిత చైతన్యదృష్టితో చేసిన ఆ చిన్ని పనులే వారికి సాధనలు, శిష్యులకు మార్గదర్శకాలై వారిని అనంత చైతన్యప్రవంతిలో ఏకం చేసింది. అందుకే డైజి "ఆరడుగుల మాట ఒక్క అడుగుతోనూ, ఒక్క అడుగు మాట ఒక్క అంగుళమంత పనితోనూ సమానం కాదు'' అనేవాడు. డైజి ముందు సన్యాసి అయి కూడా మళ్లీ సంసారంలోనే గడిపి చివరి సమయంలో అడవుల్లోకి కొడలలోకి వచ్చి తల గొరిగించుకొని సన్యాసిగా మరణించాడట.

ప్రఖ్యాత గురువైన "హ్యూకుజో'' శిష్యుడు డైజి (780-862) ఇరవైతొమ్మిది సంవత్సరాల వయసులో సన్యాసియై ఎన్నో శాస్త్రాలు అధ్యయనం చేశాడు. పూర్ణత్వ సిద్ధి పొందిన తరువాత ఒక పర్వతశిఖరంపైన కుటీరం ఏర్పాటు చేసుకున్నాడు. డైజీ అనే పర్వతానికి వెళ్ళి జెన్ తత్వాన్ని వివరించినప్పుడు ఈయన పేరు 'డైజీ'గా మారింది.

ఆయన తన జీవితానుభవంలో ఈ శాస్త్రాధ్యయనమంతా వ్యర్థమని గ్రహించి నీలో నువ్వే ధ్యానం ద్వారా చొచ్చుకుపొమ్మని, చిలకలాగా శాస్త్రాలను వల్లెవేయడం మానమని ఉపదేశించాడు. సంసారం విడిచి పర్వతాలలోకి పారిపోయి నంతమాత్రాన పరమాత్మ లభించడు. పరమాత్మ లభిస్తే ఈ సంసారం సహజం గానే వదిలిపోతుంది అని నిరూపించడం కొరకే మళ్ళీ సంసారంలోకి వచ్చి అందరిలాగే సామాన్య జీవితం గడిపాడు.

ఇక అసలు కథలోకి ప్రవేశిద్దాం. నీకు తెలిసిందేదో కొద్దిగానైనా ప్రకటిద్దాము, ప్రవచిద్దాము అనుకోవడం బుద్ధియొక్క వికల్పం. మోటుగా చెప్పాలంటే అది మనసుకు పట్టిన గజ్జి. రక్తం వచ్చేవరకు గోకవలసిందే. గోకినంతసేపు సుఖంగా అనిపిస్తుంది, కానీ ఆ తరువాత తెలుస్తుంది అసలు బాధ. ఇది అస్వస్థత (Disease), స్వరూపంలో నిలిచి ఉండటం మౌనం - మాట్లాడటం వికల్పం, అంటే స్వరూపంలో నుండి బయటకు రావడమే రోగం. రోగం మనను విశ్రాంతి (ease) గా ఉండనివ్వదు. మనస్సులోని ఆలోచనా స్రవంతే భాషగా ప్రకటమౌతుంది. ఇదొక భయంకర నరకం. నేషనల్ హైవే మీద నిరంతరం

WWW.MOHANPUBLICATIONS.COM

వెళుతున్న ట్రాఫిక్ లాగా ఉంటుంది. పగలంతా ఉన్న ఈ ఆలోచనలు సరిపోనట్టు రాత్రి ఇవే ఇంకాస్త అందమైన రంగులు పూసుకుని కలలుగా ప్రకటమౌతాయి. ఏ అలజడి లేకుండా సముద్రం లాగా గంభీరంగా నిలిచిపోయిన మనోస్థితిని, విశ్రాంతి సౌభాగ్యాన్ని మనం ఏనాడైనా ఎరుగుదుమా? అందుకే డైజి ఈ ప్రవచన రోగం నేనిక అంటించుకోదలచలేదన్నాడు. ఎందుకు అని ప్రశ్నించడానికి శిష్యుడు దగ్గరకు వస్తే మాట్లాడకుండా తన గదిలోకి వెళ్లిపోయాడు. ఈ విషయంపై చర్చ మొదలుబెడితే అది అంతకన్నా పెద్ద వికల్పమౌతుంది. పైగా ఆయన శిష్యులకు ఇక చర్చలు, శాస్త్రార్థాలు మాని మీ గదులకు (స్వరూప స్థితిలోకి) వెళ్ళండి అని చెప్పడం కొరకే తన గదిలోకి వెళ్లిపోయాడు.

ఆ తరువాత డైజి, జోషుల మధ్య జరిగిన సంభాషణతో పై విషయం ఇంకా వివరించబడింది. అంతఃప్రజ్ఞను మాటల్లో పెట్టడం అసంభవం. ఏదీ! ప్రేమంటే ఏమిటో వివరించండి? తీపి అంటే ఏమిటో వివరించండి? దుఃఖం, సుఖం, ఈర్ష్య - ఇవన్నీ మనం అనుభవించగలం గానీ వివరించలేము. వీటిని వివరించడం అలా ఉంచి, సూచించడం కూడా మనకు సాధ్యం కాదు. మన హృదయానందాన్ని మాటలతో చెప్పలేకపోగా, సూచించడం కూడా సాధ్యం కాదని తెలుసు. అయినా ప్రయత్నం ఆగదు. కనుకే జోషు నవ్వులోనూ, చప్పట్లు కొట్టడంలోనూ దానిని మనం చూడవచ్చు.

## 19. వాసన - పరమాత్మ

"జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్"

బహుదుస్తరమైన ఈ కామమనే శత్రువున జయించవయ్యా! గొప్ప బాహుబల సంపన్నుడవైన అర్జునా! అని శ్రీకృష్ణపరమాత్మ చెపితే -

"కామి కానివాడు మోక్షగామియు కాడు" అని వేమన చెప్పాడు. ఇవి రెండూ పరస్పర విరుద్ధంగా కనిపిస్తాయి కానీ కాదు. ఎంత లోతుగానైతే మనం వాసనా సముద్రంలో మునుగుతామో అంతగా మనం పరమాత్మనుండి దూర మవుతామనేదాంట్లో సందేహం లేదు. కానీ ఒకడు ఎంత దూరమని వాసనా సముద్రంలో మునగగలడు? చివరకు అంతం చేరుకుంటాడు; అక్కడ అతడి వాసనలు అంతమవుతాయి. అలా వాసనలయొక్క అంతం చేరిన వ్యక్తి ప్రపంచం అంతటా తిరిగి 'ఆకాశం ఎక్కడా భూమిని ముద్దు పెట్టుకోదు' అని తెలుసుకున్న వాడౌతాడు. అంటే ఈ మొత్తం సృష్టిలో ఏ విషయవస్తువు కూడా పరమాత్మ అనే ఆకాశాన్ని ముద్దుపెట్టుకోదని, శాశ్వతమైన ఆనందాన్ని ఇవ్వదనీ గ్రహించిన వాడౌతాడు. అప్పుడుగాని అతడు పరమాత్మవైపు ప్రయాణించడం

WWW.MOHANPUBLICATIONS.COM

మొదలుపెట్టడు.

వాసన మనను పరమాత్మ నుండి దూరం చేసే మాట వాస్తవమే గాని, అందులో నుండి తిరిగి రావడం అసంభవమని మాత్రం అనలేదు. నిజానికి మధ్యదారి నుండి వెనక్కు తిరిగి రావడమే కష్టం. ఆఖరువరకు వెళ్లి అక్కడ ఏమీ లేదని చూచినవాడే సుఖంగా తిరిగివస్తాడు. అయితే పరమసాత్వికుడు లేదా పరమపాపి - ఈ ఇద్దరే పరమాత్మను పొందగలరు. మధ్యవర్గీయుడు (Mediocre) త్వరగా సంతత్వాన్ని పొందలేడు.

శ్రీకృష్ణుడు "కామం శత్రువు" అని చెబితే వేమనకు లేదా వాల్మీకికి అర్జునుడి కన్నా బాగా అర్థమవుతుంది. అర్జునుడంటాడు - కామక్రోధాలు నరకద్వారా లన్నారు కదా! మంచిది! వాటిగుండా నరకం వరకూ వెళ్లి నిజంగా అక్కడ నరకం ఉంటే మళ్లీ వచ్చి తక్కిన భగవద్గీత వింటానంటాడు. అందుకే చెప్పిన తత్వమంతా మరచిపోయి "నువ్వేమిటో యుద్ధసమయంలో చెప్పావు కృష్ణా! నాకు గుర్తులేదు మరోసారి చెప్పు అంటే మళ్లీ కృష్ణుడికి ఉత్తరగీత చెప్పక తప్పింది కాదు.

దారి మధ్యలో ఉన్నవారికి నీవెన్ని గీతలనయినా చెప్పు - నీవు వెళ్లే మార్గం చివర నరకం ఉందన్నా, వాళ్లంటారూ నా మనస్సయితే నరకం కాదు స్వర్గమున్న దంటున్నది; స్వర్గమేమో ప్రస్తుతం నేను వెళ్లే మార్గానికి వ్యతిరేక దిశలో ఉన్నదంటున్నావు నువ్వు కనుక ముందు చూసి రానివ్వమంటాడు. ఇంతదూరం ఎలాగూ వచ్చాను గదా ఇంకో నాలుగడుగులు వేసి చూసి వస్తానంటాడు. పాపం చేయాలన్నా పుణ్యం చేయాలన్నా ధైర్యం కావాలి. మనం భయపడుతూ పాపం చేస్తాం గానీ భయపడుతూ పుణ్యం మాత్రం చేయం. అందుకే ధైర్యంగా పుణ్యంగానీ, పాపంగానీ చేయగలవాడే అదే ధైర్యంతో ధ్యానం కూడా చేయగలడు.

ఒకవేళ ఎవరైనా పాపం చేయకపోయినా అందుకు కారణం వారు పుణ్యాత్ములు కావడం మాత్రం కాదు ; పాపం చేయడానికి ధైర్యం చాలకపోవడమే. వారికి అనంతలోకి దూకగల ధైర్యం కూడా ఉండదు. వారి స్వభావంలోనే పిరికితనం ఉంది. వీరు భగవద్గీత చదువుతారు, వాసన శత్రువంటారు. మళ్లీ రాత్రింబవళ్లు వాసననే చింతిస్తూ ఉంటారు. రాత్రంతా చిత్తం వాసన మత్తులో ఉంటుంది. పగలంతా భగవద్గీత చదువుతూ వాసన శత్రువంటాడు. రాత్రి వాసనలో జీవిస్తాడు. వాసనయొక్క వ్యతిరేక మతాన్ని విని చదివి మనసు తేలిక చేసుకుంటాడు.

మనస్సు చాలా తెలివైనది. వాసనలో జీవిస్తూ వాసనను తిడుతూ చివరికి "నేను చెడ్డవాణ్ణి కాను గాని ఇంకా వాసన వదిలే పరిపక్వత మాత్రం రాలేదు" అని సముదాయిస్తుంది. లేదా "ఇంకా నా ప్రారబ్దం పరిపక్వం కాలేదు, ఇంకా

WWW.MOHANPUBLICATIONS.COM

పరమాత్మ కృప కలుగలేదు, ఇంకా పూర్వజన్మ కర్మలు నన్ను బాధిస్తున్నాయి'' అంటుంది మనస్సు. ఈ విధంగా అహంకారాన్ని రక్షిస్తూ పోతారు. ఈ విధంగా అనంతజన్మల వరకు కొనసాగినా కూడా బయటపడే మార్గం మాత్రం కనిపించదు.

క్రీ.శ. 891 నుండి 962 సంవత్సరాల వరకు జీవించిన కాలిఫ్ అబ్దుల్ రెహమాన్-3, టర్కీ దేశాన్ని 49 సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా పాలించాడు. ఆ రోజుల్లో ప్రపంచంలోకెల్లా అతి బలిష్టమైన సామ్రాజ్యం అదే. రెహమాన్‌గారికి సాలీనా 36 లక్షల డాలర్లు ఆదాయం వచ్చేదట. అల్పసంతుష్టుడైన ఈయన సామ్రాజ్యంలో అందమైన కన్యలను ఏరి కోరి కేవలం 6321 మందిని మాత్రం పెళ్లాడట. వేల సంఖ్యలో పెళ్లాలున్నా, పిల్లలు మాత్రం వందల సంఖ్యలోనే పుట్టారట. ఆ పిల్లల సంఖ్య కేవలం 618. ఆయన విలాస జీవితం గడుపుతూ సకల భోగభాగ్యాలు అనుభవించాడు. పోయేనాటికి ఆయన పేర పేరుకున్న ఆస్తి విలువ 260 కోట్ల డాలర్లు. ఇంతగా సంపాదించి అంత ఘనంగా బ్రతికిన ఆయన వ్రాసిన విల్లు చూస్తే అందులో ఇలా వ్రాసి ఉందట -

"నా సుదీర్ఘ జీవితంలో ఘనమైన పాలన సాగించాను. ఇంతటి సుదీర్ఘ జీవితంలో నేను పూర్తిగా ఆనందం అనుభవించిన దినాలు కేవలం పధ్నాలుగే''.

మరి భోగభాగ్యాలు ఆనందాన్నిస్తాయా? "నిధి చాలా సుఖమా? రాముని సన్నిధి సేవ సుఖమా?'' అని తనను తాను ప్రశ్నించుకొని, రాముని సేవనే ఎన్నుకొని, రహమాన్‌లాగ అనుభవించకుండానే ధనధాన్యసుఖాలను ఎడమకాలితో త్రోసివేయగలగడం త్యాగరాజులవారికే చెల్లింది.

"నహన్యతే భోగం వినా ఇతి అఘః''

భోగించనిదే అంతం కానిది పాపం (వాసన) అని కొందరు పెద్దలు చెబుతుంటే -

"హవిషా కృష్ణా వర్త్మేవ భూయ ఏవాభివర్ధతే''

విషయసుఖాలు నెయ్యిలాంటివి. అగ్నిలాంటి ఇంద్రియాలలో పోస్తూ వుంటే అవి అగ్నిని పెంచుతాయేగాని తగ్గించవని మనుధర్మశాస్త్రం చెబుతున్నది. మరి దేనిని స్వీకరించడం?

కొన్ని వాసనలు చాలా లోతైనవి ; అనుభవించనిది వాటిని దాటడం కష్టం. కానీ అవి అనుభవించేటప్పుడు వ్యక్తి జాగరూకుడై ఉండాలి. ఒకవేళ పెరుగుతుంటే అది అనుభవించడంవల్ల తరిగేది కాదు, దానిని ధ్యానం ద్వారా మాత్రమే దాటాలి. "ఏనకేన ప్రకారేణ'' ఏదో ఒకరకంగా ఈ వాసనల జీవితాన్ని దాటి ఆ పరమాత్మను చేరుకోడానికి ప్రయత్నించాలి.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



# ౨౦. ధర్మసత్రం

**రాతో రుతి తిథివార । పవనపానీ అగనీ పాతాల ।**
**తిసు విచి ధరతీ థాపిరఖీ ధరమసాల**
**తిసువిచి జీవజు గుతి కేరంగ । తినకేనామ అనేక అనంత ।**
**కరమీ కరమీ హూయి వీచారు ॥** *(గురునానక్)*

పరమాత్మ రాత్రులు, ఋతువులు, తిథులు, వారాలు, గాలి, నీరు, అగ్ని, పాతాళం సృష్టించి వాటి మధ్య ఈ ప్రపంచాన్ని ధర్మశాల రూపంలో నిలబెట్టాడు. ఈ భూమిపై అనేక జీవులను అనేక రంగుల్లో తయారుచేశాడు. వారి నామాలు అనంతం. ఈ భూమిపై వారి కర్మల ననుసరించి వారియొక్క మనోవృత్తు లుంటాయి.

జీవితాన్ని ఎవరైతే లక్ష్యంగా భావిస్తారో వాళ్ళు జీవితమార్గంలో తప్పిపోతారు. జీవితం ఒక అవకాశం, లక్ష్యం కాదు. జీవితం మార్గం, లక్ష్యం కాదు. ఈ జీవితం గుండా ప్రయాణించి ఇంకా ఎక్కడికో చేరుకోవాలి. జీవించి ఉన్నంత మాత్రాన గమ్యం చేరామనుకోవడం పొరపాటు. జీవితం ఒక ప్రక్రియ మాత్రమే గాని విధి కాదు. దీనిని సరిగ్గా ఉంచుకుంటేనే గమ్యం చేరగలము లేదా తప్పిపోతాము.

జీవితాన్ని ఎవరైతే సర్వస్వం అనుకుంటారో వాళ్లు నాస్తికులు. ఈ జీవనం ఆవల వున్న గమ్యాన్ని ఎవరైతే చేరదలచుకొంటారో వారు ఆస్తికులు. ఆస్తికుల దృష్టిలో జీవితం ఒక ధర్మశాల. ఇక్కడ మనం కాసేపు విశ్రమించినా, ఇక్కడ ఆగటానికి వీల్లేదు. ఈ జీవితాన్నే ఎవరైతే సొంత ఇల్లనుకుంటారో వారుఅసలు ఇంటిని పోగొట్టుకుంటారు. స్కూలుకు బయలుదేరిన పిల్లవాడు మధ్యలో దొమ్మరివాడి కోతుల ఆట చూస్తూ ఆగిపోయినట్లవుతుంది.

ఈ విధంగా జీవితాన్ని ఇల్లనుకున్నవారిని గృహస్థులంటారు. ఇంట్లో ఉండేవారు కానీ పెండ్లి అయినవారు కానీ గృహస్థులు కారు. సంసారంలో తమ జీవితమే శాశ్వతం, ఇదే గమ్యం అనుకునేవారే గృహస్థులు.

ఈ సంసారాన్ని ఒక ధర్మశాలగా గుర్తించినవాడే సన్యాసి. నిజానికి అతడు కూడా ఈ ప్రపంచంలోనే నివసిస్తాడు. అయినా ఎక్కడికి వెళ్ళగలడు? అతడు కూడాఒక కుటీరమో, ఆశ్రమమో, ఇల్లో కట్టుకొని జీవించక తప్పదు. కానీ ఆయన ఆ ఇంటిని చూసే పద్ధతి వేరు. అతడికి తెలుసు, తాను ఈ ధర్మశాలలో నాలుగు రోజుల అతిథినని, ఆ ఇల్లు ఇక్కడే ఉంటుంది కానీ తాను ముందుకు సాగక తప్పదని ఆయనకు తెలుసు. ఆయన జీవితకాలంలో వేలకొద్దీ ఇండ్లలో

WWW.MOHANPUBLICATIONS.COM

**ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు**
**మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.**



నివసించవలసి వచ్చినా గమ్యం మరవడు. ఆ జ్ఞానాన్నే సురతి, సుస్మరణ అంటారు.

అలాంటి స్మరణ ఉన్నవాడే జీవనతంత్రిని విడువడు. ఎన్ని ధర్మశాలలైనా దాటి ఆయన తన గమ్యాన్ని చేరుకుంటాడు. ఏ ధర్మశాలా అతణ్ణి బంధించలేదు. ఆయనసంసారంలో ఉన్నా దాన్ని తనలోకి ప్రవేశించనివ్వడు. సంసారంలో ఆయన ఉండి కూడా లేనట్లే లెక్క. మన గమ్యం ఎక్కడో మనం అక్కడే. మనం ఎక్కడికి వెళదాం అనుకుంటామో అక్కడే మన ధ్యానం ఉంటుంది. కనుక స్థూలంగా ఆయన ఎక్కడ ఉన్నా తన గమ్యంలో ఉన్నట్లే.

కానీ కోటిమందిలో ఒకరిద్దరిని విడిచిపెట్టి తక్కినవారంతా జీవితాన్నే గమ్యంగా భావిస్తున్నారు. జీవించడమే పరమావధిగా భావిస్తున్నారు. కానీ మనకు లభించింది ఇంకా ప్రారంభం అన్నా కాదు ; అది మన మార్గానికి ద్వారమన్నా కాదు ; ముక్తి ద్వారానికి మెట్లన్నా కావు. ఇంకా మార్గంలో ఉన్నవాడు సంసారి ; ఎవడైతే మెట్లవరకు వచ్చాడో అతడు సాధకుడు, భవనంలో ప్రవేశించినవాడు సిద్ధుడు. కానీ మన జీవితాల్లో ఇంకా మెట్లే కనిపించలేదు.

ఇందుకు కారణం ఒకటే. మనం మనకు లభించినదానితో సంతుష్టులమై ఉన్నాం. ధార్మికుడైన వ్యక్తి ఒక రకంగా చాలా సంతుష్టుడు. కానీ ఇంకొక అర్థంలో అతడికన్నా అసంతుష్టుడు వెతికినా కనిపించడు. ఆయన భగవంతుడి విషయంలో పూర్తిగా సంతుష్టుడు. కానీ తన విషయంలో మాత్రం పూర్తిగా అతడు అసంతుష్టుడు.

అదే అధార్మికుడైన వ్యక్తి దీనికి పూర్తిగా వ్యతిరేకం. పరమాత్మ వైపునుండి అతడికి అన్ని షికాయతులే (complaints). ఎప్పుడూ, నాకు పరమాత్మ అదివ్వలేదు, ఇదివ్వలేదు అంటూ ఉంటాడు. కానీ అధార్మికుడు తన విషయంలో మాత్రం సంతుష్టుడై ఉంటాడు. తనపై తనకుండే ఈ సంతుష్టే అతడికి నరకమై నిలుస్తుంది. అతడి సంతోషమే, తృప్తే అతడి వికాసానికి అడ్డుగోడగా నిలుస్తుంది. అతడి పురుషార్థం ఆగిపోతుంది. రెక్కలు విప్పుకొని అతడు ఆకాశంలోకి ఎగరటానికి ప్రయత్నించడు. తన గూటిలోనే వెచ్చగా ముడుచుకు పడుకుందా మనుకుంటాడు. ఆఖరికి అక్కడే మరణిస్తాడు.

పరమాత్మపై సంతుష్టి, మనపై అసంతుష్టి ఉండాలి. కానీ ఈ జీవులు మాత్రం పూర్తిగా వ్యతిరేకం. మొత్తం జగత్తుపై మనకు అసంతుష్టి ఉంది. వ్యక్తులు సరిగా లేరు, వస్తువులు సరిగ్గా లేవు, పరిసరాలు శుభ్రంగా లేవు - ఇలా ఎన్నో బాగా లేవంటాం. ఒక్క మనమే సరిగ్గా ఉన్నామనుకుంటాం. ఎవరికి వారు మరి అంతా బాగా ఉంటే, మరి ప్రపంచం ఎందుకు బాగాలేదు? నిజానికి మనమే సరిగ్గా లేము, తక్కినదంతా సరిగ్గానే ఉంది. మొత్తం ప్రపంచం అంతా శాంతి,

WWW.MOHANPUBLICATIONS.COM

**ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు**
**మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.**



ఆనందంలో మునిగి ఉంది. అశాంతి అంటూ ఏమన్నా వుంటే అది ఒక్క నీ మనస్సులోనే ఉంది.

ధార్మికుడనుకుంటాడు - ప్రస్తుతం నాలో లోపాలు ఉన్నాయి. పరమాత్మను పొందే యోగ్యత నాలో లేదు. ఏ పని చేసినా, సాధన చేసినా మనోస్థిరత లేని నేను ఆ పరమాత్మను ఎలా పొందగలను? కనుక నేను ముందు యోగ్యుణ్ణి కావాలి. ఆయన నన్ను స్వీకరించడానికి నాలో పాత్రత రావాలి. ముందు ఆయన్ను కూర్చోబెట్టడానికి నా హృదయంలో ఒక సింహాసనం సంసిద్ధం చేయాలి.

ధార్మికుడు తనపై అసంతుష్టుడు కనుకనే తన అస్థిత్వాన్ని పెంచుకుంటూ పోతాడు, అహంకారాన్ని కరిగిస్తూ పోతాడు. ఒక శుభోదయాన ఆయన హృదయంలో పరమాత్మకోసం ఒక స్వర్ణసింహాసనం తయారవుతుంది. అతడి హృదయం విశాలమై, శుభ్రమై పరమాత్మ కోసం సిద్ధంగా వుంటుంది. ఇక పరమాత్మ అతడి హృదయద్వారాన్ని తట్టడానికి ఒక నిముషం కూడా ఆలస్యం చేయడు. అంతేకాని పరమాత్మ కోసం సంసిద్ధం కాకుండా ఎంత ఏడ్చి మొత్తుకుంటే మాత్రం ఏం లాభం?

సంసిద్ధత అంటే రూపాంతరణ (Transformation). మనం మనను మార్చుకోవాలి. ఇంకా మనలో చాలా మార్పు రావలసి వుంది. పరమాత్మ ప్రసక్తి విడిచిపెట్టండి. స్వయంగా మనను ఈ ఇంట్లో ఉండమన్నా కూడా మనం ఇష్టపడం. ఇప్పుడు మనం ఏ స్థితిలో ఉన్నామో అలాంటి వ్యక్తి మనకు తారసపడినా మనం అతణ్ణి ప్రేమించడానికి సిద్ధపడం.

అందుకే మనం మనలను ప్రేమించలేకపోతున్నాం. ఆఖరికి మనం మన ప్రేమకు కూడా యోగ్యులం కాదన్నమాట. ఒకటి రెండు ఘడియలు మనలో ఎవరన్నా ఒంటరిగా ఉండవలసివస్తే మనం కంగారుపడతాం. మనకు ఏమీ తోచదు. మనకు మిత్రులు కావాలి లేదా క్లబ్బులకు, సినిమాలకు వెళతాం. పని ఉన్నా లేకున్నా బాగా జన సమూహాలున్న బజార్లలో తిరుగుతాం లేదా రేడియో వింటాం, టి.వి. చూస్తాం. ఇలా పట్టుకు వేళ్లాడటానికి ఏదో ఒకటి కావాలి. అంటే మనవద్ద మనమే కూర్చోలేము. మనకు తెలుసు మనకంటే బోర్‌గాళ్లు ఎవరూ ఈ ప్రపంచంలో లేరని. మనం మనతోనే గడపలేని పరిస్థితిలో ఆ పరమాత్మ పాపం ఎలా గడపగలడు? మనతో మనమే కూర్చోడానికి సిద్ధంగా లేకపోతే ఇంకెవరు కూర్చుంటారు?

పరమాత్మ అంటే హిమాలయం లాగా అస్థిత్వం యొక్క ఉన్నత శిఖరం. అది మన హృదయంలోకి దిగాలంటే మన హృదయం లోతు పెరగాలి. ప్రస్తుతం ఒక చిన్నమాటే మన హృదయంలో తుఫాను సృష్టించగలదు. చిన్న కంపనం

చాలు, ఒక వ్యక్తియొక్క అవమానం చాలు మనం అగ్నిపర్వతాలమవుతాం. కాస్తంత దుఃఖంలో సమస్త రకాల అనుభూతి కలుగుతుంది మనకు. ఒక చిన్న రాయి వేయుగానే అలలు తుఫానులు మనలో పుడుతున్నాయంటే మనం చిన్న నీటిగుంటలం మాత్రమేనని, సముద్రాలం కాదని, మనలో ఏ లోతూ లేదని తెలుస్తున్నది.

సముద్రంలోనయితే హిమాలయాలు మునిగినా తెలియదు. ఎన్ని నదుల ఎన్నివేల గ్యాలన్‌ల నీళ్లు తనలో పోసినా తనయొక్క మట్టాన్ని పెంచుకోదు, పెరిగిపోయి ఉక్కిరిబిక్కిరవదు.

ప్రస్తుత సమయంలో పరమాత్మ మనవద్దకు వస్తే మనం ఆయన్ను ఎక్కడ కూర్చోబెట్టగలం? ఆయనకు ఎలా స్వాగతం పలకగలం? ఆయన వచ్చినా ఈ చెత్తకుప్పలా ఉన్న ఇంట్లో ఆయన్ను ఎలా కూర్చోబెట్టగలం? ఈ పనికిరాని వస్తువుల మధ్య తలుపు ఎలా తెరుచుకుంటుంది? ఆయన్ను కూర్చోబెట్టడానికి ఒక కుర్చీ అయినా లేదు. అదేదో బంగారంతో చేయించవలసిందైతే ఈపాటికి చేయించేవాళ్లం. కానీ ఇదేమో హృదయసింహాసనం. ఇది ప్రేమసింహాసనం. బంగారమైతే బజారులో దొరుకుతుంది. ప్రేమ దొరకదు కొందామన్నా. కామక్రోధాదులున్న హృదయంలోకి ప్రేమ ఎలా ప్రవేశిస్తుంది?

భవనాలే కావాలంటే ఎన్నయినా కట్టవచ్చు లేదా కట్టినవే కొనవచ్చు. అప్పుడు భగవంతుడు లక్షాధికార్లు, కోటీశ్వరులు, సామ్రాట్టుల ఇంటికే వస్తాడు. కానీ భవనం కట్టవలసింది లోపల. ధ్యానభవనం కట్టాలి, శూన్యభవనం కట్టాలి. ఇది ఎంతో శ్రమతో కూడిన పని. ఇది ఒక సుదీర్ఘయాత్ర. ధర్మశాలనే ఇల్లనుకునేవాడు గృహస్థు. కొద్దిసేపు విశ్రమించి ముందుకు సాగిపోయేవాడు సాధకుడు. యాత్ర అత్యంత దీర్ఘమైంది కనుక అలసట సహజం కనుక అక్కడక్కడా ధర్మశాలలో విశ్రమించక తప్పదు. కానీ పరమాత్మ ద్వారం చేరేవరకు యాత్ర ఆపకూడదు. ఈ మార్గంలో అనేకసార్లు తప్పిపోవడం కూడా జరుగుతుంది. ఎందుకంటే ఇదేమీ రాజమార్గం కాదు. ఇది విహంగ మార్గం ; అంటే ఆకాశంలో ఎగిరే పక్షి మార్గం. ఇక్కడ ఎటువంటి కాలిగుర్తులు పడవు. ఆకాశం ఎప్పటిలాగే విశాలంగా ఖాళీగా శూన్యంగా ఇంతవరకు ఎవరూ నడవనట్లుగానే ఉంటుంది. ఈ సత్యామార్గం ఎవరికి వారు వెతుక్కోవలసిందే. సత్యం ఎవరూ ఎవరికీ ఇవ్వలేరు. ఈ మార్గంలో మనకు మహాత్ముల నుండి మార్గదర్శనం మాత్రం లభిస్తుంది. వారినుండి ప్రేమ లభిస్తుంది. గురుకృప లభిస్తుంది. కానీ సత్యం మనమే వెతకాలి తప్పదు. గురుకృప మన కాళ్లలో బలాన్ని చేకూరుస్తుంది, మార్గం ఇవ్వలేదు. ఆయన కృప మార్గమధ్యంలో మనలను

WWW.MOHANPUBLICATIONS.COM

భయపడకుండా చేస్తుంది. కానీ మార్గంలో నడవవలసింది మనమే. ఇక్కడ మార్గం నడిస్తేనే తయారవుతుంది. అంతకుముందు ఎవరూ నేషనల్ హైవే వేసి పెట్టలేదు. అలా పెట్టివుంటే దానిపైన అనేకమంది నడిచివుంటే ఆ మార్గంలో మనం నడవటంలో ఎటువంటి ఉత్సాహం చూపలేము. పరమాత్మ ఎప్పుడు ఎవరికి లభించినా నిత్యనూతనంగానే లభించాడు. మనకే ఆయన మొదటిసారిగా లభించిన అనుభూతి కలుగుతుంది. ఈ సత్యం కరగలేదు, అరగలేదు, పాతదీ కాలేదు. అందుకే అక్కడ ఇతరుల చరణచిహ్నాలు కనిపించవు. ఆయన ఇంతకాలం నుండి మనకొరకే ఎదురుచూస్తున్నట్లుగా ఉంటుంది. ముక్తి కన్య శాశ్వతంగా కుమారే. ఇంతకుముందు ఎవరైనా ఆవిడను వివాహమాడి ఉంటే ఆమె మనకు యోగ్యంగా ఉండదు. తెల్లవారుఝామున గడ్డిమొక్కలపై పడ్డ స్వచ్ఛమైన మంచుబిందువులాగా, ఉదయసూర్యుడి లేతకిరణంలాగా సత్యం అత్యంత పవిత్రమైంది.

ఈ మార్గంలో తెరిచి చూడటానికి ఎటువంటి మార్గచిత్రాలు (Road Maps) దొరకవు. ఎందుకంటే జీవితం నిరంతరం పరివర్తనశీలం. ఇది ప్రతిక్షణం మారుతోంది. ఏ విధంగానైతే ఇతర మహాత్ములు చేరుకున్నారో ఇప్పుడు ఆ మార్గాలు లేవు. మన సంస్కారాలు అసలు అలా వెళ్లనివ్వవు. ఒకవేళ మనం వెళ్లినా మనం అనుకరణ వల్ల అసహజ జీవనానికి లోనై సత్యం నుండి ఇంకా దూరమవుతాం.

అందుకే నానక్ మహనీయుడంటున్నాడు - పరమాత్మ జీవులను అనేక రంగుల్లో రూపాల్లో మలిచాడు. ప్రతి వ్యక్తిలోనూ ఒక ప్రత్యేకత ఉంటుంది. ప్రతి వ్యక్తీ వేరు వేరయినప్పుడు ఒక ఉపయోగపడిన మార్గం ఇంకొకరికి ఎలా ఉపయోగపడుతుంది? ఒకరి జ్ఞానం ఇంకొకరికి ఉపయోగపడుతుంది, మార్గం కాదు. వారి జ్ఞానం మనకు సత్యం వెతుక్కోవడానికి పనికొస్తుంది. ఈ భూమిపై కోట్లాది కోట్లమంది జీవించారు, జీవిస్తున్నారు, ఇకముందు రాబోతున్నారు. కానీ ఒక వ్యక్తి వేలిముద్ర ఇంకొకరి వేలిముద్రతో కలవదు. అతడు వెళ్లిన మార్గంపై ఆయన వేలిముద్ర పడిపోయింది. అది అతనిది మాత్రమే అవుతుంది. వేలిముద్రలే కలవకుండా సృష్టించిన ఆ మహాశిల్పి జీవాత్మలకు ఏమైనా కార్బన్ కాపీలు ఇస్తాడా? వైద్యశాస్త్రం ఈ మధ్య కనుగొన్న ఇంకొక చిత్రమేమిటంటే వేలిముద్రలే కాదు హృదయం, లివర్, ఊపిరితిత్తులు మొదలైన అంగాలు అన్నీ ప్రతి ఒక్కరిలోనూ వివిధ ఆకారాల్లో ఉంటాయట. అంటే ప్రతి వ్యక్తియొక్క ప్రత్యేక అంగం, అతడి ఆలోచనలు, జ్ఞానం, నిర్ణయాలు మొదలైనవన్నీ వేరుగానే ఉంటాయి. ఇంకొకసారి పరమాత్మ ఎవరినీ ఇలా పుట్టించడు. అందుకే మనం

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



పరమాత్మను చేరే మార్గం కూడా అద్వితీయం.

పరమాత్మ సృష్టి ఏ ఫ్యాక్టరీలలోనో జరిగే మాస్ ప్రొడక్షన్ కాదు (కర్మాగారాలలో జరిగే యాంత్రిక ఉత్పాదన కాదు). అప్పుడే పరమాత్మ సృష్టికర్త కాగలడు. ఆయన స్వయంగా జీవులను తన చేతులతో రచిస్తాడు. ఒక చిత్రకారుడిలాగా. ఒక చిత్రకారుడు సృష్టించిన చిత్రం మళ్లీ చిత్రించడం అతడికి సాధ్యం కాదు. అదే చిత్రాన్ని అతడే మళ్లీ చిత్రించినా అది దాని కాపీయే అవుతుంది. మొదటిసారి కలిగిన సృజనాత్మక అందులో ఉండదు. ఏ భావంతో ఆయన ఆ చిత్రాన్ని దించాడో ఆ దశ ఇప్పుడు లేదు. సమయం గతించింది. ఆ చిత్రకారుడు కూడా మారాడు.

'పికాసో' అనే విశ్వవిఖ్యాత చిత్రకారుడు ఏకాగ్రతతో ఒకచిత్రం దించుతూ ఉండగా అతడి మిత్రుడొకడు ఆయన్ను కలవడానికి వచ్చాడు. కానీ తల్లీనుడై ఆయన చేస్తున్న పనిని మధ్యలో భంగం చేయడం ఇష్టంలేక ఆయన వెనక్కు వచ్చేశాడు. కొద్దిరోజుల తర్వాత ఆ చిత్రం మార్కెట్‌లో అమ్మకానికి వస్తే ఆ మిత్రుడు దాన్ని కొన్నాడు. పికాసో బ్రతికి ఉండగానే ఆయన చిత్రాలను కాపీకొట్టి నకిలీవి అమ్మేవారు. ఈ చిత్రం స్వయంగా పికాసో వేయడం ఆ మిత్రుడు చూశాడు కనుక ఇది నకిలీది కాదని ఆయనకు ఖచ్చితంగా తెలుసు. అందుకే ఆయన ఆ చిత్రాన్ని కొన్నాడు. కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి కొన్న ఆ చిత్రం ఇంట్లో తగిలించి ఉంచాడు. పికాసో తన ఇంటికి వచ్చినపుడూ చిత్రం చూపించి "ఇది నువ్వు దించుతుండగా నేను చూశాను కనుక ఇది ప్రామాణికమైందే కదా!" అన్నాడు. పికాసో నవ్వుతూ ఇది దించిందయితే నేనే, కాని ప్రామాణికం (Original) మాత్రం కాదు అన్నాడు. ఆ మిత్రుడు ఆశ్చర్యపోతూ స్వయంగా నువ్వు దించిన చిత్రం ఒరిజినల్ కాక డూప్లికేటు ఎలా అవుతుంది? దీనిని ఇంకెవరూ కాపీ చేయలేదు కదా! అన్నాడు. పికాసో - "మొట్టమొదట నేను ఈ చిత్రాన్ని దించినపుడు నేను సృష్టికర్తను, ఇంతవరకు లేనిదాన్ని నేను సృష్టించాను కానీ ఆ తరువాత దానికి నేను అనేక కాపీలు దించాను. కాపీ దించుతున్నప్పుడు నేను సృష్టికర్తను కాను. సృష్టికర్త అద్వితీయాన్ని సృజిస్తాడు, నకళ్లు దించడు' అన్నాడు.

చిన్న పిల్లవాడు ఇసుకలో పిచ్చుకగూడ కడితే అందరినీ పిలిచి గర్వంగా దానిని చూపిస్తాడు. అది ఎక్కువ సమయం వరకు నిలవదని ఆ పిల్లవాడికి కూడా తెలుసు. అయితేనేం ఆనందంతో అతడు నృత్యం చేస్తాడు. జీవితంలో సృజనాత్మకత ప్రవేశించిన సమయమే ఆనంద ఘడియలకు మూలం. మనం ఎంత తుచ్ఛమైనదాన్ని సృజించినా ఆ క్షణంలో మనలో ఆ పరబ్రహ్మయొక్క అంశం మెరిసి మాయమౌతుంది. అందుకే ఆ ఆనందంలో మాత్రాభేదమేకాని,

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


మనకు, ఆ పరమాత్మకు గుణభేదం లేదు.

పరమాత్మను గుర్తించటం చాలా కష్టం. అందుకే నానక్ ఆయనయొక్క దృశ్యకృతియైన, నానావర్ణాత్మకమైన ఈ ప్రపంచాన్ని గుర్తించమంటున్నారు. సృష్టిని క్షుణ్ణంగా చూసి అర్థం చేసుకోగలిగితే, సృష్టికర్తను అర్థం చేసుకోవడంలో ఒక మెట్టెక్కినట్లే. ఈ బ్రహ్మాండం (Cosmos) అరాజకం (Chaos) కాదు. ఇది ఒక సుసంబద్ధ వ్యవస్థ. ఈ మహావ్యవస్థను గుర్తిస్తే దాని సంస్థాపకుణ్ణి గుర్తుపట్టినట్లే. సమయం తప్పక ఉదయించి అస్తమించే సూర్యచంద్రులను, నిరంతరం అవిరామంగా ప్రవహించే నదులను, ఎగిరే పక్షులను, ఎదిగే వృక్షాలను చూస్తుంటే, వీటి వెనుకనున్న చేతుల గుర్తొస్తాయి. అందుకే ఋషులు ఆ పరమ పురుషుడికి వెయ్యి చేతులన్నారు.

ఈ చరాచరసృష్టిలో అనంత యాత్ర చేస్తున్న జీవుడు విశ్రమించడానికి భూమిని ధర్మశాలగా సృష్టించాడు ఆ పరమాత్మ. కనుక ఇది ధర్మశాల. దీనిని ఇల్లనుకోవద్దు. రాత్రి విశ్రమించిన ధర్మశాలను తెల్లవారేసరికి యాత్రికుడు స్వంత ఇల్లనుకుంటే ప్రమాదం. ఇక తన ఇంటిచుట్టూ ప్రహరీ కట్టాలనుకుంటాడు. తోట పెంచాలనుకుంటాడు. ఇంటికి సున్నం వేయించాలనుకుంటాడు. ఇక మొదలవుతుంది చింత. దానివెంట వస్తుంది దుఃఖం. మళ్లీ అదే జీవుడు కనిపించిన సాధువు కాళ్లు పట్టుకొని మనశ్శాంతికి మార్గం చెప్పమని అడుగుతాడు. ఇక ఆ ధర్మశాల నా ఇల్లు అనే భావం వదలవయ్యా అంటే, అలవాటైందండీ, ఇప్పుడు నేను ఈ మమత్వం వదలలేను, మీ లాంటి మహాత్ములకైతే ఇది సాధ్యమే కాని మాలాంటివారు చేయలేరండి అంటారు. మీరు చెబుతూ ఉంటే నేను నాదనుకునేదేదీ నాది కాదని, ఈ ప్రపంచం ఒక ధర్మశాల అని అర్థమైతే అవుతుంది కానీ ఒక్కసారిగా వదలమంటే నేనెలా వదలగలను, మెల్లగా వదలటానికి ప్రయత్నిస్తాను అంటాడు.

కానీ అసలు వదలడమన్న ప్రసక్తి రానేరాదు. ఎందుకంటే అసలు ఈ ప్రపంచం మనదైతే కదా దీన్ని వదలాలన్నా, పట్టుకోవాలన్నా! కనుక దృష్టి మార్చుకోవడం ముఖ్యం. అందుకు ఏ సమయం అవసరం లేదు. భవిష్యత్తులో ఎప్పుడో చేస్తాననేవాడు తప్పించుకో చూస్తున్నాడనే విషయం స్పష్టం. వర్తమానంలో ఈ ధర్మశాలలాంటి ప్రపంచాన్ని పట్టుకోవడమే కాదు, భూతం యొక్క వాసనలను, భవిష్యత్తుయొక్క స్వప్నాలను కూడా పట్టుకు వేళ్లాడతాడు.

ఒక కోటీశ్వరుడు కొత్తగా కట్టిన తన ఇంటిని చూపించడానికి ఒక స్వామివారిని తీసుకువెళ్లాడు. ఇంటిచుట్టూ పెద్ద తోట పెంచబడుతోంది. ఆ తోట మధ్య ఒక స్విమ్మింగ్ పూల్‌ని చూపిస్తూ, స్వామీజీ! ఇది చలికాలం కొరకు వేడినీళ్లది

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


అన్నాడు. ఇంకొక స్విమ్మింగ్‌పూల్ చూపి ఇది ఎండాకాలం కొరకు చన్నీళ్లది అన్నాడు. తరువాత ఖాళీగా ఉన్న మూడవ స్విమ్మింగ్ పూల్ చూసి స్వామీజీ ఇదెందుకంటే, ఇది ఊరికే స్నానం చేయనప్పుడు పనికి వస్తుందని అన్నాడు.

ఈ జీవుడు అవసరమైనదానికొరకు ఏర్పాటు చేస్తాడు. అనవసరమైనదాని కొరకు ఏర్పాటు చేస్తాడు. ఇప్పుడు లేనిదానికొరకు ఏడుస్తాడు, ఇకముందు ఫలానాది వస్తుందో రాదో అని ఏడుస్తాడు ; లేదా జరిగిపోయినదాని గురించి ఏడుపు, జరుగబోయేదాని గురించి ఏడుపు. ఈ విధంగా ఈ జీవుడు తన దుః ఖాన్ని వెయింతలు చేసుకుంటున్నాడు.

ఈ ధర్మశాలలో కలిసిన తల్లి, తండ్రి, భార్య, పిల్లలు అనే యాత్రికులతో తన సంబంధం శాశ్వతమనుకుంటున్నాడు. వారికేమన్నా అయితే తనకే అది అయినట్లు బాధ పడుతున్నాడు. ఈ గొడవల్లో పడి అసలు ప్రయాణం సంగతే మరచిపోతున్నాడు.

ఈ ధర్మశాలను ఆశ్రయించిన జీవులయొక్క మనోవృత్తులు వారు అనేక జన్మల నుండి చేసుకున్న కర్మల ననుసరించి ఉంటాయంటున్నాడు నానక్ మహాశయుడు. ఈ రోజు మనం ఎంత పనిచేసినా లేదా గొప్పపని చేసినా దానికి ప్రాముఖ్యం ఉంది. ఎందుకంటే చివరికి ఆ కర్మలన్నీ వచ్చే జన్మకు సంస్కారాలై నిలుస్తాయి. ధర్మశాలలాంటి ఈ ప్రపంచంలో విశ్రమించి ముందుకు సాగిపోవాల్సిన మనం అనేక కర్మలలో ఇరుక్కుపోతున్నాం. ఒకనాటికి ఈ ధర్మశాల వదలక తప్పదు. కానీ కర్మజాలం మాత్రం వెంటబడి వస్తుంది. అది మనకు నీడై నిలుస్తుంది. రైల్లో ఎవరన్నా ఇద్దరు పోట్లాడుకుంటుంటే తక్కినవారు కాసేపు ఆగితే అంతా దిగిపోతామయ్యా, పెట్టె అంతా ఖాళీ అయిపోతుంది, ఈ కాసేపటికి ఎందుకు ఈ పోట్లాట? అంటారు. అదే భావం కనుక మన ఇంట్లోనే ఉంచుకుంటే భార్యతో పోట్లాడగలమా? పిల్లలపై కోపగించగలమా? దాయాదులపై కోర్టులో కేసు పెట్టగలమా? కానీ ఇదంతా నాది అనుకోబట్టే కదా, ఈ వ్యవహారం అంతా నడుస్తోంది. చివరికి ఈ స్వప్నం కరిగిపోతుంది. కానీ స్వప్నం యొక్క ప్రభావం, సంస్కారం మాత్రం మనలను వదలదు. ఈ వ్యాపారంలో అన్నీ నష్టాలే. ఇందులో పోగొట్టుకుంటున్నాం తప్ప పొందేది ఏమీ లేదు.

ఈ సంస్కారాల ననుసరించే ఈ జీవులకు అనేక రంగులు, రూపాలు ఏర్పడుతున్నాయి. కానీ మూలం మాత్రం అందరిదీ ఒకటే. అందుకే ఈ స్వప్నం నుండి మేల్కొని ఈ సంసారాన్ని ధర్మశాలగా గుర్తించి సాధనామార్గంలో ముందుకు సాగండి అని ఉద్బోధిస్తున్నాడు శ్రీ నానక్.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



## 21. భక్తిసాధన

జ్ఞాన మార్గంలో లాగా భక్తిమార్గంలో కూడా విధి నిషేధాలు, సాధనలు ఉన్నాయా? అని కొందరు ప్రశ్నిస్తారు. మీ భార్యను గానీ, తల్లిని గానీ, ప్రేమించడానికి ఏమైనా విధి నిషేధాలున్నాయా? ఇది ఎలా ఉన్నదంటే వివాహ సంఘానికి (మ్యారేజి బ్యూరో) వెళ్లి ఎవరో "నేర్చుకోవడానికి అనుమతి (లెర్నింగు లైసెన్సు) ఏమైనా దొరుకుతుందా?'' అని అడిగాడట. భక్తి అంటే ప్రేమ, ప్రేమించడానికి ఏ విధి నిషేధాలు ఉండవు. ప్రేమించాలంటే ప్రేమ సముద్రంలోకి దూకాల్సిందే. అల మరణిస్తే గాని సముద్రంగా మారలేదు. భక్తి అంటే పరమాత్మలో ఐక్యత. అది తాను అంతమైతే గాని సాధ్యం కాదు. అందుకే భక్తిని నేను "మరణించే కళ'' అంటాను. పరమాత్మ మనలో పూర్ణమవడానికి మనం శూన్యమవక తప్పదు. ఆయన ప్రవేశించాలంటే మనం (అహంకారం) తొలగక తప్పదు. మనం అనేక వస్తువులు విరగటం, పగలటం చూశాం. ఎంతో మంది మరణించగా చూశాం. కానీ మనం విరగటం, మనం మరణించటం చూడలేదు.

మన అహంకారం సబ్బు బుడగ యొక్క గోడ లాంటిది. అది పగిలిన మరుక్షణం పరమాత్మ లభిస్తాడు. నిజానికి తాను ఉన్నాను అనుకున్నప్పుడు, ఇప్పుడుకూడా ఆ పరమాత్మ అంతటా వ్యాపించి ఉన్న సంగతి అర్ధమౌతుంది.

యోగశాస్త్రంలో వేలకొద్ది విధి నిషేధాలు ఉన్నాయి. కానీ భక్తి సూత్ర మొక్కటే - అది అహంకార నాశనం. హిందీలో ఒక సామెత ఉంది. "సౌ సునార్ కీ ఏక్ లోహార్ కీ ''- కంసాలి బంగారాన్ని కొట్టే 100 దెబ్బలు, కమ్మరి ఇనుమును కొట్టే ఒక్క దెబ్బతో సమానం. కనుక అహంకారం నాశనమనే ఈ ఒక్క సూత్రం వేలకొద్దీ యోగసూత్రాలకు, జ్ఞానసాధనలకు జవాబు.

ప్రేమబాధలోని ఆనందం అనుభవించేవాడికే తెలుసు గానీ, ఏమిటిది? అని బుద్ధితో ప్రశ్నించేవాడికేమి తెలుసు?

ఇది సహజంగా హృదయాంతరాళాలనుండి ఉప్పొంగవలసిన అనుభూతే గాని విధి నిషేధాల సాధన నుండి వచ్చేది కాదు. ఇందులో సాధన అంటూ ఉంటే అది ఒక్క అహంకార సమర్పణ మాత్రమే. పనికిరాని అహంకారాన్ని సమర్పించు - అనంతత్వాన్ని పొందు.

మనమేదైనా యాత్రకు వెళ్లినప్పుడు మనం వేసే ఒక్కొక్క అడుగు మార్గంలోనే కాదు గమ్యంలో కూడా వేస్తున్నాం. ఒక్కొక్క అడుగులో మార్గంలో ముందుకు వెళ్లడమే కాదు గమ్యానికి కూడా దగ్గరవుతాం. మనం వేసిన వేల అడుగుల్లో ఏ అడుగు మనకు గమ్యానికి చేర్చింది? అందులో ఏ అడుగు గొప్పది?

WWW.MOHANPUBLICATIONS.COM

కొందరంటారూ చివరి అడుగు గొప్పది,అదే మనను గమ్యానికి చేర్చింది అని. కాని ఇది తప్పు చివరి అడుగుకున్నంత ప్రాముఖ్యత మొదటి అడుగుకు కూడా ఉన్నది. ఎందుకంటే మొదటి అడుగు తప్పువేసి ఉంటే లేదా అసలు వేయకపోతే మనం ఈరోజు ఈ అడుగుతో గమ్యం చేరేవారమే కాదు.

ఆఖరి అడుగు కూడా మొదటి అడుగే. మొదటి అడుగు కూడా అఖరి అడుగే. మార్గమే గమ్యం- గమ్యమే మార్గం.

భక్తి యొక్క సాధన కృతజ్ఞతతో మొదలవుతుంది. మన దగ్గర లేనిది చూడటం కామవాసన. మన దగ్గర లేనిదాన్నే మరీ మరీ చూద్దామని ప్రయత్నిస్తుంది మనస్సు. కానీ భక్తి దానికి పూర్తిగా వ్యతిరేకి. మన దగ్గర ఉన్నది చూడటం భక్తి. మన దగ్గర లేనిది చూసినప్పుడు మనకు దుఃఖం కలుగుతుంది. మనదగ్గర పది రూపాయలుంటే, నూటపది రూపాయల్ని చూస్తాం ; మనం లక్షాధికారులమైతే, కోటీశ్వరుణ్ణి చూస్తాం. అందుకే ఎప్పుడూ రిక్తత (ఖాళీ) కనిపిస్తూనే వుంటుంది. ఏ మగవాణ్ణయినా తన పత్ని ముఖకవళికల్ని వర్ణించమంటే తెల్లమొహం వేస్తాడు. అదే పక్కింటివాడి భార్యను సులభంగా వర్ణించగలడు. తన భార్య తప్ప ప్రపంచంలో ఉన్న స్త్రీలందరూ అతడికి కనిపిస్తారు. మనవద్ద ఏదుందో అది మనం చూడం. ఏది లేదో అదే చూస్తాం. ఆ లేనితనమే ముళ్ళలాగా గుచ్చుకుంటుంది.

మనకు ఉన్నదాన్ని చూడగలిగితే మనస్సు కృతజ్ఞతతో నిండిపోతుంది. ఇంత ఇచ్చిన పరమాత్మకు మనకు ఏమి ఇవ్వగలం? అందుకే కృతజ్ఞత మిగిలిపోతుంది. ఈ అందమైన పూలచెట్లను, పరుగెత్తే మేఘాలను, ఎత్తయిన పర్వతాలను, ఉదయించే-అస్తమించే సూర్యుడిని చూడటానికి కండ్లిచ్చాడు ; పక్షుల కిలకిలా రావాలు, ఆకుల గలగలలు, నదీ ప్రవాహాల ఓంకారధ్వనులు, భ్రమరాల ఝుంకారాలు వినడానికి చెవులిచ్చాడు ; వనపుష్పాలు, తులసీదళాల యొక్క సుగంధాలు ఆఘ్రాణించడానికి ముక్కు ఇచ్చాడు ; ఈ అందమైన ప్రపంచం అనుభవించడానికి పంచేంద్రియాలిచ్చాడు ; ఆలోచించగల మనస్సు ఇచ్చాడు ; నిర్ణయించగల బుద్ధి ఇచ్చాడు ; స్మరించగల చిత్తమిచ్చాడు. మనకున్నదంతా చూస్తే నేను బికారిని కాను, సామ్రాట్టును అనే సంగతి అర్థమౌతుంది. ఒక సభలో ఒక వక్త, శ్రోతలలో సగం మంది మూర్ఖులన్నాడట. అక్కడ కూర్చున్న వారందరికీ తన మాటలకు కోపం వచ్చిందని గ్రహించిన ఆ పెద్దమనిషి తన మాటను వెనక్కు తీసుకున్నట్టుగా ప్రకటించి, తప్పు, క్షమించండి, మీలో సగం మంది మూర్ఖులు కాదు, సగం మంది జ్ఞానులు ఉన్నారు అన్నాడట. సభ అదే, వ్యక్తులు వారే, అన్నచోటు కూడా అదే. కానీ రెండవ వాక్యా ఆశావాదానికి నిలువుటద్దం.

WWW.MOHANPUBLICATIONS.COM

**దిల్‌దియా దర్ద్ దియా దర్ద్ మే లజ్జత్ దీ హై**
**మేరే అల్లాహ్ నే క్యా క్యా ముఝే దౌలత్ దీ హై ॥**

ఆహా! ఆ పరమాత్మ నాకు ఎంత సంపదనిచ్చాడు! హృదయం ఇచ్చాడు, హృదయంలో బాధను ఇచ్చాడు. ఈ హృదయనీడలో మాధుర్యాన్ని ఒక కావ్యాన్ని, రహస్యాన్ని ఇచ్చాడు. దుఃఖంలోని మాధుర్యం స్వర్గంలో కూడా కనిపించదు. భక్తుడికి నరకంలో కూడా స్వర్గం కనిపిస్తుంది. ఏ మనిషయినా తనకు కనిపిస్తున్న, తన అనుభవంలోకి వస్తున్న ప్రపంచంలోనే జీవిస్తాడు.

WWW.MOHANPUBLICATIONS.COM

## 22. భక్తి - జ్ఞానం

జ్ఞానం నిషేధాత్మకం (Negative), భక్తి విధాయకం (Positive). భూమిని దున్నడం, రాళ్లు-రప్పలు ఏరివెయ్యడం, గడ్డి-పిచ్చిమొక్కలు పీకెయ్యడం, ఎరువు వెయ్యడం లాంటిది జ్ఞానం. విత్తనాలు చల్లడం లాంటిది భక్తి.

జ్ఞానం తనలో తాను అసంపూర్ణం .... దీనిలో పవిత్రతయితే చేకూరుతుంది, కానీ బీజం పడదు. జ్ఞానం అవసరమే కాని అదిమాత్రమే సరిపోదు. జ్ఞానం బుద్ధికి సంబంధించింది. భక్తి హృదయానికి సంబంధించింది. పరమాత్మను చేరే మార్గంలో ఉన్న బాధలనన్నిటిని జ్ఞానంతో తొలగించవచ్చు. కాని మెట్లెక్కాలంటే భక్తి కావాలి. ఈ విధంగా జ్ఞానం నిషేధాత్మకం ; వ్యర్థంగా ఉన్నదాన్ని కత్తిరించడానికి పనికివస్తుంది. కాని సార్థకమైనదాన్ని ఉత్పన్నం చేయలేదు. ఒకసారి మనోభూమి శుభ్రమైతే వ్యర్థంగా ఉన్న చెత్త వెళ్ళిపోతే, భక్తిబీజాలు నాటవచ్చు. అప్పుడే మొదలవుతుంది గోవిందుడి భజన.

నిజానికి భక్తి-జ్ఞానాలలో విరోధం లేదు. భక్తి, జ్ఞానం యొక్క పరాకాష్ట! జ్ఞానం భక్తియొక్క ప్రారంభం. మనిషి తన హృదయాన్ని బుద్ధిని స్పృశించక తప్పదు. రెండిటియొక్క రూపాంతరం అవసరం. ఒక్క జ్ఞానాన్నే అనుసరిస్తే ఎడారిగా మారిపోవడం తథ్యం. ఎంతో శుభ్రంగా ఉంటుంది మనస్సు. కాని దానిలో నుండి ఏమీ ఉత్పన్నం కాదు. నిర్బీజమై, విస్తరించి, ఎత్తుపల్లాలు లేకుండా ఉంటుంది. జ్ఞానం ఒంటరిగా ఉంటే అది శుష్కం.

లేక భక్తినొక్కదాన్నే కనుక అనుసరిస్తే, జీవితంలో వృక్షసంపదయితే పెరుగుతుంది, పూలయితే పూస్తాయి, అంతటా పచ్చదనమైతే ఆవరిస్తుంది; కానీ పచ్చదనాన్ని శాశ్వతంగా నిలుపుకోగల శక్తి సామర్థ్యాలు ఉండవు. ఆ పూలమొక్కలను మనం రక్షించలేము. వాడికి విశ్వసించడం అలవాటైపోతుంది. ఒకవేళ ఎవరైనా సందేహాలు కల్గించేవాడు ఎదురైతే, నీ సారవంతమైన హృదయసీమలో సందేహబీజాలు కూడా పడతాయి. అవి కూడా మొలకెత్తుతాయి.

భక్తుడు జ్ఞానప్రక్రియ గుండా వెళ్ళకపోతే, వాడి ఆధ్యాత్మిక భవనం గట్టిగా ఉండదు. ఎవడైనా సరే ఎంతో సులభంగా అతడిలో సందేహాలు కలిగించగలడు. ఆ వ్యక్తులను కూడ అతడు విశ్వసిస్తాడు. తనను తప్పుదారిన పెట్టి నడిపేవారి మాటలను కూడా అతడు విశ్వసిస్తాడు. ఏ విధంగా అతడు సత్యాన్ని విశ్వసించాడో, అదే విధంగా అసత్యాన్ని కూడ విశ్వసిస్తాడు. అతడి దగ్గర ఆలోచించగల శక్తిలేదు, వివేకం లేదు.

భక్తులు గుడ్డివాళ్ళయితే, జ్ఞానులు కుంటివాళ్లు. ఒకరిలో సత్యం వరకు వెళ్ళగలిగే శక్తి ఉంది, కాని వారికి సత్యం కనిపించదు. ఇంకొకరు సత్యాన్ని దూరంగా చూస్తున్నారు కాని అక్కడికి నడిచి వెళ్ళలేరు.

ఒక కుంటివాడు, గుడ్డివాడు భయంకరమైన కీకారణ్యంలో రేగిన దావానలం మధ్య చిక్కుకున్నారు. గుడ్డివాడు ఎటువైపు అగ్ని లేదో చూడలేకపోతున్నాడు. వాడు పరుగెత్తగలడు, కాని మార్గం కనిపించదు. కుంటివాడు చూడగలుగు తున్నాడు, కాని పరుగెత్తలేడు. చివరికి గుడ్డివాడి భుజాలమీదికి కుంటివాడు ఎక్కి పరస్పర సహకారంతో వారు దావానలం నుండి బయటపడగలిగారు. కనుక జ్ఞానం-భక్తి, రెంటిని జోడిస్తేగాని సంసార దావానలం నుండి బయటపడలేరు.

నిజానికి ఏ ఒక్క సాధకుడు సంపూర్ణంగా జ్ఞాని కాడు, భక్తుడు కాడు. కొద్ది సమయం సాధకుడు బుద్ధిస్థాయిలో ఉంటే, ఇంకా కొద్ది సమయం హృదయస్థాయిలో ఉంటాడు. హృదయస్థాయిలో ఉన్నప్పుడు భక్తితో పరమాత్మను ప్రార్థించడం, బుద్ధిస్థాయిలో ఉన్నప్పుడు వివేకంతో సత్యాన్ని విశ్లేషించడం రెండూ అవసరమే. ఇవి రెండు సాధకుడికి రెండు రెక్కలుగా మారాలి. ఒక్క రెక్కతో ఎవరూ ఎగరలేరు, ఒక్క కాలితో ఎవరూ నడవలేరు, ఒక్క తెడ్డుతో పడవ నడవదు. భక్తి-జ్ఞానం రెండూ విరోధిభావాలు ఏనాటికి కాదు. ఇటు శుష్క విచార పక్షంలోకి ప్రవేశించి, భక్తిని చాతకానితనంగా ఎంచి ఎగతాళి చేయవలసిన పనిలేదు. అలా చేసేవారిలో శుష్కవిచారమే కాని వారి హృదయాలు నృత్యం చెయ్యవు. ఇక రెండవ వర్గంవారు ఊరికే బుర్ర బద్దలయ్యే తర్కాలతో విశ్లేషణలతో ఏం సాధిస్తారు. లేచి భజనలు చెయ్యండి, నృత్యాలు చెయ్యండి అనేవారికి, తాగినవారికి భేదం లేదు. ప్రియతముడి యొక్క జ్ఞానాన్ని ప్రతి ప్రేయసి కోరుకుంటుంది. కనుక సరియైన భక్తుడు తన ప్రియతముడి విశ్లేషణను కూడ కోరుకోవాలి.

పరమాత్మ యొక్క స్వరూప జ్ఞానంతో, అతడిపై ఎనలేని ప్రేమతో, జ్ఞానీభక్తుడు చేసే నృత్యం మన జీవితంలోకి ప్రవేశిస్తే, ఆ ఘడియను మించిన సౌభాగ్య సమయం మరొకటి లేదు. పరమాత్మ ప్రసాదించినదేదైనా అజ్ఞానంతో దూరం చేసుకోకూడదు. లేదా అంతవరకు గుడ్డివాళ్లమే అయిన మనం

WWW.MOHANPUBLICATIONS.COM

కుంటివాళ్లం కూడా అవుతాము. పరమాత్మను విశ్లేషించేటప్పుడు మన అభిప్రాయాలను జొరబడనీయక, నిష్పక్షపాతంగా విశ్లేషించాలి ; లేదా ఈ పక్షపాతంతో మనం గుడ్డివాళ్ళమౌతాం. ఇక్కడే వీణ ఉంది, మనముందే తంత్రులు కూడ ఉన్నాయి. వాటిని చుట్టి, వీణతో ఏకం చేసి స్వరాలు పలికించటం ఒక్కటే ఇక మిగిలింది. భక్తిజ్ఞానాలను సంయోగం చెయ్యడమే ఇక మన పని. ఒక సూఫీ సన్యాసి అంటాడు - "ఇంట్లో వంటకు కావలసిన సామగ్రి అంతా ఉంది. అతడికి ఆకలి కూడ అవుతున్నది. కానీ అతడికి వంట చెయ్యడం రాదు''. పరమాత్మ అందరికి అన్ని సాధనలు ఇచ్చే పంపుతాడు. వాటిని సమన్వయం చెయ్యడమే మన పని. జ్ఞానం, భక్తి అనే తీరాల మధ్య ప్రవహించే జీవనదిలా మారాలి. ఆ రెండూ ఆధారమై, పరమసిద్ధావస్థ అనే సాగరాన్ని చేరాక జ్ఞాన భక్తి తీరాలు ఇక కానరావు. నదీరూపాన్ని విడిచి మనం సాగరమౌతాం. రెండు తీరాల గుండా ప్రవేశించి నదిలాంటి సాధకుడు ఆ రెండింటిని దాటిపోతాడు.

**"భగతిహి జ్ఞానహి నహి కఛు భేదా!**
**ఉభయ హరహిఁ భవ సంభవ ఖేదా"**

తులసీదాసు మహాశయుడంటున్నాడు - భక్తి జ్ఞానాలలో ఏ భేదము లేదు. రెండూ కూడా సంసారం నుండి ఉత్పన్నమైన క్లేశాలను దూరం చేస్తాయి.

కొందరు అతి తెలివిగలవారు రెంటిలోనూ భేదం లేనప్పుడు, ఫలితం సమానమైనప్పుడు, మాకు ఈ రెండింటిలో సులభమార్గమేదో చెబితే అదే అనుసరిస్తామంటారు.

జ్ఞానం, వైరాగ్యం, యోగం, విజ్ఞానం - ఇవన్నీ హిందీ భాషలో పుంలింగ శబ్దాలు. తులసీ అంటున్నాడు - ఇవి పురుష రూపాలు కనుక వీటిననుసరించే వాడు పురుషత్వం (పురుషస్వభావం) సంతరించుకోవడం సహజం. ఇక మాయ, భక్తి అనేవి స్త్రీలింగ శబ్దాలు. భక్తిననుసరించేవాడు స్త్రీత్వాన్ని, స్త్రీస్వభావాన్ని సంతరించుకుంటాడు కనుక వాడు మాయ అనే స్త్రీయొక్క మోహంలో పడడు. కాని పై చెప్పిన పురుష సాధకులు మాయా మోహంలో పడటం సహజం.

ఈ విధంగా వివరిస్తే మరి భక్తిలో జ్ఞానం కన్నా సాధనా సులభత ఉంటుందనుకుంటారు, కానీ అది నిజం కాదు.

నిర్గుణ రూపం అత్యంత సులభం (ఇది అందరి స్వస్వరూపం కనుక). ఇందులో చేయవలసిన శ్రమ, సాదన ఏమీ లేవు. అకర్తవు, అభోక్తవు, సాక్షివి అయి నిలిచి ఉండటమే. కానీ అదే సగుణరూపాన్ని గురించి తెలుసుకుందామని ప్రయత్నించి, పరమాత్మ యొక్క లీలలు శ్రవణం చేస్తే, పరస్పరం విరుద్ధంగా కనిపించేవి, అనుమానాలను రేకెత్తించేవి, మలినమైన మనస్సులకు అర్థం కానివి,

WWW.MOHANPUBLICATIONS.COM

**ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు**
**మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.**



మహాజ్ఞానులు వేదవేదాంగవేత్తలు తపస్సంపన్నులు అయిన మునుల మనస్సులను కూడ మోహంలో పడేసేవి అయిన ఆ లీలలు ఒకంతట కొరుకుడు బడవు.

పోనీ సహజస్థితియైన ఆ నిర్గుణంలో మనస్సు పెడదామంటే ......... నిర్గుణోపాసకులకు కష్టం ఎక్కువ. ఎట్లా అంటే దేహాభిమానం గలవాళ్లకు నిర్గుణనిష్ఠ ఎంతో ప్రయాసకరమైనది.

శరీరం నేను అనే భావం కలవారు, ప్రపంచంలోని కొందరు వ్యక్తులలో కొన్ని వస్తువులలో మమ (నాది) అనే భావం కలిగివుంటారు. అహం (నేను) మమ(నాది) అనే ఈ రెండు భావాలు వదలనంతవరకు మనస్సు పరిశుద్ధం కాదు. మనస్సు శుద్ధం కానంతవరకు బుద్ధి ఏకాగ్రం కాదు. బుద్ధి ఏకాగ్రం అయితేగాని చిత్తం ప్రశాంతం కాదు. ఇవన్నీ అయితే కాని నిర్గుణంలో నిష్ఠ కుదరదు. కనుక నిర్గుణ ఉపాసన, జ్ఞానసిద్ధి కూడ అంత సులభమేమీ కాదు.

నిజానికి క్లేశం లేని సాధన ఈ ప్రపంచంలో ఏదీ లేదు. శాస్త్రాలు అనేక స్థానాలలో ఇటు భక్తిని, అటు జ్ఞానాన్ని రెండింటిని పొగిడాయి.

నన్నే సర్వోత్తమంగా భావించి ధ్యానించే భక్తులను, నేను సంసారసాగరం నుండి ఉద్ధరిస్తాను. ఓ అర్జునా, నీయొక్క చిత్తాన్ని ఇంకొక స్థలంలో జ్ఞానంతో సమానం అయన పవిత్ర వస్తువేదీ ఈ ప్రపంచంలో లేదు ; జ్ఞానం లేనిది ముక్తి లేదు, జ్ఞానాన్ని మించిన అన్యమార్గమేమి లేదు ఈ ప్రపంచంలో అంటున్నాడు కృష్ణుడు. పై విధంగా ఇటు భక్తియొక్క గొప్పతనాన్ని, జ్ఞానం యొక్క శక్తిని కొనియాడు తున్నాయి శాస్త్రాలు. కనుక మనిషి హృదయంలో భక్తి స్థాపించుకున్నా ఫరవాలేదు, జ్ఞానదీపాన్ని వెలిగించుకున్నా ఫరవాలేదు, లేదా వాటిని రెంటిని సమన్వయం చేసి నిర్గుణాన్ని హృదయంలో, సగుణాన్ని కండ్లల్లో, భగవన్నామాన్ని నాలికపైన ధరించవచ్చు.

రామకృష్ణ పరమహంస అంటారు - ఈ సంసారం ఒక పెద్ద తిరునాళ్ళ సందడి లాంటిది. ఎన్నో రంగురంగుల దీపాలు, చెవులకింపు కలిగించే శబ్దాలు, ఆకర్షణీయమైన అందమైన దృశ్యాలు మిమ్మల్ని నిలవేస్తాయి. ఒకసారి వీటి ఆనంద డోలికల్లో మునిగావో, ఈ అలవికాని గుంపులో తప్పిపోతావు. చివరికి నీకు మిగిలేది దుఃఖమే కనుక అటు తండ్రి (జ్ఞానం) ఇటు తల్లి (భక్తి), ఇద్దరి చేతులు వదలకు.

WWW.MOHANPUBLICATIONS.COM

## 23. భక్త - భక్తి - భగవానుడు

ప్రతి వస్తువుకు మూడు రూపాలు ఉంటాయి. జలం యొక్క ఒక రూపం 'మంచు' - పేరుకుపోయి కఠినంగా బలంగా ఉంటుంది. 'జలం' రెండవ రూపం- ప్రవహిస్తూ మృదువై, సరళమై ఉంటుంది. 'ఆవిరి' మూడవ రూపం - అదృశ్యమై, సూక్ష్మమై, ఊర్ధ్వగామియై ఉంటుంది. ఈ మూడు రూపాలలోనూ ఎంతో భేదం ఉంది. మంచుకు కదలిక లేదు, నీరు ప్రవహిస్తుంది, జీవమున్నట్టుగా కనిపిస్తుంది, కానీ జలం అధోగామి, నీచస్థానాలకు మాత్రమే వెళుతుంది. బాష్పం కూడా కదలిక కలిగిందైనా పైకి వెళుతుంది.

అలాంటివే భక్త-భక్తి-భగవానుడనే ఈ మూడు శబ్దాలు. భక్తుడు మంచుగడ్డ లాంటివాడు, అహంకారంతో బిగదీసుకుపోయినవాడు. అతడిలో దైవత్వం అవ్యక్తంగా, బీజంగా ఉంది. ఇక అతడు భక్తి చేస్తున్నా అది స్వార్థం కొరకై ఉంటుంది. కనుకే తనకు ప్రాధాన్యత నిస్తున్నాడు, భక్తికి కాదు. ఏనాడైతే తన కొరకు కాక భక్తికొరకే భక్తి చేస్తాడో అప్పుడు అహంకారం కరగడం మొదలెడుతుంది. నృత్యం ప్రారంభమౌతుంది. గతి మొదలవుతుంది. భక్తుడప్పుడు కూర్చొనలేడు. లేచి నిలబడ్డాడు, ముందడుగు వేశాడు. ఒకడుగు ముందుకు వేసినా సగం యాత్ర ముగించినట్లే. ఎందుకంటే ఒక్కొక్క అడుగు మార్గంలోనే కాదు, గమ్యం వైపుకు కూడా వేస్తున్నాడు. ఎవరు వెళ్లినా ఒక్కొక్క అడుగు వేస్తూనే వెళ్లాలి. పైగా మొదటి అడుగు వేయడమే కష్టం. తరువాత మార్గం సులభమౌతుంది. అన్ని అడుగులు ఒకేలా ఉంటాయి. మొదటి అడుగు వేసినట్లే రెండవ అడుగు కూడా వేస్తే సరి. అది పునరుక్తే గాని కొత్తగా చేస్తున్నది ఏదీ లేదు.

భక్తి ప్రవాహం ప్రారంభమైంది. యాత్ర మొదలైంది. ఈ భక్తుడు భగవంతుడి వైపు ప్రయాణించి చివరికి అదృశ్యమౌతాడు. ఆవిరిగా మారిపోతాడు. అనంత ఆకాశంలో విచ్చలవిడిగా సంచరిస్తూ విలీనమైపోతాడు. తన అస్థిత్వాన్ని, అహంకారాన్ని కోల్పోతాడు. భక్తుడు అంతమై భగవంతుడౌతాడు. భక్తుడితో మొదలైన యజ్ఞం భగవంతుడి వద్ద పూర్ణాహుతి పొందుతుంది.

ఇవి భక్తియొక్క మూడు కఠిన, సరళ, అదృశ్య దశలు.

## 24. ఇంట్లో లేడా దేవుడు?

సిద్ధార్థుడు బుద్ధుడైనాడు. ఎన్నో వేలమంది ఆయన శరణుజొచ్చారు. ఎందరో గొప్ప రాజుల, చక్రవర్తుల కనకకిరీట కాంతులతో గౌతమబుద్ధుడి చరణ నఖాలు కొత్తరంగులు దిద్దుకున్నాయి. శాక్యవంశజులంతా తమ వంశం నుండే

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


ఉద్భవించిన ఆ మణిరత్నం యొక్క దర్శనం కోసం ఉవ్విళ్ళూరుతున్నారు. చివరకు వారి కలలు ఫలించాయి. బుద్ధుడు వారి నగరానికి విచ్చేశాడు. ఈ వార్త కార్చిచ్చులాగా నగరమంతా వ్యాపించింది. కొందరు చెలికత్తెలు పరుగెత్తుకు వెళ్ళి ఈ విషయం యశోధరకు చెప్పారు. వారెంత నచ్చజెప్పినా తాను మాత్రం నగరం ఆవల తోటలో విడిది చేసివున్న బుద్ధభగవానుడి దర్శనానికి రానన్నది.

రెండవరోజు ఉదయమే బుద్ధభగవానుడు భిక్షాటనకై నగరంలోకి ప్రవేశించాడు. ప్రతి గృహిణి తన ఇంటి ముంగిటిలో భగవాన్ నిలుస్తాడేమోనని ఆత్రంగా ఎదురుచూస్తున్నది. బుద్ధుడు సూటిగా వెళ్ళి తన ఇంటిముందే నిలుచున్నాడు. ఈ విషయం తెలిసి యశోధర భిక్ష తెచ్చి బుద్ధుడి భిక్షాపాత్ర నింపింది. ఆహారభిక్ష పెట్టేవారికి జ్ఞానభిక్ష పెట్టే నియమం గల బుద్ధుడు "ఏమైనా అనుమానాలుంటే అడిగి నివృత్తి చేసుకో తల్లి" అన్నాడు. అప్పటివరకు వంచివున్న తలను ఎత్తి కరుణాపూరితమైన విశాల నేత్రాలలోకి సూటిగా చూస్తూ "మీరు వెతుకుతూ వెళ్ళిన సత్యం ఇంట్లో లేదా" అని అడిగింది. బుద్ధుడు నవ్వుతూ "ఉంది, కాని నేను ఇంట్లోనే ఉంటే అది లభించేది కాదు" అన్నాడు. యశోధర ఆశ్చర్యంగా చూస్తూ - "ఆ సత్యం ఇంట్లోనే ఉంటే ఎందుకు లభించదు" అన్నది. బుద్ధుడు చిరునవ్వు చెరగని ముఖంతో - "ఈ కథ విను, నీకే తెలుస్తుంది" అని ఈ విధంగా చెప్పసాగాడు....

పూర్వం పోలెండు రాజధాని "క్రోకో" నగరంలోని యూదుల దేవాలయంలో 'ఇజాక్' అనే మతగురువు నివసిస్తూ ఉండేవాడు. ఆయన చాలా శ్రద్ధగా సక్రమంగా తన మతధర్మాలను నిర్వర్తించేవాడు. ఒక రాత్రి ఆయనకొక కల వచ్చింది. ఆ కలలో ఎవరో కనపడి "బొహిమియా" రాజధాని "ప్రేగు" నగరానికి వెళ్ళమని, అక్కడ రాజు దేవిడీ వద్ద వంతెన క్రింద పూడ్చిపెట్టిన ధనం ఉన్నదనీ, దానిని త్రవ్వి తీసుకోమనీ చెప్పారు. అతనికి ఆశ్చర్యం వేసింది. ఆశ కలిగింది. కానీ నమ్మకం లేక ఊరుకున్నాడు. మళ్ళీ రెండుసార్లు అదే కల వచ్చింది. ఇక తప్పకుండా వెళ్ళాలని నిశ్చయించుకొని 'ప్రేగు'కు బయలుదేరాడు.

'ప్రేగు'కు వెళ్ళాడు. దేవిడీ దగ్గర వంతెనను చూచాడు. అక్కడ రేయింబవళ్లు రక్షకభటులు కాపలా కాస్తున్నారు. ఇక త్రవ్వడం ఎలాగు? చాలాదినాలు వంతెనవద్దకు పొద్దున్నే వెళ్ళి సాయంత్రం వరకు కనిపెట్టుకుని ఉండేవాడు. అతని వింతప్రవర్తనను చూసి ప్రధాన రక్షకభటుడు" అయ్యా మీరు ఏదైనా పోయిన వస్తువు కోసం వెతుకుతున్నారా? ఎవరికొరకైనా ఎదురు చూస్తున్నారా? ప్రతిరోజూ ఉదయాన్నే వచ్చి సాయంత్రం వరకు ఇక్కడ కూర్చుంటున్నారు, ఏమిటి కారణం?" అని అడిగాడు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఇజాక్ తన కల సంగతి అంతా దాపరికం లేకుండా చెప్పాడు. ఆ రక్షకభటుడు విరగబడి నవ్వుతూ "పాపం! కలను నమ్ముకొని ఇంతదూరం వచ్చారు. కలను నమ్ముకునే వివేకి ఎవడూ నాకు కనబడలేదు. ఇలాంటి కల నాకు కూడా ఒకటి వచ్చింది. ఆ కలను నమ్మేటంత అవివేకం నాకు ఉండి వుంటే, సరిగ్గా మీరు చేసినదానికి ఎదురు పని చేసివుండేవాణ్ణి, మీ అవివేకం మిమ్ములను ప్రేగుకు లాక్కొని వచ్చినట్లుగా, నా అవివేకం నన్ను క్రోకోకు లాక్కొనిపోయి వుండేది. మీరు రావడం ఎంత వృధా అయిందో నేను పోవడం కూడా అంత వృధా అయివుండేది. నాకు వచ్చిన కలను వినండి. కలలో ఎవరోకనబడి క్రోకో నగరానికి వెళ్ళమనీ, అక్కడ ఇజాక్ అనే మతగురువు ఇంట్లో వంట చేసుకునేచోట బండక్రింద ధనం పూడ్చిపెట్టి వున్నదనీ, దానిని త్రవ్వి తీసుకోమనీ చెప్పారు. మీ కలలాగే నా కల కూడా అందంగా లేదండీ? అంటూ ఆ రక్షకభటుడు మళ్లీ విరగబడి నవ్వాడు.

రక్షకభటుడి మాటలు శ్రద్ధగా విని ఇజాక్ అతడికి సలాము చేసి వెంటనే ఇంటిదారి పట్టాడు. వంటింటిలో బండక్రింద త్రవ్వి చూశాడు. తన పూర్వీకులు ప్రోగుచేసిన ధనమంతా అక్కడ పూడ్చిపెట్టి ఉన్నది. దానితో సుఖంగా బ్రతుకుతూ ఒక ప్రార్థనా మందిరం కట్టించి పేరు ప్రతిష్ఠలు గడించాడు.

జ్ఞానాన్ని వెతుక్కుంటూ మనం ఎక్కడకు పోవాలి? తెంపు లేకుండా సాధనలతోనూ, మనన ధ్యానాలతోనూ, జిజ్ఞాసతోనూ శ్రమపడే వ్యక్తికి హృదయంలోనే జ్ఞానం అంతర్జ్యోతిగా వెలగడం లేదా? మన ఆధ్యాత్మిక దారిద్ర్యాన్ని తుదముట్టించగల భాగ్యం మనకు అతి సమీపంలోనే ఉంది. ఏ దూరదేశమో వెతుక్కుంటూ పోయి దాన్ని సంపాదించనక్కరలేదు. అది మన సంసారంలోనే, మన హృదయంలోనే, మన ఇంట్లోనే నిక్షిప్తమై ఉంది. దీన్ని మనం వెతికి కనుక్కోవాలి. ఒక కలను నమ్ముకొని దూరభూములకు పోవాలి. అక్కడ వేరురకమైన కలను గురించి వినాలి. అప్పుడు తెలుస్తుంది ఆ నిధి మన ఇంట్లోనే ఉందని. కనీ ఆ వ్యక్తే ఇంట్లో జీవితాంతం ఆ నిధిపైన కర్చున్నా అతడికి ఆ విషయం తెలియదు.

కథ ముగించిన బుద్ధభగవానుడు నవ్వుతూ యశోధరతో - "అందుకే ఇంట్లోనే ఉన్న సత్యాన్ని వెతుకుతూ ఇల్లు విడిచి వెళ్లక నాకు తప్పలేదు. నేను ఇంట్లోనే ఉంటే అది నాకు ఎందుకు లభించి ఉండేది కాదో నీకు ఇప్పుడు అర్థమైందనుకుంటాను'' అన్నాడు.

అంగీకార భావనతో తనకు నమస్కరిస్తున్న యశోధరను ఆశీర్వదించి ముందుకు సాగిపోయాడు బుద్ధభగవానుడు.

# 25. దేవుడూ నువ్వెవరు?

పాత్రికేయుడు : స్వామీ నేను పత్రికాముఖంగా మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు దేవుడి సంబంధంలో అడుగుదామనుకుంటున్నాను, చెబుతారా?

స్వామి : అలాగే నాయనా పాత్రి! నాకు తెలిసినంతవరకు చెబుతాను.

పాత్రికేయుడు : మీరు (స్వాములు) అంతా పిచ్చివారని మా అభిప్రాయం స్వామి. ఎందుకంటే కనిపించే సుఖాలన్నీ కాదని, ఉందో లేదో కూడా తెలియని దానికొరకు మీరు అన్నీ వదిలిపెడతారు కదా! అందుకు. ఇంతకూ మీరేమంటారు?

స్వామి : లేదు నాయనా! అందరికీ ఆ అదృష్టం పట్టదు. "రమతే బాలోన్మత్తవ దేవ" చిన్నపిల్లలలాగా, పిచ్చివాళ్లలాగా ఆ పరమాత్మతో రమించడం అందరికీ చేతకాదు. సుఖం-దుఃఖం, పవిత్రత-అపవిత్రత, మొదలైన అన్ని ద్వంద్వాలను వదలగలిగిన ధైర్యవంతుడు (లోకం దృష్టిలో పిచ్చివాడు) మాత్రమే పరమాత్మ తత్వంలో రమించగలడు. అవధూతలై నగ్నంగా మారి ధూళి దూసరిత శరీరులై తిరిగే మహాత్ములు ఎప్పుడూ లోకం దృష్టిలో పిచ్చివాళ్లే.

ఒకసారి ఒక వ్యక్తి 'జార్జి బెర్నార్డ్‌షా'తో "కోట్లమంది నమ్మిన విషయం ఎలా అసత్యమౌతుంది" అన్నాడు. అప్పుడాయన - "కోట్లమంది నమ్మిన విషయం ఎలా సత్యమౌతుంది, కోట్ల మంది నమ్మినది సత్యం కావడం అసంభవం" అన్నాడు. ఎవరైతే తమ కార్యకారణవాదాన్ని, కపటాన్ని, తర్కాన్ని ఆవలపెట్టి సత్యంలోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తారో, వారే తర్కాతీతమైన ప్రపంచంలోకి ప్రవేశిస్తారు. ఇప్పుడు భౌతికశాస్త్రాలు కూడా తర్కాతీతమైన ఈ పిచ్చి తత్వదృష్టిని ఒప్పుకోక తప్పడం లేదు. వారంటున్నారు - మూడు ఎలక్ట్రాన్‌లు కలిసినప్పుడు అవి తమలోని ఏ పదార్థాన్ని కోలుపోకపోయినా ఆ మూడింటియొక్క మొత్తం బరువు ఒక ఎలక్ట్రాన్ కన్నా తక్కువగా ఉంటున్నదట. మామూలు తర్కం అయితే మూడు కిలో బరువు గల వస్తువులను కలిపితే మొత్తం బరువు 3 కిలోలు అవుతుంది అంటుంది. కానీ మొత్తం మూడింటి బరువు ఒక కిలోకన్నా తగ్గటాన్ని ఒప్పుకోదు. మరి ఇప్పుడు భౌతికశాస్త్రజ్ఞులు అంటున్నారు - నిజమే, ఇది తర్కానికి వ్యతిరేకమే కానీ ఇది సత్యం, మీరు మీ తర్కాన్ని సత్యానికి అనుగుణంగా మార్చుకోవలసిందే, మేమేమీ చేయలేము అంటున్నారు. తర్కానికి అందని ఈ సృష్టి ఒక పిచ్చిది, దీనిని అర్థం చేసుకున్నవాడు ఇంకో పిచ్చివాడు.

సత్యం భౌతికవాదులు చెప్పినదానికన్నా, ఉపనిషత్ ఋషులు చెప్పినదానికి బాగా సరిపోతుంది. వారు పూర్ణం నుండి పూర్ణాన్ని తీసివేస్తే పూర్ణం మిగులుతుంది అంటారు. ఇది 1-1=1 లాగా ఉంది. ఇదొక పిచ్చివాడి లెక్క. కానీ ఇదే సత్యం.

WWW.MOHANPUBLICATIONS.COM

తర్కాన్ని పట్టుకొని వెళ్లాడే బుద్ధికి అతీతమైన సత్యాన్ని ఋషులు చూశారు. నిజానికి ఈ బుద్ధే సాక్షాత్కారానికి అడ్డు. సత్యాన్ని బుద్ధిద్వారానే తెలుసుకుంటామని మీరంటే అది ఏనాటికీ సాధ్యం కాదు. మీ మనస్సు, బుద్ధి నిత్యజీవనానికి మాత్రమే పనికివస్తుంది. అనంతత్వాన్ని ఛేదించడానికి, శాశ్వత సత్యగ్రహణానికి సరిపోదు. మీరు టీస్పూన్‌లో సముద్రాన్ని పడదామని చూస్తారు. అందుక "దేవుణ్ణి టెస్ట్‌ట్యూబ్‌లో చూపిస్తే నమ్ముతాను'' అంటారు.

శాస్త్రజ్ఞులు బ్రహ్మాండం (Universe) శూన్యంలోకి వ్యాకోచం చెందుతున్నది (expanding) అంటున్నారు. ఏదైతే ఉన్నదో ఆ ఉన్నదంతా బ్రహ్మాండం (Universe) గా పిలవబడుతున్నది. అటువంటప్పుడు మరి ఈ బ్రహ్మాండం ఎక్కడికి దేనిలోకి వ్యాపిస్తోంది (పెరుగుతోంది)? శూన్యంలోకి అంటే, అది బ్రహ్మాండంలో కాక బయట వుందా? బయట వుంటే అది కూడా సత్యమేనా? ఒక పదార్థమేనా? ఒకవేళ అదే ఏదో అయితే అది బ్రహ్మాండం అన్న పదంలోనే ఎందుకు సూచించబడలేదు? బ్రహ్మాండం వ్యాకోచం చెందటం పిచ్చిగా కనిపిస్తుంది కానీ అది సత్యం. దానిని ఉపనిషత్ ఋషులు ఎప్పుడో "బ్రహ్మన్'' అన్నారు. అంటే ఏదైతే ఎప్పుడూ పెరుగుతూ వుంటుందో, ఏదైతే పెద్దదో (చిన్నవాటిలోకెల్లా పెద్దది కాదు, అదే ఉన్నది). కనుక పిచ్చిగా కనిపించే ఋషివాక్కులు ఇప్పుడు కావని తెలుస్తోంది. మీరు మమ్మల్ని పిచ్చివారన్నా ఫరవాలేదు, సత్యం మాత్రం ఇంతే.

పాత్రికేయుడు : మీరు ఎన్నయినా చెప్పండి. ఒక్క దేవుడి విషయమే కాదు, ఇంకే విషయం అన్నా మీరు మాకు నచ్చజెప్పదలచుకుంటే ఆ విషయాన్ని మాకు వస్తుగతంగా (Objectively) కండ్లకు చూపండి, అప్పుడు నమ్ముతాము. సైన్సులో అన్నీ వస్తుగతంగా నిరూపిస్తున్నారు కనుక నమ్ముతున్నాం.

స్వామి : సైన్సులో అన్నీ వస్తుగతంగా (objectively) చూపుతున్నారా? ఎలక్ట్రాన్‌ను (Electron) చూపుతున్నారా? న్యూట్రాన్ (Neutron) ను చూపుతున్నారా? ప్రోటాన్ (Proton) ను చూపుతున్నారా? వీటిని ఇంతవరకు ఎవరూ చూడలేదు. మీ సైంటిస్టులంటారు - అవి కంటికి కనపడవు, వాటియొక్క కార్యం (effect) కనిపిస్తోంది కనుక అవి ఉన్నాయి. మేము కూడా అదే అంటున్నాము "దేవుణ్ణి వస్తువుగా చూపలేము, ఆయనయొక్క కార్యం మాత్రం చూడవచ్చు''. ఈ సమస్త సృష్టిని నడుపుతున్న ఆ మానవాతీత శక్తిని చూడండి. మేమే కాదు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఏమంటున్నాడో చూడండి - "The scientist's religious feeling takes the form of a rupturous amazement at the harmony of the natural law which reveals an intelligence of such superiority that compared with it, all the systematic thinking and

action of human beings is an utterly insignificant reflection". మీ శాస్త్రజ్ఞులు ఆటమ్‌కు స్వతంత్ర భావం (free will) కూడా ఉన్నదంటారు. ఐన్‌స్టీన్ అంటాడు - "No event can be postulated without the presence of a witnessing observer" - సృష్టిలోని ప్రతి కదలికను చూస్తున్నవాడొకడున్నాడట!

పాత్రి : ఇంతకూ దేవుడున్నాడా?

స్వామి : మీరు దేవుడనే పదం వినపడగానే రెండు చేతులవాణ్ణో, నాలుగు చేతులవాణ్ణో ఒకణ్ణి ఊహించుకుంటారు. వెంటనే మీ ఊహను మీరే ఖండిస్తారు. పైగా మీరేదో గొప్పగా దేవుడి అస్థిత్వాన్ని ఖండించామని ఇకిలిస్తారు. అంతా చిన్నపిల్లల వ్యవహారంగా వుంది.

పాత్రి : అయితే ఇంతకూ దేవుడంటే ఏమిటి?

స్వామి : దేవుడంటే చేతనవంతమైన బ్రహ్మాండమే (Intelligent Universe). "జగదేవహరిః" జగత్తే హరి. దేవుడు వేరుగా ఎక్కడో వైకుంఠంలో కూచుని లేడు.

పాత్రి : మరి చేతనసృష్టి అనక దేవుడంటారెందుకు?

స్వామి : దేవుడన్న పదం మీకు నచ్చకపోతే మీరు వాడకండి ; కానీ మమ్మల్ని వాడవద్దు అనడానికి మీరెవరు? దేవుడు అన్న పదం మేము సృష్టి జడం కాదని, లయబద్ధంగా నడిచే ఈ సృష్టికి తెలివి వుందని చెప్పడం కొరకే వాడతాము. మీరే కాదు, దేవుడు అన్న పదం జైనులు, బౌద్ధులు మొదలైనవారెవరూ వాడరు.

పాత్రి : మరి మీరు భగవాన్ అన్న పదం కొందరు వ్యక్తులకుకూడా వాడతారెందుకు?

స్వామి : సైన్సు అంటుంది - "ఏవో కొన్ని గ్రహాలపైన జీవం పుట్టింది. వివిధకాలాలలో మొదట రసాయనిక ప్రగతి (chemical evolution), ఆ తరువాత జీవప్రగతి (biological evolution) జరిగింది". సృష్టి ఎప్పుడు ఎక్కడ ఎలా జరిగినా దేవుడు (చైతన్యం) బీజంగా వుండి క్రమక్రమంగా వికసించడం జరిగింది అని మేమంటాము. మనిషి ప్రగతి (evolution) యొక్క ఉన్నత స్థితి, జంతువులు అంతకన్నా తక్కువ స్థాయికి చెందినవి; చెట్లు ఇంకా తక్కువస్థాయికి చెందినవి; రాళ్ళు మరింత తక్కువ స్థాయికి చెందినవి. ఇంతవరకు మనిషే చైతన్యం యొక్క పూర్తి వికాసంగా కనపడుతున్నాడు. కానీ ఇంతకు మించిన వికాసం ఇంకొకటి ఉన్నది. ధ్యానం ద్వారా ఇది సాధ్యమవుతుంది. అదే దేశ కాలాతీతమైన శుద్ధచైతన్య అనుభూతి. మేఘాలు మొదలైనవి లేని స్వచ్ఛ ఆకాశం లాగా వుంటుంది ఈ అనుభూతి. ఈ స్థితిని పొందినవారినే భగవాన్ అంటారు. భగవాన్ అంటే ఆ చైతన్యం సంపూర్ణంగా వికసించడానికి ఆయన ఉపాధి అయినాడన్నమాట.

WWW.MOHANPUBLICATIONS.COM

పాత్రి : కానీ కనిపిస్తున్న పదార్థం(matter), శక్తి (energy), ఆకాశం (space), కాలం(time) వీటిని నమ్మక, కనపడని దేవుణ్ణి నమ్మడం ఎలా?

స్వామి : మీరు ఈ నలుగురు దేవుళ్ళను నమ్ముతారన్నమాట! ఇప్పుడు మీ సైంటిస్టులు కూడా పదార్థాన్ని ఒప్పుకోవడం లేదు తెలుసా?

పాత్రి : ఏమిటీ! అసలు పదార్థం (Matter) లేదా?

స్వామి : అవును. శాస్త్రజ్ఞులు పదార్థ నిర్మాణం (Constitutents of matter) లోకి లోతుగా వెళితే అసలు పదార్థమే కనిపించలేదు. వారికి ఒక్క శక్తి (energy) మాత్రమే కనిపించింది. మనం చూసే ఈ రాయి శక్తియొక్క స్థూలరూపం (condensed energy). పదార్థం మనకు కనిపిస్తోంది (appearance) అంతే, నిజానికి లేనే లేదు. దానినే ఆదిశంకరులు మాయ అన్నారు. శక్తి (దేవుడు) పదార్థంగా (స్థూల ప్రపంచంగా) కనిపించడం మాయ (Illusory) ఎలక్ట్రాన్‌ల వరకు వెళితే అక్కడ పదార్థం లేదు (Non material energy formulae). కానీ ఈ శక్తి (energy) వేగంగా తిరగడంవల్ల పదార్థం స్థూలంగా స్థిరంగా ఉన్నట్లు కనిపిస్తుంది. అందుకే మళ్లీ పదార్థాన్ని, శక్తి తిరిగినంత వేగంగా తిప్పగలిగితే ఆ పదార్థం యొక్క అనుభవం మనకు ఉండదంటారు. మనం ఫ్యాన్‌ను శక్తి తిరిగినంత వేగంగా తిప్పి దానిలో కూచుంటే మనకు ఏమీ తెలియదు, రెక్కల దెబ్బ మనకు తెలియదు. సూర్యకిరణాలు ఒక సెకనుకు 1,86,000 మైళ్ల వేగంతో కదులుతాయి. అదే విద్యుచ్ఛక్తియొక్క వేగం (speed of electric energy), అదే ఎలక్ట్రాన్‌ల యొక్క వేగం. అందుకే సూర్యకిరణాలయొక్క దెబ్బ స్థూలంగా తగలదు. మన కండ్లముందున్న ఈ గోడ దృఢంగా, స్థూలంగా (solid) కనిపిస్తున్నది, కానీ అలా లేదు. ఇంకా అందులో ఎంతో ఆకాశం ఉంది. దానిని కనిపించనంత చిన్నగా మార్చవచ్చు. సైంటిస్టులు ఈ మొత్తం భూమిని ఒక బత్తాయిపండు సైజులోకి మార్చవచ్చునంటున్నారు.

ఇక మీరు మాట్లాడే దేశం (space), కాలం (time) విషయం - ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ అవి రెండూ విడివిడిగా లేవని, అవి రెండూ ఒకటేనని నిరూపించాడు. ఆయన దాన్ని స్పేసియోటైమ్ (spaciotime) అన్నాడు. కనుక ఇక మీరు మాట్లాడే నాలుగింట్లో రెండే మిగిలాయి, శక్తి (energy) దేశం (space) ఇక ఈ రెంటినీ ఒకచోట కలపాలంటే తెలివి (intelligence) కావాలంటాడు ఐన్‌స్టీన్. ఆ తెలివే (Intelligence) దేవుడు.

పాత్రి : మరి హిందువుల త్రిమూర్తి తత్వానికి అర్థం ఏమిటి?

స్వామి : సృజనత్వం ప్రకటించబడటానికి ఆకాశం కావాలి,అది పోషించబడటానికి తెలివి కావాలి, లయం చేయడానికి శక్తి కావాలి. కనుక ఈ శక్తి,దేశం,తెలివిని

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


త్రిమూర్తులన్నారు. హిందువులకే కాదు,క్రైస్తవులకు కూడా మూడు ఉన్నాయి. గాడ్ ది ఫాదర్ (God the father), క్రైస్ట్ ది సన్ (Chirst the son), హోలీ ఘోస్ట్ (Holy Ghost) . ముస్లిములు కూడా "యా ఇలా హ ఇల్లల్లా మహమ్మద రసూలుల్లా'' --తండ్రి,తల్లి, కుమారుడు అని త్రిమూర్తత్వాన్ని చెప్పారు.

పాత్రి : ఎవరన్నా వ్యక్తి చనిపోయినప్పుడు ఆధునిక విధానాల ద్వారా (Artificial techiques) అతడిని బ్రతికించడం అనేక సార్లు జరిగింది. మీరు చెప్పే ఆ ఆత్మ మళ్ళీ వచిందా?

స్వామి : ఆత్మ అంటే నేను అని అర్ధం. అది ఎక్కడికి వెళ్లదు, మళ్లి రాదు. అది అంతటా వ్యాపించి అవ్యక్తంగా (Unmanijest ) ఉంటుంది. అది వ్యక్తమవడానికి (Manifestation) అవకాశం ఏర్పడ్డప్పుడు అది ప్రకటించబడుతుంది.ఇది ఒక వృక్ష బీజంలాంటిదన్నమాట. చెట్టు అందులో కనిపించదు. కానీ సరియైన భూమి, నీరు,ఎరువు మొదలైనవి లభించినప్పుడు చెట్టు ప్రకటమౌతుంది. కొద్దిరోజులకు అది అనేక బీజాలను వదిలి తాను నశిస్తుంది. మళ్ళీ ఆ బీజాలలో దాగివున్న చెట్లు ప్రకటింపబడతాయి.

పాత్రి : మీరనే దేవుడిని చేరుకోవడానికి మార్గమనే ధ్యానం (Meditation), మా ఉద్దేశ్యంలో హిప్నోటిజమే. మీరేమంటారు?

స్వామి : కాదు, అవి రెండూ ఒకదానికొకటి వ్యతిరేకం. హిప్నోస్ (Hypnos) అంటే నిద్ర (Sleep), హిప్నోసిస్ (Hypnosis) అంటే నిన్ను నిద్రలోకి పంపడానికి నచ్చజెప్పే పద్ధతి(Suggestion to you to fall asleep) . ధ్యానం అంటే మెలకువ (Awareness). అంటే ధ్యానం మీకు అన్ని అవస్థలలో మెలకువగా ఉండటం నేర్పుతుంది. ధ్యానం హిప్నోటిజమ్ కాదు డీహిప్నోసిస్ (Dehypnosis). మనచుట్టూ ఉన్న వాతావరణం, సంఘం, మన నమ్మకాలు, ఆలోచనలు, విద్యాలయాలు (అవి నేర్పే చెత్త జ్ఞానం) మనను హిప్నటైజ్ చేశాయి. ఇప్పుడు వాటి నుండి బయటపడటానికి చేసే ప్రయత్నమే ధ్యానం . ఈ బంధాలు తెంచు కొని మళ్ళీ పసివాళ్లు కావడం కొరకు చేసే ప్రయత్నమే ధ్యానం.

హిప్నోటిజమ్‌లో మనిషి నిద్రలోకి వెళతాడు. కాని వ్యక్తి ధ్యానంలోకి వెళ్లిన కొద్దీ నిద్ర తక్కువవుతూ ఉంటుంది. ఆఖరికి అతడి నిద్ర కూడా అతడికి సమాధి అవుతుంది. ఆ నిద్రలో కూడా అతడు మేలుకొని ఉంటాడు. మీ అధునాతన మనస్తత్వ శాస్త్రవేత్తలు (Modern psycoligists) అంటారు -- "మీ చైతన్యంలోని ఒక పొర ప్రతిక్షణం మేల్కొనే (Alert) ఉంటుంది''. ఆ మేల్కొని వుండే చైతన్యం పొరతో సంబంధం పెట్టుకోవడమే ధ్యానం.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


ఇది మీ అనుభవం కూడా -- పసివాణ్ణి పక్కలో వేసుకొని పడుకొని వున్న తల్లి, పెద్ద శబ్దం చేస్తూ విమానం పైనుండి ఎగిరి వెళ్ళినా మేల్కొనకపోవచ్చు. కానీ పసివాడు కదిలినా ఏడ్చినా వెంటనే మేల్కొంటుంది. పదిమంది నిద్రపోతున్న చోటికి వెళ్ళి "ఇక్కడ నారాయణరావు వున్నాడా?" అనగానే ఆ పేరుగల వ్యక్తి "ఆ! నేనే నారాయణరావుని ఎందుకు నన్ను నిద్రలేపారు?" అని అడుగుతాడు. ఇంకెవరూ ఆ పిలుపుకు లేవరు. నిద్రలో ఏదైనా పురుగు మన శరీరంపై పాకినా, దోమ కుట్టినా మనం మేలుకోము కానీ వెంటనే చెయ్యి ఆ కీటకాన్ని విదిలిస్తుంది. అంటే మన మనసులోని ఒక భాగం నిత్యజీవితంలో ఎప్పుడూ(24 గంటలు, నిద్రలో కూడా) మేల్కొనే ఉంటుంది. మనం ధ్యానం చేయడం మొదలెడితే ఈ చేతన్యం ఇంకా లోతవుతుంది.చివరకు నిద్రిస్తూ వున్నా కూడా మేల్కొనే స్థితి ఆ యోగికి కలుగుతుంది. దీన్నే శ్రీకృష్ణ పరమాత్మ "సమస్త జగత్తు నిదురిస్తూ ఉన్న సమయంలో యోగి మేల్కొని వుంటాడు" అంటాడు.

పాత్రి : ఏమో మీరెన్నయినా చెప్పండి కానీ నాకు మాత్రం ధ్యానం వల్ల కలిగే లాభం ఏమీ లేదు అనిపిస్తోంది.

స్వామి : నీకు ప్రపంచంలో జరుగుతున్నదేమీ తెలుస్తున్నట్టులేదు.అందులో(ధ్యానంలో) లాభం వుందో లేదో తెలుసుకోవాలంటే నువ్వు ధ్యానంచేసి చూడు లేదా నీ చుట్టూ ఏమవుతుందో తెలుసుకో. ఎన్నో విశ్వవిద్యాలయాలు (Universities) ధ్యానంపైన ప్రయోగాలు చేస్తున్నాయి. వైద్యశాస్త్రానికి ధ్యానం విషయంలో అనేక నిదర్శనాలు కనిపించాయి. వైద్యశాస్త్రంలో ముఖ్యంగా మానసికశాస్త్ర విభాగంవారు ధ్యానాన్ని బాగా ఉపయోగించుకుంటున్నారు.ధ్యానం చేసేవారికిఅల్సర్, హార్ట్ ఎటాక్, హైబ్లడ్‌ప్రెజర్ మొదలైనవి రావడం అసంభవం.అంతేకాదు ధ్యానం చేసేవారికి సామాన్యంగా అందరికీ వచ్చే జబ్బులు ఏవీ వచ్చే అవకాశం తక్కువ అంటున్నారు. వారు ప్రేమ హృదయులవుతారు, మానసికమైన జబ్బులు రావు, పిచ్చి వగైరాలు ఉండవు, సెక్సువల్‌గా మానసికంగా ఏర్పడ్డ భయాలు కూడా తొలగిపోతాయి. వారి ఆయుషు పెరుగుతుంది,వారి బుద్ధి వికసిస్తుంది(Higher I.Q., more inteligence).

ధ్యానంలో టెన్షన్ ఉండదు. వ్యక్తి మానసికంగానూ శారీరకంగానూ విశ్రమిస్తాడు గనుక సహజంగానే అన్ని జబ్బులు తిరుగుముఖం పడతాయి. ఇప్పుడు ఎన్నో పరిశోధనాలయాలలో(Scientific labs) ధ్యానంపై రీసెర్చి జరుగుతోంది; ఎన్నో ఎక్విప్‌మెంట్స్ కనుగొనబడ్డాయి.మనస్సు అనేక స్థాయిలలో జీవిస్తుంది. ధ్యానం ఆ స్థాయిని మార్చే ప్రక్రియ. ధ్యానం ఆల్ఫా(Alpha) తరంగాలను పుట్టిస్తుంది. దాని వల్ల ఆనందం,సుఖంశాంతి మొదలైనవి కలుగుతాయి.

పాత్రి : అంధవిశ్వాసాలపై మీ అభిప్రాయం ఏమిటి?

స్వామి : ఏ విషయమైనా తెలుసుకోవడానికి ప్రయత్నించకుండానే నమ్మడం అంధవిశ్వాసం అంటారు. కానీ ఏ విషయమన్నా తెలుసుకోకుండానే లేదు అని నమ్మడం కూడా అంధవిశ్వాసమే అవుతుంది. భూతప్రేతాలు ఉన్నాయో లేదో తెలుసుకోకుండానే ఉన్నాయి అని నమ్మేవాడు ఎలా అంధవిశ్వాసో, తెలుసుకో కుండానే లేవని వాదించేవాడు కూడా అంధవిశ్వాసే. మనకు తెలియనిదానిని నమ్మడమే అంధవిశ్వాసం. ఈశ్వరుణ్ణి నమ్మేవాళ్ళలోనూ అంధవిశ్వాసులుండ వచ్చు, నమ్మనివారిలోనూ ఉండవచ్చు. రష్యన్‌లు నాస్తిక అంధవిశ్వాసులు; భారతీయులు ఆస్తిక అంధవిశ్వాసులు. పరమాత్మను చేరుకోవడానికి వారూ ప్రయత్నించలేదు, వీరూ ప్రయత్నించలేదు.

పాత్రి : అవును వైజ్ఞానికంగా ఆలోచించాలి గాని ఏదో ఒకదాన్ని నమ్మితే ఎలా?

స్వామి : నాయనా! ఆస్తిక,నాస్తిక అంధవిశ్వాసులే కాదు వైజ్ఞానిక అంధవిశ్వాసులు కూడా ఉన్నారు లోకంలో.

పాత్రి : ఏమిటి! వైజ్ఞానిక అంధవిశ్వాసులా? కొత్తగా వింటున్నానే!

స్వామి : అవును ఎప్పుడైనా నువ్వు"యుక్లిడ్"జామెట్రీ గురించి వ్రాసిన విషయాలు విన్నావా? ఆయనంటాడు -"పొడుగు ఉండి వెడల్పు లేనిదాన్ని రేఖ అంటారు." ఇంతకన్నా అంధవిశ్వాసం ఏముంటుంది? ఎంత సన్నగా రేఖ గీసినా దానికి ఉండే వెడల్పు దానికి ఉంటుంది. అంతే కాదు బిందువంటే "దేనిలోనైతే పొడవు, వెడల్పు ఉండవో అది". పిల్లల దగ్గర నుండి వైజ్ఞానికుల వరకు దీనిని చదివి ముందుకు వెళుతుంటారు. పొడవు వెడల్పు లేనిది ఏదైనా అసలు దృష్టి గోచరమవుతుందా?

గణితంలో 9 అంకెలు ఉంటాయి. తొమ్మిదే ఎందుకు? 8 చాలవా? 7చాలవా? అంతా తోమ్మిదే ఉంటాయని గుడ్డిగానమ్మి ముందుకు వెళతారు. "లిబికిల్స్"అనే గణితజ్ఞుడు ఒకాయన ఉండేవారు. ఆయన 3 అంకెలతోనే పని నడిపారు. 1,2,3 తరువాత 10,11,12,13 తరువాత 20,21,22,23 అని లెక్కించేవాడు. ఆయన 3 అంకెలతోనే లెక్కలన్నీ చేసి చూపించాడు. ఇది తప్పనేవారు అంధవిశ్వాసులు కారా? ఐన్‌స్టీన్ మహాశయుడైతే మూడు కూడా అవసరం లేదు రెండు అంకెలతోనే పని జరిగిపోతుంది అన్నాడు. కనుక గణితంలో 9 అంకెలు ఉండాలని అనేది వైజ్ఞానిక అంధవిశ్వాసం. ధార్మికుడైన అంధవిశ్వాసిని, దేవుడున్నాడని నీకెలా తెలుసు అంటే భగవద్గీతలో వ్రాశారు కనుక అంటాడు. వైజ్ఞానిక అంధవిశ్వాసిని గణితంలో 9 అంకెలే ఉంటాయని నీకెలా తెలుసు అంటే, ఫలానా గణితజ్ఞుడి పుస్తకంలో వ్రాసివుంది కాబట్టి అంటాడు. ఈ ఇద్దరిలో పెద్దగా భేదం కనిపించదు.

WWW.MOHANPUBLICATIONS.COM

పాత్రి : అయితే ఇంతకూ భూతాలు, ప్రేతాలు అనేవి ఉన్నాయా? వాటిపై మీ అభిప్రాయం ఏమిటి?

స్వామి : నా అభిప్రాయం సంగతి తరువాత, ముందు ఈ విషయం వినండి. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో (Harward University) భూత ప్రేత అధ్యయన విభాగం వుంది. అందులో వారు ప్రేతాల యొక్క ఫోటోలు కూడా తీసి భద్రపరచి ఉంచారు. అంతేకాదు ప్రపంచంలో అనేక మంది వైజ్ఞా నికులు భూతాలయొక్క రీసెర్చిలోనే మునిగి ఉన్నారు. ఈరోజు కాకపోయినా రేపు, ఈ చదువుకున్నవాళ్ళము అనుకునే వారంతా తాము కూడా అంధవిశ్వాసులమే అనే సంగతి తెలుసుకునే రోజు వస్తుంది.

"ఆలివర్ లాజ్" అనే వైజ్ఞానికుడు నోబుల్‌ప్రైజ్ పొందాడు ఆయన జీవితాంతం భూతప్రేతాలపై రీసెర్చిలో మునిగివున్నాడు. ఆయన తన పుస్తకంలో ఇలా వ్రాశాడు. "నేను విజ్ఞానంతో పరిశోధించి తెలుసుకున్న సత్యాల కన్నా భూతప్రేతాలు మరింకెంతో సత్యం".

ఇక నా అభిప్రాయం వినండి. శరీరం లేని జీవులనే దెయ్యాలు అంటారు. అంటే మనం బ్రతికున్న దయ్యాలం, అవి చచ్చిన దయ్యాలు.శరీరం మన వాసనలను అనుభవించి అంతం చేయడానికి ఏర్పడ్డ ఒక అవకాశం. దానిని సరిగ్గా సద్వినియోగం చెయ్యక మరణించినవారు, సూక్ష్మశరీరంలో తిరుగుతూ ఉంటారు. కొందరు మానసికంగా బలహీనులు భయం చేత కుంచించుకు పోయినప్పుడు శరీరంలో స్థలం ఏర్పడుతుంది. ఆ స్థలంలోకి ప్రవేశించి తమ కోర్కెలు తీర్చుకోడానికి ఈ దయ్యాలు ప్రయత్నిస్తాయి. అదే దయ్యం పూనడం అంటారు. కానీ ఒక్కొక్కసారి దీన్ని అడ్డుగా పెట్టుకొని కొన్నిసార్లు కొందరు వ్యాపారం చేస్తారు. ఒక్కొక్కసారి కొన్ని మానసిక వ్యాధులకు కూడా దయ్యం పట్టడంగా పొరపాటు పడటం జరుగుతుంది.

పాత్రి : "టెలీపతి" (Telepaty) అనే ఒక మూఢవిశ్వాసాన్ని గురించి విన్నాను, దానిపై మీ అభిప్రాయం ఏమిటి?

స్వామి : ఇక్కడెవరన్నా నేను ఇతరుల మనస్సులో మాట ఎరుగుదును అని కనుక అనేట్లయితే, వెంటనే మనం దానిని అంధవిశ్వాసం అంటాము. రష్యాలోని వారంతా వైజ్ఞానికులు అనుకుంటాం మనం. కానీ అదే రష్యాలో 'ఫయాదేవ్' అనే వ్యక్తి ఇక్కడ కూర్చుని 1000 మైళ్ళ దూరంలో ఉన్న మనిషి యొక్క మన స్సులో తన ఆజ్ఞను చొప్పించగలడు.ఫయాదేవ్ మాస్కోలో కూర్చుని ఉన్నాడు. 1000 మైళ్ళ దూరంలో "తిఫలిస్" లో ఉన్న ఆయన మిత్రుడు గార్డెన్‌లో ఒక చెట్టు పైకి ఎక్కి తాని గుబురులలో కూచున్నాడు. తన చేతిలో ఉన్న వైర్‌లెస్‌సెట్‌తో

WWW.MOHANPUBLICATIONS.COM

ఫయాదేవ్‌ను “10 వ నెంబరు బెంచీపైన ఒక వ్యక్తి ఉత్సాహంగా సిగరెట్ తాగుతూ కూర్చుని ఉన్నాడు; అతడు ఉత్సాహంగా ఏదో పాటను కూనిరాగాలు తీస్తున్నాడు; అతడికి నిద్రపోదామని ఏ కోశానా లేదు; మీరు ఆయనను 3 నిమిషాలలో నిద్రపుచ్చండి'' అని అడిగాడు.ఫయాదేవ్ తన మిత్రుడు కోరిన ట్లుగానే 3 నిముషాల వరకు 1000 మైళ్ళ దూరంలో కూర్చున్న ఆ అపరిచిత వ్యక్తిని నిద్రపొమ్మనే సూచనను పంపించాడు. అతడు వెంటనే నిద్రపోయాడు. అలసి పోయాడేమో కనుక అతడు నిద్రపోవడం ఒక ఆకస్మిక ఘటన (Accident) అయి వుంటుంది. కనుక ఆయన స్నేహితుడు మళ్ళీ వైర్‌లెస్‌లో “ ఆయన నిద్రపోయాడు కానీ అది సంయోగవశాన కూడా జరిగే అవకాశాలు వున్నాయి కనుక మళ్ళీ ఫయాదేవ్ అతడిని 7 నిముషాలలో లేపి చూడండి'' అని అడిగాడు. మళ్ళీ ఫయాదేవ్ అతడిని 7 నిముషాలలో మేల్కొనమని సూచనలు పంపాడు. అతడు అలాగే లేచి కూర్చున్నాడు. ఫయాదేవ్ స్నేహితుడు చెట్టు దిగి వెళ్లి అతడిని ప్రశ్నించాడు. ఏం జరిగిందో చెప్పమని అడగగా ఆయన “నాకే ఆశ్చర్యంగా వుందే! నేను ఎవరినో కలవడానికి ఇక్కడ వచ్చి కూర్చున్నాను కానీ క్రమంగా నా అదుపు లేకుండానే నా శరీరం నిద్రలోకి జారటం జరిగింది. మళ్లీ ఎవరో 7 నిముషాలలో మేల్కొమని పెద్దగా చెబుతున్నట్లయి లేచి కూర్చున్నాను'' అన్నాడు.

కనుక నాయనా నువ్వు చదువులేక, అంధవిశ్వాసాలలో పడ్డారని ఇతరులను దూషించే చదువుకున్న అంధవిశ్వాసివి. కనుక విశ్వసించే ముందు తెలుసుకోవడం ఎంత అవసరమో, అవిశ్వాసం పెంచుకునే ముందు కూడా తెలుసుకోవడం అంతే అవసరం.

పాత్రి : స్పష్టంగా కనిపిస్తున్న వాటిని మూఢవిశ్వాసాలు అనక ఏమంటారు? బొట్టు పెట్టుకోవడం అంధవిశ్వాసం కాదా? అందులో ఇంకా తెలుసుకోవలసింది ఏముంది? కాస్తంత ముఖాన చుక్క పెట్టుకోవడం వల్ల ఏమి జరుగుతుంది?

స్వామి : నిజమే కాసేపు వ్యక్తి బొట్టు పెట్టుకోవడానికి, ధార్మికతకు ఏ సంబంధం లేదనే అనుకుందాము. కానీ ఆధునిక మూఢత్వం ఏమిటి? టై కట్టుకునేవారికీ, బొట్టు పెట్టుకునేవారికి చేస్తున్న పనిలో భేదమే కానీ మూర్ఖత్వంలో భేదం ఏముంది? చలి ఎక్కువగా ఉండే దేశాలలోనయితే ఈ టైకి ఒక అర్థం వుంది. ఆ దేశంలో అంత చలిలో కూడా తన మెడను గొంతును కప్పుకోలేనివాడు బీదవాడే డబ్బులేనివాడు కనుక అతడు సంఘంలో పెద్దమనిషిగా చెలామణి కాలేడు. కానీ అదే వేడి దేశమైన భారతదేశంలో డబ్బున్న వాడికి ఉరితాడు కాదా? కానీ చెమటలు కక్కి ఉక్కిరి బిక్కిరి అవుతున్నా సరే మన లాయర్‌లు, మెజిస్ట్రేట్‌లు, లయన్స్‌క్లబ్

మెంబర్లు ఒకరేమిటి, డబ్బున్న ప్రతివారు నీలుక్కుపోయి కూర్చుని మూర్ఖంగా బాధ అనుభవిస్తారే గానీ టైని వదలరు.

ఇక బొట్టు సంగతి. అది ఎందుకు పెడతారో తెలియకనే మూర్ఖంగా ధరించడం అంధవిశ్వాసమే కానీ అదే మొదటిసారిగా తెలిసి భారతీయుడు ధరించినప్పుడు అది అంధవిశ్వాసం కాదు నుదుటిపైన బొట్టు పెట్టుకునే చోట ఆజ్ఞాచక్రం ఉంటుంది. ఎవరైతే ధ్యానం చేస్తారో వారికి ఆ స్థలం వేడెక్కుతుంది. కనుక అక్కడ గంధం పెట్టుకోవడం వైజ్ఞానిక ప్రక్రియ అవుతుంది కాని అంధవిశ్వాసం కాదు. కానీ ఇది తెలియకుండా ఏ ధ్యానం చేయనివాడు బొట్టు పెట్టుకుంటే అది అంధవిశ్వాసమే.

నిజానికి ఒకే విషయం స్థలం మారితే, ఒక చోట వైజ్ఞానికమైన విషయం ఇంకొకచోట అంధవిశ్వాసం కావచ్చు. టిబెట్ నుండి వచ్చిన లామాలు ఇక్కడ స్నానం చేయరు ; ఎందుకంటే ఇది మా ఆచారం అంటారు. కానీ ఇక్కడ ఎండ, దుమ్ము అన్నీ విపరీతమే రెండుపూటలా స్నానం చేస్తేగాని శుభ్రంగా ఉండలేము. టిబెట్‌లో మంచు పడుతుంది కనుక అక్కడ దుమ్ములేవడం గానీ, వేడి వల్ల చెమట కారడం గానీ వుండదు. వారి ఆచరణ టిబెట్‌లో వైజ్ఞానికం, ఇక్కడ అంధవిశ్వాసం అవుతుంది. కనుక ఏ విషయమైనా అంధవిశ్వాసం అని కొట్టివేసే ముందు దానిని విశ్లేషించడం మంచిది.

పాత్రి : తమ నుండి మేము అనేక వైజ్ఞానిక విషయాలు తెలుసుకున్నాము. నేను అన్నిటిని వ్యక్తిగతంగా ఇష్టపడకపోయినా ఇందులో కొన్నయినా ప్రజలకు ఉపకరిస్తాయని విశ్వసిస్తున్నాను. కనుక వీలు చూసుకుని మళ్ళీ ఎప్పుడన్నా తమ వద్దకు వస్తాను.

స్వామి : సంతోషం. మీరు ఎప్పుడైనా రావచ్చు. ఏ ప్రశ్నలైనా అడగవచ్చు. నాకు తెలిసినంతవరకు జవాబు చెప్పడానికి నేను ఎప్పుడూ సిద్ధమే. ఇక శలవు.

## 26. దేవుణ్ణి చూపిస్తారా?

నేను ఈశ్వరుణ్ణి నమ్మను, ఈశ్వరుడున్నాడనే విషయంలో మీరేదైనా ప్రమాణం చూపిస్తారా? ఈ ప్రశ్నవేసే వారంతా బుద్ధివాదులు. వారి తర్కానికి అంతేది? నాస్తికుడికి ఆస్తికుడికి వివాదం జరిగితే నాస్తికుడు జయించడం తథ్యం ఆస్తికుడు జయించలేడు. ఎందుకంటే అతడు బలహీనుడు. అతడు పరమాత్మ గురించి ఏమి మాట్లాడినా అది సరియైనదై ఉండదు. ఎందుకంటే అనంతుడైనా పరమాత్మ గూర్చి ఏం మాట్లాడగలడు? భగవంతుడు తర్కానికి అందడు. తర్కం

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


చేసేది బుద్ధి. బుద్ధియొక్క సంచాలనం ఏ పరమాత్మవల్లనైతే అవుతుందో, అదే బుద్ధితో ఆ పరమాత్మను నిరూపించడం ఎలా? అందుకే పరమాత్మ ఉన్నాడన్న విషయంలో తర్కమిస్తే అది సరియైనదిగా ఉండదు. వీడు పరమాత్మను నిరూపించ లేడు సరికదా పైగా నాస్తికుడికి పరమాత్మను ఖండించే అవకాశం ఒకటి ఇస్తాడు. తర్కాతీతుడైన పరమాత్మయొక్క అస్తిత్వ విషయంలో తర్కమివ్వడం వల్ల హానే గాని లాభం లేదు. ఈవిధంగా నాస్తికులకు ఈశ్వరుణ్ణి అసిద్ధుణ్ణి చేసే ఉపాయమొకటి తెలుస్తుంది. నిజానికి వారు ఈశ్వరుణ్ణి ఖండించలేరు.మీరు తర్కమివ్వలేక పోవడంలోనే ఈశ్వరుడి అస్తిత్వ నిరూపణ ఉంది. లేదా వారు మీ తర్కాన్ని ఖండించడం ద్వారా వారు ఈశ్వరుడి అస్తిత్వాన్ని ఖండించారేమో అనే భ్రమలో ప్రజలను పడవేయగలరు. ఇంతవరకు ఖండింపబడని తర్కం ఏదీ ఈ ప్రపంచంలో పుట్టలేదు. కనుక అఖండుణ్ణి ఖండయోగ్యమైన తర్కంలో బంధించి హాని చెయ్యకండి ఆస్తికులారా!

ప్రతి వస్తువును తయారు చేసేవాడు ఉంటాడు కనుక ఇంతపెద్ద బ్రహ్మాండం, భూమి, గ్రహాలు, నక్షత్రాలు, సూర్యచంద్రులు తయారు చేయడానికి ఎవరైనా ఉండాలి కదా అని మీరంటే నాస్తికుడు వెంటనే "అయితే ఆ సృష్టికర్తను సృష్టించిందెవరు?'' అంటాడు. మీరు "ఆ సృష్టికర్తను సృష్టించిన వాడెవడూ లేడు'' అంటే "మీ సృష్టికర్తను తయారు చేయడానికి ఎవరూ అవసరం లేనప్పుడు ఈ బ్రహ్మాండం సృష్టించడానికి ఒకడెందుకు?'' అని అడుగుతాడు.

అనేక రహస్యాలతో కూడుకున్న ఈ ప్రపంచ రచన చాలా కష్టం, కనుక దీని వెనుక ఎవడన్నా సృష్టికర్త ఉండి తీరాలి అని మీరంటే, ఇంత జటిలమైన దాన్ని సృష్టించిన మీ సృష్టికర్త ఇంకా జటిలుడు కనుక వాణ్ణి చేసేవాడు కూడా తప్పక ఉండాలంటాడు నాస్తికుడు. ఇక ఈ తర్కానికి అంతమేది?

ఈ విధంగా తర్కించేవాడు ఈశ్వరుణ్ణి తెలుసుకోలేకపోయాడని గ్రహించండి. ఈశ్వరుడి అస్తిత్వ విషయంలో తర్కమిచ్చిన వారంతా తార్కికులు. వారు అనుభవాన్ని పొందిన మహాత్ములు కాదు. మహాత్ముడు ఈశ్వరుడి విషయంలో అసలు ప్రమాణమెందుకంటాడు.

స్వామి వివేకానంద భగవంతుడి విషయంలో ఏంతో మందిని ప్రశ్నించాడు, వారందరూ భగవంతుడి విషయంలో తర్కమిచ్చారు. బుద్ధిశాలి వివేకానందుడు ఆ తర్కాలనన్నింటినీ ఖండించాడు. కానీ శ్రీరామకృష్ణ పరమహంస దగ్గరకెళ్లినప్పుడు ఆయన తర్కానికి ఖండనకు అవకాశమివ్వలేదు." మీరు ఈశ్వరుణ్ణి చూశారా?'' అన్న వివేకానందుడి ప్రశ్నకు ప్రశ్నే జవాబై ఎదురైంది. "నువ్వు చూడదలుచుకున్నావా? ఇప్పుడు ఇక్కడ చూస్తావా?''

ఒక్కసారిగా వివేకానందుడు చలించాడు. ఆయన ఈ జవాబు ఊహించలేదు. నేను ఆలోచించుకుని చెబుతాను అన్నాడు.

రామకృష్ణుడన్నాడు"ఈశ్వరుడి విషయంలో ప్రశ్నించేటప్పుడు ఆ మాత్రం ఆలోచించుకొని, సిద్ధపడి రావద్దా?''

భగవంతుని కనుక్కొనే ఈ యాత్ర చాలా విచిత్రమైనది. ఈ మార్గంలో ధైర్యం చాలా అవసరం.'తాను' అంతంకానిదే పరమాత్మను చేరలేడు ఈ మార్గంలో. వెలుతురును తెలుసుకుంటే చీకటి ఉండదు. ఆ పరమాత్మను తెలుసుకోడానికి అహంకారం అంతం కాక తప్పదు. వ్యక్తిత్వం సమసిపోక తప్పదు. నాస్తికుడి ప్రశ్న కండ్లు మూసుకునే వెలుతురును చూడటంలాంటిది. వెలుతురును(చూడాలి) తెలుసుకోవాలంటే కండ్లు తెరవడం ఒక్కటే మార్గం. అతణ్ణి కండ్లు తెరవమంటే " నేనెందుకు కండ్లు తెరవాలి? నాకు వెలుతురుపై విశ్వాసం లేదు. మొదట వెలుతురున్నదనే విషయంలో ఏదైనా ప్రమాణమివ్వు, అప్పుడు తెరుస్తా కండ్లు'' అంటాడు. బయట కండ్లయితే బలవంతంగా తెరిపించవచ్చు, మరి లోపలి కండ్లో !

తర్కాలు అవసరం లేదు. ప్రశ్నల పరంపరను ఆపాలంటే ప్రశ్నలే దారి. పరమాత్మ ఎక్కడున్నాడు? ఎక్కడ లేడు? ఆయన ఉన్నాడని నిరూపించే ప్రమాణం ఏదీ నీ వద్ద ? నీవున్నావనడానికి ప్రమాణం ఏదీ నీ వద్ద ? శరీరం మీరు కాదు (చనిపోయిన తరువాత కూడా శరీరం ఉంటుంది) అని స్పష్టంగా మీకు కూడా తెలుసు. కనుక ఒక్కసారి మీరు లోపలికి వెళ్లి తొంగి చూడండి. లోపలి శ్మశాన నిశ్శబ్దంలో ఎంత వెతికినా 'నేన' నేది కనిపించదు. 'నేన' నేది వెతికిన వారెవరికీ ఇంతవరకు కనిపించలేదు. కానీ పరమాత్మ మాత్రం వెతికిన వారికి కనిపించాడు.

## 27. మతాలు - దేవుడు

అది అద్భుతమైన ఊర్ధ్వలోకం .

తానక్కడికి ఎలా వచ్చాడో ఆ సాధువుకు మాత్రం అర్థం కాలేదు. తాను ఎటు వెళ్లాలో కూడా అర్థం గాక ఆ వీధి పక్కన నిలబడ్డాడు. ఇంతలో అటుగా ఒక ఊరేగింపు వస్తోంది. దివ్యంగా వెలిగిపోతున్న పురుషుడొకడు బలమైన ఒక కంచర గాడిద నెక్కి వస్తున్నాడు. ఆయన వెంట లక్షల సంఖ్యలో జనాలు కదిలి వస్తున్నారు. ఆ సాధువు పక్కవాణ్ణి అడిగాడు "ఈయనేనా దేవుడు''? అని ఆ పక్కవాడు "కాదు కాదు ఈయన దేవుని కుమారుడు జీసెస్'' అన్నాడు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



ఆ ఊరేగింపు వెళ్లిపోయిన తరువాత ఇంకొకటి వస్తూ కనిపించింది. ఈసారి ఇంకో వ్యక్తి గుర్రం పైన వస్తూ కనిపించాడు. ఆయన వెంట కూడా ఎన్నో వేల మంది జనం కదిలి వస్తున్నారు. మళ్లీ ఆ సాధువు "ఈయనేనా దేవుడు?" అని అడిగాడు. ఆ పక్కవాడు " కాదు కాదు ఈయన దేవుని దూత మహమ్మద్ ప్రవక్త" అన్నాడు.

ఇంకో ఊరేగింపు వస్తూ కనిపించింది. ఈసారి పల్లకీ ఎక్కి వస్తున్న మహాత్ముడి వెనక కూడా వేల మంది జనం వెళుతూ కనిపించారు. ఈసారి అడక్కముందే ఆ వ్యక్తి "ఈయన ఆదిశంకరులవారు, దేవుడు కాడు " అని చెప్పాడు సాధువుతో.

ఇలా అనేక గుంపులు కదులుపోయాయి. ప్రతిసారీ ఈయన దేవుడు కాడంటూ ఆ వ్యక్తి చెబుతూ వచ్చాడు.

ఒంటరిగా వెళుతున్న వ్యక్తిని చూపి "ఈయనే దేవుడు " అన్నాడా వ్యక్తి. ఉలిక్కిపడి లేచేసరికి ఇదంతా కల అని తెలిసిందా సాధువుకి. ఇంతలో పక్క గదిలోంచి మాటలు వినిపించగా శ్రద్ధగా వినడం మొదలుబెట్టాడాయన.

"నాన్న ! నాకు నిన్న డబ్బుచరిత్ర చెబుతానన్నావుగా చెప్పవూ. "

"ఒకానొకప్పుడు బంగారు, వెండి బిళ్లల రూపంలో డబ్బు ఉండేది"

"ఆ ! ఆ తరువాత "

"రాజులు ఆ నాణాలపైన తమ ముఖాలు, పేర్లు ముద్రించడం మొదలు బెట్టారు."

"మరి ఆ తరువాత "

"మెల్లి మెల్లిగా బంగారు వెండి నాణాలు మాయమైపోయాయి. క్రమంగా ముద్రించబడిన ముఖాలు, పేర్లకే ప్రాముఖ్యత పెరిగిపోయింది.

"ఊ ! భలే భలే, ఇంకా ఏమైంది."

"చివరికి ఇప్పుడు దాదాపు కాగితం డబ్బు మాత్రమే మిగిలింది. ఆ కాగితానికి కూడా విలువలేదు; దాని మీది నెంబరుకు, సంతకానికే ప్రాధాన్యత ఉంది. చివరికి మనకు డబ్బు కాక డబ్బు ముద్రలే మిగిలాయి."

"బాగుంది నాన్నా కథ; మరెప్పుడైనా నాకు మతం చరిత్ర కూడా చెప్పండి."

"మతం చరిత్రకు ,డబ్బు చరిత్రకు పెద్దగా భేదం లేదురా కన్నా ! దేవుడు బంగారమైతే మతం ముద్రన్న మాట. దేవుడనే బంగారం మాయమైనాడు, ఇప్పుడు మనకు మతాలనే ముద్రలే (చిహ్నాలే) మిగిలాయి.

WWW.MOHANPUBLICATIONS.COM

# 28. విజ్ఞానము - ఛాందసము

మూడు వందల సంవత్సరాలకు పూర్వం రోజర్ బేకన్ అనే శాస్త్రజ్ఞుడు, నక్షత్ర మండలాన్ని వీక్షించేందుకు ఉపయోగపడే దూరదర్శినిని తయారుచేశాడు. ఉదయాస్తమ సమయాల్లో సూర్యచంద్ర బింబాభివృద్ధికి కారణం వారి కాంతి పుంజాల వక్రీభవనమేనని ఆయన వివరించాడు. ఇది సైతాన్ కార్యమంటూ మతాధిపతులు క్రీ.శ. **1258** నుండి **1268** వరకు పారిస్ జైల్లో బంధించి ఉంచి,విడుదలైన తరువాత మళ్లీ **14** సంవత్సరాలు జైలుపాలు చేశారు.

ఆదాము పక్కటెముక నుండి దేవుడు అవ్వ అనే స్త్రీని పుట్టించాడని బైబిల్‌లో ఉన్నది కనుక దాని ప్రకారం పురుషుల శరీరాలలో ఒక పక్కటెముక తక్కువ ఉండాలి. దీని కొరకు మానవ శరీర నిర్మాణాన్ని పరిశీలించి, ఈ కథనం అబద్ధమే గాక అసంబద్ధం అని కూడా నెపోలియన్ అనే జీవశాస్త్రజ్ఞుడు నిరూపిస్తే, మతాధిపతులు ఆయనకు శిక్ష విధించారు. వారి ఆజ్ఞ ప్రకారం ఆయన పాప పరిహారార్థం జెరూసలెంకు యాత్ర చేసి రావలసి వచ్చింది.

మానవ శరీరాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నప్పుడే మానవుడంటే ఏమిటో తెలుస్తుందని, అది అవగతమైనప్పుడే ఆది దేవుడి విషయం తెలుస్తుందని అన్నందుకు సెర్వెటస్‌ను **1553** లో క్రైస్తవ మతాధిపతులు మంటల్లో సజీవంగా దహించి వేశారు.

సూర్యకేంద్ర సిద్ధాంతం ద్వారా భూమి చుట్టూ విశ్వం తిరుగుతోందనే బైబిలు సిద్ధాంతాన్ని కోపర్నికస్ ఖండించాడు. మత ఛాందసులు ఆయన్ను పిచ్చివాడుగా ప్రచారం చేసి ఆయన గ్రంథాన్ని ముప్పై సంవత్సరాల పాటు బాన్ (నిషేధం) చేశారు.

వినీలాకాశంలో ఉన్న అనంత కోటి నక్షత్రాలు ఒక్కొక్కటి ఒక్కొక్క సూర్యుడనే నిజం చెప్పిన గియార్డినో బ్రూనోను చిత్రహింసలపాలు చేసి బ్రతికుండగానే కాల్చి చంపారు.

చరిత్రలో ఇటువంటి ఉదాహరణలు కోకొల్లలు. సైన్స్,మతానికి నిజానికి ఏనాడు వ్యతిరేకం కాదు. ఒకప్పుడు మతగ్రంథాలన్నీ ఎన్‌సైక్లోపేడియో (విజ్ఞాన సర్వస్వాలు) గా ఉండేవి. ఆయా మతగ్రంథాలలో ఉన్న విజ్ఞానపరమైన విషయాలన్నీ అసత్యమైనంత మాత్రాన ఆ గ్రంథాలలో చెప్పబడ్డ ఇతర ఆధ్యాత్మిక విషయాలన్నీ తప్పనడానికి వీల్లేదు. ఆయా ప్రవక్తలు జీవించి ఉన్న కాలంలో విజ్ఞానం ఏ స్థాయి వరకు ప్రగతి సాధించిందో ఆ విషయాన్నే వారు ప్రస్తావించారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఉదాహరణకు నేను ప్రస్తుతం ఉపనిషత్ తత్వాన్ని జనాలకు విశదీకరించ దలచినప్పుడు సాపేక్ష సిద్ధాంతాన్ని వాడుకుంటూ ఉంటాను. నా గ్రంథాలలో కూడా అది చోటు చేసుకున్నఎది. రానీ ఈ మధ్య ఎంతో మంది అధునాతన శాస్త్రవేత్తలు ఆ సిద్ధాంతాన్నే సవాల్ చేస్తున్న విషయం నాకు తెలిసివచ్చింది. ఆ సిద్ధాంతం తప్పని తేలినంత మాత్రాన నేను చెప్పిన తత్వం మాత్రం తప్పు కాదు.

ఈ విషయాన్ని గ్రహించి తత్వవేత్తలు, మతాధిపతులు తమ ఛాందస ప్రవృత్తిని విడిచి అధునాతన విజ్ఞాన ప్రగతిని కౌగలించుకోవడానికి ప్రయత్నించాలి.

## 29. విద్యార్థి - శిష్యుడు

సామాన్యంగా మేము ఎక్కడికి వెళ్లినా కొందరు వేసే ప్రశ్న ఏమిటంటే---ఒక మహాత్ముడి శిష్యులు ఇంకొక మహాత్ముడి వద్దకు వెళ్లి వారి బోధనలు వినవచ్చా? ఈ ప్రశ్న వేసే వాళ్లు రెండు రకాలవారు. ఒకటి - కొందరు సాధువుల దగ్గర వాళ్లు మంత్రదీక్ష తీసుకున్న తరువాత ఆ సన్యాసో లేక బ్రహ్మచారో లేక గృహస్థుడో(అతడువరైనా, ఏ సంప్రదాయంవాడైనా) ఇక నుండి నీవు ఇంకెవరి వద్దకు ఉపన్యాసాలు వినడానికి గానీ, ఊరికే దర్శించడానికి గానీ వెళ్లడానికి వీల్లేదు, వెళితే నీకు పాపం వస్తుంది మొదలైన విషయాలు చెప్పి బెదిరిస్తారు. అటువంటివారి శిష్యులు ఈ ప్రశ్న తమ గురువులను అడగలేక మమ్మల్ని అడుగుతారు. ఇక ఈ ప్రశ్న వేసేవారిలో రెండవ రకంవారు - వారి గురువుపై వారికి అచంచలమైన భక్తి ఉంటుంది. ఆ వ్యక్తుల యొక్క తోటి శిష్యులు కొందరు ఇతర సాధువుల దగ్గరకు వెళ్లడం లాంటివి చూస్తారు. అది వారికి బాధ కలిగిస్తుంది. లేదా వారి గురువు పరమపదించటం జరుగుతుంది. ఇక ముందు మరి ఇంకొక గురువును ఆశ్రయించవచ్చా లేదా అనే సంశయంతో కూడా ఈ ప్రశ్న వేస్తారు.

మొదటిరకం వారికి జవాబు : ఇంకొకరి వద్దకు వెళ్లవద్దు అని చెప్పేవాడు అసలు మహాత్ముడే కాదు. అతడొక పచ్చిదొంగ అని గ్రహించాలి. అతడు ఆధ్యాత్మిక విద్యాప్రచారం పేరుతో వ్యాపారం మాత్రమే చేస్తున్నాడు. ఇంకొకరి స్వాతంత్ర్యాన్ని అరికట్టే హక్కు ఈ ప్రపంచంలో ఎవరికీ లేదు, ఎవరి ఇష్టమైన చోటికి వారు వెళతారు.

ఇక రెండవరకం వారికి జవాబు : ఒక మహాత్ముడి శిష్యులై ఉండి ఇంకొక మహాత్ముడిని ఆశ్రయించే వారిని చూసి జాలిపడండి. ఎందుకంటే వారు ప్రేమ అంటే ఏమిటో ఎరుగని మూర్ఖులు. ప్రేమ సమర్పణలో ఉంది. తనను తాను

WWW.MOHANPUBLICATIONS.COM

సమర్పించుకోని వాడు శిష్యుడే కాదు. తన తలను(అహంకారాన్ని) నరికి గురువు కాళ్ల వద్ద సమర్పించినవాడే శిష్యుడు. తన గురువు చరణాలపై తల వంచినవాడు మళ్లీ ఎత్తనే ఎత్తడు. అసలు అటువంటి శిష్యులకు ఇంకొకరి వద్దకు వెళ్ళే తీరికేది? అతడికి తన గురువులోనే భూతంలో కరిగిపోయిన మహాత్ములు, ఇకముందు రాబోయే పరమగురువులు అందరూ కనిపిస్తారు. అనంత సంపద లభించిన వాడు ఇంకెటు వెడతాడు? ఎందుకెళతాడు? దేనిని కోరి వెళతాడు?

శిష్యుడికి, విద్యార్థికి మద్య ఉండే వ్యత్యాసం అదే. 'భర్తృహరి' తన సుభాషితాలలో 'విద్యాయావ్యసనం' అంటాడు. అంటే త్రాగుడు,జూదము ఎలా వ్యసనమో, విద్యాతృష్ణ కూడా ఒక వ్యసనమేనట(అయితే ఇది సద్గుణాలలోకి వస్తుంది). బిచ్చం అడుక్కుంటున్నట్లు విద్యకొరకు ప్రతి గుమ్మంవద్ద ఆర్తిగా ఎలుగెత్తి పిలిచేవాడు అతడు. తన అహంకారాన్ని జ్ఞానంతో నింపుకోదలుచుకున్నాడు. అతడు దాన్ని ఎంతగా సేకరించడం మొదలుపెడితే అంతగా ఈ దాహం పెరుగుతుంది. నదులు, కాల్వలు, బావులు, చెరువులు, కుంటలు, ఒకటేమిటి లభించిన ప్రతి జలాశయం నుండి, అది ఎటువంటి నీరు అనే విచక్షణ లేకుండా నింపుకుంటారు. మహాత్ముల నుండే కాదు పండితుల నుండి, ఉపన్యాసకారుల నుండి, ఈ విధంగా అందరి నుండి సేకరిస్తారు. తేనెటీగ పూవు నుండి పూవుకు వెళ్లినట్టుగా ఉంటుంది వ్యవహారం. ఇదంతా తెలుసుకోవడం; తెలుసుకున్నదంతా స్మరణే గానీ విజ్ఞానం కాదు. విద్యార్థిగా ఉన్నంతవరకు విద్య లభిస్తుంది. అది సంస్కారరూపంలో నిలుస్తుంది కానీ అది జ్ఞానం కాదు. "ఇక చాలు తెలుసుకోవడం, ఇక విజ్ఞానసేకరణ ఆపి అనుభూతిని పొంది జ్ఞానినవుతాను'' అనుకోవాలి. తెలుసుకోవడానికి ఎంతయినా సరిపోదు. ఎదగడానికి ఒకటి చాలు.

ఎవరికైతే ఆత్మలాభం పొందే కళ తెలియదో వాళ్లు ఎవరి దగ్గరకు వెళ్లినా ఏమీ పొందలేరు. ఎన్ని వేల జన్మలెత్తినా పొందలేరు. ఎందుకంటే మన ఆత్మసాక్షాత్కారం గురువుపైన ఆధారపడి లేదు. అది మన పైన ఆధారపడి వుంది. ఇది ఎలాగంటే కండ్లు మూసుకొని ఉన్న వాడు ఏ దీపం దగ్గరకు వెళ్లినా వెలుతురును చూడలేడు. అన్ని దీపాలలోనూ ఉన్నది ఒకే వెలుతురు. స్వామి వివేకానందలో అలనాడు, పూజ్య గురుదేవుడిలో ఈనాడు, బుద్ధుడిలో ఆనాడు, జిడ్డు కృష్ణమూర్తిలో ఈనాడు ఉన్నది ఒకే కాంతి. కానీ కండ్లు మూతపడి వున్నవాడికి ఎక్కడా కనిపించదు. పైగా ఈ విషయాన్ని ఒప్పుకోవడానికి గానీ తన కండ్లలో శుక్లాలు పెరగడం వల్ల తనకు వెలుగు కనిపించడం లేదని నమ్మడానికి గానీ ఆ వ్యక్తి మాత్రం సిద్ధంగా ఉండడు. అందుకే ఆ గుడ్డివాడు ఒక దీపం

WWW.MOHANPUBLICATIONS.COM

తరువాత ఇంకొక దీపాన్ని వెతుకుతూ బయలుదేరతాడు. పైగా ఇలా పాత చొక్కాలకు మల్లే గురువులను మార్చేవాడు ఎక్కడికీ చేరడు ఎందుకంటే ముందు అసలు ఇందులో మహాత్ముడెవరో, మోసకారి ఎవరో కూడా తెలుసుకునే శక్తి అతడికి వుండదు. ఒకవేళ అతడికి అందరూ మహాత్ములే లభించినా, ఒక్కొక్క గురువు శిష్యుణ్ణి సంసిద్ధం చేసే విధానం వేరుగా వుంటుంది. ఇలా వెళ్లినవారు రెంటికి చెడ్డ రేవళ్లవుతారు. ఒక గురువు చెప్పిన విషయం ఇంకొకరు చెప్పిన దానికి వ్యతిరేకంగా వుంటుంది. నిజానికి వారు శిష్యులను నడిపే మార్గానికి అది సరియైనదే కాని వీడి మార్గానికి అది పనికిరాదు. అయితే వీటన్నిటి మధ్య తిరిగే వ్యక్తి పని ఎలా వుంటుందంటే- ఒక రోగి ముందు అలోపతి డాక్టరు వద్దకు, తరువాత హోమియోపతి డాక్టరు దగ్గరకు, ఆపైన ఆయుర్వేద డాక్టరు వద్దకు వెళ్లి వారందరి మాటలు విని వచ్చాడు. ఇప్పుడు శరీరంతో పాటు మనస్సుకు కూడా రోగం పట్టుకుంది. ఎందుకంటే వారి దృష్టికోణాలు వేరు; మనలోనేమో వాటి వైవిధ్యాన్ని, వాటి అనేకత్వంలోని ఏకతను చూడగల కండ్లు లేవు. విన్న వేయి మాటలు వేయి స్వరాలతో లోపల గోల మొదలుపెడతాయి.

కనుక ఇంకొకరి వద్దకు వినడానికి వెళ్లేవాడు శిష్యుడు కాదు, విద్యార్థి. అతడు సర్వస్వతంత్రుడు. అతణ్ణి ఆపుదామనుకునేవాడు గురువు కాదు, వ్యాపారి. తనకు పాద పూజల లోపమవుతుందనో, శిష్యుల సంఖ్య తగ్గుతుందనో భయపడే రకం. నిజమైన గురువు అలా వెళ్లిపోయే వాని గురించి అసలు పట్టించుకోడు. గురువు అటువంటి విద్యార్థులు ఉన్నా పట్టించుకోడు. 10-12 సం॥ పిల్లవాళ్లు దాగుడుమూతలు ఆడుకుంటుంటే 5 ఏండ్ల వాడొకడు తాను కూడా ఆడతానని ఏడుస్తాడు. తక్కిన వాళ్లు వాడి బాధపడలేక వాణ్ణి ఆటలోకి రానిచ్చినా, ముందే అందరూ అనుకుంటారు - వాడు దొంగకు దొరికినా వాణ్ణి వదిలేయాలని; కానీ ఈ పిల్లకాయ మాత్రం తాను కూడా ఆటలో ఉన్నాననుకునే సంతోషిస్తాడు. అలాగే ఈ విద్యార్థి ఇంకా పిల్లవాడు, తాను శిష్యుణ్ణయినా ననుకుంటున్నాడు కానీ కాదు. అతడు జిజ్ఞాసువే,ముముక్షువు కాదు.

గుర్తుంచుకోండి! గురువు ఒక వ్యక్తి కాడు. గురువు అనే ముద్ర ఏ వ్యక్తిపైన వేయబడి లేదు. సమర్పితుడైన శిష్యుడి సంబంధంలో జ్ఞానికి కలిగే ఒక పేరు మాత్రమే గురువు. ఒక గురువువద్దనున్న శిష్యులంతా వదిలి వెళ్లిపోతే ఆ మిగిలిన వ్యక్తి జ్ఞాని మాత్రమేగాని గురువు కాదు. అతడు స్వయంగా సంసారాన్ని తరించినవాడై ఉండాలి. ఈత నేర్చినవాడే మునుగుతున్నవాణ్ణి రక్షించగలిగేది. అందుకే జైనులు ఆ మహాత్ములకు ఒక చక్కని పేరు ఇచ్చారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



వారు, తరించిన మహాత్ముణ్ణి తీర్థంకరుడంటారు. పడవలు ఆగడానికి చక్కగా కట్టిన ఒక తీరమని అర్థం. అక్కడనుండయితే వ్యక్తులు సులభంగా దాటగలరు.

అటువంటి జ్ఞానివద్ద శిష్యుడు సమర్పితుడై గురువుకు జన్మనిస్తాడు. ఇందులో రెండు విషయాలు జరుగుతాయి. ఒకటి శిష్యుడు (అహంకార) అంతమవుతాడు. రెండు- సంపూర్ణుడైన గురువు ఉత్పన్నమవుతాడు. వారు ఇరువురు లేరు ఇక ఉన్నది ఒకడే కనుక ఇంకెక్కడికి వెళ్ళగలడు?

ఒకవేళ శిష్యుడి సంస్కారానికి గురువు చూపే మార్గం సరిపడకపోతే అతడు ఇంకొక గురువును వెతుకుతూ వెళ్లడం తప్పు కాదు. అసలు సరియైన గురువు శిష్యుడికన్నా ముందే ఆ విషయాన్ని గ్రహించి తనంతట తానే అతణ్ణి పంపుతాడు. లేదా తాను వెళ్లాలని నిర్ణయించుకున్న ఆ విషయం రహస్యంగా చేయవలసిన పనిలేదు. ఆ విషయం చెప్పి చేస్తే గురువు కూడా ఆనందంగా పంపుతాడు. ఆయనలో స్వార్థం కానీ ఈర్ష్య కానీ ఉండదు. తనలో వెలిగిన దివ్వెను ఆయన అందరిలో చూస్తాడు. అందుకే బుద్ధుడు “నేనేనాడైతే బుద్ధత్వం పొందానో ఆ బుద్ధత్వం అందరిలోనూ కనిపించింది ; నేను ప్రస్తుతం ఎరిగాను, వారు ఇంకా ఎరుగలేదు అంతే'' అన్నారు. అంటే వర్తమానంలో నేను బుద్ధుణ్ణి, భవిష్యత్తులో వారు బుద్ధులు. కాలభేదమే తప్ప చైతన్యంలో భేదం లేదు.

కానీ ప్రపంచంలో గురువులవుదామని చూసేవారే కానీ శిష్యులవుదా మనుకునేవారు తక్కువ. కొందరు శిష్యులయినా గురువులవడం ఎలాగో నేర్చుకోవడం కొరకే శిష్యులవుతారు. వారు జ్ఞానాన్ని మూటలు కట్టుకోవడంలోనే మునిగిపోతారు, వాటిని మళ్లీ ప్రజలమీద ప్రయోగిద్దామని చూస్తారు. కానీ వారు ఇంకా ఆత్మానుభూతి నుండి దూరమవుతారు. రిక్తత (ఖాళీ) ఉంటేనే పరమాత్మ లభించేది, జ్ఞానమనే చెత్త చేర్చడంవల్ల కాదు. కనుక శిష్యులై గురువువద్ద పొందవలసింది జ్ఞానం కాదు, ధ్యానం.

ఇంక కొందరు శిష్యులమని చేరేవారు మధ్యలోనే వెళ్ళిపోవడానికి కారణం - “అతికడువా ఖట్టా ఘనా'' అంటాడు ధర్మదాస్. అంటే గురువు భవరోగానికి మందిస్తాడు. అది మందుగనుక చేదుగ ఉంటుంది. ఒక్కొక్కసారి ఏమాత్రం కరుణ లేకుండా దెబ్బపై దెబ్బ కొడుతూ పోతాడు కూడా. ఈ బాధ భరించలేక కొందరు, అహంకారం దెబ్బతిని కొందరు వెళ్ళిపోతారు. శిల్పి రాతిపెచ్చులు ఊడగొట్టినట్లు గురువు శిష్యుడితో ప్రవర్తిస్తాడు. శిష్యుడు తాను రోజురోజుకు కుంచించుకుపోవడం, తగ్గిపోవడం గ్రహించి బాధపడడు ; తరుగుతున్నదంతా తన చెత్తే అని తెలుసుకుంటాడు. ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత విలువైన కోహినూర్ వజ్రం లభించినప్పుడు ఇప్పటి సైజుకు మూడింతలుంది. కానీ దానికి

WWW.MOHANPUBLICATIONS.COM

అప్పుడు ఆ విలువలేదు. రెండువంతులు తగ్గిపోయినాక ఇప్పుడు విలువ పెరిగింది. కనుక శిష్యుడు గురువువద్దకు ముడిపదార్థంగా వస్తాడు. తాను విలువైన వజ్రంగా మారాలంటే గురువు దెబ్బలు సహించక తప్పదు.

గురువు సర్జన్‌లాంటివాడు. రోగిలాంటి శిష్యుడు గురువుపై సంపూర్ణ విశ్వాసంతో ఆయనకు ఆపరేషన్ చేయగల అవకాశం ఇవ్వాలి, బాధ సహించాలి.

కొందరు ఈ గురువువద్ద ఇంత ఆనందం లభిస్తుంటే, ఇతరులదగ్గర కూడా కొంత తెచ్చుకుందామని వెళతారు. వీరు లోభులు. కానీ లోభి కూడా శిష్యుడు కాలేడు. గురుశిష్యుల సంబంధం ప్రేమవల్ల సిద్ధిస్తుంది గానీ లోభం వల్ల కాదు.

ఇలా వెళ్లిపోయినవారిని చూసి గురువు సంతోషిస్తాడు. ఎందుకంటే పనికిరానివాళ్లను ఏరివేసే శ్రమ ఆయనకు తప్పుతుంది. మిగిలిన కొద్దిమందిపైనే ఆయన తన ప్రయోగాలు చేస్తాడు.

ఈ శిష్యులలో కొందరు క్రోధులు, కొందరు అహంకారులు, లోభులు, కుతూహలులు. వీరంతా మధ్యలోనే జల్లెడ పట్టబడతారు. నిజమైన శిష్యుడెవరంటే "మాధవ! జన్మతుమ్హారే లేఖే" - మాధవా! ఇక ఈ జీవితం నీది. ఇక నీవు నన్ను ఏం చేయదలచుకుంటే అదే చేయి. నేనొక మట్టిముద్దను. కుండగా చేస్తావో, మూర్తిగానే చేస్తావో నీ ఇష్టం అనేవాడు. ఈ మట్టిముద్ద నాలుగు చేతులు మారిందంటే ఏదీ కాలేక చివరికి మట్టిముద్దగానే మిగులుతుంది. కనుక దీన్ని ఒకరికే సమర్పిద్దాం. రెండు పడవలపైన కాళ్ళుపెట్టి నదిని దాటలేము. మామిడిచెట్లు చాలా వున్నాయి, కానీ చెట్లు లెక్కించవద్దు - పండ్లు తిందాం రండి.

"జీనే కో ఇస్ జహాఁ మే కాఫీ హై యహ సహారా"

ఈ జీవనం తృప్తిగా జీవించడానికి, ఆనందంగా గమ్యాలు చేరడానికి ; చాలు ఈ ఆధారం (గురువు). పదండి ముందుకు.

## 30. కర్మ - స్వభావము

అది అంధకారబంధురమైన అమావాస్య రాత్రి.

నిశ్శబ్దంగా ఒక దీపం ప్రజ్వలిస్తోంది.

పురుగొకటి ఎగురుతూ వచ్చి దీపంతో "నువ్వు చేసే పనేమిటి?" అని అడిగింది.

"నాకే పనీ లేదు, కేవలం నేను వెలుగుతూ ఉంటాను" అన్నది.

"వెలగటం నీ పని కాదా" అంది పురుగు.

WWW.MOHANPUBLICATIONS.COM

"వెలగటం నా పని కాదు, నా స్వభావం" అంది దీపం.

"అయితే కర్మకు, స్వభావానికీ తేడా ఏమిటి?" మళ్ళీ ప్రశ్నించింది పురుగు.

"లోపలినుండి ఉప్పొంగేది స్వభావం, బైటినుండి ఆరోపించబడేది కర్మ" అంది నవ్వుతూ దీపం.

అర్థంగాక తలగోక్కుంటూ "ఈ రెండింటి ఫలితాలలో భేదమేమిటి?" అంది పురుగు.

గంభీరముద్రను దాల్చిన దీపం "స్వభావాన్ని అనుసరించేవారు మనోగ్లానికి, పశ్చాత్తాపానికి గురికారు ; జయాపజయాలతో వారికి సంబంధం ఉండదు ; వారికి కర్మను చివరివరకు పూర్తిచేయాలనే కోరిక ఉండదు, మధ్యలో ఆపాలనే పట్టుదల ఉండదు" అంది.

"మరి అదే బాధ్యతగా ఇతరులచే ఇవ్వబడ్డ పనులు చేసేవాడి పరిస్థితి ఎలా ఉంటుంది?" అంటూ మళ్లీ ప్రశ్నించింది అనుమానాల పుట్ట ఆ పురుగు.

"ఇది లోకంలో సహజంగా కనిపించేదే; అదేదో బరువు మీదపడ్డట్టు ఆ పనిని వేగంగా పూర్తిచేద్దామని ప్రయత్నిస్తాడు వాడు ; పని సంపూర్ణం కాకపోతే పశ్చాత్తాపపడతాడు, సరిగ్గా జరగకపోయినా మనోగ్లానికి లోనౌతాడు" అన్నది దేదీప్యమానంగా వెలుగుతున్న దీపం.

"ఓ ప్రదీపమా! అనేక వేల ప్రాణుల మరణానికి కారణమైనా కూడా నిన్ను ప్రజలు హంతకిగా ఎందుకు భావించరో నాకు ఇప్పుడర్థమైంది" అన్నది ఆ పురుగు దానిచుట్టూ ప్రదక్షిణ చేస్తూ.

దూరంగా శ్రావ్యమైన కంఠమొకటి వినిపిస్తోంది ....

ఎవరిలో అహంకారం లేదో, ఎవరి బుద్ధయితే కర్మలలో చిక్కుకోదో అతడు ఈ లోకంలోని ప్రాణులనందరినీ చంపినా, బంధనాల్లో చిక్కుకోడు.

## 31. అనంతానందం

"అనంతానందమే మానవుడి గమ్యం"

ఇంతవరకూ దానిని ఎవడూ అనుభవించనప్పుడు అసలు అనంతానంద మనేది ఉన్నదని ఎలా చెప్పగలరు?

మనం ఈ చీకటిగదిలోకి వెళదాం రండి.

నాకిక్కడ ఏమీ కనిపించడం లేదు. ఇక్కడ కాంతి లేదు.

ఇక్కడ కాంతి లేదనే విషయం ఎలా చెప్పగలుగుతున్నారు?

నాకూ తెలుసు గనుక.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


నీకెలా తెలుసు? కాంతి అనేదేమిటో తెలియకుండా ఇక్కడ కాంతిలేదని ఎలా చెప్పగలుగుతున్నావు?

ఇంతకుముందు నేను కాంతి నెరుగుదును కనుక.

పూర్వజ్ఞానం లేనిది కాంతి కావాలని ఎలా కోరుకోలేవో, అలాగే పూర్వజ్ఞానం లేనిది అనంతానందాన్ని కూడా కోరుకోలేవు. నువ్వు ఆనందాన్ని కోరుకుంటున్నావు అంటే ఖచ్చితంగా అది నీకు తెలుసునన్నమాట. కనుక నాకు తెలియదని గానీ, ఇంతకుముందు ఎప్పుడూ అనుభవించలేదని గానీ అనకు. అనంతానందం నీ స్వభావం; కేవలం నువ్వు దాన్ని మర్చిపోయావు. మళ్లీ దాని స్మరణ కల్గటమే దాని ప్రాప్తి!

కానీ మరి ఎంత ప్రయత్నించినా దాని స్ఫురణ నాకు ఎందుకు కలగటం లేదు?

లేదు ; నువ్వు నీ ప్రాణాలన్నీ పణంగా పెట్టి దానికోసం ప్రయత్నించడం లేదు. అందుకే నీకది లభ్యం కావడంలేదు. ఈ విషయం అర్థం కావాలంటే ఈ కథ చదువు ...

ఒక పెద్ద సామ్రాజ్య రాజధానిలో విశాలమైన మందిరం ఒకటి ఉండేది.

అక్కడ ఉచిత భోజన వసతి సదుపాయాలు ఉండటంవల్ల ఎంతోమంది సాధువులు, సన్యాసులు అక్కడికి చేరి నివసిస్తూ ఉండేవారు.

ఒకరోజు ఆ దేశపు రాజుగారు అక్కడికి వచ్చి "మీలో ఎవరికైనా దైవసాక్షాత్కారం అయ్యిందా?" అని అడిగాడు.

అంతా మాకు కలగలేదనే చెప్పారు.

రాజుగారు వెంటనే - వారం రోజులలో దైవసాక్షాత్కారం పొందనివారు ఉరితీయబడతారు అని ప్రకటించాడు.

ఉపాయం ఫలించింది.

చావు భయంతో, నిద్రాహారాలు మాని ధ్యానం చేసి వారంతా అభయస్థితికి చేరుకున్నారు. అదే అనంతానందమని వారికి తెలిసింది.

కనుక సాధనా తత్పరతకు అభద్రత ఆధారమని తెలిసింది.

## 32. చంపలేకపోయాడు

అధునాతన నాగరికతాభివృద్ధికి అనంతదూరంలో ఉన్న ఒక మారుమూల ప్రాంతం నుండి అమాయకుడొకడు ఒక చిన్న గ్రామానికి వచ్చాడు.

ఒకరి ఇంట్లో రేడియో పాడుతూ ఉండటం విన్నాడు వాడు. "దీట్లోంచి పాడుతోంది ఎవడు" అని అడిగాడు వాడు.

"ఇందులో ఎవరూ లేరు" అనే జవాబు వాణ్ణి తృప్తిపరచలేకపోయింది.

"ఆ ఇంటియజమాని బైటికి వెళ్ళడం చూసి, అందులో ఎవడున్నాడా అని పరిశోధించడం మొదలు పెట్టాడు వాడు. రేడియో విప్పి చూస్తే ఏమీ కనిపించలేదు లోపల.

ఒహో! ఇందులో ఏదో భూతం చేరి ఉంటుంది. ఇప్పటిదాకా పాటపాడి, నా నుండి తప్పించుకోవడానికి ఇప్పుడది అదృశ్యమై ఉంటుంది. ఉండు! దాని పని ఇప్పుడు చెబుతాను అనుకుంటూ రేడియోను నేలకేసి కొట్టాడు.

తిరిగివచ్చిన ఇంటి యజమాని "అయ్యో మిత్రమా! ఎంతపని చేశావు, అనవసరంగా ఎందుకా రేడియోను పగులగొట్టావు" అన్నాడు.

ఆ అమాయకుడు ముఖంలో గర్వం ఉట్టిపడుతుండగా "మీ ఇంటికి పట్టిన పీడా విరగడైంది. అదృశ్యభూతాన్ని అంతం చేశాను. ఇప్పుడది కుయ్యిమనడం లేదు చూడు" అన్నాడు.

వాడి అజ్ఞానానికి నవ్వుకుంటూ రెక్కపుచ్చుకొని వాణ్ణి ఆ పక్కింటికి తీసుకొని వెళ్ళాడు ఆ ఇల్లుగలవాడు.

అక్కడ పాడుతున్న ఇంకో రేడియోను చూసి "ఏమిటి? ఆ దుర్గార్మపు పిశాచం చావలేదన్నమాట. మళ్ళీ ఇక్కడికి వచ్చి చేరిందా" అన్నాడు.

ఇంతలో రేడియోలోనుండి ఇలా వినిపించింది ... "దీనిని శస్త్రాలు ఛేదించ లేవు, అగ్ని కాల్చలేదు, నీరు తడపలేదు, గాలి ఎండించలేదు".

ఇది ఛేదించరానికి, కాల్చరానిది, తడపరానిది, ఎండించరానిది, నిత్యము, సర్వవ్యాపకము, స్థిరము, అచలము అయినది ఇది.

## 33. ధన్యవాదమా! ఎందుకు?

గణగణగంటలు చక్రాల శబ్దం విని అమ్మ బైటికి వచ్చింది. ఉదయం అనగా పొలంలో ఎరువు చేర్చడానికి వెళ్ళిన తనయుడు తిరిగి వచ్చాడు. ప్రచండమైన ఆ ఎండలో ముఖం మాడిపోయి, చెమటలు కారిపోతున్న తనయుణ్ణి చూడగానే మాతృహృదయం ద్రవించింది. కొంగుతో వాడి నుదుటిని అద్దుతూ "నా బంగారుకొండ! ఎంత కష్టం వచ్చిందిరా నీకు, మీ నాన్న బ్రతికి ఉంటే నీకింత శ్రమ ఉండేది కాదు, పాపిష్టి ఎండ మండిపోతుంది, త్వరగా ఎడ్లను విప్పి లోపలికి రా" అన్నది.

ఎడ్లకు కుడితిపోసి లోపలికి వెళ్లిపోయాడా పిల్లవాడు. క్రింద జరిగేదంతా చూస్తున్న కాకి ఒకటి వచ్చి ఒక ఎద్దుమీద వాలి "కాస్తంత శ్రమపడ్డ కొడుకుమీద

WWW.MOHANPUBLICATIONS.COM

అంత జాలిచూపించిన ఆవిడ, పాపం! మిమ్మల్ని అనునయించలేదు, పలకరించలేదు, నిజానికి పనంతా మీ వల్లేగా అయ్యింది'' అన్నది.

వెంటనే ఒక ఎద్దు బుసకొట్టి "ఇంకొకరిని మోయగల బలం ఉన్నవాళ్ళకు ఎవరి జాలి, కరుణ, ధన్యవాదము అవసరం లేదు. స్వయంగా తమపని కూడా చేసుకోలేని బలహీనులకే ఇవన్నీ కావాలి'' అన్నది.

"కర్మలోనే నీకు అధికారం ఉంది, ఫలితంలో లేదు'' అని కృష్ణపరమాత్మ చెపితే ఆ ఫలితాల పట్టికలో చాలా చేరతాయని కొద్దిమందికే తెలుసు. గుహ్యమైన ఈ కర్మగతిని తెలుసుకోవడమే కర్మలో కుశలత.

కర్మ చేసే అవకాశం రావడమే గొప్ప వరం. కర్మకు కర్మే ఫలితం ; దాని ఫలితంగా వచ్చే ధనం, సుఖం మాత్రమే కాదు - గుర్తింపు, ధన్యవాదాలు కూడా అవసరం లేదు.

తనను తాను గుర్తించనివాడే ఇతరులనుండి గుర్తింపు కోరతాడు. తనలోని న్యూనతాభావమే పరులనుండి సన్మానాలను ఆశించేలా చేస్తుంది.

కర్మయోగి అయినవాడు రాగద్వేషాలకు లోను కాకూడదు. ఇతరులకు ఉపయోగపడే శరభకర్మలు చేస్తూనే పోవాలి. ఆ ఇతరులు శత్రువులా, మిత్రులా అని చూడకూడదు. అసలు కర్మమీద దృష్టి ఉన్నవాడికి, కర్మను ప్రేమించేవాడికి, వాటి ఫలితాలమీదగాని, శత్రుమిత్రాదుల మీదగాని, సన్మానావమానాలమీదగాని, ఇతరులు చూపే కృతజ్ఞతలపైనగానీ దృష్టి ఉండదు.

## 34. పరిణామ సిద్ధాంతం

"నాన్నా! పరిణామ సిద్ధాంతం అంటే ఏమిటి?''

"పరిణామం అంటే మార్పురా బుజ్జీ ; అది ఏ సిద్ధాంతాలకు లొంగదు, తన ఇష్టమొచ్చినట్లుగా మారుతూనే ఉంటుంది''.

"మరి డార్విన్ అనే ఆయన ఆ సిద్ధాంతాన్ని కనుక్కున్నాడని మా పిచ్చి మాస్టారు చెబుతాడేమిటి?''.

"మీ మాస్టారులాగే ఆ డార్విన్ కూడా ఒక వెర్రివాడులే'' ఆయన కోతినుండి మనిషి పుట్టాడని చెప్పాడు. దానికే ఆయన పరిణామ సిద్ధాంతం అని పేరుపెట్టాడు''.

"మరి కోతినుండి మనిషి పుట్టలేదా నాన్నా?''

"కోతినుండి మనిషి వచ్చినమాట నిజమే కాని, ఆయన చెప్పిన పద్ధతి సరిగ్గా లేదు. ఆయన, కోతి శారీరకంగా, మానసికంగా ఎదగడంవల్ల మనిషిగా మారాడు అని చెప్పాడు కానీ అలా జరగలేదు''.

WWW.MOHANPUBLICATIONS.COM

"అయితే మరి ఎలా జరిగింది?

"కోతి పతనమై సద్దాం హుస్సేన్‌గానూ, జార్జిబుష్‌గానూ మారిపోయింది''.

ఆ ఇద్దరు మహామహుల పుణ్యంవల్ల ఇంకా పొగలుగక్కుతున్న పెట్రోల్ బావులు, నూనె తెట్టలు తేలుతున్న సముద్రం గుర్తుకు తెచ్చుకొని వాటి ప్రభావంతో వాతావరణం, ఋతువులు మారగా, శివరాత్రికి ఒక్క మారేడుదళం కూడా ఇవ్వకుండా ముందే అన్ని ఆకులు రాల్చివేసిన శుష్కమారేడు వృక్షాన్ని చూస్తూ దీర్ఘంగా నిట్టూర్చాడు తండ్రి.

ఇంతలో ప్రక్క కొబ్బరిచెట్టుమీంచి మాటలు వినిపించాయి.

"నువ్వు విన్నావా వాడెవడో డార్విన్ అట, మనిషి మన జాతినుండి పుట్టాడని ఒక సిద్ధాంతం లేవదీశాడు''.

"ఛీ! ఛీ! ఎవడా ఛండాలుడు? వాడి నాలుక చీరెయ్యాలి. మన జాతినే అవమానపరుస్తాడా వాడు!''

"అయినా మనకు, మనిషికి పోలికెక్కడ. మనమేనాడైనా ఏ కొబ్బరిచెట్టు చుట్టన్నా కంచె నాటి ఇది నాది, నేనెవ్వరినీ రానియ్యను అన్నామా? ఉన్న సంపదను అంతా పంచుకొని తిన్నాము కదా! మన పిల్లలను మనమేనాడైనా కొట్టామా? కాబట్టి తప్పకుండా మనిషి ఎక్కడనుండో వచ్చి ఉంటాడు గానీ, మన గౌరవనీయమైన జాతి నుండి మాత్రం కాదు''.

ఇవన్నీ వినే డార్విన్ మొహం చూడాలని ఉంది నాకు. కానీ అన్ని కోరికలు తీరవు కదా!

## 35. అస్తిత్వం - ఉపయోగం

నోరులేని ప్రాణుల నెందుకయ్యా చంపుతావు? అని కోడి అడిగింది మనిషిని. "హా! హా! మీరు పుట్టిందే మాకు ఆహారం అవడం కోసం అని నేననుకుంటున్నాను. చెప్పు మరి నిన్నెందుకు చంపగూడదు? ఇంతకు మించిన ఉపయోగమేమున్నది నీ వల్ల?''

"నా అస్తిత్వానికి వేరే కారణమెందుకు? కేవలం నేను నేనుగా ఉంటే సరిపోదా?''

"లేదు, అలా వీల్లేదు. ప్రతి ప్రాణి పుట్టుకకు ఒక కారణం, ఉపయోగం ఉండి తీరాలి''.

ఈ సంభాషణ ఇలా కొనసాగిన కొద్దిరోజులకు ఆ వ్యక్తి ఒక అడవిగుండా వెళుతున్నాడు. పులి ఒకటి గాండ్రిస్తూ ఆయనమీదికి వచ్చింది.

గడగడ వణికిపోతూ ఆయన తనపై జాలిచూపమన్నాడు పులితో.

WWW.MOHANPUBLICATIONS.COM

"ఈ ప్రపంచానికి నీవల్ల ఏమిటి ఉపయోగం? నాకు తృప్తికరమైన జవాబివ్వగలిగితే నేను నిన్ను విడిచిపెడతాను".

"నేను పరమాత్మ రూపానికి ప్రతిరూపాన్ని. నా గొప్పతనాన్ని గుర్తించలేవా ఓ మృగరాజమా! నేను ఆకాశాన్నంటే హర్మ్యాలు నిర్మించాను, కార్లు రైళ్ళు విమానాలు రాకెట్ల రూపంలో జడాన్ని చేతనంలాగా కదిలించి వేగంగా పరుగెట్టేలా చేసి అద్భుతాన్ని సృష్టించాను. పరమాత్మయొక్క సృష్టినిర్మాణ కళావైదుష్యానికి నేను మెరుగులు దిద్దాను. సృష్టికి ప్రతిసృష్టి చేశాను.

"నోరుముయ్యి! ఊరికే వాగకు మూర్ఖుడా! ఎండమావులలాంటి నీ సృష్టికో కోటిదండాలు. ఇదంతా ఎవడిని ఉద్ధరించడానికి చేశావు? ఇందులో నీ స్వార్థం తప్ప మరేముంది? ముస్సోలిని, చంగిజ్‌ఖాన్, తైమూర్‌లంగ్, హిట్లర్, చర్చిల్, స్టాలిన్, జార్జ్‌బుష్, సద్దాం హుస్సేన్‌లలాంటి నీ రాక్షసరూపాలను నేనెరుగుదును. ఎన్నో కోట్ల అమాయకుల ఆర్తనాదాలు ఇప్పటికీ మా చెవులలో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి.

భయంకరమైన, క్రూరాతిక్రూరమైన జంతువులు కూడా కేవలం తమ ఆకలిని తీర్చుకోవడానికి, తమ అవసరానికి సంబంధించినంతవరకు ఇతర ప్రాణులను వేటాడతాయి. కుతూహలంతో నీ రాక్షసప్రవృత్తిని తృప్తిపరచుకోవడం కొరకు హద్దులుమీరి నువ్వు చూపే క్రూరత్వం మరే ప్రాణిలోనూ కనిపించదు. నీ అహంకార తృప్తి తప్ప నీకింకేమీ అవసరం లేదు. నిజానికి ఈ సృష్టికి నువ్వొక తలనొప్పివి. కేవలం నీకు కష్టాలొచ్చినప్పుడు తప్ప నువ్వు మరెప్పుడు పరమాత్మను స్మరిస్తావు? లేనప్పుడు నువ్వాయనకు వ్యతిరేకమే కదా! అసలు నిన్ను చంపితేగాని ఈ ప్రకృతి రక్షింపబడదు".

గడగడ వణుకుతూ ఆ వ్యక్తి గట్టిగా ఆర్తనాదం చేశాడు.

కల అంతమయ్యింది. మంచంమీద కూర్చుని ఆలోచిస్తున్నాడు. "అస్తిత్వాన్ని ఉపయోగంతో ముడిపెట్టడం మూర్ఖత్వం. సృష్టిముందు, ఉపయోగం తరువాత మొదలవుతాయి. మన అవసరాలేవీ తీరనంత మాత్రాన అస్తిత్వం వ్యర్థమనడం స్వార్థపరాయణత్వం".

## 36. భూతాల నిలయం

ఆ మాయ కళ్లద్దాలు పెట్టుకోగానే చుట్టూ అనేక వికృతరూపాలు కనిపించాయి.

అవన్నీ గుడ్లు మిటకరించి నన్నే చూస్తూ "స్వాగతం! సుస్వాగతం! ఈ భూతనిలయంలోకి, ఈ మాయ ప్రపంచంలోనికి మీకు స్వాగతం!" అన్నాయి.

WWW.MOHANPUBLICATIONS.COM

"సరేగాని ఇంతకూ మీరెవరు?" అన్నాను నేను.

"మేము మానవుడి కిరీటంలో కల్కితురాయిలాంటి వారం. నిరంతరం అనంతంగా పెరిగిపోయే మమ్మల్ని అహంకారం, ఈర్ష్య, ద్వేషం అని పిలుస్తారు" అన్నాయి నా ఎడమవైపు నిలబడ్డ భూతాలు.

నేను కుడివైపుకు తిరిగి "మరి మీరెవరు?" అన్నాను.

"మేము మానవుడి విశ్వాసపాత్రులమైన సేవకులం. మమ్మల్ని రోగం, వృద్ధాప్యం, మరణం అనే పేర్లతో దూషించే నోళ్ళు పడిపోతాయి" అన్నాయవి.

నాకు ముచ్చెమటలు పోసి నేనక్కడనుండి పారిపోవడం మొదలుపెట్టాను. సాధ్యమైనంత తొందరగా వాటినుండి పారిపోదామని నా ప్రయత్నం.

వాటి బారినుండి తప్పించుకోవడానికి నేను వైద్యశాలలో దూరాను, ప్రయోగశాలలోకి ప్రవేశించాను, క్లబ్బుల నాశ్రయించాను, న్యాయస్థానాల తలుపులు తట్టాను, విశ్వవిద్యాలయాలను కౌగలించుకున్నాను, తీర్థక్షేత్రాలు దర్శించాను, పుణ్యనదుల్లో మునిగాను, గిరగిరా మాలలు తిప్పాను, గౌరవపతకాలు సంపాదించాను, అనేక సంఘాలకు అధ్యక్షత వహించాను, పేరు ప్రఖ్యాతులు ధన్యవాదాలు గడించాను.

కానీ మళ్లీ మళ్లీ నన్ను నే చేరిన మరుక్షణం, నేననే కట్టుకొయ్యవద్దకొచ్చిన క్షణం, ఆ భయపెట్టే మొహాలన్నీ చుట్టుముట్టేవి.

నేను పిచ్చివాణ్ణయి జుట్టుపీక్కునే పరిస్థితి వచ్చింది. ఇంతలో దేవుడి దయవల్ల నా మాయ కళ్లద్దాలు జారి కిందపడిపోయాయి.

అంతటితో నా కష్టాలు, దుఃఖాల కథ అంతమైపోయింది.

## 37. సూర్యుడు

అది ఆహ్లాదనీయమైన అరుణ ఉషోదయం.

ఆ మధురానుభూతితో మునిగి తేలుతున్న సృష్టిని పట్టించుకోకుండా సూర్యభగవానుడు ముందుకు సాగిపోతున్నాడు.

ప్రాణులన్నీ ఆయన్ను అలాగే ఉండిపొమ్మని, అక్కడే ఆగిపొమ్మని వేడుకొంటున్నాయి. కానీ ఆయన నవ్వుతూ ముందుకు సాగిపోతున్నాడు. అది మధ్యాహ్న సమయం -

ప్రచండంగా వెలుగుతున్న సూర్యుడి వేడిలో సృష్టంతా కాగిపోతోంది.

ఈ దుఃఖం అనంతకాలం వరకూ ఇలాగే కొనసాగుతుందా అనిపిస్తోంది.

బహుశ అప్పుడు సూర్యుడిని తిట్టని ప్రాణులేవీ సృష్టిలో ఉండవనుకుంటా.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



అయినా సూర్యుడు తన స్వభావాన్ని విడువలేదు, నవ్వుతూ ముందుకు సాగుతూనే ఉన్నాడు.

అది సాయంకాల సమయం - ఈ రోజు ప్రయాణం పూర్తయింది. ఇక సూర్యుడు కనిపించడు.

హడావుడిగా పక్షులన్నీ గూళ్లకు చేరుకుంటున్నాయి.

గుడ్లగూబలు, గబ్బిలాలు బద్ధకంగా ఒళ్లు విరుచుకుని రంగానికి సిద్ధమౌతున్నాయి.

రాత్రిరాణి పుష్పాలు విచ్చుకుంటున్నాయి. కమలాలు ముడుచుకుంటున్నాయి.

సూర్యుడు మాత్రం అందరినీ ఆశీర్వదిస్తూ క్రమంగా కొండవెనక్కు వెళ్లిపోతున్నాడు.

ఆయన మనస్సులో ఈ భావాలు కదలాడుతున్నాయి - "నేను అందరికి మిత్రుడిని, అజాతశత్రువును, పరావర్తనం చెందిన నా కాంతి మీ గమ్యాలు చేరడానికి మార్గదర్శకం అగునుగాక!"

సాధనా పథగామి, "సూర్యుడే నాకు ఆదర్శమగునుగాక" అంటూ సాధనాజీవితంలోకి పురోగమించాడు.

## 38. సైన్సు - మతము

పాత్రికేయుడు : నమస్కారం స్వామి.
మధుసూదన సరస్వతి : నమస్కారం గిరిధరరావుగారు, రండి కూర్చోండి.
పాత్రి : నన్నో చిన్న అనుమానం చాలారోజులుగా బాధిస్తోంది, తీరుస్తారా?
మధు : చెప్పండి, వీలైతే తప్పక తీరుస్తాము.
పాత్రి : సైన్సు, హేతువు నాధారం చేసుకొని ఏర్పడిందని, మతము విశ్వాసాన్ని ఆధారం చేసుకొని ఏర్పడిందని మీరు "మనస్సు-మర్మం" అన్న వ్యాసంలో తెలియజేశారు కదా ...
మధు : అవునండి. నిజమే మరి ఇప్పుడు ఇందులో మీకు కలిగిన సందేహం ఏమిటి?
పాత్రి : ఒక విధంగా చూస్తే హేతువు, విశ్వాసం రెండూ పరస్పర విరుద్ధాలు కదా! మరి ఈ పునాదులపై నిలిచిన సైన్సు, మతము ఇవి రెండూ పరస్పర వ్యతిరేకాలేనా?
మధు : (నవ్వుతూ) వ్యతిరేకాలే అనుకోండి, అయితే జరిగేదేమిటి?

పాత్రి : (నవ్వుతూ) అప్పుడు సైన్సులో అభివృద్ధి సాధించదలచుకున్న వ్యక్తిగానీ లేక దేశంగానీ నాస్తికమై తీరాలి కదా.

మధు : చక్కటి ప్రశ్న వేశారు. ప్రశ్న వేయడమే కాదు, భౌతికంగా అభివృద్ధిని సాధించదలచుకున్న వారెవరైనా సరే మతాన్ని విడిచిపెట్టాలని పరోక్షంగా సూచించారు. అంతేనా?

పాత్రి : (నవ్వుతూ) మీరింత కుండబద్దలు కొట్టినట్లుగా వివరిస్తారనుకోలేదు. నేను నాస్తికుణ్ణి కాకున్నా నాలాంటి ఆస్తికులకు ముఖ్యంగా చదువుకున్నవారికి ఈ అనుమానం రావడం మాత్రం సహజం అని అనిపించింది. అందుకే ఈ ప్రశ్న వేశానండి.

మధు : అవును నిజమే ; మీరు చెప్పింది అక్షరాలా నిజం. ప్రస్తుతం చదువులన్నీ హేతువాదంపైన ఆధారపడి ఉన్నాయి. అటువంటప్పుడు హేతుబద్ధం కాని మతాన్ని విశ్వసించమంటే ఎవరూ ముందుకు రారు. చంద్రుడిపై మానవుడు కాలుపెట్టిన ఈ రోజులలో చంద్రుణ్ణి, సూర్యుణ్ణి దేవతలుగా ఆరాధించడానికి ఎవరు సిద్ధమౌతారు? కనుక ఆధునిక విద్యావిధానానికి అతికినట్టుగా మతానికి వైజ్ఞానిక వివరణ ఇవ్వకపోతే ప్రజలు నాస్తికులు కావడం తథ్యం.

పాత్రి : బాగా చెప్పారు. నా మనసులోని భావాన్ని మాటల్లో పెట్టి చూపించారు. ఇక మరి నా ప్రశ్నకు వైజ్ఞానికమైన వివరణ ఇవ్వండి.

మధు : వినండి .... అసంతృప్తి ఆవిష్కరణకు మూలం. అంటే అన్నీ సమకూరిన వాడు నివృతుడవుతాడు. ఏ పనీ చేయడానికి సిద్ధపడడు. మనస్సులో ప్రశ్న లేనివాడు జవాబును వెతుక్కోడు. ఉన్నదానితోనే తృప్తిపొందినవాడు కొత్తవి ఏనాడూ కనుక్కోలేడు. పచ్చిమాంసం కొరుక్కుతినడంలో మనిషి తృప్తి చెంది వుంటే అగ్ని పుట్టించడం నేర్చుకునేవాడు కాదు. అంబాసిడర్ కారుతో తృప్తి పడివుంటే, మారుతికారును జపానునుండి భారతావనికి లాగేవాడే కాదు. కనుక ప్రశ్న, తర్కం, హేతువు భౌతాకాభివృద్ధికి లేదా కొత్తవి కనుక్కోవడానికి మార్గదర్శకాలవుతాయి.

పాత్రి : ఇంతకూ మీరు ఈ భౌతికసుఖాలు అవసరమంటారా?

మధు : నేను భౌతికాభివృద్ధికి వ్యతిరేకిని కాదు. కడుపు నిండినవాడికే కైలాసం గుర్తుకువస్తుంది. ఆకలితో అలమటించేవాడు అన్నం అన్నం అంటాడేగాని దేవుడు దేవుడు అనడు. విశ్వవిఖ్యాతిగాంచిన కవి హెన్‌రిక్‌హెన్ ఒకసారి అడవిలో తిరుగుతూ దారితప్పిపోయాడు. మూడురోజులవరకు ఆయనకు దారి తెలియలేదు. మూడవరోజు పూర్ణిమ. పదహారు కళలతో చంద్రుడు ఉదయించగా, ఆయనకు ఆ చంద్రుడు ఒక రొట్టెలాగా కనిపించాడట. ఆ తరువాత ఆయన

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


ఈ విషయాన్ని "నేను అనేక కవితలు వ్రాశాను, ఎన్నో గొప్ప కావ్యాలు చదివాను, అనేకసార్లు చంద్రుడిని అనేకమంది స్త్రీముఖంతో పోల్చడం నేనెరుగుదును. కానీ ఆకాశంలో ఎగురుతున్న రొట్టెగా పోల్చడం ఎక్కడా చదవలేదు, వ్రాయలేదు" అని వ్రాశాడు. కనుక కవిత్వమైనా, కళలైనా, మతమైనా, కడుపునిండినవాడికే గాని ఆకలితో అలమటించేవాడికి కాదు. కనుక నేను భౌతికాభివృద్ధిని హర్షిస్తాను.
పాత్రి : మరి ఈ అసంతృప్తి వల్ల ఆవిష్కరణ (కొత్తవి కనుగొనడం) జరుగుతుంది. దానివల్ల భౌతికాభివృద్ధి కలుగుతుంది. అందువల్ల తృప్తి లభిస్తుంది కదా! మరి ఇక మతం ఏ విధంగా మనిషికి పనికొస్తుంది? కడుపు నిండినవాడు ఇక దేనిని కోరి ప్రార్థించాలి?
మధు : చక్కటి ప్రశ్న వేశారు. అసంతృప్తివల్ల ఆవిష్కరణ, దానివల్ల భౌతికాభివృద్ధి అనేంతవరకు తర్కం బాగానే ఉంది. కానీ భౌతికాభివృద్ధి వల్ల తృప్తి కలుగుతుంది అనుకోవడం పొరపాటు.
పాత్రి : అదెలాగా? బీదదేశాలు లేదా వర్ధమాన దేశాలకన్నా అభివృద్ధి చెందిన దేశాలలోని ప్రజలు సుఖంగా ఉన్నారు కదా!
మధు : నిజమే. బట్టలుతకడానికి వాషింగ్ మిషన్‌లు ఉండి, వంటగది అంతా కంప్యూటరైజ్డ్ అయ్యుండి, కార్లు ఆటోమాటిక్ గేర్‌సిస్టమ్ కలిగివుండి, గృహాలు, ఆఫీసులు అన్నీ ఎయిర్ కండిషన్డ్ అయివుండి, 9 అడుగుల బెడ్‌పైన 9 ఇంచ్‌ల మెత్తటి పరుపులు, మెత్తటి సోఫాలు, కార్పెట్‌లు ఉంటే జీవితం సుఖంగానే ఉంటుంది. కానీ ఆనందం మాత్రం లభించదు.
పాత్రి : ఏమిటీ? ఇన్ని వసతుల మధ్యన ఆనందం లభించదా?
మధు : అవును. భౌతికమైన వసతులు సుఖాన్ని ఇస్తాయి. సుఖం, దుఃఖం అనే ద్వంద్వాలు భౌతిక ప్రపంచంనుండి వస్తాయి. ఆనందం మాత్రం అంతర్గతమైంది. సర్వసౌఖ్యాల మధ్య మానసిక అలజడితో బాధపడే సిద్ధార్థుడి వంటి యువరాజు లున్నారు. రైదాసు, గోరా కుంభార్‌లలాగా చెప్పులు కుడుతూ, కుండలు చేస్తూ కటిక బీదరికంలో పరమానందాన్ని అనుభవించిన బికారులు కూడా వున్నారు. మనిషి ప్రకృతియొక్క పూర్ణవికాసం, బుద్ధి వికసించిన ఈ ప్రాణిని తిండి బట్ట వసతితో మాత్రమే తృప్తిపరచలేము. ఎన్ని కనుగొన్నా ఎన్ని సౌఖ్యాలు ఏర్పాటు చేసుకున్నా మానవుడు అసంతృప్తి నుండి బయటపడలేడు.

భౌతికంగా సమసమాజత్వం సాధించ ప్రయత్నించిన చైనా, రష్యా లాంటి కమ్యూనిస్టు దేశ ప్రజలు మానసిక భావప్రకటనా స్వాతంత్ర్యాన్ని, వాక్ స్వాతంత్ర్యాన్ని కోల్పోయి వాటికొరకు ప్రజాస్వామ్యం వైపు మొగ్గుతున్నారు.

అన్ని రకాల మానసిక శారీరక వాక్‌స్వాతంత్ర్యాలను విశృంఖలంగా అనుభవించిన అమెరికా లాంటి ధనిక దేశాలలో ప్రజలు మానసిక ఆరోగ్యాలను

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


కోల్పోవడంతో వీధికి ముగ్గురు సైక్రియాటిస్టులు (మానసికవైద్యులు) వెలిశారు.

పాత్రి : కమ్యూనిస్టు దేశాలైన చైనా, రష్యాల ప్రజలు ప్రజాస్వామ్యం కొరకు పరుగెత్తడం అర్థవంతంగా కనిపిస్తున్నది. కానీ అమెరికన్ ప్రజలలో చాలాశాతం వరకు క్రిస్టియన్ మతస్తులు కదా! భౌతిక అభివృద్ధితోబాటు మానసిక శాంతిని అందించగల ఒక మతం కూడా వారికి ఉండగా, వారు మానసిక రుగ్మతలకు ఎలా లోనైనారు? హిందూమతానికి లాగా క్రిస్టియన్ మతానికి దైవత్వ అనుభూతిని అందించగల శక్తిలేదా? అదే నిజమైతే మరి ప్రపంచంలోని మూడువంతుల జనాభాను తనవైపు క్రిస్టియన్ మతం ఎలా తిప్పుకోగలిగింది?

మధు : చక్కటి ప్రశ్న వేశారు. దీనికి జవాబుగా ఈ మధ్యే శ్రీకృష్ణుడు వీసా తీసుకొని అమెరికా వెళ్లాడని, జీసస్ మతప్రచారం కొరకు భారతావని వచ్చాడని చెప్పవలసి వస్తుంది.

పాత్రి : విచిత్రంగా ఉందే మీ జవాబు. మాకు కాస్త అర్థమయ్యేలా చెప్పండి.

మధు : చెబుతాను వినండి. వేదకాలంలో భారతావని బంగారుపిచ్చుకగా పిలువబడ్డది. ఆ రోజులలో దేవతలు కూడా భారతదేశంలో పుట్టడానికి ఉవ్విళ్లూరుతారని కవులు వర్ణించారు. బ్రహ్మావర్తం (గంగ, యమున నదుల మధ్యప్రదేశం) కన్నెభూమి, దున్నకుండానే పంటలు పండేవని అన్నారు. విశాలమైన దట్టమైన అడవులు, స్వచ్ఛంగా పారే జలరాశులు, మూడుమూరలు తవ్వితేనే కనిపించే ఖనిజాలు, ఫలభారంతో తలలువంచిన వృక్షాలు, వీటన్నిటితో పాటు అతి తక్కువ జనాభాతో ఈ దేశం అలనాడు ఈనాటి అమెరికాను తలదన్నిం దనటానికి సందేహం లేదు. ఈ భౌతికసంపద, సౌఖ్యాలతోపాటు వేదమతం వెలిసింది. దానిలోనుండి ధ్యానం, లలితకళలు, నృత్యగానాలు .... వారికి మతమే జీవితం, జీవితమే ఒక మతం. నృత్యంలో ఒక దైవత్వాన్ని అందుకున్న భరతుడి సంప్రదాయం ముందుకు సాగి “మీరా”లాంటివారు అందులో ఉద్భవించారు. సంగీత సంప్రదాయంలో త్యాగరాజు, అర్థనారీశ్వర ఆదర్శం నుండి తంత్రమార్గం, హిమాలయాల లాంటి చలిప్రదేశాలలో నుండి యజ్ఞసంప్రదాయం ఆవిర్భవించింది. వీటన్నిటి కలయిక శ్రీకృష్ణుడు. సహజ జీవితమే ఆయన మతం. భౌతిక సుఖానుభూతులలో ఉంటూనే వాటికి అతీతంగా ఎదిగి శాశ్వత పరమానందాన్ని పొందే విధానాన్ని ఆయన “యోగః కర్మసు కౌశలం” అన్నాడు. ఆయనయొక్క ఈ “నృత్యగాన ధ్యనమతాన్ని” ప్రస్తుతం భారతీయులకు అందిద్దామని చూస్తే, వందల సంవత్సరాలుగా బానిసత్వంలో మగ్గి తమ సంస్కృతిని, నాగరికతను మరచిన వీరు, పూటపూటకు తిండిని వెతుక్కుంటున్న వీరు, దానిని అర్థం చేసుకోలేకపోతున్నారు. అందుకే వేదకాలంనాటి భౌతికాభివృద్ధిని సమృద్ధిని

WWW.MOHANPUBLICATIONS.COM

చవిచూస్తున్న అమెరికన్లకు శ్రీకృష్ణుడు నచ్చాడు. అందుకే (ISCON - International Society for Krishna Consciousness) హరేరామ హరేకృష్ణ సొసైటీగా ప్రసిద్ధిగాంచిన కృష్ణచైతన్యం, ధ్యానప్రధానమైన మహేష్‌యోగి భావాతీత ధ్యాన సంప్రదాయం, యోగధ్యానాల కలయిక అయిన పరమహంస యోగానంద, లాహిరీ మహాశయుల క్రియాయోగం, తంత్రయోగ ధ్యానప్రధానాలైన రజనీష్ సంప్రదాయం మొదలైనవెన్నో అమెరికాలో బాగా ప్రసిద్ధిగాంచాయి. అందుకే శ్రీకృష్ణుడు వీసా తీసుకుని అమెరికా వెళ్లాడని చెప్పాను.

పాత్రి : అర్థమైందండీ, కానీ మరి జీసెస్ భారతావనికెందుకొచ్చాడు?

మధు : Jews (యూదులు) ఈజిప్టులో బానిసలుగా ఉండేవారు. ఈజిప్షియన్లు యూదులను మానత్వంతో చూచేవారు కాదు. వారికి సరియైన తిండి, బట్ట, వసతులు ఇచ్చేవారు కాదు. వ్యాధులతో ఆకలితో అధికశ్రమతో లేదా పిరమిడ్‌లు కట్టేటప్పుడు ఆ రాళ్ళక్రిందపడి నలిగి వారు మరణిస్తూ ఉండేవారు. రోజుకొక కోడి కోసుకుతినేవాడు, వాటి చావుకు బాధపడనట్లుగా, వీరు మరణిస్తే ఈజిప్షియన్లు పట్టించుకునేవారు కారు.

వారికి మోజెస్ "మీరు బానిసత్వం కొరకు పుట్టలేదు; మీదొక గొప్ప జాతి, తనవారుగా దేవుడే మిమ్మల్ని ఎన్నుకున్నాడు. (You are the chosen few of God). మీరు నా వెంట రండి, మిమ్మల్ని నేను స్వర్గతుల్యమైన ఇజ్రాయిల్ చేరుస్తాను. అక్కడ మీరు సుఖించవచ్చు" అని ప్రబోధించాడు.

కానీ వారంతా దారితప్పి మిడిల్ ఈస్ట్ ఎడారిలో నలభై సంవత్సరాల పాటు తిరుగుతూ ఉండిపోయారు. ఈజిప్టులో వారు పడ్డ కష్టాలకన్నా ఈ ఎడారి జీవితం నరకతుల్యమైనంది. వారు 'జరూసలం' చేరేసరికి అసలు జనాభాలో నాలుగుశాతం మందే మిగిలారు. ఈ మిగిలినవారంతా ప్రయాణం మధ్యలో జన్మించినవారే. కొందరు విసిగిపోయి మోజెస్‌గుంపునుండే విడిపోయారు. వారే తప్పిపోయినవారు (Lost tribe). మిగిలినవారితో మోజెస్ "నేను ముసలివాడనైనాను, మిమ్మల్ని ఉద్ధరించడానికి ఇంకొక దేవునిదూత రాగలడు. ప్రస్తుతం నేను తప్పిపోయినవారిని వెతుకుతూ వెళతాను" అని చెప్పి వెళ్లాడు. మోజెస్ తర్వాత రెండువేల సంవత్సరాలకు "జీసెస్" పుట్టాడు. అప్పటికి యూదులు మళ్లీ రోమ్ చక్రవర్తులకు బానిసలైనారు. ఇజ్రాయిల్ రోమన్ చక్రవర్తుల పాలనలో ఉన్నది. యూదులు రోమన్ చక్రవర్తులకు సుంకాలు చెల్లిస్తూ, పశువుల్లాగా రోమన్‌లచేత దెబ్బలు తింటూ బ్రతుకుతున్నారు. అప్పుడు జీసెస్ నోటినుండి పలికింది కొత్త నిబంధన. అందులో కరుణ, ఓదార్పు, ప్రేమ, సహనం, సౌశీల్యత మొదలైన ఉపదేశాలు కనిపిస్తాయి. దాదాపు ప్రతి ప్రార్థనలోనూ,

WWW.MOHANPUBLICATIONS.COM

కరుణతో దేవుడొసగే రొట్టె, తేనీటి ప్రసంగం వస్తుంది. ఆరు తరాలు తిన్నా తరగని ధనమున్న అమెరికన్లకు ఇప్పుడు ఈ బోధలు రుచించవు. వారికి ఉన్నత మైన ధ్యానం కావాలి. అందుకే వారికి కృష్ణుడు నచ్చాడు. అలనాడు యూదులున్న స్థితిలో ఉన్న ఈనాటి భారతీయులకు మాత్రం కృష్ణుని కర్మ ధ్యాన యోగాల కన్నా ఆర్తితో రొట్టె కొరకు ప్రార్థనలు అవీ చెప్పిన జీసెస్ నచ్చుతాడు.

పాత్రి : అయితే నిజంగా క్రైస్తవమతం తనలోని గొప్పతనం కారణంగానే ప్రపంచంలోని అధిక జనాభాను ఆకర్షించగలిగిందా?

మధు : లేదు అలా నేననలేదు. బీదదేశాల ప్రజలను ఈ మతం ఆకర్షించడానికి నేను ఒక కారణం చెప్పాను. అవికాక క్రిస్టియన్ మతప్రచారకులు మతాంతీ కరణకు మోసాన్ని, డబ్బును, సేవను కూడా వాడుతున్నా రనడాకిని ఏమాత్రం సందేహం లేదు.

పాత్రి : కారణాలు ఏవైనా భారతదేశం బీదది కనుక క్రిస్టియన్ మతాన్ని, అమెరికా ధనవంతదేశం కనుక హిందూమతాన్ని అనుసరించాలంటారా?

స్వామి : అమెరికన్లుగానీ, హిందువులుగానీ ఏ మతాన్ని అనుసరించాలి అనేది చెప్పడానికి నేనెవడిని? కొన్ని సత్యాలు నేను మీముందుంచానంతే. ఇక హిందూదేశం నా మాతృభూమి కనుక, నేను హిందూమతంలో పుట్టాను కనుక హిందూసోదరులు క్రిస్టియన్లుగా మారడం నేను ఇష్టపడను. కానీ వారిని బలవంతంగా హిందూమతంలో ఉంచ ప్రయత్నించడం కన్నా, మన వ్యక్తిగత స్వార్థ బుద్ధులను వదులుకుంటే, భౌతికంగా ఈ దేశం కూడా పురోగమిస్తుంది. ఇక అప్పుడు మతం మార్పిడి గొడవే ఉండదు. అప్పుడు క్రిస్టియన్ల మతం గానీ, వారి డబ్బుగానీ మన ప్రజలను ఆకర్షించదు.

పాత్రి : అయితే వ్యక్తిగత స్వార్థమే ఈ దేశ పురోభివృద్ధికి అడ్డుపడు తోందంటారా?

స్వామి : అది ఒక్క కారణం మాత్రమే. ఇంకా జనాభా పెరుగుదల, నిరక్షరాస్యత, కులద్వేషాలు, ప్రాంతీయ భాషాద్వేషాలు మొదలైన అనేక కారణాలున్నాయి. కానీ ముఖ్యమైన కారణం మాత్రం వ్యక్తిగత స్వార్థం. అది పోవాలంటే జాతీయభావన రావాలి. అది రావాలంటే ఈ దేశంలో ఉన్న ముస్లింలకు, క్రిస్టియన్లకు మతప్రచార నిమిత్తం ఇతర దేశాలనుండి ధనసహాయం అందకుండా కట్టుదిట్టం చేయాలి. అందరికీ ఒకే రాజ్యాంగం వర్తించేలా చేయాలి. ఈ దేశంపై ఆధారపడ్డవారికి మాత్రమే ఈ జాతీయతా అవగాహన వస్తుంది. ఇక తక్కిన సమస్యలన్నీ అంతర్గతమైనవి కనుక వాటిని క్రమంగా తొలగించుకోవచ్చు.

పాత్రి : బాగా చెప్పారు స్వామి. ఇక సెలవు; మరెప్పుడన్నా ఇంకొన్ని అనుమానాలు వెంటబెట్టుకొని వచ్చి కలుస్తాను.

WWW.MOHANPUBLICATIONS.COM

# 39. బొట్టెందుకు పెట్టుకోవాలి?

స్త్రీలే కాక పురుషులు కూడా బొట్టును భ్రూమధ్యంలో ధరించే ఆచారం మనకు వేదకాలం నుంచి ఉంది. యోగశాస్త్రం ప్రకారం మానవ కపాలంలో సహస్రారం ఉంది. మూలాధారం నుండి మొదలైన సుషుమ్న, వెన్నుపాము క్రిందనుంచి వెళ్ళి సహస్రారాన్ని కలుసుకుంటుంది. దానికి ఇరువైపులా ఇడా పింగళ నాడులు సర్పాకృతిలో పెనవేసుకొని ఉంటాయి. గంగ-యమున-సరస్వతి పేర్లుగల ఇడా-పింగళ-సుషుమ్న నాడులు కనుబొమ్మల మధ్య స్థానంలో ఒకటిగా చేరుతున్నాయి. ఆ భ్రూ మధ్యస్థానాన్ని త్రికూటమనీ, త్రివేణీ సంగమమనీ యోగులు పిలుస్తారు.

మానవశరీరంలో భ్రూమధ్యప్రదేశం మహావిష్ణువు నివాసస్థానమని పద్మపురాణం వర్ణించింది. భక్తికి ప్రతీకగా, భగవంతుడి పాదముద్రగా తిలకాన్ని ఆదిలో నిలువుగీతగా ఫాలభాగంలో ధరించేవారు.

యోగశాస్త్రం మానవ భ్రూమధ్యంలో షట్చక్రాల్లో ఒకటి అయిన ఆజ్ఞాచక్రం ఉందని పేర్కొంటుంది. ధ్యానం చేసేవారికి ఇక్కడ యోగాగ్నివల్ల వేడి పుడుతుంది. అందుకే చల్లదనాన్నిచ్చే గంధం బొట్టుగా పెట్టుకోవడం మొదలుపెట్టారు. ఈ ప్రదేశం తాంత్రికశక్తులు కలది. ఈ చక్రాన్ని సిద్ధించుకున్నవారికి సమ్మోహనశక్తి కలుగుతుంది. వారు ఇతరులకు ఏమి చెప్పినా దానిని వారు ఆజ్ఞగా స్వీకరిస్తారు. కానీ ఇతరుల దృష్టి ఆ సిద్ధుడి కనుబొమల మధ్య నిలిచినప్పుడు మాత్రమే ఇది సాధ్యమౌతుంది. అందుకే ఇతరుల దృష్టిని ఆకర్షించడానికి వారు రకరకాల రంగులతో, ఆకృతులతో తిలకం ధరించడం మొదలుపెట్టారు. సిద్ధులకొరకు కాక పరమాత్మప్రాప్తికొరకు సాధనచేసే సాధకులకు ఈ ఆజ్ఞాచక్రం, సహస్రారం లోకి ప్రయాణం చేసే మార్గంలో ఒక మజిలీ వంటిది. అక్కడ తిలకధారణ చేయడాన్ని ఆజ్ఞచక్ర పూజగా మనం భావన చేయవచ్చు.

ఆర్షవిజ్ఞానం దృష్ట్యా బొట్టు జ్ఞానపరమైన మూడవ నేత్రానికి చిహ్నం. మూడవకంటిని అగ్నినేత్రంగా పెద్దలు భావిస్తారు. త్రినేత్రుడు పరమశివుడు. ప్రాచీనకాలంలో అమ్మవారిని త్రిలోచనగా స్తోత్రాలు చేశారు. ఆదికవి వాల్మీకి రామాయణంలో సీతాదేవి గైరికాది శిలాధాతువులు కలిపిన నుదుటిబొట్టు పెట్టుకున్నట్లు అభివర్ణించారు.

జ్యోతిశ్శాస్త్ర ప్రకారం 'భ' చక్రాన్ని పన్నెండు భాగాలుగా చేశారు. అవి మేషం, వృషభం, మిధునం, కర్కాటకం, సింహం, కన్య, తుల, వృశ్చికం, ధనస్సు, మకరం, కుంభం, మీనం.

WWW.MOHANPUBLICATIONS.COM

వీటిని మన శరీరభాగాలకు అన్వయించుకోవాలి. మన శరీరంలో మొదటిది తల. అందులో మొదటివి కేశాలు. నుదురు అంటే అది మేషానికి సమానం. మేషానికి అధిపతి కుజుడు. కుజుడు అతి వేడిగ్రహం. అందుచేత అతని దోషాల మన గ్రహచక్రంలో ఉంటే దాన్ని నివారించడానికి ఎరుపురంగును సూచించారు. ఆ కారణంగా మన భ్రూమధ్యానికి కొంచెం పైభాగాన దానినుంచాలి.

అదేవిధంగా మీనానికి అధిపతి గురుడు. అతడు పసుపురంగును సూచిస్తాడు. మీనం ఆఖరిది కాబట్టి పాదాలతో పోల్చవచ్చు. మీనం జలరాశి. రంగు పసుపు. ఎక్కువకాలం నీళ్లలో ఉండేవి పాదాలు. ఆ నీటినుంచి పాదాలను రక్షించేది పసుపు. కనుక కాళ్ళకు పసుపు రాసుకుంటారు.

తిలకధారణకు కస్తూరి, చందనం, గోరోచనం, సింధూరం ఉపయోగించడం వాడుకలో ఉంది. ఎర్రని కుంకుమనే ఎక్కువగా వాడతాం. స్త్రీలు ఆ కుంకుమని స్వయంగా తయారుచేసుకొని ధరించడం మంచిది. లేదా చర్మవ్యాధులు కలిగి నుదుటిపై మచ్చ ఏర్పడవచ్చు. పసుపు కొమ్ములను చిన్న చిన్న ముక్కలుగా చేసి నిమ్మరసంలో మూడురోజులు నానవేసి అందులో నలిగారం కలిపి తడి ఆరిపోయి బాగా ఊరిన తరువాత నీడలో ఆరబెట్టి శుభ్రమైన రోటిలో వేసి దంచి, అందులో కొంత ఆవునెయ్యి కలిపితే మంచి కుంకుమ తయారవుతుంది.

ముత్తయిదువులైన స్త్రీలు అలా తయారుచేసుకున్న కుంకుమను ఈ క్రింది శ్లోకం చదువుతూ నుదుట ధరించాలి -

**శ్లో॥ ఓంకార పంజరశుకీ, ఉపనిషద్ ఉద్యాన కేళి కలకంఠీ!**
**ఆగమవిపిన మయూరీ! ఆర్యా! అంతర్విభావయే గౌరీ ॥**

ఇది చదివినాకైనా స్త్రీలు గోడలకు అంటించినట్లుగా స్టిక్కర్లు నుదుట ధరించరని భావిస్తాను.

## 40. స్నేహం - ప్రేమ - శ్రద్ధ

మనలో ఉన్న తత్వం పేరు ప్రీతి. దీనిని ఆధారం చేసుకుని మనం జీవిస్తాం. అది వ్యర్థజీవనమైనా పరమార్థజీవనమైనా రెంటికీ ఆధారశిల మాత్రం ప్రీతి. ఒక వ్యక్తి ధనం వెనక పరుగిడుతున్నాడు ; ధనం బయట ఉంది కానీ ప్రీతి మాత్రం లోపల ఉంది. అలాగే ఇంకొక వ్యక్తి స్త్రీ వెనక పరుగిడుతున్నాడు. స్త్రీ బైట వున్నా ప్రీతి మాత్రం లోపల ఉంది. ఈ విధంగా నిమిత్తం ఏదైనా కావచ్చు కానీ అన్నిటికి పునాది ప్రీతి. ఈ ప్రీతి దేనిలో నిలిస్తే నువ్వు అదవుతావు. ధనంలో నిలిస్తే ధనవంతుడివుతావు, లోభివవుతావు. స్త్రీలో నిలిస్తే కామివవుతావు. కనుక ఈ ప్రీతి చాలా విలువైన వస్తువు. దానిని వ్యర్థంగా పనికిరాని వాటిలో

WWW.MOHANPUBLICATIONS.COM

పెట్టకండి. దీనిని ధనంలో పెట్టారా, మనం చీకి చినిగిపోయిన నోటుగా మారడం తథ్యం. ఏ మంత్రిగారో ఊళ్లోకొస్తే మనం పూలమాలలు తీసుకువెళతాం, కారణం ఆ వ్యక్తిపైనున్న ప్రేమ కాదు. మనలో అంతర్గతంగా మంత్రిపదవిపైనున్న ప్రీతి ఈ విధంగా ప్రకటమవుతుంది. ఓ మహాత్ముడిని దర్శించినపుడు కూడా అంతే. ఈ తలనొప్పి అంతా వదిలి ఇలా ఉండగలగడంపై మనకున్న ప్రీతి అది. క్రమంగా మనకు ప్రీతిగల వస్తువును లేక వ్యక్తిని ధ్యానించి అలా మారిపోతాం. ఈ ప్రీతి శ్వాసలాగా అనివార్యమైంది. ఇది లేనిది ఎవరూ బ్రతకలేరు. శరీరం శ్వాసవల్ల బ్రతుకుతుంది. ఆత్మ ప్రీతివల్ల బ్రతుకుతుంది. జీవితంలో ఈ ప్రీతి ప్రకటం కాకపోతే మనం ఆత్మహత్య చేసుకునే స్థితికి వస్తాం. ప్రీతి ఎక్కడన్నా భగ్నమైతే ఆత్మహత్యే శరణ్యం. భార్య చనిపోతే ఇతడు కూడా ఆత్మహత్య చేసుకుంటాడు. ఎందుకంటే అతనూ ఆవిడ వేరు కాదు ; అతని ప్రీతి దృఢమై ఆమె రూపాన్ని పొందింది. మనతో సమతలంపై ఉన్న వ్యక్తి లేదా వస్తువుతో మనకు గల సంబంధాన్ని స్నేహం అంటారు. ఆ వ్యక్తి మీకన్నా ఉన్నతమూ కాదు, నిమ్నం (క్రిందిస్థాయి) కూడా కాదు. సమతల వ్యక్తుల మధ్యగల ప్రీతి సంబంధాన్ని స్నేహం అంటారు.

తల్లిదండ్రులు, గురువు మొదలైన పెద్దలపై కూడా ప్రీతి వుంటుంది. ఆ ప్రీతిని శ్రద్ధ అంటారు. ఇక్కడ ప్రీతిపరత్వమెక్కువవుతుంది. అందుకే శ్రద్ధా రూపంలో వున్న ఈ ప్రీతి కొద్దిగా కఠినమవుతుంది. చాలామంది తల్లిదండ్రుల ఎడ తమ కర్తవ్యాన్ని పూర్తిచేస్తారు. (కొందరు అది కూడా చేయరనుకోండి). కానీ అందులో ప్రీతి ఉండదు. ప్రీతిలేని కర్తవ్యపాలన ఎప్పటికీ శ్రద్ధగా మారదు, గుర్తుంచుకోండి. మనకన్నా పైన ఉన్నవారిపై ప్రీతి పెంచుకున్నామా అంత పైకి ఎదగగలం. అందుకే మామూలు ప్రీతి కన్నా శ్రద్ధకు ఉన్నతస్థానం ఇవ్వబడింది. శ్రద్ధ లేనివారి జీవితంలో వికాసం లేదు. నీ శ్రద్ధ కృష్ణుడిలో ఉందా, రాముడిలో ఉందా అనేది ముఖ్యం కాదు. ఏదో ఒక ఉన్నత వ్యక్తిత్వంలో దానిని స్థాపించాలి. ఇక ప్రారంభం అవుతుంది శిఖరాలవైపు ప్రయాణం. ఏదో ఒకనాటికి తప్పక గమ్యం చేరగలం. మధ్యలో ఎన్నో ఇబ్బందులు పడవచ్చు కానీ దృష్టి ఉన్నతమైన శ్రద్ధపై ఉంటే ఇబ్బందులు లెక్కించరు.

ఇక్కడ స్నేహానికి శ్రద్ధకు ఉన్న భేదాన్ని గ్రహించండి. స్నేహంలో మనం గానుగెద్దులాగా అక్కడే తిరుగుతూ ఉంటాం. భార్యా మీలాంటిదే. పిల్లలు, స్నేహితులు, బంధువులు అందరూ మీలాంటివారే. సాధారణంగా సమతల వ్యవస్థవైపే ప్రజలు ఆకర్షింపబడతారు. తమకన్నా ఉన్నతమైన దానివైపు వెళ్ళడానికి భయపడతారు. ఎందుకంటే అసలు తమకన్నా గొప్పవాళ్లుగా ఎవరినన్నా

WWW.MOHANPUBLICATIONS.COM

ఒప్పుకోడానికే మన అహంకారం అడ్డొస్తుంది. గురుత్వం ఎవరికీ కట్టబెట్టడానికి మనకు మనసొప్పదు. అహంకారం అసలు గురువనేవాడే లేడంటుంది. ఇది కలియుగం, ఇప్పుడలాంటి మహాత్ములు ఎక్కడున్నారు? అన్నీ కల్పనలు. ఇది పంచమకాలం, ఇప్పుడు సిద్ధిపొందినవారు ఒక్కరూ లేరంటుంది. అందుకే వ్యక్తులు స్నేహితులుగా తమలాంటివారినే ఎన్నుకుంటారు. రోజూ భార్యభర్త కొట్టుకుంటూనే ఉంటారు. నిన్న చేసింది ఈ రోజు కూడా చేస్తారు. జీవితమంతా ఈ సినిమాలు, ఆఫీసు, వండుకోవడం, తినడం, నిద్రపోవడం, మొదలైన పునరుక్తులతో గడచిపోతుంది. ప్రగతి మాత్రం ఎక్కడా కనిపించదు.

ఇక మూడవ రకమైన ప్రీతిని ప్రేమ అంటారు. ఇది మనకన్నా చిన్నవారి వైపు ప్రవహిస్తుంది. పిల్లలు, శిష్యులు మొదలైనవారివైపుకు. ఈ మూడవరకమైన ప్రీతిలో మునగడానికి కూడా మనం సంసిద్ధంగా ఉంటాం. సిద్ధంగా ఉండటమే కాదు అది మనకు పరమానందాన్ని ఇస్తుంది. ఇంట్లో పిల్లవాడు జన్మించాడు అంటే నేను వాడి పోలికలో పెద్దవాణ్ణి అయినట్లే కదా! ఈ ప్రపంచంలో ఎవరూ మిమ్మల్ని పెద్దవాళ్ళుగా ఒప్పుకోకపోయినా మీ సంతానం మాత్రం ఒప్పుకుంటుంది కదా! ఇది మీ అహంకారాన్ని సంతోషపెడుతుంది. అందుకే శిష్యుడవటం కఠినంగానూ, గురువు కావడం సులభంగానూ కనపడుతుంది. శిష్యుడైతే వినయంగా ఉండాలి, గురువుగారు చెప్పిన పని చేయాలి, సాధన చేయాలి. అదే గురువైతే శిష్యులను ఆజ్ఞాపించడం తప్ప చేయవలసింది అంతగా కనిపించదు. అందుకే ప్రతివారూ గురువయ్యే అవకాశం కొరకు ఎదురుచూస్తూ ఉంటారు.

# 41. పూజ-జపము-ధ్యానము

సాధన మూడు విధాలు. అవి పూజ, జపము, ధ్యానము అని పేర్కొనవచ్చు.

మొదటిది స్థూలమైన సాధన 'పూజ'. దీనిని స్థూలమైనది అనటానికి కారణమేమిటంటే మూడు ఉపాధులు ఇందులో పనిచేస్తాయి. అవి శరీరము, వాక్కు, మనస్సు. నోటితో మంత్రాలు చదువుతాము, శరీరంతో క్రతువు సాగిస్తాం, మనస్సుతో పరమాత్మను చింతిస్తూ ఉంటాం. దైవ ఆరాధనలో ఇది తొలిమెట్టు.

**జపము :** రెండవ సాధన జపము. ఇది మొదటిదానికంటే సూక్ష్మమైనది. ఇందులో శారీరకమైన క్రతువు తగ్గిపోతుంది. ఇందులో వాక్కు, మనస్సు రెండే ప్రధాన పాత్ర వహిస్తాయి.

సృష్టి యావత్తూ శబ్దంలో నుండి వచ్చింది. ప్రతి వస్తువు పేరూ భగవంతుని నామమే. దానికి నమః చేరిస్తే మంత్రమౌతుంది. సంస్కృతభాషలో ఏభైనాలుగు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


అక్షరాలున్నాయి. ఒక్కొక్క అక్షరం ఒక్కొక్క వస్తువుకు మూలమైనది. దానికి పూర్ణఅనుస్వారాన్ని చేర్చితే బీజాక్షరమౌతుంది. నమః కలిపితే మంత్రమౌతుంది.

వాణి మంత్రజపాన్ని ఉచ్చరిస్తుంది. మనస్సు మంత్రార్థాన్ని లేక ఆ నామానికి సంబంధించిన రూపాన్ని మననం చేస్తుంది. శరీరం జపమాలను తిప్పుతుంది. చూపుడువేలు అహంకారానికి చిహ్నం. లౌకికమైన పనులను చూపుడువేలితో చేస్తాం. అందుచేత దానిని జపానికి ఉపయోగించరాదు. మధ్యవేలుతో జపమాలను తిప్పాలి.

మనస్సుతో రూపధ్యానము, వాణితో మంత్రస్మరణ, శరీరంతో జపమాల యొక్క కదలిక - ఈ మూడూ సమసామాయిక (synchronise) మైనప్పుడు జపం జరుగుతుంది.

**ధ్యానము :** ధ్యానములో మనస్సు ఒకటే మిగులుతుంది. శరీరంలో కదలికే ఉండదు. వాక్కు దానియొక్క మూలరూపమైన పరాస్థితిలో ఉంటుంది. పరా, పశ్యంతి, మధ్యమ, వైఖరీ అనేవి వాక్కుయొక్క నాలుగు దశలు. వైఖరీ అనేది మనకు వాక్కు వినిపించే స్థితి. మనస్సులోని పరాస్థితిని కూడా అధిగమించినపుడు దానిని సమాధి అంటారు. ఈ ధ్యానం గురిచే మరికొంత వివరిస్తాను.

మనస్సు ఆలోచనల స్రవంతి. ఆలోచనలు లేని మనస్సు ఉండదు. మనస్సు అంతమయ్యే స్థితే ధ్యానము. బలవంతంగా ఆలోచనలు ఆపరాదు. సహజంగా అవి ఆగిపోవాలి. అందుకై సాధకుడు సాక్షీభూతంగా ఉంటూ మనస్సును అంతం చేయడానికి ప్రయత్నించాలి.

ధ్యానంలో జపం చేయకూడదు. ధ్యానము వేరు, జపము వేరు. జపములో మనస్సు ఉంటుంది. ధ్యానంలో దాన్ని లేకుండా చేస్తాం. (Mindlessness in Dhyana) ధ్యానం చేసే పద్ధతిని వివరిస్తాను.

భూతకాలంలో జరిగిన సంఘటనల గురించిన ఆలోచనలతోనూ, భవిష్యత్తు గురించిన కోరికలతోనూ మనస్సు నిండి ఉంటుంది. వాటిని మనస్సునుండి తొలగించడం ధ్యానంలో మొదటిమెట్టు. అందుకు 'హూ' అనే శబ్దాన్ని అనేకసార్లు (ఉచ్చరించగలిగినన్నిసార్లు) పెద్దగా పలకడం ద్వారా శరీరమంతటినీ క్షాళనం చేయడానికి వీలవుతుంది. ఉచ్చరించేటప్పుడు బొడ్డుమీద దానియొక్క వత్తిడి ఇవ్వాలి.

ఆ తరువాత భ్రూ మధ్యంలో దృష్టిని నిలిపి అమనస్కస్థితిని పొందాలి. అంటే మనస్సు లేనటువంటి స్థితిని (Mindlessness) నీవు సాక్షీభూతంగా ఉండిపోవాలి. ఇదే ధ్యానం. బ్రాహ్మీముహూర్తం దీనికి సరియైన సమయం. ధ్యానంలో శరీరము, వాణి రెండింటియొక్క చర్యలు ఉండవు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఇలా పూజ, జపము, ధ్యానము అనేవి స్థూలము, సూక్ష్మము, సూక్ష్మాతీతమైన మూడు సాధనలు. వ్యక్తి తన సంస్కారాన్ని బట్టి పూజ, జపము, ధ్యానము - మూడూ చేయవచ్చు. క్రమంగా పూజ ఆగిపోయే స్థితి వస్తుంది. కొంతకాలానికి జపము కూడా ఆగిపోయి ధ్యానం ఒక్కటే మిగిలే స్థితిని చేరుకోవచ్చు.

## 42. ధ్యానమహిమ

తన్మయులై వాణితో కృష్ణా-కృష్ణా అని స్మరిస్తూ శ్రీకృష్ణుడి చరణ కమలాలపై మనస్సు లగ్నం కాగా, గోపికలు తమను తాము మరచిపోగా వారి ఆత్మలు శ్రీకృష్ణునిలో కలిసి ఏకరూపమైపోయాయి.

ఇందులో ఆశ్చర్యపడాల్సింది ఏమీ లేదు. తదాసక్తచిత్తంతో భ్రమరాన్ని చింతిస్తూ కీటకము భ్రమరం కావడం లేదా! అదే విధంగా భగవద్భావక భక్తుడు, భక్తభావుక ఉపాస్య భగవానుడు ఇద్దరూ ఏకమౌతారు. వారు ఒక్కక్షణం కూడా ఒకరు ఇంకొకరి వియోగాన్ని సహించలేరు. భక్తుడిలో భగవద్భావం వచ్చిన తరువాత అతడిలో మళ్లీ జీవభావం భేదభావం రావడం అసంభవం. "హృదయంత్యేవ జానాతి ప్రీతియోగం పరస్పరం" - పరస్పర ప్రీతి అనే యోగాన్ని హృదయం మాత్రమే ఎరుగును. దానిని వర్ణించడానికి ప్రయత్నిస్తే శబ్దగతే కుంఠితమవుతుంది.

అయితే మనకు ఇప్పుడు వచ్చే అనుమానం ఏమిటంటే - ఇప్పటివరకు చెప్పింది భక్తా లేక జ్ఞానమా? ఒకవైపు కృష్ణభక్తి చెబుతూ, అభేద దర్శన మంటారేమిటి అంటారు కొందరు.

"భక్త్యర్థం కల్పితం ద్వైతం అద్వైతాదపి సుందరమ్"

నిజానికి భక్తునిలో భగవానునిలో ఉన్నది అద్వైతమైనప్పటికీ, భక్తికొరకు అత్యంత సుందరంగా ద్వైతభావం కల్పించబడింది.

శ్లో॥ అభేద దర్శనం, జ్ఞానం, ధ్యానం నిర్విషయం మనః ।
స్నానం మనోమలత్యాగః శౌచమింద్రియ సంయమః ॥

అభేద దర్శనాన్నే జ్ఞానం అంటారు. మనస్సును నిర్విషయంగా (నిర్వికల్పంగా) మార్చడమే ధ్యానం. మనస్సునుండి రాగద్వేషాది మలినాలు త్యాగం చేయడమే స్నానం, ఇంద్రియసంయమమే శౌచం.

కనుక ఇక మనం ధ్యానక్రియలలో పురోగమిద్దామా!

WWW.MOHANPUBLICATIONS.COM

# 43. ఎవరికి లభిస్తాడు పరమాత్మ?

పరబ్రహ్మ పరమాత్మ ఎక్కువగా ప్రవచించడం వల్ల లభించడు, బాగా ఉపన్యాసాలు వినడంవల్ల లభించడు. ఎక్కువ తెలివితో ఆయనను ఎవడూ సాధించలేడు. ఎవరినైతే ఈ పరమాత్మ స్వీకరిస్తాడో వారికే ఆయన లభించేది, వారికే ఆయన తన యథార్థరూపం ప్రకటిస్తాడు.

ఉపన్యాసాలు చెప్పడానికి పాండిత్యం ఉంటే చాలు ; దానికి సాధన, అనుభూతి అవసరం లేదు. కనుక ఉపన్యాసాలు చెప్పే మాకందరికీ పరమాత్మ లభించాడని భ్రమించకండి.

నేను ఇరవైఏడేండ్లనుండి శ్రవణం చేస్తున్నాను, మీ ఉపన్యాసకర్తలకు లభించకపోయినా ఇరవైఏడేండ్ల శ్రవణం చేసిన మాకు లభిస్తాడా పరమాత్మ అని మీరు అడగవచ్చు. కానీ కేవలం ఉపన్యాసాలు వినడంవల్ల కూడా పరమాత్మ లభించడంటోంది ఉపనిషత్తు.

మహామేధావి, సైన్స్ పితామహుడిలాంటి ఐన్‌స్టీన్‌కు, తన తెలివితో ప్రపంచాన్ని గడగడలాడించిన హిట్లర్, తైమూర్‌లంగ్, ఛంగిజ్‌ఖాన్ లాంటివారికి కూడా పరమాత్మ లభించలేదు. కనుక బుద్ధితో ఆయనను సాధించలేమంటోంది ఉపనిషత్తు.

ఎవరినైతే ఆ పరమాత్మ స్వీకరిస్తాడో వారికే ఆయన లభించేది. కానీ ఆయన స్వీకరించేవారికి ఏ అర్హతలుండాలి? అనే ప్రశ్నకు జవాబుగా మళ్లీ ఉపనిషత్తు "నావిరతో దుశ్చరితాత్ ..." అంటోంది. అంటే దుశ్చరిత్ర విడవనివారికి శాంతిలేదు, శాంతి లేనివారికి బుద్ధిలో సమాహిత స్థితి లేదు ; మనోబుద్ధులు సమతౌల్య స్థితిలో విశ్రమించనిది వారికి ప్రజ్ఞానం (ఆత్మజ్ఞానం) కలగదు.

ఇవన్నీ సాధించుకున్నవాడికి ఆత్మజ్ఞానం తన హక్కు అనిపిస్తుంది. దానితో వాడికి అహంకారం పెరుగుతుంది. ఇక అప్పుడు పరమాత్మ కరుణకు తావేది? అలా కాదని మన అర్హతలేవీ చూడకుండా కేవలం తన కరుణతో పరమాత్మ అనుగ్రహించేట్టయితే అర్హతలు గలవాడి ఎడ అది అన్యాయం కాదా? అనేది మరో ప్రశ్న.

"అపిచేత్సు దురాచారః భజతే మాం అనన్యభాక్ ..." అన్నట్లుగా దురాచారులలోకెల్లా దురాచారి అయినప్పటికీ నన్నే అనన్యంగా (ఇంక దేనిమీదా ఆధారపడక) ఎవరైతే నన్ను భజిస్తారో వారే సాధువులు అని ఎరుగు అని గీతాచార్యుని ఉపదేశం. కాబట్టి ఎన్ని అర్హతలున్నా అహంకారాన్ని విడిచి కేవలం నాకు ఆ పరమాత్మ కావాలి అనే దృఢమైన సంకల్పంతో ఎవరైతే ఆయనను భజిస్తారో వారికే ఆయన ప్రాప్తి.

WWW.MOHANPUBLICATIONS.COM

భాగవత మహాపురాణంలో చెప్పినట్లుగా అడవికి మేతకొరకై వెళ్ళిన గోమాత కోసం లేగదూడ ఏ విధంగా పరితపిస్తుందో అలా, దూరదేశాలకు వెళ్ళిన పతి ఆ రోజు తిరిగివస్తున్నాడన్న వార్త తెలియగా తనను తాను అలంకరించుకొని ఏ విధంగానైతే విరహాకులతతో పతివ్రతా స్త్రీ భర్తకొరకు ఎదురుచూస్తుందో అలా, ఆహారాన్వేషణకు వెళ్ళిన తల్లిదండ్రులకోసం ఎదురుచూస్తూ ఇంకా కండ్లు తెరవని పక్షిపిల్లలు ఆకలితో అలమటిస్తూ ఎలా అరుస్తాయో అలా, పరమాత్మ కొరకు ఎవరైతే పరితపిస్తారో వారికే పరమాత్మ లభించేది ; అన్యులకు కాదు.

# 44. శివ-రుద్ర స్వరూపాలు

ఓ పరమశివా! మన్మథుడిని దహించిన తరువాత విలపిస్తున్న రతికి నీ భర్త ద్వాపరయుగంలో కృష్ణుడి పుత్రుడై పుడతాడని వరమిచ్చారు. ఓ కృపాసింధు! మీరు చేసిన ఈ కార్యం చాలా గొప్పది. శిక్షించిన తరువాత కృపజూపడం సత్పురుషుల స్వభావం అని మానస రామాయణంలో దేవతలు శివుణ్ణి స్తుతిస్తారు. మానవ సమాజంలో శాంతిభద్రతలు నెలకొల్పబడాలంటే నిందితులను శిక్షించడం చాలా అవసరం. కానీ దండనయొక్క ఉద్దేశం ఏమిటి? పైగా ఈ దండనాధికారం ఎవరికి ఉంది? మొదలైన ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. ప్రతి వ్యక్తి ఇతరులను శిక్షిద్దామనే చూస్తాడు ; ఏ కొద్దిమందో తాముచేసిన తప్పుకు సరిపోయే శిక్షను అడిగి అనుభవిస్తారు. తనపై దయ చూపాలని, ఇతరులు మాత్రం శిక్షింపబడాలని చాలామంది భావిస్తూ ఉంటారు. దండనీతి పేరుతో అనాది నుండీ మానవ సమాజంలో అనేక అన్యాయాలు కూడా జరిగాయి. శిక్షాస్మృతి చాటున ప్రతి వ్యక్తి తన స్వార్థాన్ని దాచిపెడదామని చూస్తాడు.

కానీ ఈ శిక్షాస్మృతి యొక్క వాస్తవిక దర్శనం శివస్వరూపంలోనే కనిపిస్తుంది. శిక్షించడంలో ఆయన రుద్రుడై కూడా కరుణించడంలో, కృప జూపడంలో ఆయన శివుడు. రుద్రశబ్దం ఉగ్రతను, శివశబ్దం శాంతిని కరుణను చూపుతాయి. ఆయన ఫాలభాగాన గల మూడవనేత్రంతో సమస్తాన్ని భస్మం చేసే లయస్వరూపుడుగానూ, ఆయన తాండవనృత్యాలు, చేతిలో త్రిశూలం, మెడలోని కాలసర్పం, రెండవ చేతిలో నినదిస్తున్న డమరు ఆయనను మృత్యు స్వరూపుడిగా నిలిపి, భీతిని గొల్పుతాయి. కానీ ఆయన అర్ధనిమీలిత నేత్రాలు, కరుణాక్షరితమైన నీలకంఠం, తలపై చల్లని చంద్రుడు, గంగ మొదలైనవి అమృతమయమైన శివతత్వాన్ని తెల్పుతాయి. ఈ రెండు స్వరూపాలు పరస్పరం విరుద్ధంగా కనిపించినప్పటికీ నిజానికి ఈ సృష్టి అంతా విరుద్ధభాసమయ్యే ఉంది. సుఖం- దుఃఖం, అమృతము-మృత్యువు, చలి-వేడి, లాభము-నష్టము,

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


ధర్మము-అధర్మము, అన్నీ పరస్పరం కలిసే ఉంటాయి. ఒక నాణెం యొక్క రెండు ముఖాలను విడదీయలేము కదా! అందుకే ఉపనిషత్తు కూడా సత్యాన్ని వివరిస్తూ "తత్ ఏజతి-తత్ న ఏజతి" (అది కదులుతుంది - కదలదు), తత్‌దూరే-తత్ అంతికే (ఆ సత్యం దూరంగా ఉంది - దగ్గరగా ఉంది) మొదలైన అనేక పరస్పర విరుద్ధ పదాలను ఉపయోగిస్తుంది. అదేవిధంగా శిక్షాస్మృతి స్వరూపం కూడా ద్వంద్వయుతమై ఉంటుంది. శిక్షించేవాడి మనస్సు ఎప్పటివరకైతే కరుణతో నిండి ఉండదో అప్పుడు ఇక దండనీతి నిరుపయోగమే అవుతుంది. దోషులను కఠినంగా శిక్షించడం వల్ల భయపడి అయినా దుష్టులు నేరాలు చేయడం ఆపుతారని కొందరి వాదన. కానీ ఇది సరియైన పద్ధతి కాదు. శిక్షించేవాడి మనస్సులో కరుణ ఉంటే ముద్దాయి చేసిన నేరాన్ని కాక దానివెనక ఉన్న కారణాన్ని గురించి ఆలోచించడం జరుగుతుంది. కానీ దండనయొక్క మూలంలో ద్వేషం ఉంటే అది శిక్ష కాక ప్రతిహింసగా మారుతుంది. అప్పుడే తల నరికినవాడి తల నరుకు, చేయి నరికినవాడి చేయి నరుకు అనడం మొదలెడతారు న్యాయాధీశులు. ప్రతిహింసగా మారిన ఈ చట్టం శిక్షననుభవించినవాడిని, అతడి మిత్రులను బంధువులను క్రోధంతో నింపుతుంది. అప్పుడు వారు చట్టాన్ని శత్రువర్గంగా భావిస్తారేగాని శాంతిభద్రతలు స్థాపించే సాంఘిక సంస్థగా తెలుసుకోలేరు. ఆ విధంగా సంఘంలో మరింత అరాచకత పెరుగుతుందే కాని తరగదు.

పరమశివుణ్ణి స్తుతిస్తూ బ్రహ్మాది దేవతలు ఆయన కరుణా స్వభావాన్ని సత్పురుషుల వర్తనంతో పోల్చుతున్నారు. శివపురాణాన్ని మనం బాగా పరీక్షిస్తే శివుడిచేత శిక్షించబడ్డ ప్రతి వ్యక్తి స్వపర భేదం లేకుండా సమాన ఫలితాన్ని పొందారనే విషయం స్పష్టమౌతుంది. దక్షుడు మనసులో శివుడిపట్ల ద్వేషభావాన్ని పెట్టుకొని అపరాధం చేయగా రుద్రగణాలచేత సంహరించబడి మళ్ళీ శివానుగ్రహంతో మేక తలతో బ్రతికాడు. సతీదేవి శివుడి మాటలో విశ్వాసం ఉంచక, శ్రీరాముడు పరబ్రహ్మ అవునో కాదో పరీక్షించడానికి సీతాదేవి వేషం ధరించి వెళుతుంది. మళ్ళీ తిరిగివచ్చి శివుడి వద్ద అబద్ధమాడుతుంది. తాను మాతృభావంతో పూజించే సీతాదేవి వేషం ధరించింది కనుక ఏ కళంకం లేనిదైనప్పటికీ ఆవిడను భార్యగా పరిత్యజిస్తాడు. ఆ తరువాత దక్షయజ్ఞంలో అవమానం భరించలేక దేవతల నందరినీ దూషిస్తూ, జన్మజన్మలకు తాను శివుని పత్నిగానే జన్మించాలని కోరుకుంటూ యోగాగ్నిలో శరీరం విడుస్తుంది సతీదేవి. శివుడిచేత దండించబడిన ఈ ఇరువురిపై (దక్షుడు, సతి) మనస్సులో క్రోధం లేకపోవడం చూస్తే, కరుణ నాధారం చేసుకొని స్వపర భేదం లేక శిక్షించే శివ దండనీతే శ్రేష్ఠమైందిగా తోస్తుంది మనకు.

WWW.MOHANPUBLICATIONS.COM

తారకాసురుడి ఆగడాలచేత ముల్లోకాలు తల్లడిల్లిపోతున్నాయి. వాడేమో శివవీర్యోద్భవుడిచేతగాని మరణించని వరం పొంది ఉన్నాడు. శివుడేమో సమాధిలో ఉన్నాడు. ఆయనను మేలుకొలిపి వివాహంలో ప్రవృత్తుడిని చేస్తేగాని దేవతల కష్టాల తీరవు. యోగాగ్నిలో తనువు విడిచిన సతి, హిమవంతుడి కుమార్తె పార్వతిగా అవతరించి శివుడికొరకు అఖండ తపం ఆచరించింది. తాను పార్వతిని వివాహ మాడతానని హరికి హరుడు మాట కూడా ఇచ్చాడు. కానీ దేవతలకు ఇంకా అనుమానమే. కామనా పూర్తికొరకే వివాహమని దేవతల ఉద్దేశం. మరి కామమే లేని శివుడు ఎలా వివాహమాడగలడు? అందుకే శివ తపోభంగానికి మన్మథుని ప్రేరేపించడం జరిగింది. తపోభంగం చేయడం రాక్షసకృత్యం. అందుకే శివుడు రుద్రుడై మూడవకంటితో కాముణ్ణి శిక్షించాడు. రతీదేవి విలపిస్తూ వేడుకోగా, చేసిన కార్యం చెడ్డదైనా దానివల్ల మన్మథుడు లోకకల్యాణం కోరుకున్నాడు అని గ్రహించగానే కరుణామూర్తియై శివుడు, మన్మథుడు మళ్ళీ జన్మించగల వరమిచ్చాడు.

ఇదే శివ-రుద్ర తత్వాలలోని భిన్నత్వంలోని ఏకత్వం.

## 45. అజాగరూకత

ఇంగ్లీషులో బద్ధకస్తుణ్ణి స్లోత్ (Sloth) అంటారు. స్లోత్ అనే ఈ స్థనపాయీ (Mammals) జంతువులు మధ్య అమెరికాలోనూ, దక్షిణ అమెరికాలోనూ, నికరగువా (Nicaragua) నుండి బ్రెజిల్ (Brazil) వరకు కనిపిస్తాయి. ముందు కాళ్ళకు రెండువేళ్లు, వెనకకాళ్ళకు మూడువేళ్లు (Two-toed) ఉండేవి, నాలుగు కాళ్లకు మూడువేళ్ల చొప్పున (Three-toed) ఉండేవిగా ఇవి విభజింపబడ్డాయి. ఇవి తమ నాలుగు కాళ్లతో చెట్టుకొమ్మలను పట్టుకొని తలక్రిందులుగా వ్రేలాడుతూ ఎంతో మెల్లిగా పాకుతూ లేదా ఎప్పుడూ నిద్రపోతూ కనిపిస్తాయి. ఇవి రోజుకు పద్దెనిమిది గంటలు నిద్రపోతాయి. చల్లని రక్తంగల ఈ జంతువుల బద్ధకం ఇంతంత అని చెప్పలేము. ఇవి అప్పుడప్పుడూ బద్ధకంగా నేలమీద పాకుతూ కన్పిస్తాయి. వీటి తలలో మెదడు చాలా చిన్నదిగా ఉంటుంది. కనుక వీటికి ఆలోచనా శక్తి, బుద్ధి చాలా తక్కువ. వీటి ఆకుపచ్చరంగు కారణంగా ఆకుల గుబుర్లలో కలిసిపోయి కనపడక తమ శత్రువులనుండి రక్షింపబడతాయేగాని, స్వరక్షణ చేసుకోగల శక్తి కూడా వీటికి లేదు. ఈ జంతువులలాగే బద్ధక ప్రవృత్తి గల ప్రజలను కూడా స్లోత్స్ అనడం మొదలుబెట్టారు.

“మృత్యువు ఉంది, మృత్యువు లేదు” అనే రెండు వాదాలలో ఏది సత్యమో చెప్పమని ధృతరాష్ట్రుడడిగితే, సనత్సుజాతుడు ఈ రెండు వాదాలు నిజమే;

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


అజాగరూకుడికి మృత్యువు ఉంది, జాగరూకుడికి లేదు అని చెప్పాడు. అసలు మృత్యువు అంటే ఏమిటి? 'ఆ వ్యక్తి లేకుండా పోవడం' - అంతేకదా! వ్యక్తి లేకుండా పోవడం ఒక్క మృత్యువు తరువాతే జరుగుతున్నదా? బ్రతికి ఉన్నప్పుడు జరగడం లేదా? అంటే నిద్రావస్థలోనూ, స్వప్నావస్థలోనూ కూడా జరుగుతున్నది అని చెప్పవచ్చు. మిత్రుడో బంధువో వచ్చినప్పుడు ఆ వ్యక్తి నిద్రావస్థలోనో, స్వప్నావస్థలోనో గనక ఉంటే అతడితో కలవలేకపోతున్నాడు. అంటే ఆ సమయంలో ఆ వ్యక్తి అక్కడ లేడన్నమాట - జాగృతిని విడిచి ఆ వ్యక్తి గాఢ తమస్సు (చీకటి) లోకి ప్రవేశించాడు.

ఇంతవరకు బాగానే ఉంది; నిద్రావస్థలోనూ, స్వప్నావస్థలోనూ వ్యక్తి జాగృతిని విడిచిపెడతాడు గనుక అది మరణమేనని తెలిసింది. మరి జాగ్రత్ (మేలుకొని ఉండే) అవస్థగా పిలవబడే స్థితిలో ఉన్న వ్యక్తి జాగరూకతను కలిగి ఉంటాడా? లేదు, అది ఎలాగంటే ... ఒక వ్యాపారి తన అంగడి మూసిన తరువాత తలుపుకు తాళం వేసి అది సరిగ్గా పడిందో లేదోనని మూడునాలుగుసార్లు లాగి చూస్తాడు. కొంతదూరం వెళ్లిన తరువాత తానసలు తాళం వేశానా లేదా అనే అనుమానం కలగడంతో మళ్లీ తిరిగివచ్చి పరీక్షిస్తాడు. ఇంకో వ్యక్తి గూట్లో ఉన్న గడియారం తీసి టీవీమీద పెట్టి మళ్లీ దానికొరకు గూట్లో వెతుకుతాడు. ఈ రెండు సంఘటనల్లోనూ ఆయా పనులు చేసేటప్పుడు ఆ వ్యక్తి మనస్సు మరింకెక్కడో ఉంది. కనుక పని చేసినది ఆ వ్యక్తే అయినప్పటికీ జాగరూకతతో చేయలేదు. (ఆ సమయంలో ఆ వ్యక్తి అక్కడ లేడు). యాంత్రికంగా రోజూ ఆ పని చేసిన అలవాటుతో అది జరిగిపోయింది కనుక దానిని తిరిగి స్మరింపలేకపోయాడు. ఈ విధంగా జాగ్రదవస్థలో కూడా చాలా భాగం అజాగరూకులమై ఉంటున్నాము కనుక అప్పుడు కూడా మనం బ్రతికి ఉన్నట్లు కాదు - జీవచ్ఛవాలుగా బ్రతుకుతున్నాము అని తెలుస్తోంది. అందుకే సనత్సుజాతుడు ప్రమాదమే (అజాగరూకత) మృత్యువన్నాడు. ఈ విధంగా బ్రతికేవారినే స్లోత్స్ అన్నారు.

ఇందులోనుండి బయటపడే మార్గం సాక్షిత్వం. ప్రతిక్షణం జాగరూకతతో శరీర కదలికలను, హృదయభావాల ఒరవడిని, మనోంతరంగాల చలనాన్ని, మనచుట్టూ వున్న వ్యక్తులు, ప్రకృతి, వాతావరణాన్ని వీక్షిస్తూ ఉండటమే సాక్షిత్వం. మొదట్లో వ్యక్తికి ఇది అంత సులభమైన పని కాదు. ప్రతిక్షణం ఈ ఒరవడిలో కొట్టుకుపోతూ ఉంటాడు. మళ్లీ తీరానికి ఈది గట్టున నిలబడి సాక్షిత్వంలో నిలవడానికి ప్రయత్నించాలి. ఈ సాక్షిత్వం సిద్ధిస్తున్నకొద్దీ ఉదాసీనత మొదలవుతుంది. ఉత్+ఆసీనత=పైన కూర్చోవడం అని అర్థం. తన ఆలోచనలు, తనచుట్టూ వాతావరణం, ప్రజలు, పరిస్థితులు క్రమంగా దూరమౌతూ కనిపిస్తాయి.

ఎక్కడో అవి లోయలో నుండి వినిపిస్తున్నట్లు, తానేమో ఏదో పర్వతశిఖరం మీద కూర్చొని ఉన్న అనుభూతి కలగడం మొదలెడుతుంది.

ఇక అప్పుడు ఇలా అడుగవచ్చు.

O DEATH, WHERE IS THY STING?
O GRAVE, WHERE IS THY VICTORY?

ఓ మరణమా! ఇక ఇప్పుడు నన్నేలా కాటువేయగలవు? ఓ గోరీ! ఇక విజయం నాదైందని విర్రవీగగలవా?

"DEATH IS SWALLOWED UP IN VICTORY"

"జాగరూకతయొక్క విజయంలో మరణం మ్రింగివేయబడుతుంది".

అలా అని ఈ సాక్షిత్వం సిద్ధించిన యోగి మరణించడని కాదు. మళ్ళీ మళ్ళీ ప్రమాద (బద్ధకము-అజాగరూకత) రూప సంసారంలో పడడు అని అర్థం.

**SWEET IS SLEEP ; DEATH IS BETTER**
**BUT IT IS BEST NEVER TO HAVE BEEN BORN.**

నిద్ర తియ్యటిది, మరణం అంతకన్నా బాగా విశ్రాంతిని ఇవ్వగలదు. (కానీ ఈ రెండు రకాల విశ్రాంతుల తరువాత కూడా మళ్ళీ ప్రవృత్తి తప్పదు) కానీ మళ్ళీ మళ్ళీ జన్మించవలసిన పని లేని అమృతత్వంలోకి ప్రవేశించడమే సర్వోత్తమము.

**COWARDS DIE MANY TIMES BEFORE THEIR DEATHS;**
**THE VALIANT NEVER TASTE THE DEATH BUT ONCE.**

పిరికిపందలు తమ మరణం కన్నా ముందే అనేకసార్లు మరణిస్తారు. (అంటే పైన చెప్పినట్లు అజాగరూకులై జీవచ్ఛవాలుగా బ్రతుకుతారు). ధీరులు కేవలం ఒకేసారి మరణాన్ని కౌగలించుకుంటారు.

"ధీరస్తత్ర న ముహ్యతే" - ధీరపురుషులు అజాగరూక మాయాజాలంలో పడరు.

## 46. ఏప్రెల్ ఫూల్

ఏదైనా విషయం చెప్పినప్పుడు లేదా ఒక నియమం, పద్ధతి నిర్ణయించినప్పుడు పూర్వాపరాలు ఆలోచించకుండా, తర్కబద్ధమైన విశ్లేషణ లేకుండా ఒప్పుకోవడంగానీ, ఒప్పుకోకపోవడంగానీ రెండూ మూర్ఖత్వంగానే చెప్పుకోబడతాయి. ఒక మతాన్ని, మతప్రవక్తను, మతగ్రంథాన్ని గుడ్డిగా విశ్వసించడం ఎంత తెలివితక్కువతనమో, అందులో సత్యాన్ని పరీక్షించకుండా కాదనడం కూడా అంతే అతితెలివి.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


వివేకవంతులకు ఏ నియమాలు అవసరం లేదు. అంతమాత్రాన వారు ఎవరినీ గౌరవించరనిగానీ, ఏ సిద్ధాంతానికి తలవంచరని అర్థం కాదు. వివేకవంతుడు ప్రతిక్షణం జాగరూకుడై మంచి చెడులను వీక్షించి, తన సాధనావసరాలను గమనించి ప్రయాణిస్తాడు. ఎవరో బయటినుంచి తెచ్చే ఒత్తిడి గాక స్వతఃప్రజ్ఞనుండి నియమం, పుష్పం లాగా అతడిలో వికసిస్తుంది.

సమర్పణ, వినయం మొదలైనవి సామాన్యంగా ఈ ప్రపంచంలో నటనగా మారిపోయాయి. వినయవంతుడిగా కనిపిస్తే ప్రపంచంలో గౌరవింపబడతారు గనుక ఆ గౌరవం కొరకు వీరు నటిస్తున్నారు. ఇతడి వినయం అన్యుల అహంకారానికి పుష్టినిస్తుంది. అలాగే ఇతరుల వినయం ఇతడి అహంకారానికి పుష్టినిస్తుంది. ఈ విధంగా పరస్పర అహంకారపుష్టి కొరకు నడుపుతున్న ఈ వినయ నాటకం, సాంప్రదాయాల నియమ నిబంధనల నాటకం - అహంకారాన్ని కంచుగోడలా మార్చడానికి తప్ప మరి ఇంకెందుకూ పనికిరావడంలేదు. ఈ పై జాతివారు ఒక రకమైన మూర్ఖులయితే, ఛాందస భావాలతో విచక్షణారహితులై పురాతన విషయాలనే పట్టుకు వేళ్లాడేవారు ఇంకొక రకం ...

క్యాలెండర్ మొదట్లో ఏప్రిల్ నెలతో మొదలయ్యేది. అది మార్పు చేయబడి జనవరి నెలతో దాన్ని ప్రారంభించినప్పుడు మొదట ఫ్రెంచి దేశీయులు దాన్ని స్వీకరించారు. తొమ్మిదవ చార్లెస్ (Charles-IX) 1564లో ఈ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టాడు. అప్పటివరకు నూతన సంవత్సర శుభాకాంక్షలు, బహుమతి ప్రదానాలు ఏప్రిల్ ఒకటవ తేదీన జరిగేవి.

చార్లెస్ అనుజ్ఞ ప్రకారం చాలామంది ప్రజలు కొత్త క్యాలెండర్‌ను అనుసరించడం మొదలుబెట్టారు. కొందరు మూర్ఖులు మాత్రం హటం బట్టుకొని అందుకు సిద్ధపడలేదు. అప్పటినుండి తక్కిన ప్రజలు వారిని ఏప్రిల్ ఒకటినాడు బహుమతులు ఇచ్చే నెపంమీద గమ్మత్తులు చేసి ఏడిపించడం మొదలుపెట్టారు. ఈ ఆచారం ఆ తరువాత అన్ని దేశాలకు వ్యాపించింది.

కనుక అసలు నియమంపైన గౌరవం లేకపోయినా అహంకారపుష్టి కొరకు ఆ నియమాలను పాటిస్తున్నట్లుగా వినయాన్ని నటించడం లేదా అహంకారాన్ని ప్రకటిస్తూ దాన్ని వ్యతిరేకించడం కూడా మూర్ఖుల లక్షణమే.

## 47. డబ్బు

పూర్వకాలంలో రోమన్‌లు అనేకమంది దేవుళ్లను, దేవతలను నమ్మేవాళ్లు. అందులో ఒక దేవత జునో (Juno). ఆవిడ హెచ్చరికల దేవత (Goddess of Warning). రాబోయే కష్టాల విషయంలో తమను హెచ్చరించేది గనుక రోమన్‌లు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆవిడపై కృతజ్ఞతతో తమ టంకశాలలను (Mints- డబ్బు ముద్రించే స్థలం) ఆవిడ గుడిలో ఉంచి, వారి సంపదలకు ఆవిడను రక్షిణి (Guardian) గా మార్చారు. అప్పటినుండి ఆవిడ ‘‘జునోమోనెటా’’ (Juno Moneta) గా పిలవబడింది. మోనెటా అనే పదం ‘‘మోనియా’’ అనే లాటిన్ పదం నుండి వచ్చింది. ‘‘హెచ్చరిక’’ అని దానికి అర్థం. ఆంగ్లంలోని మనీ (Money) కూడా ఇందులో నుండి వచ్చిందే.

అంటే డబ్బు (Money) అన్న పదానికి హెచ్చరిక అని అర్థమన్నమాట. మరి ఏ రకమైన హెచ్చరిక? ఎవరి హెచ్చరిక? అంటే .... డబ్బు శక్తి, అది ఒక వినిమయ మాధ్యమము (Media of exchange) ఇది మనకు కావలసిన వస్తువులు తెచ్చుకోవడానికి ఉపయోగపడే ఒక విధానమే కాని స్వతహాగా దానికి ఎటువంటి విలువా లేదు. భోజనం కొనడానికైనా, లేక విషం కొనడానికైనా ఈ డబ్బే ఉపయోగపడుతుంది. అధర్మమార్గంలో ఆర్జించే నల్లధనానికి నల్లరంగు గానీ, ధర్మమార్గంలో పొందే తెల్లధనానికి తెల్లరంగుగానీ ఉండదు. కేవలం ఆయా మార్గాల కారణంగా ఆ ధనం ఆ పేర్లతో పిలవబడుతుంది.

కనుక డబ్బు అనే శక్తిని సంపాదించాలన్నా, ఖర్చుపెట్టాలన్నా, దాన్ని ఉపయోగించే కళ సరిగ్గా మనకు తెలిసి ఉండాలి. ‘‘జాగ్రత్త! నేను కేవలం వస్తు వినిమయ మాధ్యమాన్ని మాత్రమే అనే సంగతి మరిచారా, నేను మృత్యువునై మిమ్మల్ని కబళించగలను. నన్ను ఉపయోగించుకోండి కానీ నాకు ఇంతకుమించిన ప్రాధాన్యతనివ్వకండి ; అలా ఇస్తే అదే మీ పాలిట శాపం కాగలదు ; నిద్రను శాంతిని ఆనందాన్ని విశ్రాంతిని ప్రేమను మానవత్వాన్ని పోగొట్టుకొని నాలాగా మీరు కూడా జడులు కాగలరు’’ అంటూ స్వయంగా డబ్బే హెచ్చరిస్తోంది.

వస్తు వినిమయ మాధ్యమమనేది (Media of exchange) డబ్బుయొక్క మొదటి ఉపయోగం. ఇది వర్తమాన ఉపయోగం. ఇప్పుడు ప్రస్తుతం మనకు కావలసిన వస్తువులను డబ్బు ఇచ్చి కొంటాము. అందరు ప్రజలు కేవలం వర్తమానంలోనే డబ్బును ఉపయోగించినవాడు, మోసంచేసి డబ్బును కూడబెట్టే ప్రయత్నం జరుగదు. అందువల్ల సుఖశాంతులు లోపించవు.

వస్తు ఉపయోగ విలువ (Yardstick of value) ధనంయొక్క రెండవ ఉపయోగం. ఒక వ్యక్తిదగ్గరనుండి సైకిల్‌నుగాని, గుఱ్ఱాన్నిగాని రెండుగంటలు ఉపయోగించడానికి అద్దెకు తీసుకొని అందుకు సరియైన విలువకట్టి ఇవ్వడమన్న మాట. ఉపయోగాన్నిబట్టి వస్తువుకు విలువగట్టడం అనేది కాలాధీనమైన విషయం. ఇది కూడా వర్తమాన ప్రక్రియే కనుక ఇది కూడా హానికారకం కాదు. (అంతా వర్తమాన కాలంలో నిలవ ప్రయత్నించినపుడు).

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


కానీ డబ్బుయొక్క ఇంకో రెండు ఉపయోగాలు, వర్తమానం మీద కాక భవిష్యత్తుమీద ఆధారపడి ఉన్నాయి. అవి రెండే మానవ మనుగడకు ప్రమాద కరమైనవి. అవే వాయిదా పద్ధతిలో కట్టే డబ్బు (Standard for Future Payments) , వస్తు సంగ్రహ విలువ (Store House of Value).

మనదగ్గర ప్రస్తుతం డబ్బు ఉన్నా లేకున్నా వస్తువును తెచ్చిపెట్టుకొని భవిష్యత్తులో దాని విలువ చెల్లిస్తామనడం ఒక బలహీనత. తమ అవసరాలను స్తోమతతోబాటు సమంగా నడపలేనివారు చేసే పని అది. అటువంటివారి దృష్టి ఎప్పుడూ భవిష్యత్తులో తమకు రాబోయే డబ్బుమీదే ఉంటుంది. డబ్బు రాకముందే దానితో చేయవలసిన ఖర్చును వారు నిర్ణయిస్తారు. అందుకే అప్పులపాలై ఇక్కట్లకు లోనవుతారు.

ఇక భవిష్యత్ ఉపయోగానికి ధాన్యాన్నిగాని లేక ఇతర వస్తువులనుగానీ దాచుకుంటే అవి పురుగుబట్టి, చెదలుబట్టి, తప్పుపట్టి శిథిలమయ్యే అవకాశం ఉంది. కనుక దాన్ని డబ్బురూపంలో దాచుకుందామని (Store House of Value) ప్రయత్నిస్తారు. వీరు లోభులు. ప్రకృతి అందరు ప్రాణులకు వర్తమానంలో కావలసినంత ఆహారాన్ని, ఇత్యావసర వస్తువులను ఇస్తుంది. కనుక ఎవరైనా అందులో భవిష్యత్తులో ఉపయోగించటం కొరకు దాచిపెడితే, వర్తమాన జీవుల అవసరాలను దోచుకున్నట్లు అవుతుంది. ఈ దోపిడి కూడదని కూడా డబ్బు హెచ్చరిస్తోంది.

## 48. స్మరణ

మత్తః స్మృతిః, జ్ఞానం అపోహనం - "నాచేత ఈ జీవులకు జ్ఞానము, స్మరణ, మరపు కలుగుతున్నాయి" అంటాడు పరమాత్మ. ఏదైనా చూచినదాన్ని, విన్నదాన్ని, పాల్గొనినదాన్ని గుర్తుకు తెచ్చుకోవడం స్మరణ. వీటినన్నింటినీ తెలుసుకుంటున్నదానిని ఇవేవీ అంటవనీ, ఇవన్నీ స్మరించడానికి కూడా ప్రమాణమైనది ఒకటి ఉన్నదనీ, అదే తానని తెలుసుకోవడం జ్ఞానం. ఈ జ్ఞానం అన్ని ఇంద్రియాలకు (మనసుకు కూడా) అతీతమైన విషయం. కానీ స్మరణ, విస్మరణ (మరపు) రెండూ మనసుకు సంబంధించిన విషయాలు.

తాను విన్నదాన్ని, నేర్చుకున్నదాన్ని మనసులో నిలుపుకొని అవసరమైనప్పుడు దాన్ని బయటకు తీసుకురాగల శక్తిని స్మరణ అన్నారు. ప్రతి సంఘటన మనిషి మనస్సుపైన ఒక సంస్కారాన్ని (ముద్రను - trace) విడిచిపెడుతుంది. ఆ అనుభవంతో సరితూగగల ఇంకొక అనుభవం ఎదురవుతే

WWW.MOHANPUBLICATIONS.COM

ఆ క్షణంలో ఈ సంస్కారం బయటకు వస్తుంది లేదా క్రమంగా దాని ప్రభావం మాసిపోతుంది.

ఈ స్మరణలో మొదటిది పునః పిలుపు (Recall) కొంతకాలం క్రితం మీరు పాల్గొన్న పార్టీలో ఏయే వ్యక్తులున్నారో చెప్పమంటే, మీరు మీ మనస్సులోని పొరలలోకి మళ్లీ పిలుపునిస్తారు. వారి పేర్లుగానీ, లేక వారి పోలికలు, ముఖకవళికలు గానీ చెప్ప ప్రయత్నిస్తారు.

గుర్తింపు (Recognition) ఈ పునఃపిలుపు (Recall)) నుండి వేరైనది. ఆ పార్టీలో ఇంకెవరో ఉన్నారు అని మాత్రమే పునఃపిలుపు సమయంలో చెప్పగలిగితే, బజారులో ఆ వ్యక్తి కనిపించినప్పుడు ఆయనను గుర్తించి, ఈ వ్యక్తే ఆ వ్యక్తి అని చెప్పగలుగుతాము.

గుర్తింపుకన్నా పునఃపిలుపు చాలా క్లిష్టమైన విషయం. ప్రపంచంలో వర్తమానంలో కనిపిస్తున్న వస్తువును ఆధారంగా చేసుకొని స్మరణలోని వస్తువు ఇదే అని గుర్తించడం జరుగుతుంది. కానీ పునఃపిలుపుకు అటువంటి ఆధారమే లేదు.

స్మరణలో ఇంకొక విధానం దృశ్యరూపాలు (Images) ఎండాకాలంలో మీరు పర్వత సానువుల్లో కాలం గడిపిన స్మరణను దృశ్యరూపంలో దాచుకుంటారు. దాన్ని అవసరమైనప్పుడు మనోగత నేత్రంతో పునఃస్మరిస్తారు. దాన్నే ఊహాదృశ్యం (Visual Imagery) అంటారు. అలాగే మీకు నచ్చిన సంగీతం విన్న తరువాత దాన్ని స్మరించినప్పుడు మనస్సులో దాన్ని వినగలుగుతారు. దాన్ని ఊహాశబ్దం (Auditory Imagery) అంటారు.

అన్నిటికన్నా విచిత్రమైన స్మరణ సాంబంధిక (Association) స్మరణ. ఈ సాంబంధిక స్మరణ ఐదు ఇంద్రియాలకు సంబంధించిన దృశ్య, శబ్ద, స్పర్శ, రస, గంధాలలో ఏదో ఒకదానికి లేదా అన్నింటికీ సంబంధించినదై ఉండవచ్చు. మాధవీలత అనే పేరువినగానే మాధవరావు గుర్తుకురావడం, ఏ తీర్థయాత్రలకో వెళ్లి అక్కడ సత్రాలలో గది దొరకక కటికనేలమీద పడుకుంటే ఇంటిదగ్గర పరుపు గుర్తుకు రావడం, అలాగే రుచిగానీ వాసనగానీ పూర్వవస్తు స్మరణను కలిగించడం జరుగుతుంది.

ఈ ప్రపంచంలో బ్రతాకలంటే స్మరణ ఎంత అవసరమో, విస్మరణ కూడా అంతే అవసరం. చావులను, దుఃఖాలను, కష్టాలను, శత్రువులను విస్మరించబట్టే కదా బ్రతకగలిగేది. విస్మరణ ద్వారా నిద్రను విశ్రాంతిని ఇచ్చే మనసు, స్మరణ ద్వారా ప్రవృత్తిని, జాగృతిని ఇస్తోంది.

WWW.MOHANPUBLICATIONS.COM

కానీ ఇవన్నీ సంయోగిక స్మరణలు - ఫలానావారి కడుపున పుట్టాము గనుక ఈ జాతి, ఈ కాలానికి చెందినవారము ; ఫలానా అమ్మాయిని పెండ్లాడాము కనుక ఫలానావారికి బంధువులం మొదలైనవి. కానీ అన్నింటికన్నా ఉత్తమమైన స్మరణ స్వరూపస్మరణ. దానినే కబీర్, దాదూ మొదలైనవారు "సురతి" అన్నారు. అంటే చక్కని రతి. సంయోగవశాన కాక స్వరూప స్వభావకారణంగా మనం ఎందులో నుండి వచ్చామో మనమేమిటో తెలుసుకోవడం జ్ఞానమైతే, దానిని నిరంతరం స్మరించడం అందులో రమించడం సురతి అవుతుంది.

# 49. విశ్వం

ఈ విశ్వాన్ని రెండు రకాలుగా చూడవచ్చు. ఒకటి 'విశ్వ' విద్యాలయంగాను, రెండు - నాటకరంగంగాను. మనకు విశ్వాన్ని ఒక విద్యాలయంలాగా చూడగల దృష్టి వచ్చినప్పుడు మనకెదురయ్యే ప్రతి సంఘటన నుండీ ఏదో ఒకటి నేర్చుకో గలుగుతాము. దానితో ఎంతటి జటిల పరిస్థితి కూడా మనను బాధపెట్టలేదు. అప్పుడు జీవితంలోని ప్రతి మలుపు మనను ఎదిగేలా చేస్తుంది. దానితో చిన్నది పెద్దది అనే తారతమ్యం లేకుండా ప్రతి పనిని జాగరూకతతో చేయడం మొదలెడతాము. జడపదార్థాల నుండి చైతన్యపదార్థాలవరకు ప్రతి వ్యక్తిని, వస్తువును కూడా విప్పారిన కండ్లతో వీక్షిస్తూ క్షణక్షణం పరీక్షిస్తూ ముందుకు సాగుతాము. ప్రతి ప్రాణి ప్రతి వస్తువు కూడా అప్పుడు మనకు ఏదో ఒక సందేశం ఇస్తూ కనిపిస్తుంది. "మేము కదలకుండా ఉంటేనే కదా మీరు మా సముదాయంలో సుఖంగా క్షేమంగా నివసింపగలిగింది, మేము మీకు ఉపయోగపడ గలిగింది. అలాగే మీ మనస్సులు కూడా స్థిరమైననాడు మాలాగే కొందరికి నీడనివ్వగలుగుతారు" అని బోధిస్తాయి ఇంటిగోడలలో దాక్కున్న ఇటుకలు, రాళ్ళు. "ప్రేమగా, మృదువుగా, సున్నితంగా స్పృశించడం ఎలాగో మా నుండి నేర్చుకోండి" అంటాయి పిల్లగాలులు.

నియమం తప్పకుండా కర్తవ్యాన్ని నిర్వర్తించడం ఎలాగో సూర్యుడు మనకు నేర్పుతాడు. తరతమ భేదం లేకుండా అందరికీ వెన్నెల పంచి ఇమ్మంటాడు చంద్రుడు. సిగ్గు ఎంత చక్కటి అలంకారమో అత్తిపత్తి చెట్టు చెప్పక చెబుతుంది. తపస్సు అంటే ఏమిటో నేర్పుతుంది వెదురుబొంగు. విరహం అంటే ఇది అంటుంది చాతకం. చెప్పడానికి చెయ్యడానికి మధ్య అగాధం ఎలా ఏర్పరచవచ్చో మనిషి నేర్పుతాడు. ఇలా ప్రతిక్షణం విశ్వంలోని ప్రతి అణువు నుండి నేర్చుకుంటూ, ఎదుగుతూ ముందుకు వెళ్ళవచ్చు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఇక విశ్వాన్ని నాటకంగా చూసే విధానం - నాటకంలో తన పాత్ర నిర్వహించే వాడు ఇతర పాత్రల గురించి ఆలోచించడు. వాళ్ళు సరిగ్గా ప్రవర్తించడం లేదనడు. ఆ నాటకంలో తాను తిట్లు పడవలసి ఉంటే పడతాడు, తాను చెప్పాల్సిన డైలాగులు చెబుతాడే గాని - ఎదుటివాడి డైలాగులు దిద్దుదామనిగానీ "అలాకాదు ఇలా చెప్పాలి" అనడం గాని చేయడు. అది డైరెక్టర్ బాధ్యతే గాని కేవలం ఒక పాత్రధారి అయిన తన బాధ్యత కాదు. తన పాత్ర పోషించవలసిన సమయం అయిపోగానే రంగభూమి నుండి నిష్క్రమిస్తాడే గాని, నా పాత్ర ఇంకాసేపు లేదే అని బాధపడడు. తన పాత్రకు ఏమంత ప్రాధాన్యత లేదని వాపోడు. తనవంతుకు రాజు పాత్ర వచ్చినా, భటుడి పాత్ర వచ్చినా దానికి న్యాయం చేద్దామని చూస్తాడే గాని భటుడి పాత్రను విడిచి రాజు అవుదామని చూడడు. ఇదంతా నాటకమని తనకు తెలుసు కనుక ఇక్కడి సుఖాలుగాని, దుఃఖాలుగాని ఆయనను బాధించవు. తన పాత్ర అయిపోగానే ఒకపక్క నిలబడి నాటకాన్ని చూసి ఆనందిస్తాడేగాని పాల్గొనడు. నాటకం బాగాలేదని వ్యాఖ్యానించడు. పాత్రల ఔచిత్యాన్ని చూసి, నటనను చూసి వారికి బహుమతి ప్రదానం చేసే బాధ్యత కూడా ఆయనకు లేదు.

కాబట్టి విశ్వాన్ని విద్యాలయంగానన్నా చూడండి లేక నాటకరంగంగానన్నా చూడండి - ఈ రెండు సాధనలలో ఏవైనా మిమ్మల్ని గమ్యం చేర్చగలవు.

## 50. లోకోద్ధరణ

లోకోద్ధరణ చేయాలనే కోరిక ఉండటం మంచిదే. కానీ ముందు తనను తాను ఉద్ధరించుకోలేనివాడు, లోకాన్ని ఏమి ఉద్ధరించగలడు? ఈ మాట అనగానే బురద పట్టిన రెండు కాళ్ళను కడుక్కునేప్పుడు ఒక కాలితో ఇంకొక కాలిని రుద్ది కడిగినట్లుగా, మనలో లోపాలు (బురద) ఉన్నా కూడా ఇంకొకరి లోపాలను (బురదను) వదిలించడానికి ప్రయత్నించవచ్చు కదా అన్నాడొక పెద్దమనిషి. కానీ ఈ ఉదాహరణలో ఒక లోపం ఉంది. బురదకాళ్లను పరస్పర రుద్దడంవల్ల మైల పోదు, పైనుండి పడుతున్న నీటిధారవల్ల ఈ మైల పోతుంది. పవిత్రమైన నీటిధారలో మైలను తొలగించగల శక్తి ఉంటుంది గాని బురదకాళ్ళకు కాదు.

లోకోపకార చింతనలో లోపం లేదు - నేను ఉద్ధరిస్తున్నాననే అహంకార బుద్ధిలో లోపం ఉంటుంది. వీపుగోకే వేలిలో శరీరసేవ చేయగల శక్తిలేదు ; దానికా సంకల్పాన్ని పంపిన మనసులో ఉంది. ఈ విశ్వం పరమాత్మ శరీరమైతే అందులో కేవలం నేనొక వేలిని మాత్రమే. మరి నేనీ పని చేయగలనని ఎలా అహంకరించగలను?

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


ఒకవేళ లోకోపకారం చేయమనే ఆజ్ఞ పరమాత్మ నుండి వచ్చినా అది లోకోపకారం కొరకు కాదు - నన్ను (అలా ఆజ్ఞ అందినవాడిని) ఉద్ధరించడం కొరకు పరమాత్మ ప్రయత్నిస్తున్నాడని గ్రహించాలి. మరి అలా (లోకసేవా రూపంలో) నన్ను నేను ఉద్ధరించుకోవడానికి శక్తి సరిపోతుందా అనేది ఆ సాధకుడు ముందు ఆలోచించుకోవాలి - ఇది ఒక విషయం.

పరమాత్మ నన్ను ఉద్ధరించడం కొరకు సంకల్పిస్తున్నాడంటే అందులో ఆయనకు ఒరిగేదేమిటి? ఏమీ లేదు, కేవలం అది ఆయన కరుణ. మరి నేను లోకసేవ చేయదలచుకుంటే నాకుకూడా ఈ లోకంపై అంత కరుణ ఉండాలి. అది ఉన్నదా! అని ఆలోచించుకోవడం మరొక అంశం.

ఆ కరుణలో ధనాపేక్షగానీ, కీర్తికాంక్షగానీ ఉండకూడదు. మరో ముఖ్యమైన విషయం - సంఘసేవకులలో చాలామందికి సంఘసేవ ఒక అభ్యాసంగా మారుతుంది. సిగరెట్ త్రాగడం ఒక దురలవాటయితే, సంఘసేవ చేయడం మరొక సుఅలవాటు (మంచి అలవాటు). బాగా సిగరెట్ త్రాగే అలవాటు ఉన్నవాడు ఒక అడవిలో చిక్కుకుపోయి ఒక రోజంతా సిగరెట్లు దొరకకపోతే ఎంత విలవిలలాడతాడో, సంఘసేవ అలవాటైనవాడు శుభ్రత నేర్చుకున్న ఊళ్లో ఊడవడానికి ఒక్క మురికివాడ కూడా దొరకకపోతే కూడా అంతే బాధపడతాడు- అంతేకాదు, తన ఈ అలవాటు తృప్తిపడడంకొరకు మళ్లీ ఆ సందుగొందులు మురికివాడలుగా మారాలని కోరుకుంటాడు. లోకోద్ధరణ పేరుతో ఈ దౌర్భాగ్యస్థితి కూడా కలగకూడదు.

అసలు పరమాత్మ మనతో లోకోద్ధరణ కార్యక్రమం చేయించదలుచు కున్నాడా లేదా అనేది ముందు తెలియాలి. సాధువులంతా పీఠాధిపతులు, గురువులు అయి తిరగాలనేది ఆయన సంకల్పం కాదు. హిమాలయాలలో వేల సంవత్సరాలుగా తపస్సుచేస్తున్న సాధువులు స్వార్థపరులు కారు. లోకానికి ఉపయోగపడనివాళ్ళు కూడా కాదు. అలా అణువణువునా తపస్సుతో నిండిన మహాత్ముడు చెప్పే ఒక్క మాటతో, కోట్లసంఖ్యలో ఉండే ఉపన్యాసకారుల మాటలు సరితూగలేవు. ఎంతో కరుణ ఉండి, సృష్టిని తీర్చిదిద్దగలిగి ఉండి కూడా ఎందుచేత వారా కొండలు గుహలు విడిచి దిగిరారు? అందుకొకటే కారణం ... తాము దిగిరావడం పరమాత్మ అభీష్టం కాదని వారికి తెలుసు. ఇది మూడవ అంశం.

వ్యక్తి సాధనలో గౌరీశంకర శిఖరాలను అందుకొని తరించినవాడై ఉండి, ఆ తరువాత ఈ మూడు పరీక్షలు చేసుకొని కార్యరంగంలోకి దిగాలి. అలా దిగినవారే ఈ లోకాన్ని ఉద్ధరించగలరు ; లేదా వారు పతనమవడమేగాక వారివల్ల లోకం కూడా భ్రష్టమౌతుంది.

# 51. గురుత్వం

పరిపూర్ణుడైన వ్యక్తి భగవత్ సంకల్పంతో లోకోద్ధరణకు సంసిద్ధుడౌతాడనే విషయం ఇంతకుముందు తెలుసుకున్నాం. అందుకు సంసిద్ధమైన వ్యక్తి తనకుతాను కొన్ని పరీక్షలకు లోనుచేసుకోవాలి. అందులో మొదటిది "లోకోద్ధరణ కార్యక్రమంలో పడితే తాను స్వచ్ఛంగా తన స్థాయిలో పవిత్రంగా నిలిచిపోగలడా లేదా అనే విషయం బాగా ఆలోచించి, దిగిన తరువాత కార్యరంగంలో ప్రతిక్షణం పరీక్షించుకుంటూ ఉండాలి''.

తనకు ధనాకర్షణ ఉన్నదా అనేది రెండవ పరీక్ష. అరిషడ్వర్గాల ఆకర్షణ ఉన్నదా అనేది మూడవ పరీక్ష. నిజానికి తనకు వచ్చిన లోకోద్ధరణ సంకల్పం ప్రకృతి సంకల్పమే అయేట్లయితే తన కార్యరంగానికి ఎటువంటి అడ్డంకులు ఉండవు. ఈ విషయం కూడా నిరంతరం పరీక్షించుకోవాలి - ఇది నాలుగవ పరీక్ష. వ్యక్తి సంకల్పాలను ప్రకృతి తన సంకల్పాలుగా నెరవేర్చుతుంది కనుక తన సంకల్పాలు శాపాలుగా మారి ఇతరులకు హాని చేయకుండా ఉంటే సంకల్ప నిగ్రహశక్తి కూడా తనకు ఉండాలి - ఇది ఐదవ పరీక్ష. భుక్తికి గానీ లేక మరే ఇతర ప్రలోభానికిగానీ లోనయ్యి తన ఆచారాన్ని విడవకుండా ఉండగలగడం ఆరవ పరీక్ష.

వీటిలో తాను నెగ్గిననాడు ఇక తాను వేరుగా ఉండి ప్రకృతి సంకల్పాలను నెరవేర్చడం అంటూ ఉండదు. తానూ ప్రకృతి ఒకటే అవుతారు.

ఈ గురుత్వంలో వచ్చే మరో చిక్కేమిటంటే స్వార్థపరులు, అహంకారులు చుట్టూ చేరి నిజమైన సాధకులకు సద్గురువుకు మధ్యన అడ్డుగోడలై నిలుస్తారు. అటువంటివారిని గుర్తించి తనలో లేని లోపాలను, అవగుణాలను ప్రకటించడం ద్వారా (వారికి చూపడం ద్వారా) లేదా ఏదో ఒక నాటకం ఆడైనా సరే వారిని దూరం చేయాలి. అనవసరమైన కొన్ని కొమ్మలను తుంచివేసినప్పుడే చెట్టు సూటిగా బలంగా ఎదుగుతుంది.

తన సాధనలయొక్క పర్యవసానంగా తనలో పొంగిపొరలుతున్న ప్రేమకు కాస్త ఆనకట్ట వేయడం కూడా అవసరమే. లేదా బంగారుగుడ్లు పెట్టే బాతును కొయ్యడానికి వెనుకాడదీ లోకం. అందుకే లేని కోపాన్ని కవచంలా వాడుకొని అనర్థాలను భయపెట్టాలి. కానీ పరిపూర్ణుడి కోపం కూడా ప్రజల రోగాలను, పాపాలను, బాధలను దహించేదిగా ఉంటుంది. తెలివిగల ప్రజలు ఇది గ్రహించారంటే ఆ మహాత్ముడికి కావాలని కోపం తెప్పించడానికి కూడా వెనుకాడరు.

WWW.MOHANPUBLICATIONS.COM

గురుత్వంలో ప్రేమికులనుండి కూడా సమస్యలు వస్తాయి. గురువుమీద భక్తులు ప్రేమ పేరుతో మమత్వం పెట్టుకుంటారు. ఆయన సంచారానికి వెళతా ననగానే ఆ విరహం తట్టుకోలేక ఉపవాసాలు చేసేవారు కూడా మొదలవుతారు. అలా అని వారినందరినీ తనవెంట తీసుకుపోవడం కూడా సాధ్యం కాదు. కనుక ప్రేమను ప్రేమగానే నిలిపి అది మమత్వంగా మారకుండా చూసుకోవాలి. అది తనకు బంధంగా మారకుండా జాగ్రత్తపడాలి. దీనివల్ల మరో ఉపయోగం కూడా ఉంది - తమ గురువులో ప్రేమ స్థానంలో కాఠిన్యాన్ని చూసిన దుర్బల మనస్కులు కూడా ప్రేమను వెతుక్కుంటూ మరోచోటికి వెళ్లిపోతారు.

తన ఇచ్ఛ అనే యమునానదిని, ప్రకృతి సంకల్పం అనే గంగానదిలో సమాహితం చేస్తే అంతర్వాహినిగా సరస్వతి పుడుతుంది. ఇక సముద్రం వైపుకు వెళుతున్న ఆ నదిని అంతా గంగ అంటారేగానీ తక్కినపేర్లు పెట్టి పిలవరు. అదే పరిపూర్ణ గురుత్వం - అంతేకాని ఆ రెండు నదులలో నుండి రెండు చెంబుల నీళ్ళు తీసుకువచ్చి కలిపితే దానికా పవిత్రత రాదు.

వీటన్నిటితోబాటు భూతకాలంలోకి చూసి శిష్యుల పూర్వజన్మల పాపపుణ్యాలు, సాధనలనుబట్టి వర్తమానంలోనూ, భవిష్యత్తును చూసి సాధనలోనూ వారిని వర్తింపజేస్తూ, అవసరమైనచోట వారు మోయలేని పాప, తాపభారాన్ని వారికొరకు తానే కొంత మోస్తూ వారిని కడతేర్చగల స్థితప్రజ్ఞుడు, ధీశాలి అయినవాడే గురుత్వానికి అర్హుడుగాని, కేవలం సన్యాసగ్రహణమాత్రాన అతడు గురువు కాలేడు.

## 52. అమానిత్వం

మానం అంటే కొలత. కొలవడం విడిచిపెడితే సాధనలో ఒక మెట్టు ఎక్కినట్లవుతుంది కనుక గీతాచార్యుడు "అమానిత్వాన్ని" సాధక లక్షణాలలో మొదటిదిగా పేర్కొన్నాడు. తన చుట్టూ ఉండే మనుషులను, వస్తువులను, పరిస్థితులను, మనుషుల భావాలను, ఆలోచనలను, వారి మంచి చెడులను అలాగే తనలోని మంచి చెడులను, భావాలను కొలవకుండా ఉండటమే సాధనలో మొదటి మైలురాయి.

ఏదైనా వస్తువును కొలవాలంటే మనదగ్గర దానికి తగిన కొలత ఉండాలి. అలాగే ఒక వ్యక్తియొక్క వ్యక్తిత్వాన్ని నిర్ణయించాలన్నా మనదగ్గర ఒక కొలబద్ద ఉండాలి. కానీ మనదగ్గర ఏ కొలబద్దలున్నాయని ఒక వ్యక్తి మంచిచెడులను నిర్ణయిస్తాము? మనం అలా కొలవడానికి ప్రయత్నించినప్పుడల్లా ఆ వ్యక్తిలోని కేవలం ఒక భాగాన్నే ఎన్నుకుంటాము. ఎంత చెడ్డ వ్యక్తిలోనూ కొంతయినా

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


మంచి ఉంటుంది. అదే వ్యక్తిని మనం చెడ్డవాడుగా నిర్ణయించినప్పుడు కేవలం అతడి చెడువైపే మన దృష్టి ఉంటుంది. అతడిలోని మంచి చెడులలో చెడును మాత్రమే మనం ఎన్నుకుంటాము. ఇలా ఒక భాగాన్ని మాత్రమే మనం ఎన్నుకుంటాము గనుక మన దృష్టి సీమితమవుతుంది. సంపూర్ణ సత్యం సాక్షాత్కరించదు. ఇలా కొలవడమే పూర్ణత్వసిద్ధికి దారితీసే మన సాధనలో అడ్డయి నిలుస్తుంది.

వాతావరణంలోని ఏదో ఒక కాలాన్ని మనం కోరుకున్నప్పుడు కేవలం దానిలోని మంచిని, ఇతర వాతావరణంలోని చెడును కొలిచినప్పుడు మనలోని సహించే శక్తి (తితీక్ష) నశిస్తుంది. ఈ కొలత కూడా సాధనకు అడ్డే.

మనదగ్గర ఉన్న వస్తువులను కొలిచేప్పుడు ఇతరుల వద్ద ఉన్న వస్తువులను ప్రమాణంగా (కొలతగా) తీసుకుంటాం. ఆ వస్తువులలో ఉన్న గుణాలు మన వస్తువులలో లేవని తెలుస్తుంది. అప్పుడు దుఃఖం తప్పదు. ఒకవేళ మన వస్తువులే వాటికన్నా ఉత్తమమని తెలిస్తే దానివల్ల అహంకారం పెరుగుతుంది. ఈ రెండు రకాలుగానూ మనం సాధనలో పతనమవుతాం.

ఇక మనలోని మంచిని కొలిస్తే అహంకారం, చెడును కొలిస్తే న్యూనతా భావం కలుగుతాయి. కనుక మనం మన ఆలోచనలను భావాలను ఉద్రేకాలను కూడా కొలవగూడదు.

అన్నిటికన్నా ముఖ్యమైనది - ఇలా కొలవడంలో మనకు సమయము, శక్తి ఖర్చవుతుంది. అవసరమైన పనులు, సాధన చేయడానికి వెచ్చించవలసిన ఈ సమయము శక్తి ఇలా వ్యర్థమవడంవల్ల అశాంతి, భయం, చింత వ్యాపిస్తాయి. ఈ వికారాల వల్ల జీవితం వెగటు పుడుతుంది. జీవితం ఆదరించబడ్డప్పుడే సాధనా తద్గమ్యం సిద్ధిస్తాయి.

కనుక మానాన్ని (కొలవడాన్ని) విడిచిపెవదాం! సాధనలోకి పురోగమిద్దాం.

## 53. సుఖాశ

మన అసఫలతలన్నిటికీ కారణం సుఖాశ. సుఖభోగాలకన్నా మనకు సుఖభోగాలపై గల ఆశ ఎక్కువ హానికరమైంది. ఎందుకంటే కొంతకాలం అనుభవించాక సహజంగానే సుఖభోగాలపై మనకు కొంతయినా అరుచి ఏర్పడే అవకాశం ఉంటుంది. కానీ సుఖాశ క్రమంగా పెరుగుతూనే పోతుంది తప్ప తగ్గదు. మమత నుండి సుఖాశ పుట్టుకువస్తుంది. నాది అనుకునే వస్తువు నుండిగానీ లేక వ్యక్తినుండిగానీ మనం సుఖాన్ని అపేక్షిస్తాం. అంతేకాదు, సుఖాశే మనను అధికార లాలసతతో కూడా బంధిస్తుంది. అక్కడినుండే పరతంత్రత

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


ప్రారంభమవుతుంది. అంతేకాదు, మనలో అధికార లాలసత నిలిచిఉన్నంత వరకు అస్థిత్వమే సిద్ధించదు. ఎవరిద్వారానైతే మనకు అధికారం సిద్ధిస్తుందో వారి అస్థిత్వం సిద్ధిస్తుంది గానీ, అధికారాన్ని కోరేవారి అస్థిత్వం సిద్ధించదు. నాయకులను ఎన్నుకునే ప్రజల అస్థిత్వం నిత్యసిద్ధం కానీ నాయకులది కాదు. నాయకుల ఈ అస్థిరత్వానికి కారనం వారి సుఖాశే.

సుఖాశ ఉన్నవాడు సేవ చేయలేడు, ప్రేమించలేడు, సేవలేనిచోట భౌతిక వికాసం ఉండదు ; ప్రేమలేనిచోట జీవితమే ఉండదు. చాలామంది పరస్పరం సుఖాపేక్షలోనే ప్రేమ నిలుస్తుందనీ, సుఖాపేక్షవల్లే సేవ కూడా సాధ్యమవుతుందని అనుకుంటారు. కానీ పరస్పర సుఖాపేక్షవల్ల మోహం జనిస్తుందని, అది దీర్ఘకాలంలో స్వార్థంచేత నడపబడి తాత్కాలికంగా సేవ చేయిస్తుందని చాలామందికి తెలియదు.

ప్రేమలో తన వ్యక్తిత్వానే కోల్పోవలసి ఉంటుంది. సేవకొరకు తన సర్వస్వం సమర్పించబడవలసి ఉంటుంది. తన వ్యక్తిత్వాన్ని, తన సంపదను కాపాడుకుంటూ ప్రేమమార్గంలో సేవామార్గంలో ప్రయాణించడం సాధ్యం కాదు. సుఖాపేక్షతో ప్రారంభమైన సేవ భోగంగా పరిణమిస్తుంది. ఆ భోగపూర్తిలో రాగం, అపూర్తిలో ద్వేషం ఉత్పన్నమవుతాయి. ద్వేషం సంఘర్షణకు, రాగం బంధానికి దారితీస్తుంది. ఇది ఇరువురిలో ఎవరికీ క్షేమం కాదు. అందుకే సుఖాశారహితమైన సేవ సమాజానికి అవసరం. ఈ సుఖాశ లేని మనసులో కరుణ ఉంటుంది.

ప్రేమప్రాప్తిలో సుఖాశ ఏ విధంగా విఘ్నకారో చూద్దాం. సుఖాశ అహంభావాన్ని, దేహాభిమానాన్ని పుట్టిస్తుంది. ప్రేమ సామ్రాజ్యంలో ప్రవేశించాలంటే అభిమానాన్ని పూర్తిగా అంతంచేసి తన వ్యక్తిత్వాన్నే రూపుమాపవలసి ఉంటుంది. ఎందుకంటే ప్రేమ భేదాన్ని దూరాన్ని సహించలేదు, అభిమానం ఉన్నంతవరకు భేదంగానీ, అహం ఉన్నంతవరకు దూరం కాని అంతం కాదు. సుఖాశ అంతమైన నాడే అభిమానం అహంకారం అంతమవుతాయి. అందుకే సుఖాశ ప్రేమప్రాప్తిలో అడ్డుగోడ అనవలసి వస్తుంది.

ప్రేమ, సేవలను అలా ఉంచండి, సుఖాశ కారణంగా పారస్పరిక ఏకత కూడా సాధ్యం కాదు. ఇది ఎలాగంటే సుఖాశ పూర్తి అయితే సుఖప్రాప్తికి దారితీస్తుంది. ఈ సుఖప్రాప్తిలో ఎవరిద్వారానైతే మనం సుఖాన్ని పొందామో వారు మరుగున పడిపోగా మనకు సుఖంతో మాత్రమే సంబంధం ఏర్పడుతుంది. అలాగే సుఖాశ పూర్తికాకపోతే అది ద్వేషంగా మారుతుంది. ఈ రెండు రకాలుగానూ వ్యక్తులు దూరమవుతారేగాని దగ్గరవరు. కనుక సుఖాశతో దగ్గరయిన వారు విడిపోవడానికే దగ్గరయినారని గుర్తించండి.

సుఖాశ మనను భవిష్యత్ కాలంలోకి తీసుకువెళుతుంది. దానితో వర్తమానంలో కలగవలసిన జిజ్ఞాస (తెలుసుకోవాలనే కోరిక) దానికి మూలమైన సందేహవేదన అంతమవుతాయి. దానితో వర్తమానంలోని వస్తుస్థితిని అర్థం చేసుకోగల శక్తి నశిస్తుంది. అది చేయవలసిన పనిని, సాధనను చేయనీయదు, చేయగూడనిది చేయిస్తుంది.

కనుక సుఖాశను విడవండి. అమృతత్వం కరతలామలకమవుతుంది.

# 54. లోలోపల

నడిచి - నడిచి అలిసిపోయాను. ఎన్ని జన్మలనుండి సాగుతోందో ఈ నడక! ఇది ఒకే జన్మ నడకైతే నాకు ఇంత అలసటగా ఎందుకనిపిస్తుంది? ఏమో మరి ఇంతకూ నేను అనేక జన్మలు పొందానా? అదేమో కాని ఈ డస్సిపోయిన శరీరాన్ని మాత్రం ఈడ్చుకుపోతున్నంతగా లాక్కుని వెళ్ళవలసి వస్తోంది. ఇక నడవలేను అనుకున్నప్పుడు, పడమటి కొండచిలువ సూర్యుడిని మింగినప్పుడు ఆగిపోతాను.

ఏనాడూ ముఖం కూడా చూడనివాణ్ణి పిలుస్తూ రాత్రి గడిపేస్తాను. అరగని సూర్యుడిని తూర్పున కక్కుతుంది కొండచిలువ. అలజడిలేని అద్దం లాంటి చెరువులో ఒక మునకవేసి కూర్చుని, దీర్ఘంగా శ్వాసపీలుస్తూ, విశ్వాసాన్ని వాణిలో రంగరించి “చేరుకుంటున్నాను - నేను చేరుకుంటున్నాను నా గమ్యం” అంటూ నా వెన్ను నేను తట్టుకుంటూ, మిట్టపల్లాల అడవిమార్గంలో ఎరుగని గమ్యంవైపుకు వెళ్లడం మొదలెడతాను.

ఒక్కొక్కసారి ఎర్రని సాయంకాలం, నీ చరణాలవద్ద వంచిన తలను లేపాలనే స్ఫురణే ఉండదు. అయినా నాకు కనిపించేది నీ కాళ్ళేగా! నీ తల ఎక్కడో సుదూరాన మేఘాలలో ఉంటుంది కదా! అది నాకు కనిపించేది ఎప్పటికో?

ఇలా సాగుతూనే వుంది నామం నుండి రూపానికి, రూపం నుండి నామానికి నా యాత్ర - ఏదో ఒకనాటికి ఈ నా యాత్ర అంతమవుతుందని మీకు అనిపించడం లేదా?

నా ప్రశ్నకు జవాబు లేదు .... ఊ! ఇంకా! అన్నారంతే.

ఎదురుగా మళ్ళీ అదే వంతెన కనిపించింది. అదే అనేకసార్లు చూసినట్లు గుర్తు. మరి నేనెప్పుడూ ఈ దారిన రాలేదే, ఎందుకని నాకలా అనిపిస్తోంది? వంతెనమీదికి ఎక్కి కిందికి చూశాను. అక్కడ నిలుచుని అరిచినా, ఆ అరుపు కిందపడి వెయ్యి ముక్కలయ్యేలాగుంది. ఎక్కడో పాతాళాన ఏ రంగో తెలియని ఇసుకతో నిండి వుంది భూమి.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆ వినీల రాత్రి, క్రింద ప్రతిబింబిస్తూ ఇసుకకు ఏదో తెలియని కొత్తరంగు నిస్తోంది. ఆ రాత్రి గడిచింది. సూర్యుడు చిందులేసి అలిగి వెళ్ళిపోయాడు, మళ్లీ సాయంకాలం అయింది. ఇలా రాత్రి తరువాత పగలు, పగలు తరువాత రాత్రి, నా ప్రయాణం సాగుతూనే ఉంది. ఎన్ని వేల రాత్రులు, ఎన్ని వేల పగళ్ళు గడిచిపోయాయో నాకు తెలియదు. ఆ వంతెనమీద నాకు మరో తలేదీ కనిపించలేదు. ఎంత నడిచినా ఆ వంతెనమాత్రం అంతం కాలేదు. ఆ! ఒక విషయం, క్రమంగా భూమి నుండి మరింత ఎత్తుకు వెళుతున్నానని మాత్రం అర్థమైంది.

శ్వాస తీసుకోవడానికి ఒకచోట ఆగిపోయాను. కాస్త విశ్రాంతి తరువాత లేద్దామంటే లేవలేకపోయాను ; చేతులూ కదలలేదు, కాళ్ళూ కదలలేదు. ఈ అతుక్కుపోయేదేదో భూమిమీదే అతుక్కుపోతే బాగుండేది, ఇక్కడికి వచ్చాక ఇదేమిటి? అనుకున్నాను.

ఎలాగుంది కథ! అన్నట్లుగా నా చుట్టూ వున్నవారి కండ్లలోకి చూశాను. “చాల్లే ఈ అబద్ధాలకేం గానీ ఒక మంచి కథ చెప్పు” అన్నారు వాళ్లు.

గొంతు సవరించుకుని .... ఒక రాజు ఉండేవాడు. ఆయన తన అద్దాల భవనంలోకి ప్రవేశించాడు. మూడు నాలుగు ద్వారాల అవతల కేవలం రెండు అందమైన దేవతా స్త్రీ చరణాలు కనిపించాయి. ఆవిడను చూడటానికి ఆయన ఆత్రంగా, అడ్డంగా ఉన్న తలుపులన్నీ తెరుచుకుంటూ వెళ్లాడు. కానీ ఆవిడ కనిపించలేదు.

ఊ! తరువాత ... ఆతృత కనిపించింది గొంతులో.

ఆ తరువాతేముంది, ఆయన ఇంకా వెతుకుతూనే ఉన్నాడు, ఎన్నో తలుపులు తెరిచి చూస్తూనే ఉన్నాడు. అయినా ఇంతవరకు ఆయనకు ఆవిడ కనిపించలేదు.

అంతేనా! నిరాశ ధ్వనించింది వారి గొంతులో.

లేదులే, చివరికి ఆయన ఆవిడను చేరుకున్నాడు.

నిజంగానా! .... ఎలాగుంది ఆవిడ?

ఆవిడకు అన్ని అంగాలు ఉన్నాయి, కానీ ముఖం లేదు.

ఆ! అన్నీ అబద్ధాలు.

అంతేకాదు, అప్పటికి గానీ రాజుగారు తనకు కూడా ముఖం లేదనే సంగతి అర్థం చేసుకోలేదు.

ధత్! ఇప్పటిదాకా నువ్వు అబద్ధాలాడుతున్నావనుకున్నాం గానీ అబద్ధాలు కాదు నీకు పిచ్చెక్కింది. ఏకగ్రీవంగా అంతా తీర్మానించారు.

WWW.MOHANPUBLICATIONS.COM

# 55. ప్రేయసీ ప్రలాపం

"ముఝే ఆజ్ ఫిర్ తుమ్‌సే మిల్‌కే నా ఉమ్మీదీ హుఈ హై'' - ప్రియతమా ప్రపంచరూపంలో ఉన్న నీ ముఖం చూసి ఈ రోజు నాకు మళ్లీ నిరాశ ఎదురైంది. నీ ముఖాన మళ్లీ అవే పాత ముచ్చట్లు, భారమైన నీ కళ్లు, నీరసంగా కదులుతూ నాకెదురైనావు. నీ శరీరంలో ఎటుచూసినా అత్యాచారాలు, దుర్ఘటనలు, కపటము (దీనికి రూపం లేకపోయినా అన్నిటికన్నా ఎక్కువ బాధించేది ఇదే). అశాంతి, పరుల శోషణా ప్రయత్నం, యుద్ధాలు, ఆకలిచావులు (కడుపు నిండక కొన్ని, మనసు నిండక కొన్ని) ఎటుచూసినా ఇదేమిటనే ప్రశ్నే.

ఈ సమష్టి సమస్యలు సరిపోనట్టు వ్యక్తి తనపైతాను నిరంతరం దుఃఖితుడవటం, తనపై తాను జాలిపడటం అనే దౌర్భాగ్యమొకటి. తాను తలచింది సరియైనదంటాడు తాను, కానీ అది ఏట్టి పరిస్థితిలోనూ కాదు. గడ్డిపోచ నదిని ఎదిరించినట్లు ప్రతి విషయాన్ని అలా కాకుండా ఉండేట్లు చూద్దామనే ప్రయత్నం ... కండ్లు మూసినప్పుడల్లా సుందర స్వప్నాలు.

వీటన్నిటి మధ్యన నేను నీకొరకు ఎంతకాలం ఎదురుచూడాలి? నాలాంటి సాధారణ కురూపస్త్రీని నువ్వు ఆదరిస్తావా? అయినా కొంపదీసి నేను రోజూ చూసే ప్రపంచమనే ముసుగు తొడుక్కొని వస్తావా ఏమిటి? వద్దు వద్దు ... వద్దన్నాను కదా అని కోమలంగా గులాబిపూవు లాగున్న అమ్మాయికొరకు వెళ్లిపోతావా ఏమిటి?

ఏదీ ఈ ముసుగులన్నీ తీసివేసి ఒక్కసారి నా ముందుకు రారాదు. అయినా నిన్ను అనేక ముసుగులలో చూసిన నేను ఏ ముసుగు లేకుండా వస్తే గుర్తించగలనా?

అయినా నువ్వేం చేయగలవు ... నా దగ్గర నీకేదో తెలియని ధనం ఉన్నదని అహంకరిస్తూ ... అన్నీ నా సొంతమని భ్రమిస్తూ నా ఒంపుసొంపులన్నీ సిగ్గుపడుతూ బట్టల్లో దాస్తానే గానీ - నీకు సమర్పించను కదా. నువ్వు రాగానే అన్నీ ఒలిచి నీముందు పరిస్తే - నన్ను సిగ్గులేనిదానివనుకోవా నువ్వు?

ఇవన్నీ చిన్నచిన్న మాటలు - కానీ ఇవన్నీ కలుపుతేనే కదా నీ ప్రపంచం తయారయ్యేది!

ప్రియా! నిన్ను అర్థం చేసుకోవడం సంభవం కాదు అని నాకు తెలుసు కానీ నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమించడం కూడా చాతకాదే నాకు!

WWW.MOHANPUBLICATIONS.COM

# 56. పండుగలు

శ్రవణానందాన్ని కలిగించే ఆ లీలామానుష విగ్రహుడయిన కృష్ణుని జన్మదినం శ్రావణమాసంలో రాగా, విఘ్నాలను తొలగించే భద్ర (శుభ) స్వరూపుడయిన గణపతి నవరాత్ర ఉత్సవాలు భాద్రపదమాసంలో మొదలయ్యాయి (విక్రమార్కశకాన్ని అనుసరించి). సద్గురువు ఉపదేశాన్ని శ్రవణం చేసిన వెంటనే కలిగే భద్రం (శుభం) ఇదేనేమో. ఫలరూపంగా వెంటనే అమ్మవారు విచ్చేశారు. అసలు మన హిందువులకున్నన్ని పండుగలు ఇంకెవరికీ ఉండవనుకుంటాను. ఇందరు దేవతలైతే చిక్కేనండి - మరి వీటిలో అసలు తత్వం ఏమిటి?

శ్లో॥ ఆకాశస్యాదిపో విష్ణుః అగ్నేశ్చైవ మహేశ్వరీ ।
వాయోస్సూర్యః క్షితేరీశః జీవనస్య గణాధిపః ॥

ఒక ప్రత్యేక కల్పంలో పరబ్రహ్మ ఆకాశభూతాన్ని ప్రధానంగా పెట్టుకొని సగుణము కాగా విష్ణువయ్యాడు. అగ్నిని ఆధారంగా చేసుకొని శక్తి పొంది, వాయువు వల్ల సూర్యుడుగా, పృథివివల్ల శివుడిగా, జలతత్వమువల్ల గణపతిగా అయ్యాడు.

ఆకాశ అధీశ్వరుడైన విష్ణువు నీలమేఘశ్యాముడై ఒక కల్పంలో సృష్టి, స్థితి, లయలు చేయడం కొరకు త్రిమూర్తులను సృష్టించాడు. ఆ కల్పంలో విష్ణువు పరబ్రహ్మగా వేదాలచేత స్తుతించబడ్డాడు. ఆయనను ఉపాసించినవారు వైష్ణవులైనారు.

వేరొక కల్పంలో ఆ పరబ్రహ్మ వాయువును ఆశ్రయించి, సూర్యరూపంలో "త్రిమూర్తిశ్చ దివాకరః" అని కీర్తించబడ్డాడు. ఆయననుపాసించినవారు సౌరులైనారు.

ఇంకొక కల్పంలో "తామగ్నివర్ణాం తపసాజ్వలంతీ" అగ్నిని ఆధారం చేసుకొని, అగ్నివర్ణంలో అమ్మ విరాజిల్లింది. శక్తిని స్తుతించినవారు శాక్తేయులైనారు.

మరొక కల్పంలో పరమాత్మ జలతత్వాన్ని గ్రహించి గణపతి అయ్యాడు. ఆయనే మళ్లీ గజాసురుణ్ణి సంహరించడానికి, శివుడి కుమారుడయినాడు. కానీ ఆయనను పరబ్రహ్మగా శివుడు విఘ్ననాశనం కొరకు తన పెండ్లి సమయంలో పూజించాడు. ఈ విధంగా గణపతిని పరబ్రహ్మగా ఎంచి పూజించినవారు వీర గాణాపత్యులయినారు.

ఇతర కల్పంలో, సర్వాధిష్ఠాన సత్తా చైతన్యం, పృథివీతత్త్వం ఆధారంగా శివతత్వమై పూజింపబడింది. అలా పూజించినవారంతా శైవులైనారు. అందుకే మన దేవతలు అనేకమైనా, తత్వం ఒకటే. ఏదో ఒక రకంగా మనం పూజలు చేయడం కొరకే ఈ పండుగలు.

WWW.MOHANPUBLICATIONS.COM

# 57. శివరాత్రి

ఈ నెల వచ్చింది మహాశివరాత్రి. వచ్చే మాసం పరమశివుడి వెనకాలే వస్తున్నాడు రామపరబ్రహ్మ. ప్రతి సంవత్సరం ఈ వరస తప్పదు. తులసీ రామాయణంలో స్వయంగా శ్రీరామచంద్రుడే ఈ విధంగా అంటాడు -

"ఓ సభాసదులారా! మీ అందరికి నమస్కరించి నేనొక రహస్యం చెబుతాను వినండి. శివభక్తి లేని నరుడికి నా భక్తి లభించదు".

యాజ్ఞవల్క్య మహర్షి, భరద్వాజుడితో "కపటరహితుడై ఈశ్వరుడి చరణాలను సేవించడమే రామభక్తుడియొక్క లక్షణం" అంటున్నారు. ఏమిటి ఇందులోని రహస్యం? శివభక్తికి రామభక్తికి గల సంబంధం ఏమిటి?

శ్లో॥ భవానీశంకరౌ వందే శ్రద్ధా విశ్వాసరూపిణౌ ।
యాభ్యాం వినా న పశ్యంతి, సిద్ధాః స్వాన్తః స్థమీశ్వరమ్ ॥

"ఏవి కొరవడడంవల్లనైతే సిద్ధపురుషులు కూడా తమ అంతఃకరణంలో స్థితుడైన సర్వేశ్వరుని చూడలేరో, అటువంటి శ్రద్ధా విశ్వాసరూపాలైన భవానీశంకరు లిరువురికీ నేను నమస్కరిస్తున్నాను.

సాధనలో ఎంతో నిష్ణాతుడై, ఒక ప్రత్యేక విషయంలో సిద్ధి పొందినప్పటికీ, శ్రద్ధా విశ్వాసాలు కొరవడితే, అందరిలోనూ రమించేవాడైనప్పటికీ ఆ రాముణ్ణి ఎవడూ పొందలేడు. తులసీదాసుగారు వర్ణించిన విశ్వాసం గుడ్డిది కాదు. దానికి మూడుకళ్ళు. మూడవది విజ్ఞానచక్షువు. "సదాశివ సమారంభాం" అని గురు పరంపరలో ప్రథమస్థానంలో, దక్షిణామూర్తి రూపంలో జ్ఞాననిధిగా పేర్కొనబడే శివుడే రామభక్తికి మూలకారణం. అయితే ఈ విశ్వాసం శ్రద్ధతో కూడివుండకపోతే నివృత్తమై నిష్క్రియగా మారిపోతుంది. అందుకే శివపార్వతీ (విశ్వాసం, శ్రద్ధ) వివాహం వల్ల సిద్ధివినాయకుని ఆవిర్భావం (ఈశ్వరప్రాప్తి) కలుగుతుంది. అంతేకాదు, కార్తికేయుడు (నిష్కామక్రియ) కూడా అప్పుడే ఉద్భవించేది. శ్రద్ధతో కూడిన జ్ఞానమున్నవాడే కర్తృత్వాన్ని వదలగల సన్యాసి.

# 58. వేదవాణి

యత్ కామ కామయమానా, ఇదం కృణ్మసి తే హవిః ।
తన్నః సర్వం సమృధ్యతమ్, అథేతస్య హవిషోవీహి స్వాహా ॥

(అథర్వ-11.52.5)

(O Will Power! with whatever desire we offer this oblation to you, may that attain full success. May you enjoy this oblation, for that purpose we offer this oblation).

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


"ఓ ఇచ్ఛాశక్తీ! ఏ కోరికతో మేము నీకు ఈ హవిస్సును సమర్పిస్తున్నామో ఆ కోరిక సిద్ధించుగాక. నీవు ఈ హవిస్సును స్వీకరింతువుగాక. అందుకొరకే మేము దీనిని అర్పిస్తున్నాము''.

ఇచ్ఛాశక్తి ఏ విధమైన కోరికలను తీరుస్తుంది? దానికి ఇవ్వవలసిన హవిస్సు ఏమిటి? ఈ ఇచ్ఛాశక్తి అసలు ఏమిటి? ఇది మనోబలం యొక్క ప్రబుద్ధ రూపం. ఈ ఇచ్ఛాశక్తి మనస్సు యొక్క దివ్యమై, సూక్ష్మమైన శక్తులయొక్క స్వరూపం. ఇది వజ్రాయుధం కన్నా తీక్షణము, తేజోమయము, శక్తివంతము అయింది. ఇది పెద్ద పెద్ద విఘ్నాలను ఎండుటాకులను తుఫానుగాలి ఎగురగొట్టి నట్లుగా తొలగించగలదు. ఇది లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని పురోగమిస్తుంది. ఇదే మనో ఏకాగ్రత. నిర్ణయించబడిన లక్ష్యాన్నిబట్టి ప్రయత్నించి అభీష్టఫలాన్ని పొందుతుంది.

ఇచ్ఛాశక్తికి ఇవ్వవలసిన హవిస్సులు స్థూలమైన సమిధలు. నవధాన్యాలు, నెయ్యి కాదు. ఇది దివ్యశక్తి కనుక మనోపవిత్రత, విచార సరళత, భావసాత్వికత, దృఢనిశ్చయత మొదలైన దివ్య హవిస్సులనే ఇవ్వాలి. అప్పుడు నీటితో బరువెక్కిన మేఘాల ఒరవడి నుండి పుట్టిన విద్యుత్తు (మెరుపుతీగ) లాగా ఈ శక్తి ప్రకటమై మన పవిత్రమైన కోరికలు తీరుస్తుంది. ఈ శక్తి అందరిలోనూ ఉంది. కానీ దీనిని స్వార్థంతో స్వసుఖాన్ని కోరి ఉపయోగించ ప్రయత్నించారా, ఇది ప్రకటితం కాదు. సమష్టి క్షేమాన్ని, లాభాన్ని కోరి ఇచ్ఛాశక్తిని ఉపయోగించేవారికి అపజయం ఏనాడూ లేదు.

మం॥ మధుమన్ మే నిష్క్రమణం, మధుమన్ మే పరాయణమ్ ।
వాచావదామి మధుమద్, భూయాసం మధుసందృశః ॥

మధుమయుడవైన ఓ ప్రభూ! మీ ప్రేరణవల్ల నాకు ఎదురయ్యే యోగక్షేమదాయక కర్తవ్యంలో నా ప్రవృత్తి మధుమయమగుగాక. అంతే ఆ కర్తవ్యపాలనలో నాకు, ఇతరులకు సుఖమే కలుగుగాక. నా దూరగామీ కర్తవ్యాలు కూడా మధుమయమగుగాక. నేను మధుమయవాణినే పలుకుదునుగాక. అందరూ నన్ను మధుమయ దృష్టితో ప్రేమపూర్వకంగా చూచెదరుగాక.

"మధురాధిపతేరఖిలం మధురం" అన్నారు, పుష్టి సంప్రదాయకర్తయైన వల్లభాచార్యులు. ఆ పరమాత్మయొక్క అంగ ప్రత్యంగాలు, ఆయన చేష్టలు, లీలలు, స్వరం మధురం. అటువంటి మధురతత్వానికి అధిపతియైన పరమాత్మ యొక్క ప్రేరణవల్లే ఈ ప్రపంచం ప్రవృత్తమయ్యేది. కానీ మిథ్యా కర్తృత్వంలో మనం దానిని గుర్తించలేకున్నాము. అనిర్వచనీయ కారణాలవల్ల జరుగుతున్న కర్మలకు, మనను మనమే కర్తలను చేసుకోవడం ఆకాశంలో మెరుస్తున్న తారలను

తమ సృష్టిగా తెలపడమే. అయితే కర్తను నేను కాదు కనుక కర్మలు మాననా? "మాతే సంగోస్త్వకర్మణి" - నీకు ఆ కర్మలో ప్రవృత్తి ఉండకపోవుగాక అన్నాడు గీతాచార్యుడు. అదే విషయం ఇక్కడ కూడా చెబుతున్నాడు. "యోగక్షేమం వహించేవాడివి నీవే అయినప్పటికీ, నేను ఈ శరీరం ధరించిందే కర్మ చేయడం కొరకు కనుక నా కర్తవ్యంలో నాకు ప్రవృత్తి ఉండునుగాక. కానీ నేను కర్మను విసుగుదలతో గాక, మధుమయుడవైన నీ ప్రేరణతో మధుమయంగానే ఆచరింతునుగాక!"

నా కర్తవ్యంలోని మాధుర్యం నాకు మాత్రమే పరిమితమైతే అది స్వార్థపూరిత సకామకర్మ అవుతుంది. కానీ ఓ ప్రభూ! నీ ప్రేరణవల్ల అది నిష్కామకర్మయై, నాకూ ఇతరులకు కూడా నా కర్మవల్ల శుభమే కలుగునుగాక. స్వగ్రామంలో స్వబంధువులు, హితకారులు, మిత్రుల మధ్య అనుకూల వాతావరణంలో ఉంటూ సమష్టిక్షేమం కొరకు నిష్కామకర్మ చేయడం అంత కఠినం కాదు. కానీ స్థానబలిమి, బంధుమిత్ర సహాయం లేనిచోట అననుకూల వాతావరణంలో ఎక్కడో విదేశాలలో ఉన్నప్పటికీ కూడా నేను నా ధర్మం నుండి చ్యుతుడను కాకుందును గాక. ఓ మధుమూర్తీ! అక్కడ కూడా నా కర్తవ్యం మధుమయమగుగాక.

"కటు వాణీరూప బాణాలు ముఖం నుండి బయటపడుతూనే ఇతరుల యొక్క అతిమర్మస్థానాలలో వెళ్ళి తగులుతాయి. వాటితో గాయాలు పొందిన వ్యక్తి రాత్రింబవళ్ళు దుఃఖితుడౌతాడు. కనుక బుద్ధిమంతులైనవారు ఇతరులపై కఠినమైన వాణి అనే బాణాలు విడువరాదు".

కనుక ఓ పరమాత్మా! నీ వాణిలోని మధురత్వాన్ని నాకు ప్రసాదించు. నేను ఇక ఇతరులయెడ మధుమయ వాణినే పల్కుదునుగాక.

ఓ మధురాధిపతే! ఈ విధంగా నేను మనోవాక్కాయ కర్మలలో మీ ప్రేరణ వల్ల మధురత్వాన్నే పొంది అందరికీ పంచుతున్నాను కనుక, వారు కూడా నన్ను అదే ప్రేమమయ దృష్టితో చూతురుగాక. నేను అందుకు అర్హత సంపాదించు కొందునుగాక.

ఇది పవిత్ర వేదవాణి. సత్యపథంలో పురోగమిస్తున్న జిజ్ఞాసువులు ఈ మంత్రాన్ని ప్రార్థనగా చేసుకొని తమ జీవితాలను మధుమయం చేసుకొందురుగాక.

## 59. నవమి

వచ్చింది ఆనందాన్ని కలిగించే నవమి. నవ్వులతో ఇల్లు నిండిపోగా నవనవలాడుతూ వచ్చింది శ్రీరామనవమి. పార్వతీ పరమేశ్వరులను శ్రద్ధా విశ్వాసాలుగా అర్చించగా వచ్చిన ఫలితం ఇది. పోతే ఎందుకు ఈ నవమికి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



ఇంత ప్రాముఖ్యత? ఎందుకంటే ఇది పూర్ణసంఖ్య. పరిపూర్ణుడైన భగవంతుని, నాశరహితుడైన సర్వేశ్వరుడిని సూచించడానికి ఇంతకన్నా వేరే సంఖ్య ఏదీ దొరకదు.

తులసీదాసుగారు ఈ విధంగా అంటారు ....

ఓ మనసా! ఆది అంతంలో ఒకేలాగ, తొమ్మిదవ అంకెలాగా ఒకే మాదిరిగా (మార్పుచెందకుండా) ఉండే రాముణ్ణి, శంకారహితమై నీవు ఎందుకు భజించవు?

చూడండి ఈ అంకెల గారడి. 9వ ఎక్కం రాసి వాటి ఫలితాలను కూడండి తెలుస్తుంది -

ఉదా : 9×2=18 = 1+8=9 ; 9×3=27 = 2+7=9 ; 9×4=36=3+6=9; 9×5=45=4+5=9 ; 9×6=54 = 5+4=9 ; 9×7=63 = 6+3=9 ; 9×9=72= 7+2=9 ; 9×9=81 = 8+1=9. ఈ విధంగా ఎన్ని వేసి చూసినా 9 వస్తుంది.

భజించవలసింది 9వ అంకెలాంటి రాముణ్ణయితే, విడవాల్సింది ఏమిటి?

పంచమహాభూతాలు, మనస్సు, బుద్ధి, అహంకారం వెరసి '8'. ఇదే అష్టధాప్రకృతి.

ఓ మనసా! నశ్వరమై, క్రమంగా క్షరమయ్యే '8'వ అంకెలాంటి ఈ సంసారంలో ప్రీతిని నిశ్శంకుడివై ఎందుకు వదలవు? చూడండి '8'వ అంకె గారడీ కూడ -

8×2=16 = 1+6=7 ; 8×3=24 = 2+4=6 ; 8×4=32 = 3+2=5 ; 8×5=40 = 4+0=4 ; 8×6=48 = 4+8=12 = 1+2=3 ; 8×7=56 = 5+6=11 = 1+1=2 ; 8×8=64 = 6+4=10 = 1+0=1.

ఇలా క్రమంగా నశిస్తుంది సంసారం.

## ౬౦. మృత్యువు

ఓ మూఢుడా! మృత్యువును చూసి ఎందుకు భయపడతావు? నువ్వు భయపడినంతమాత్రాన మృత్యువు నిన్ను విడుస్తుందా? భయంతో కండ్లు మూసుకున్న పావురాన్ని పిల్లి విడిచిపెడుతుందా? కనుక నీవు మృత్యువుని చూసి భయపడకు. కాని నిజంగా నీవు మరణం వద్దనుకునేట్లయితే ముందు నీవు జన్మరాహిత్యం కొరకు ప్రయత్నించు. జన్మే లేనివాడికి ఇక మృత్యువెక్కడిది?

ఈ విషయాన్నే శంకరులు "నహి నహి రక్షతి డుకృంకరణే" అంటారు. అంటే నిన్ను ఈ లౌకికవిద్యలు ఏవీ రక్షించలేవు. అయితే మరి నేను మృత్యువును తప్పించుకోవాలంటే ఏం చేయాలి? "భజ గోవిందం" అంటారు ఆచార్యులు. అయితే భగవత్ స్మరణ చేసినవాళ్ళు కూడా మరణిస్తారు కదా! నిజమే, పుట్టిన ప్రతిప్రాణి గిట్టక మానదు. కానీ అంత్యకాలంలో కూడా పరమాత్మను ఎవరైతే

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


స్మరిస్తారో వారు దేహాన్ని విడిచిన తరువాత ఆయన్నే చేరుకుంటారు. ఎక్కడికి చేరి తరువాతయితే తిరిగిరారో ఆ పరమపవిత్రస్థానమే నేను అంటున్నాడు పరమాత్మ. అందుకే నిరంతర భగవన్నామ స్మరణ ద్వారా, ఐహిక ప్రపంచాన్ని మరచి, అమృతత్వాన్ని, జన్మరాహిత్యాన్ని పొందాలి. మృత్యువుకు భయపడ వద్దన్నారు కదా అని అసలు దాన్ని మరచిపొమ్మని కాదు.

రెండు విషయాలను మరచిపోవద్దంటున్నారు పెద్దలు. ఒకటి నారాయణుడిని, రెండు మృత్యువును. భగవన్నామస్మరణ చేసేప్పుడు మృత్యువు వెనకాలే నిలుచున్నదని ఎవడైతే గ్రహిస్తాడో అతడికే ఏకాగ్రత కలిగేది. నిజానికి అతడే మనస్ఫూర్తిగా భగవన్నామస్మరణ చేయగలిగేది.

## 61. వినయం

హే పరమాత్మ! సర్వవ్యాపి ప్రభో! మా జీవితం నుండి అవినయాన్ని దూరం చేయి. ఈ ఎండమావులవంటి విషయవస్తువులవెంట మా మనస్సు వెళుతోంది స్వామీ! దానిని శాంతింపజేయి ; దానికి వాస్తవసుఖం దేంట్లో ఉందో తెలుసుకునే శక్తిని ఇవ్వు. భగవాన్! నాకు సర్వభూతదయను ప్రసాదించు ; నన్ను ఈ సంసార సాగరం నుండి బయటపడవేయి.

సాధనకు మొదటి మెట్టు 'వినయం' ; జ్ఞానలక్షణం కూడా అదే. అంతేకాదు పరిపక్వస్థితి కూడా అదే. అభిమాన రాహిత్యమే వినయం. ఈ అభిమానం మన నిత్యజీవితంలో అనేకచోట్ల అనేక రూపాల్లో కనిపిస్తుంది. జాత్యాభిమానం, కులాభిమానం, రూపాభిమానం, బలాభిమానం, విద్యాభిమానం, పదవీ అభిమానం, స్వజన అభిమానం, యశో అభిమానం, తపోభిమానం, జ్ఞానాభిమానం, చివరికి ఇవన్నీ విడిచిపెడితే త్యాగాభిమానం. "జ్ఞానమాన జహఁ ఏకహుఁ నాహి" - ఈ అభిమానాలలో ఏ ఒక్కటీ లేకుండా ఉండటమే జ్ఞానపరిపక్వస్థితికి నిదర్శనం అంటారు తులసీదాసుగారు. లౌకిక వ్యవహారాలలో కూడా అహంకారంతో ఏ పనీ చేయించుకోలేము. వినయంతో ఎటువంటివాడి హృదయంలోనైనా స్థానం సంపాదించుకోవచ్చు. ఈ ప్రపంచంలో అహంకారిని ఎవరూ ఇష్టపడరు.

చెల్లని రూపాయికి గీతలెక్కువ అన్నట్లు, ఏమీ లేనివాడికే అహంకారం ఉంటుంది. సర్వశక్తిమంతుడు, సర్వగుణసంపన్నుడు, నిండుకుండలాగా తొణకడు. అష్ట ఐశ్వర్యాలతో కూడుకున్న ద్వారకా నగరమున్నా, పాండవులతో పాటు అడవులలో తిరుగాడు కృష్ణపరమాత్మ, ధర్మరాజు చేసిన రాజసూయ యాగంలో ఎంగిలి విస్తరాకులు కూడా ఎత్తివేశాడు.

సీతాసాధ్వికి ధైర్యం కలగడం కొరకు రామదండును వర్ణిస్తూ "సుగ్రీవుడి సైన్యంలో నాకన్నా శక్తివంతమైన కోతులేగాని, నాకన్నా తక్కువైన కోతి ఏదీ లేదు'' అంటాడు చూడండి ఆ మహాబలి ఆంజనేయస్వామి.

అభిమాని ఎవడూ ఆ పరమాత్మను చేరలేడు. ఒకపక్క పరమాత్మ ప్రేమరసంలో ఓలలాడాలని ఉన్నా, ఇంకోపక్క మాత్రం అభిమానం వదలకపోతే అది సాధ్యమా? రెండుకత్తులు ఒక ఒరలో ఇమడటం ఎక్కడైనా విన్నారా? కన్నారా? కనుక నిరభిమానులమై వినయంతో ఆ స్వామికి చేరువవుదాం రండి.

## 62. సాధన

పొడవాటి ఖర్జూరపు చెట్టు ఎక్కడం ఎంత కష్టమో, ఈ లోకంలో సాధు వనిపించుకోవడం కూడా అంతే కష్టం. వాడు పైకి ఎక్కగలిగాడా తియ్యటి పండ్లు తింటాడు. కాలుజారి క్రిందపడ్డాడా, ఎముకలన్నీ సున్నమవడం ఖాయం.

ఎక్కడైనా గొప్ప పేరుమోసిన సాధువు వచ్చాడంటే చాలు, వేలమంది భక్తులు వెళ్లి వారి కాళ్లపై పడతారు. వేలమంది ప్రజల కానుకలు సేవలు అందుకుంటున్న ఆ స్వామిని చూసిన కొందరు "అబ్బా ఎంత సులభం కాషాయవస్త్రాలు కట్టుకుంటే నేను కూడా పొందవచ్చు కదా ఇవన్నీ'' అనుకుంటారు. కానీ ఇది అంత సులభం కాదంటున్నారు కబీర్‌దాసుగారు. నీవు ప్రయత్నించినా ఒకరోజు మోసం చేయగలవు. ఒక ప్రదేశంలో ఏదో కొందరినే మోసం చేయగలవు. కానీ ఈ ప్రపంచంలో అన్నిచోట్లా అందరినీ, అన్ని సమయాలలోనూ మోసం చేయలేవు అంటున్నాడు. అసలు ఎంతో సాధనాపరుడైన సాధువులోనే సంస్కారబలం వల్ల ఏ చిన్న లోపం అన్నా మిగిలిపోతే లోకం దాన్ని హర్షించదు. కనుక ఉన్నతంగా ఎదగటానికి తప్పక ప్రయత్నించాలి. కానీ ఆ ప్రయత్నంలో ఎంతో జాగరూకత, ఏకాగ్రత, పట్టుదల, హరిగురుచరణాలలో శరణాగతి, శాస్త్రప్రమాణంపై అచంచల విశ్వాసం, విషయవస్తు వైరాగ్యం ఎంతో అవసరం. వీటిలో ఏ ఒక్కటి కరువైనా పతనం ఖాయం. పొందగలిగితే అంతకన్నా మధురమైన స్థితి ఇంకొకటి లేదు. అది నవరసాల కూటమి. అది పొందిన తరువాత అతడు ఆనందితుడవుతాడు. ఇక పొందవలసినది కానీ, చేయవలసినది కానీ, అనుభవించవలసినది కానీ ఏమీ మిగలదు. అతడు పూర్ణకాముడౌతాడు అంటున్నాయి శ్రుతి స్మృతి పురాణాదులు.

కానీ ఒకవేళ పొందలేకపోతే? నేలమీద నడిచేవాడు పడిపోతే అంతగా దెబ్బ తగలదు, కానీ అదే చెట్టెక్కినవాడు పడితే (ఉన్నతస్థితికి వెళ్లినవాడు) ఇంక బ్రతుకుతాడనే ఆశ లేదు. గృహస్థుడు ఇంకొక పెండ్లి చేసుకున్నా, ఏ అక్రమ సంబంధమో పెట్టుకున్నా సహించగలరుగానీ, ఒక సన్యాసి వివాహమాడితే రాళ్ళు

WWW.MOHANPUBLICATIONS.COM

రువ్వుతారు. నిజానికి కొంత జ్ఞానం కలిగిన తరువాత ఆ వ్యక్తికూడా ఈ మాయా ప్రపంచంలో అజ్ఞానిలా విషయసుఖానుభూతులు పొందలేడు. అందుకే "ఇది కత్తిమొనపై ప్రయాణం లాంటిది, ఎంతో కఠినం" అంటుంది శ్రుతి.

## 63. పనికిరానివాడు ఎవడూ లేడు

మంత్రం కాని అక్షరం లేదు. ఔషధం కాని వనస్పతి లేదు. ఏ యోగ్యతా లేని మనిషి కూడా లేడు. వాటిని ఉపయోగించుకునేవాడు మాత్రమే లేడు.

ఎవరూ సర్వజ్ఞభూపాలురు కారు ; ఎవరూ సర్వశక్తిమంతులు కారు. అలాగే ఎవడూ సంపూర్ణ అజ్ఞానీ కాడు, సర్వశక్తిహీనుడూ కాడు. ఉన్న శక్తిని, ధనాన్ని, బలాన్ని, పదవిని, యవ్వనాన్ని చూసుకుని విర్రవీగాల్సిన పనిలేదు ; ఇవేవీ లేవని నీరసపడిపోవలసిన అవసరం లేదు. వారి వారి పరిధులలో అందరూ శ్రేష్ఠులే. మనం ఎక్కడ ఉన్నా ఎంతలేదన్నా ఒకరో ఇద్దరో క్రింద నిలబడి తల ఎత్తుకొని మనను చూస్తూనే ఉన్నారు. పూర్తి విశ్వాసంతో అక్షరమాలలోని ఏ అక్షరాన్ని తీసుకొని జపించినా అది మహామంత్రం అవుతుందంటారు. మామూలు గరిక నుండి మొదలుకొని ప్రతి పిచ్చిమొక్క కూడా ఔషధమే. మన అజ్ఞానం వల్ల మాత్రమే వాటిని తెలుసుకోలేకపోతున్నాము.

తుప్పు పట్టిన ఇనుపముక్కను కూడా ఒరిపిడిపెట్టి స్వచ్ఛంగా తెల్లగా మెరిసే పదునైన కత్తిగా మార్చవచ్చు. ఎందుకూ పనికిరాని కఠినమైన శిలను అందమైన పూజామూర్తిగా మలచవచ్చు. మనం రాతిలో లేని మూర్తి సృష్టించడం లేదు. ఇనుములో లేని కత్తిని తయారుచేయడం లేదు. వాటిలో నిహితమై దాక్కున్న సౌందర్యాన్ని, ఉపయోగాన్ని కృషిచేసి బయటకు లాగుతున్నాము. ప్రతి వస్తువు పనికివచ్చేదే, కానీ కష్టపడి వాటిని ఉపయోగించుకునేవారే కరువయ్యారు. అయితే ఇది వస్తువుల విషయంలోనే కాదు, వ్యక్తుల విషయంలో కూడా అంతే. అయితే 'మనలో యోగ్యత ఉన్నది కానీ దానిని ఉపయోగించేవారు లేరు' అని తప్పు ఇతరులమీదికి తోసివేయడం కొరకు చెప్పిన విషయం కాదిది. ప్రతి వ్యక్తి తనలో నిహితమై ఉన్న శక్తిని బయటకు తీసుకురావడానికి ప్రయత్నించాలి. అద్దంలో ముఖం చూసుకోండి, మీరు ఎంత కురూపులైనా ఏదో ఒక అందం కనిపిస్తుంది. స్పందించే హృదయం ఉన్నవాడికి బొగ్గులో కూడా సౌందర్యం కనిపిస్తుంది. ఈ శ్లోకంలోని ఇంకొక అర్థం ఏమిటంటే, మనలో మన యోగ్యతను చూడటమే కాదు, ఈ ప్రపంచంలో వేటినీ తృణీకరించరాదు. నేర్చుకోదలచుకుంటే, ప్రతివారిలోనూ ఒక విషయం కనిపిస్తుంది. బిచ్చగాళ్ళు అడుక్కోవడానికి కాదు, "మేము గత జన్మలో ఏమీ దానం చేయలేదు, అందుకే మాకు ఈ స్థితి కలిగింది, మీరైనా

WWW.MOHANPUBLICATIONS.COM

కాస్త దానం చేయడం నేర్చుకోండి" అని బోధించడానికి వస్తారు. అలా ప్రతివారూ మనకు ఉపదేశిస్తారు. అవధూత దత్తాత్రేయులు ఇరవైనలుగురిని గురువులుగా స్వీకరించలేదా మరి.

## 64. గుణదోషాలు

ఏ వ్యక్తి శాశ్వతమైనవాటిని వదిలి అశాశ్వతాలకై ఆరాటపడతాడో అతడు రెంటినీ కోల్పోతాడు.

చాకలివాడి కుక్క, ఇటు ఇంటివద్ద వస్తువులకు కాపలా ఉండాలో లేక చాకిరేవులోని బట్టలకు కావలి ఉండాలో తెలియక అటు ఇటు పరుగెత్తి చివరికి రెంటినీ రక్షించలేకపోతుంది. రెంటికి చెడ్డ రేవడనే సామెత ఉంది కదా!

గుణదోషాలు ద్వంద్వాలు. వాటికి స్వయంసత్తా లేదు. ఒకటి ఇంకొకదానిపై ఆధారపడి ఉంటాయి. అటువంటి అశాశ్వతమైనవాటిని నమ్ముకున్నవాడు అమృతత్వాన్ని కోల్పోతాడు. ఇటు తనలోని గుణాలను పెంపొందించుకోవడం, దోషాలను తొలగించుకోవడం కోసం లేదా ప్రపంచంలోని గుణవంతులను, దోషవంతులను విడదీసి చూడడం కోసం సమయాన్ని వృధా చేస్తూ, అనంతమైన ఈ గుణదోషాలకు ఒక వ్యాఖ్య దొరకక సతమతమవుతాడు.

విధాత ఈ ప్రపంచాన్ని జడ-చేతనాలు, గుణ-దోషాలు అనే ద్వంద్వాలతో నింపాడు. హంసలు నీటినుండి పాలను వేరుచేసి స్వీకరించిన విధంగా, పరమహంసలు దోషాలనే నీటిని గుణాలనే పాలనుండి వేరుచేసి, స్వచ్ఛమైన పాలలాంటి గుణాలనే స్వీకరిస్తారు.

అంటే ఇక్కడ మహాత్ములు దోషాలను ద్వేషిస్తారని కాదు. ఏ వ్యక్తిలోనైనా అణుమాత్రమైనా గుణముంటే వారు దానిని స్వీకరిస్తారు. దోషాలను పట్టించుకోరు. కానీ ఇది కూడా సాధకస్థాయే. తమలోని గుణాలను దోషాలను రెంటినీ పట్టించుకోకపోవడమే ఉన్నతస్థితి. అంటే ఉన్న మంచి గుణాలు నాలుగు వదిలివేయమని కాదు, దోషాలు మళ్లీ మళ్లీ పునరావృతమయ్యేలా చూడమనీ కాదు. కనిపించిన దోషంపై గ్లానితో సతమతమవకుండా, "ఇది ఒక మిథ్యా నాటకం, అమృతపుత్రుడవైన నీలో ఎటువంటి దోషం లేదు" అనే దృఢ నిశ్చయానికి వచ్చి మళ్లీ ఆ దోషం పునరావృతం కాకుండా చూసుకోవాలి. అలాగే మనలో గుణాలు కనిపించినప్పుడు వాటితో తాదాత్మ్యం చెంది ఉబ్బి తబ్బిబ్బై అహంకారం పెంచుకోకుండా అది భగవత్ కృపగా భావించి ఆ గుణాలను సమష్టిక్షేమం కొరకు ఉపయోగించాలి.

WWW.MOHANPUBLICATIONS.COM

గుణదోషాలపైకి దృష్టి వెళ్ళడమంటే, వాటితో సంబంధం పెట్టుకోవడమే. అదే అన్నింటికంటే పెద్ద దోషం. వీటిపైకి మనస్సు వెళ్లకుండా తన నిర్వికార స్వరూపంలో స్థితమవడమే అన్నిటికన్నా గొప్పగుణం.

సరే! ఇది బాగానే ఉంది. తమలోగాని, ఇతరులలోగాని గుణదోషాలు చూడకుండా స్వస్వరూపంలో స్థితమై ఉండడమే ఉత్తమం అన్నారు బాగుంది, కాని మరి ఆ విధంగా ఇతరులు చూడరు కదా, నాలో గుణదోషాలు ఎన్నితే నా ప్రతిక్రియ ఎలా ఉండాలి? అనేది ప్రశ్న.

ఎవరైనా మంచి చేయనీ, చెడు చేయనీ, వారందరిలో సమత్వం చూపే మునులు ప్రశంసించరు, బాధపడరు.

సహనం, ఓర్పు చాలా గొప్ప గుణాలు. సాధకుడికి దూషణాలే భూషణాలు. పొగడ్తలే నిజమైన శత్రువులు. పొగడ్తలనే అగడ్తలలో పడ్డవారు ఇంక లేవలేక కాలమనే కర్కశమైన మొసలి వాతపడతారు. సన్మానాలలో అహంకారం పుట్టుకొస్తుంది. అదే అన్ని సాధనాఫలాలను అంతం చేస్తుంది. ఇంక దూషణల వల్ల మన పాపహరణం అవడమే కాక, మన లోపాల ఎదుగుదలను అవి అడ్డగిస్తాయి. అవే సాధనాపథానికి మార్గాలై నిలుస్తాయి. కానీ అప్రతీకార పూర్వకంగా నిందలను స్వీకరించడం అంత సులభమైన విషయం కాదు. దానికి కొంత వివేకం అవసరం.

దూషణాలలో భూషణదృష్టి ఎలా కలుగుతుందో చెబుతున్నాడు ఇక్కడ. ఆ వ్యక్తి ఎవరిని తిడుతున్నాడు? నన్ను; నన్ను అంటే శరీరాన్నా? ఆత్మనా? ఒకవేళ శరీరాన్నే నిందిస్తుంటే ఆయన మనకు సహాయం చేస్తున్నాడన్నమాట. సాధకుడిగా నేనుకూడా అదేపని చేస్తున్నాను కదా! వైరాగ్యప్రాప్తి కొరకు సాధకుడనైన నేను రోజూ ఈ శరీరంలో లోపాలు చూడటానికి ప్రయత్నిస్తూనే ఉన్నాను కదా. పనికిరాని వస్తువులతో నిండి, అనేక క్రిములు తిరుగాడేది, స్వభావంతోనే దుర్గంధ భూయిష్టమైనది, అశాశ్వతమైనది, మలమూత్రాలతో నిండినది అయిన ఈ శవం (అశుభం) తో మూఢులే రమిస్తారు, పండితులు రమించరు. కనుక ఆ వ్యక్తి నాకు శరీరనిందా సాధనలో సహాయపడుతున్నారు. కనుక ఇంక మరి ఆయనపై కోపమెందుకు?

లేదా అతడు నా ఆత్మను నిందిస్తున్నాడనుకుంటే, ఆత్మ వాక్కుకు అందేది కాదు. ఒకవేళ అందినా, అందరిలోనూ ఉన్నది ఒకే ఆత్మే కదా! కనుక ఇక అతడు తనను తానే నిందించుకుంటున్నాడన్నమాట.

ఈ విధంగా మనలో గుణదోషాలు చూచే ఇతరులపైన సమభావం కలిగి ఉండాలి.

WWW.MOHANPUBLICATIONS.COM

# 65. శాంతి

నిర్భయుడవు కా! ఎందుకంటే అన్ని వస్తువులు నశ్వరాలు, ఛాయామాత్ర మైనవి. అన్ని దృశ్యపదార్థాల అంతరాలలో అసత్యం వ్యాపించి ఉన్నది.

ఎటువంటి పరివర్తన సంభవం కాని సత్యానివి నువ్వు. నీవు స్పందన రహితుడివి. ప్రకృతిని తన ఇష్టమొచ్చినట్లు నీతో ఆడుకోనివ్వు. నీ రూపం ఒక స్వప్నం. ఆ విషయాన్ని తెలుసుకొని సంతుష్టుడివి కా. రూపరహిత పరమాత్మలో నీ ఆత్మ స్థితమై ఉంది.

నీ మనస్సును ప్రకాశం వెనుక వెళ్లనీయి.

వాసనల నిన్ను ప్రేరేపిస్తాయి. హద్దుపద్దులనే గోడలు నీకు అడ్డుగా నిలుస్తాయి. నీవు మనస్సువు కావు. వాసనలు నిన్ను స్పృశించలేవు.

నీ స్థితి సర్వజ్ఞత, సర్వవ్యాపకతలో ఉంది. గుర్తుంచుకో, జీవితం ఒక ఆట మాత్రమే. నీవు నీ వంతు ఆట ఆడు, తప్పక ఆడు! అదే నియమం. కాని నీవు ఆటగాడివి కాదు ; ఆటలు, నియమాలు అసలు లేనేలేవు. నీ జీవితం కూడా నిన్ను సీమలలో ఉంచలేదు.

జీవితం స్వప్నతత్వం నుండి తయారయ్యింది.

నీవు స్వప్నం చూడవు, నీవు స్వప్నరహితుడవు. ఇది తెలుసుకో! ఇది తెలుసుకో! నీవు స్వతంత్రుడివి! నీవు స్వతంత్రుడివి!

శాంతి శాంతి శాంతి! ప్రత్యక్ష శాంతి!! శాంతి. దీనిలో పరమాత్మ వాణి స్పష్టంగా వినిస్తుంది. శాంతి, శాంతి !! "నేను సర్వదా నీ వెంట ఉన్నాను. నీవు నా నుండి వేరుగా లేవు, ఉండలేవు కూడా. నేను నీ ఆత్మను. నేనే నీ ఆత్మను-నేను ఈ విశ్వానికి అతీతంగా, అన్ని స్వప్నాలకు అతీతంగా నాలో నేనే స్థితమై ఉంటాను. అదేవిధంగా నీవుకూడా ఉన్నావు. ఎందుకంటే నేనే నీవు, నీవే నేను. సమస్త స్వప్నాలను త్యజించు. నా వద్దకు రా. నేను నిన్ను అజ్ఞాన, అంధకారాల సముద్రాల ఆవల అనంత జీవనప్రకాశంలోకి తీసుకువెళతాను ; ఎందుకంటే అదే నేను. ఎందుకంటే నీవు నేను ఒకటే. నీవే నేను, నేనే నువ్వు. వెళ్ళు శాంతిలో స్థితం కా! ఎప్పుడైతే నీకు యోగ్యత వస్తుందో, అప్పుడే నువ్వు నా సంగీతం వింటావు''.

WWW.MOHANPUBLICATIONS.COM

# 66. దానం

ఎంత ఆహారం తినడంవల్లనైతే కడుపు నిండుతుందో, అంతే మనది (ఆరగించుకున్నంత). అంతకుమించి ధనధాన్యాది సామగ్రులను సంచితం చేసి, వాటిలో ఆసక్తి పెంచుకొని, అడిగినవారికి కూడా ఇవ్వకుండా ఎవడైతే దాచి పెడతాడో, వాడు విశ్వరూప భగవానుడి దృష్టిలో దొంగ. వాడు తప్పక ప్రకృతి ద్వారా దండనార్హుడు.

ఎందువల్ల అంటే భగవంతుడికి అనేక రూపాలు. ఆయనే ఈ విశ్వంలో వివిధ రూపాలతో ప్రకటమై మనకు దర్శనమిస్తున్నాడు. ఈ పశ్వాది ప్రాణులు కూడా మన సహచరులు, మనకు ఉపకారులు కూడా. అవి ఒక ప్రత్యేక ఇంటిపైనా, వస్తువులపైనా అభిమానం పెంచుకుంటాయి. ఇది నాది అనే భావం వాటిలో ఉన్నది కనుక, అందరికీ ప్రకృతిలోని ప్రతి వస్తువుపై అధికారం ఉంది. కనుక తన అవసరానికన్నా ఎక్కువ దాచుకునేవాడు దండనార్హుడు. అలా అని నా జానెడు పొట్టకు సరిపోయే తిండి కావాలంటే, రోజుకు 8 గంటలు నేనెందుకు పనిచేయాలి, ఒక గంట పనిచేస్తే చాలదా అని అనుకోగూడదు. "శతహస్త సమాహర, సహస్రహస్త సంకర" అంటుంది అథర్వవేదం. అంటే - "ఓ మానవుడా! వందలకొద్దీ చేతులతో పనిచేయి (అంటే ఎంతో ఉత్సాహంగా). శ్రమించి అన్నాది పదార్థాలను ఉత్పన్నం చేయి (అన్నం బహుకుర్వీత). అలాగే వేలకొద్దీ చేతుల ఉత్సాహంతో, ఉదారతతో, దానిని సదుపయోగంలో పెట్టు. వాటిని పంచిపెట్టు. ఒక ధనమే కాదు, నీవద్ద ఏమి ఉంటే అదే ఇవ్వు. విద్య, అన్నం, ధనం, భూమి మొదలైనవెన్నో. నీవద్ద బలం ఉంటే దేశసేవకు ఉపయోగించు. ఒకేచోట నిలిచిన ధనం కుళ్లిపోతుంది, మురుగుకంపు కొడుతుంది, విషతుల్యమై మీ ప్రాణాలే తీస్తుంది.

"శ్రద్ధమయాదేయం, అశ్రద్ధయా>దేయం, శ్రియాదేయం
హ్రియాదేయం, భియాదేయం, సంవిదాదేయమ్ ॥"

శ్రద్ధతో దానం ఇవ్వండి, అశ్రద్ధతో దానం ఇవ్వకండి (లేదా అశ్రద్ధతోనైనా ఇవ్వండి, చివరికి శ్రద్ధ అదే కలుగుతుంది). మీ ఐశ్వర్యం, సామర్థ్యాన్నిబట్టి మీ సంపాదనలో 10 శాతం దానం చేయండి. చివరికి లోకమర్యాదకోసమైనా ఇవ్వండి, పాపభీతి (నరకభయం)తోనైనా ఇవ్వండి. సంహిత్ అంటే దేశాభ్యుదయం లేక దీనులరక్ష. జనోద్ధరణ మొదలైన కార్యాలను దృష్టిలో ఉంచుకోనైనా ఇవ్వండి. అన్ని కర్మలు విడిచినా యజ్ఞం, దానం, తపం లాంటి పుణ్యకర్మలు విడవకూడ దంటాడు శ్రీకృష్ణ పరమాత్మ.

WWW.MOHANPUBLICATIONS.COM

# 67. సనాతన సత్యం - నూతన శబ్దాలలో

ఈ సృష్టిలో శాశ్వతంగా నిలిచేదంటూ ఏమీ లేదు. అన్నీ నిరంతరం మారుతూనే ఉంటాయి. ఈ మార్పుచెందుతున్న సమస్త సృష్టికి ఆధారంగా నిలిచిన సత్యం మాత్రం శాశ్వతం. దానిలో ఎటువంటి మార్పు లేదు. ఈ సత్యం ఒక అనుభవం, స్వరూపం. దీనిని ప్రతిఒక్కరు ధ్యానైకగమ్యులై అంతర్ముఖంగా ప్రయాణించి తెలుసుకోవలసిందే కానీ, దీనిని మాటలలో వివరించడం అసాధ్యం. ఇది మౌనం ద్వారా మాత్రమే తెలుసుకోబడేది. అయినప్పటికీ తమయొక్క ఈ సత్యానుభవాన్ని మొట్టమొదట ఋషులు మాటల్లో పెట్టడానికి ప్రయత్నించారు. కొన్ని లక్షల కోట్ల సంవత్సరాల క్రితం ఆ మాటలే ఉపనిషత్తులైనాయి. కాలం గడుస్తున్నకొద్దీ వేదభాష పాతదయింది. దానిని అర్థం చేసుకునే నాథుడు లేకుండాపోయాడు. అప్పుడు వెలిశాయి మను, పరాశర, భగవద్గీతాది స్మృతులు. వాటిలో చెప్పింది కూడా ఉపనిషత్తులలో చెప్పిన జ్ఞానమే నవీన భాషలో అనేక ఉదాహరణలతో విపులీకరించబడింది. ఇలా ఆయా ప్రత్యేక కాలాలలో మహాత్ములచేత ఒకే సత్యం ఆ కాలాలకు అర్థమయ్యే రీతిలో, ప్రత్యేక నవీన భాషలలో వివరించబడింది.

శబ్దాలు (భాష) క్రొత్తవైనా సారం ఒక్కటే. నిజానికి ఈ శబ్దాలు ఎప్పటికప్పుడు కొత్తవి వాడక తప్పదు. పాత నాణాలు, చినిగిపోయిన పాతనోట్లు చెలామణి కానట్లు, మాటలు పాతవయితే అర్థహీనమవుతాయి. రోజూ అవే మాటలు వింటుంటే వాటిలో లోతు తగ్గిపోతుంది. ఆ శబ్దాలు హృదయవీణను మీటగల శక్తిని కోల్పోతాయి. కనుక సత్యం, ధర్మం కొత్తశబ్దాలు అనే శరీరాలు ధరించక తప్పదు. వేదం ఋషియొక్క నోటినుండి పలికినప్పుడు ఎన్నో తనువులు పులకించి ఉంటాయి; ఎన్నో హృదయాలలో స్పందన కలిగి ఉంటుంది. ఎన్నో జీవితాలు సుగంధభరితమై ఉంటాయి. ఆ తరువాత వారు వాటినే చిలకల్లా వల్లిస్తూ వచ్చారు. ఆ వేదవాణి యొక్క లోతును అర్థం చేసుకునేవారు లేక అవి జడం అయినాయి. వాటిని వర్ణించి వర్ణించి, వీరు చిలకలయితే, వినినవాళ్ళు రాళ్ళయినారు. వీటిని మొదటిసారిగా వెలువరించినవారు పండితులు కారు. వారు ప్రజ్ఞావంతులైన మహర్షులు. వారు ఈశ్వర సాక్షాత్కారం పొంది, సత్యానికి సాక్షులై నిలిచారు. వారి అనుభవంలోని రసం వారి హక్కులను అమృతమయం చేసింది. వారి దర్శనంలోని జ్యోతి అంధకారాన్ని మాయం చేసింది. మహాత్ములు సత్యాన్ని అన్వేషిస్తే, పండితులు శబ్దాలను అన్వేషిస్తారు. మహాత్ముల శబ్దాలను గ్రహించి, వాటిని విశ్లేషించి, వ్యాఖ్యానాలు రాసి, శాస్త్రార్థాలు చేసి, తమమతాన్ని

WWW.MOHANPUBLICATIONS.COM

ఆ మహాత్ముడివాణికి అంటగట్టి, ఆయన పేరుమీద సంప్రదాయాలు నడిపేవారు పండితులైనారు.

పరమాత్మయొక్క రసాస్వాదనలో లీనమైనవాడు నివృత్తుడై ఉండి సంఘంపై తన ప్రభావాన్ని అంతగా చూపడు. ఆ రస సమూహుడైన పరమాత్మతత్వంలో ఓలలాడేవాడికి లోకంలో తాను పొగడబడాలని ఉండదు. ఆయన ఆత్మానందంలో జీవించినంతకాలం జీవించి ఇక్కడనుండి వెళ్లిపోతాడు. వారు వెళ్లిపోయిన మరుక్షణం పండితులు ఆ మహాత్ముడు అప్పుడప్పుడు వినిపించిన వాణిని తీసుకొని ప్రపంచం అంతటా ప్రచారం చెయ్యడం మొదలుపెడతారు. ఆ పండితుల మధ్య వివాదాలు నడుస్తాయి. ఆ మహాత్ముడి వాక్యాలను తాను విశ్లేషించిన విధానమే సరియైనదంటే, తనది సరియైనదని ఎవరికివారు శాస్త్రార్థాలు మొదలుపెడతారు అసలు ఆ రసాన్ని అనుభవించినవాడు దూరంగా పోగా, ఆయన అనుభవాన్ని నిర్ధారించే నిర్ణేతలు వీరవుతారు. ఆయన బ్రతికున్నప్పుడు ఆయన వాక్యాలకు ఇంకొకడు యజమాని కాలేడు ; ఆయన గతించిన తరువాతే ఇది సాధ్యం.

పండితుడు తనకు హస్తగతమైన శాస్త్రాన్ని, ఇతరుల అహంకారాన్ని దెబ్బ తీయడానికి, తన అహంకారాన్ని పుష్టి చేసుకోవడానికి శస్త్రంలాగా ఉపయోగిస్తాడు. వారిచేతిలో ఒక పెద్ద వల ఉంటుంది. దానిలో చిక్కుకున్న వేదం ఉరికంబ మెక్కుతుంది. ఈ విధంగా పండితులు వేదాన్ని హత్య చేస్తారు. ఇలా ఒక్క ఈ దేశంలోనే కాదు, అన్నిదేశాలలోనూ జరిగింది. ఇది అనివార్యం. అందుకే బుద్ధుడు, మహావీరుడు కొత్తశబ్దాలు వెతికారు. వేదాలమీద నిలబడి ఉన్న పండితులను క్రింద పడవేసి ప్రజలను మేలుకొలపడానికి, అసలు వేదాన్నే కాదనవలసివచ్చింది. లేదా వేదం చెప్పిన మహర్షులలాగే ఆ చైతన్యాన్ని చేరుకున్న వీరు వేదాన్ని కాదనటమా? నిజానికి వారే వేదానికి ప్రమాణాలు, సాక్షులు. వారి లక్షణాలనే వేదం ఘోషిస్తున్నది. అయినా వారే వేదాన్ని కాదనవలసి వచ్చింది. ఎందుకంటే పండితులచేత చిక్కి నలుగుతున్న వేదంయొక్క ఆత్మను రక్షించడానికి అన్యమార్గం లేకపోయింది. దాని స్థూల శరీరాన్ని చంపి, అదే భావానికి కొత్త భావశరీరం ఇచ్చారు. వేదాలపై తమ హక్కును నిలుపుకొని ఉన్నవారి నుండి వేదసారాన్ని, భావాన్ని రక్షించడానికి వేరొక మార్గం దొరకలేదు ఆ మహాత్ములకు. అందుకే వారి ధర్మం, వేదవిరుద్ధ ధర్మం అని చెప్పుకోబడింది. కాని వారి అనుభవం ఏనాటికీ వేదవిరుద్ధం కాదు. రెండు సత్యాల మధ్య విరోధం లేదు. నిజానికి రెండు సత్యాలు లేనేలేవు ; ఉన్నది ఒకే సత్యం, అదే సత్యం అభివ్యక్తమైనప్పుడు అనేకంగా కనిపించడం సంభవం.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


కానీ ఇదే కాలదోషం బౌద్ధ, జైన ధర్మాలకు కూడా పట్టింది. వారి అనుయాయులంతా పండితులైనారు. మళ్లీ వారి శబ్దాలన్నీ ఏకత్రితం చేయబడ్డాయి. అవి వ్యాఖ్యానించబడ్డాయి. మళ్లీ పండితులు బుద్ధుడి, మహావీరుడి హృదయాలలో (హృదయభావాలలో) కత్తులు దించారు.

ఆ తరువా ఉత్పన్నమైంది, వీరినందరినీ తుడిచిపెట్టడానికి ఒక సుడిగాలి. ఆయనే ఆదిశంకర భగవత్పాదులు. ఒక్క ఊపులో ఆసేతు హిమాచలాన్ని ఇటు వేదం పేరుతో జరిగే హత్యాకాండ నుండి, అటు శూన్యవాదం నుండి రక్షించి, ఉపనిషత్సార అద్వైత తత్త్వాన్ని నిలిపారు.

శంకరుల తరువాత వచ్చింది అదే జాడ్యం. దీన్ని తెచ్చినవారు కూడా పండితులే. జగత్తు అంతా మిథ్య అన్న శంకరులవారి భాష్యాన్ని వక్రంగా చిత్రించి, ప్రజలను బద్ధకస్తులుగా, అలసులుగా చేసి జాతిని నిర్వీర్యం చేశారు. అప్పుడు వచ్చింది మరొక తుఫాను. అదే రామానుజ భగవత్పాదులుగా ప్రసిద్ధి చెందింది. మిథ్యావాదాన్ని ఖండించి, శరణాగతిని వివరించి, ప్రజలను కార్యోన్ముఖులుగా చేశారాయ. పండితులు మళ్లీ వక్రభాష్యం చేసి, వాసుదేవసేవ పేరుతో నేతిగారెలు తినడం, వచ్చినవాడికల్లా వాతలు పెట్టి, వాడు ముక్తుడైనాడనే ప్రమాణ పత్రాలు ఇవ్వడం మొదలుపెట్టారు.

ఈ దురాచారాన్ని ఎదుర్కొన్నది మరో వాయుగుండం. దీన్ని మధ్వాచార్యులన్నారు. ఆయన జీవుణ్ణి పరమాత్మ సేవకుడుగా చిత్రించి, ఆ పరమాత్మ సేవే ముక్తికి మార్గమని చాటించాడు. ఆయన తరువాత మళ్లీ ఆయన తత్త్వం గుళ్లు గోపురాలకు, ఆ మతావలంబులు వీలయినంతమంది పిల్లలను కనడానికి మాత్రమే పనికివచ్చింది. అక్కడ కూడా పండితజాడ్యమే వచ్చిపడింది.

ఇక కబీరు, మీరా, తులసీ, సూర్, దాదూ, నానక్ మొదలైన ఎందరో మహాత్ములు, శబ్దాల వెనుక దాగియున్న భావంయొక్క ముక్తికోసం ప్రయత్నించారు. ఈ సంఘర్షణ ఇలా నిరంతరం జరుగుతూనే వచ్చింది. తత్త్వం పాతదే కాని సందర్భాలు కొత్తవి. మహాత్ములు ఆయా సందర్భాలలో చెప్పిన భాష కొత్తది, ఉపాయాలు కొత్తవి, వ్యక్తులు కొత్తవారు, పరిస్థితులు కొత్తవి. అన్నీ మారాయి కనుక పాతశబ్దాలు పనికిరావు. ఐదువేల సంవత్సరాల క్రితం చెప్పిన మాట ఖచ్చితంగా ఐదువేల సంవత్సరాల క్రితం నాటి మాటగానే ఉంటుంది. అది అలాగే చెబితే ఇప్పుడెవరికి అర్థం అవుతుంది? అప్పుడు ప్రజలు ఎడ్లబండిపైన వెళ్లేవాళ్ళు ; ఇప్పుడు జెట్ విమానాలపై వెళుతున్నారు. ఆ రోజు భాష ఎద్దుబండి భాష ; ఈ రోజు భాష జెట్‌విమానం భాష. సత్యం మాత్రం ఈ రోజు ఆరోజు ఒకటే. కనుక సత్యాన్ని ఆ రోజు భాషనుండి ముక్తం చేసి, ఈ రోజు భాషలో

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


నిబద్ధం చేయాలి. లేదు వేదభాషకు సరియైన వ్యాఖ్యానం ఈ రోజు భాషలో ప్రజలకు అందివ్వాలి. సందర్భం మార్చాలి, ఈ రోజు ఉదాహరణలు ఇవ్వాలి. అప్పుడే ప్రజలు స్వీకరిస్తారు జీర్ణమైన పాతవస్త్రాలు వదలి కొత్తవి తొడుక్కున్నట్లు. ఎప్పటికప్పుడు సత్యానికి కొత్త శబ్దావరణలు కావాలి. మనమేమో కొత్తబట్టలు కట్టాలా, సత్యాన్ని మాత్రం చినిగిన పాత బట్టల్లోనే ఉంచుతారా?

వేదం సత్యానికి సంస్కృత శబ్దాలనిచ్చింది. బుద్ధుడు 'పాళీ' శబ్దాల నిచ్చాడు, తలసీ 'హిందీ' శబ్దాలనిచ్చాడు. పోతన 'తెలుగు' శబ్దాలనిచ్చాడు, స్వామి చిన్మయానంద అరవిందాదులు 'ఇంగ్లీషు' శబ్దాలనిచ్చారు. ఎందుకంటే ప్రజలు మారారు. కాని నువ్వు మాత్రం పురాతన మార్గంలోనే నడుస్తానంటే 'సమసామాయికవాదివి' కాలేవు. ప్రజలు నిన్ను వదిలిపెట్టి వెళ్లిపోతారు. నీ మాటలు ఎవరూ ఆదరించరు.

ఒక ధనవంతుడైన వ్యక్తి జబ్బుపడ్డాడు. మృత్యువు రోగరూపంలో అతణ్ణి వరించడం మొదలుపెట్టింది. ఆ వ్యక్తికి ఏ దిగులు లేదు. అతడు మరణించడానికి సిద్ధంగానే ఉన్నాడు. కాని ఒక్కటే దిగులు. అతడి ఐదుగురి కొడుకులలో ఒకడంటే ఒకడికి పడేది కాదు. అంతా ఎప్పుడూ కాట్లకుక్కల్లా పోట్లాడుకుంటూ ఉండేవారు. వారు పోట్లాడుకోవడానికి పెద్ద కారణాలు కూడా ఉండేవి కాదు. ఒక్క క్షణమన్నా ఇల్లు ప్రశాంతంగా ఉండేది కాదు. చావడానికి సిద్ధంగా ఉన్న ముసలాయన కొడుకులను ఒక తాటిమీదకు తెచ్చే ఉపాయం ఒకటి ఆలోచించాడు. ఆ ముసలాయన పాతకాలపు పుస్తకంలో ఒక కథ చదివాడు. "ఒక తండ్రి చనిపోతూ తన తనయుల్లో ఐకమత్యం తీసుకురావడానికి తన నలుగురు కొడుకులను నాలుగు కట్టెలు తెమ్మన్నాడు. వాటిని ఒక తాటితో కట్టమన్నాడు. వారు కట్ట కట్టాక ఆ మోపును విరగ్గొట్టమన్నాడు. కానీ ఆ పని వారిలో ఎవరికీ సాధ్యం కాలేదు. తండ్రి ఆ కట్టు విప్పి, ఒక్కొక్కరిని ఒక్కొక్క కట్టె విరగ్గొట్టమన్నాడు. వారికి అది సాధ్యమయింది. 'చూశారా నాయనా మీరు నలుగురు కలిసి ఉంటే ఎంత శక్తిమంతులు కాగలరో' అని ఉపదేశం చేశాడు. ఆ వ్యక్తి మరణం తరువాత నలుగురు అన్నదమ్ములు కలిసి ఉన్నారు జీవితాంతం."

ఈ వ్యక్తి కూడా అదే కథను తన ఐదుగురు కొడుకులపై ప్రయోగిద్దా మనుకున్నాడు. తనయులను పిలిచి, 'నాయనా ఇక నేను ఎంతోకాలం బతకను. చనిపోయేముందు మీకొక విషయం చెప్పదలచాను. మీరు వెళ్లి అయిదు కట్టెలను తీసుకురండి' అన్నాడు. అందులో ఒకడన్నాడు 'ఏమిటీ కట్టెలా! ఎందుకు? ఏం చేస్తారు వాటితో?' కాలం మారింది. పాతకథలో పిల్లలిలా అడగలేదు. ఆ రోజుల్లో తండ్రి చెప్పగానే కొడుకులు పనిచేసేవారు.

WWW.MOHANPUBLICATIONS.COM

రెండోవాడన్నాడు - 'ముసలాయనకు బుర్ర చెడిపోయినట్లుంది'.

మూడోవాడు - 'బహుశ ముసలాయనకు చెరకుగడ నవలాలనిపిస్తోందేమో! అయినా పళ్లు లేవుగా!'

నాలుగోవాడు : అది కాదు ఆయన ఉద్దేశ్యం. చలి పెడుతున్నట్లుంది చలి మంటేసుకుంటాడో ఏమో!

ఐదోవాడు : అయితే బొగ్గులు తెమ్మంటావా నాన్నా?

తండ్రి : (కోపంగా) 'ఒరేయి త్రాష్టుల్లారా చెప్పింది చెప్పినట్లు చేసి చావండిరా' అని గర్జించాడు.

పాపం ఆ ముసలాయన మాత్రం ఏం చెయ్యగలడు. ఒక ప్రక్క కథలో చెప్పినట్లుగా వాళ్లకు సత్యాన్ని వాళ్ళ కండ్లకు కట్టినట్లు చూపించాలాయే; ఆ కథ గురించి వాళ్లకు ముందే చెప్పటానికి వీల్లేదాయె. అందుకే తండ్రి అన్నాడు "నా కడుపున చెడబుట్టారురా మీరు ; నేను చెప్పిన పని ఏనాడైనా చేశారా మీరు. ఇక ఇప్పుడన్నా ఈ పని చెయ్యండిరా, ఎలాగూ చావబోతున్నాను. అడవికి పోయి కట్టెలు తీసుకురండి".

పెద్దవాడు : ఏడ్చినట్లుంది వ్యవహారం. అడవికి పోయామంటే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు వదులుతారా, ఇదొక తలకాయనొప్పి.

రెండోవాడు : నేను ముందే చెప్పాను, కఫం బాగా పెరిగి ముసలాయనకు పిచ్చెక్కినట్లుంది.

మూడోవాడు : ఈ కట్టె సంగతి నాకు అర్థమై చావడం లేదు.

నాలుగోవాడు : ఏ పుట్టలో ఏ పాముందో! నిజంగా బుద్ధి చెడిపోయి కర్రలడుగు తున్నా, తెచ్చి ఇవ్వడంలో మనకొచ్చే నష్టమేమిటి?

ఐదోవాడు : సరే అయితే నేను తెస్తాలే ఉండండి అంటూ కట్టెలమండికి వెళ్ళి అయిదు కట్టెలు తెచ్చాడు.

ఆ మండినుండి తెచ్చిన కట్టెలు ఎంత బలంగా ఉన్నాయంటే, అయిదుగురు కలిసి విరగ్గొట్టినా ఒక్క కట్టె విరిగేట్టు లేదు. ముసలాయనకు ఏం చేయాలో తోచక తలగోక్కున్నాడు. మరి ఆ కర్రలు ఎందుకు తెప్పించాడో చెప్పడానికి వీలులేదాయె. సరే అయ్యేదేదో అవుతుంది, కథననుసరించి చివరివరకు వెళదాం అనుకున్నాడు. ఆ అయిదు కర్రలను ఒక మోపుగా కట్టమన్నాడు. ఏమిటీ! మోపు కట్టాలా? తాడు ఎక్కడినుండి తేవాలి? ఒకడు మనస్సులో గొణుక్కున్నాడు. ఈ ముసలాడు నిజంగా ఏడిపించి వదులుతున్నాడు, ఇంకొకడు తిట్టుకున్నాడు. చివరికి అందులో ఒకడు తన పైజామా బొందు లాగాడు మోపు కట్టడానికి. కాని ఏం లాభం! ఒక్కొక్క కర్రే విరగటం కష్టంగా ఉంటే, మోపునెవడు విరగగొట్ట

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


గలడు? లోపల ఎంత తిట్టుకున్నా బయటికి మాత్రం అంతా ప్రయత్నించారు. తండ్రి ఇంతవరకు కథననుసరించి సరిగ్గా జరిగినందుకు సంతోషించాడు. 'ఇక తాడు విప్పండి' అన్నాడు. పైజామా బొందులాగినవాడు మండిపడ్డాడు. 'తాడేమిటి, అది నా పైజామా బొందు'. మొత్తానికి విడదీయబడ్డాయి కట్టెలు. 'సరే! ఇక ఒక్కొక్కరు ఒక్కొక్క కర్ర విరగ్గొట్టడానికి ప్రయత్నించండి'. అవి తమవల్ల విరగవని తెలిసినా, ముక్కుతూ మూల్గుతూ అంతా ప్రయత్నించారు. ముసలాయన అన్నాడు - చేతులతో విరక్కపోతే మోకాలికి వేసి ప్రయత్నించండి. అలా కూడా ఎవరూ విరగ్గొట్టలేకపోయారు. పెద్దవాడు మాత్రం పూర్తి బలం ఉపయోగించి, దానిని మోకాలికి అడ్డం పెట్టి విరుద్దామని ప్రయత్నించాడు. పెద్దగా 'టప్'మని శబ్దం వచ్చింది. తండ్రి సంతోషించాడు. ఒకటైనా విరిగింది, ఇక వీళ్లకు కథయొక్క మర్మం చెప్పవచ్చు అనుకున్నాడు. కాని జరిగింది చూసి ఆశ్చర్యపడ్డాడు. పెద్దవాడు మూర్ఛపోయి పడి ఉన్నాడు. వాడి కాలి ఎముక విరిగింది.

ఒక కొడుకన్నాడు : ఈ ముసలాడు నిజంగా మహా మొండివాడు.

రెండోవాడు : మొండా! మొండా! జగమొండి!

మూడోవాడు : నేను ఎప్పుడో చెప్పాను, వీడి బుర్ర పుచ్చిపోయింది.

నాలుగోవాడు : వాడే కాదు ఈ ముసలాళ్ళంతా అంతే.

ముసలాయనకు మాత్రం సంతోషంగా ఉంది. పోనీలో కథలోలాగా జరగకపోయినా, చివరికి నన్ను తిట్లే విషయంలోనైనా వీళ్లు ఏకమైనారు అనుకొని తృప్తిగా ఆఖరిశ్వాస విడిచాడు.

సత్యం పాత శబ్దాలలో బంధించబడి మరణిస్తుంది. కనుక దానికి కొత్త మాటలనే ప్రాణం పోయక తప్పదు. కొత్త భావనలు, కొత్త రూపకాలు, కొత్త తరంగాలు, కొత్త గీతాలు, కొత్త కథలు కావాలి. అప్పుడే అది ప్రజల హృదయాలను చేరుతుంది. తాజాగా, వేడిగా ఉంటేనే ఆహారమైనా, శబ్దాలైనా లోపలికి మనం గ్రహించేది. పాతబడి కంపుకొట్టే వాటిని ఎవరూ స్వీకరించరు.

ఏవిధంగానైతే శరీరం శిథిలం కాగానే అతడి కొరకు తల్లి గర్భంలో ఆ పరమాత్మ కొత్తశరీరాన్ని తయారుచేసి పెడతాడో, మహాత్ములు సిద్ధపురుషులు సత్యం కొరకు వారి ధ్యానంలో గర్భం తయారుచేస్తారు. ఇక మళ్లీ సత్యం కొత్త శరీరంతో పుడుతుంది.

పాతశబ్దాలపై నాయకత్వం వహించే పండితులు, ఈ క్రాంతిని హర్షించరు. ఆ మహాత్ముణ్ణి అనేక రకాలుగా హింసిస్తారు. తులసీదాసు సంస్కృతాన్ని విడిచి రామాయణాన్ని గ్రామీణ భాషలో వ్రాసినప్పుడు కష్టాలు ఇన్నన్ని కాదు. స్వామి

చిన్మయానందులవారు మొట్టమొదట ఉపనిషత్తులను ఆంగ్లంలో ప్రచారం చెయ్యడం మొదలుపెట్టినప్పుడు కూడా ఆయన ఎన్నో శాపనార్థాలకు లోనయ్యారు. వీటిని ప్రజలు మొదట్లో హర్షించరు. అందుకు కారణం వారు ప్రత్యేకమైన భాషతోనూ, ప్రత్యేకమైన పద్ధతులతోనూ ఏర్పరచుకున్న లంపటమే.

నేను నా కండ్లతో చూసింది మీకు చూపలేను. నా హృదయం అర్థం చేసుకున్నది మీకు అర్థమయ్యేలా చెప్పలేను... అంటారు మహాత్ములు. సత్యదర్శనం చేసిన మహాత్ములు కాలానుగుణంగా సత్యాన్ని మనకు అర్థమయ్యే భాషలో సూచిస్తారు, చూడగలగడం మన వంతు.

## 68. సూర సౌరభం

1) నేను హరిచరణాలకు వందనమాచరిస్తున్నాను. ఎవరి కృపవల్లనైతే కుంటివాడు పర్వతాన్ని అధిరోహించగలడో, గుడ్డివాడికి అంతా కనిపించడం మొదలవుతుందో, చెవిటివాడు వినగలడో, మూగవాడు మాట్లాడగలడో, కటిక బీదవాడు కూడా చక్రవర్తి కాగలడో, అటువంటి కృపాలుడైన స్వామియొక్క చరణాలకు నేను మళ్లీ మళ్లీ నమస్కరిస్తున్నాను అంటున్నాడు సూరదాసు.

కుంటివాణ్ణి పర్వతం ఎక్కించే పని ఏ సైంటిస్టయినా చేయగలడు. ఏ మాత్రం అవకాశం ఉన్నా చెవిటివాణ్ణి వినేలాగ, మూగవాణ్ణి మాట్లాడేలాగా ఏ డాక్టరయినా చేయగలడు. ప్రారబ్ధంలో వ్రాసివుంటే ఎంత బీదవాడు కూడా రెండు క్షణాలలో ధనవంతుడు కాగలడు. మరి ఈ పనులు చేయడంలో భగవంతుని గొప్పతనం ఏముంది? సూటిగా సరళ అర్థం తీసుకుంటే అది సంకుచిత అర్థమే అవుతుంది. కనుక ఇక్కడ కుంటివాడు పర్వతం దాటగలడు అంటే, ఈ దుఃఖపూరిత సంసారంలో చిక్కుకున్న జీవుడు కుంటివాడితో సమానం. కానీ భగవత్‌కృపవల్ల పర్వతంతో సమానమైన విపత్తును కూడా సునాయాసంగా దాటగలడని అర్థం. మూగవాడంటే, సంసారంలోని విషయ సుఖ చర్చలో వాటిని వ్యర్థం చేసేవాడని అర్థం. భగవత్‌కృపవల్ల అతడు స్వార్థపూరితమైన సంసారభాషను వదలి, పరమాత్మయొక్క భాష మొదలుబెడతాడు.

దట్టంగా చీకటి అలముకున్న సమయాన కండ్లు ఉన్నవాడు కూడా గుడ్డివాడే. సూర్యోదయాన నిద్ర లేవకపోతే చుట్టూ వెలుతురు ఉండి కూడా అతడు గుడ్డివాడే. రాత్రి సమయంలో కాకి గుడ్డిది. పగలు గుడ్లగూడ గుడ్డిది. మరి గుడ్డితనం అంటే ఏమిటి? సర్వవ్యాపి అయిన పరమాత్మను చూడలేకపోవడమే గుడ్డితనం. అణువణువునా నిండి నా మనుగడకు, నా ఆలోచనలకు, నిర్ణయాలకు కారణమైన

WWW.MOHANPUBLICATIONS.COM

పరమాత్మను చూస్తూ కూడా చూడలేకపోవడమే గుడ్డితనం. ఆ పరమాత్మయొక్క అనుగ్రహం వల్లే "సర్వం వాసుదేవమయం" అన్న సంగతి తెలుసుకొనగలడు.

"భద్రం కర్ణేభిశ్రుణుయామ దేవాః" - మేము ఎల్లప్పుడూ చెవులతో శుభాన్నే విందుముగాక అంటాడు వేదఋషి. భగవత్కథలు వినని చెవులు చెవులు కావు, పాములు దూరే బిలాలు అంటుంది భాగవతం. కనుక భగవత్కృపవల్ల తాను లౌకిక విషయాలు వినడం మానివేసి భగవత్ తత్త్వాన్ని వినడానికి ఇష్టపడతారు. చెవిటివాడు, వినడం అంటే అదే!

భగవత్కృపవల్ల లౌకికంగా బీదవాడు ధనసంపత్తిని పొందడం గొప్పతనం కాదు. కటిక బీదరికంలో ఉన్నా, ఆధ్యాత్మిక ధనసంపత్తిలో సంపూర్ణ మనశ్శాంతిలో తృప్తిగా జీవించడమే ఇక్కడ చెప్పబడిన విషయం.

2) భగవంతుని నిర్గుణరూపాన్ని వర్ణించలేము. తియ్యటిపండు తిన్న మూగవాడికి అది మనస్సులో ఎంతో నచ్చవచ్చు. అలాగే నిర్గుణబ్రహ్మప్రాప్తి ఆనందం కూడా ఎంతో ఉత్కృష్టమైనది. నిరంతరం హద్దులు లేని ఆనందాన్ని ప్రదానం చేస్తుంది ఆ అనుభూతి. నిర్గుణబ్రహ్మ, మనస్సు వాణి ద్వారా అగ్రాహ్యము, ఇంద్రియాతీతము ; దానిని పొందినవాడే దానిని తెలుసుకొనగలడు. (దానినుండి ఉత్పన్నమైన ఆనంద, జ్ఞాన అనుభూతులను మనుష్యుడు అభివ్యక్తం చేయలేడు). దాని రూప, ఆకార, జాతి, తర్కరహితమైనవి. ఇలా నిరాలంబనమైన తత్త్వధ్యానానికి ఎక్కడికి పరుగెత్తాలి? కనుక నిర్గుణబ్రహ్మ విచారణ దృష్టికి అన్ని రకాలుగా అతీతమని గ్రహించి, సూరదాసు తన పదాలతో సగుణరూప గానమే చేస్తున్నాడు.

నిర్గుణ బ్రహ్మ సాక్షాత్కారమైన తరువాత ప్రవచనా తత్పరులై, ప్రవృత్తులై ఈ లోకంలో విహరించినవారే చాలా తక్కువ. "భవతే నాతివాది" - తత్త్వాన్ని ఎరిగినవాడు మాట్లాడడు అంటుంది ఉపనిషత్తు. ఆనందసాగర డోలికలలో తేలి ఆడే ఆ మహాయోగికి, ఉన్మత్తుడై గాలిలా విహరించే మహానుభావుడికి, ప్రపంచభావం ఉండటమే కష్టం. రామకృష్ణ పరమహంస ఒక చక్కని కథ చెబుతారు ఈ విషయంలో. ఎత్తయిన ప్రాకారం వెనుక ఏముందో చూద్దామని వచ్చిన ముగ్గురు వ్యక్తులు నిచ్చెన వేసుకుని ఒకరి తరువాత ఒకరు ఎక్కారు. మొదటివాడు, రెండవవాడు ఆనందం పట్టలేక అవతలివైపు దూకేశాడు. మూడవవాడు ఆనందాన్ని, రెండవవైపుకు దూకాలనే ప్రేరణను బలవంతంగా ఆపుకుని, ఇటువైపున ఉన్నవారికి ఆ మధుర విషయాలు చెప్పడానికి తిరిగివచ్చాడు. మరి అలా తిరిగివచ్చినవారు కూడా ఆ నిర్గుణతత్త్వాన్ని ఏమని వర్ణించగలరు? వ్యతిరేక పద్ధతి ద్వారా ఈ శరీర, మనో, బుద్ధి మొదలైన ఉపాధులు తాను కాదని, ఈ కనిపించే ప్రపంచం తాను కాదని అంటాడు. అన్వయం పేరుతో

WWW.MOHANPUBLICATIONS.COM

మళ్లీ అది స్థూలమూ కాదు, సూక్ష్మమూ కాదు అని అంటారు. గ్రహించలేని, చింతించలేని ఆ తత్వం దగ్గరగా లేదు, దూరంగా లేదని, పరుగెత్త గలదని, పరుగెత్తలేదని మళ్ళీ వర్ణించ ప్రయత్నిస్తూ విఫలమౌతారు. ఐదుగురు స్త్రీలు, నిర్గుణ బ్రహ్మ దర్శనార్థం వెళతాము, మాకెవరినన్నా తోడు పంపమని సృష్టికర్తను అడిగారట. స్త్రీలతో పురుషుణ్ణి తోడిచ్చి పంపడం ఇష్టంలేక ఒక నపుంసకుణ్ణి తోడిచ్చి పంపాడట ఆ విరించి. వెలుతురు ఉన్నంతవరకు బీరాలు పలుకుతూ నేను మీకు రక్షకుణ్ణి, మార్గదర్శకుణ్ణి, బ్రహ్మతత్వం వరకూ మిమ్మల్ని చేర్చే ధీరుడిని అంటూ వచ్చిన ఆ నపుంసకుడు అంధకారం ప్రారంభం కాగానే మార్గమధ్యంలో పారిపోయాడు. స్త్రీలు ఒంటరిగా ముందుకు వెళ్లే ధైర్యం లేక తిరిగివచ్చారట. ఇంద్రియాలే స్త్రీలు, మనస్సే నపుంసకుడు. ఇంద్రియాలకు మనస్సుకు అందని తత్వాన్ని వర్ణించడం ఎలా? నిర్గుణతత్వాన్ని చేరినవారినెవరినీ పరమాత్మ వెనుకకు తిరిగి రానివ్వడు. శూన్యమై అద్వితీయమైన తత్వంలో అహంతత్వానికి అతిరిక్తమైనది ఇంకొకటి లేదని, గోలోకంలోని రాసకృ(నృ)త్యాలు గానీ, సాకేతంలోని భక్తుల ఆనందంగానీ లేవని వచ్చినవారు ఎక్కడ చెబుతారో అని భయపడి భగవంతుడు వారిని రానివ్వడట. కనుక రసతమము, రసప్రధానము, మనో ఆహ్లాదము కలిగించే సగుణతత్వాన్నే వర్ణించ పూనుకున్నానంటున్నారు భక్తశిఖామణి సూరదాస్.

3) ఓ పరమాత్మా! నీకొరకు సాధన చేయలేకపోతున్నానయ్యా! ఏం చేయను? నీ ప్రబలమైన మాయ, మనస్సును భ్రమింపజేస్తోంది. నేను సత్సంగానికి వెళ్లినప్పుడు మాత్రం మనస్సు స్థిరమౌతుంది. కాని ఏవిధంగానైతే స్నానం చేసి వచ్చిన ఏనుగు, తొండంతో మళ్ళీ మట్టి ఎత్తిపోసుకొని తన సహజస్వరూపాన్ని పొందుతుందో, అదే విధంగా ఈ మనస్సు కూడా సత్సంగం నుండి రాగానే సహజ చంచలస్వభావానికి లోనవుతుంది. ఏ విధంగానైతే నటకుడు ధనంకొరకు అనేక వేషాలు వేసి నటిస్తాడో అలాగే నేను సాధు సత్పురుషుల వేషం ధరించి 'నేను సాధువును సాధువును' అంటూ ఇతరుల ధనాన్ని హరిస్తూ ఉన్నాను. ఓ స్వామీ! నీ సాధన ప్రారంభిస్తా, కానీ చెయ్యలేక పోతున్నాను. నా మనస్సులో ఇంకేవో అన్యభావాలు ఉత్పన్నమౌతుంటాయి. చివరికి సూరదాసుగారు భగవంతుని మాయ ఎంతో బలమైనది, నన్ను తప్పుత్రోవలో పడవేస్తున్నది అని అంటారు.

సూరసారభంలోని ఈ పుష్పం, కపటం విడిచిన ఒక సాధకుడి హృదయ గ్లానికి ప్రతిబింబం. ఓ హృదయేశ్వరా! నాలో నీ సాధనా సంకల్పం లేదనబోకు. సంకల్పం అయితే ఉంది కానీ ఏం చేయను? నువ్వు సృష్టించిన ఈ మాయా ప్రపంచం నన్ను పిచ్చివాణ్ణి చేస్తున్నది. ఈ అందమైన, ఆకర్షణీయమైన విషయ

వస్తువులు నన్ను వెర్రివాణ్ణి చేస్తున్నాయి. మనం గాలిని ఏ విధంగా బంధించలేమో అలాగే నా మనస్సును కూడా నేను బంధించలేకుండా ఉన్నాను .... స్వామీ! అసలు నన్ను ఈ ప్రపంచ ఆకర్షణ, సాధనకు కూర్చోనివ్వదు. కూర్చున్నా మనస్సు వెయ్యి స్థలాలకు తిరిగివస్తున్నది. కష్టపడి దీన్ని నిగ్రహిద్దామని ప్రయత్నిస్తే నిద్రలోకి జారుకుంటుంది. తెల్లవారుఝామున బ్రాహ్మీ ముహూర్తంలో లేచి నిన్ను ధ్యానించాలని అనుకుంటూనే పడుకుంటాను. కానీ మనస్సు మేల్కొనడానికి ఇష్టపడదు, ఇంకొక అరగంట పడుకోమంటుంది.

వాలి అనే కర్మ వెంటబడగా సుగ్రీవుడనే జీవుడు స్థిరత్వం లేక ప్రపంచం అంతా తిరుగుతున్నాడు. ప్రపంచమంతా తిరిగాక అతనికి తెలిసింది - కర్మ అంతటా వ్యాపించినా ఒక్క సత్సంగంలో (ఋష్యమూక పర్వతంపైన) మాత్రమే అది ప్రవేశించలేదని తెలుసుకొని అక్కడ విశ్రమించాడు ఆ జీవుడు. కాని అక్కడి నుండి బయటకు వచ్చిన మరుక్షణం మళ్లీ కర్మచేత చావుదెబ్బలు తినక తప్పలేదు. ఇదే విషయం చెబుతున్నారు సూరదాసుగారు. సత్సంగంలో ఉన్నంత వరకు నా మనస్సు స్థిరంగా ఉంటుంది. కాని మళ్లీ బయటికి రాగానే యథావిధి. మరి దీనికి శాశ్వతమైన మందు ఏమిటి? అంటే స్వయంగా రాముడే కర్మ అనేవాలిని సంహరించి, సుగ్రీవుడనే జీవుడి చంచలత్వం వదిలించి ఆత్మ సామ్రాజ్యంపై పట్టం కట్టగలడు.

కాని జీవుడు ఇంకా ఆ స్థితికి చేరలేదు. లోపలి స్థితి ఎలా ఉన్నా బయటికి మాత్రం జీవుడు సాధువు వేషం వేశాడు. మాటిమాటికి తాను సాధువునంటాడు కూడా. వీరిలో కూడా రెండు రకాలు - సాధకులై ఒకపక్కన అరిషడ్వర్గాలు దాటడానికి ప్రయత్నిస్తూ, దంభం లేకుండా, స్పష్టంగా అందరికీ తానున్న స్థితిని చెప్పుకునేవారు. ఇక రెండవవారు, డాంబికులై సాధనారహితులై తామే అవతార పురుషులమని ఇతరులకు ముక్తినివ్వడానికే పుట్టామని ప్రకటించేవాళ్ళు. కలికాలంలో రెండవరకంవారు పెరిగిపోయారు. నటుడు డబ్బుకోసం ఏ విధంగానైతే అనేక వేషాలు వేసి అభినయాలు చేస్తాడో, అలాగే ఈ సాధువుల రూపంలో నున్న దొంగలు కూడా అంతే. వారి గురించి శంకరాచార్యులవారు ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నారు.

తలముండనం చేయించుకున్నవాడొకడైతే, జడలు పెంచుకున్నవాడొకడు. కాషాయవస్త్రాలు కట్టుకొని ఎన్నో వేషాలు వేసే ఆ మూఢులు, చూస్తూ కూడా ఆ పరమాత్మ తత్వాన్ని చూడలేరు. ఇవన్నీ పొట్టనింపుకోవడానికి వేసిన వేషాలే.

కడుపు నింపుకోవడానికి కాకపోయినా, కీర్తిప్రతిష్ఠలకొరకో, ఆశ్రమం లాంటి స్థిరాస్తులకొరకైనా వీరు ఇలా చేస్తుంటారు. తులసీదాసుగారు కలికాలంలో

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


తాపసులు ధనం వెనుకవేస్తే (కూడబెడితే) గృహస్తులందరు దరిద్రులవుతారు అని అంటారు. భార్య గతించింది, ధనసంపత్తి కరిగిపోయింది, కనుక తల గొరిగించుకొని సన్యాసి అయ్యాడు. ఇదీ ప్రస్తుత దొంగసన్యాసుల (సాధువుల) పరిస్థితి. మరి ఇదే నిజమైతే, నిజమైన సాదువులు కూడా వేషాలు వేసుకు తిరగడం ఎందుకు? భక్తి మానసికమే కాని శారీరకం కాదు కదా! అంటే సాధువుల దుస్తులు, వారి వేషభాషలు వారికి మానసికంగా సహాయపడతాయి. తాము సాధనాపథంలో ఉన్నామని కనుక కూడని పనులు చేయకూడదని, ఆ వేషభషలే వారిని హెచ్చరిస్తూ ఉంటాయి. అంతేగాక ఇతరుల నుండి కూడా అవి వారిని రక్షిస్తూ ఉంటాయి.

కనుక సాధకుడు సహకారీ వేషభూషణాలు వేసుకోక తప్పదు, సాధనా చేయక తప్పదు. బలవత్తరమైన భగవత్ మాయాజాలంలో పడి సాధన చేయలేనప్పుడు, సంపూర్ణ శరణాగత స్థితిలో ఆ అనంతకోటి బ్రహ్మాండనాయకుడికి తన హృదయగ్లానిని వినిపించుకొనక తప్పదు.

స్థిరత్వం లేని సంసారంలో పడి పిచ్చిగా భ్రమించే మనస్సునుద్దేశించి సమర్థరామదాసుగారు ఈ విధంగా అంటారు -

"ఈ మనస్సునిండా వికారాలే ; స్థిరత్వమే లేదు, ఇది సంసారంలో పడి పిచ్చిగా భ్రమిస్తుంది. నాచేత చేయరాని పనులన్నీ చేయిస్తుంది. అయినప్పటికీ దీనికి ఏవగింపు లేదు.. ఓ రామా! నీవు లేనిది నేను కడతేరలేను.

**4)** వాసుదేవుని మహిమ అవర్ణనీయం. ఆయన ఈ జగత్తుకు తండ్రి, స్వామి, గురువు కనుక ఆయన తన భక్తుల దుష్టత సహిస్తారు. భృగువుయొక్క చరణ ఆఘాతం తన హృదయముపై సహించి అందరినీ ఆనందింపజేసే మాటలన్నారు. కాని సహనశీలత లేని శివ, బ్రహ్మలు తమను అవమానించిన భృగువును దండించటానికి వెళ్లారు. వాసుదేవుడు చూపించిన మిత్రస్థితి ఏ ఇతర దేవతలలోనూ కనిపించదు. ప్రతిఫలాన్ని ఇచ్చగించకుండానే ఆయన ఉపకారం చేస్తాడు. స్వార్థరహిత సౌహార్ద్రభావాన్ని కలిగి ఉంటాడు ఆయన. రావణుడి చిన్న తమ్ముడైన విభీషణుడిలో ఆయన భరత (సోదర) భావం ఉంచి కలిశాడు. రాక్షసుడొకడు బక (కొంగ) రూపంలో తనను చంపడానికి రాగా వానిని కూడా తాను స్వర్గానికి పంపాడు. సూరదాస ప్రభువు భక్తులనుండి ఏమీ పుచ్చుకో కుండానే తన సర్వస్వం ఇచ్చివేస్తాడు. ఈ విధంగా యదువంశ శ్రేష్ఠుడైన శ్రీకృష్ణుడు ఉదారస్వభావుడు.

"మనస్సు అందుకోలేని, కండ్లు చూడలేని, వాక్కు పనిచేయని ఆ పరమాత్మను వర్ణించడం ఎలా?" అంటుంది ఉపనిషత్తు. పోనీ భగవంతుని

సగుణలీలలన్నా వర్ణిద్దామంటే, ఆయన సగుణ నామాలన్నీ ఉచ్చరిద్దామా అంటే శక్తి చాలడంలేదు. అదే విషయాన్ని తులసీదాసుగారు ఈ విధంగా అంటున్నారు-

"రాముడు అనంతుడు, ఆయన గుణాలు అనంతం, జన్మలు అనంతం, కర్మలు నామాలు కూడా అనంతమే. మరి అంతమే ఎరుగని ఆ తత్వాన్ని వర్ణించడం ఎలా? ఆ పరమాత్మయే ఈ సంపూర్ణ జగత్తుకు తండ్రి, గురువు, స్వామి. పోతే మరి తాత ఎవరండి? కార్యకారణ సంబంధంలో ఈ ప్రశ్న వస్తుందని ఎరిగినవాడై వేదవ్యాసులవారు తల్లి, తండ్రి, తాత అన్నీ ఆ పరమాత్మయే అంటున్నారు. కారణరహిత కారణం ఆయనే. ఆయనే జగద్గురువు. తన సంతానం యొక్క దుష్టత్వాన్ని తల్లి ఎలా సహిస్తుందో అలాగే ఆ పరమాత్మ కూడా తన భక్తుల దుష్టత్వాన్ని సహిస్తాడు. పాలు ఇస్తున్నప్పుడు పిల్లవాడు తల్లిని జుట్టు పట్టుకొని లాగినా, తండ్రిపైకి ఎక్కి తొక్కి మీసాన్ని లాగినా తల్లిదండ్రులు వాటిని సహించి ఆటగా స్వీకరిస్తారు. అలాగే తన ఓర్పును పరీక్షించవచ్చిన భృగువును ఆదరించటమే కాదు, ఆ సాధువుయొక్క పాదచిహ్నాన్ని శాశ్వతంగా తన హృదయంపైన గ్రహించాడు. ఆహా! సాధువులపట్ల ఆయనకెంత ప్రేమ!

ఇక విభీషణుడి విషయంలో తులసీదాసుగారీ విధంగా అంటారు - విభీషణుడు తనలోని నాలుగు లోపాలను చెబుతున్నాడు. 1) నా జన్మ సరియైనది కాదు - నేను పుట్టింది నిశాచరవంశం ; 2) జన్మతో అందరూ శూద్రులే అంటారు కనుక పోనీ కర్మద్వారానైనా పవిత్రులు కావచ్చు కదా అంటే దేవతలను బాధించడమే మా పని ; 3) ఎటువంటి దుష్కర్మలు చేస్తున్నప్పటికీ సత్సంగం వల్ల ఎంతటి దుర్మార్గులయినా బాగుపడతారు కదా అంటే, స్నేహం చేస్తున్నది దశకంఠుడితో. 4) సరే ఇవన్నీ ఎలా ఉన్నా సత్కార్యం చేయాలని, లేదా బాగుపడాలని హృదయంలోనైనా ఉంటే ఏనాటికైనా బాగుపడతాడేమో అంతే, తమోగుణ ప్రధానమైన శరీరం కనుక, గుడ్లగూబ చీకటిని ఇష్టపడినట్లుగా తనకు పాపంపైననే ప్రీతి అంటున్నాడు విభీషణుడు. అయినా ఏ అర్హతలు లేనివాణ్ని ఆదరించి తన సోదరుడు, తనకు అత్యంత ప్రియుడైన భరతుడితో సమానస్థాయిని కల్పించాడు రాముడు విభీషణుడి నుండి ఇంక ఏ ప్రతిఫలాన్ని ఇచ్ఛగించలేదు.

కొంగరూపంలో వచ్చిన రాక్షసుణ్ణి చంపే లీల, దంభనాశనం. తెల్లగా సత్వగుణమంతా పోతపోసినట్లుగా కనిపించే ఆ కొంగ కృష్ణుణ్ణి కబళించాలనే ఉద్దేశ్యంతో వచ్చింది. అంతా కృష్ణనామాన్ని ముఖంలో పెట్టుకుంటే, ఆ కొంగ కృష్ణుణ్ణే ముఖంలో దోచుకోప్రయత్నిస్తుంది. హృదయంలో దంభం దాచుకున్నవారు పరమాత్మను బంధించలేరు. అహంకారాన్ని విడిచి పుత్రవాత్సల్యంతో యశోద మాత్రమే బంధించింది. సాధకుడు సరియైన పద్ధతిలో సాధన చేయకపోయినా

భగవంతుడు ఆదరిస్తాడు. దంభంతోనైనా పరమాత్మను తనలో దాచుకుందామని ప్రయత్నించింది కనుక ఆ కృపామయుడు ఆ కొంగకు కూడా ముక్తినిచ్చాడు. శ్రీకృష్ణుని ఉదారస్వభావానికి ఇలా ఇంకెన్నో ఉదాహరణలు ఇవ్వగలం.

5) నిర్ధనులమైన మాకు రాముడే ధనం. ఈ ధనాన్ని దొంగలు దొంగిలించలేరు, ఇది తరగతు. పైగా ఇది కఠిన పరిస్థితులలో పనికివస్తుంది. ఇది జలంలో మునగదు, దీనిని అగ్ని దహించలేదు. అన్ని సుఖాలు ఇచ్చే ఆ వైకుంఠనాథుడు సూరదాసుకు సుఖభాండారమే.

జీవితాంతం పాపం చేసినవాడికి చివరికి పనికొచ్చిన ధనం ఈ రామనామమే. తక్కిన ధనాలన్నీ అశాశ్వతం. ఈ రామధనమే శాశ్వతం. అందుకే కబీరుదాసంటారు -

ఓ మనసా! జగత్తు అంతా ధనహీనమైనదే. లోకంలో ఎవడూ ధనవంతుడు లేడు. రామనామమనే ధనమెవడివద్దనయితే ఉంటుందో వాణ్ణే ధనవంతుడిగా ఎరగండి.

జాగ్రదవస్థలో, నిద్రావస్థలో, లేస్తూ కూచుంటూ నిరంతరం రామనామాన్ని జపించు. మృత్యువు సమీపించినప్పుడందరూ నిన్ను విడిచిపెట్టి వెళ్లేవారే కానీ నీ వెంట ఎవరూ రారు. ఈ రామనామమనే మహాధనం ముందు పరశువేదిరాయి (తన స్పర్శతో ఏ లోహాన్నయినా బంగారం మార్చేస్తుంది) కూడా ఎందుకు పనికిరాదు.

రామనామం నీటిలో మునగదు, తానుమునగకపోగా తనపై ఆధారపడ్డ రాళ్లనే మునగకుండా చేసింది. సేతుబంధన సమయంలో రామనామ ప్రభావంతో నీటిపైన రాళ్లే తేలితే ఇంక రామదాసులు ఎందుకు తేలరంటున్నాడు తులసీదాసు.

రాముడు స్వయంగా సముద్రం దాటాలంటే కోతులను ఎలుగుబంట్లను సహాయముగా తీసుకొని ఎంతో శ్రమపడవలసి వచ్చింది. కాని రామనామం వినిపించినంత మాత్రాన భవసాగరమే ఎండిపోతున్నది. కనుక నాకు రామునికన్నా రామనామమే గొప్పదనే ఆలోచన మనస్సులో కలుగుతున్నది.

లంకాదహన సమయంలో విభీషణుడికి, హనుమంతుడికి, అగ్ని ఎటువంటి హాని చేయలేకపోయింది. పాతివ్రత్య పరీక్షా సమయంలో రామనామాన్ని స్మరించి అగ్నిలో ప్రవేశించిన కారణాన సీతాసాధ్వి కూడా సురక్షితంగా బయటికి రాగలిగింది. భగవన్నామ స్మరణ చేస్తూ అగ్నిలో ప్రవేశించిన భక్తనందనార్ సురక్షితంగా బయటకు రాలేదా? కలికాలంలో కూడా రామనామానికి అంతే మహత్తు ఉన్నదని చెప్పడానికి ఈ నిదర్శనం చాలదా?

ఈ అనంతకోటి బ్రహ్మాండాలలో లభించే ఏకైక రత్నం రామనామమనే రత్నం. అన్నిశాస్త్రాలయొక్క సారమే ఈ రామరత్నం. జీవన సమరంలో విజయం

ప్రసాదించే రత్నం ఇది. ఇదే అందరి హృదయాలలో ఆత్మస్వరూపంగా వెలుగొందుతున్న సచ్చిదానంద రత్నం. దశముఖుణ్ణి సంహరించిన, దానవులను మట్టుబెట్టిన రత్నం ఇదే. అటువంటి ఈ రఘుకులంలో పుట్టిన రత్నం నన్ను రక్షించుగాక!

రామనామం తరగని నిధి - అగ్ని దీన్ని దహించలేదు అనే సూరభావానికి ప్రతిబింబం సంస్కృత భాగవతంలో కన్పిస్తుంది. అగ్నిలో దహించబడని ప్రహ్లాదుడిని, హిరణ్యకశిపుడు నీవేమైనా మాయలు నేర్చావా? మూలికలు తిన్నావా? ఇది ఎలా సాధ్యం? నీవు ఏ కారణాన అగ్నిలో దహింపబడలేదు అని అడిగిన ప్రశ్నకు ప్రహ్లాదుడి ఈ విధంగా సమాధానమిచ్చాడు -

రామనామం జపిస్తే ఇక భయం సమీపిస్తుందా! అది సర్వపాపాలను పోగొట్టగల ఆయుధం - చూడు తండ్రీ! నా శరీరానికి అగ్ని, చల్లదనాన్ని ఇస్తున్నాడు.

6) రామ శరణాగతి చాలా గొప్పది. శరణన్నవారిని పరమాత్మ విడిచిపెట్టడు. 'కృప' అనే కోటలో వారిని ఉంచి రక్షిస్తాడు. భగవంతుని సభలో అందరూ సమానస్థానాలలో కూర్చుంటారు. అక్కడ ఎవరు పెద్ద? ఎవరు చిన్న? సూరదాసు అంటారు - పరుసవేది యొక్క స్పర్శ తగలగానే ఏ విధంగా లోహాలయొక్క దోషాలు పోయి అన్నీ బంగారమైపోతాయో, అదే విధంగా రామనామంలో మనస్సు పెడితే (భగవంతుణ్ణి శరణు వేడితే) ఎటువంటి పాపి కూడా సాధువైపోతాడు.

"నిర్బలకే బలరామ్" - నిర్బలులయొక్క బలము ఆ రాముడే. వాలిని చూసి గడగడలాడే సుగ్రీవుడు, సింహంలాగా అయి వాలిని ఎదుర్కొన్నాడు.

ఓ సర్వేశ్వరా! నాకు ధర్మమేమో తెలియదు. ఆత్మజ్ఞానం కూడా లేదు. స్వామివారి పాదాలపైన భక్తి కూడా లేదు. ఇంకా చెప్పాలంటే నా వద్ద ఏమీ లేదు కనుక మీ పాదారవిందాలలో శరణు కోరుతున్నాను. సంపూర్ణ శరణాగతిని పొందిన ఆంజనేయుడు ఈ రోజు స్వామితో సమానంగా పూజనీయుడైనాడు. స్వయంగా రాముడే హనుమంతుణ్ణి పొగిడాడు. "నువ్వు నాకు భరతుడితో సమానమయ్యా" అన్నాడు. వెయ్యితలలవాడైన ఆదిశేషుడు కూడ నీ యశాన్ని గానం చేశాడు." ఆ మాట అంటూ హనుమంతుణ్ణి శ్రీరాముడు కౌగలించుకున్నాడు. తమ్ముడా భరతా! మనం ఈ ఆంజనేయుడి ఋణం ఏనాటికీ తీర్చుకోలేమయ్యా అని స్వయంగా భరతుడితో అన్నాడు.

నాయనా! నీవు అద్భుత కార్యాలతో నన్ను సేవించావు. వాటిలో ఏ ఒక్కదాని నుండీ ఋణవిముక్తుణ్ణయ్యే అవకాశం నాకు లేదు.

నీ ఒక్కొక్క కార్యానికి ఒక్కొక్క జన్మ సమర్పించినా ఋణవిముక్తుణ్ణి కాలేను.

WWW.MOHANPUBLICATIONS.COM

ఓ హనుమా! నీవు నాకు లక్ష్మణుని కన్నా రెండింతలు ప్రియుడవయ్యా అన్నాడు రాముడు. రాముని చరణాలు హృదయాన, అభయహస్తం శిరస్సుపైన, నామం నాలుకపై ధరించిన ఆంజనేయస్వామి సముద్రలంఘనం, లంకాదహనం, సంజీవని పర్వతోద్ధరణ లాంటి అనేక మహత్కార్యాలు చేయగలిగాడు.

విభీషణుడు శరణు కోరగా అతణ్ణి వెంటనే లంకారాజ్యాభిషిక్తుణ్ణి చేశాడు. మరి ఈ సమయంలో రావణుడే వచ్చి శరణుకోరితే ఏం చేస్తారని హనుమంతుడు ప్రశ్నించగా, కృపాళువైన రామచంద్రుడు నవ్వి, అదే గనుక జరిగితే ఓ హనుమా! అతడికి నేను అయోధ్యానగరాన్ని ఇస్తాను అన్నాడు. చూశారా రామశరణాగతి ఎంత గొప్పదో!

నేను బ్రాహ్మణుడనుగాను, క్షత్రియుడనుగాను, వైశ్యుడను గాను, శూద్రుడను గాను, బ్రహ్మచారినిగాని, గృహస్థుడనుగాని, వానప్రస్థుడనుగాని, సన్యాసినిగాని కాను. నిత్యము స్వయంప్రకాశకుడు, నిఖిల పరమానందపూర్ణుడు, అమృతసముద్రరూపుడు, గోపీజన వల్లభుడైన శ్రీకృష్ణుని పదకమలాలకు దాసానుదాసుణ్ణి అని చైతన్యమహాప్రభువులు అంటున్నారు.

భగవంతుని శరణుపొందినవారు, కుల మత ఆశ్రమ జాతి భాషా ప్రాంతీయ లింగ భేదాలు తొలగిపోయి ఏకమౌతారు. వారిది ఒకే జాతి, ఒకే కులం, వారికి సర్వం భగవంతుడే. భాగవతోత్తముల కులమతాలు ఎన్నేవారి కన్నా మూర్ఖులు లేరు ఈ ప్రపంచంలో. పరమాత్మ స్మరణలోనే అపవిత్రత అంతా తొలగిపోతుందని చెప్పడం లేదా శ్రుతి స్మృతి పురాణాలు - నీచకులంలో పుట్టిన చోఖామేళుడు, నందనార్, రోహిదాస్, కబీర్ గోరాకుంభార్ మొదలైన కలియుగ భక్తులందరూ పూజనీయులు కాలేదా?

నదియొక్క ప్రారంభాన్ని, మహానుభావులయొక్క పూర్వకర్మలను చూడవద్దంటారు. అతడు వ్యభిచారి, త్రాగుబోతు, కసాయివాడు, ఖూనీకోరు, ఎవరైనా కావచ్చు. ఒక్కసారి భగవన్నామమనే పరుసవేది తగలగానే అన్ని పాపాలు నశించి, వారంతా పసిడి బంగారమౌతారు. మనం తినేటప్పుడే కదా పదార్థాల యొక్క భేదాలు, పొట్టలోకి వెళ్ళాక ఇంకేమి భేదం? పూజ పూర్తి అయిన తరువాత, నేను చేసిన ఈ పూజలోని అనేక లోపాలకు ప్రాయశ్చిత్తంగా మూడుసార్లు భగవన్నామాన్ని ఉచ్చరిస్తున్నాను అనడంలేదా - కనుక భగవన్నామం, వ్యక్తి కర్మను, వాణిని, శరీరాన్ని, ఒకటేమిటి అన్నింటిని పవిత్రం చేస్తుంది.

7) గోపాలుడి గుణగానంలో కలిగే సుఖం ఇక ఏ ఇతర జప తపాలు చేయడంవల్లగానీ, కోట్లకొద్దీ పుణ్యతీర్థాలలో స్నానం చేయడంవల్లగానీ లభించదు. భగవత్ చరణకమలాలపై మనస్సు లగ్నం కాగా, ధర్మార్థ కామమోక్షాది చతుర్విధ

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


పురుషార్థాలలో ఏవి ఇచ్చినా కూడా స్వీకరించడు ఆ భక్తుడు. నందనందనుడు హృదయంలో నివసించడం మొదలిడగా మూడులోకాలను (వానిలోని అఖండ సంపత్తిని) తృణప్రాయంగా ఎంచడం మొదలెడతాడు ఆ భక్తుడు. ఇక ఆ తరువాత యమునానదీతీరాన్ని, వంశీవటాన్ని, బృందావనాన్ని విడిచి వైకుంఠానికి కూడా వెళ్ళడానికి ఇష్టపడడు. సూరదాసుగారంటున్నారు - భగవంతుని స్మరణ చేస్తూ ఉంటే, ఇక ఈ సంసార సాగరంలోకి వచ్చే పనిలేదు.

ధ్యానంలో మనస్సును ఏకాగ్రం చేయడం చాలా కష్టం. లక్షలకొద్దీ జపం చేయాలన్నా ఎంతో ఓపిక కావాలి. ఇక పుణ్యక్షేత్రాలు తిరగాలంటే శరీరంలో బలం, ఆరోగ్యం, డబ్బు, అవకాశం మొదలైనవెన్నో కావాలి. ఎన్నో వ్యయప్రయాస లకు ఓరిస్తేగాని పుణ్యక్షేత్రాలను దర్శించలేము. కాని భగవత్ లీలాగానంలో ఈ ఇబ్బందులేవీ లేవు. సంసారదుఃఖం నుండి దూరంచేసి, పరమాత్ముడిలో లీనం, లయం, తన్మనం చేసే క్రీడను లీల అంటారు. శ్రీకృష్ణుని లీలాచరిత్రను ఒక భక్తుడు వర్ణిస్తున్నాడు చూడండి -

ప్రాతఃకాల సమయం తూర్పున అరుణకాంతులు వెదజల్లబడుతున్నాయి. మందమందంగా నిర్మల యమునానదిపై నుండి చిలిపి పిల్లగాలులు వచ్చి గిలిగింతలు పెడుతున్నాయి. పక్షులు మధురంగా కోలాహలం చేస్తూ ఒక చెట్టుపైనుండి ఇంకొక చెట్టుపైకి వెళ్తున్నాయి. ఆ సమయంలో కృష్ణప్రేమలో పిచ్చిదైన గొల్లభామ ఒకతి ఏదో పనిమీద ప్రక్క ఇంటికి వెళ్ళింది. ఎన్నో రోజులుగా ఆవిడ నందనందనుడి రూపసౌందర్య దర్శన లాలసతతో వెఱ్ఱిదై, నల్లనయ్యను ధ్యానిస్తున్నది. హృదయనివాసికి తెలియదా ఆ విషయం! అందుకే వెన్న దొంగిలించే మిషతో ఆ గొల్లభామకు దర్శనమివ్వదలచి, చిలిపికృష్ణుడు ఆవిడ ఇంట్లో ప్రవేశించి వెన్నదుత్తలో చేయి పెట్టాడో లేదో, ఆ గొల్లభామ ప్రక్క ఇంటినుండి తిరిగి రానే వచ్చింది. ఇంకేముంది? వెన్నదొంగ దొరికిపోయాడు ఆవిడకు. కృష్ణుడెవరో తెలిసికూడా చిరుకోపం నటిస్తూ ప్రశ్నిస్తోంది ఆ గోపిక - చిరుమందహాసంతో భయరహితుడై జవాబిస్తున్నాడు కొంటెకృష్ణుడు - "ఎవరివోయి నీవు?", "కృష్ణుడంటారు నన్ను". "ఓహో అలాగా! సరే మంచిది కానీ మా ఇంట్లో ఎందుకు జొరబడ్డావు?" చతురశిరోమణి అయిన భగవంతుడు తన అలౌకిక ప్రతిభతో ఇలా అన్నాడు - "ఓ! ఇది మీ ఇల్లా? అరెరే! ఇంకా మా ఇల్లనుకున్నాను. ఏం చెయ్యను భ్రాంతిలో పడ్డాను". తనను తాను సమర్థించు కోవడానికి వేదాంత ఉపదేశం మొదలుపెట్టాడు జగద్గురువు. "అసలు ఈ సంసారమే ఒక పెద్ద భ్రాంతి. ఈ సంసారంలోని వివిధ జ్ఞానాలన్నీ భ్రాంతితో కూడినవే, భ్రాంతి బోధించేవే. భ్రాంతే ఈ సంసారానికి మూలం. అసలు

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


భ్రాంతి లేకుంటే ఈ సంసారంలో వ్యవహారం ఎలా నడుస్తుంది? కనుక నాకు భ్రాంతి కలగడంలో విచిత్రం ఏమీ లేదు''.

లీలామానుష విగ్రహుడి అపూర్వ వాక్చతురతకి ఆ గొల్లభామ ఆశ్చర్యపోయి, వచ్చే నవ్వుని బలవంతంగా ఆపుకున్నది. మళ్ళీ ఈ విధంగా ప్రశ్నించింది - "అది సరే, ఓ కృపానిధానా! మరి తమరు వెన్నదుత్తలో చెయ్యి ఎందుకు పెట్టారుట?'' దీనికి కూడా భ్రాంతో లేక దాని మేనత్తో కారణమా?'' తడుముకోకుండా తన అలౌకిక చాతుర్యంతో అన్నాడు "ఆ! ఆ! నిజమే ఈ విషయంలో కూడ నేను భ్రాంతిలో పడ్డాను. ఈ దుత్తలోకి చీమలు ప్రవేశించినా యనుకున్నాను. వాటిని తీసివేద్దామని చెయ్యి పెట్టాను''. కృష్ణుడి వాక్చతురతకు అవాక్కయి, మళ్లీ సర్దుకొని గోపిక ఇలా ప్రశ్నించింది - "చాలా బాగుందయ్యా హృదయవల్లభా! నీ జవాబు, కానీ నిద్రిస్తున్న మా పిల్లలను నువ్వు ఎందుకు లేపినట్లు? దీనికి కూడా భ్రాంతో లేక దాని మేనత్త కూతురో కారణమా? నల్లనయ్య తన ఎఱ్ఱటి పెదవులగుండా తెల్లని పలువరుస తళుక్కుమనగా నవ్వుతూ "నిజంగా నువ్వు చాలా తెలివైనదానివి ; వీటన్నిటికీ భ్రాంతే కారణమని ఇట్టే గ్రహిస్తున్నావు. మీ లేగదూడ కట్టు తెంచుకొని ఎక్కడికో పారిపోయిందనుకున్నాను. దానిని వెతికి తేవడానికే మీ వాణ్ణి లేపాను. (అసలు నిజానికి జరిగిందేమిటంటే, ఉట్టిపైనున్న వెన్నదుత్తను అందుకోలేక నిద్రిస్తున్న గొల్లపిల్లవాణ్ణి లేపి, వాణ్ణి వంగి నిలుచోమని, వాడి వీపుపైనెక్కి వెన్నదుత్త కిందికి దించాడు. అందుకే దొంగతనంలో ఆలస్యమై పట్టుబడ్డాడు). ప్రేమ విహ్వాలురాలైన గోపిక కృష్ణుడిని ఎత్తుకొని ముద్దాడి, ఎక్కడ నేర్చావయ్యా ఇన్ని మాటలు అన్నది. ఈ విధంగా ఆ గోపికతో వినోదపూర్ణమైన సంభాషణ చేస్తున్న ఆ శ్రీహరి మనందరినీ రక్షించుగాక అంటున్నాడు కవి.

చూడండి - మధురమైన ఇటువంటి లీలల్లో ఎటువంటి ప్రయత్నము, సాధనా ప్రయాస లేకుండానే ఇటు ప్రవచనకారుడు, అటు శ్రోత ఇరువురు విలీనమౌతారు. ఎన్ని జపాలు, తపాలు, ధ్యానాలు చేస్తే కలుగుతుంది ఆ భావసమాధి. అందుకే దశమస్కంధాన్ని 'నిరోధం' అన్నారు వ్యాసభగవానుడు. అంటే ఈ స్కంధం, మనస్సు అన్యవిషయాలపైకి వెళ్లకుండా నిరోధించి, పరమాత్మలోనే లయించేలా చేస్తుంది, పవిత్రం చేస్తుంది హరికథ.

హరియొక్క కథలలో రతిపొందేవారినీ, చెప్పేవారిని, వినేవారిని, వీటిని గురించి ప్రశ్నించి తెలుసుకునేవారిని, అందరిని పవిత్రం చేస్తాయి. ఇది భవ (సంసార) రోగానికి మందు. మందంటే చేదుగా ఉంటుందనుకోకండి. శ్రవణం చేస్తే చిత్తానికి ఆనందాన్ని కలుగజేస్తుంది (అంటే తియ్యగా ఉంటుంది).

ముముక్షువులు కోరుకునే పదమది. ఆ హరియొక్క స్తుతిని ఒక కసాయివాడు (కర్మిష్టులు) తప్ప తక్కినవారంతా వినడానికి ఇష్టపడతారు. విననివారంతా ఇక చెవిటివారేనంటారు పోతనగారు.

"ఎవడు పరమ రహస్యమైన ఈ భగవద్గీతను భక్తులను బోధిస్తాడో అతడు నాపై భక్తిగలవాడై నన్ను పొందుతాడు అనటంలో సందేహం లేదు''. ఈ విధంగా భగవత్ గుణగానం చేసిన భక్తులకు మనస్సు పరమాత్మలో లగ్నం కాగా వారు ఇక ఏమీ కోరరు.

నాకు ధర్మార్థకామాలలో రుచి లేదు (కోరిక లేదు), నేను నిర్వాణగతిని (మోక్షస్థితిని) కోరుకోను. జన్మజన్మలకు శ్రీరామచరణ కమలాలపై భక్తి మాత్రమే నాకు కావాలి ; అని భరతుడి పాత్రద్వారా తులసీదాసుగారు కోరుకుంటున్నారు.

జగన్నాథా! నేను ధనాన్ని, జనాన్ని (సంతానం), అందమైన స్త్రీని లేదా కావ్యాన్ని పాండిత్యాన్ని కోరడం లేదు. పరమేశ్వర స్వరూపుడవైన నీయందు జన్మజన్మాంతరాలకు కారణరహిత భక్తి కలుగుగాక అంటున్నారు శ్రీకృష్ణచైతన్య మహాప్రభువులు.

భగవంతుడు హృదయంలో నివసిస్తున్న కారణాన వారికి ఈ లౌకిక సుఖాలు, సంపత్తులు అన్నీ గడ్డిపరకతో సమానంగా కనిపిస్తాయి.

యమునాతీర నిర్మల తీరాలలో, బృందావన సుందరారణ్యాలలో వేణువూదుతూ, బలరామాది సుదామాది గోపకులతో కూడి చరిస్తున్నట్లు నిన్ను హృదయంలో భావిస్తూ, ఉన్మత్తుడిలాగా ఓ నా ప్రాణనాథా! మనోహరా! చిత్తచోరా! శ్రీకృష్ణా! అని అరుస్తూ జీవితకాలమంతా నిమిషంగా ఎప్పుడు గడుపుతానో కదా!

ఈ విధంగా బృందావన్నే సర్వంగా భావించేవాడు వైకుంఠానికి వెళ్ళడానికి ఇష్టపడడు. శ్రీరామచంద్రుడు అవతారం చాలించి సాకేతపురానికి వెళ్లిపోతూ అయోధ్యావాసులందరినీ తీసుకువెళ్లాడట కానీ ఆంజనేయస్వామి మాత్రం రామకథాశ్రవణ లాలసతో ఇక్కడే మిగిలిపోయాడంటారు.

చివరికి సూరదాస్ అంటారు - భగవన్నామస్మరణ చేస్తే ఇక మళ్లీ ఈ జనన మరణ చక్రంలోకి వచ్చే పనిలేదు. భక్తుడు తనంతట తాను ఇష్టపడిగాని లేక భగవత్ అవతార సమయంలోగానీ రాదలచుకుంటే వస్తాడే గాని లేకుంటే అతనికి సంసారబంధం లేదు. మరి జ్ఞానంవల్లే ముక్తి అంటుంది కదా శాస్త్రం అని అనుకోవలసిన పనిలేదు. నామస్మరణ ద్వారా స్వరూపజ్ఞానం కూడా కలుగుతుంది. అన్నిటికీ ఇదే మొదటిమెట్టు అని చెబుతున్నారు సూరదాస్. "కలౌ కేశవ కీర్తనాత్'' కలియుగంలో కేశవకీర్తనవల్లే ముక్తి.

8) ఘోరసంకటంలో పడిన పక్షి, భగవాన్! ఈసారి నన్ను రక్షించు అని ప్రార్థిస్తోంది. ఈ అనాధవృక్షంయొక్క శాఖపై కూర్చొని ఉన్నాను. వేటగాడు

WWW.MOHANPUBLICATIONS.COM

నాపై బాణం ఎక్కుపెట్టాడు. వాడి భయంతో నేను పైకెగురుదామంటే ఆకాశంలో ఒక గ్రద్ద నన్ను సంహరించడానికి సిద్ధంగా ఉంది. రెండువైపులనుండి ప్రాణం సంకటంలో పడింది. ఎవరు దీని ప్రాణాలను రక్షించగలరు? (ఈ విధంగా భగవంతుడిని స్మరించగా) వేటగాణ్ణి సర్పం కాటువేసింది. చేతిలో సంధించిన బాణం విడిపోయి వెళ్లి గద్దకు తగిలింది. జయమగుగాక నీకు భగవాన్! జయమగుగాక!

పైకి వేళ్లు, కిందికి కొమ్మలు వ్యాపించి ఉన్నది ఈ సంసార వృక్షం. దీనికి అంతం లేదు. దీని వేళ్ళపై నిస్సహాయుడై కూర్చొని ఉన్నాడు జీవుడనే పక్షి. కాలమనే ఓ వేటగాడు బాణంసంధించి జీవుణ్ణి సంహరించడానికి సిద్ధంగా ఉన్నాడు.

"మొదట ఇక్కడ విశాలమైన నగరం ఉండేది. దాని రాజు ఎంత మహానుభావుడు! అతని రాజ్యం ఎంత వ్యాపించి ఉండేది! అతని సభ ఎంత గొప్పది! అక్కడ చంద్రముఖులైన స్త్రీలు ఎంత శోభాయమానంగా ఉండేవారు! ఆ రాజపుత్ర సమూహం ఎంత ప్రబలమైంది! ఆ జనులు ఎంతటి కమనీయమైన కథలు చెబుతుండేవారు! ఇప్పుడవన్నీ కేవలం స్మరణగా మాత్రమే మిగిలాయి. అవన్నీ దేని వశం అవడంవల్ల నశించిపోయాయో ఆ కాలానికి నమస్కారం" అంటున్నాడు భర్తృహరి మహనీయుడు. కాలం భక్షించని వస్తువుగాని వ్యక్తిగాని లేడు. ఈ చరాచర జగత్తులోని అణువణువూ కాలవశం కాక తప్పదు. కాని మూర్ఖులు ఈ విషయాన్ని గ్రహించలేక, ఇటు వేటగాడి రూపంలో వచ్చిన కాలాన్ని, అటు గద్దరూపంలో వచ్చిన వృద్ధాప్యాన్ని తప్పించుకుందామని మనుష్య (వ్యర్థ) ప్రయత్నం చేస్తున్నారు.

సంపదలు స్వప్నతుల్యమైనవి, యవ్వనం పువ్వులాగా కొద్ది కాలంలోనే వాడిపోక తప్పదు. ఆయువు వర్షాకాలపు మేఘాలలోని మెరుపు తీగలాగా చంచలమైనది. కనుక జాగ్రత్త జాగ్రత్త !

పోతే భగవంతుణ్ణి స్మరిస్తే మరణం ఉండదా? భక్తులేమిటి, స్వయంగా అవతారపురుషులు కూడ అంతరించడం మనం చూస్తూనే ఉన్నాం కదా! మరి దానికేమంటారు అంటే పుట్టిన ప్రతి ఒక్కటి గిట్టక మానదు. కనుక భగవత్ స్మరణవల్ల మళ్ళీ పుట్టడం ఉండదు. కనుక మృత్యువుండదు. ఆ విషయమే భగవద్గీత చెబుతున్నది.

అవసాన కాలంలో ఎవడు నన్నే స్మరిస్తూ దేహాన్ని వదలిపెడతాడో అతడు నా (భగవత్) స్థితిని పొందుతాడు. ఇందులో సందేహం లేదు.

పోతే జీవితాంతం స్మరణ లేకుంటే, చివరి ఘడియల్లో ఎలా స్మరించగలం?

9) ఓ ప్రభూ! ఎప్పటివరకైతే జీవుడు మీ శరణులోకి రాడో, అతడు నిరంతరం భ్రమలో పడిపోయి, దిక్కుతోచక తిరుగుతూ ఉంటాడు. లోభవశుడై

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


ఎందరో దేవతల వాకిళ్ళు తడుతూ ఉంటాడు. తన సర్వస్వం సమర్పించేవరకు వారు అతణ్ణి ప్రేమిస్తారు. కానీ వారు ఫలాన్ని కోరినప్పుడు మాత్రం ముఖం తప్పిస్తారు. ఇది వారి స్వభావం. కొందరు దేవతలకు నేను బలులిచ్చి పూజించినా సంతుష్టులు కాలేదు. ఈ విధంగా అందరు దేవతల స్వభావాన్ని నేను గ్రహించి వారిని వదిలిపెట్టాను. ఈ మాయకు వశుణ్ణయి నేను (భగవద్రూప) బంగారాన్ని, మణులను విడిచి, గాజుముక్కలను కూడబెడుతూ వచ్చాను. ధర్మార్థకామమోక్షాల నిచ్చే పరమాత్మను పరిత్యజించాను. ఓ కేశవా! నీవు కృతజ్ఞుడవు, కృపామయుడవు, అన్ని లోకాలకు స్వామివి. కనుక సూరదాస్ అంటారు - నేను భగవంతుడి చరణాలను దృఢంగా పట్టుకున్నాను. ఇక ఆయనే నాకు సహాయకుడు.

ఈ పదం ద్వారా సూరదాస్‌స్వామి అనన్యభక్తిని వివరిస్తున్నాడు. సాధనా ప్రారంభదశలోని ప్రతి సాధకుడి స్థితి ఇలాగే ఉంటుంది. తన ప్రభువెవరో, తన ఇష్టదైవమెవరో తెలుసుకోలేడు. కనిపించిన ప్రతి చిల్లరరాయికి మొక్కుతూ ఉంటాడు. అన్నీ ఒకే తత్వానికి ప్రతీకాలైన వివిధ చిహ్నాలని గ్రహించలేని అజ్ఞానస్థితి అది. తెలిసినా తన సంస్కారానికి తగిన భగవత్ రూపమేదో, దేనిలోనైతే తన మనస్సు త్వరగా ఏకాగ్రం కాగలదో గ్రహించలేడు. అజ్ఞానంలో ఉన్న సాధకుడి స్థితి మరీ శోచనీయం. తన పూజామందిరంలో ఉన్న దేవతామూర్తులందరినీ పూజించకపోతే వారికి కోపం వస్తుందేమోనని భయపడతాడు కూడా. ఈ విధంగా వారు భయపడుతున్నంతవరకు స్వార్థపరులైన దేవతలు కూడా వారిని ఆ విధంగానే ఉపయోగించుకుంటారు.

అందరు అజ్ఞాన మూఢమానవులు దేవతలకు పశువులు. అందుకే వారు ఈ మానవులు జ్ఞానం పొందడం ఇష్టపడరు. మానవులు ఆత్మజ్ఞానం పొందితే దేవతలే వారిని పూజించవలసి వస్తుంది. కాని ఏ యజమానీ తన సేవకుడు తనకు యజమాని కావడం ఇష్టపడడు. అందుకే సాధకుల వల్ల సేవలు పొందుతూ కూడా కృతఘ్నులై వారి సాధనలో సహాయపడకపోగా విఘ్నాలు కలిగిస్తుంటారు ఈ దేవతలు. పైగా ప్రారబ్ధకర్మనుబట్టి వ్యక్తి మెలుగుతాడు కనుక దేవతా పూజలు అనవసరం అంటున్నాడు కృష్ణుడు భాగవతంలో -

ఇహలోకంలో ప్రతి జీవుడు కర్మలననుసరించి మెలగుతాడు. ప్రారబ్ధ సంస్కారాలవల్ల కలిగిన వాళ్ళ కర్మలను మార్చగల శక్తి ఇంద్రుడికి కూడా లేదు. కనుక ఇంద్రుణ్ణి పూజించడంవల్ల ఏం ప్రయోజనం? బ్రహ్మదేవుడినుండి మొదలుకొని గడ్డిపోచ వరకు "స్వభావస్తు ప్రవర్తతే" - అందరూ ప్రకృతి స్వభావానికి లోనయ్యే వర్తిస్తారు.

WWW.OHMPUBLICATIONS.COM

**ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు**
**మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.**



పైగా ఈశ్వరుడి ఆజ్ఞవల్లే మన కర్మలకు ఫలితం లభిస్తున్నది. అటువంటప్పుడు ఆయనను విడిచి అన్యదేవతలను పూజించడం వ్యభిచారమే అవుతుంది.

పతివ్రత కాని స్త్రీ భర్తనాశ్రయించి కూడ రహస్యంగా పరపురుషుణ్ణి సేవిస్తే క్షేమం పొందజాలనట్లు, మానవులు ఒక వస్తువును జీవనోపాయరూపంగా ఆశ్రయించి అన్యవస్తువును సేవిస్తే క్షేమాన్ని పొందజాలరు.

స్వార్థదేవతలు మన ఇంద్రియాలలో కూర్చుని ఉంటారు (అధిష్టించి). విషయవస్తువేదైనా బయట కనిపించగానే ఇంద్రియద్వారాలు, కిటికీలు తెరచి వాటిని లోపలికి ఆహ్వానిస్తారు. తమ సుఖభోగాల కొరకు వాళ్ళు ఆ జీవుణ్ణి ఎంత బాధపెట్టడానికైనా వెనుకాడరు. రోజూ వారు తమకు ఆహుతులిస్తారన్న కృతజ్ఞత కూడ లేకుండా ఒక్కరోజు వీరికి సేవలందివ్వకపోతే హాని చేయడానికి కూడా వీరు వెనుకాడరు. ఆ విషయమే పరమాత్మ మనకు గోవర్ధనోద్ధార లీలలో వివరిస్తాడు.

గర్వభంగమైన తరువాత స్వయంగా ఇంద్రుడు పరమాత్మను ఏ విధంగా స్తుతిస్తున్నాడో చూడండి -

జగత్తుకు తండ్రివి, ఉపదేష్టవు, నియంతవు, కాలరూపుడివి అయిన నువ్వు శాసనభారాన్ని వహించి, తామే జగదీశ్వరులమని భావించి గర్వించేవారి (దేవతల) గర్వాన్ని పోగొట్టి, వాళ్లకు సుఖాన్ని చేకూర్చడానికే ఈ లీలావతారాన్ని ప్రకటిస్తున్నావు.

కనుకనే ఈ దేవతలందరినీ విడిచిపెట్టి చివరికి నేను ఆ పరమాత్మనే ఆశ్రయించానంటున్నాడు భక్తశిఖామణి సూరదాస్.

ఈ మాయా ప్రపంచంలో అతిగా చిక్కుకున్నాను. దీర్ఘవ్యాధులు నన్ను చుట్టుముట్టాయి. విపరీతమైన ఈ దేహాభిమానాన్ని భరించలేకున్నాను. నీవు లేనిదే ఓ రామా! నేను కడతేరలేను.

10) నేను ఈ సుందరశరీరాన్ని వ్యర్థం చేశాను. కమలనేత్ర భగవంతుని ప్రేమించలేదు. జీవితాన్ని జగత్‌జూదంలో ఓడిపోయాను. రాత్రింబవళ్ళు సంసార విషయసుఖ ఆసక్తిలోనే లీనమైపోయాను. ఆ సమయంలో నా నాలుగు కండ్లు గుడ్డివైపోయాయి (సూరదాసుకు ఎలాగూ బాహ్యచక్షువులు లేవు కదా! ఇక ఈ మాయా జగత్తులో అంతర్జ్ఞాన చక్షువులు కూడ లేకుండాపోయాయి). ఇక ఇప్పుడు నేను దీనుణ్ణి, హీనుణ్ణి అయి దురదృష్టవశాన దుఃఖితుణ్ణాయి పశ్చాత్తాపపడు తున్నాను. కృపణులు, కామాసక్తులు, మలిన జీర్ణవస్త్రధారులు, అపవిత్రదర్శనులు అయిన పాపులను ఎందరిని భగవంతుడు ఈ సంసారం నుండి ఉద్ధరించలేదు! కనుక దయామయా! దేవదేవా! ఈ సూర్‌ను ఎందుకయ్యా మరచావు? (నాపై కూడ కృపచూపు, నన్ను కూడ ఉద్ధరించు).

WWW.MOHANPUBLICATIONS.COM

ప్రపంచంలోని విషయవస్తు సుఖాలపైన ఆసక్తి ఉన్నంతవరకు పరమాత్మ పైకి దృష్టి మళ్ళదు. మనస్సు సుందరమైన స్త్రీలలోనూ, ధనవైభవాల్లోనూ, మనస్సుకు ఆహ్లాదం కలిగించే భావాల్లోనూ మాత్రమే సంచరించడం అనాదికాలం నుండీ ఉంటున్నది. వీటిలో చిక్కుకున్న మానవుడికి కాలం వ్యర్థంగా గడచిపోతున్న దన్న విషయం తెలియడం లేదు.

ఆశవల్లే మానవుడు లోకంలో బంధింపబడుతున్నాడు. పూర్వకర్మలవల్ల, విషయచింతనవల్ల సంసారంలో చిక్కుతున్నాడు. తన ఆయువు గతించిపోతున్న సంగతే గ్రహించలేకున్నాడు. కనుక జాగ్రత్త జాగ్రత్త!

ఈ స్థితిలో సత్యాన్వేషణలో ఉన్న ఒక సాధకుడి హృదయంలో నుండి పెల్లుబికిన ఆర్తనాదం ఇది. జీవితమంతా పోరాడి ఈ సంసారంలో విసిగి వేసారి ఇక తాను దానితో యుద్ధం చేయలేనని తెలుసుకున్న సత్యసాధకుడి కరుణా పూరితమైన పిలుపు ఇది.

ఈ సంసారంలో చితికిపోయాను స్వామి. కృపచూపరా ఓ రఘురాజా! తనంతట తాను ప్రారబ్ధం తొలగేలా లేదు. నీవు లేనిదే ఓ రామా! నేను కడతేరలేను.

అని పరిపరివిధాల వేడుకుంటున్నాడు స్వామిని సమర్థరామదాసు. అసలు తాను ఉన్న ఈ సంసారం ఒక మురికికూపం అనే సంగతి గ్రహించి ఇలా ప్రార్థించ గలగటం కూడ ఒక గొప్ప స్థితే. ఎందుకంటే విషయ సుఖాలలో ఉన్నవాడు గుడ్డివాడికన్నా కూడ హీనం. అతడు సత్యాన్ని చూస్తూ కూడ చూడలేడు. అందుకే శంకరులు "పశ్యన్నపి న పశ్యతి మూఢః" - మూర్ఖులైన వీరు సత్యాన్ని చూస్తూ కూడ చూడలేరు అంటున్నారు. ఈ సంసారాన్ని కుళ్ళు కంపుకొట్టే బురదగుంటగా తెలుసుకున్న సత్యసాధకుడు, తనను రక్షించమని పరమాత్మను ప్రార్థిస్తున్నాడు. కాని మరల మనస్సులో అనుమానం కూడ ఉన్నది. నేను ఇంత పాపిని కదా, మరి నన్ను పరమాత్మ క్షమించి ఆదరిస్తాడా? అతడికి వెంటనే ఈ భక్తిమార్గంలో ప్రయాణించి పరమాత్మను చేరిన ఎందరో సాధకులు గుర్తుకొచ్చారు. వారంతా ఒకప్పుడు ఏదో ఒక లోపంతో ఉన్నవారే కదా.

పరమలోభియైన పురందరదాసును స్వామి ఆదరించలేదా? తన భార్య ముక్కుపుడకను తన అంగడినుండి మాయంచేసి పూజామందిరంలో చూపించిన చిన్న చమత్కారంతో ఆ పాండురంగడు అతనికి మార్గదర్శకుడై అతడికి సాయుజ్యం ఇవ్వలేదా?

స్త్రీమోహంలో, కామంతో కళ్ళు కనపడక, తోటి మానవులను బాధలకు గురిచేస్తూ తిరిగిన వేమన ఆ భగవత్కృపవల్ల కదా చివరికి చిరస్మరణీయుడైనాడు.

ఇక మలినవస్త్రధారుడైన సుధాముడి (కుచేలుడి) సంగతి చూడండి -

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


తలకు పాగా లేదు, పై బట్ట లేదు, ఏ ఊరువాడో కూడ తెలియదు. కట్టిన పంచె కూడ ఛిద్రమైవుంది. కాళ్ళకు చెప్పులు లేవు. ఎముకలపోగై దుర్బలంగా నిలబడిన ఆ బ్రాహ్మణుణ్ణి ఆశ్చర్యంగా చూసి ద్వారక రాజభవన ద్వారపాలకు లడిగారు "ఎవరు నీవు?" "నన్ను సుధామ అంటారు. దీనదయాళుణ్ణి కలవడానికి వచ్చాను. నేను నల్లనయ్య స్నేహితుణ్ణి" అన్నారు.

ఈ వేషంలో కుచేలుణ్ణి చూసిన మురళీధరుని పరిస్థితి ఏమిటి?

కుచేలుడి ఈ స్థితిని చూసిన కరుణానిధి, కరుణాసముద్రంలో మునక వేసినవాడై కన్నీరు పెట్టాడు. అతని కాళ్ళు పళ్లెంలో ఉంచి నీళ్ళతో కడిగాడు. కాళ్లలో విరిగిన ముళ్ళు తీయగలిగినన్ని తీయగా, లోతుగా దిగిన ముల్లు రాకపోతే స్వయంగా పంటితో లాగాడట.

అలా ఎందరినో కరుణించిన ఓ ప్రభూ! నన్నేలనయ్యా మరిచావు? నాపై కూడా నీ కరుణను కురిపించి కరుణానిధి అన్న బిరుదును సార్థకం చేసుకో అని వేడుకుంటున్నాడు భక్తశిఖామణి సూరదాస్.

గోపాలుడు (శ్రీకృష్ణుడు) చేస్తేనే ఏదైనా అవుతుంది. తమ పురుషార్థాన్ని నమ్మకోవడం మిథ్యాగర్వం మాత్రమే. యుక్తి, మంత్రం, తంత్రం, పరిశ్రమ, శక్తి మొదలైనవాటిపైన నీకు ఉన్న విశ్వాసాన్ని తుడిచివేయి. భగవంతుడు వ్రాసి ఉంచినదాన్ని ఎవడూ తొలగించలేడు. సుఖం, దుఃఖం, హాని, లాభం మొదలైనవాటి గురించి ఆలోచిస్తూ ఎందుకు వ్యర్థంగా ఏడుస్తావు? సూరదాస్ అంటాడు - భగవంతుడు కృపాలుడు, ఆ శ్యామసుందరుడి చరణాలపైనే మనస్సును పెట్టు.

ప్రపంచం అంతా మిథ్యాభిమానంతో ఉట్టిపడేవాళ్లతో నిండి ఉంది. నిజంగా నేను ఇది చేయగలను, అది సాధించగలను అని ఖచ్చితంగా ఎవరైనా చెప్పగలరా? ఒకవేళ అలా చెప్పినా, తరువాత ఆ పని చేయలేకపోతే అందుకు రాజకీయ కారణమో, వాతావరణమో, ఆరోగ్యమో, అన్యుల సహాయ నిరాకరణో కారణంగా చూపిస్తారు. కానీ ఆ మూర్ఖులు అసలు కారణం భగవంతుడన్న సంగతి గ్రహించలేరు. సూరదాస్ గారు ఈ పదంలో సంపూర్ణ శరణాగతిని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విషయంలో "అన్యాశ్రయాణాం త్యాగః అనన్యత" అంటారు నారదులవారు. ఇతర విషయాలపై విశ్వాసం నమ్మకం ఉన్నంతవరకు భగవంతుడిలో శరణాగత భావం కలగదు.

యవ్వనం, ధనం, ఆయువు, కమలంపై నీటిబొట్టులాగా అత్యంత చపలాలని, వినాశనాన్ని పొందేవని గ్రహించి, అచ్యుతుడు అవినాశి అయిన భగవంతుడి ఆశ్రయాన్ని పొందాలి.

మోక్షేచ్ఛతో భగవంతుడి శరణాగతిని పొందాలి. కాని లౌకికమైన విషయ సుఖాలు కొరకు కాదు.

WWW.MOHANPUBLICATIONS.COM

మొదట బ్రహ్మను (సృష్టికర్తను) పుట్టించినవాడు, అతనికి వేదాలు నేర్పినవాడు, ఆత్మబుద్ధి ప్రకాశమై నడిచేవాడు అయిన ఆ పరమాత్మను నేను ముముక్షువునై శరణు పొందుతున్నాను. ఇది వేదం ఆదేశం.

ఈ శరణాగతి మనకు అర్థం కావాలంటే, మహాభారతంలోని ఉపమన్యుడి కథ చూడాలి. మహర్షి వ్యాఘ్రపాదుడి కుమారుడు ఉపమన్యువు. వాళ్ళు కటిక బీదవాళ్ళు కావడంతో, నీళ్లలో పిండి కలిపి అవే పాలని చెప్పి తల్లి ఉపమన్యుడికి ఇచ్చేది. కొద్దిరోజుల తరువాత సత్యాన్ని గ్రహించిన ఉపమన్యుడు తమ దారిద్ర్యాన్ని పోగొట్టుకోవడానికి శివారాధనకొరకై అడవికి వెళతాడు. కొంతకాలం తపస్సు చేయగా ఇంద్రుడు ప్రత్యక్షమై వరం కోరుకోమంటాడు. అప్పుడు ఉపమన్యుడు ఇంద్రుడితో ... "శివాజ్ఞ అయితే ఒక క్రిమికీటకాన్నయినా సంతోషంగా అవుతాను కాని, నువ్వు మూడులోకాలు ఇస్తానన్నా నాకు వద్దు".

దీనినే అనన్యత అంటారు. ఇతర ఆశ్రయాలనన్నింటినీ త్యాగంచేసి ఆ పరమాత్మను నమ్ముకోవడమే అనన్యత. ఈ లోకంలో కొందరు ధనాశ్రయులైతే, కొందరు కర్మాశ్రయులు, కొందరు అన్యదేవతాశ్రయులు, కొందరు తమ బలాన్ని ఆశ్రయిస్తే, ఇంకొందరు కీర్తిప్రతిష్ఠలను అన్యవ్యక్తులను ఆశ్రయిస్తారు. కానీ తులసీదాసు అంటారు -

ఆ రఘునాథుడిపైనే నా విశ్వాసం. నా ఆశలన్నీ ఆయనపైనే. ఆయనే నాకు బలం. ఆయన స్వాతీనక్షత్ర నీలమేఘమైతే, నేను చాతకపక్షిని. సంవత్సరం పొడవునా నేను దాహంతో అలమటిస్తానేగాని, ఆ రామచంద్రుడనే నీలమేఘం నుండి వచ్చే నీటిచుక్కలను తప్ప నేను ఏమీ గ్రహించను.

నారదశాపంవల్ల ఒకసారి పరమాత్మ రాముడిగా అవతరించాడు అని శివుడు పార్వతికి చెప్పగా, పార్వతీమాత ఆశ్చర్యపడి, నారదుడు గొప్ప విష్ణుభక్తుడు, మహాజ్ఞాని కదా, మరి ఆయన అజ్ఞానిలాగా పరమాత్మకే శాపమివ్వ ప్రయత్నించడమేమిటి అని అడగగా ....

అప్పుడు మహాదేవుడు నవ్వి ఈ సృష్టిలో ఎవడు జ్ఞాని కాడు, మూర్ఖుడు అంతకంటే కాడు. శ్రీరామచంద్రుడు ఎవరిని ఏ క్షణంలో ఎలా చేస్తాడో ఆ వ్యక్తి అలా అయిపోతాడు.

కనుక ఏ వ్యక్తి అయినా తాను ఏమీ చేయలేడు. చేసేవాడు, చేయించేవాడు, ఫలితం ఇచ్చేవాడు అన్నీ ఆయనే అని తెలుసుకొని, హాని-లాభాల చింతలో పడకుండా, మిథ్యాగర్వాన్ని విడిచి, ఆ శ్యామసుందరుడి చరణాలపైనే మనస్సును నిలపమంటున్నాడు సూరదాస్ మహాశయుడు.

WWW.MOHANPUBLICATIONS.COM

# 69. భగవద్గీత

చక్కటి గీత ఉండగా వ్యర్థంగా ఇంకా ఇతర శాస్త్రాలను నేర్వడం ఎందుకు? పద్మనాభుడు (శ్రీమహావిష్ణువు) స్వయంగా అర్జునుడికి బోధించినది కదా అది!

ఈ నెలలోనే (డిసెంబర్) వస్తుంది గీతాజయంతి. నిజంగా గీత, ప్రపంచ ప్రజల హృదయాలను జయించిందని చెప్పవచ్చు. ఇది మానవ జీవితపు విలువలను చెబుతుంది. కనుక అన్ని మతస్థులు (మతఛాందసం లేనివారు) దీన్ని స్వీకరిస్తారు. నిజానికి అష్టావక్రగీత, ఉద్ధవగీత, పాండవగీత, రామగీత మొదలైన అనేక గీతలు (గానాలు) ఉన్నప్పటికీ 'గీత' అన్న పదం వినగానే అర్జునుడికి కురుక్షేత్ర సంగ్రామంతో కృష్ణుడు బోధించిన భగవద్గీతే స్మృతిపథానికి వస్తుంది. దాదపు ప్రపంచంలో ఇది అనువదింపబడని భాష లేదు. అత్యంత పురాతన కాలం నుండీ, అనేకమందివల్ల గుర్తించబడ్డదంటే ఇది ఒక అసాధారణ మైన గ్రంథమని అర్థమౌతుంది. సంస్కృతంలోనూ, ఇతర అన్ని భాషలలోనూ దీనిపై కొన్ని వందల వ్యాఖ్యానాలు మనకు కనిపిస్తాయి. కానీ ప్రస్తుతం మనకు కనిపిస్తున్న అన్ని వ్యాఖ్యానాలలోనూ అత్యంత పురాతనమైనది శంకరభాష్యమే. ఇక తక్కిన భాష్యాలన్నీ ఆయన వ్యాఖ్యానంపై ఆధారపడి ఆయన చెప్పిన అర్థాలకు వ్యతిరేకంగానో, లేక సమన్వయం చేస్తూనో వ్రాయబడ్డాయి. కాని మనం ఊహించని విధంగా కొందరు మహాత్ములు కొన్నిచోట్ల గీతపై విచిత్రమైన అర్థాలు వివరిస్తారు. ఉదాహరణకు "నా పరమపదాన్ని చేరుకున్నాక ఇక వారు తిరిగిరారు"- దీనిని వ్యాఖ్యానిస్తూ ఇలా తిరిగి రాకపోవడానికి కారణం ఏమిటంటే సగుణభక్తితో సాలోక్యముక్తి పొందినవారు ఏ వైకుంఠానికో వెళితే, మళ్లీ వారు తిరిగి వచ్చినా భగవంతుడి దివ్యధామాన్ని వేనోళ్ల పొగిడి ఆయన కీర్తిప్రతిష్ఠలను లోకంలో బాగా ప్రచారం చేస్తారు. కానీ నిర్గుణ తత్వ ఉపాసన చేసినవారు విదేహముక్తులై నిర్గుణతత్వస్థితిని చేరుకుంటారు. వారిని కనుక మళ్లీ ఈ లోకంలోనికి రానిస్తే, నిస్సారమై, ద్వైతరహితమై, అనుభవశూన్యమై, అహంభావవర్జితమైన ఆ స్థితిని గురించి ఈ లోకంలో చెబితే తాను అప్రతిష్టపాలౌతానని భయపడి వారిని తిరిగి ఈ లోకానికి రానివ్వడట ఆ పరమాత్మ.

బ్రహ్మసిద్ధి అనే గ్రంథంలో మండనమిశ్రులు భగవద్గీతలో ఒక్కొక్క అధ్యాయం గూడా ముందుకు వెళుతున్నకొద్దీ, సాధకుడియొక్క అభివృద్ధి కనిపించి చివరికి సిద్ధుడౌతాడంటారు. అది ఎలాగంటే రెండవ అధ్యాయంలో స్థితప్రజ్ఞుడి లక్షణాలను వర్ణిస్తూ భగవంతుడు "సాధకుడు అంతఃకరణంలో ఉండే తుష్టిని పొందుతాడు" అంటాడు. ఇక పన్నెండవ అధ్యాయంలో "భక్తుడు అంతర్ముఖుడైనా,

బహిర్ముఖుడైనా కూడా తుష్టి పొందుతాడు అంటారు. అంటే ఇది స్థితప్రజ్ఞస్థితి కన్నా కొంచెం ఎక్కువస్థాయికి చెందింది. కానీ ఇంతకన్నా గొప్ప స్థితి - (14వ అధ్యాయంలో కనిపిస్తుంది).

మూడు గుణాలలో ఏది విజృంభించినప్పటికీ వాటిని ద్వేషించడు లేదా వాటిలో ఏ ప్రత్యేక గుణాన్ని కోరుకోడు. అంటే గుణాతాతీడు సంతోషం నుండి కూడా నిరపేక్షుడు. ఇదే సిద్ధావస్థ అంటాడు.

ఇలా మనకు అనేక అర్థాలు కనిపించినప్పటికీ, గీత అందరికీ పూజనీయమే. ఈ జ్ఞానసముద్రం నుండి తమ శక్తికొద్ది వ్యక్తులు పాత్రలను నింపుకు వెళతారు.

భగవద్గీత ఒక దర్పణం. ఇది సర్వశాస్త్రమయి. ఏ సిద్ధాంతరూప ముఖాన్ని ఇచ్చగిస్తే అదే కనిపిస్తుంది.

అద్దం వర్తమానాన్ని చూపిస్తుంది. భూతాన్ని, భవిష్యత్తును కాదు. కనుక అద్దంలాంటి గీతలో నేటి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు కూడా సమాధానం లభిస్తుంది.

## 70. ఆదిదంపతుల సరససంభాషణ

పార్వతి : ఎవరు నీవు?
శివుడు : నేను శూలిని (శూలవ్యాధితో బాధపడుతున్నవాణ్ణి అని కూడా అర్థం).
పార్వతి : అయితే మరి వైద్యుడికొరకు వెతుకు.
శివుడు : ప్రియే! నేను నీలకంఠుడను (నెమలిది కూడా నీలకంఠమే).
పార్వతి : అయితే నెమలిలాగా పాడు.
శివుడు : నేను పశుపతిని (వృషభమని కూడా అర్థం).
పార్వతి : మరి కొమ్ములేవీ?
శివుడు : నేను స్థాణువును (వృక్షమని కూడా అర్థం).
పార్వతి : చెట్లు మాట్లాడవు స్వామీ.
శివుడు : నేను శివా (పార్వతి) జీవితేశుడను (పార్వతి అంటే నక్క అని కూడా అర్థం).
పార్వతి : అయితే అడవులకు వెళ్లు.

ఈ విధంగా పార్వతీదేవి వాక్చాతురితో, మాటలు రాక హతవాచుడైన శివుడు మనలను కాపాడుగాక.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


# 71. లక్ష్మీపార్వతుల సరససంభాషణ

లక్ష్మి : భిక్షువు (శివుడు) ఎక్కడికి వెళ్లాడు?
పార్వతి : బలిచక్రవర్తి యాగశాలకనుకుంటా (మీవారు కూడా బిచ్చగాడేగా).
లక్ష్మి : అవివేకి పశుపతి (శివుడు) ఇక్కడ లేడా?
పార్వతి : బహుశ గోకులంలో ఉండి ఉంటాడు (కృష్ణుడు).
లక్ష్మి : అరె మూర్ఖులారా! పాములతో అలంకరించుకునేవాడి సంగతేమిటి? (శివుడు)
పార్వతి : నీకు తెలియదా? నిజానికి ఆయన పాముమీదే పడుకుంటాడు (విష్ణువు).
లక్ష్మి : అరె! విషాదం విడిచిపెట్టు (విషాన్ని త్రాగినవాణ్ణి విడిచిపెట్టు).
పార్వతి : ఓ కమలాసనే! నేను అలా భర్తను విడిచే ప్రకృతి గలదానను కాను (ఓ లక్ష్మీ నీలాగా).

సాగరకన్య, పర్వతరాజ కుమార్తెల మధ్య జరిగిన ఈ సరస సంభాషణ మనలను రక్షించుగాక.

# 72. నీ పాదార్చకుల తోడి నెయ్యము

(ఈ శీర్షిక కింద మీకు మహాత్ముల వాణిని అందిస్తున్నాము)

| భగవంతుడు | భోగాలు |
|---|---|
| 1. మన ఇచ్ఛా సంకల్పాలవల్ల భగవత్ప్రాప్తి కలుగుతుంది. | 1. భోగప్రాప్తి కర్మవల్ల కలుగుతుంది, ఇచ్ఛా సంకల్పాలవల్ల కాదు. |
| 2. ఒకసారి భగవంతుడు లభించిన తరువాత ఇంక విడిపోడు. | 2. భోగాలు ఏవీ కూడా నీవద్ద శాశ్వతంగా ఉండవు. |
| 3. భగవత్ప్రాప్తి ఎప్పుడూ సంపూర్ణమే. | 3. భోగప్రాప్తి ఎప్పుడూ అసంపూర్ణమే. |
| 4. భగవత్ప్రాప్తి ఇచ్ఛ కలుగుతూనే పాపాలు నాశనం కావడం మొదలెడతాయి. | 4. భోగప్రాప్తి ఇచ్ఛ కలుగుతూనే పాపాలు చేయడం మొదలవుతుంది. |
| 5. భగత్ప్రాప్తి సాధనలో సాధకుడు శాంతిని పొందుతాడు. | 5. భోగప్రాప్తి సాధనలో ఎప్పుడూ అశాంతి పెరుగుతూనే ఉంటుంది. |
| 6. భగవత్ స్మరణలో మరణించేవాడు సుఖశాంతులతో మరణిస్తాడు. | 6. భోగస్మరణతో మరణించేవాడు అశాంతితో, దుఃఖంతో మరణిస్తాడు. |
| 7. భగవత్ స్మరణలో మరణించేవాడు నిశ్చయంగా భగవంతుణ్ణి పొందుతాడు. | 7. భోగస్మరణతో మరణించేవాడు నిశ్చయంగా నరకాన్ని పొందుతాడు. |

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


ఇవి ఏడు నిచ్చెనలు, ఏడు సర్పాలతో కూడుకున్న పరమపదసోపానపటం. పాముల నోట్లో (భోగలాలసత్వంలో) పడనివాడే అన్ని నిచ్చెనలు ఎక్కి చివరికి పరమపదాన్ని చేరుకుంటాడు.

గురువులోనూ ఇతరులలోనూ లోపాలు ఎత్తిచూపుతున్న శిష్యుడితో ...

"నాయనా! నువ్వు సత్యం చెప్పటం నేర్చుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. కానీ ఏ విధంగానైతే నువ్వు ఇతరుల దోషాలు ఎత్తి చూపుతున్నావో, అదేవిధంగా నువ్వు నీ దోషాలను కూడా చూపించగలవా?''

వైరాగ్యంతో అన్నీ వదలివచ్చినా, తనవారిపై మమత్వం వదలలేక బాధపడుతున్న శిష్యుడితో ...

"చింతించకు నాయనా! ఇంటినుంచి బయలుదేరినప్పుడు ఇల్లు దగ్గర వుండేది, ఆశ్రమం దూరంగా ఉంది. ఇప్పుడు ఆశ్రమం దగ్గరగా ఉంటే ఇల్లు దూరం అయింది. విశ్వసించు ఈ రోజు ప్రపంచం రేపు దూరమౌతుంది, పరమాత్మ దగ్గరవుతాడు. ఆ తత్వాన్ని గట్టిగా పట్టుకో అన్నీ ఇక్కడికే వచ్చేస్తాయి''.

ఆధ్యాత్మిక ప్రవచనాలతో ప్రపంచాన్ని ఉఱ్ఱూతలూగిస్తున్న ఒక శిష్యుడికి ఉత్తరం వ్రాస్తూ ...

బిడ్డా! జాగ్రత్తగా విను. నీ లోపాలు నీకు తెలిసినంతగా ఇతరులెవ్వరికీ తెలియవు. ఈ ప్రపంచం నీకు స్వాగతసత్కారాలు చేస్తుంది, పూర్ణకుంభాలు పడుతుంది, పూలహారాలు వేస్తుంది, పాదపూజలు చేస్తుంది, ప్రశస్తిపత్రాలు ఇస్తుంది. కానీ నువ్వు ఈ యశకీర్తులయొక్క పట్టుజలతారు మెరుపుల్లో నీ లోపాలను బలహీనతలను దూరం చేసుకోవడం మరచిపోయావా, ఇక నీ ఆధ్యాత్మిక వికాసం ఆగిపోతుంది. లోకప్రియత ఆధ్యాత్మిక సాధనయొక్క వికల్పం కాదు. ప్రసిద్ధుడైనంత మాత్రాన వ్యక్తి మహాత్ముడు కాలేడు. పెద్దపెద్ద ఆశ్రమాలు నడుపుతూ, చమత్కార పూర్వకమైన వాక్చాతురితో ప్రజలను తన్మయులను చేసినంతమాత్రాన ఎవడూ మహాత్ముడు కాలేడు. ఆత్మ సంయమము, ఇంద్రియ నిగ్రహము, తితీక్షలు లేనిచోట అన్నీ వ్యర్థమే, అంతా ఆడంబరమే, పాఖండమే''.

"నారిపై మోహితుడు కానివాడే మహావీరుడు. అందరినీ సమానంగా ప్రేమించగలవాడే జ్ఞాని. క్రోధాన్ని జయించేవాడే నిజమైన విజేత''.

గురువుగారి చరిత్ర రాయడానికి వారి జీవిత విశేషాలు చెప్పమని అడిగిన శిష్యుడితో ...

"బిడ్డా! వ్రాయాలన్న నిశ్చయానికి నువ్వు వచ్చావు, నేను కాదు కదా! నువ్వు ఏమి ఎరుగుదువో అదే వ్రాయి. నాకు భూతకాల స్మరణ లేదు, భావి చింతా లేదు''.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


ఆ మహాత్ముడు గీతాధ్యయనం చేశాడో లేడో తెలియదు కాని, కృష్ణ పరమాత్మ స్వయంగా ఆయన నోటినుండి తన వాక్కును పలికాడు. "మరణించిన వారికొరకు దుఃఖించకుండా ఉండటం కష్టమైతే, అంతకన్నా కఠినమైంది తన భూత భవిష్యత్తులను మరచిపోవడం. వైరాగ్యవంతుల ఆత్మకథ లేఖనాన్ని, విమూఢాత్మలకే వదిలిపెడదాం. మహాత్ములకు వైరాగ్యమే ప్రమాణం. వంశ, ఆత్మకథలు, విశ్వవిద్యాలయ ఉపాధులు వ్యక్తిని మహాత్ముడిగా మార్చలేవు.

విదేశాలలో కర్తవ్యవిముఖుడై ఆత్మవిశ్వాసం లోపించిన శిష్యుడికి ...

"స్వామీ సే సేవక బడో ; జో నిజధరమ సుజాన!
రామబాంధి ఉతరే ఉదధి ; లాంఘిగయే హనుమాన్"

స్వామికన్నా సేవకుడే గొప్పవాడు. స్వధర్మాన్ని నిర్వర్తించడంలో నేర్పరి. రాముడు స్వయంగా సముద్రం దాటాలంటే వంతెన కట్టాడు కాని ఆంజనేయ స్వామి లంఘించి వెళ్లాడు. అంతే ; ఈ ప్రేరణతో ఆ శిష్యుడు అనేక సముద్రాలు దూకుతూ వెళ్ళి 56 దేశాలలో ఆధ్యాత్మిక ప్రచారం చేశాడు.

రాగమంటే ఏమిటి?

దోషాలు కనిపిస్తున్నా త్యాగాలు చేయలేకపోవడమే రాగం.

ద్వేషం అంటే ఏమిటి?

గుణాలు కనిపిస్తున్నా కూడా ఒప్పుకొనకపోవడం. (రాగం త్యాగగుణం కలగనివ్వదు, ద్వేషం ప్రేమ కలగనివ్వదు. ఎందుకంటే త్యాగం, ప్రేమవల్ల రాగద్వేషాలు అంతమవుతాయి).

రాగం ఎందుకు కలుగుతుంది?

సుఖం నుండి రాగం ఉత్పన్నమౌతుంది. విషయవస్తువులలో సుఖాభాసం లేకుంటే వాటిని అనుభవించాలన్న రాగం కలగదు. విషయాలలో సుఖభావం అవిచారం (ఆలోచనారాహిత్యం) వల్ల కలుగుతుంది. అవిచారం జ్ఞానరాహిత్యం వల్ల కలుగుతుంది. జ్ఞానరాహిత్యం శరీర తాదత్మ్యం వల్ల కలుగుతుంది. ఇదే రాగానికి మూలం.

కాబట్టి శరీర తాదాత్మ్యం వల్ల జ్ఞానరాహిత్యం, జ్ఞానరాహిత్యం వల్ల ఆలోచనా రాహిత్యం, ఆలోచనా రాహిత్యం వల్ల విషయాలలో సుఖభావం, సుఖభావంతో విషయవస్తువులను అనుభవిస్తాడు. దానివల్ల విషయవస్తువులలో రాగం కలుగుతుంది.

**వైరాగ్యం అంటే ఏమిటి?**

సంసారంపై నిజమైన నిరాశ కలగగా, జీవించి ఉండగానే మృత్యువుయొక్క అనుభవం కలుగుతుంది. అదే నిజమైన వైరాగ్యం. రాగం తొలగిపోగానే వైరాగ్యం కూడా తొలగిపోతుందంటారు. అది ఎలా?

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


రాగమనే కలపను దహించే అగ్ని వైరాగ్యం. కలపయొక్క అభావం కలగగానే అగ్ని తనంతటతాను శాంతించినట్లు, రాగ అభావం వల్ల వైరాగ్యం కూడా శాంతిస్తుంది. (అందుకే వైరాగ్యాన్ని పటిక (చిల్లగింజ)తో పోలుస్తారు. అంతేకాదు అవిచార అభావంవల్ల విచారం, అజ్ఞాన అభావంవల్ల జ్ఞానం, భోగం అభావం వల్ల యోగం స్వతహాగా అంతరిస్తాయి. కనుక గుణాలన్నీ దోషాలపై ఆధారపడి వున్నాయి. దోష అభావంవల్ల గుణాలు కూడా అంతమౌతాయి. నిజానికి ప్రకాశ అభావమే అంధకారమైనట్లు, గుణ అభావమే దోషం.

ప్రశ్న : భక్తిసాధన కేవలం శరీరంతోనే చేయగలుగుతున్నాను. మనస్సు నిలబడటం లేదు. దయచేసి అందుకేదైనా ఉపాయం చెబుతారా?

జవాబు : ఎవరో వ్యక్తి మీ మనస్సులో లేనిపోని ఆలోచనలు రేపినట్లున్నాడు. మీకు ఎక్కడో సంగదోషం కలిగిందని నా అనుమానం. ఈ ప్రపంచంలో ఎన్ని పనులైతే ఉన్నాయో అవి అన్నీ శరీరంతోటే అవుతాయి. భక్తి కూడా అంతే. కాని ప్రతి కర్మలో మనస్సు కూడా ఉంటుంది. అది లేనిది ఏ పనీ జరగదు. కానీ మీరు ఒక్క మనస్సుతోటే కర్మచేద్దాం అని చూస్తే అది సాధ్యం కాదు. కనుక రెంటిని కలిపే ఏ పనైనా చేయగలుగుతాం. ఏ పనిలోనన్నా శరీరాన్ని నియోగిస్తే మెల్లిగా మనస్సు కూడా అందులోకి ప్రవేశిస్తుంది.

చూడండి. ఇప్పుడు మీకు నేను ఒక విషయం చెబుతాను. మీరు భగవత్‌భక్తి చేస్తున్నప్పుడు భగవన్నామం కూడా జపిస్తున్నారు కదా! మంచిది; పోతే మీరు భగవంతుడి యొక్క ఒకే నామాన్ని ఎందుకు జపిస్తున్నారు? ఇది భగవంతుడి నామం, ఇలా పిలిస్తే ఆయన పలుకుతాడు అనే విశ్వాసం ఉండబట్టే కదా! మరి ఈ విశ్వాసం ఎక్కడుంది? విశ్వాసం మనస్సులో ఉంటుంది. కనుక ఈ రకంగా మీ మనస్సు భగవంతుడిలో లగ్నం అయిందా లేదా? విశ్వాసం మనస్సులో ఉంది ; నాలుక మరల మరల అదే భగవన్నామాన్ని పలుకుతుంది. అంటే దాని అర్థం మీ మనస్సు నాలుకను ప్రతిక్షణం కదిలిస్తుంది. ఈ విధంగా మీ మనస్సుతోబాటు అన్నమయకోశం (నాలుక అన్నమయకోశంలో ఉంది) కూడా భక్తిసాధనలో ఉంది. కదలికలన్నీ ప్రాణమయకోశంపై ఆధారపడి వున్నది కనుక అది కూడా భక్తిసాధనలో ఉన్నట్టే. ఈ సాధనంతా మీ మంచికోసమని మీయొక్క విశ్వాసం కనుక, మీ బుద్ధి అంటే విజ్ఞానమయకోశం కూడా సాధనలో ఉన్నట్లే. అంతేకాదు ఇందులో ఆనందం లభించకపోతే మీరు ఈ సాధన చేయరు. కాబట్టి ఆనందమయ కోశం కూడా సాధనలో ఉన్నట్లే.

కొంత సమయం గడిచిన తరువాతనైనా తప్పక జీవితంలో ఆనందం ఉదయించగలదు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



కనుక ఈ విధంగా పంచకోశాలు భక్తిసాధనలో ప్రవృత్తమౌతూనే ఉన్నాయి. మీరు ముందు శరీరాన్నే భక్తిసాధనలో పెట్టండి. మనస్సు, ముందు కోతిలా అటూ ఇటూ గెంతినా చివరికి అది కూడా శరీరాన్నే చేరక తప్పదు. నడి సముద్రంలో ఉన్న ఓడలోని పంజరంలో నుండి తప్పించుకున్న చిలక ఎక్కడికి పోగలదు? రెక్కలు నొప్పిపుట్టేవరకు ఎగిరి, అలసి సొలసి చివరికి తన యజమాని పడవమీదికే రాక తప్పదు. కనుక మీరు మనస్సు గురించి దిగులుపడకండి. మీ వశంలో ఉన్నదే భగవంతుడికి సమర్పించండి. చెయ్యి మీ వశంలో ఉన్నది కనుక జపమాల తిప్పండి ; పూలూ పండ్లూ మీ వశంలో ఉంటే అవే సమర్పించండి. మీ వశంలో లేని బంగారుసింహాసనం గురించి ఆలోచించకండి.

కానీ విచిత్రమైన మానవ స్వభావం చూడండి. మన వశంలో ఉన్నదేమో మనం సమర్పించం, వశంలో లేనిదాని గురించి దిగులుపడతాం.

## 73. జిల్లెల్లమూడి అమ్మ మాటలు.

1. మనస్శుద్ధి ఉంటే మాటలే మంత్రాలు.
2. గుర్తు చెప్పినవాడే గురువు. నీకు లక్ష్యం ఎక్కడ ఉంటుందో అదే గురువు. వాడు తప్ప మరో దైవం లేడు.
3. సంసారంలో ఉండి అద్వైతస్థితిని పొందటం ఎలాగా? కూతుర్ని కోడల్ని ఒకలాగా చూసుకుంటే సరి.
4. సంసారమంటే భర్త, పిల్లలు కాదు, సంకల్పమే.
5. తేలికైనది, బరువైనది అని విడదీయలేము. అందేది తేలిక, అందనిది బరువు.
6. రెండు విభిన్నవృత్తులు కలిసి ఉండటమే కాపురం.
7. దగ్గర లేని మనిషిని గూర్చి మాట్లాడే అలవాటు మంచిది కాదు.
8. చేస్తున్నా పోట్లాడేది కుమారుడు, పోట్లాడుతున్నా చేసేది తల్లి.
9. ధర్మంలో కట్టుబాట్లు ఉంటాయి, ప్రేమలో కట్టుబాట్లు లేవు.
10. విన్నవాడు విమర్శిస్తాడు, కన్నవాడు వివరిస్తాడు. వినడం శాస్త్రం, కనడం అనుభవం.
11. వస్తుందనుకున్నది ఆస్తి కాదు, వచ్చినదే ఆస్తి.
12. మధురమంటే తీపి అని కాదు. ఎవరికి ఏది ఇష్టమైతే, వారికదే మధురం.
13. చెట్టు ముందా విత్తు ముందా? ఉన్నదే మొలిచింది.
14. భూత భవిష్యత్తులు తెలిసినవారికి అంతా వర్తమానమే.
15. సుఖానికి మార్గం ఒక్కటే, ఏది చేసినా దైవం చేశాడనుకోవడమే.

WWW.MOHANPUBLICATIONS.COM

# 74. వాగ్ వైఖరి

వాణి బాగా వుంటే సంపద లభిస్తుంది. మాట బాగుంటే చుట్టాలు స్నేహితులు లభిస్తారు. వాక్కు బంధం కూడా కలిగిస్తుంది. జాగ్రత్తగా నాలుకను ఉపయోగించకపోతే మృత్యువు కూడా తప్పదు.

నోరు మంచిదైతే ఊరు మంచిదంటారు పెద్దలు. బెత్తెడు నాలుకకోసం మూరెడు వీపు బద్దలు కొట్టించుకునే మూర్ఖులు ఈ ప్రపంచంలో ఉంటే, అదే నాలుకతో దేశాలు జయించినవాళ్లు కూడా ఉన్నారు. వాక్కును జాగ్రత్తగా ఉపయోగించడం అనేది ఒక కళ. అది సహజంగా కొందరికి వస్తే, కొందరు అభ్యాసం వల్ల దానిని పెంపొందింపజేసుకుంటారు. మంచి మాటతో సాధించలేని దంటూ ఏమీ లేదు ఈ ప్రపంచంలో. అంబ గీతాసాధ్వి అంటుంది ...

ఇతరులకు బాధ కలిగించకుండా సత్యం, ప్రియం, హితం అయిన వాక్యాలు పలకడం, స్వాధ్యాయం చేయడం వాక్ సంబంధమైన తపస్సు అని చెప్పబడుతుంది.

ఒక దెబ్బ కొట్టినా మర్చిపోతారు గాని, కఠినంగా అన్న మాట మాత్రం మాయని మచ్చగా నిలిచి, జీవితాంతం శూలంలా గుండెలో పొడుచుకుంటూ ఉంటుంది. నిజానికి కఠినమైన మాట పెట్టే బాధను మించిన హింస మరొకటి లేదు. కొందరంటారు - మాకు ఎవరినీ బాధపెట్టాలని లేదండి, కానీ అనుకోకుండా నోరు జారిపోయిందండి, ఇప్పుడు మాత్రం బాధగా ఉందండి అంటారు. నిజమే మరి అలా ఎందుకు జరుగుతుంది? అందుకు ఒకటే కారణం. మన నాలికపైన మనకే అదుపులేదు. అది సాధించడంకొరకే తైత్తిరీయ ఋషి ప్రార్థిస్తున్నాడు - "జిహ్వామే మధుమత్తమా" - నా నాలుక తేనెలొలుకుగాక. "అతడు మాట్లాడితే ముత్యాలు రాలుతై" అంటారు చూశారా మన పెద్దలు. కానీ మరి సత్యం ఎప్పుడూ చేదుగానే ఉంటుంది కదండి! కనుక అది హితమైనా, ప్రియం కావడం మాత్రం చాలా కష్టం కదా అని కొందరంటారు. అది నిజమే; కఠోపనిత్తు కూడా "శ్రేయము-ప్రేయము" అనే రెండు మార్గాలున్నాయని అంటుంది. శ్రేయమైనది, సత్యమైనది, హితమైనది, వ్యక్తికి ప్రియం కాకపోవచ్చు. అటువంటి వాక్యం చెప్పడం కష్టమే ; అందుకే మళ్ళీ సుభాషితం అంటుంది ...

అడగనిది ఎవరికి ఏమీ చెప్పకూడదు. అడగవలసిన పద్ధతిలో అడగనిది చెప్పకూడదు. బుద్ధిమంతుడు తనకు అన్నీ తెలిసి ఉన్నా, లోకంలో తెలియనట్లే ఉంటాడు, జడుడిగా నటిస్తాడు.

ఎంత మంచిమాట అయినా అడగనిదే తగుదునమ్మా అని ముందుకు వచ్చి చెప్పకూడదు. అడిగేవాడికి కూడా తనలో శ్రద్ధ ఉన్నదని, నిజంగా జిజ్ఞాసువై అడుగుతున్నాడని పూర్తిగా మీకు నమ్మకం చిక్కకపోతే అతడికి మీరు జవాబు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


చెప్పకూడదు. మరి అతడు శ్రద్ధ నటిస్తున్నాడేమో ఎలా చెప్పగలం అంటే, శాస్త్రంలో చెప్పినట్లు "సమిధపాణి"యై వచ్చి నమస్కరించి శిష్టాచారం ప్రకారం క్రింద (నీచస్థానంలో) కూచోనిది చెప్పకూడదు. ఎంత విద్యావంతుడైనా ఈ విషయాన్ని ఎరిగినవాడు జడభరతుడిలాగా తాను ఏమీ ఎరగని మూర్ఖుడిలా నటిస్తాడు. అసలు మాట్లాడటమే మానేస్తే (అనవసరంగా), ఇక మీ మాటల ద్వారా ఇతరులకు ఉద్వేగం కలిగే ప్రసక్తి ఎక్కడిది? అందుకే భగవద్గీతలో ...

పవిత్ర భావనలు, మనో ప్రశాంతత, నెమ్మదితనం, వృత్తి (ఆలోచన-భావన) రహిత మౌనం, మనోనిగ్రహం, ఇవన్నీ మానసిక తపస్సు అంటారు.

ఎవరైతే మనస్సును ఈ తపస్సు ద్వారా స్వాధీనంలో పెట్టుకుంటారో వారికి మాత్రమే వాక్కు స్వాధీనంలోకి వస్తుంది. అంతేకాదు మనో వాక్కాయ తపాల గురించి భగవంతుడు భగవద్గీతలో చెప్పి, చివరికి ఇదంతా సాత్విక తపస్సు అంటాడు. అంటే సత్వగుణం ఏర్పడితేగాని ఈ తపస్సులు సిద్ధించవు. "ఆహార శుద్ధౌ సత్వశుద్ధిః" - సరియైన ఆహార నియమాలు పాటిస్తూ, శుద్ధమై ఎటువంటి దోషం లేని సాత్విక ఆహారం తీసుకున్నవారికే ఈ సత్వశుద్ధి - అప్పుడే వాక్‌శుద్ధి- ఇది చేయలేనివాడికి దేహశుద్ధి.

మనం మాట్లాడే మాటలు మాట్లాడేవారికి గాని, వినేవారికిగాని, చెప్పించుకునే వారికిగాని ఉద్వేగాన్ని కలిగించకూడదు. ఎంతో అవసరం అయితే తప్పితే, అదీ చాకచక్యంతో తెలివిగా మాటల సందర్భాన "చావుకబురు చల్లగా చెప్పాలి" అన్న సామెతలాగా చెప్పాలి. సత్యం అంటే న్యాయం, ధర్మం అని కూడా అర్థం కనుక, న్యాయాన్ని ధర్మాన్ని నిలబెట్టే వాక్యం అసత్యమైనా అది సత్యమే అవుతుంది. మహాభారతంలో కృష్ణుడు ఒక చక్కని కథ చెబుతాడు. సత్యాన్నే వ్రతంగా పెట్టుకున్న ఒక ముని, ప్రాణభీతితో తలదాచుకున్న బాటసారి జాడ దొంగలకు చెప్పి అతని మరణానికి తాను కారకుడై ఆ పాపాన్ని తన మెడకు చుట్టుకున్నాడు. వేరొక పురాణ కథలో గోవు వెంట పరుగెడుతున్న కసాయివాడికి గోవు జాడను నోటితో చెప్పక, చేతితో చూపించి, రెండవజన్మలో తన రెండుచేతులు పోగొట్టుకున్నాడు. కనుక వాక్కు అంటే అందుకు కారణమైన భావమేగాని స్థూలమైన వాణి కాదు అన్న సంగతి గ్రహించాలి.

భార్యతోనూ, వివాహ ప్రసంగంలోనూ, ప్రాణానికి ధనానికి మానానికి హాని కలిగే పరిస్థితి ఏర్పడినప్పుడు, గోవులు సాధువులు తపస్సుల రక్షణ విషయంలోనూ అబద్ధం చెప్పవచ్చు.

ఇది భాగవతంలోని లోకప్రసిద్ధమైన శుక్రనీతి. ఇది కూడా పరహితానికి ఎక్కువ ఉపయోగించాలి గాని స్వలాభాపేక్ష కొరకు కాదు.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


వాఙ్మయ తపస్సుగా చివరికి చెప్పుకొనబడింది స్వాధ్యాయం. నిరంతరం ఆధ్యాత్మిక గ్రంథపఠనం, వాటియొక్క మూలార్థగ్రహణం కొరకు పరస్పర సంవాదం మొదలైనవన్నీ వాఙ్మయతపస్సుయొక్క పరిధిలోకి వస్తాయి.

ఇక్కడ వాక్కుకు సంబంధించిన ఇంకొక శాస్త్రీయ విషయం ప్రస్తావిస్తే అసందర్భ ప్రలాపన కాదనుకుంటాను. భగవద్వాణి నాలుగు రకాలుగా ఉంటుందంటారు. 1. సారం, 2. స్పష్టం, 3. మితం, 4. మధు. మనం ఎంతోమంది ప్రవచనకారులను చూస్తుంటాం. వారు గంటలకొద్దీ ఉపన్యాసాలు దంచినా సారం మాత్రం ఏమిటో ఎవరూ గ్రహించలేరు. అందుకే పెద్దలు చెప్పేవి రెండు ముక్కలైనా సారవంతంగా ఉండాలంటారు. ఇంకా కొందరు చాలా చక్కటి విషయాలు చెబుతారు. కానీ వారు ఇచ్చే ఉదాహరణలుగానీ, వాక్కుగానీ స్పష్టంగా ఉండదు. ఇంక కొందరు మాట్లాడటం మొదలెడితే ఇంకొకరికి అవకాశం ఇవ్వకుండా వాగుతూనే ఉంటారు, మితం ఉండదు. కొందరు ఎంత చక్కటి మాట చెప్పినా తియ్యగా చెప్పలేరు; పుల్లవిరుపుగా, కఠినంగా ఉంటుంది. అందుకే వాణిలో ఈ నాలుగు విషయాలను పాటించాలంటారు పెద్దలు.

మనకు రెండు చేతులు, రెండు కాళ్ళు, రెండు కండ్లు, రెండు చెవులు, రెండు నాసికారంధ్రాలు - ఇలా చాలా అంగాలు రెండేసి ఉన్నాయి. కాని నాలుక, జననేంద్రియం మాత్రం ఒక్కటొక్కటే ఉన్నాయి. అందుకే రాముడు 'ఒకే బాణం, ఒకే మాట, ఒకే పత్ని' అన్నాడు. రాముడు రెండు మాటలు మాట్లాడడు. ఆయన కలికాలపు రాజకీయ నాయకుడు కాదు. తన మాటకు కట్టుబడి ఉంటాడు. ఆ ఉన్న నాలుక కూడా మూడు లక్షణాలు కలిగివున్నది.

1. మెత్తగా ఉంటుంది. అంత మెత్తటి అంగం ఇక మన శరీరంలోనే లేదు. ఎటు వంచితే అటే వంగుతుంది కనుక, ఎప్పుడూ మెత్తగానే మాట్లాడాలి. దాన్ని సత్యంవైపే వంచాలి.

2. శరీరంలో సుమారు $100^0$F వేడి వున్నా, నాలుక మాత్రం ఎప్పుడూ చల్లగానే ఉంటుంది.

3. నాలుక ఎప్పుడూ మధురంగా (తియ్యగా) ఉంటుంది. ప్లీహం (Spleen) అనే ఒక భరీరభాగంలో జబ్బు వచ్చినప్పుడు మాత్రం అది ఉప్పగానూ, కాలేయం (Liver) అనే అంగంలో జబ్బు వచ్చినప్పుడు చేదుగానూ మారుతుంది. మృదువుగా, మధురంగా, చల్లగా ఉండటం నాలుకయొక్క సహజ స్వభావం కనుక దానిని సహజస్థితిలో ఉంచి, మృదువుగా, మధురంగా చల్లగా మాట్లాడటం నేర్చుకోవాలి మనం.

WWW.MOHANPUBLICATIONS.COM

# 75. మీరూ మీరా కాగలరా?

"లాఖ్ హుషియార్ బనాకర్ ఖాలిక్
ఎక మఖ్‌మూర్ బనాదేతాహై"

లక్షమంది తెలివైనవారిని పుట్టించి పరమాత్మ ఒకడిని ఉన్మత్తుడిగా సృజిస్తాడు. ఆ తెలివైనవారంతా జీవితాన్ని ఎడారిగా మారిస్తే, ఈ ఉన్మత్తుడి వల్ల కొద్ది స్థలంలో ఉద్యానవనాలు, పచ్చిక మైదానాలు ఏర్పడతాయి.

అటువంటి ఉన్మత్తులలో మీరాబాయి ఒకతె. ఎంతో దుర్లభమైన ఆవిడ వద్దకు వచ్చావా ఇక నువ్వు ఉద్యానవన విహార ఆనందాన్ని ఆస్వాదించగలవు. నీ హృదయం శీతల వాయువులవల్ల చల్లబడుతుంది.

మీరా ఒక వసంతం. ఎక్కడైతే ఆకురాలడం శాశ్వతంగా ఆగిపోయిందో, అటువంటి అందమైన ఆధ్యాత్మవనం అది. ఆవిడ కంట్లో నీరు కనిపించినా అవి ఆనందాశ్రువులే కాని దుఃఖధారలు కావు. ఆవిడ అర్థించినా అది ఏ లౌకిక వస్తువో కాదు, పరమాత్మే కావాలంటుంది.

ఉన్మత్తులే పరమాత్మను కోరుకుంటారు. తెలివిగలవారు ధనం, సంపద, ప్రతిష్ఠ, కీర్తి కోరుకుంటారు. తెలివైనవారు ఈ లౌకికమైన చెత్తే కోరుకుంటారు. ఏ కొద్దిమందో అమాయకులు, సరళచిత్తులు, ఉన్మత్తులు మాత్రమే ధన్యభాగులవుతారు. వారికే అందుతాడు విరాట్.

ఈ తెలివితో కాస్త జాగ్రత్తగా ఉండండి. అది నట్టేట ముంచుతుంది. ఈ తెలివే కాళ్ళకు మాయ అనే గొలుసు చుట్టింది. అదే మీ మెడకు ఉరిపోస్తుంది. పైగా తనవల్లే నీవు ఈ బంధాల నుండి కష్టాలనుండి బయటపడతావని నమ్మిస్తుంది కూడా. నా తెలివితోనే, నా బుద్ధిని ఉపయోగించే ఏదో ఒక మార్గం వెతుక్కోగలను అనుకుంటారు మీరు. నిజానికి ఈ బుద్ధిమంతనమే నీకు కారాగృహం. దాని సహాయంతో నీవు ఎలా బయటపడతావు? ఈ కారాగృహానికి ఒక ద్వారం ఉంది, అదే ఉన్మత్తద్వారం. దానిగుండా బయటకి వస్తే సమాధి అనే గదిలోకి ప్రవేశిస్తారు మీరు. ఈ ఉన్మత్తస్థితిని గురించి బాగా తెలుసుకున్నప్పుడే మీకు మీరా అంటే ఏమిటో అర్థం అవుతుంది. ఉన్మత్తత అంటే ...

"మేరా ముఝ్‌మే కుచ్ నహి, జోకుచ్ హై సో తేరా।
తేరా తుఝ్‌కో సోంప్‌తే, క్యా లగ్‌తాహై మేరా?"

నాలో నాదంటూ ఏమీ లేదు, ఉన్నదంతా నీదే. ఓ పరమాత్మా! నీది నీకు సమర్పించడానికి నా తాతగాడి ముల్లె ఏం పోతుంది? నేను ఏమీ చెయ్యలేను. నీవు నాతో ఏది చేయించదలచుకుంటే అదే అవుతుంది.

WWW.MOHANPUBLICATIONS.COM

బుద్ధిమంతనం అంటే ... నేను అన్నీ చెయ్యగలను, నాకు ఎవరి సహాయం అవసరం లేదు. ఇప్పటివరకు ఏ పనైనా చెయ్యలేకపోయాను అంటే, దానికి కారణం నేను నా బుద్ధిని సంపూర్ణంగా వాడలేదు. కనుక ఈ రోజు చెయ్యలేక పోయినా రేపు చేస్తాను. ఇప్పటివరకు ఓడిపోయాను, అయినా ఫరవాలేదు. ఆ ఓటమి నా తెలివని పెంచింది. ఈ అనుభవంతో ఈ పని రేపు చెయ్యగలను - ఇలా సాగుతుంది బుద్ధి చేసే వ్యాఖ్యానం.

ఒక వ్యక్తి నాతో ఒకసారి ఇలా అన్నాడు. "నెపోలియన్ 'అసంభవం' అనే శబ్దాన్ని శబ్దకోశం నుండి తీసివేయాలన్నాడు". నేనన్నాను - నీవు ఏ మహానుభావుడి ఉదాహరణ అయితే ఇస్తున్నావో ఆయన జీవిత అంతిమ పరిణామం ఏమిటో నీకు తెలుసా? అసంభవ శబ్దాన్ని శబ్దకోశం నుండి తొలగించదలచిన అతడు అంత్యకాలంలో ఒక ద్వీపంలో ఖైదీరూపంలో మగ్గుతూ మరణించాడు. అంతా సంభవమయ్యేటట్లయితే మరి ఖైదునుండి తప్పించుకుపోలేకపోయాడెందుకు? ఈ విధంగా చెప్పి ప్రజలను నిరాశావాదులను, నిష్క్రియులను చేయడం మా అభిమతం కాదు. మనిషి తనలోని శక్తి సామర్థ్యాలను ఉపయోగించి చాలా గొప్ప పనులు సాధించగలడు. కానీ ఎన్ని సాధించినా ఏదో ఒకచోటికి వచ్చేసరికి, ఏదో ఒక కాలంలో తనయొక్క అసమర్థతను గుర్తించక తప్పదు.

తెలివి అంటుంది ... "ఇంక నేను సఫలత పొందగలను. ఈ బుద్ధిమంతనం ఒక అహంకారం. ఇదంటుంది - నీకు ఏ గురువు, పరమాత్మ సాధన యొక్క అవసరం లేదు". ఈ అహంకారం వల్లే వ్యక్తి బంధించబడతాడు. ఈ సొలెగూడు రోజు రోజుకు పెరుగుతుంది. ఒక మహాత్ముడంటాడు - "నీవు శాశ్వతంగా నీ పసితనాన్ని కాపాడుకోగలిగినప్పుడే పరమాత్మ రాజ్యంలోకి నీకు ప్రవేశం". పసివాడి దగ్గర ఏదైతే లేదో, మనవద్ద ఏదైతే ఉందో అదే తెలివి; అది కూడా అవసరాన్ని మించి ఉంది. పసివాడివద్ద శాస్త్రం, సిద్ధాంతం ఏమీ లేదు. వాడికి ఈ ప్రపంచం అంతా ఆశ్చర్యమే. అక్కడే పరమాత్మ దర్శనం ఉంది.

నీవెంత తెలివైనవాడివైతే అంతగా ఆశ్చర్యం మరణిస్తుంది. చివరికి ఈ ప్రపంచంలోని ఏ వస్తువూ నిన్ను ఆశ్చర్యంలో ముంచలేదు. ఇక ఏ వస్తువూ రహస్య పూర్ణంగా నీకు కనిపించదు. ఇక కోకిలయొక్క మధురకంఠం విన్నా నీకు వినిపించదు. వికసించిన పూలను చూచినా నీ హృదయం స్పందించదు. అవన్నీ నీకు సామాన్యమైపోతాయి. "ఆ పూవును చూశావా" అని ఎవరన్నా కండ్లనిండా వెలుగు నింపుకొని అడిగితే నువ్వు ఆఁ! అది గులాబిపూవు కదా అయితే ఏమిటి? అంటావు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


కవి 'టెనిసన్' అంటాడు - "నేను ఒక్క పూవునన్నా పూర్తిగా అర్థం చేసుకుంటే, ఇక అస్థిత్వంలో తెలుసుకోవలసింది ఏదీ మిగలదు".

ఒక్క పూవులోనే భూత భవిష్యత్ వర్తమానాలు దాగి ఉన్నాయి. ఆ ఒక్క పూవులోనే సౌందర్యం అంతా దాగుంది. అస్థిత్వం అంతా దానిలోనే దాగుంది. ఆ ఒక్కపూవును అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తే మొత్తం సృష్టినంతా తెలుసుకో వలసి వస్తుంది. అప్పుడే అది అర్థమౌతుంది. కానీ ఈ సమస్త సృష్టిని అర్థం చేసుకోగలవాడెవ్వడు?

సృష్టి రహస్యాలు పేపర్లో వచ్చే క్రాస్‌వర్డ్ పజిల్స్ కావు, రెండు ఘడియల్లో తేల్చేసి అవతల పారేయడానికి. ఈ సృష్టి ఒక పొడుపుకథ. సృష్టి పొడుపుకథ కావడం ఒక ఆకస్మిక ఘటన కాదు. ఇది సహజం. దీనికి నిజానికి జవాబే లేదు. కానీ బౌద్ధికుడు దీనికి జవాబు వెతకడానికి ప్రయత్నిస్తాడు. అతడు తన తర్కం, గణితం అనే వలలు విసురుతాడు. అందులో 'సత్యం' చేపపిల్లలా చిక్కిపోతుంది అని ఎదురుచూస్తాడు. కానీ వీడివలలో రహస్యమనే (సత్యమనే) చేప చిక్కదు. రహస్యమనే చేప కేవలం ఆశ్చర్యంతో నిండిన హృదయంలోనే చిక్కుతుంది. ఆశ్చర్యమే దాని వల.

పసివాడి కళ్లలో ఆశ్చర్యం ఉంది. వాడి కండ్లలో ఆశ ఉంది. ఆ ఆశను మనం పోగొట్టుకున్నాం. మన వయస్సు పెరుగుతున్నకొద్దీ మనస్సులో నిరాశ నిలుస్తుంది. ఈ నిరాశ అనే ధూళి పేరుకోవడానికి అహంకారమే కారణం. నేను అన్ని సమస్యలకు సమాధానం పొందగలను. నేను తెలుసుకోలేనిది ఏమీ లేదు అనుకుంటాడు. కానీ నిజానికి జీవితంలో చాలా సమస్యలకు సమాధానం లభించదు. అయినా అహంకారం చావదు. వారు అపజయాన్ని ఒప్పుకోరు. పరమాత్మ చరణాలవద్ద శరణు పొందలేరు. అదంతా అహంకారానికి వ్యతిరేకం. తనకు చాతకాదని ఎలా ఒప్పుకోగలడు? తనలాంటి శక్తిశాలి ఆ మాట అనలేడు. భగవంతుడిపై ఆక్రమణకు బయలుదేరినపుడు ఆయుధాలు ఎలా పారవేయ గలడు? వాడు ఎన్నో రకాలుగా ప్రయత్నిస్తాడు. అన్నిటిలోనూ పరాజయమే ఎదురవుతుంది. ముందుకు పరుగెడతాడు. ప్రతిసారీ గుంటలో పడతాడు. మెల్లిమెల్లిగా ఇక నిరాశ ఆవరిస్తుంది.

విపరీత మార్గాలలోకి వెళ్లేవాడు ఈ రోజు కాకపోతే రేపయినా నిరాశ చెందక తప్పదు. ఆశ నిలుపుకోవడం, సరియైన మార్గంలో ప్రయాణించడంవల్ల మాత్రమే సాధ్యమౌతుంది. ఈ రోజు సత్యం లభించకపోయినా, లభిస్తుందనే సూచన ఉన్నా ఆశ నిలిచి ఉంటుంది. సూర్యుడు దూరంగా ఉంటే ఏం, కండ్లకు కనిపిస్తున్నాడు కదా! కానీ అదే నీవు సూర్యుడివైపు వీపు పెడితే, కంటికి కూడా

కనిపించడు. ఇక అప్పుడు దూరం, దగ్గర అన్న ప్రసక్తే (లేదు) ఉండదు. ఇక అంధకారంలోకి నిరంతరం ప్రయాణం జరుగుతూనే ఉంటుంది.

కానీ పసివారు ధన్యులు. ఎందుకంటే వారి ఆశ ఇంకా చావలేదు. వాడు అహంకారాన్ని నమ్మి ముందుకు నడవలేడు. అందుకే ఓడిపోలేదు, నిరాశ పొందలేదు.

ఒక విచిత్రమైన జీవితసూత్రం ఉంది. విజయాన్ని కోరి బయలుదేరిన వాడు ఖచ్చితంగా ఓడిపోతాడు. ఓడినవాడు నిరాశకు లోనవుతాడు. ఇక ఉదాసీనుడౌతాడు. వాడి గుండెలో రాళ్ళు పడతాయి. వాడు ధైర్యం కోల్పోతాడు. వాడి జీవితం ఎడారిగా మారుతుంది. వాడిని క్రోధం ఆవరిస్తుంది. ఇక విధ్వంసం మొదలుపెడతాడు. ప్రపంచంలోని పెద్ద విధ్వంసకులంతా మహాత్ములు అవగల శక్తి కలవారేనని వైజ్ఞానికులు అంటారు. వారికి, మహాత్ములకు ఒకటే భేదం. మహాత్ములు సృజనాత్మకత వైపుకు వెళితే, వీరు విధ్వంసం వైపు వెళ్లారు. కర్తృత్వ అహంకారం ఒక్క సంపూర్ణ మానవుణ్ణి కూడా తయారుచేయడం దాదాపు అసంభవమని గ్రహించి ఏదో ఒకటి చెయ్యకుండా ఉండలేక ఒక వెయ్యిమందిని సంహరిస్తుంది.

చెంగిజ్‌ఖాన్, తైమూర్‌లంగ్, అడాల్ఫ్ హిట్లర్‌లు చేసిన పని అదే. వారు ఒక ఇల్లు కట్టలేకపోతే, ఒక లక్ష ఇండ్లన్నా పడగొడతాము కాని, అహంకారం మాత్రం వదలమన్నారు.

జయించడానికి వెళ్లినవాడు ఓడక తప్పదు. జయించాలనే ఆకాంక్ష, ఓటమి అనే వృక్షానికి వెనుకనున్న బీజం. ఇక ఉన్మత్తుడేమో అన్నీ సమర్పించడానికి అన్నివిధాల ఓటమికి సిద్ధమై వస్తాడు. నన్ను జయించు, నన్ను ముంచు అంటాడు. అందుకే విజయం వాడిది. నానుండి శక్తులన్నీ లాగివేయి, నన్ను ఖాళీ చేయి. అప్పుడే నేను నీ వాణ్ణి కాగలను. అప్పుడే నేను నీ చేతిలో మురళిని కాగలను. ఇక నీవు నీ సంగీతాన్ని నా ద్వారా ప్రపంచానికి అందించవచ్చు.

ఈ విధమైన ఉన్మత్తులు, పిచ్చివాళ్ళు, వెఱ్ఱివాళ్ళు ఉండబట్టే జీవితంలో కొంత ఆర్ద్రత ఉంది, పచ్చదనం ఉంది, వసంతం ఉంది. కొంచెం ఆలోచించండి. కబీరు స్థానంలో ఇంకే కుబేరుడన్నా ఉంటే, వేమనస్థానంలో ఇంకే వేంకటాచలపతన్నా ఉంటే, జీవితమంతా నిరర్ధకమై ఉండేది. ఆ ఉన్మత్తులే ఈ గాఢాంధకారంలో చిరుదీపాలు. వారే ఈ ముళ్ళపొదల్లో అక్కడక్కడ వికసించే అందమైన పుష్పాలు, వీరే ఈ భూమిపైన ఉప్పులాంటివారు అంటాడు ఒక మహానుభావుడు. భోజనంలోని రుచి అంతా ఉప్పువల్లే, అది లేకపోతే ఎంత రుచికరమైన పదార్థాలైనా వ్యర్థమే.

WWW.MOHANPUBLICATIONS.COM

ఈ కొద్దిమంది ఉన్మత్తులను ఒక మూలకు పెట్టి వారిని అర్థం చేసుకొన ప్రయత్నిస్తే ఇది సులభమౌతుంది. అదేమిటంటే అస్థిత్వమేమో సర్వవ్యాపకం. దీనితో యుద్ధం చేసి నీవు గెలవగలవా? ఒక నీటిచుక్క సముద్రంతో యుద్ధం చెయ్యగలదా? ఒక కిరణం సూర్యుడితో యుద్ధం చెయ్యగలదా? ఒక చిన్న అల నీటితో పోట్లాడగలదా?

అల నదిని జయించగలదు. నీవు కూడా పరమాత్మను జయించగలవు. కానీ అంతకుముందు 'నీవు' అంతం కావాలి. అల సంపూర్ణంగా నదిలో కలిసిపోవాలి. తాను అలగా ఉండి నదిని జయించలేదు. నీవు జీవుడిగా ఉండి పరమాత్మను జయించలేవు. జీవత్వ అహంకారాన్ని విడిచి ఆయనలో ఏకం కావాలి. పరమాత్మ ఎక్కడో దూరంగా లేడు. నీ అహంకారం కారణంగానే ఆయన నీకు దూరంగా కనిపిస్తున్నాడు. ఈ అహంకారం కూడా అనేక రూపాలు సంతరించుకుంటుంది. డబ్బు సంపాదించి, యుద్ధం చేసి, లేదా పుణ్యం సంపాదించి జయిద్దామనుకుంటుంది.

సాధనల పేరుతో ఉపవాసాలు చేసి, ఎండలో నిలబడి, అగ్నిముందు నిలబడి, ముళ్ళు పేర్చిన మంచాలపై పడుకొని, శరీరాన్ని నానావిధాల హింసించి పరమాత్మను సాధిద్దామనుకుంటాడు. అన్నీ సమర్పించడానికి సిద్ధపడతాడు గానీ అహంకారం మాత్రం సమర్పించడు. ముందు ధనంవల్ల అహంకరించేవాడు, ఇప్పుడు తపస్సుతో అహంకరిస్తాడు. మొదట స్వర్ణ సింహాసనంపై కూర్చునేవాడు, ఇప్పుడు తపోసింహాసనంపై కూర్చొనడానికి సిద్ధపడతాడు. కానీ సింహాసనంపై కూర్చోవలసింది నువ్వు కాదు, పరమాత్మ.

చిన్నపిల్లలలో మీకు అకారణమైన ఉన్మత్తత కనిపిస్తుంది. ఎన్నికలలో గెలిస్తే కానీ రాదు మీకు ఆనందం. కానీ అది ఉన్మత్తత కాదు. ఎందుకంటే దానికి ఒక కారణం ఉంది. లాటరీలో డబ్బు వస్తే, పండుగలలో వివిధ పదార్థాలు తింటే, చక్కటి సంగీతం వినిపిస్తే కలిగే ఆనందం ఉన్మత్తత కాదు. ఉన్మత్తత లోపలినుండి వచ్చే ఆనందం. దానికి బాహ్యాకారణం అవసరం లేదు. మీకు, పిల్లవాడికి ఒకటే భేదం. నీకు లాటరీ వస్తే ఆనందం పట్టలేక ఎగురుతావు, దూకుతావు, పరుగెడతావు, పడి పొర్లుతావు. పిల్లవాడు ఇవన్నీ అకారణంగానే చేస్తాడు. నీవు అకారణంగా దుఃఖితుడవౌతావు. ఏమిటో మనస్సెందుకో బాగా లేదంటావు. కానీ పిల్లవాడు కారణం లేకుండా దుఃఖించడు. పిల్లవాడు అకారణంగా ఆనందించి ఏదో కారణం వల్ల దుఃఖితుడౌతాడు. మనం దీనికి పూర్తిగా వ్యతిరేకులం. అకారణంగా దుఃఖించి, కారణం కనిపించినపుడే సంతోషిస్తాము. ఏమిటో ఈ రోజు మనసు బాగాలేదు అని ఏడుపుమొహం

WWW.MOHANPUBLICATIONS.COM

పెడతాము. వారి దుఃఖానికి కారణమేమిటో వారికి తెలియదు. ఈ జీవితపు లెక్క తల్లక్రిందులుగా ఉన్నది. మనం తల క్రిందికి పెట్టి నడుస్తున్నాం.

ఇక ఎవడన్నా రెండు కాళ్లపైన నిలబడగలిగితే, వాడు అకారణంగా నవ్వుతాడు. వెంటనే తక్కిన వాళ్లందరూ వాణ్ణి పిచ్చివాడంటారు. ఈ ప్రపంచ వ్యవహారం చూస్తుంటే H.G. Wells వ్రాసిన The Country of the Blind గుర్తుకు వస్తుంది. ఎత్తయిన మంచు కొండలు ఎక్కుతూ Nunez (నూనెజ్) అనేవాడు ప్రపంచం నుండి దూరంగా ఉన్న ఒక గుడ్డివాళ్ల గ్రామంలోకి కాలుజారి పడిపోతాడు. వాడు వారితో నేను చూడగలనంటే, చూడటమంటూ ఒకటి వుంటుందనే విషయాన్ని వాళ్ళు ఒప్పుకోరు. చూడగలవాడు వాడు ఒక్కడే గనుక, వీడిమాట ఎవరూ నమ్మరు. అటువంటిదే ఈ ఉన్మత్తుల పరిస్థితి ఈ ప్రపంచంలో.

అలా నవ్వేవారిని కారణమేమిటంటే వారు చెప్పలేరు. అదేదో లోపలినుండి తన్నుకొస్తుందంటారు. కంగారుపడుతున్న ఇతరులను చూసి నవ్వుతారు. నవ్వుతున్న తమ స్థితిని చూచి వాళ్ళే నవ్వుతారు. ఈ విధంగా వారి నవ్వు పెరుగుతూనే ఉంటుంది కాని తగ్గదు. ఈ ఆనందం స్వాభావికం. దుఃఖం మన స్వభావం కాదు. కనుక మన స్వభావం అయిన ఆనందం నిరంతరం ఉండాలి కానీ, ఇంక దానికి కారణమెందుకు? దుఃఖం మన స్వభావం కాదు కనుక ఏదో ఒక కారణం లేనిది అది రాకూడదు.

మీరాబాయి అటువంటి సహజానందంలో మునకలు వేసిన ఒక మహాసాధ్వి. ఆవిడ పాటలన్నీ హృదయపు చక్కిలిగింతలనుండే ఉత్పన్నమయినాయి. ఆవిడ కంటినుండి అశ్రుధారలు కూడా ఈ పరమానందంవల్లే ప్రవహించాయి. ఆవిడ విరహంతో పరమాత్మను రమ్మని ఎలుగెత్తి పిలిచింది. ఆవిడ ఆ పిలుపులే అతృప్త ప్రేమకు చిహ్నాలు.

ప్రేమ ఏనాటికీ తృప్తి చెందదు. ఎంత తృప్తి లభిస్తే, ప్రేమ అంత విరాట్ రూపాన్ని సంతరించుకుని విస్తరిస్తుంది. చివరకు పరమాత్మలో విలీనమయ్యేవరకు విరహం తప్పదు. ఆవిడ విరహాన్ని చూచి ఆవిడకు పరమాత్మ లభించలేదనుకో కండి. ఆ వెన్నదొంగ దొరికినప్పటినుండే ఉపద్రవం మొదలయ్యింది. పరమాత్మ లభించనివారి విరహం లోతైనదయి ఉండదు. దొరకనివాడిపై విరహమేల? చూడనివాడిని ఎలా ప్రేమించడం? కనుక వారు ఏడ్చినా అవి అద్దెకు తెచ్చుకున్న కన్నీళ్లే. ఎప్పుడూ కలవనివాణ్ణి స్మరించడం ఎలా? ఎవరి చేతిని కూడా నువ్వు స్పృశించలేదో వారి ఆలింగన ఆకాంక్షలో ఎంత సత్యం ఉంటుంది?

కనుక మహాత్ముల విరహాన్ని చూసి పరమాత్మ లభించలేదనుకోకండి. దొరికాడు కనుకనే విడంబన మొదలైంది. ఆ పరమాత్మ రుచి చూశారు కనుకనే,

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



సంసారం కాస్తా చప్పగానూ, చేదుగానూ మారిపోయింది. ఇదివరకు వారు ఇష్టపడి స్వీకరించినవి ఏవీ వారు స్వీకరించలేని స్థితికి వచ్చారు.

మనం ఎవరినైతే త్యాగి అంటామో, అతడు మొదట ప్రపంచంలోని రసం త్యాగం చేస్తాడు. సంసారరసం త్యాగం చేస్తే సర్వరస స్వరూపుడైన పరమాత్మ లభిస్తాడనుకుంటాడు. కానీ ఈ సంసారమేమో అంత త్వరగా వదలదు. అటు ఇటు పరుగెడతాడు, కండ్లు మూసుకుంటాడు, ఆసనాలు వేస్తాడు, ప్రాణాయామం చేస్తాడు. సంసారం నుండి దూరంగా పారిపోయి హిమాలయాలు చేరతాడు. అన్ని ప్రయత్నాలు చేస్తాడు. కానీ సంసారరసం కూడా వాడి వెనకాలే వస్తుంది. ఆ రసం ఇంకా పెరుగుతుంది. వదిలివచ్చిన స్త్రీలు సాధారణమైనవాళ్ళే అయినా, ఇప్పుడు అప్సరసలుగా కనబడతారు. ఆకలిగొన్న వారి వాసన, ఆ రూపాలకు మెరుగులు దిద్ది, రంగులు వేసి, ఆటపాటలతో వారిని వెఱ్ఱెత్తేలా చేస్తుంది.

భక్తుల ప్రక్రియ వేరు ; వారు మొదట భగవత్ రసం కొరకు ప్రయత్నిస్తారు. అది లభిస్తే సంసారం కాస్తా విరసమౌతుంది. భక్తుడి ప్రక్రియ విధాయకం, త్యాగియొక్క ప్రక్రియ నకారాత్మకం. భక్తుడియొక్క దుఃఖం, ప్రారంభ దశలో బలంగా ఉండదు. సంసారం యొక్క పీడనం వల్ల అతడు ఏడుస్తాడు. భక్తుడి విషాదం పెరుగుతుంది, విరహం పెరుగుతుంది. నీటిని కాచగా, కాచగా $100^0$ లకు అది ఆవిరిగా మారినట్లు, భక్తుడిలో వేడి పెరగగా, పెరగగా, అతడి మనస్సు ఆవిరిలాగా సూక్ష్మమై అన్ని వస్తువులనుండి వేరవుతుంది. కానీ అందరు మనుషులు నీళ్లలాంటివారు కాదు. ప్రతి వ్యక్తి అనాదికాలం నుండి తన మార్గంలో ప్రయాణించి వచ్చాడు. అందుకే అందరి స్థితి ఒకలా ఉండదు. జన్మజన్మల నుండి వారి సంస్కారాలు వేరు. కనుక ఏ వ్యక్తి ఏ సమయంలో బాష్పమంత సూక్ష్మం కాగలడు అనేది ఎవరూ చెప్పలేరు. కానీ ఈ విషాదం పెరగగా పెరగగా ప్రతివాడు తప్పక ఆ స్థితిని చేరుకుంటాడు. అవే, వ్యక్తి జీవితంలో క్రాంతి క్షణాలు. అప్పటివరకు దుఃఖంలో ఏడ్చినవాడు, పరమాత్మయొక్క క్షణిక రసాస్వాదనలో పిచ్చివాడై, దాన్ని శాశ్వతంగా తన సొంతం చేసుకోవడానికి వెఱ్ఱిగా ఏడవడం మొదలుపెడతాడు.

అటువంటి అవస్థలోనే మీరా అంటుంది "కో ఈ కహియేరే ప్రభు ఆవన్‌కీ" - స్వామి వస్తే నాకు ఎవరైనా చెప్పండి, లేదా ఈ నా ఏడుపులో నేను ఆయన్ను పట్టించుకోకపోవచ్చు. ఆయన ద్వారంవద్దే నిలబడి, నిలబడి వెళ్లిపోతాడేమో, ఆయన వస్తే ఎవరైనా చెప్పండి అంటుంది మీరా, "ఆయన విరహంలో నేను విహ్వలురాలినయ్యాను. నా చిత్తం పనిచెయ్యడం లేదు, అశ్రువులతో నిండిన నా కళ్లకు ఏమీ కనిపించడం లేదు. నేను అవే క్షణిక దర్శన భూత స్మరణలో

WWW.MOHANPUBLICATIONS.COM

మునిగున్నాను. నాలో దాగున్న చిత్తరువుపైనే మనసుపెట్టిన నాకు అసలు స్వయంగా వచ్చి నా ముందు నిలిచిన స్వామి కనిపించకపోవచ్చు. కనుక ఎవరన్నా చెప్పండి.

స్వామి రామతీర్థ అనేవారు ... "విదేశాలకు వెళ్ళిన హృదయేశ్వరుడు, వస్తున్నాను వస్తున్నాను అంటూ ఉత్తరాలు రాస్తాడేగానీ పని తీరికలేక రాలేక పోతున్నాడు. ప్రేయసి యొక్క విరహం పెరుగుతోంది. అంతలో ఒకరోజు ఆ వ్యక్తి ఎంతో దూరం ప్రయాణించి చీకటిపడే సమయానికి తన గ్రామం చేరుకున్నాడు. సాయంకాలం దీపాలు పెట్టారు. బల్లపై దీపం పెట్టుకొని అతడి ప్రేయసి ఏదో వ్రాస్తోంది. ఎంత ఏకాగ్రంగా రాస్తున్నదంటే, భర్త వచ్చిన సంగతే ఎరుగదు. ఆవిడ వ్రాస్తున్నది ప్రేమపత్రం. తనవల్ల ఆవిడ పని చెడకుండా ఉండాలని భావించి మెల్లగా చప్పుడు కాకుండా వెళ్ళి ఆవిడ భుజంపైనుండి ఆవిడ వ్రాస్తున్నదేమిటో తొంగి చూశాడు. అయినా అతడికి ఆవిడ వ్రాస్తున్నదేమిటో బాగా కనిపించలేదు. ఆవిడ దృష్టిలో భర్త చాలా దూరాన ఉన్నాడు. ఆవిడ కంటినుండి కారిన కన్నీరు ఆ ఉత్తరాన్ని తడుపుతున్నది. ఎవరికోసం ఆవిడ ఏడుస్తున్నదో అతడు ఆవిడ వెనకాలే నిలబడి ఉన్నాడు. ఎవరికోసం ఆవిడ విలపిస్తున్నదో అతణ్ణి ఆలింగనం చేసుకోవటానికి ఒక్క క్షణం పట్టదు. బాధపడుతున్న ప్రేయసిని చూచి అతడి మనస్సు వికలమైంది. ఆవిడ పని పూర్తయ్యేవరకు నిలుద్దామనుకున్నాడు. కానీ ఆ ప్రేమపత్రానికి అంతం ఏది? కానీ ఆపక తప్పదు. ఎందుకంటే ఇంకా ఆ కాగితపు సంచిలో కాగితాలు పట్టవు. పూర్తిచేసి వెనక్కు తిరిగిచూచిన ఆవిడకు భర్త అక్కడే కనిపించాడు. తన కండ్లను నమ్మలేకపోయింది. వేల మైళ్ళ దూరాన ఉన్న తన భర్తేనా? ఎవరికొరకైతే తాను పత్రం వ్రాసిందో అతడేనా? బహుశ తాను ఎక్కువ సమయం వరకు ఇలా కూర్చొని వ్రాస్తూ ఉండటంవల్ల ఇలా అనిపిస్తున్నదేమో? ఆవిడకు విశ్వాసం కలగలేదు. తాను చూస్తున్న దృశ్యం కల కాదు నిజమేనని తెలుసుకోవడానికి చాలా సమయం పట్టింది. చివరికి తన ప్రియుడి గాఢ పరిష్వంగంలో కరిగిపోయింది". ఇదీ మీరా పరిస్థితి. సాకారుడై పరమాత్మ తనముందు నిలబడితే ఆవిడ కల్పనల్లో కరిగిపోతుంది. అది తాగినవాడి పరిస్థితి. "నా సంగతి నాకే తెలియదు కనుక పరమాత్మ వచ్చి ద్వారం వద్ద నిలబడితే నన్ను ఎవరన్నా పట్టుకొని ఊపండి, కదిలించండి. ఆపెయ్యి ఇంక నీ ఏడుపు, నీ ప్రియతముడు వచ్చాడు" అని హెచ్చరించండి.

"ఆపన ఆవై లిఖ్‌నహీ భేజై, బాణపడీ లల్‌చావన్‌కీ ॥

ఆయన రాడు. పత్రమన్నా రాయడు. ఈ విధంగా నన్ను ఎదురుచూసేలా చెయ్యడం ఆయనకు బాగా అలవాటైంది. దూరంగా నక్షత్రమండలం నుండి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



ఎలుగెత్తి పిలుస్తాడు. ఆయన పిలుపు వినిపించినకొద్దీ నా విరహం పెరుగుతుంది. తానేమో అక్కడ ఆనందిస్తూ ఉంటాడు.

కష్టాలపై కష్టాలు, దుఃఖాలపై దుఃఖాలు ఇచ్చి ప్రేమరహస్యాన్ని నేర్పుతావు. ఒకవైపేమో అసహాయత, నీరసం, నిరుత్సాహం కలిగించి మమ్మల్ని పరీక్షిస్తావు. దీనిలో నుండి బయటపడటం దాదాపు అసంభవమేమో అనిపిస్తుంది. తోటలో అంతా ముళ్లుపరచి, వీటిమధ్యే పూలు వికసించాలని సవాల్ చేస్తావా! ఈ పీడలోనే ప్రేమను వికసింపజెయ్యాలా?

ధనంవల్ల ఉపలబ్ధమైన దుఃఖం లేదా సుఖం కన్నా ఈ దుఃఖం ఎన్నో రెట్లు మేలు. ఎవరైతే ఈ ప్రేమ పరీక్షలోని దుఃఖాన్ని సహిస్తారో అంతిమనిర్ణయంలో సౌభాగ్యశాలులయ్యేది వాళ్లే. ఎంతగా దుఃఖాన్ని సహిస్తే అంతగా ప్రేమకు పాత్రులవుతారు. ఎంత దుఃఖాన్ని భగవత్ప్రసాదంగా భావించి భరిస్తే అంత శుద్ధులౌతారు.

లౌకిక సుఖంలో వ్యక్తి తప్పిపోతాడు. సాలెగూడు లాంటి వాసనలలో చిక్కుకొని నశిస్తాడు. మీరెప్పుడైనా లోతైన హృదయం గల ధనవంతుణ్ణి చూశారా? ఎవరివద్దనైతే బయట అన్నీ ఉంటాయో, వాడికి లోపల ఏమీ ఉండదు. అసలు లోపలి రిక్తత ఎవడికీ కనిపించకుండా ఉండటం కొరకే అతడు బయట వస్తువులను చేరుస్తాడు. మనం ధనవంతుడివద్దకు వెళితే అతణ్ణి చూడం ; అతడి ఇంటిని, అంగడిని, వీధిలో అతడి ప్రతిష్ఠను, పేరును చూసి, అసలు వ్యక్తిని వదిలేస్తాం. అదే బీదవాడివద్దకు వెళితే వాణ్ణే చూడాలి. అసలు వాడివద్ద అంతకన్నా ఏముంది? వాడే నగ్నంగా మీ ముందు నిలబడి ఉంటాడు.

లయన్స్, రోటరీ క్లబ్బుల్లోకి వెళ్ళే పెద్దమనుషులు కోటూ, బూటూ, టై, ఎడమజేబులో మూడు మూలలుగా మడచిన తెల్ల జేబురుమాలు, నున్నగా చేసిన గడ్డం, దువ్విన తల, అంతా చాలా బాగా ఉంటుంది. కానీ లోపల వెతికారా అంతా శూన్యం. చైతన్య స్ఫూర్తియొక్క నిండుతనం చూడాలంటే, ఫకీరులవద్దకు వెళ్లాలి, సాధుసంగతికి వెళ్ళాలి. వ్యర్థంగా విషయవస్తువుల కొరకు సమయం వెచ్చించని వారిలో దానిని వెతకాలి. సమయం, అవకాశాలు, శక్తి సీమితం కనుక దీన్ని చైతన్య జాగరణలో ఉపయోగిస్తావా, ధనార్జనలో వెచ్చిస్తావా అనేది నీపై ఆధారపడి ఉంటుంది. నిజానికి లోపలి ధనమే నిజమైన ధనం ; మృత్యువు లాగివేయలేని ధనం. బయట ధనరాశి క్షణికం. లోకుల దృష్టిలో నీవు ఒక్కసారి వెలుగుతావు, వారి హృదయాలలో ఈర్ష్య నింపుతావు ; కానీ ఎంతసేపు! చివరికి మట్టి నిండుతుంది నోట్లో. ఎంత రిక్తంగా వచ్చావో అలాగే వెళ్లిపోతావు.

కనుక ప్రేమ పీడ ఎవరినైతే బాధిస్తుందో వారే సౌభాగ్యవంతులు. వారు

WWW.MOHANPUBLICATIONS.COM

క్రమక్రమంగా అంతర్గతంగా ధనవంతులవుతారు. శిల్పి ఏ విధంగానైతే ఉలి, సుత్తి తీసుకొని రాతిపెచ్చులు లేపుతాడో అదేవిధంగా ఆ పరమాత్మ. తప్పక ఆ రాళ్ళు ఏడుస్తాయనుకుంటాను. తక్కినరాళ్లు, మూర్తులుగా మలచబడ్డ ఈ రాళ్ళను చూసి, వాటి భాగ్యానికి ఈర్ష్య చెందుతాయనుకుంటాను. వాటికేమి తెలుసు ఇవి పడ్డ బాధ.

"మైకేల్ ఏంజిలో" అనే ఒక శిల్పి ఉండేవాడు పశ్చిమదేశాలలో. అతడు ఒక అందమైన శిల్పాన్ని మలచదలచి, పాలరాళ్లు అమ్మే అంగడికి వెళ్లాడు. కానీ ఆయనకు ఏ రాయి నచ్చలేదు. ఆ అంగడి బయట రోడ్డుప్రక్కన ఒక రాయి పడి వుంది. ఏంజిలో ఆ షాపువాడిని అడిగాడు ఆ రాయి ఎవరిదని. అతడన్నాడు- "నాదే, అది ఎందుకూ పనికిరాని రాయి. చాలా సంవత్సరాల నుండి నా వద్ద పడివుంది. దాన్ని ఎవరూ కొనకపోతే విసిగి అవతల పారేవాను. నీకు కావాలంటే, ఏ మూల్యం చెల్లించకుండా తీసుకువెళ్ళు". మైకేల్ ఏంజిలో దాన్ని ఇంటికి తీసుకెళ్ళి మూడు సంవత్సరాలు దానిపై నిర్విరామంగా కృషిచేశాడు. కొన్ని సంవత్సరాల క్రితం ఒక పిచ్చివాడు వాటికన్ చర్చికి వెళ్లి అక్కడ ఉన్న ఏసుబొమ్మను విరిచాడని మీరు పేపర్లలో చదివే ఉంటారు. అదే మైకేల్ ఏంజిలో మలచిన ప్రపంచప్రసిద్ధి గాంచిన అత్యంత సుందర శిల్పం. శిలువనుండి దించబడ్డ ఏసుయొక్క శవాన్ని ముందుంచుకొని విలపిస్తున్న మరియమాత అద్భుతమూర్తి అది. ఏంజిలోకు ఆ రాయి ఇచ్చిన అంగడివాడు అందమైన ఆ మూర్తిని చూసి తన కండ్లను తానే నమ్మలేకపోయాడు. "నువ్వు నన్ను మోసం చేశావు. ఆ పనికిరాని రాయిలో అంత అందమైన శిల్పం ఎలా దాగుంటుంది? దాన్ని నువ్వు ఎలా చూడగలిగావు? ఆ రాతిని ఎందరో శిల్పులు కాదన్నారు. నీవెలా దానినుండి ఇంత చక్కటి సృష్టి చెయ్యగలిగావు?" అన్నాడు. మైకేల్ జవాబిస్తూ ఇందులో నా పనితనం ఏమీ లేదు. నేను ఈ వైపు వెళ్తూ ఎప్పుడు ఈ రాతిని చూసినా, ఏసు మరియా నన్ను తమకు విముక్తినిమ్మని ఎలుగెత్తి పిలుస్తూ కనిపించేవారు అన్నాడు.

ఎంత చక్కని మాటన్నాడు. "నేను ఏమీ చెయ్యలేదు. వారి పిలుపు నందుకొని వ్యర్థంగా రాతిలో ఉన్న పెచ్చులను చెక్కివేశాను. మూర్తులు తమంతట తామే ప్రత్యక్షమైనాయి". అలాగే రాళ్లలాంటి మనలో ఉన్న దైవమూర్తిని మలచడం కొరకు ఆ పరమాత్మ ఓపికతో, సహనంతో, మనలోని వ్యర్థ పదార్థాన్ని కదిలిస్తూ ఉంటాడు. మనం బాధతో, దుఃఖంతో అలమటిస్తాం. భక్తుడు భగవంతుడిచ్చే ఈ పీడలో ఎంతగానైతే కాల్చబడతాడో అంత త్వరగా భగవత్స్వరూపుడవుతాడు.

అప్పుడు మీరూ మీరా కావచ్చు.

WWW.MOHANPUBLICATIONS.COM

# 76. గాజుకండ్లు

సాధారణంగా మనిషి జీవితంలో సుఖాలు, దుఃఖాలు కలిసే ఉంటాయి. జీవితమంతా దుఃఖమయమంటారు కొందరు నిరాశావాదులు. కానీ ఇది సత్యం కాదు. దుఃఖం కూడా ఉంది జీవితంలో ; అది కూడా సుఖానికి భూమికయే. పూవువద్ద ఉన్న ముళ్లు, పూవుయొక్క రక్షణకొరకే. ముళ్ల పూలయొక్క శత్రువులు కాదు. వాటికి అవి అంగరక్షకులు, కాపలాదారులు. ముళ్లే పూలకు సేవకులు. ప్రతి దుఃఖం నీయొక్క కాంతిపుంజాన్ని పెంచుతుంది. నీలో తేజస్సు పెరగందే నువ్వు సుఖం అనుభవించలేవు. ప్రతి దుఃఖము ఒక పరీక్ష. అన్ని దుఃఖాలు ప్రశిక్షణలే (training).

ఒక వీణావాదకుడు తన వీణయొక్క తంత్రులను బిగిస్తున్నాడు. వీణకే గనుక ప్రాణం ఉంటే అది బాధపడదా? కానీ వీణావాదకుడు వీణకు దుఃఖం ఇవ్వడం లేదు. దానినుండి ఉత్కృష్ట సంగీతం ఉత్పన్నమవడం కొరకు ఆయన కృషి చేస్తున్నాడు. వీణ సంగతి బాగానే ఉంది, కానీ తబలాకారుడైతే తబలాను సుత్తితో బాధిస్తున్నాడు. దానికీ ప్రాణం ఉంటే అది కూడా నిరాశావాదిలాగా "జీవితమంతా దుఃఖమయం, ఏ జన్మలో చేసుకున్న పాపమో, జీవితాంతం నాకీ సుత్తిదెబ్బలు తప్పేట్టుగా లేవు" అంటుంది. కానీ ఈ ప్రయత్నమంతా ఆ వాయిద్యాల ద్వారా లోకానికి ఉత్తమసంగీతం వినిపించడం కొరకు జరుగుతున్నదే కాని మరేమీ కాదు.

అదేవిధంగా పరమాత్మ మనను సంసిద్ధం చేస్తున్నాడు. ఇది దుఃఖయాత్ర కాదు. ఇది సుఖంయొక్క అనంతయాత్ర. కానీ యాత్రలో అద్దె ఇవ్వక తప్పదు. బంగారం శుద్ధం కావాలంటే అగ్నిలో ప్రవేశించాలి. వృక్షం కావడానికి బీజం తన రూపం పోగొట్టుకోక తప్పదు. నది తాను అంతమౌతేగాని సాగరంగా మారలేదు. దీన్ని నీవు దుఃఖమంటావా? ఇది దుఃఖం అనుకునేవాడే మూర్ఖుడు. ఇక్కడ సుఖదుఃఖాలు రెండూ కలిసే వున్నాయి. ప్రతి దుఃఖం సుఖం యొక్క సేవలో రతమై ఉన్నది. ఇక్కడ పూలు ముళ్లు కూడా ఉన్నాయి. కానీ ప్రతి ముల్లు పూవుయొక్క సేవలో రతమైయున్నది.

"హైఁ నయన్‌మే, అశ్రుభీయది అధర్‌పర్ ముస్కాన్ భీ హై"

ఎవరి కండ్లనుండయితే అశ్రుధారలు ప్రవహించవో, వారి చిరునవ్వులు జీవంలేక శుష్కమౌతాయి. వారి కండ్లలో మెరుగులుండవు. ఏ కండ్లనుండి నీళ్లు ప్రవహిస్తాయో, వారి హృదయము, మనస్సు స్వచ్ఛమై పరిశుద్ధమై, వారి చిరునవ్వులు జీవంతో నిండుతాయి.

WWW.MOHANPUBLICATIONS.COM

అసలు సరియైన అవగాహన ఏర్పడితే, పూలతోబాటు ముళ్లను కూడా పూలమాలలతో అలంకరించవచ్చు. ఈ రోజులలో ప్రజలు పూలకుండీలలో గులాబీమొక్కలు పెంచడం లేదు. ముళ్ల పొదలు (క్రైక్టస్) పెంచుతున్నారు. 200 సంవత్సరాల క్రితం ఎవరన్నా ఈ చెట్లను పెంచితే, వాణ్ణి పిచ్చివాడనేవారు. "వాటి ముళ్లలో విషం ఉంటుందిరా, గుచ్చుకుంటే చస్తావు'' అనేవారు. ఇటువంటి మొక్కలను చేలచుట్టూ కంచెలుగా పెంచేవారు, జంతువులు పొలంలో ప్రవేశించ కుండా. కానీ ఈ రోజు అవగాహన పెరిగి మనిషి 'క్రైక్టస్'ను కూడా ఇంట్లో పెంచుతూ, అందులో సౌందర్యాన్ని చూడగలుగుతున్నాడు. అలాగే లోకంలోని కండ్లున్న వాళ్లలో కొందరికి, కొంతకాలానికి దృష్టి మారిపోయి దుఃఖంలో కూడ సుఖం కనిపిస్తుంది.

ఇక్కడ అవహేళన ఉంటే ఏం, ఇక్కడే వరదానం కూడా ఉంది. అలసటలో కాళ్లు వణికినా ఫరవాలేదు. గమ్యం నన్ను పిలుస్తోంది. జీవితంలో ఓడిపోయిన కొందరు, త్యాగాలనీ తపస్సులనీ పేర్లు పెట్టుకొని నీతో "ప్రపంచమంతా దుఃఖమయం, ఇక్కడన్నీ ముళ్లే, ఇది వదిలిపెట్టు'' అంటుంటారు. కానీ గుర్తుంచుకోండి! ఎవడైతే జీవితాన్ని త్యాగం చేస్తాడో, వాడు పరమాత్మను అవమానించినట్లే. వాడే నిజానికి నాస్తికుడు. చిత్రకారుణ్ణి ప్రేమించినవాడు, వాడు రచించిన చిత్రాన్ని ఎలా త్యాగం చెయ్యగలడు? నిజమైన ప్రేయసి తన ప్రియతముడికి సంబంధించిన బట్టలను, వ్రాతబల్లను, పెన్నును, పుస్తకాలను అన్నింటినీ ప్రేమిస్తుంది. నీవు శిల్పిని ప్రేమిస్తూ అతడు చెక్కిన శిల్పాన్ని ఎలా త్యాగం చెయ్యగలవు? నీవు సంగీతజ్ఞుణ్ణి అతడి వీణతో సహా స్వీకరించక తప్పదు. ప్రపంచాన్ని త్యాగం చేస్తే, పరమాత్మలో లోపాన్ని వెతికినట్టే కదా! అంటే నీకు తెలుసన్నమాట చక్కని సృష్టి ఎలా ఉంటుందో ; నీకు అవకాశమిస్తే ఇంతకన్నా చక్కగా సృష్టించగలవన్నమాట!

పరమాత్మ సృష్టిలో సుఖానికి ఆధారం దుఃఖమే. తారలన్నీ రాత్రిపూటే కనిపిస్తాయి. పగటిపూట ఉన్నా కూడా అవి కనిపించవు. అవేమీ పగలు పారిపోవు, సన్యాసం పుచ్చుకోవు; కాని అవి కనిపించడానికి కావలసిన చీకటి లేదు. కనుక ఎంత గాఢాంధకారమైతే అంతగా నక్షత్రాలు కనిపిస్తాయి. అమావాస్య చీకటిలో నక్షత్రాలకు వచ్చిన కాంతి ఏ రోజూ రాదు. చాక్‌పీస్‌తో మనం నల్లబల్లపై వ్రాస్తే అక్షరాలు స్పష్టంగా కనిపిస్తాయి. కానీ తెల్లటిగోడపై రాస్తే కనిపించవు. దుఃఖమే సుఖానికి పృష్ఠభూమి ; ముళ్లే పూలకు పృష్ఠభూమి ; కన్నీళ్లే చిరునవ్వులకు పృష్ఠభూమి. ఆ పృష్ఠభూమినే విడిచిపెడితే మీ లౌకిక జీవితం నీరసంగా తయారవుతుంది, అస్తవ్యస్తమౌతుంది, జీవితపు సౌధాలన్నీ పడిపోతాయి. కాని

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


త్యాగులు, తపస్యులు ఎప్పుడూ ఈ దుఃఖపు ప్రపంచం నుండి పరుగెత్తమనే అన్నారు. మీకు వారు కంట్లో వేళ్లు పెట్టుకొని చూడటం నేర్పారు. మీతో దుఃఖాలే లెక్కబెట్టించారు, సుఖాలు కాదు.

సుఖతారలను వీక్షించాలంటే పృష్ఠభూమియైన అమావాస్య కారుచీకటిని కూడా ఆనందంగా స్వీకరించండి. ఇదే జీవనసరళి. అప్పుడే ఈ జగత్తంతా అపూర్వ సౌందర్యంతో నిండివున్నదిగా కనిపిస్తుంది. ఆ అపూర్వ సృష్టిలోనే పరమాత్మ దర్శనభాగ్యం కూడ కలుగుతుంది. ఏ జీవితంలోనైతే తొడ చరిచి ఎదురయ్యే సమస్యలు మీకు లేవో ఆ జీవితం నపుంసకమౌతుంది. ఏ జీవితంలోనైతే గొప్ప సమస్యలు లేవో, వారికి ఎంతో గొప్పదైన చైతన్యం ఎలా అందుతుంది?

కరుణరసం లేని ఆ జీవన సంగీతం శూన్యం ; కన్నీటి ధారలు లేని ఆ కండ్లు గాజుకండ్లు. ప్రస్తుతం ఉన్న దుఃఖం యొక్క రూపం మార్చండి. దుఃఖాన్ని సుఖంయొక్క సేవలో నియోగించండి. సుఖానికి దుఃఖమనే మెరుగు పెట్టండి. దుఃఖం నుండి పారిపోవద్దు. అలా పారిపోయేవాడు బుద్ధిహీనుడు మాత్రమే. జీవితంలో దుఃఖం లేకపోతే మనం అసలు మేలుకోలేము.

రాత్రి నిద్రలో మనకు ఏదైనా తియ్యటి కల వస్తే మనం మేలుకోలేము. కలలో మీరొక చక్రవర్తి అయినారు. మీకొక బంగారు భవనం ఉంది, అందమైన పరిచారికలున్నారు. మీరొక అద్భుతమైన విందు ఏర్పాటుచేస్తే ఎందరో గొప్పవారు వచ్చారు. బంగారు పాత్రలలో మీకు ద్రాక్షరసం ఇవ్వబడుతున్నది. నర్తకీమణులు నృత్యం చేస్తున్నారు. స్వప్నం ఇంత మధురంగా ఉంటే మీకు ఎలా మెలకువ వస్తుంది? కానీ మీరు ఒక భయంకర దుఃస్వప్నాన్ని చూస్తున్నారు. ఒక భయంకర కీకారణ్యంలో మీరు పరుగెడుతున్నారు. ఒక మత్తగజం మీ వెంటపడింది. మీరు అలిసిపోతున్నారు, చమటలు కారిపోతున్నాయి, గుండెదడ పెరిగిపోతున్నది, కాళ్లుచేతులు వణుకుతున్నాయి. అప్పుడప్పుడూ తూలి పడబోయి తమాయించుకుంటున్నారు. అలసిపోయిన కారణంగా మీ వేగం తగ్గింది. క్రమక్రమంగా ఏనుగుకు మీకు మధ్య దూరం తగ్గిపోతున్నది. ముళ్లకంచెలకు చిక్కుకొని మీ బట్టలన్నీ చిరిగి పీలికలయ్యాయి. ఒళ్లంతా చీరుకుపోయి రక్తం ధారగా ప్రవహిస్తున్నది. చివరికి ఒక కాలు ఒక గుంటలో పడటంతో కాలు మెలికపడింది. మీరు పడిపోయారు. రెండు పొర్లిగింతలు పెట్టి వెల్లకిలా పడ్డారు. ఏనుగు మీ దగ్గరకు వచ్చి తన ముందు కాలెత్తి మీ గుండెలమీద నొక్కడం మొదలుపెట్టింది. మీకు ఊపిరి ఆడటం కష్టంగా ఉంది. మీరు భయంతో శక్తినంతా కూడదీసుకొని గట్టిగా కేకవేశారు. కండ్లు తెరిచి చూతురు కదా!

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


మీరు మీ పడకగదిలో మీ ప్రక్కమీదే ఒళ్లంతా తడిసిపోయి వున్నారు. మీ ఆవిడ తన బరువైన హస్తాన్ని మీ గుండెలపై వేసి మిమ్మ్మ తట్టి లేపడానికి ప్రయత్నిస్తున్నది. ఆ పీడకల వల్లే మీరు మేలుకున్నారు, కాని అదే తీయటి స్వప్నమైతే ఏనాటికి మీకు తెలివి వచ్చేది కాదు.

ఈ ప్రపంచంలోని దుఃఖాలే స్వప్నతుల్యమైన ఈ సంసారం నుండి మేల్కొలపడానికి సరియైన ఉపాయాలు. ఈ దుఃఖాలు లేకపోతే ఈ ప్రపంచం అంతా నిద్రపోతూ ఉండిపోయేది.

ఒక్కసారి ఆలోచించండి! దుఃఖం లేకపోతే ఈ ప్రపంచానికి బుద్ధుడు ప్రసాదింపబడేవాడు కాదు. దుఃఖం ఉంది కనుకనే బుద్ధత్వం ప్రవేశించింది ఈ ప్రపంచంలోకి. దుఃఖం ఉంది కనుకనే విచారణ మొదలయ్యింది. దానికి కారణం ఆలోచించారు, ధ్యానించారు. దుఃఖం ఉంది కనుకే అనేక పరిశోధనలు జరిగాయి. సుఖం కొరకు ఎన్నో కొత్త వస్తువులు (ఉపకరణాలు) కనుగొనబడ్డాయి. దుఃఖం అనే ముల్లు గుచ్చుకున్నప్పుడే సుఖమనే పూవును వెతకడం మొదలుపెడతాం. మృత్యువు ఉంది కనుకే అమృతం వెతకడం మొదలవుతుంది. భౌతిక ప్రగతికి కూడ దుఃఖమే ఆధారభూమి.

బుద్ధుడు పుట్టినప్పుడు జ్యోతిష్యులు - ఈ పిల్లవాడు అయితే సామ్రాట్ అవుతాడు లేదా ఆత్మసామ్రాట్ అవుతాడు అని చెప్పారట. ఏ తండ్రి తన తనయుడు సన్యాసి కావడానికి ఇష్టపడతాడు? కనుక బుద్ధుని తండ్రి తన కుమారుడు సన్యాసి కాకుండా ఉండే మార్గమేదన్నా చూడమని పెద్దలనడిగితే, “మహారాజా! ఏ వ్యక్తి అయినా వైరాగ్యం కలగడంవల్ల సంసారాన్ని త్యజిస్తాడు ; వైరాగ్యమేమో సంసారంలోని దుఃఖాన్ని చూడటంవల్ల కలుగుతుంది ; కనుక మీ అబ్బాయికి దుఃఖం అంటే ఏమిటో తెలియకుండా పెంచండి'' అన్నారట. ముఖ్యంగా ఈ ప్రపంచంలో దుఃఖాన్ని కలిగించేవి వృద్ధాప్యం, రోగం, మృత్యువు కనుక అవి సిద్దార్థుడికి కనిపించకుండా చెయ్యాలి. ఈ దెబ్బలు పడకపోతే వ్యక్తి మేలుకోడు ; ఆనందంగా అజ్ఞానమనే సంసారనిద్రలోనే మునిగిపోతాడు.

బుద్ధుడి తండ్రి ఒక్కొక్క ఋతువు కొరకు ఒక్కొక్క భవనం కట్టించాడట. ఆ భవనాలలో రాజ్యంలో ఉన్న సుందరీమణులనందర్నీ ఉంచాడట - అంతటా ఆనందం, సౌందర్యం బుద్ధుడికి కనిపించాలని అభిలాష. తోటమాలుల సంఖ్య విపరీతంగా పెంచి, ఏ చెట్టుకు కూడ ఎండుటాకు ఉండటానికి వీల్లేదని ఆజ్ఞాపించాడు. బుద్ధుడు, వాడిన ఎండిన ఆకులను చూచి ఎక్కడ సన్యసిస్తాడేమో నని, ఎండి రాలిపోవటానికి సిద్ధంగా ఉన్న ఆకులకు రాత్రికి రాత్రే వేరు చేయించే వాడు. వృద్ధులు, రోగులు బుద్ధుడికి కనిపించకుండా చూసేవాడు. కనుక బుద్ధుడు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


యవ్వనంలో ప్రవేశించేవరకు జీవితపు దుఃఖాలను ఎరుగడు. ఒకరోజు నగరాన్ని, ప్రపంచాన్ని చూచిన ఆయన తనకు కనిపించిన దృశ్యాలతో విచలితుడైనాడు. మొదటిసారిగా మృత్యు, జరా, రోగాది ప్రాపంచిక దుఃఖాలను చూశాడు. అవే ఆయనలో నైరాశ్యానికి దారితీసి, బుద్ధత్వాన్ని కలిగించాయి.

చూశారా! జీవితంలో దుఃఖమే లేకపోతే, బుద్ధుడు ఉత్పన్నమయ్యేవాడు కాదు. దుఃఖం లేకపోతే ధర్మమే ఉండేది కాదు. దుఃఖం లేకపోతే పరమాత్మ యొక్క స్మరణ ఉండేది కాదు. సుఖంలో పరమాత్మను అంతా మరచిపోతారు. కనుక దుఃఖం యొక్క ఉపయోగాన్ని అర్థం చేసుకోండి.

సంసారానికి ఆవల ఉన్న అమృతాన్ని చేరాలంటే, ఈ దుఃఖమే మార్గదర్శకం కావాలి. దుఃఖం ద్వారానే అమృతత్వానికి సామ్రాట్టులమవుతాం. దుఃఖాన్ని చూసి భయపడి పారిపోకండి. (అయినా ఎక్కడికి పారిపోగలరు?) దానిని ఒక సవాలుగా స్వీకరించండి.

ముళ్ళు పరవబడని జీవనమార్గం వ్యర్థం. అనంతాన్ని ప్రేమించని జీవితం పశు జీవితంతో సమానం. కన్నీళ్ళు ప్రవహించని ఆ కళ్లు గాజుముక్కలతో సమానం.

ఒక గ్రామంలో ఒక లోభి ఉండేవాడట. ఆయన తన జీవితంలో ఎవరికీ ఏమీ దానం చేయలేదనే పేరు ఉంది. కట్టుకుపోయేంత తనదగ్గర ఉన్నా, అడగటానికి ఎవరన్నా వస్తే, ఎన్నో జిత్తులు చూపి వారికి ఏమీ ఇవ్వకుండానే పంపేవాడు. కొందరు ఒకసారి అనాథ శరణాలయానికి చందా కోరి వచ్చారు. ఆ లోభి వారితో అన్నాడు ... "నా తల్లి ఎనభై సంవత్సరాల ముసలిది. ఒకమూల ఆవిడ ఆకలితో అలమటిస్తూ కూర్చున్నది. ఇక నా తమ్ముడు కుంటివాడు. వాడు కూడా ప్రతి మెతుక్కు మొహంవాచిపోయాడు. నా భార్య జబ్బుతో మంచాన పడింది, మందిచ్చే దిక్కులేదు''. ఆ వచ్చినవారంతా కంగారుగా "అయ్యో! మీరిన్ని కష్టాలలో ఉన్నారని మాకు తెలియనే తెలియదు, తెలిస్తే వచ్చేవారం కాదు'' అని అన్నారు. అతడు నవ్వి "అదికాదు నేను చెబుతున్నది, నా సొంత వ్యక్తులపైనే నేను డబ్బు వెచ్చించడానికి సిద్ధంగా లేను కదా! మరి మీకు నేను ఏ విధంగా చందా ఇస్తాననుకున్నారు?'' అన్నాడు.

ఈ విధంగా ఎందరో ప్రయత్నించి కూడ ఆ వ్యక్తినుండి ఒక్క పైసా రాల్చలేకపోయారు. అతని వద్ద కెళ్లాడు "ముల్లా నసీరుద్దీన్''. ఈతడు మహా జిడ్డుగాడని, పట్టుకుంటే వదలడని పేరు. అందుకే ఆ లోభి బాగా ఆలోచించి, "మీ మసీదుకు కావలసినంత చందా నేను ఇస్తాను, కానీ నీకొక పరీక్ష ; నా రెండు కళ్లలో ఒకటి గాజుది. ఏది గాజుదో నువ్వు చెప్పగలిగితేనే చందా ఇచ్చేది''

అన్నాడు. ముల్లా పరీక్షగా చూసి "నీ ఎడమకన్ను గాజుది'' అన్నాడు. అతడు ఆశ్చర్యంగా ముల్లాను చూస్తూ "నువ్వు ఎలా గ్రహించావు?'' అన్నాడు. ముల్లా నవ్వి "నకిలీదయినా, ఆ కన్నులోనే కొంత దయ, మమత కనిపించాయి. నిజమయిన కన్నయితే అది నిజంగా రాయే ; దాంట్లో దయాదాక్షిణ్యాలు ఎలా కనిపిస్తాయి'' అన్నాడు.

కొందరు వ్యక్తుల కండ్లలో కన్నీళ్లు ఇంకిపోతాయి. వారు సంవేదనా శూన్యులవుతారు. వారి కండ్లు రాళ్లలా అయిపోతాయి. కండ్లలో తడి లేనిదే పరమాత్మను ప్రార్థించలేము. ఈ ప్రపంచంలో మనం క్రమంగా దుఃఖమే చూస్తుంటే, హృదయం కఠినమైపోతుంది. దుఃఖం నుండి సురక్షను కాఠిన్యంలో వెతుక్కుంటారు. అందుకే మనం త్యాగులు, తపస్యులు అనుకునే పెద్దమనుషులంతా కఠోరులైపోతారు. వారి గుండెలు రాళ్లయి జీవనకావ్యం ఎడారైపోతుంది. వారు ప్రేమ సూత్రాలను చర్చించినా, బ్రహ్మసూత్రాలను ప్రవచించినా, వారి హృదయాల్లో మాత్రం ఆనందం, ప్రేమ, అమృతరసధారలు ఉండవు. వారి సాధన కూడా యాంత్రికమౌతుంది. జీవితంలో దుఃఖమే - దుఃఖం ఉందని భావించి రాళ్లయిపోతారు. అలా అని జీవితంలో అంతా సుఖమే ఉందని అబద్ధం చెప్పవలసిన అవసరం లేదు. ఇక్కడ అన్నీ కలిసే ఉన్నాయి. కనుక అన్నింటినీ స్వీకరించక తప్పదు. దుఃఖాలనన్నింటినీ పరమాత్మ సేవలో నియోగించండి. జీవితమార్గంలో పడి ఉన్న ముళ్లను, రాళ్లను, మెట్లుగా భావించండి.

జీవితం గంగానది లాంటిది, రైల్వేలైను కాదు. ఇది ఎన్నో మలుపులు, వంపులు తిరుగుతుంది. అనేక ప్రాంతాలలో, అది అనేక విధాలుగా ప్రవహిస్తూ, సాగరాన్ని చేరటమే లక్ష్యంగా పెట్టుకొని, చివరికి సాధిస్తుంది. సముద్రాన్ని చేరి, లీనమవటం కొరకు అది ఎంత కష్టమైనా సహిస్తుంది. ఆ నది సూటిగా సముద్రాన్ని చేరుకుంటే అందులో అందమేమున్నది?

భాగవతంలో కుంతిపాత్రను ఎంతో ఉన్నతంగా చిత్రిస్తాడు వ్యాసమహర్షి. అంతా భగవంతుని సుఖాలు కోరుకుంటే ఆమె ...

"స్వామీ! మాకు మళ్లీ మళ్లీ విపత్తులు కలిగేలా వరమివ్వు. విపత్తులే మాకు నిన్ను శరణుకోరటం నేర్పాయి. నీవొక్కడివే మాకు దుఃఖాలను దూరం చేసేవాడివని మాకు విపత్తులు బోధించాయి. కనుక మేము అటువంటి స్నేహితులను వదులుకోలేము. సుఖాలలో ఉన్నవాణ్ణి నువ్వు పట్టించుకోవు. బొమ్మలతో ఆడుకోవడంలోనే తృప్తిచెందిన పిల్లవాణ్ణి, తల్లి ఎందుకు ఆదరిస్తుంది? వాడు అన్నింటిని త్యజించి, కడుపులోనో, కాలులోనో నెప్పి కలుగగా బాధపడుతూ

WWW.MOHANPUBLICATIONS.COM

తల్లికొరకు ఏడిస్తే ఆవిడ పరుగెత్తుకొస్తుంది. నీ సంపర్కం కలిగించే విపత్తులే మాకు సంపద సమానాలు.

ఉత్తమకులంలో జన్మ, ఐశ్వర్యము, విద్య, లక్ష్మి, పదవి మొదలయినవన్నీ మాదకద్రవ్యాలు. ఇవి అన్నీ పట్టుదారంలాంటివి. వీటిలో చుట్టుకుపోయినవాడు పట్టుపురుగుల్లా నశిస్తారు. అవి ఉంటే అభిమానం విడిచి భగవన్నామకీర్తన చెయ్యలేరు. హృదయాంతరాళాలలో నుండి, ఆర్తిగా పిలుస్తూ నీ విరహంలో కన్నీళ్లు పెట్టుకోనిది, ఓ స్వామీ! నీవు రావు. కనుక పరమాత్మ విరహంలో సంసారంలోని దుఃఖాలను తాళలేక తడిసే కండ్లే భగవంతుడిని చేరుకునే మార్గం లేదా అవి గాజుకండ్లే.

WWWMOHNAPUBLICATIONS.COM

# 77. మానవజన్మ ప్రాశస్త్యము

సకల చరాచర సృష్టిలోని 84 లక్షల యోనులలోనూ మనుష్యజన్మ అతి దుర్లభం. అందులోను పురుషుడై పుట్టడం ఇంకా దుర్లభం. అటువంటి శరీరం లభించినా వైదిక ధర్మాచరణ కలగడం ఇంకా దుర్లభం. అనుష్ఠానం ఉన్నప్పటికీ సరస్వతీ కటాక్ష ఫలితంగా వాక్‌పటుత్వం కలగటం ఇంకా దుర్లభం. ఒకవేళ అది కలిగినా ఆత్మానాత్మ వివేచనం కలగడం ఇంకా కష్టం. ఇది కలిగినా అపరోక్ష జ్ఞానం ఇంకా దుస్తరం. అటువంటి అనుభవం కలిగినా బ్రహ్మత్వం పొంది నిరంతరం ఆత్మలో స్థితుడై సంపూర్ణంగా జీవన్ముక్తుడవడం ఇంకా దుర్లభం. నూరుకోట్ల జన్మల పుణ్యపరిపాకంవల్లగాని ముక్తి లభించదు.

ఇదే విషయాన్ని భగవంతుడు భగవద్గీతలో ఇలా అంటున్నాడు ....

"అనేక వేలమంది మనుష్యులలో ఏ ఒకడో మోక్షసిద్ధికై ప్రయత్నిస్తున్నాడు. అట్లా ప్రయత్నించిన వాళ్లలోని అనేకులలో, ఏ ఒక్కడో ఆ తత్వాన్ని తెలుసుకో గలుగుతున్నాడు".

దీనికన్నా ఒక మెట్టు ముందుకు వెళితే "ప్రాణినాం సహస్రేషు కశ్చిత్ మనుష్యోభవతి" అనవలసి వస్తుంది. అంటే వేలాదివేల ప్రాణులలో ఏ ఒక ప్రాణో మనుష్యరూపాన్ని సంతరించుకుంటుంది. వేదాంతం ప్రపంచంలోని చరాచరసృష్టిని, 84 లక్షల యోనులుగా భాగిస్తుంది. వాటిలో 30 లక్షల రకరకాల రాళ్లు, 30 లక్షల రకాల చెట్లు, 20 లక్షల రకాల జంతువులు, 4 లక్షల రకాల మనుష్యులు ఉన్నారు. విలువైన వజ్రాలనుండి కొండరాళ్ల వరకు అన్నీ 30 లక్షల రకాలు వున్నాయట. వీటిలో కూడా పెరుగుదల ఉంటుంది. మన వయోపరిమితిలో వీటిని చూడలేము. ఇక నాచునుండి మహావృక్షాల వరకు అన్నీ 30 లక్షలు, కంటికి కనిపించని బ్యాక్టీరియా నుండి ఏనుగుల వరకు 20 లక్షలు, ఇక మనోప్రవృత్తి, బుద్ధి, శరీర లక్షణాలను బట్టి 4 లక్షల రకాలమంది మనుష్యులు. ఇతర ప్రాణికోట్లలో పోల్చుకుంటే మనుష్యులం ఎంత అల్పసంఖ్యో చూడండి! మనుష్యులలో కూడ పురుషుడిగా పుట్టడం గొప్పతనమన్నారు. అంటే అది స్త్రీలను అవమానించడం ఏ మాత్రం కాదు. పురుషత్వమనేది మానసిక దార్ఢ్యతే కాని శారీరక భిన్నత్వం కాదు. ఎన్ని గుబురుమీసాల వెనుక స్త్రీత్వం దాగుందో, ఎన్ని సుకుమార దేహాల వెనుక కొండలను పిండిచేసే ధైర్యం ఉందో ఎవరు చెప్పగలరు? పట్టుదల చాలామందిలో ఉండవచ్చు కానీ వారిలో ఎంతమంది వైదికధర్మాచరణలో దానిని పెడతారు? పట్టుదలను లౌకిక సుఖభోగప్రాప్తిలోనో, గౌరవమర్యాదల సంపాదనలోనో, పదవులకొరకో ఉపయోగించేవారే ఎక్కువ. ఒకవేళ ధర్మాచరణ ఉన్నా ఉపనిషత్తులలో నిహితమై ఉన్న వైదిక జ్ఞానాన్ని పొందగల

విద్వత్తు ఎంతమందిలో ఉపలబ్ధమౌతుంది? లేక ఇది కూడా లభించినా గ్రంథపఠనం చేసి ఉపన్యాసాలు దంచగలిగినా, ఆత్మ ఏమిటి? అనాత్మ ఏమిటి? శాశ్వతమేమిటి? అశాశ్వతమేమిటి అని గ్రహించి శాశ్వత తత్వాన్ని పొంద ప్రయత్నించేవారు చాలా తక్కువమంది. ఉపన్యాసాలు కూడా చివరికి లంపటాలుగా మారిపోతాయి. ఇక అపరోక్షానుభూతిలో అద్వైతస్థితి కలగడం కేవలం పరమాత్మయొక్క అనుగ్రహమేనని శంకరాచార్యులవారంటారు. ఒకవేళ ధ్యానసమయంలో ఏదో కొద్దిసమయం వరకు ఈ స్థితి కలిగినా నిరంతరం దీనిలో నిలిచి సంపూర్ణంగా జీవన్ముక్తులవడం అత్యంత దుర్లభం. ఎన్నో కోట్ల జన్మల పుణ్యపరిపాకమే ఈ స్థితి అంటున్నారు ఆదిశంకరులు.

ఇదంతా చెప్పింది సాధకులను బెదరగొట్టటానికి కాదు ; ప్రస్తుతం మనం పొందిన ఈ ఉపాధి (శరీరం) యొక్క ప్రాశస్త్యాన్ని చాటడానికే. సరే మరి దీని ప్రాశస్త్యం తెలుసుకున్నందువల్ల మనకు ఉపయోగం ఏమిటి?

ఈ జనన మరణ ప్రవాహరూపమైన సంసారమనే దుఃఖసముద్రాన్ని దాటి అవతలి గట్టును ఉన్న పరమాత్మను చేరి శాశ్వతశాంతి పొందటానికి, అనేక సాధనా సంపన్నమైన శరీరమనే నావను పూర్వజన్మ పరంపరగా, కూడబెట్టిన అపరిమిత పుణ్యమనే వెల ఇచ్చి కొనివున్నావు. కాబట్టి ఈ ఓడ శిథిలం కాకపూర్వమే నది అవతలి తీరానికి చేరాలి.

మన భాగ్యపు పంటగా ఈ మానవశరీరాన్ని పొందాం. ఈ శరీరం దేవతలకు కూడా లభించటం దుర్లభమని సద్గ్రంథాలు గానం చేస్తున్నాయి. ఇదే సాధనలకు నిలయం, మోక్షానికి ద్వారం.

కాని ఇంత విలువైన ఉపాధిని పొంది మనం చేస్తున్నదేమిటి?

చిన్న వయస్సులో ఆటపాటల ఆసక్తి, యుక్తవయస్సులో కామాసక్తి, వృద్ధాప్యంలో ఏమీ చేయలేదనే చింత, ఇలా కాలం గడుపుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే పసితనంలో చాపల్యం, యవ్వనంలో చాంచల్యం, వృద్ధాప్యంలో చాదస్తంతో జీవితం గడచిపోతుంది. ఎవరూ ఆ పరబ్రహ్మ పరమాత్మలో ఆసక్తి పొందడం లేదు. అందుకే ఆచార్యులు గోవిందుణ్ణి భజించమంటున్నారు.

మనుష్యుడు రోగానికి మూలమైన భోగం కొరకు ప్రయాసపడతాడు. కాని వారు భోగాలను భోగించడం కాదు, భోగాలే వాణ్ణి భోగిస్తున్నాయి. తీపి అతడు తినలేదు, తీపి అతడి దంతాలను తినేసింది. తపస్సును వాడు తపింపచేయలేదు, తపస్సే అతణ్ణి తపింపచేసింది. తపస్సులవల్ల శరీరం శుష్కించిందేగాని, మనస్సు రోజురోజుకీ యవ్వనాన్ని పుంజుకున్నది. అతడు కాలం గడపలేదు, కాలమే అతణ్ణి భక్షించింది. చివరికి తృష్ణ జీర్ణం కాలేదు. తానే (తన శరీరమే) జీర్ణమయ్యింది.

WWW.MOHANPUBLICATIONS.COM

మనిషి తన మనస్సులో ఒక వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొని అందులో తానే బంధించబడుతున్నాడు. "మనసా సీవ్యతే ఇతి మనుష్యః" మనసుచేత కుట్టబడేవాడు (బంధించబడేవాడు) మనుష్యుడు. ఈ సంసార లంపటంలో పడి ఎవడైనా సాధన చేయమంటే, తన సంసార బాధ్యతలన్నీ అంతమైనాక చేస్తానంటాడు. కాని ఇది సాధ్యమా?

సముద్రస్నానానికి వెళ్లినవాడు అలలను చూసి భయపడి, ఆ కెరటాలు శాంతించిన తరువాత స్నానం చేయవచ్చని అనుకుంటే, ఎప్పటికైనా అది జరిగే పనేనా? సంసారంలో ఉన్న కార్యాలన్నీ శాంతించినాక భగవద్భక్తి చేసి జ్ఞానం పొంది ముక్తి పొందవచ్చని అనుకోవడం కూడా అటువంటిదే. సముద్రమున్నంత వరకు అలలతో కూడిన కల్లోలం ఉండే తీరుతుంది. అలాగే సంసారమున్నంత వరకు దానికి సంబంధించిన శుభాశుభాలు ఉంటూనే ఉంటాయి. ఒక అల శాంతించకముందే తరుముతూ ఇంకోటి వస్తుంది. వృద్ధాప్యంలో సాధన చేద్దామంటే నీటిబుడగలాంటి ఈ దేహం ఎప్పుడు రాలిపోతుందో కూడా తెలియదు.

చూస్తుండగానే ఆయువు నశిస్తున్నది, యవ్వనం క్షీణిస్తున్నది. గడచిన రోజులు తిరిగివచ్చేవి కావు. కాలం జగత్తును భక్షిస్తున్నది. ధనం సముద్రంలోని అలలలాగా చంచలమైంది. జీవితం మెరుపుతీగలాగా క్షణభంగురమైంది. కనుక ఓ శరణాగతరక్షకా! సర్వేశ్వరా! శరణుపొందిన నన్ను నీవు ఇప్పుడే రక్షించు, రక్షించు.

దేవతలు సహితం మానవజన్మకై ఎదురుచూస్తున్నట్లు దత్తావధూత చెప్పారు చూడండి ...

భూలోకంలో మానవజన్మ ఎత్తటానికి దేవతలు, దేవేంద్రుడు నిరంతరం వాంఛిస్తారట. బ్రహ్మవిద్యలో పారంగతులు కావటానికి, బ్రహ్మోపాసన చేయడానికి మానవజన్మ మాత్రమే అధికారం కలిగివున్నది. ఇతర దేవ, యక్ష, గంధర్వ, కిన్నర, కింపురుష, సిద్ధ, సాధ్య, రాక్షసులలో ఎవరికీ అటువంటి హృదయదృష్టి లేదు. అందుకే బ్రహ్మదేవుడు మానవసృష్టితో సంతోషించినట్లు ఇంక ఏ ఇతర సృష్టితోను సంతోషించలేదు.

ప్రతిరోజూ సూర్యనారాయణుడు వచ్చి వెళుతూ వుంటే ఆయువు క్షీణిస్తోంది. అనేక సంసార కార్యభారంతో అమూల్య జీవన సమయం ఎంత ఖర్చు అవుతుందో వారికి తెలియడం లేదు. తమ కండ్లతో స్వయంగా జన్మ, వృద్ధాప్యం, విపత్తి, మరణం, స్వయంగా చూస్తూ కూడా మోహరూప మదిర తాగిన కారణాన ఉన్మత్తులై తెలుసుకోలేకున్నారు.

WWW.MOHANPUBLICATIONS.COM

కనుక శరీరం పతనం కాకముందే, సర్వేంద్రియాలు పుష్టిగా ఉన్నప్పుడే మోక్షమనే పరమాత్మను చేరమని ఉద్బోధ.

కాబట్టి మహత్తరమైన మానవజన్మ లభించినప్పుడే పరమార్థాన్ని సాధించక నిద్రించేవారి గతి "పునరపి జననం పునరపి మరణం" - అంటే మళ్లీ మళ్లీ పుట్టడం, చావడం.

ఇహలోకంలో మనం సంపాదించిన దానిలో ప్రాణసమానమైనది ఏదైనా ఉన్నా, ప్రాణప్రయాణ సమయంలో అది వెంటరాదు కదా!

తాను సంపాదించిన ధనమంతా ఈ భూమిపైన, ఏనుగులు, గుఱ్ఱాలు, పశువులు దొడ్డిలోను ఆగిపోతాయి. ప్రాణసమానమైన భార్య వాకిట్లో నిలబడి పోతుంది. తన బిడ్డలు, సోదరులు, బంధువులు, ఉద్యోగులు స్మశానభూమి వరకు వస్తారు. ఇంత సుందరమైన, అభిమానం నిండిన, గౌరవించబడిన ఈ దేహం చితిపై ఉంచి నిప్పు రగిలించేవరకు మాత్రమే ఉంటుంది. పరలోకానికి తాను ఏకాకియై వెళ్లాల్సిన సమయం ఒకటి ప్రతివాడికి వస్తుంది. కానీ మాయా మోహాలవల్ల ఈ విషయం మరచిపోతున్నాం. ఈ విధంగా కాలం వ్యర్థం చేసేవారిని శాస్త్రం ఏమంటుందో చూడండి -

ఆహారం, నిద్ర, భయం, శారీరక సంభోగం మొదలైనవి మానవులకు, మృగ పశు పక్ష్యాదులకు సమానమే. ఒక్క జ్ఞానమే మానవులలో ఇతర ప్రాణులకు లేని గొప్ప విశేషం. కనుక జ్ఞానహీనుడైన వ్యక్తి పశువుతో సమానం (నిజానికి పశువుకన్నా అతడు హీనుడు).

కనుకనే శ్రీకృష్ణుడు మానవజన్మ దుర్లభం అంటున్నాడు భాగవతంలో ...

క్షణభంగురమైన ప్రాణికోట్ల యొక్క జన్మలలో మానవజన్మ అత్యంత దుర్లభం. అటువంటి జన్మ దొరికినప్పటికీ పరమ భాగవతోత్తముల దర్శనం, వైకుంఠం యొక్క దర్శనం మరింత దుర్లభం.

ఇంత దుర్లభమైన మనుష్యదేహాన్ని పొంది కూడా, మానవుడు మూర్ఖుడై, కాసిని రాళ్లు, ఇటుక, మట్టి సంపాదించి సంతోషపడిపోతూ ఉంటాడు. తిండికి, బట్టకు ఇబ్బంది లేదు, ఆరోగ్యం వుంది, ఆస్తిపాస్తులు ఉన్నాయి, సంతానం ఉంది, ఇల్లు కూడా సిద్ధమైంది. ఇంకేం! నేను అన్నీ సాధించాను అనుకుంటాడు పిచ్చివాడు. మన దగ్గరికి ఎన్ని జడవస్తువులు వస్తే ఏమి, సర్వవ్యాపక చేతనాన్ని గ్రహించలేనప్పుడు.

కాని ఎవరు ఎన్ని సాధనలు చేసినా, భోగాలు అనుభవించినా, లోభం నశించనిదే కృతకృత్యుడు కాదంటున్నాడు భర్తృహరి.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆహా ఎంత ఆశ్చర్యం! మామిడిపండు తినదలచి వేపబీజం నాటుతారు. దిగ్భ్రమవల్ల కాశీకి పోదలచి రామేశ్వరం వెళ్లినట్లుగా ఉంది.

ఓ కాళహస్తీశ్వరా! ప్రపంచం అంతా నశిస్తుందని ఎరిగి కూడా, నిత్యం కాని ఆలుబిడ్డల్లో అనురాగం కలవాడై ఈ జీవి ప్రవర్తిస్తాడు. శాశ్వత సుఖాన్ని ఇచ్చే నీ ధ్యానంలో ఒక్క నిముషం కూడా మనసు నిల్పడు.

కొందరు సత్యాన్ని గ్రహించి, ఈ సంసార మాయాజాలం నుండి బయటపడి, దుర్లభమైన తమ ఉపాధిని వాడుకొని ఉన్నతస్థానాన్ని చేరుదామని ప్రయత్నించినా, దేవతలు విఘ్నాలు కలిగిస్తూ ఉంటారు. దానికి గల కారణం ఏమిటంటే ...

అందరు అజ్ఞాన మూఢమానవులు దేవతలకు పశువువులు ; కనుక వారు మనుష్యులు బ్రహ్మజ్ఞానాన్ని పొందటానికి ఇష్టపడరు. ఏ యజమాని తన సేవకుడు తనకు యజమాని కావడం ఇష్టపడడు. మహాభారతంలో శ్రీకృష్ణుడు భీమసేనునితో ఈ విషయం చెబుతున్నాడు.

బ్రహ్మవిద్యా సాధనలో విఘ్నం కలిగించడానికి ఒక కోటిమంది యోధులు, ధనుర్ధారులై సిద్ధంగా ఉంటారు. వారిలో సగం అంటే 50 లక్షలమంది హరి మందిరంలో దర్శనానికి, సత్సంగానికి అడ్డుగా ఉంటారు. వారిలో సగం అంటే 25 లక్షలమంది గంగానదీ తీరంలో మోక్షకారి పాపహారీ స్నానలాభం నుండి మనలను వంచితులను చేయడానికి నిలుచుని వుంటారు. అందులో సగం అంటే 12 లక్షల 50 వేలమంది యోధులు దక్షిణహస్తంలో కూర్చొని దానం చేయనివ్వరు. ఈ మాటను భీమసేనుడు నమ్మలేదట. గంగాతీరాన అడ్డుకునే 50 లక్షలమంది ధనుర్ధారులైన యోధులను చూడటానికి గుఱ్ఱం వేసుకొని వెళ్ళి సూర్యాస్తమయం వరకు తిరిగి ఎవరినీ కానక తిరిగివచ్చి శ్రీకృష్ణపరమాత్మను నిలదీసి అడిగాడట. అక్కడ యోధులు ఉంటే నాకెందుకు కనిపించరని. అప్పుడు పరమాత్మ నవ్వుతూ, ముందు నువ్వు నాకు ఒక విషయం చెప్పు, ఒక రోజంతా నువ్వు గంగాతీరాన తిరిగివు కదా మరి గంగాస్నానం చేశావా అని అడిగాడట. భీమసేనుడు నాలిక కరుచుకొని, లేదన్నాడట. అంటే వారు కనిపించకున్నా, వారి కార్యం మాత్రం పూర్తి అయ్యిందన్నమాట. ఆ భటులు ఎవరో కాదు మన మనోవృత్తులే ; దేవతలవల్ల ప్రేరేపించబడి మనకు విఘ్నాలు కలిగిస్తూ వుంటాయి. దేవతలు విఘ్నాలు కలిగిస్తారని చెప్పింది సాధన మానడం కొరకు మాత్రం కాదు. సాధన సమయంలో జాగరూకతతో సావధానులై ఉండటం కొరకు మాత్రమే. అందుకే ఏదైనా కార్యం తలపెట్టేటప్పుడు "స్వస్తి న ఇంద్రో వృద్ధ శ్రవాః" మొదలైన స్తుతులతో దేవతలు విఘ్నాలు కలిగించకుండా ప్రసన్నులను చేసుకుంటారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఈ విధంగా విఘ్నాలను దాటి మానవజన్మ సార్థకత కోసం చేయవలసిన సాధనలను ఇక్కడ వివరిస్తున్నారు.

స్నానం, దానం, తపస్సు, హోమం, పూజ, సజ్జన సాంగత్యం, బ్రహ్మవిద్యా ప్రబోధం - ఈ ఏడు ముక్తి అనే మేడ ఎక్కడానికి మెట్లు.

సృష్టికాలంలో బ్రహ్మదేవుడు తన ఆత్మశక్తితో అనేక వృక్షాలను, పక్షులను, పశువులను, క్రిమికీటకాలను, చేపలను మొదలైన అనంత స్థావర జంగమాలను సృష్టించి కూడా, వాటికి వేటికి కూడా ఆత్మజ్ఞానం తెలుసుకోవడానికి శక్తి లేకపోవడంవల్ల, తన సృష్టిఅంతా వ్యర్థమైందని భావించి ఎంతో దుఃఖాన్ని పొందాడు. మళ్ళీ దీర్ఘంగా ఆలోచించుకొని తన తపోశక్తిని, వేదశక్తిని, ఆత్మశక్తిని కేంద్రీకరించి బ్రహ్మావలోకనం చేయడానికి తగిన బుద్ధి గల మానవులను పుట్టించాడు. అటువంటి ప్రజ్ఞ, జ్ఞానం, నిర్మలబుద్ధి గల మానవులను చూసి బ్రహ్మదేవుడానందం పొందాడు. దీనినిబట్టి మానవజన్మ ఎంత గొప్పదో తెలుసుకోవచ్చు.

అందుకే భారతావనిలో పుట్టిన మానవులు ధన్యులని దేవతలు గానం చేస్తున్నారట కూడ.

విశ్లేషణాబుద్ధి గలవాడు పరమపురుసార్థ మోక్షం కొరకు ప్రయత్నించాలి. ఎందుకంటే ఆకాశంలో తిరిగే దేవతలకు కూడా ఇది దుర్లభం (వారు భోగాలలో మునిగితేలులూ వుంటారు కనుక). క్రింద తిరిగే పశుపక్ష్యాదులకు కూడా ఇది దుర్లభం (మనోమూఢత వల్ల). కాని మానవులు తమకు లభించిన ఈ ఉపాధి యొక్క విలువ తెలుసుకోలేక వ్యర్థం చేస్తున్నారు.

పెద్దపులిలాగా ముసలితనం పట్టుకొని చంపడానికి సిద్ధంగా వుంటే, రోగాలు నానాటికి శత్రువులలాగా పీడిస్తుంటే, ఆయుష్షు చిల్లిపడిన కుండలో నీళ్లలాగా కారిపోతుంటే, మనిషి జనన మరణ దుఃఖాన్ని తప్పించుకునే మార్గం తెలుసుకోలేక కాలం వ్యర్థంగా గడపడం ఎంత ఆశ్చర్యం!

కానీ మానవప్రవృత్తి ఎలా వుందో చూడండి -

వివేకశూన్యులైన మూర్ఖులె ఎల్లకాలం సుఖాన్నే కోరుకుంటారు. కాని సుఖం ఎలా కలుగుతుందో దాని కారణాన్ని తెలుసుకొనటానికి ప్రయత్నించరు. లేశమంత కూడా దుఃఖాన్ని కోరుకోరు, కాని దుఃఖకారణమైన పాపాన్ని మాత్రం శక్తికొద్దీ చేస్తారు.

లేదా మానవజన్మ సార్థకతకు రామానుజాచార్యులు ఇంకొక ఏడు మెట్ల ప్రణాళిక చెబుతున్నారు -

1) వివేకం : ఆశ్రయదోషం, స్వరూపదోషం, స్వభావదోషం, సత్యదోషం, నిమిత్తం దోషం మొదలైనవి లేకుండా ఆహారాన్ని వివేకంతో స్వీకరించడం, అంటే

WWW.MOHANPUBLICATIONS.COM

సత్యమార్గంలో సంపాదించిన డబ్బుతో మాత్రమే వెచ్చాలు కొని శుభ్రమైన పాత్రలలో వంటిచేసి వారు కూడా మనోవాక్కాయ కర్మలతో పరిశుద్ధులై మాంసం, కుళ్లిన పదార్థాలు, వెల్లుల్లి, నీరుల్లి మొదలైనవి కాక స్వరూపదోషం లేని పదార్థాలను వండి, పరమాత్మకు నివేదించిన తరువాత తాము పరిశుద్ధులై నిత్యానుష్ఠానం చేసుకొని స్వీకరించాలి.

2) విమోకం : త్యాజ్యపదార్థ సంపాదనా క్రియను త్యాగం చేయడం. (జూదం, దొంగతనం, స్మగ్లింగ్ మొదలైన అక్రమమార్గాలలో సంపాదించకుండా ఉండటం).

3) అభ్యాసం : భగవత్ సాధనలో నిరంతరం తత్పరులమై ఉండాలి. (ధ్యాన - జపాది).

4) క్రియ : భగవత్ సేవ, పూజాదులలో తత్పరత.

5) అనవసాద : మనస్సును దుఃఖపూరితం కాకుండా సాధ్యమైనంత వరకు ప్రశాంతంగా ఉంచుకునే ప్రయత్నం చేయాలి.

6) కల్యాణం : శుభప్రదమైన తులసీ ఆది తీర్థసేవనం.

7) హర్షంతో పొంగిపోకుండా ఉండటం.

లేదా సాధనా ప్రణాళికలో రెండవ పద్ధతి చెబుతున్నారు. దీనినే కర్మశుద్ధి అంటారు లేదా దీనినే ధర్మానుష్ఠానం అంటారు. భోగాన్ని కర్మను నియంత్రణలో ఉంచి పవిత్రత పొందాలి. పంచ జ్ఞానేంద్రియ, పంచ కర్మేంద్రియాలతో చేసే ప్రతి పనీ, మంచి-చెడు ఆలోచించి పరమాత్మ సేవాభావంతో చేయడం.

లేదా ఇక మూడవ పద్ధతి - మనం పరీక్షిత్తులం కావడం. సర్వకాల సర్వావస్థలలో ప్రతి ప్రాణిలోనూ పరమాత్మ దర్శనం కొరకు ప్రయత్నించడం (ఇది మనోపవిత్రత).

లేదా బుద్ధిని పవిత్రంగా ఉంచి సంసారచింతని విడిచి చిత్తాన్ని నిర్విషయం చేయడం.

నేను, నీవు, జగత్తు అనే దృశ్య భ్రమ శమించగా సకల దృశ్యం అదృశ్య మౌతుంది. దృశ్య సత్తాలేని ఈ స్థితే కైవల్యం.

కనుక ఈ విధంగా ఏదో ఒక సాధన ద్వారా మానవజన్మను చరితార్థం చేసుకోవడమే మనయొక్క కర్తవ్యం.

తత్త్వాన్ని తెలుసుకోలేని జన్మ వృధా; తెలుసుకుంటే జన్మ సార్థకమౌతుంది. అటువంటి ఆత్మతత్వం తెలుసుకున్నవారికి అది దూరంగా లేదు, స్వస్వరూపంగా ఉన్నదని వేదాంతభేరి మ్రోగుతోంది.

అయితే ఇది అంత సులభంగా లేదు.

WWW.MOHANPUBLICATIONS.COM

సద్గురువు కరుణించనిదే విషయవస్తుత్యాగం (వైరాగ్యం) గాని, ఆత్మదర్శనం కాని (జ్ఞానం), సహజావస్థ (జీవన్ముక్తి) గాని పొందడం సాధ్యం కాదు. అందుకే ఆదిగురువై దక్షిణామూర్తి రూపుడై ప్రకటమైన సదాశివుణ్ణి మానవజన్మ సార్థకత కోసం ప్రార్థిద్దాం రండి ...

నిరంతరం ఉదరపోషణకోసం ధనార్జన చేస్తూ, ఉచ్చనీచాలు పాటించక సకల జనులనుద్దేశించి నిష్ప్రయోజనంగా తిరుగుతున్నాను. సర్వవ్యాపకుడవైన ఓ ఈశ్వరా! నీయొక్క భజనను గురుతెరగను, బ్రహ్మాది సమస్తజీవుల ప్రభువైన ఓ పరమేశ్వరా! నాయొక్క అన్ని జన్మలలోని సుకృతం యొక్క పరిపక్వబలంవల్ల, ఓ శంకరా! సమస్త చరాచర ప్రాణికోట్ల యొక్క అంతరాళలో సూక్ష్మరూపుడవై యున్న కారణాన నేను రక్షింపతగినవాడనైనాను. పాహి! పాహి! నన్ను ఉద్ధరించు ప్రభో!

## 78. వింతవృక్షాల విచిత్రవనం

నేను ఇప్పుడు వర్ణించబోయే వనం నిజంగా చాలా విచిత్రమైంది. అది నిజంగా వనం కాదు. అది శాస్త్రారణ్యం. అందులో అనేక మహత్‌గ్రంథాలు, గుణాలు, వ్యక్తులు, సంఘాలు వృక్షాలుగా వర్ణించబడ్డాయి. మానవుడికి ఏ విషయం చెప్పినా ఆ మాటలకు సంబంధించిన దృశ్యాలను ఊహించుకునే, విషయాన్ని అర్థం చేసుకుంటాడు. ఉదాహరణకు "ఆవు గడ్డిమేస్తున్నది" అన్నామనుకోండి, వెంటనే ఎదుటివ్యక్తి ఒక పచ్చటి గడ్డిమైదానాన్ని, అక్కడ విచ్చలవిడిగా గడ్డిమేస్తున్న తెల్లటి పాడిఆవును ఊహించుకుంటాడు. మనస్సువెనుక దాగున్న ఈ వైజ్ఞానిక సత్యాన్ని గ్రహించిన మన ఋషులు మనకు విజ్ఞానాన్ని అందించడానికి అనేక ఊహాచిత్రాలు చిత్రించారు. అవి ఏవంటే ....

**1వ వృక్షం :**

సాక్షాత్తూ భగవంతుడైన శ్రీకృష్ణుడిచేత నాటబడినది. శ్రీ వేదవ్యాస మునీంద్రునిచేత వృద్ధి చెందించబడినది. ఉపనిషత్తులే విత్తనాలుగా కలది, బోధనలనే అంకురంతో ఒప్పారేది, సకల శాస్త్రరహస్యాలు కొమ్మలుగా కలది, అనాసక్తి, క్షమ అనే చిగుళ్లు గలది, శ్రీకృష్ణ భగవానుడి పాదపద్మాల ఎడల భక్తి అనే సుగంధంచేత శోభించేది, జ్ఞానులకు మోక్షాన్ని ఇచ్చేది అయిన గీతా కల్పవృక్షాన్ని నేను సేవిస్తున్నాను.

గంగామాతకన్నా గీతామాత ఇంకా పవిత్రమంటారు. ఎందుకంటే గంగమ్మ భగవానుడి పాదాలనుండి పుడితే, గీతామాత భగవంతుడి ముఖకమలం నుండి పుట్టింది కదా! కౌరవ పాండవులంతా యుద్ధానికి సిద్ధంగా ఉన్నప్పుడు మధ్యలో

WWW.MOHANPUBLICATIONS.COM

నిలబడి అర్జునుడికి కృష్ణుడు 700 శ్లోకాల భగవద్గీత వివరించాడంటే ఎలా నమ్మగలం అంటారు కొందరు ఆధునికులు. భగవంతుడు అర్జునుడికి ఉపదేశం చేసినమాట నిజమే కాని 700 శ్లోకాలు గడగడా చదివాడని ఎవరు చెప్పారు? అందుకే ఈ పై శ్లోకంలో గీతా కల్పతరువును భగవంతుడు నాటితే, దానిని పెంపొందించినవాడు, నీళ్లుపోసి ఎరువువేసి పెంచినవాడు వేదవ్యాసుడు అన్నారు. అంటే ఆయన తత్వసారాన్ని అందివ్వగా దానిని కృష్ణార్జునుల సంవాద రూపంలో వ్యాసులవారు విస్తృతంగా వ్రాశారు.

మొక్కయితే ఒకరు నాటారు. ఇంకొకరు తోటమాలియై దాన్ని పెంచారు బాగానే వుంది, కాని అసలు దానికి బీజం ఏమిటి అంటే అది శ్రుతి అంటే వేదమే. వేదోత్తరభాగమైన ఉపనిషత్తులను గోవుగా మార్చి దానియొక్క సారాన్ని పరమాత్మ గీతారూపంలో పితికాడట. తాగటానికి "పార్థోవత్సః" దూడలాంటి అర్జునుడికి అందించాడు. అదే విషయం ఇక్కడ ప్రబోధమే అంకురమని మరోవిధంగా చెప్పారు. ఒక వ్యక్తిలో జ్ఞానం నిలిచిపోతే అది బీజమే. ప్రబోధం ద్వారానే అది పెరుగుతుంది. ఇక దీని కొమ్మలన్నీ శాస్త్రరహస్యాలు అన్నారు. దీనిలో లేని శాస్త్రం లేదు. భక్తులు దీనిలో భక్తిని కనుగొన్నారు, జ్ఞానులు జ్ఞానాన్ని, అష్టాంగయోగులు యోగాన్ని, కర్మయోగులు కర్మయోగాన్ని స్పష్టంగా కనుగొన్నారు. దీనిలో లేని రహస్యం లేదు. దీనిలో ఏ ఒక్క శాస్త్రాన్ని అధ్యయనం చేసినా (అనుసరించినా) ప్రపంచంపై అనాసక్తి, అన్యులయందు క్షమ అనే చిగుళ్లను చేరడం ఖాయం. శ్రీకృష్ణుడి పాదపద్మాలపైన భక్తి అనే సుగంధంతో శోభిల్లుతుంది ఇది. స్వయంగా భగవంతుడే ఇలా అంటాడు ....

"ఓ అర్జునా! ఏ రీతిగా నన్ను (విశ్వరూపంలో) చూశావో, అటువంటి రూపంగల నేను వేదాధ్యయనంచేతగాని, తపస్సుచేతగాని, యజ్ఞంచేతగాని చూడశక్యుణ్ణి కాను. నీవు నాకు ప్రియాతిప్రియుడవు కనుక నీకు నా విశ్వరూపాన్ని చూపాను అంటాడు పరమాత్మ. కనుక పరమాత్మయొక్క పాదపద్మాలపై ప్రేమ (భక్తి) అనే సారంతో నిండివున్న జ్ఞానులకు మోక్షాన్ని ఇచ్చే కల్పవృక్షం ఇది.

ఇక ఇదే భగవద్గీత 15వ అధ్యాయంలో ఇంకొక వృక్షం వర్ణించబడింది. అది సంసారవృక్షం.

**2వ వృక్షం :**

పైకి వేళ్లు, కిందికి కొమ్మలు కలిగిన సంసారమనే అశ్వత్థవృక్షం వేదాలను ఆకులుగా కలిగిఉన్నది. ఇది నాశనం లేనిదని పెద్దలు చెబుతారు. దీన్ని ఎవడైతే తెలుసుకుంటాడో వాడు వేదార్థాన్ని ఎరిగినవాడౌతున్నాడు.

WWW.MOHANPUBLICATIONS.COM

పరమాత్మ అనే మూలం కలిగిన ఈ సంసారవృక్షం పైనుండి (సర్వోత్కృష్టుడినుండి) క్రిందికి వ్యాపించింది. పనికిరాని ప్రపంచంగా క్రిందికి దిగింది. కర్మలచేత ఈ జీవుడు బంధించబడుతున్నాడు. ఈ చెట్టుయొక్క జ్ఞానం కలగనంతవరకు ఈ వృక్షం అవ్యయం. అంటే జీవుడు అనే పక్షి మళ్లీ మళ్లీ ఈ చెట్టునాశ్రయించక తప్పదు. ఈ ప్రపంచం సత్తా అసత్యమని (చెట్టంతా తల్లక్రిందులని) ఎవడైతే తెలుసుకుంటాడో వాడే వేదవిత్. ఎందుకంటే వేదాలయొక్క సారం ఇదే కనుక.

ఇంకా కొందరంటారు - వ్యష్టిలో వుండేదే సమష్టి లేదా సమష్టిలో ఉన్నదే వ్యష్టి కనుక మనిషి శరీరమే ఈ వృక్షం. ఇతడికి మూలమైన తల పైకి, కాళ్లుచేతులు అనే కొమ్మలు క్రిందికి వున్నాయి అంటారు. ఇదే సంసారవృక్షమని ఉపనిషత్తులలో కూడా వర్ణించారు. దీనినే శంకరాచార్యులవారు వివేకచూడామణిలో ఎలా చెప్పారో చూడండి ...

**3వ వృక్షం :**

ఈ సంసారవృక్షానికి మూలబీజం అజ్ఞానం. దేహమే నేను అనే బుద్ధి అంకురం, రాగము చిగురు, కర్మయే నీళ్లు, శరీరం మ్రాను, ప్రాణాలు కొమ్మలు, ఇంద్రియ సముదాయం చిటారుకొమ్మలు, విషయవస్తువులు పూలు, వివిధ కర్మల వలన కలిగిన అనేక విధాలైన దుఃఖాలు ఫలాలు. ఈ వృక్షంపై కూర్చున్న జీవుడు భోక్తయైన పక్షి. భగవద్గీతకు మూలమైన మహాభారతంలో ఇంకా విచిత్రమైన వృక్షాల గురించి చెప్పారు చూడండి.

**4వ వృక్షం :**

దుర్యోధనుడొక క్రోధమయ తరువు. ఆ క్రోధతరువుకు అలంకారంగా కర్ణుడు అండయై నిల్వగా, అది శాఖోపశాఖలుగా వృద్ధి పొందటానికి శకుని సహాయకారిగా నిలిచాడు. ఫలపుష్పాలుగా దుశ్శాసనుడు నిలిచాడు. కానీ ఈ వృక్షానికి బీజం మాత్రం ధృతరాష్ట్రుడు.

ధర్మాధర్మ వివేచనా రహితమైన ధృతరాష్ట్రుడి గుడ్డితనం (ఆధిభౌతికం, ఆధ్యాత్మికం, ఆధిదైవికం అయిన మూడురకాల గుడ్డితనమిది) ఈ విషవృక్షానికి బీజమై నిలిచింది. తండ్రి బీజమైతే కుమారుడు మహావృక్షమై నిలిచాడు. దుర్యోధనుడిలో పాండవులపై ఈర్ష్య, ద్వేషం, అసూయ ఉన్నా, వారి రాజ్యం కాజేయాలనే కోరిక మనస్సులో వున్నా, ఆ పని చేయగల ధైర్యంగాని, బలంగాని అతనికి లేవు. అతనికి కండబలమై ఆ చెట్టుకు అండయై నిలిచాడు కర్ణుడు. పాండవ రాజ్యాపహరణకు ఉపాయం ఆలోచించి దుర్యోధనుడికి ధైర్యం చెప్పి ద్యూతకార్యం నిర్ణయించినవాడు శకుని. అతని మాయాద్యూత కౌశలంవల్ల ఆ

WWW.MOHANPUBLICATIONS.COM

వృక్షం శాఖోపశాఖలుగా విస్తరించింది. దుర్యోధనుడి కుబుద్ధి, ఈర్ష్యాద్వేషాలు పూర్తిగా ప్రకటమై ద్రౌపదీ వస్త్రాపహరణానికి దారితీసింది. దాన్ని కార్యరూపంలోప పెట్టినవాడు దుశ్శాసనుడు కనుక అతణ్ణి ఫలపుష్పాలు అన్నారు.

ఇది క్రోధవృక్షం (అధర్మవృక్షం). ఇక ధర్మవృక్షం వర్ణించబడుతోంది -

**5వ వృక్షం :**

యుధిష్ఠురుడన్న పేరు కలిగినది ధర్మమహావృక్షం. అర్జునుడు దీనికి కాండం. భీముడివలన శాఖలుగా విస్తరించింది. మాద్రీపుత్రులైన నకుల సహదేవులే దీనికి ఫలపుష్పాలు. పరబ్రహ్మమైన కృష్ణుడు, బ్రహ్మతత్వాన్ని ఎరిగిన బ్రాహ్మణులు దీనికి బీజం.

భ్రమ ప్రమాదాలతో కూడుకున్న మానవబుద్ధి ఈ ధర్మవృక్షానికి మూలం కాలేదు. దీనికి ఆధారం సచ్చిదానంద బ్రహ్మ. ఈ పరంబ్రహ్మే నాదబిందు కళాతీతంగా వర్ణించబడ్డాడు. ఈ పరబ్రహ్మాత్మకమైన నాదం ఓంకారరూపంలో వెలిసింది. ఆ ప్రణవమే వేదరాశి. ఈ వేదాలను నిష్కామబుద్ధితో అధ్యయనం చేసి ఆ పరమతత్వాన్ని సాక్షాత్కరించుకున్నవారు బ్రాహ్మణులు అని పిలవబడతారు. వారే ధౌమ్యాదులు. వారంతా ఇక్కడ బీజంగా వర్ణించబడ్డారు.

ధర్మరాజు అన్ని సమయాల్లోనూ ధౌమ్యుడు, మార్కండేయుడు, వ్యాసుడు, కృష్ణుడు మొదలైనవారు చెప్పిన మార్గంలో ప్రయాణించాడు కనుకనే ధర్మవృక్షమైనాడు. దుర్యోధనుడు - కర్ణ, శకుని, దుశ్శాసనులు చెప్పినట్లుగా నడుచుకున్నాడు కనుకనే అధర్మవృక్షమైనాడు. ఈ కౌరవనామ అధర్మవృక్షం అశాశ్వతం. దీనిని ఆశ్రియంచినవాడికి వెంటనే భౌతికతాపాలు నివారించబడ్డా, పరిణామంలో దుఃఖం తప్పదు. పాండవనామ ధర్మతరువునాశ్రయిస్తే రాజ్యభ్రష్టులైనవారు, భౌతిక సుఖాలు ఇవ్వలేకపోయినా, పరిణామం మాత్రం సుఖప్రదం, శాశ్వత పరమపదం అవడం తథ్యం.

ఇప్పటివరకు మీ ముందు విచిత్రవృక్షాలు చిత్రించబడ్డాయి. ఇప్పుడు మీకు అత్యంత మధురమైన ఫలవృక్షాన్ని దర్శించబోతున్నారు.

**6వ వృక్షం :**

భాగవతరూప కల్పవృక్షానికి పరమాత్మయే బీజం. ఓంకారమే అంకురం. 12 స్కంధాలు కొమ్మలు, 335 అధ్యాయాలు శాఖలు, 18000 శ్లోకాలనే కొమ్మలతో 5,76,000 అక్షరాలనే ఆకులతో ఈ భాగవత కల్పవృక్షం విరాజిల్లుతున్నది.

భాగవతమనే కల్పవృక్షం చక్కటి మ్రాను కలిగి భూమిలో బాగా పాతుకొన్న నిర్మలమైన ఆవరణ కలిగిన, నల్లని వేళ్లతో, రంగురంగుల పూలతో, చిలుక పలుకులతో మనోహరమైన పూలతీగలతో అల్లుకొని శోభ కలిగిస్తూ చక్కని పిట్టలకు నివాసమైన విధంగా వుంది.

WWW.MOHANPUBLICATIONS.COM

లలితస్కంధము=అందమైన మాను కలిగింది లేదా అందమైన స్కంధాలు కలది ; కృష్ణమూలము=నల్లని వ్రేళ్లు కలది లేదా శ్రీకృష్ణుడే మూలంగా కలది ; శుక ఆలాపనము=చిలుకపలుకులతో మారు మ్రోగుతుంది, శుకదేవుడు ఉపన్యసించినది ; మంజులతాశోభితము=అందమైన పూలతీగలతో చుట్టబడింది. అందమైన వాక్కు, చక్కటి పదలాలిత్యం కలది ; సువర్ణ+సుమనస్+సుజ్ఞేయము= చక్కటి రంగు పూలతో స్పష్టంగా తెలియబడేది లేదా మంచి అక్షరాలతో, మంచి మనస్సుగలవారికి స్పష్టంగా తెలిసేది ; సుందరోజ్వలవృత్తం=అందంగా బాగా పెరిగిన వృత్తం గలది లేదా అందమైన వృత్తాలు ఉత్పలమాల, చంపకమాల మొదలైనవాటితో నిండివుంది ; విమలవ్యాస ఆలవాలంబు=నిర్మలం విస్తారం కలిగిన చుట్టుకొలత కలిగిన పాదు కలది, లేదా నిర్మలబుద్ధి కలిగిన వ్యాసుడు పాదై నిలిచాడు ; మహాఫలంబు=పెద్దపండుకలది (లేదా మోక్షమనే సర్వోత్కృష్ట ఫలాన్ని ఇచ్చేది) ; సద్విజశ్రేయము=చక్కటి పిట్టలకు మేలు చేకూర్చేది లేదా సజ్జనులకు, ద్విజులకు మేలు చేకూర్చేది ; స్కంధాల కూర్పు లలితం=12 మాసాలను పాలించే ద్వాదశ ఆదిత్యులరూపంలో కాంతినిస్తున్న పురుషుడు లేక విష్ణువు రూపం 12 స్కంధాలతో వాఙ్మయమూర్తిగా ఉంది.

కృష్ణమూలము=నీలం రంగు అనంతతత్వానికి ప్రతీక. మన కన్ను 7 కి.మీ. వరకే చూడగలదు. అక్కడినుండి మనకు అనంతాకాశం నీలంగా కనిపిస్తుంది. కనుక కృష్ణుడే భాగవతానికి మూలం, అంటే ప్రతిపాదిత దైవం.

ఈ క్రింద చెప్పే ఆరు గుణాలను భగ అంటారు. ఇవి కలిగివున్నవాడు భగవంతుడు. ఆ గుణాలు ఆరు - పన్నెండు స్కంధాలలో వివరించబడ్డాయి. కనుక భగవంతుడే దీని ప్రతిపాద్యం. జ్ఞానం (1,2 స్కంధాలలో) ; వైరాగ్యం (3,4 స్కంధాలలో) ; ధర్మం (5,6 స్కంధాలలో) ; ఐశ్వర్యం (7,8 స్కంధాలలో); యశం (9,10 స్కంధాలలో) ; శ్రీ (11, 12 స్కంధాలలో).

శుక ఆలాపము=పండు తియ్యటిదయ్యి, పైగా చిలుకకొట్టిందైతే మరీ తియ్యగా వుంటుంది. భాగవతం శుకదేవుడు సరళ మధురశైలిలో ఉపన్యసించడం వల్ల తెలుసుకోవడం సులువైనది.

మంజులశోభితం=ఇందులోని చక్కని శబ్దజాలం హరినామకీర్తనమే. అనవసరంగా ఇతర సాధనాలతో శరీరాన్ని కష్టపెట్టకండి.

ఈ విధంగా మధురవృక్షాన్ని ఎంతైనా వర్ణించవచ్చు. ఇక మనం అన్నిటికన్నా ముఖ్యమైన వృక్షాలకు వద్దాం.

WWW.MOHANPUBLICATIONS.COM

**7వ వృక్షం :**

(సుమన తన భర్తతో అంటోంది) పాపమనే వృక్షానికి లోభం బీజం, మోహం దాని తల్లివేరు, అసత్యం దాని స్కంధం, మాయ అనే శాఖలు అంతటా విస్తరించాయి. దంభం కుటిలత దానియొక్క ఆకులు. కుబుద్ధి దానియొక్క పూలు. క్రూరత్వం దానినుండి వచ్చే వాసన. అజ్ఞానం దానియొక్క ఫలం, కపటం, పాఖండం (నాస్తికత), దొంగతనం, ఈర్ష్య, క్రూరత, కూటనీతి, పాపాచారాలతోయుక్తుడైన ప్రాణి ఈ మోహమూల వృక్షంపైన కూర్చున్న పక్షి. ఇతడు మాయారూప శాఖలపైన గూడుకట్టుకొని ఉంటాడు. అజ్ఞానం ఈ వృక్షం యొక్క ఫలం. అధర్మం దీనియొక్క రసం. తృష్ణరూప జలం పోయగా ఇది వృద్ధి పొందుతుంది. దీనియొక్క పండ్లు పండటానికి అశ్రద్ధ ఋతువు. దీనిని ఆశ్రయించిన మనిషి ఏమవుతాడో ఇక్కడ వివరిస్తున్నారు.

ఏ మనుజుడైతే ఈ వృక్షఛాయను ఆశ్రయించి సంతుష్టుడౌతాడో బాగా పండిన దానియొక్క పండ్లను తింటాడో, ఈ పండ్లలో నుండి వచ్చే అధర్మరూప రసంతో పుష్టిని పొందుతాడో, అతడు పైకి కనిపించడానికి ఎంత ప్రసన్నుడై ఉన్నప్పటికీ నిజానికి పతనంవైపే వెళతాడు. అందుకే పురుషుడు నిశ్చింతుడై లోభ మోహాదులు విడిచిపెట్టాలి, స్త్రీ పుత్ర ధనాదుల గురించి అసలు చింతించనే కూడదు.

ఏ వృక్షాన్ని ఆశ్రయించకూడదో ఇప్పటివరకూ చెప్పారు. ఇక ఏ వృక్షాన్ని ఆశ్రయించాలో చెబుతారు వినండి.

**8వ వృక్షం :**

సదాచారమనే ఈ వృక్షానికి ధర్మం మూలం. ధనం దీనియొక్క కొమ్మలు, కామం దీనియొక్క పుష్పం, మోక్షం దీనియొక్క ఫలం. ఋషిసమూహం సుకేశ రాక్షసుడితో ఇలా అంటున్నారు ... ఓ సుకేశా! ఏ పురుషుడైతే చక్కగా ఈ సదాచారరూప వృక్షాన్ని సేవిస్తాడో, ఆ పురుషుడే పుణ్యభోక్త అవుతాడు. అంటే పుణ్యాత్ముడే ఈ సదాచార వృక్షాన్ని సేవిస్తాడు.

"ఆచరత ఇతి ఆచారః" - ఆచరించేదానిని ఆచారం అంటారు. దీనినే శీలం, వ్యవహారం, చరిత్ర అని కూడా అంటారు. "ఆచార ప్రభవో ధర్మః" - ఆచరణ వల్లే ధర్మం వృద్ధి పొందుతుంది. కాని సరియైన ఆచరణ లేనివాడిని వేదాలు కూడా పవిత్రం చేయలేవు. "ఆచారహీనం న పునన్తి వేదాః" - ఆచారం అన్న పదానికి ఇక్కడ సదాచారమనే అర్థం. అంటే సజ్జన పురుషుల ద్వారా అనుమోదం పొందిన ఆచారం. సాధువులు ఏఏ ఆచార విచారాలను అనుమోదిస్తారో, వారు ఆచరిస్తారో దానినే సదాచారం అంటారు.

WWW.MOHANPUBLICATIONS.COM

గురుకులవాసులై ఉన్న ద్రోణ ద్రుపదులిద్దరూ మంచి స్నేహితులు. ద్రుపదుడు తాను రాజయినాక బీదబ్రాహ్మణుడైన ద్రోణుణ్ణి ఆదరిస్తానన్నాడు. తరువాత బీదరికాన్ని భరించలేక, కొడుకు అశ్వత్థామ ఆవుపాలు అడుగగా ఇవ్వలేక, ద్రుపదుణ్ణి చేరి అతడిచేత అవమానింపబడి ప్రతీకార ఇచ్ఛతో హస్తినాపురం చేరతాడు ద్రోణుడు.

పూర్వకాలంలో విద్యార్థులను గురుకులంలో ఉంచుకొని వారిని పోషిస్తూ ఆచార్యలు విద్యచెప్పే సదాచారాన్ని అనుసరించేవారు. కాని ద్రోణుడు ప్రతీకార వాంఛతో సదాచారాన్ని విడిచి, కురువంశం పంచన చేరి వారి కూడు తింటూ వారికి విద్య నేర్పాడు. విద్య పూర్తి అయిన అనంతరం ద్రుపదుణ్ణి ప్రాణాలతో బంధించి తనకివ్వడమనే గురుదక్షిణ కోరాడు. "గురోరాజ్ఞా గరీయసీ" - అన్నిటికన్నా గురువు ఆజ్ఞే గొప్పది. "ఆజ్ఞా గురూణాం హ్యా విచారణీయం" - గురువుయొక్క ఆజ్ఞను మంచిదా చెడ్డదా అనే విషయం శిష్యుడు ఆలోచించ కూడదు. పాండవులు ద్రుపదుణ్ణి బంధించి ద్రోణుడి సమక్షానికి తేగా రాజ్యంలో తిరిగి అతనికి అర్ధభాగం ఇచ్చాడు.

అవమానపీడితుడైన ద్రుపదుడు, ద్రోణుణ్ణి చంపే ఇచ్ఛతో అభిచారహోమం చేయదలిచాడు. సదాచారులైన బ్రాహ్మణులెవరూ ఈ మారణహోమ తాంత్రిక క్రియ చేయడానికి ఇష్టపడలేదు. శంఖఋషిని ఆశ్రయించి ద్రుపదుడు కాళ్ళా వేళ్ళా పడగా, తాను చేయకపోయినా తనతో శాస్త్రజ్ఞానంలో సమానుడే, కాని దురాచారి అయిన తమ్ముడు లిఖితఋషి వద్దకు ద్రుపదుణ్ణి పంపాడు. లిఖితుడు ద్రుపదుడు ఇచ్చే దక్షిణలకు ఆశపడి అభిచారహోమ దురాచారానికి పాల్పడ్డాడు. ఫలితం కృష్ణ (ద్రౌపది), ద్రుష్టద్యుమ్నులయొక్క జననం, వారి కారణంగా భయంకర మహాభారత యుద్ధం, తత్ఫలితంగా విపరీత జననష్టం కలిగి అది మొత్తం భారతజాతికి అభిశాపమై నిలిచింది. వీటన్నిటికి కారణం ముగ్గురి దురాచారం.

కనుక ధర్మమూలమైన సదాచార వృక్షాన్ని ఆశ్రయించమంటున్నారు మన ఋషులు.

ఇదండీ వింతవృక్షాల విచిత్రవనంయొక్క చరిత్ర. "పరోక్ష ప్రియా ఇవహి దేవాః పరోక్షేణ ప్రత్యక్ష ద్విషః" విషయాన్ని ఇలా పరోక్షంగా చెబితేనే దేవతలు ఇష్టపడతారు. పరోక్షం ద్వారానే ప్రత్యక్షాన్ని వివరిస్తారు. కనుకనే అనంతమైన ఈ సంసారాన్ని అరణ్యంతో పోల్చారు. ఇందులో కల్పవృక్షాలే కాదు, విషవృక్షాలు కూడా ఉన్నాయి. దేని నీడన విశ్రమించడం ఉత్తమం అనేది మహర్షులు బాటసారులమైన మనకు వివరిస్తున్నారు. ఆ తరువాత మన ఇష్టం.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



# 79. వేదాలలో పశుహింస ఉన్నదా?

చాలామంది వేదాలలోని కర్మకాండా విధానంలో పశుహింస ఉన్నదని ఆరోపిస్తారు. కొందరు భాష్యకారులు వైదిక సూక్తాలకు వ్యాఖ్యలను వ్రాస్తూ మాంసాదులను ఆహుతులుగా ఇచ్చే అర్థాలను, పశుబలులిచ్చే అర్థాలను వ్రాశారు. కానీ నిజానికి మూలసంహితలపైన సరియైన విశ్లేషణ చేస్తే, వేదాలలో హింస కాక అహింసే ప్రతిపాదించబడింది అని తెలుస్తుంది. వేదాలు, అసహాయ పశువులు పక్షులయొక్క రక్షణనే పరమధర్మంగా నమ్మాయి. కాబట్టి ఏ భాష్యకారుడైనా వేదాలలోని ఏ శాఖలోని ఏ మంత్రంపైననైనా పశుహింసాత్మక అర్థం వ్రాశాడంటే అందుకు కారణం అతడి వ్యక్తిగతమైన సంస్కారమైనా అయ్యుండాలి లేదా అది ఆయన అనుసరించే సంప్రదాయొక్క విచారణ పద్ధతి అయినా అయి ఉండాలి. ఈ రోజు భగవద్గీత ప్రతిపాదిస్తున్నది యోగమని కొందరు, జ్ఞానమని కొందరు, భక్తి అని కొందరు, కర్మయోగమని కొందరు ఎలాగైతే వ్రాస్తున్నారో అలా స్వమతానుయాయులు వేదాలపైన తమతమ సాంప్రదాయక దృష్టిని వివరించారు. ఉత్తరభారతంలో ముఖ్యంగా బెంగాల్, కాశ్మీర్ అస్సామ్ మొదలైన ప్రాంతాలలో శాక్తేయం, దానియొక్క పతనస్థితియైన పంచమకార సిద్ధాంతం ప్రబలినప్పుడు యజ్ఞాలలో పశుబలినల అంగంగా భావించి వారు దానిని వేదప్రతిపాద్యంగా నిరూపించ ప్రయత్నించారు. వారు రావణుణ్ణి వేద అనుయాయిగా చూపి, అతడు అతడి కుమారుడైన ఇంద్రజిత్తు, యజ్ఞాలలో మాంసాహుతులు మధ్యాహుతులు ఇవ్వలేదా అని ప్రశ్నిస్తారు. అప్పుడు రావణాదులు కూడా వామమార్గ సంప్రదాయ బద్ధులనే వివరించవలసి వస్తుంది. ఎందుకంటే ఇటువంటివారిని అథర్వవేదంలో "రూఢులు" - నిందనీయులు అని చెప్పడం జరిగింది.

**మం॥ మూఢ్రా దేవా ఉతశునాయజన్తోత గౌరంగైః తురుధాయజన్త ।**
**యు ఇమం యజ మనసాచికేత ప్రణోవోచస్తమిహేహబ్రవాః ॥**

(అథ-కాండ75-5)

అవివేకశీలులు, క్రూరులు, రూఢులు అయిన యజమానులు పశు అంగాలను హవనం చేస్తారు. ఇది నిశ్చయముగా నిందనీయమైన విషయం. ఈ విషయం ఆత్మయజ్ఞం చేసే మహాపురుషులనడగండి; వారే మీకు సరియైన ఉపదేశం చేయగల యోగ్యులు.

యజ్ఞ విషయాన్ని వివేషంగా విశ్లేషణ చేసే "యజుర్వేదం" ఇలా అంటోంది.

**మం॥ పశుభిః పశునాప్నోతి పురోడాశైర్హవీగం ష్యా ।**
**ఛన్దోభిః సామిధే నీర్యాభ్యాభిర్వషట్కారాన్ ॥** (యజు.19-20)

WWW.MOHANPUBLICATIONS.COM

పశుబలులిస్తే పశుత్వాన్ని పొందుతారు. పురోడాశాలవల్ల హవిస్సులను (అన్నాన్ని) పొందుతాడు. ఛందాల (వేదమంతాల) వల్ల ఛందోబద్ధ జీవితాన్ని పొందుతాడు. సామధేను (సమిధలు మొ॥)ల వల్ల సమాధిని, యాజ్యాలవల్ల యాజ్యాన్ని, వషట్‌కారాలవల్ల షట్‌కారాన్ని పొందుతాడు.

యజుర్వేదంలోనే ఇంకో స్థానంలో ఈ విధంగా చెప్పారు.

**మం॥ వశున పాహిగాం మా హింసే, అజాం, మాహింసే ।**
**అవిం మాహింసే, ఇమం నాహింసే ద్విపాదం పశుం ।**
**మా హిసేసే కశఫటం పశుం మా హింస్యాత్ సర్వాభూతానిం ॥**

పశువులను రక్షించండి ; గోవులను చంపవద్దు ; మేకలను గొఱ్ఱెలను చంపవద్దు ; రెండు కాళ్ళువారైన మనుష్యులను, పక్షులను సంహరించవద్దు ; ఏకశఫాలైన (గుఱ్ఱము, గాడిద మొ॥) పశువులను సంహరించవద్దు ; ఏ ప్రాణులను హింసించవద్దు.

ఋగ్వేదంలో గోవుయొక్క ఉపయోగాన్ని వివరించి, దానిని రక్షించే విధానం ఇలా తెలిపారు.

**మం॥ సూయవసాద భగవతీ హి భూయాః అథోవయ భగవన్తః స్వామీ ।**
**అద్ధి తృణమఘ్న్యే విశ్వదానీ పిబ శుద్ధముదకమాచరన్తిం ॥**

ఓ అఘ్న్యే! (హింసించతగనిది) ఓ భాగ్యవతీ ధేనూ! తృణాన్ని సేవించేదానా! మమ్మల్ని కూడా భాగ్యవంతులను చేయి. నీవు సాత్వికమైన గడ్డి, నీరు మాత్రమే స్వీకరించేదానవు.

**యో అఘ్న్యాయాః భారతి క్షీరమగ్నే తేషాం శీర్షాణి హరసాపి వృంచ ॥**
(ఋక్.-10-87-16)

ఏ రాక్షసులైతే మనుష్యుల, అశ్వాల, గోవుల మాంసం తింటారో, పాలను దొంగిలిస్తారో వారి శిరస్సులను ఛిన్నాభిన్నం చేయాలి.

అథర్వవేదం (12వ కాండ-5వసూక్తంలో) గోహింసకుడి దుర్గతియొక్క వర్ణన ఎంత భీభత్సంగా ఉంటుందంటే, జీవితాంతం మాంసం తప్ప మరొకటి తినని పాపి కూడా భయంతో వణికిపోతాడు. సర్వోపయోగి గోవుయొక్క హత్య చేసేవారు సర్వనాశనమవుతారు. "నాస్ట్రోడామస్" వ్రాసినట్లు ఇటు వాటికన్ సిటి, అటు మక్కా, రెండూ నాశనం కాగా 2020 తర్వాత మూడు సంవత్సరాల ఏడునెలలు జరగబోయే మూడవ మహాప్రపంచయుద్ధంలో గోహంతకులంటా నాశనమైపోతారు. దీని వివరాలు పాఠకులకు ఇంకొక వ్యాసంలో అందిస్తాను.

వేదాలలో అడుగడుగునా ఇలా అనేకచోట్ల స్పష్టమైన ఆదేశాలు ఉండటమే కాక, ప్రాణులన్నిటిని ఆత్మస్వరూపంగా చూడాలని ఆదేశాలుంటే, యజ్ఞాలలో

పశుబలులు ఉన్నాయని, మాంస ఆహుతులు ఇచ్చేవారని అనడం అవివేకం. ఈ విషయంలో అనేక భ్రమలు ఉండటానికి వేదభాషలోని శబ్దాలకు అనేక అర్థాలు ఉండటం కూడా ఇంకొక కారణం. ఉదాహరణకు గోవు ('గౌ'శబ్దం) కేవలం ఆవుకు మాత్రమే కాక, గోమాత నుండి ఉత్పన్నమయ్యే నెయ్యి, పాలు, పెరుగు, పేడ, గోమూత్రం, ఆవుదూడ మొదలైనవాటికి కూడా వాడతారు. అలాగే "అజ" శబ్దానికి మేక, పాత అన్నం, అజన్మ, ఆత్మ అనే అర్థాలు కూడా ఉన్నాయి.

ఇది మాత్రమేకాక హోమాల ఆహుతులలో అనేక మూలికలు వాడటం కూడా జరిగేది. ఆయుర్వేదంలో ఈ మూలికల పేర్లు చాలావరకు పశువుల పేర్లను పోలివుంటాయి. ఉదాహరణకు "వృషభ-కందం" అనే ఔషధం పేరు అనేకచోట్ల వృషభం అని కూడా వ్రాయబడుతూ వుంటుంది. అలాగే "అశ్వగంధా" అనేక స్థలాలలో అశ్వం (గుఱ్ఱం)గా కూడా వ్రాయబడింది. కుక్కగడ్డిని "శ్వాగ" (కుక్క) అని కూడా వ్రాశారు. "మహిషాక్ష" (గుగ్గిలం) మహిషం (దున్నపోతు)గాను, "హరషీకంద" అనే గడ్డను "వారాహం" (పంది) అని, "మూషాకర్ణి"ని మూషిక (ఎలుక) అని వ్రాయడం జరిగింది. ఫలాలు, ఔషధాల ముద్దను మాంస శబ్దంతో పిలుస్తారు. "భావప్రకాశం" అనే గ్రంథంలో ఒకచోట మామిడిమాంసం, మామిడిక్రొవ్వు, మామిడి ఎముకలు మొదలైన పదాలు వాడటం జరిగింది. ఈ విధంగా ప్రాచీన గ్రంథాలలోని శబ్దాలకు అనేక అర్థాలు తీసుకుంటే అవి హింసార్థాలకు దారితీయడం సంభవం.

కనుక దీనివల్ల మనకు తెలిసేది ఏమిటంటే, వేదాలలో హింస ప్రతిపాదితం కాదని, ఎక్కడైనా అటువంటి అర్థాలు కనిపిస్తే శబ్దార్థాల వివరణలో భ్రమ కల్గిందనో లేక ఆ అర్థం చెప్పినవారు తమ సంస్కారాలతో లేదా ఆ సాంప్రదాయికమైన అలవాటుతో చెప్పారని అనవలసి వస్తుంది. వేదాలలో మాత్రం కరుణ, దయ, సర్వప్రాణి హితం మాత్రమే ప్రతిపాదించబడింది.

## 80. సంస్కృతి - సభ్యత

సంస్కృతికి ఇంగ్లీషు పదం Culture. ఇది Colere అనే లాటిన్ పదం నుండి ఆవిర్భవించింది. Colere కు దున్నడము, ఆరాధించడము అనే రెండు అర్థాలున్నాయి. సంస్కరించడం అంటే శుద్ధిచేయడం, యోగ్యంగా చేయడం అనే అర్థాలు సంస్కృతి అనే సంస్కృత పదానికి వర్తిస్తాయి. ఏదైనా వస్తువును, వ్యక్తిని, శక్తిని ఆరాధించినపుడే మనలో సారూప్యత కలుగుతుంది. దానిని సంస్కారం అంటారు. సంస్కృతి ఎక్కువగా వ్యక్తిగతమైనది, మానసికమైనది అయివుంటుంది.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



ఇక సభ్యత ఎక్కువగా బాహ్యమైనది, సాంఘికమైనది అయివుంటుంది. సభ్యత (Civilization) అన్నపదం "సభానుగుణవర్తనం" అనే అర్థాన్ని సూచిస్తుంది. అందుకే ఇది బాహ్యమైనది అని అనవలసి వచ్చింది. మనిషి మాట్లాడే విధానం, లేచి కూర్చునే విధానం, వేసుకునే దుస్తులు, ఇతరులతో కలిసి జీవించే విధానం అంతా సభ్యతగా చెప్పుకోవచ్చును.

కానీ అందరిలోనూ సంస్కృతి (సంస్కారం) ని బట్టే భౌతిక వ్యవహారం (సభ్యత) ఉంటుందని చెప్పలేము. ఇష్టం ఉన్నా లేకున్నా, అవి సరియైనవైనా లేదా సరిగ్గా లేకున్నా, ఆ సమయంలో సంఘంలో ఆచరణలో ఉన్న ఆచారాలు, అలవాట్లు, ఫ్యాషన్‌లు, సంప్రదాయాలు, కులమత వ్యవస్థలు, కట్టుబాట్లు మొదలైన వాటిని సామాన్యంగా సంఘంలో చాలామంది ఆచరిస్తూ ఉంటారు. దీనినే కపటం అంటారు. వీరిలో రెండు వ్యక్తిత్వాలు ఉన్నాయి. బహిర్వ్యక్తిత్వం ఒకటి, అంతర్వ్యక్తిత్వం ఇంకొకటి. పెద్దలనుండి వచ్చింది కనుక ఆచరిస్తామంటారు వీరు. వీరితోనే సమాజం నిండి వుంది.

మరికొందరు కపటులు కాకున్నా కాలానుగుణ సాంఘిక ఆచారాలను ఇష్టం లేకున్నా వ్యతిరేకించరు. అందుకు కారణం ఏమిటంటే సంఘసంస్కరణలో కాలం వ్యర్థం కావడమే కాకుండా వ్యక్తిగతమైన అభివృద్ధి ఆగిపోవడం తప్ప సంఘాన్ని మార్చడం వీలుకాదని వీరికి తెలుసు. ఈ సంఘం యొక్క ఒక మూఢాచారాన్ని తొలగిస్తే ఇంకొకటి పట్టుకుంటుందని వీరు గ్రహించారు. కన్యాశుల్కాన్ని వ్యతిరేకిస్తే వరకట్నం వచ్చిపడింది. అనేక కాలాలలో అనేకమంది సంఘసంస్కర్తలచేత సంస్కరించబడినా ఈ సమాజంలో దురాచారాలు ఏవో రూపాలలో కొనసాగుతూనే ఉన్నాయనేది అందరికీ విదితమే. అందుకే గీతాచార్యుడు "కర్మలలో అభిరుచి కలిగిన అజ్ఞానులకు బుద్ధిభేదం కలిగించ కూడదు" అంటాడు.

సనాతనానికి నూతనం వ్యతిరేకం కాదు, ప్రారంభం మాత్రమే. ప్రతి సనాతన సంప్రదాయమూ ప్రారంభించబడినప్పుడు నూతనమే. కనుక సనాతనాన్ని మాత్రమే పట్టుకొని వెలాడతామనే ఛాందస భావన లేకుండా, సనాతనమైనదైనా నూతనమైనదైనా, నిర్మలమైనదైతే స్వీకరించడానికి సంసిద్ధంగా ఉండాలి. ఎక్కడనుండి వచ్చినా స్వీకరించగలగాలి.

"Is pure if the stream, what matters from where it bursts"?

"సెలయేరు నిర్మలంగా కనుక ఉంటే అది ఎక్కడనుండి బయటకు వస్తుందనే ప్రమేయమే అవసరం లేదు" అంటారు మహాకవి విలియం వర్డ్స్‌వర్త్.

సంపూర్ణ ఆధ్యాత్మిక స్వేచ్ఛను పొందాలంటే చుట్టూ ఉన్న వివిధాలైన సాంప్రదాయిక బంధనాల్ని వదిలించుకోవాలంటారు డెన్మార్క్ దేశస్థుడైన సోరెన్

WWW.MOHANPUBLICATIONS.COM

కీర్క్‌గార్డ్ (1813-1855), మరియు మన ఆంధ్రుడైన జిడ్డు కృష్ణమూర్తిగార్లు. ఈ విధంగా సామాజిక సభ్యతలుగా వెలుగొందుతున్న మహాతత్వాలను, ఆచారాలను పూర్తిగా కాదన్నవారి కోవలోకి వస్తారు శ్రీ గుడిపాటి వేంకటాచలం. కానీ అలా వ్యతిరేకిస్తూనే సనాతనాచారాలకు వ్యతిరేకులై నిలిచినవారిని సంఘం ఏ విధంగా బలితీసుకుంటుందో కూడా తన నవలలోని పాత్రలద్వారా వివరిస్తారు వారు.

వీరికి పూర్తిగా వ్యతిరేకమనే చెప్పాలి శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారిని. సంప్రదాయాలను దృఢంగా పాటిస్తూ ఉంటాయి ఆయన నవలలలోని పాత్రలు. కానీ ఆయన పాత్రలు ఆ సంప్రదాయాలలో ఇమడలేక తమను తాము సంఘానికి బలిచేసుకుంటాయి.

మొత్తానికి చెప్పవచ్చేది ఏమిటంటే సంస్కృతి, సభ్యత రెండూ మనిషికి అవసరమే. కానీ సభ్యత ఒకరకంగా మనిషియొక్క వ్యక్తిగత ప్రగతికి ఏ విధంగానూ ఉపయోగపడకపోగా అడ్డుగా కూడా నిలుస్తుందని చెప్పవచ్చు. ఆయా సాంప్రదాయాలు, మతాలు మనిషిచుట్టూ గిరిగీసి వ్యక్తిగత సాధనా స్వాతంత్ర్యాన్ని అరికడతాయి. అలా అని వాటిని విడిచి స్వతంత్రంగా వ్యవహరించిన వ్యక్తిని సంఘం వెలివేస్తుంది. చలంలాంటివారు ఈ కోవకు చెందినవారే. అఖండ మేధస్సుతో ఉన్నతంగా ఎదగగలిగిన విశ్వనాథ సత్యనారాయణలాంటివారు, తెలిసి సాంఘిక దురాచారాలలో కూరుకుపోతారు. వారిని సంఘం ఆదరించినా, వారి వ్యక్తిగత సాధన సంఘానికి బలి అవుతుంది.

కృష్ణుడిలాంటి ఏ కొద్దిమంది చతురులో సాంఘిక దురాచారాలను వ్యతిరేకిస్తూనే, ఆ సంగతి బయటపడనీయక, తమ వ్యక్తిగత సాధనా స్వాతంత్ర్యానికి సంఘం అడ్డు రాకుండా చూసుకుంటూ బయటపడగలరు. వీరికే శాశ్వతస్థానం లభిస్తుంది.

స్త్రీ స్వాతంత్ర్యాన్ని ధైర్యంగా చాటిచెప్పిన చలం వెలివేయబడ్డాడు. నరకాసురుడి ద్వారా చెరబట్టబడ్డ పదహారువేలమంది స్త్రీలకు ఆశ్రయమిచ్చి, తనను కోరివచ్చిన గోపికా స్త్రీలతో రాసక్రీడలాడిన కృష్ణుడు ఆదర్శప్రాయుడైనాడు. అనేక తంత్ర గ్రంథాలలో కృష్ణుడు చేసిన తాంత్రిక సాధన ఉల్లేఖనం ఉంది. కానీ ఇవన్నీ తాను రహస్యంగానే చేశాడు. ప్రచారం చేయలేదు. అశ్వాది జంతుబలులు ఉన్న అశ్వమేధ, రాజసూయ యాగాలలో పాల్గొన్నాడు, వాటిని ఖండించలేదు. ఈ విధంగా వ్యక్తిగత సాధనా స్వాతంత్ర్యాలను నిలుపుకుంటూ, దేశ కాలానుగుణ సాంప్రదాయాలను వ్యతిరేకించక, సంఘంలో సభ్యత గల సభ్యుడై, సంస్కారవంతుడైన సాధకుడై, రెంటి సమన్వయంలో తరించాడు.

# 81. నాలుగు తలల బ్రహ్మ

సునో ఏక్‌సే తో లగ్‌తాహై, వహ బ్రహ్మకీ బాత్।
దూస్‌రే సే సున్‌నే పర్ లగ్‌తాహై, వహ శ్రోతాకీ హై ।
సునో తీస్‌రే ముఖ్‌సే తో, వహ సబ్‌కే లగ్‌తీ ।
ఔర్ సునో చౌథేసే తో ఐసా లగతా, వహ నహీ
కిసీకీ బాత్ బాత్ వహ సిర్ఫ్ బాత్ హై॥

బ్రహ్మ నాలుగు తలలనుండి వాణి వినిపిస్తున్నదట. జాగ్రత్తగా వినండి. మొదటి తలనుండి వినిపిస్తున్నది బ్రహ్మవాణి అనడానికి సందేహం లేదు. అది దేవవాణి - ఉపనిషద్వాణి. కొద్దిసేపు ఆ తత్వం కదులుతుందంటారు - కొద్దిసేపు కదలదంటారు - దగ్గరగా ఉందంటారు - దూరంగా ఉందంటారు. దానిని అర్థం చేసుకోగల సామర్థ్యం మాకెక్కడిది? అంటారు కొందరు. అబ్బా! ఎంత వినయం వీరికి అనిపించవచ్చు వారు మాట్లాడుతుంటే. కానీ మోసపోకండి ; వారు చతురులు ; ఆ కపటులు అర్థం చేసుకోలేక కాదు, అర్థం చేసుకోవడం ఇష్టంలేక ఆ మాట అంటున్నారు. అర్థం చేసుకుంటే చేయవలసి వస్తుంది కదా! "మాగృధ" - ఇంకొకరి ధనాన్ని ఆశించకంటుంది ఉపనిషత్తు. ఉదయం నుండి సాయంకాలం వరకు వ్యాపారం పేరుమీద ఇంకొకరిని దోచే వ్యాపారి లేదా లంచగొండి అయిన ఉద్యోగి ఈ మాటలు ఎలా వినగలడు? విన్న తరువాత మళ్లీ అదే పని చేస్తుంటే దెప్పిపొడిచే మనస్సును ఎలా సహించగలడు? అందుకే భగవద్గీత అర్థం కాకుండా శ్రీ భగవానువాచ అని పెద్దగా అరుస్తూ గడగడా చదివేస్తారు.

కానీ మొదటి తలనుండి వచ్చే వాణి జాగ్రత్తగా వింటే ఇదేదో దేవవాణి కాదు శ్రోతనైన నా వాణి అనిపిస్తుంది. ఇది మన హృదయవాణి. నేను చెప్పదలచుకున్నది అక్కడినుండి వినిపిస్తోందంటారు. నాకు అవే భావాలు హృదయంలో నుండి పుడుతున్నాయి కానీ భాష దొరకక ఆగిపోయాను అనిపిస్తుంది. ఇదే బ్రహ్మయొక్క రెండవతల. ఈ వాణి వినిపించినప్పుడు సత్సంగం మొదలయిందని గుర్తించవచ్చు. సద్గురువు (భగవద్గీత) కేవలం దర్పణం; అందులో కనిపిస్తున్నది నా ముఖమే, అందులోనుండి వస్తున్నది నా వాణే అనిపిస్తుంది.

అప్పుడు పలుకుతుంది మూడవ తల. పిచ్చివాడా, ఇది నీ వాణి మాత్రమే కాదు, ఇది అందరి వాణి - ఇది జగద్వాణి. ప్రతి పక్షి పాడుతున్నది ఈ పాటే. ఈ పాటలో తన్మయమయ్యే, ప్రతి చెట్టు తల ఊపుతున్నది. వాటినుండే ఋచలు

WWW.MOHANPUBLICATIONS.COM

(వేదవాణి) ఉత్పన్నమవుతూన్నాయి. పర్వతాలలో నుండి పరుగులెత్తుకువస్తున్న ఆ జీవనదులలో కూడా ఓంకారమే సమాహితమై ఉంది. ఆకాశంలో పరుగులెత్తుతున్న మేఘాలు, వాటి మధ్య మెరుస్తున్న మెరుపులు నిశ్శబ్దంలో పలుతున్న పలుకులు కూడ అవే.

మూడవ వాణి స్పష్టమైతే ఇంక నాలుగవ వాణి మరెంత దూరంలోనో లేదు. అప్పుడు తెలుస్తుంది ఈ వాణి నాదీ కాదు నీదీ కాదు. దానికి ఎవరితోనూ సంబంధం లేదు. అది గీతావాణి కాదు, ఖురాన్ వాణి కాదు, బైబిల్ వాణి అసలే కాదు. అది సత్యవాణి. సత్యం సత్యమే అందులో నువ్వు లేవు, నేను లేను. అందులో హిందువు లేడు, ముస్లిం లేడు, జైనులు లేరు, బౌద్ధులు లేరు. అది అవ్యాఖ్యము, అనిర్వచనీయము అయిన వాణి. అదే విశేషణా శూన్యమైన అసలైన వాణి. ఇప్పుడు ఇక నాలుగు తలలనుండి అదే వాణి వినిపిస్తుంది.

## 82. జీవితం

జీవితమంటే ఒకే తెరిపీ తెంపూ లేని గతంనుండి క్షణభంగురమైన వర్తమానం ద్వారా భావిలోకి పోయే గమనం. వర్తమానం క్షణభంగురం కనుక దీనికి విలువ ఇవ్వవలసిన పనిలేదని కొందరంటారు. భవిష్యత్తులో గమ్యం ఉంచుకుంటే చాలు జీవితం సార్థకమౌతుందని కొందరంటారు. మతం కొరకు తమ విశ్వాసాలు, ఆదర్శాల కొరకు సర్వం త్యాగం చేయగలమంటారు మరికొందరు. వీరంతా చాలా గొప్పవాళ్లలాగానూ, ఆదర్శజీవనంలో సార్థకులైన వారిగానూ కనిపిస్తారు కానీ వీరంతా దురహంకారులే. వీరు స్వయంగా తమ జీవితాలను నాశనం చేసుకోవడమే గాక మానవతకే ప్రమాదకారులుగా తయారవుతున్నారు.

వర్తమానం ఎప్పుడూ క్షణభంగురమైనదే. అయినా దానికే ప్రాధాన్యత నివ్వాలి. ప్రస్తుతం మనం అనుభవిస్తున్న క్షణాన్ని వర్తమానం అంటారు. ఈ వాక్యం వ్రాసేసరికి వర్తమానంగా పిలవబడ్డ క్షణం భూతంగా మారిపోయింది. ఇలా కాలం మనచేతికి చిక్కదు. కానీ తెరిపీ తెంపూ లేకుండా అనంతంగా అనుభవానికి వచ్చిన భూతం అంతా వర్తమానంగానే అనుభవించాం, భూతకాల రూపంలో కాదు. మనం నిరీక్షిస్తున్న భవిష్యత్తు కూడా మనకు వర్తమానంగానే చేతికి అందబోతోంది. కనుక మనం ఊహించే కాలంలోని మూడు భేదాలు నిజానికి లేనే లేవు. ఉన్నది ఒక్క వర్తమానం మాత్రమే. దానికి విలువనీయకుండా భవిష్యత్తులో గమ్యం ఉంచుకుంటే అది ఏనాటికీ అందదు. ఎందుకంటే వర్తమానంలో కృషికన్నా భవిష్యత్ కలలే వర్తమానాన్ని కబళిస్తాయి. ఇలా యవ్వనం

WWW.MOHANPUBLICATIONS.COM

గడిచిపోగా, భవిష్యత్తు మృగ్యంగా కనిపిస్తుంది. కానీ జీవితాంతం వర్తమానం నుండి పారిపోవడమే నేర్చుకున్నాము కనుక ఇప్పుడు కూడా మనకు వర్తమానం అనే సత్యాన్ని స్వీకరించగల శక్తి ఉండదు. అందుకే వృద్ధాప్యం భూతస్మరణతోనూ, భూతంలో చేసిన తప్పులపై పశ్చాత్తాపంతోనూ, చేయని పనులపై చింతతోనూ, చేయగలిగిన గొప్ప పనులను నెమరువేసుకోవడంలోని ఆనందంతోనూ కాలం గడుపుతారు. ఈ విధంగా జీవితం వ్యర్థమవుతుంది.

ఇక రెండవజాతివారు ఇంకా ప్రమాదకారులు. ఆ కనిపించే ధర్మాలు, మతాలు, విశ్వాసాలు - వీటికొరకు అన్నీ త్యాగం చేయగలమంటారు. ఆదర్శాలు, మతాలు, విశ్వాసాలు, విజ్ఞానం ఏదైనా మనిషికొరకేగాని, వాటికొరకు మనిషి కాదు. కానీ ఈ కుల మత ఆదర్శాల జాడ్యాలు మనిషికే హానికారకాలయ్యాయి. వీటికొరకు అన్నీ త్యాగం చేయగలం అన్న మాటలో "మనుషులనుకూడా" అని చేర్చి వీరు ఈ అగ్నిగుండాలలో నరమేధం చేస్తారు. ఇది ఎలాగున్నదంటే కొత్తగా ఒకడు బట్టలు కుట్టించుకున్నాడట కానీ బట్ట సరిపోక అవి పొట్టిగా అయ్యాయి. ఇప్పుడు ఆ బట్టల పరిమాణం పెంచలేము కనుక మనిషినే ఆ సైజుకు కత్తిరించు కుంటే సరి అన్నాడొక పెద్దమనిషి. ఈ మతాలు, ఆదర్శాలనే పొట్టిచొక్కాలు ఈ రకంగా మనిషి అంగభంగానికే పనికివస్తున్నాయి.

అయితే ఏం చెయ్యాలి? ఏ ఆదర్శాలు, కట్టుబాట్లు లేక చెట్టు మోళ్ళ లాగానూ, జంతువులుగానూ బ్రతకాలా? అనేది ప్రశ్న. అలా అవసరం లేదు. ఆదర్శాలు ఉండవచ్చు ; కానీ అవి వర్తమానానికి సంబంధించినవై ఉండాలి. అవి అసత్యజనితము, ఊహామాత్రంగా మాత్రం ఉండకూడదు. సహజ ప్రకృతి స్వభావానికి వ్యతిరేకమైనవిగా కూడా ఉండకూడదు. మనిషి జీవితానికి స్వభావరీత్యా ఏ విలువా లేదు. జీవితం తెల్లకాగితంలాగా ఒక అవకాశం మాత్రమే. వ్యక్తి తన సంస్కారాన్నిబట్టి దానిని ఉపయోగించుకుంటాడు. కొందరు ఆ కాగితంపైన బూతులు వ్రాసుకుంటారు. కొందరు కవితలు వ్రాసుకుంటారు, కొందరు రామనామం వ్రాసుకుంటారు. ఏది ఏమైనా తన మతం, తాను నమ్మిన సిద్ధాంతమే సత్యం అనుకున్న మరుక్షణం హానికారకులుగా తయారవుతారు. నేను నమ్మాను గనుక, నేను అనుసరిస్తున్నాను గనుక ఈ సిద్ధాంతం, మతం గొప్పది అంటాడా మహానుభావుడు. అంటే అక్కడ అతడు ప్రకటిస్తున్నది ఆ మతం, సిద్ధాంతంయొక్క గొప్పతనం కాదు, అది తన గొప్పతనం మాత్రమే. ఈ అహంకారమే అనేక యుద్ధాలకు, రక్తప్రవాహాలకు దారితీసింది. ఇవన్నీ ఊహాజనిత ఆదర్శాలు. మన స్వభావం ఆనందం. మనం ఆనందంగా ఉంటూ ఇంకొకరి ఆనందానికి అడ్డురానిది మాత్రమే నిజమైన ఆదర్శం. అది కేవలం

WWW.MOHANPUBLICATIONS.COM

వర్తమానంలోనే సిద్ధిస్తుంది. అందరి 'రేపు' ఒక్కలాగా ఉండదు. అందుకు కారణం ఎవరి "రేపు" వారినుండి వస్తుందేగాని, క్యాలెండర్ నుండి రాదు. అలా వచ్చివుంటే ఇది అందరికీ ఒకేలాగా ఉండేది. కనుక నా 'రేపు' ఈ రోజు మీద ఆధారపడ్డది. ఈ రోజు ఈ క్షణం నేను ఆనందంగా లేకపోతే, ఈ రోజు లేనిది రేపు ఎలా రాగలదు? ఎక్కడనుండి రాగలదు? భూత భవిష్యత్తుల రెంటికీ వర్తమానమే పునాది. అది మాత్రమే సత్యం. ఆ క్షణంలోని ఆనందం ఆదర్శం. ఇదే జీవితానికి ఒక అర్థాన్ని చూపించగల మార్గం.

చిత్తప్రవృత్తులను సాంగోపాంగంగా గ్రహించగల్గితే, అంటే స్వార్థ పరాయణత్వాన్ని పరిపూర్ణంగా అవగాహన చేసుకున్నప్పుడు ఆదర్శం అదే సిద్ధించగలదు. ఆదర్శం అంటే బలవంతంగా తమ తలపై రుద్దుకునే సిద్ధాంతం కాదు. మనఃప్రవృత్తులను త్రోసిరాజని ఎదిరించి, ప్రతిఘటించడం కాదు, "ఉన్న సహజస్థితిని" మెలకువతో గ్రహించడమే. ఇది సిద్ధించిననాడు జీవితం సఫలం-ఆనందదాయకం. అసలు నిజానికి అదే జీవితం, తక్కినదంతా మరణమే. ప్రస్తుతం బ్రతికి ఉన్నట్లు కనిపిస్తున్న మానవులంతా జీవచ్ఛవాలు. ప్రస్తుతం కోలాహలమంతా ప్రేతాల నృత్యగానాల నుండి ఉద్భవించిందే.

కనుక జీవితమనే కాగితాన్ని ఆనందం అనే సిరాతో నింపుదాం రండి. జీవితమనే బీజాన్ని నాటి నీరుపోసి దైవత్వమనే మహావృక్షంగా మలుచుకుందాం రండి!

## 83. అద్దము

అద్దం లాంటిది చైతన్యం. దానిలో ఎన్నిక (Choice) లేదు. తనముందుకు ఏది వచ్చినా దానిని ప్రతిబింబిస్తుంది. ఆ వస్తువు మంచిదైనా చెడ్డదైనా, అందంగా ఉన్నా వికారంగా ఉన్నా దానిని కాదనదు. అద్దం అందమైన వస్తువునే కోరదు. అసలు నిజానికి మంచి చెడ్డలనుగానీ, అందవికారాలనుగానీ అది నిర్ణయించదు. చైతన్యం (Consciousness) యొక్క మూలస్వభావం కూడా ఇదే.

శిశువు జన్మించినప్పుడు కూడా అద్దంలాగే ఉంటాడు. తన ఎదుటికివచ్చిన ఏ వస్తువును లేదా ఏ వ్యక్తినీ వ్యాఖ్యానించడు. ఈ వ్యాఖ్యానజాడ్యం ప్రవేశించిన మరుక్షణం అద్దం తన స్వభావాన్ని కోల్పోయిందనవచ్చు. అది తన స్వచ్ఛతను కోల్పోయింది. ఈ సృష్టిని గురించి, వ్యక్తులు వస్తువులను గురించిన కొన్ని అభిప్రాయాలను ఏర్పరచుకుంటుంది. ఈ అభిప్రాయాలే విభాగాలు. ఇలా అభిప్రాయాలు కలిగిఉన్న చైతన్యాన్నే మనస్సు అన్నారు. ఇక ఇది విభజన లేని అద్దం కాదు - పగిలిన అద్దం.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


కనుక మనస్సుకు, చైతన్యానికి మూలతత్వంలో భేదం లేదు. ఈ సృష్టిని విడదీయడం, నిర్ణయించడం, ఇష్టపడడం, ద్వేషించడం ఆపేస్తే ఈ మనస్సే శుద్ధచైతన్యంగా మిగులుతుంది. కనుక సాధన అంటే ఈ సృష్టియొక్క పరమస్వీకారం, విభాజన ఎన్నికలేనితనం. దీనినే శ్రీ జిడ్డు కృష్ణమూర్తిగారు ఎన్నికరహిత చైతన్యం (choiceless awareness) అన్నారు. అయితే ఈ ఎన్నికరహిత చైతన్యాన్ని ఎన్నుకుంటానని మాత్రం అనకండి. మళ్లీ ఎన్నిక మొదలవుతుంది.

అయితే మరి ఏమి చెయ్యాలి అంటే, ఏమీ చేయవద్దు. ఇది అర్థం చేసుకోవడం (జ్ఞానం) వల్ల కలిగే స్థితేగాని, ప్రయత్నం (effort) వల్ల చేరుకునే స్థితి కాదు. ఎప్పుడూ ద్వంద్వావేశితమైన మనస్సే ప్రయత్నం చేస్తుంది. సంసారం బంధంగానూ, పరమాత్మ ముక్తిగానూ కనపడి, ఒకటి విడిచి ఇంకొకటి పట్టుకుందామని చూస్తాం. ఇదే మనస్సు చేసే మాయ. మళ్లీ ఇందులో ఎన్నిక వచ్చింది. ఎన్నిక అంటేనే రెంటిలో ఒకదాని స్వీకారం. అయితే పూర్ణస్వీకారం కాదన్నమాట. పూర్ణస్వీకారం లేనిచోట పూర్ణ సత్యోపలబ్ధి ఉండదు. "జ్ఞేయస్స నిత్య సన్యాసి యో న ద్వేష్టి న కాంక్షతి" - ఒకటి కావాలనిగానీ ఒకటి వద్దు అనిగానీ అననివాడే నిత్యసన్యాసిగా తెలుసుకో అర్జునా! అని గీతాచార్యు డంటున్నాడు. కనుక ఏ ప్రయత్నం లేక చైతన్యవంతుడై నిలిచి ఉండటమే సాధన. ఆ స్థితిలో మనస్సు అంతమవుతుంది. ఇక మిగిలేది అద్దంలాంటి చైతన్యస్ఫూర్తి మాత్రమే.

# 84. ముక్తి క్రమికమా, ఆకస్మికమా?

ఒక పరంపర, జ్ఞానోపలబ్ధి క్రమికం అంటుంది. అంటే బుద్ధత్వాన్ని క్రమంగా పొందవచ్చునని అర్థం. ఈ సిద్ధాంతానికే వ్యాపకస్వీకృతి లభించింది. అందుకు కారణం మన మనస్సు త్వరితంగా ఆకస్మికంగా ఏదైనా లభిస్తుంది అంటే నమ్మలేదు. మనస్సుకు విభజించడం అలవాటు, విశ్లేషించడం దీని లక్షణం. ఆకస్మికత మనస్సుకు అతీతమైన స్థితి ; ఎందుకంటే ఆకస్మిక సంఘటనలో మనస్సు ఆగిపోతుంది, అంతమైపోతుంది. మీతో నేను మీరు అజ్ఞానులు, క్రమంగా అధ్యయనం వల్ల జ్ఞానులవుతారు అంటే నమ్మబుద్ధి అవుతుంది. కానీ అదే మీరు అజ్ఞానులుగానైనా ఉంటారు లేదా ఏదో ఒక క్షణంలో జ్ఞానులవుతారు అంటే అర్థం చేసుకోవడం కష్టం. క్రమంగా జరగనిదానిలో వికాసం ఉండదు. వికాసం అనే మెట్లు లేకపోతే ప్రగతి ఉండదు, ముందుకు వెళ్లలేము. ఆకస్మిక

విస్ఫోటంలో ఆరంభం అంతం రెండూ ఒకటే. ఈ రెంటిలో అంతరాళం ఉండదు. అప్పుడు ఎక్కడినుండి వికాసం ఆరంభం అవుతుంది?

ఆరంభమే అంతం అనే మాట మనస్సుకు సమస్యగా, ఒక విడదీయలేని పొడుపుకథగా మిగిలిపోతుంది. ఈ త్వరిత జ్ఞానోపలబ్ధి అసంభవమనిపిస్తుంది. నిజానికి త్వరిత జ్ఞానోపలబ్ధి అసంభవం కాదు. కానీ ఈ విషయం మనోగ్రాహ్యం మాత్రం కాదు. అందుకే మహాత్ములు ఈ ఆంతరిక విస్ఫోటాన్ని కూడా క్రమంగానే వివరించారు. నిజానికి ఈ క్రమికవికాసం ఒక అబద్ధం. కానీ మహాత్ములు మన దృష్టికోణాన్ని బలపరిచారు. ఇది వారికి మనపై గల కరుణ అని వివరించాల్సి వస్తుంది. మనం ఆరంభిస్తే ఏదో ఒకనాడు ఆకస్మికంగా అది మనకు లభించ గలదు. కానీ ఎవరన్నా ముక్తి, క్రమవికాసం వల్ల కాదు ఆకస్మికంగానే లభిస్తుంది అంటే మనం ప్రయత్నించం ; అప్పుడు ఆకస్మికంగా కూడా అది లభించదు. నిరంతర సాధన ద్వారా క్రమవికాసం జరుగుతుంది. ఆ వికాసం జ్ఞానంలో కాదు, వ్యక్తిలో కలుగుతుంది. చివరకు ఈ వ్యక్తిత్వవికాసం జ్ఞానోపలబ్ధికి సహాయకారిగా నిలుస్తుంది. ఉదాహరణకు మనం నీటిని వేడిచేయడం మొదలుపెడితే $100^0$C లకు అది ఆవిరిగా మారుతుంది. ఇది నీటికి ఆవిరికి మధ్య క్రమవికాసం కాదు. ఎక్కడా మనం సగం ఆవిరిని, సగం నీటిని చూపలేము. అయితే అది నీరు (వేడిదైనా, చల్లనిదైనా) లేదా ఒకే అంగలో అది ఆవిరి. నీటిని బాష్పీకరణ బిందువు వరకు తీసుకువెళ్లడం స్వాభావిక వికాసం. కానీ నీరు బాష్పంగా మారడం ఆకస్మిక సంఘటన.

ముక్తిని క్రమవికాసంగా వర్ణించిన మహాత్ములు నిర్హేతుక దయాసింధులు (కారణం లేకుండా మనపై కరుణ చూపేవారు). వారు ముక్తి క్రమవికాసం వల్ల సిద్ధిస్తుంది అనడంతో మనకు సాహసము, విశ్వాసము, ఆశ మొదలైనవి ఏర్పడతాయి. మాలోని పరిధుల కారణంగా, బలహీనతల కారణంగా ఆకస్మికంగా ముక్తి పొందలేము. కానీ మాలోని మలాన్ని కడిగివేసుకుంటూ అనేక జన్మల సాధనతో ముక్తి పొందగలము అనుకుంటాం. ఉదాహరణలో చెప్పినట్లు వేడినీరే బాష్పంగా మారుతుంది, చల్లని నీరు బాష్పంగా మారదు. కానీ నీరు చల్లనిదైనా కాగేదైనా నీరే, అది ఆవిరి కాదు. అలాగే అపవిత్రమైన మనస్సు లేదా శుద్ధమైన మనస్సు - ఈ రెండూ కూడా మనస్సులే. నైతికత అనైతికత మనస్సుయొక్క లక్షణాలే. దుర్మార్గుడు, సాధువు ఇద్దరూ బంధంలో ఉన్న జీవులే. ముక్తి మనోరహితమైన స్థితి. అది ఇద్దరూ పొందలేదు. సాధన చేయగా చేయగా మనస్సు గాఢ నిశ్శబ్దంలోకి ప్రవేశించవచ్చు, ప్రగాఢ ఆనందానుభూతి కలగవచ్చు; అయినా మనం ఇంకా మనుష్యులమే. మనం అనుభవించే ఆ శాంతి మనోరహిత

WWW.MOHANPUBLICATIONS.COM

స్థితిలో కలిగింది కాదు, మనస్సులోని అలజడులు తగ్గిన కారణంగా అనుభవానికి వచ్చిన శాంతి. మనకు దుఃఖాలతో తాదాత్మ్యం తగ్గింది. మనస్సు ఇప్పుడు కొత్తగా ఏ దుఃఖాలను సృష్టించడం లేదు. ఇదివరకు మనస్సు అనేక వస్తువులవైపు లాగబడి ముక్కలయ్యేది. ఇప్పుడు అది ఒకే ముక్కగా ఉంది. ఇప్పుడు మన మనస్సు వేడినీటిలాంటిది, కానీ ఇంకా బాష్పంగా మారలేదు. ధ్యానం లోతు పెరుగుతున్నకొద్దీ మనస్సులో లోతుగా ఉన్న సంస్కారాలు బైటపడుతుంటాయి. ధ్యానంచేత అచేతన మనస్సు (unconscious mind) తెరవబడుతుంది. చేతన మనస్సు బయటి వస్తువులను, వ్యక్తులను విడదీసి నిర్ణయిస్తుంది. ఇప్పుడు ఈ అచేతన మనస్సు సంస్కారాలను విడదీసి వ్యాఖ్యానిస్తూ తనలో తాను మాట్లాడుకుంటుంది. (ఇదొక ఇంట్లో పోరులాంటిది). ఈ స్థితిలో సమాధి కలుగుతుంటుంది. వ్యక్తి 2, 3 గంటలు కూడా ధ్యానంలో కూర్చోగలడు. నీరు మరుగుతోంది. అప్పుడు సాధకుడు మనస్సులోని మూడవస్థాయికి (Super conscious mind) చేరుకుంటాడు. అక్కడ మన జన్మజన్మల సంస్కారాలు బీజరూపంలో ఉంటాయి. అక్కడే విచిత్ర దృశ్యాలు, శబ్దాలు అవగాహనకు వస్తాయి. అనేక సిద్ధులు ప్రకటమయ్యేది కూడా ఇక్కడే. ఈ స్థితిలో ఉండగా, జాగ్రదవస్థలో అన్ని పనులు చేస్తుండగా కూడా ఒక రకమైన మత్తు ఆవరిస్తూ ఉంటుంది. పడుకుంటే సాధకుడు యోగనిద్ర (conscious sleep) లోకి జారిపోతుంటాడు. అష్టాంగయోగ మార్గంలో కుండలినీశక్తిని లేపేవారికయితే ఇక్కడ శరీరంలో అనేక మార్పులు వస్తాయి. కొన్ని అంగాలలో తట్టుకోలేనంత నొప్పి కూడా రావచ్చును. ఇక్కడ ధ్యానం అంతానికి చేరేసరికి, సంస్కారాల కుప్పలు దగ్ధమవుతాయి. సలసల కాగుతున్న నీరు ఆవిరిగా మారుతూ ఉంటుంది. ఇక్కడ కలిగే ఆత్మసాక్షాత్కారాన్నే ముక్తి అన్నారు. ఈ ముక్తి ఆకస్మికమైనా, సాధన మాత్రం క్రమికం.

## 85. సమయం

"స్వెట్ మార్టన్" ఒకచోట తన సంస్మరణాల్లో తాను ఒక చిత్రప్రదర్శనం చూడటానికి వెళ్లానని వ్రాస్తాడు. ఆ ప్రదర్శనలో ఆయన ఒక అద్భుత చిత్రం ముందు అవాక్కయి నిలిచిపోయాడు. ఆ చిత్రం ఆయనకు కొంత అర్థమైనట్లుగా ఉంది, మరికొంత బోధపడకుండా ఉంది. అలా ఆయన కండ్లార్పకుండా ఒక రెండు గంటల వరకు ఆ చిత్రం ముందు నిలిచిపోయాడు. దానిని చిత్రించిన చిత్రకారుడు అక్కడే ఉన్నాడు. చాలాసేపటినుండి అక్కడే నిలబడిపోయిన

WWW.MOHANPUBLICATIONS.COM

ఆయనవద్దకు వచ్చి "ఈ చిత్రానికి సంబంధించిన ఏమైనా మీరు అడగ దలచుకుంటే నన్ను అడగవచ్చు, నేనే ఇది రచించినవాణ్ణి" అన్నాడట.

"స్వెట్ మార్టన్" అవును అడగదలచుకున్నాను. ఈ చిత్రం నాకు కొంత అర్థమయినట్లు ఉంది, కొంత అయినట్లు లేదు. దీనిలోని రహస్యం ఏమిటో తెలుసుకోదలచుకున్నాను. అసలు ఈ చిత్రానికి మీరు పెట్టిన పేరు ఏదో ఇక్కడ వ్రాసిలేదు, కారణం ఏమిటి? అన్నాడు. ఆ చిత్రకారుడు నవ్వుతూ "నిజమే నేను దీనికి పేరు పెట్టినప్పటికీ, కావాలనే ఇక్కడ వ్రాసిపెట్టలేదు. మీరు ఎంతో ఉత్సుకతతో అడుగుతున్నారు కనుక చెబుతున్నాను. దీని శీర్షిక పేరు "సమయం" అన్నాడు.

స్వెట్ మార్టన్ ఆశ్చర్యంగా ఆ చిత్రాన్ని చూస్తూ దానికి కాలమనే పేరు ఆ చిత్రకారుడు ఎందుకు పెట్టాడా అని ఆలోచించడం మొదలుపెట్టాడట. ఆ బొమ్మలో ఒక వ్యక్తి ఉన్నాడు. అతడి తల చాలా విచిత్రంగా ఉంది. ముందువైపు వెంట్రుకలు చాలా దట్టంగా పొడుగ్గా ఉండి ముఖం కనిపించకుండా కప్పివేసి ఉన్నాయి. స్వెట్ మార్టన్ తన నుదుటికి పట్టిన చెమట తుడుచుకుంటూ "నన్ను ఇంకా చిక్కుల్లో పడేయకుండా ఈ చిత్రానికి సమయమని ఎందుకు పేరు పెట్టారో చెప్పండి" అన్నాడు.

ఆ చిత్రకారుడు చిత్రాన్ని ఇలా వివరించాడు - "సమయాన్ని మనం పట్టుకోవాలంటే ముందునుండి పట్టుకోవచ్చు, వెనుకనుండి పట్టుకోలేము". ఒకసారి చేజారిపోయిన సమయాన్ని ఎంత బంధిద్దామని ప్రయత్నించినా, చేయి రిక్తంగా మిగిలిపోతుంది. ఎందుకంటే కాలం వెనుకవైపు పిలకగానీ జుట్టుగానీ లేదు. కాలం వెనుక ఒక్క స్మరణ తప్ప ఏమీ మిగల్చకుండా ముందుకు సాగిపోతుంది.

అందుకే కాలస్వభావాన్ని అర్థం చేసుకున్నవారు అది వస్తూ ఉండగానే దానిని పట్టుకుంటారు. "మార్గన్" అని ఒక కోటీశ్వరుడు ఉండేవాడు. మొత్తం ప్రపంచంలోని ధనవంతులలోనే ఆయన నాల్గవస్థానంలోనో, అయిదవ స్థానంలోనో ఉండేవాడు. ఆయన్ను ఒకసారి ఒక వ్యక్తి "మీరు చాలా బీదకుటుంబంలో జన్మించారని విన్నాను, మరి ఇంత సంపద ఎలా సంపాదించగలిగారు" అని అడిగాడట. మార్గన్ దానికి జవాబుగా "నేను సమయం ఇచ్చే అవకాశాలను గుర్తించి ఉపయోగించుకునే కళ ఎరుగుదును. అటువంటి అవకాశం రాగానే నేను ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా దానిపై స్వారీ చేస్తాను" అన్నాడు. ప్రశ్నించిన వ్యక్తి "సమయాన్ని నేను కూడా గుర్తించగలను కానీ అప్పటికే అది చేయిదాటిపోతుంది" అన్నాడట.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.



దానికి మార్గన్ నవ్వుతూ "మీరే కాదు, ఈ ప్రపంచంలో అందరి పరిస్థితి అదే. సమయం అనే గుఱ్ఱం ప్రచండవేగంతో ప్రతివాడివద్దకు పరుగెత్తుకు వస్తుంది. కానీ ప్రజలు బద్ధకంగానూ, నిద్రావస్థలోనూ ఉండి దానిపై సవారీ చేయడానికి ఒక్క క్షణం ఆలస్యం చేస్తారు. అంతే వారికి ఆ అవకాశం చేజారిపోతుంది" అన్నాడు.

ఒక పెద్దమనిషి ఎక్కడికో వెళ్లడానికి సిద్ధమై కూర్చున్నాడట. అతడి స్నేహితులు వచ్చి ఎక్కడికి వెళుతున్నావు? అని అడిగితే, కోపంగా బొంబాయికి అన్నాడట. బొంబాయికా, అయితే సరేలే కానీ అంత కోపం ఎందుకు? ఇంతకూ రైల్లో వెళుతున్నావా? విమానంలోనా? అని అడిగితే ఆ పెద్దమనిషి ఇంకా కోపంగా హెలికాప్టర్‌లో వెళుతున్నా అన్నాడట. అతడి స్నేహితుడు ఆశ్చర్యంగా ఏమిటీ! హెలికాప్టర్‌లోనా? కానీ నాకు తెలిసినంతవరకు మన దేశంలో ప్రజావినియోగం కొరకు హెలికాప్టర్లు వాడబడటంలేదే, హెలికాప్టర్‌లో నీవెలా వెళతావు అన్నాడట. ఆ పెద్దమనిషి చికాకుగా మొహం పెట్టి నా భార్య నిలువుటద్దం ముందు కూర్చుని ఉంది. ఆవిడ తయారై వచ్చేసరికి ఈ దేశంలో ప్రజలు హెలికాప్టర్‌లు కూడా వాడటం మొదలుపెడతారులే అన్నాడట. ఇదండీ ప్రజల పరిస్థితి.

మార్గన్ చెప్పింది అర్థం చేసుకోండి. వ్యక్తి ఎప్పుడూ సిద్ధంగానే ఉండాలి. ఎప్పుడూ ఉత్సాహంగా గంతులు వేస్తూనే ఉండాలి. కాలమనే గుఱ్ఱం ఆ సమయానికి అక్కడికి వచ్చిందా (అనుకూలించిందా) దానిపై ఎక్కగలరు. కానీ అది రాకపోయినా మీ ప్రయత్నం మానకండి. సమయం వచ్చినపుడు ప్రయత్నిస్తాను అంటే, అది వచ్చాక ప్రయత్నం మొదలుపెట్టేసరికి కాలం చేజారిపోతుంది.

## 86. ఆశ్చర్యం

నేనొకచోట ఒక సూఫీ కథ చదివాను ... "ఒక రాత్రి దొంగ ఒకడు ఒక ఇంటి కిటికీ చువ్వలు తొలగించి లోపలికి ప్రవేశిద్దాం అని ప్రయత్నిస్తుండగా అంతవరకు గోడ విరిగి వాడు కిందపడ్డాడు. దానితో వాడి కాలు విరిగింది. ఆ రెండోరోజు వాడు కోర్టులో ఆ ఇంటియజమానిపై తన కాలు విరగటానికి కారణమైనందుకు నష్టపరిహారం చెల్లించాలని కేసువేశాడట. ఈ విషయమై ఆ ఇంటి యజమానిని ప్రశ్నించగా, అందులో తన తప్పేమీ లేదని, తప్పంతా ఆ కిటికీ తయారుచేసిన వడ్రంగిదని అన్నాడు. ఆ వడ్రంగిని పిలిచి ఈ విషయంలో ప్రశ్నించగా, వాడు అందులో తన తప్పేమీ లేదని, తప్పంతా గోడ సరిగ్గా కట్టని తాపీపనివాడిదని అన్నాడు. ఇదేమిటని తాపీవాడిని అడుగగా, అందులో తన

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


తప్పేమీ లేదని, గోడలకు వాడిన మట్టిలో నీళ్లు ఎక్కువగా కలిపిన కారణంగా అలా అయిందన్నాడు. మట్టిలో నీళ్లు కలిపిన కూలివాడిని పిలిచి అడిగితే, తప్పు తనది కాదని కొత్తగా తనకు తోలుతిత్తి చేసియిచ్చినవాడిదే తప్పని, అంతకుముందు తనవద్ద ఉన్న తోలుతిత్తి చిన్నదని, అందుకే అందులో తక్కువ నీళ్లు పట్టేవని, అది చినిగిపోయిన కారణంగా అదే పరిమాణంలో ఇంకొక తిత్తి కుట్టి ఈయమంటే వాడు పెద్దది కుట్టి ఇచ్చాడని అన్నాడు. ఆ పనివాణ్ణి పిలిచి ఎందుకు అంత పెద్ద సంచీ కుట్టావని అడిగితే తప్పంతా ఆ సమయంలో అటుగా వెళ్లిన స్త్రీదని, ఆవిడను చూస్తూ మైమరచిన తాను తిత్తి పెద్దదిగా కుట్టానని అన్నాడు. ఆ స్త్రీని పిలిచి ఈ విషయం అడిగితే, తనవైపు సామాన్యంగా ఎవరూ చూడరని, ఆ రోజు మాత్రం తాను చాలా ఆకర్షణీయమైన దుస్తులు ధరించిన కారణంగా ఇలా జరిగిందని చెప్పింది. ఆ దుస్తులు కుట్టినవారు ఎవరా అని వెతికితే ఆ వ్యక్తి ఆవిడ భర్తేనని, ఆ దొంగ కూడా వాడే అని తెలిసింది.

ఈ కథ చదువుతూ ఉంటే మనకు నవ్వు వస్తుంది కానీ ఇందులో ఎంతో సత్యం దాగి ఉంది. ఈ సృష్టిలో దాగి ఉన్న ఆశ్చర్యకరమైన విషయం ఇదే. నీవు తీసిన గోతిలో నీవే పడతావు, తెలిసి చేసినా, తెలియక చేసినా నీవుచేసిన పనికి నీవే ఫలితం అనుభవించాలి. ఇతరుల కాళ్లలో గుచ్చుకోవాలని దారిలో గాజుపెంకులు పోస్తే నీకు కూడా అవి గుచ్చుకుంటాయి. పూలపై నడవదలచు కుంటే ప్రపంచంలో పూలే చల్లాలి.

యహ కహాకే ఆఖిరీ - శబ్ శమా హోగయీ ఖామోష్,
కిసీకీ జిందగీ లేనేసే జిందగీ న మిలీ.

రాత్రి అంతా అనేక పురుగుల మృత్యువుకు కారణమై నిలిచిన దీపశిఖ, ఉదయం ఆరిపోతూ "ఇతరుల ప్రాణాలు ఎన్ని తీసినా నాకు కూడా ప్రాణాలు విడవక తప్పడంలేదు" అన్నది.

ఈ జగత్తు శబ్దం చేయదు. ప్రతిధ్వని మాత్రమే వినిపిస్తుంది. మనం తిడితే తిట్లే తిరిగి వినిపిస్తాయి. పాట పాడితే పాటలే వినిపిస్తాయి. దానం చేస్తే ప్రతిదానం ఎదురుచూస్తూ ఉంటుంది. కనుక ఈ ప్రపంచాన్ని తప్పుపట్టే ప్రసక్తే లేదు. ఇదే ఈ సృష్టిలోని ఆశ్చర్యం.

## 87. కైవల్యం

జీవితంలో ఒంటరిగా మిగలాలనే ఆకాంక్ష కైవల్యం. కేవలం తాను మాత్రమే ఉండినప్పటికీ ఇంకొకరు తోడులేని వెలితి కనిపించని స్థితి కైవల్యం. నేను ఏకాకినైనప్పటికీ ఇంకొకరు లేని స్థితి నన్ను ముల్లుగుచ్చుకున్నట్లుగా బాధించని

WWW.MOHANPUBLICATIONS.COM

సమయం కొరకు పడే ఆకాంక్షే కైవల్యానంద అభీప్స. అంటే నేను ఒక్కడినే ఉన్నప్పటికీ అన్నీ నాలోనే సమాహితమై అన్యవస్తువుపై గానీ, వ్యక్తిపైగానీ, దేశకాలాలపై గానీ ఆధారపడని పూర్ణస్థితి. ఈ స్థితికొరకై ఆకాంక్ష ప్రతి ప్రాణియొక్క ప్రాణాలలోనూ నిహితమై ఉన్నది. నిజానికి మనిషి అందరి మధ్య ఉన్నప్పుడు కూడా ఒంటరివాడే. మనుషులందరూ గుంపుగా కూర్చోగలరే గానీ ఒకరిలోకి ఒకరు ప్రవేశించలేరు కదా. శారీరకంగానూ కాదు, మానసికంగా కూడా ఇది సాధ్యం కాదు. ఎవరి ఊహలు వారివే. ఒకరి ఆలోచనలలోకి, ఉద్రేకాలలోకి, తలపులలోకి ఇంకొకరి ప్రవేశం లేదు. కేవలం ఎవరికి వారుగానే ఈ లోకంలో అంతా జీవిస్తున్నారు. అయినప్పటికీ తమలో తాము వ్యాకులత చెంది తోచని పరిస్థితిలో ఇంకొకరిని ఆశ్రయిస్తున్నారు''. ఈ అలజడి నుండి బయటపడి తన సహజస్థితి అయిన ఒంటరితనంలో రమించగలగడమే కైవల్యప్రాప్తి.

దుఃఖాలన్నిటికీ మూలం ఎల్లలు, సీమ. చెలియలికట్ట మనను బంధించటం వల్లనే మనకు దుఃఖం కలుగుతోంది. నేను సంపూర్ణుడిని కాదు ఒక ముక్కను, అసంపూర్తిని అనే భావమే దుఃఖం. ఈ అసంపూర్తిని నింపడానికే నేను అనేక వస్తువుల వెంట పరుగెడుతున్నాను. నేను పొందుదామని ప్రయత్నించిన వస్తువులన్నీ నాకు లభించినప్పటికీ నేను అసంపూర్ణంగానే మిగులుతున్నాను.

అప్పుడే నాలో నుండి ఒక ఆకాంక్ష ప్రారంభమౌతుంది. నేను పొందుదామని ప్రయత్నించే వస్తువులన్నీ పొందుతున్నప్పటికీ, నాలో ఇంకా పూర్ణత కలగడం లేదు కనుక అసలు ఈ యాత్ర, నేను వస్తువుల కొరకు చేసే ప్రయత్నం అంతా వ్యర్థం. ఇంకేదో మార్గం ఉండే ఉంటుంది; ''ఏ వస్తువుల, వ్యక్తులపైన ఆధారపడకుండానే పూర్ణుడనై, అన్యాధారం లేకుండా నిలవగలను? అనుకుంటాడు. ఈ ఆకాంక్షే ఆధ్యాత్మికత. ఇందులో అన్ని లౌకిక ఆకాంక్షలు కరిగిపోతాయి.

అప్పుడర్థమౌతుంది - ఎప్పటివరకయితే నేను ఇతరులపై లేదా అన్య వస్తువులపై ఆధారపడతానో అప్పటివరకు దుఃఖం తప్పదని. నా సుఖం ఇతరులపై ఆధారపడి ఉన్నంతవరకు నాకు దుఃఖం తప్పదు. పరతంత్ర ఎప్పటికీ ఆనందం ఇవ్వలేదు. స్వతంత్రతే ఆనందానికి మూలం.

ఈ పరమ స్వతంత్రతనే ''మోక్షం'' అన్నాయి శాస్త్రాలు. దీనినే ''నిర్వాణం-కైవల్యం'' అని కూడా మహాత్ములు పిలుస్తారు.

ఇందులో ఎటువంటి బంధం లేని కారణాన ఇది మోక్షమని పిలవబడింది. ఇందులో ''నేను'' (అహం) లేని కారణాన ''నాది'' అనే భావం కూడా అంతమౌతుంది. కేవలం అస్తిత్వం మాత్రమే మిగులుతుంది. ''అహం'' అనేది

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


ఉంటే "నేను-ఉన్నాను" అనే రెండు పదాలు ప్రయోగించవలసి వస్తుంది. అందులో నుండి "నేను" వెళ్ళిపోతే, "ఉన్నాను" (అస్థిత్వం) మాత్రమే మిగులుతుంది. అందుకే దీనిని నిర్వాణం అన్నారు. కేవలం నేనే మిగిలితే దానిని "ఉన్నాను" అని కూడా సూచరించవలసిన అవసరం లేదు (ఎవరికి సూచిస్తాము?). అందుకే అది కైవల్యం. కేవలం భావం మాత్రమే మిగులుతుంది. అది ప్రకటించబడదు.

## 88. కాలరూప లక్ష్మణుడు

సృష్టి నిర్మాణానికి మూడు తత్వాలు అవసరం. 1) పరమాత్మ, 2) శక్తి, 3) కాలం. సామర్థ్యం (శక్తి) లేనిది పరమాత్మ సృష్టి చేయలేడు. సామర్థ్యం (శక్తి) ఉన్నా దానిని ఉపయోగించేవారు లేకపోతే అది వ్యర్థం అవుతుంది. తోటమాలి శక్తి కలవాడై మామిడి విత్తనాన్ని నాటినా తెల్లవారేసరికి చెట్టు ఎదిగి పండ్లు కాసే అద్భుతం జరగదు.

దో॥ ధీరే ధీరే రేమనా ధీరే సబ్ కుచ్ హోయ్ ।
మాలీ సీంచే సౌఘడా, ఋత్ ఆయే ఫల్‌హోయ్ ॥

"మెల్లగా మెల్లగా ... మెల్లగానే అన్ని పనులు అవుతాయి. తోటమాలి ఆతృతతో వంద కడవలు నీళ్ళుపోసినా కూడా ఋతువు వచ్చినపుడే పండ్లు పండుతాయి...." అంటాడు కబీర్‌దాస్.

అంటే పరమాత్మ, శక్తి, ఈ రెండే కాదు, కాలం కూడా ఈ సృష్టికి అంతే అవసరం.

చౌ॥ శేష సహస్రసీస జగకారన ।
జో అవతరె ఉ భూమి భయటారన ॥

లక్ష్మణుడే ఈ జగత్తుకు కారణమైన కాలం. సహస్రఫణాలు కల్గిన ఈ ఆదిశేషుడు, భూభారాన్ని తొలగించడానికే అవతరించాడు అంటారు శ్రీ తులసీదాసు తన రామాయణంలో శ్రీ లక్ష్మణస్వామికి వందనమాచరిస్తూ.

"శేష" అన్న పదానికి "మిగిలింది" అనే అర్థం కూడా ఉన్నది. కనుక ఆదిలోనూ (సృష్టి లేనప్పుడు) ఆయనే కాలరూపంలో మిగిలి ఉంటాడు. సృష్టి అంతా అంతమైన తర్వాత కూడా ఆయనే మిగిలి ఉంటాడు.

మనకు సృష్టి కనిపిస్తుంది కానీ, ఆదిలోనూ అంతంలోనూ ఉన్నదేమిటో కనిపించదు. అది మనం స్పష్టంగా చూడగలిగిననాడు జీవితంలోని మన సమస్యలకు చాలావాటికి సమాధానం లభిస్తుంది. లక్ష్మణస్వామి పాత్ర చక్కగా అర్థం కావాలన్నా ఈ విశ్లేషణ చాలా అవసరం. ఆదిలో అంతా జలమయంగా ఉన్నదని, ఆదిశేషుడిపైన మహావిష్ణువు లక్ష్మీసమేతంగా శయనించి ఉన్నాడని

WWW.MOHANPUBLICATIONS.COM

పురాణాలు చెబుతాయి. అంటే సృష్టి కన్నా ముందు భగవంతుడు ఉన్నాడు కానీ ఆయన నిదురించి ఉన్నాడు. అప్పుడూ ఇప్పుడు ఎప్పుడూ మేల్కొని ఉన్నది కాలమే (ఆదిశేషుడు). కాలం అందరినీ అలిసి నిద్రపోయేలా చేస్తుంది కానీ అది ఎప్పుడూ మేల్కొనే ఉంటుంది. అందుకే రామాయణంలో లక్ష్మణస్వామి నిద్రించినట్టుగా ఎక్కడా కనిపించదు.

వ్యక్తిగతంగా ఈ విషయం తీసుకున్నా కాలం మన నిత్యానుభవం అవుతుంది. మనం నిద్రించినపుడు వ్యక్తిగత ప్రళయం వస్తోంది. మన బంధువులు, మన వివిధ ఆస్తులు, మన జ్ఞానం, ఆలోచనలు, కోరికలు, సమస్యలు, సమస్తం అంతం అయిపోతాయి. కానీ రెండు విషయాలు అక్కడే ఉంటాయి మనతోపాటు. అవే మన సామర్థ్యం, కాలం. డాక్టరు నిద్రించినపుడు కూడా డాక్టరే ; కానీ ఆయన శక్తి బీజప్రాయమై మనలో దాక్కొని ఉంది. ప్రళయం అంటే అంతా భయపడతారు కానీ నిద్రపోవడానికి ఎవరూ భయపడరు. కారణం ఏమిటంటే మేల్కొన్న తర్వాత నిద్రలో కనిపించని వస్తువులు, బంధువులు ఉంటారు, ఎటూ వెళ్లరు అని వారి అనుభవం చెబుతుంది. ప్రళయం తరువాత కూడా ఇవన్నీ మళ్లీ లభిస్తాయని తెలిస్తే ప్రళయానికి కూడా ఎవరూ భయపడరు. కానీ జ్ఞానాన్ని లుప్తం చేసి మనకు భయాన్ని కలిగిస్తున్నది ఈ కాలమే. అందుకే రామాయణంలో లక్ష్మణుడి పాత్ర అందరినీ భయపెడుతుంది. తెల్లవారుఝామున 4 గంటలకు లేవాలి అని సంకల్పించుకుని పడుకుంటే మనకు తెలివి వస్తుంది. మరి మనను లేపింది ఎవరు? కాలమే. మనం నిదురించినా కాలం నిదురించదని మనకు తెలుసు.

తులసీ రామాయణంలో, వాల్మీకి రామాయణంలోలాగా పరశురాముడు రాముడిని మిథిలానగరంనుండి అయోధ్యకు వెళ్లే దారిలో ఎదుర్కోడు. జనకుడి సభలోనే ధనుర్భంగమైన అనంతరం ఎదుర్కోవడం జరుగుతుంది. అక్కడ లక్ష్మణుడికి పరశురాముడికి మధ్య వాగ్యుద్ధం జరగుతుంది. చాలామంది లక్ష్మణుడి మాటలను పరశురాముడిపై వేసిన వ్యంగ్య బాణాలుగా గ్రహిస్తారు. లక్ష్మణుడి కాలరూపం ఎరిగినవారికి మాత్రం ఆ మాటలలో ఎన్నో గూఢార్థాలు బోధపడతాయి.

పరశురాముడి అవతారం ఆవేశావతారం. అంటే మామూలుగా ఆయన ఒక ఋషి అయినా, అప్పుడప్పుడూ ఆయనలో కొంత భగవదావేశం కలిగి కొన్ని గొప్ప కార్యాలు చేసేవాడు. ఆయన అవతారకాలం సమాప్తం కావచ్చింది. పూర్ణావతారమైన కోదండరాముడు ఆవిర్భవించాడు. అయినా ఈ సత్యాన్ని గ్రహించలేక, రాముడిని ఎదుర్కొందామని ప్రయత్నించిన పరశురాముడిని కాలరూపుడైన లక్ష్మణుడు హెచ్చరిస్తాడు. ఒకరకంగా చెప్పాలంటే భవరోగానికి

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


మందురూపంలో వచ్చిన పరశురాముడు తానే రోగం (side effect) గా మారాడు. అది తగ్గటానికి రఘురాముడు అనే మందు కావలసి వచ్చింది.

ఘోర ధార భృగునాథ రిసానీ ।
ఘాట సుబద్ధ రామ ఒర బానీ ॥

రావణుడిని ఓడించినవాడు కార్తవీర్యార్జునుడు (సహస్రబాహు). అటువంటి బలవంతుడిని సంహరించినవాడు పరశురాముడు. అటువంటప్పుడు రావణుడిని చంపడానికి రఘురాముడు అవతరించాలా? పరశురాముడు ఆ పని చేయలేడా? అనే ప్రశ్నకు తులసీదాసు పై దోహాలో జవాబిస్తున్నాడు. దౌర్జన్యమనే అగ్ని ప్రజ్వరిల్లినపుడు దాన్ని చల్లార్చడానికి నదిరూపంలో పరశురాముడావిర్భవించాడు. కానీ అదే నదికి వరదలొచ్చి పక్కనే ఉన్న గ్రామాలను ముంచుతున్నప్పుడు నీరు పైకి రాకుండా స్నానఘట్టం (ఘాట్)గా రఘురాముడు నిలిచాడు.

ఎవరో, గోస్వామి తులసీదాసుగారిని "పరశురాముడనే నదికి రఘురాముడు చెలియలికట్టగా నిలిస్తే, మరి రఘురాముడిని అదుపు చేసిందెవరు?'' అని అడిగాడట. అప్పుడు వారు రఘురాముడు నది కాదు, సముద్రం. అందులో వరదలు రావడం జరగదు అన్నారు. అందుకే "అపూర్యమాణమచల ప్రతిష్ఠం సముద్రమాపః ప్రవిశన్తి'' అంటూ స్థితప్రజ్ఞుడిని సముద్రంతో పోల్చడం జరిగింది భగవద్గీతలో.

స్వయంగా పరమాత్మ కాలాతీతుడు అయి ఉండి కూడా ఒక ప్రత్యేక యుగంలో ప్రత్యేక సమయంలో అవతరించినప్పుడు కాలబద్ధుడయ్యే ఉంటాడు. అందరు జీవులలాగే కాలాధీనమైన షట్‌వికారాలకు (జన్మ, పెరుగుదల, అస్థిత్వం (ఉండుట), రోగము, శిథిలమవటం, మృత్యువు) లోనవుతున్న నాటకం ఆచరిస్తాడు. కాలాన్ని ఆయన గౌరవిస్తాడు. పరశురాముడు మాత్రం అహంకరించి కాలాన్ని విస్మరించాడు. తన ద్వారా లోకంలో జరిగిన ఉత్తమ కార్యాలన్నీ తన గొప్పతనం వల్లే అనుకోవడం మొదలుబెట్టాడు.

జనకుడి సభలోకి ప్రవేశించినప్పుడు శివధనుస్సును విరగగొట్టిన వాణ్ణి సులభంగా తెలుసుకోవచ్చుననుకున్నాడు. సీతమ్మలాంటి అందాలరాశిని పొందిన ఆనందం, తనను (పరశురాముడిని) చూడగానే కలిగే భయం రెండూ ఉంటాయనుకున్నాడు. కానీ ఇవి రెండూ లేక ప్రశాంతంగా తనముందు నిలిచిన రాముడే శివధనుర్భంగ కారకుడు అని తెలిసినప్పుడు ఆశ్చర్యపడి "ధనువు విరిచినందుకు నీకు చాలా గర్వంగా ఉందనుకుంటాను'' అంటాడు. అప్పుడు రాముడు నవ్వుతూ -

WWW.MOHANPUBLICATIONS.COM

"ఛు అతహిఁ టూట పినాక పురానా
మై కెహి హేతు కరౌఁ అభిమాన ॥"

అంటాడు. అంటే "ఆ విల్లు పాతది కనుక ముట్టుకోగానే విరిగిపోయింది, అంతమాత్రానికి నేను అహకరించడమెందుకు?" అని అర్థం. సమస్త సృష్టి కాలాధీనమే. ఎంత గొప్ప వ్యక్తిగానీ, వస్తువుగానీ కాలం తీరితే అంతంకాక తప్పదు. ప్రతి వస్తువు పాతదవుతుంది. ప్రతివ్యక్తి ముసలివాడవుతాడు. అలా కాలంతీరిన విల్లు నన్ను నిమిత్తంగా చేసుకుని విరిగితే నేనెందుకు అహంకరించాలంటాడు రాముడు.

అసలు ఎన్నో వందలమంది రాజులు ప్రయత్నించి విఫలమయ్యేవరకు రాముడు విల్లు విరవడానికి ఎందుకు లేవలేదని కొందరు ప్రశ్నిస్తారు. దానికి విశ్వామిత్రుడు ఆయనను ఆజ్ఞాపించలేదు కనుక ప్రయత్నించలేదన్నాడు తులసి. మరి విశ్వామిత్రుడు ముందే ఎందుకు ఆజ్ఞాపించలేదు, ఇంతలో ఇంకెవరైనా భుజబల సంపన్నుడైన రాజు ఆ విల్లు విరిస్తే ఏమయ్యేది? అని ప్రశ్నిస్తారు. అప్పుడే తులసీదాసు - రాముడు స్వయంగా పరమాత్మ అయి కూడా కాలబద్ధుడని చెప్పాను కదా. ఆ విల్లు విరిగినా రాముడిబలంవల్ల కాదు "విశ్వామిత్ర సమయ శుభజానీ" - విశ్వామిత్రుడు సమయం శుభం అని ఎంచి (విల్లుకు విరిగే కాలం సమీపించిందని గ్రహించి) రాముడిని ఆ కార్యానికి ప్రేరేపించాడు. ఈ విధంగా తన ద్వారా ధనుర్భంగం అయినా, అది కాలప్రభావమని ఆ కార్యానికి తాను నిమిత్తుడు మాత్రమే అని గ్రహించిన రాముడికి హర్షంగానీ విషాదం గానీ కలగలేదు.

ఈ కాలస్వభావం తెలియకపోవడంవల్లనే జీవులు, అన్నిటికీ కర్తలం మేము అనుకొని హర్ష విషాదాలకు లోనవుతుంటారు. ఈ కాలస్వరూపాన్ని అర్థం చేసుకున్నవాడికి కర్తృత్వం ఉండదు. దాని ఫలితంగా సమస్యలు కూడా ఉండవు. ఈ తత్వాన్ని వివరించడానికే కాలస్వరూపుడైన లక్ష్మణుడి అవతారం. "కాలసర్పం" అనేవాడుక ఉండనే ఉంది. కాలం సర్పంలాగా ఒక్కక్షణం ఆగకుండా చకచకా పాకిపోతుంది. కానీ అడుగుల సవ్వడి కూడా వినిపించదు. కాలంయొక్క అంశం అయిన మృత్యువు కూడా పాముకాటులాంటిదే. ధ్యానంలో కాలాతీతుడై త్రినేత్రుడు (జ్ఞాననేత్రం తెరుచుకున్నవాడికి) అయినవాడికి ఆ కాలసర్పమే ఆభూషణమవుతుంది.

రామహి చితఇ రహే థకి లోచన ।
రూప అపార మార మదలోచన ॥

WWW.OHINAPUBLICATIONS.COM

పరశురాముడు మొదట జనకుడి సభలోకి ప్రవేశించినప్పుడు తనకు నమస్కరించిన రఘురాముడియొక్క అలౌకిక సౌందర్యాన్ని కనురెప్పవేయక చూశాడట, అయితే ఏం మరుక్షణం ...

"దేఖే ఖండ మహిడారే"

రెండు ముక్కలై పడివున్న శివధనుస్సును కూడా చూశాడు.

"జ్ఞాన అఖండ ఏక సీతావర"

సీతావరుడైన రామచంద్రుడొక్కడే అఖండుడు (ఏకరసుడు - ముక్కలు కానివాడు - కాలానికి బద్ధుడు కాని వాడు అని అర్థం). అటువంటి పరమాత్మ దర్శనం తరువాత ముక్కలైపోయిన అశాశ్వత సంసారవస్తువు (శివధనస్సు) పైకి దృష్టి మళ్లించడం వల్ల ఆయనకు క్రోధం కలిగింది.

మనలో కామానికైనా, క్రోధానికైనా, లోభానికైనా ఒక్కటే కారణం. మన దృష్టి కాలాతీతుడైన పరమాత్మ నుండి కాలానికి లోబడే వస్తువులపైకి రావడం, ఆ వస్తువులపై మమత్వం పెరగడం. అందుకే కాలరూపుడైన లక్ష్మణుడు ముందుకు వచ్చి "ఎహి ధను పర మమతా కేహి హేతు?" కాలబద్ధమై పాతదైపోయిన ఈ ధనుస్సుపైన నీకెందుకు ఈ మమత్వం అని అడుగుతాడు. అది కాలం చేసిన హెచ్చరిక. కానీ అది గ్రహించలేక కాలస్వరూపుడిని గుర్తించలేక లక్ష్మణుడిని చిన్నపిల్లవాడుగా భావించి క్రోధంతో ...

"బేగి అకరహు ఇక ఆంఖిన్హా ఓడ"

ఎవరన్నా త్వరగా ఈ కుఱ్ఱవాణ్ణి నా కండ్లముందునుండి దూరంగా తీసుకువెళ్లండి లేదా కోపంలో వీణ్ణి నేను సంహరించగలను అంటాడు.

వెంటనే లక్ష్మణుడు నవ్వుతూ "మూందే ఆంఖకతహు కొఉనాహి" కండ్లు మూసుకుంటే ఎవరూ కనిపించరు కదా ఎందుకు ఇతరులను పిలుస్తావు అంటాడు. ఇవి వెక్కిరిస్తున్నట్లుగా ఉన్న చిన్నపిల్లవాడి మాటలలాగా ఉన్నాయి, కానీ ఆలోచిస్తే ఇందులో కాలంయొక్క హెచ్చరిక కనిపిస్తుంది. అహంకారం పెరిగిపోయినప్పుడు తాము చేయగలిగిన పనుల విషయంలో కూడా ఇంకొకరిమీద ఆధారపడతారు. లోకాన్నంతటినీ తనగురించి మారమని చెప్పేబదులు తానే మారవచ్చు కదా! ఇలా కోరడంవల్ల పరాధీనతే పెరుగుతుంది. పైగా క్రోధం కలిగినప్పుడు కండ్లు మూసుకొని ఒక్కసారి సింహావలోకనం (intraspection) చేసుకుంటే తనలోని లోపం ఏమిటో తెలుస్తుంది. లేదా ఇంకోరకంగా చెప్పాలంటే ఎదురుగా నిలబడి కాలం హెచ్చరిస్తున్నా ఇంత గొప్ప అంశావతారమే తెలుసుకోలేకపోయింది. కనుక బహిర్‌దృష్టిని విడిచి అంతఃప్రేరణతో కాలస్వరూపాన్ని అర్థం చేసుకోమని చెబుతున్నాడు లక్ష్మణుడు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


కాలస్వరూపాన్ని అర్థం చేసుకున్న ఏ వ్యక్తి అయినా ఈ జగన్నాటకంలో ఏ క్షణంలో ఏ పాత్ర ధరించాలో ఆ పాత్ర ధరించి తక్కిన సమయంలో విశ్రమించి సుఖపడగలడు. పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసే వ్యక్తి ఇంటికి వచ్చిన తరువాత తాను ఇన్‌స్పెక్టర్‌నన్న సంగతి మరచి భార్యతో బాధ్యతగల భర్తగా, పిల్లలతో ప్రేమగల తండ్రిగా వ్యవహరించక ఇంట్లో కూడా ఇన్‌స్పెక్టర్ అయితే జీవితం దుర్భరమౌతుంది. ఎప్పుడు ఏ క్షణంలో ఏ పాత్ర ధరించాలో అదే ధరించాలి. విరిగిన శివధనుస్సును చూసి కోపంతో ఊగిపోతున్న పరశురాముడు "నతమారె, జైహహి సచరాజా" ఈ వింటిని ఎవరు విరిచారో వారిని నాకు చూపండి లేదా ఇక్కడ ఉన్న రాజులందరిని సంహరిస్తాను అంటే అక్కడ ఉన్న రాజులెవరికీ కూడా మాట్లాడటానికి ధైర్యం చాలలేదట. అప్పుడు రాముడు ముందుకు వచ్చి-

"నాథ శంభు ధను ద్యా భంజ నిహారా ।
హోఇహి కోఉ ఎక దాస తుమ్హారా ।
ఆయసు కాహకహి అకిన మోహి ॥"

ఆ ధనుస్సును విరిచినవాడెవడో మీ దాసుడే అయి ఉంటాడు. మీ ఆజ్ఞ ఏమిటో నాకు చెప్పండి స్వామీ అంటాడు.

ఇదే రాముడిలో గొప్పతనం. శివధనుర్భంగ సమయంలో సర్వశక్తిమంతుడైన రాముడు, అవతార పురుషుడు పూజ్యుడు అయిన పరశురాముడికి దాసుడవటానికి సిద్ధపడతాడు.

"సమయజాని గుర ఆయసు పా ఈ ।
లేన ప్రసూన చలె దొఉ భాఈ ॥"

సర్వవ్యాపియైన పరమాత్మ, విశ్వామిత్రుడి ఆజ్ఞాబద్ధుడై పూలు తేవడానికి తోటకు వెళతాడు.

"జిన్హకే చరన సరో రుహలాగే ।
కరత వివిధ జపజోగ బిరాగే ॥
తెఇ దోఉ బంధు ప్రేమజను జీతె ।
గురుపద కమల లోతట ప్రేరే ॥"

ఏ శ్రీచరణాల కొరకైతే భక్తులు జపాలు, యజ్ఞాలు, యాగాలు చేస్తారో, ఏ చరణాలనయితే లక్ష్మి నిరంతరం సేవిస్తూ ఉంటుందో - అలా అన్ని సేవలందుకునే పరమాత్మ స్వయంగా విశ్వామిత్రుడి చరణసేవ చేస్తున్నాడు. ఎందుకు అంటే ఆ క్షణంలో ఆయన పరమాత్మ కాదు, అది ఆయన శిష్యుడైన కాలం.

కానీ ఇలా సమయాన్ని అర్థం చేసుకోలేని పరశురాముడు అన్ని సమయాల లోనూ తనను అందరినీ దండించేవాడిగానే గుర్తిస్తున్నాడు. ఒక్కడు చేసిన తప్పుకు

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


మొత్తం ఆ జాతినంతా దండించడానికి వెనుకాడటంలేదు. ఇక పరశురాముడికి ధర్మనిర్ణయ గద్దెనుండి దిగే కాలం ఆసన్నమైంది. ఆయన స్థానంలో ఇంకొక పూర్ణావతారం రాముడి రూపంలో ప్రవేశించింది.

కాలతత్వాన్ని ఈ విధంగా అంతా గ్రహిస్తే సమస్యలే ఉండవు. తమ సమయం రాగానే రాజకీయ నాయకులు గద్దె ఖాళీ చేస్తారు. తండ్రులు వృద్ధులు కాగానే బాధ్యత పిల్లలకు ఒప్పజెపుతారు.

తెలివైన దొమ్మరివ్యక్తి పాముతలను ఒడిసిపట్టుకొని దాని కాటునుండి తప్పించుకుంటాడు. అలాగే ఈ కాలసర్పం బారినుండి కూడా తప్పించుకోవచ్చు కదా అంటే లేదు - ఈ కాలసర్పానికి వేయి తలలు. రావణాసురుడిలాగా కొన్ని వేల సంవత్సరాలు తెలివిగా కాలం నుండి తప్పించుకున్నా చివరకు మృత్యువు (కాలం) వాతపడక తప్పదు. ఏదో మార్గం గుండా ఇది ప్రవేశిస్తుంది. ఏదో ఒక సఫల క్షణంలో ప్రతి జీవీ నేను కాలాన్ని జయించాననుకుంటాడు. కాలస్వరూపుడైన లక్ష్మణుడు ప్రతి జీవుణ్ణి ఈ భ్రమనుండి వేరుచేయ ప్రయత్నిస్తాడు. అందుకే ఆ పాత్రలో కాస్త కఠోరత కనిపిస్తుంది. అహంకరించిన ప్రతి జీవిని భయపెట్టి పరమాత్మ సమక్షానికి చేర్చడమే లక్ష్మణుడి (కాలం) పని. కాలం అంటే అందరికీ భయమే. అందుకే సారా త్రాగైనా కొద్దిసేపు, లేదా సినిమా చూసైనా మూడుగంటల సేపు కాలాన్ని మరిచిపోదామని చూస్తారు. కాసేపు వాస్తవంనుండి వేరై స్వప్న లోకాల్లో విహరిస్తారు.

"కరమ కపీస బాలి'' వాలిని కర్మగా వర్ణిస్తాడు తులసీదాసు. వాడికి, జీవుడైన సుగ్రీవుడికి మంచి స్నేహం. కానీ ఎల్లకాలం జీవుడు కర్మతో మంచి సంబంధం పెట్టుకోలేడు. ఎప్పుడో ఒకప్పుడు జీవుడికి వాడి కర్మే ఎదురు తిరుగుతుంది. వాలి (కర్మ) చాలా బలమైనవాడు. వాడు రావణాసురుణ్ణి కూడా చంకక్రింద అదిమిపట్టి సప్తసముద్రాలలో ముంచగలడు. అంటే రావణుడు లోకాన్నంతటినీ జయించగలడు కానీ తన కర్మను కాదు. కానీ ఇంత గొప్ప కర్మ కూడా కాలాధీనమే. అందుకే తాను మాయావిని చంపడానికి గుహలోకి వెళ్లినప్పుడు వారంరోజులు గడువు పెట్టి ఆ సమయంలో బయటికి రాలేకపోయాడు. అటువంటి కర్మతో పరితప్తుడైన జీవుడు సుగ్రీవుడిని "కాలు జాసు కోదండ'' కాలమనే కోదండాన్ని ధరించిన రాముడు వాలి అనే కర్మను సంహరించి రక్షిస్తాడు.

కానీ జీవుడు (సుగ్రీవుడు) తన కర్మబాధలు తొలగించిన పరమాత్మనే మరచిపోయి, త్రాగుడోతై, వ్యభిచారై, కృతఘ్నుడై పరమాత్మ కార్యాన్నే విస్మరిస్తాడు. అప్పుడు పరమాత్మ ...

"భయదెఖాఇ లైఆవహు తాత సఖా సుగ్రీవ"

"సుగ్రీవుడిని కాస్త భయపెట్టి నీవెంట తీసుకురావయ్యా లక్ష్మణా, అంతేకాని వాడిని చంపకు" అంటాడు. ఇది కాలం చేసే ముఖ్యమైన పనులలో ఒకటి. ఈ రకంగా లక్ష్మణుడు (కాలం) పైకి కఠినంగా కనిపించినా, లోపల మాత్రం జీవుడి శుభాన్ని కోరే, అతడిని రాముడివద్దకు చేరుస్తాడు.

వృద్ధాప్యంలో కండ్లు కనపడవు, చెవులు వినపడవు, పండ్లు రాలిపోతాయి. ఇవన్నీ రాముడు ఇక తనను భుజించమని కాలం ద్వారా మనకు పంపిన సందేశాలు. కానీ ఎంతమందికి ఇవి వినిపిస్తాయి?

శత్రుసైన్యం యొక్క బలం ఎంత వుందో తెలుసుకొని రమ్మని రావణుడు ఇద్దరు రాక్షసులను మారువేషాలలో సముద్రం ఆవల ఉన్న వానరసైన్యంలోకి పంపగా వారు పట్టుబడతారు. వారిని లక్ష్మణుడు, వానరులు చంపకుండా రక్షించి, వారిద్వారానే రావణాసురుడికి రామశరణాగతి పొందమని సందేశం పంపుతాడు. కానీ అహంకారం తలకెక్కిన రావణుడు కాలంయొక్క ఈ సందేశాన్ని పెడచెవిన బెట్టి పరివార సహితంగా నాశనమవుతాడు. సుగ్రీవుడిలా కాలసందేశాన్ని గౌరవించి రాముడి శరణు పొంది తరిస్తారా లేక రావణుడిలా నశిస్తారా అనేది మీ ఇష్టం.

## 89. మనసు - మర్మం

పాత్రికేయుడు : శాస్త్రాలలో, కథలలో, కొన్ని అభూతకల్పనలు చదివాను. ప్రహ్లాదుడు అగ్నిలో పడ్డా దహించబడకపోవడం, మీరాబాయి విషం త్రాగినా ఏమీ కాకపోవడం లాంటివి. ప్రకృతి విరుద్ధమైన విషయాలు ఎలా సాధ్యమౌతాయి? ఒకవేళ ఇవి నిజమే అయితే సోక్రటీస్ విషం త్రాగి ఎలా చనిపోయాడు? జీసస్ క్రైస్ట్‌ను ఎలా శిలువ వేయగలిగారు?

స్వామి : ఎప్పుడూ ఇద్దరు మహాత్ములను పోల్చవద్దు ; ఎందుకంటే వారు ఇంకొకరి అనుకరణ కాదు. ఈ సృష్టిలో పునరుక్తి లేదు. అయినా పోల్చడమనేది మనయొక్క సాధారణ అలవాటు. "మీరా" ఉన్న భావదశ ఇతరులకు లేదు. ఆ భావదశలోకి విషం ప్రవేశించలేదు. మీరా మార్గం ప్రేమమార్గం. ప్రేమ విషానికి విరుగుడు (Antidote). ఎవరైనా అణువణువునా ప్రేమతో నిండి ఉంటే వారిలోకి విషం ప్రవేశించలేదు. బయటనుండి విషం లోపలికి ప్రవేశించాలంటే లోపల విషం ఉండటం అవసరం. క్రోధంతో నిండివున్న మనిషిలోకి విషం త్వరగా ప్రవేశిస్తుంది. ఎందుకంటే క్రోధం మనలో ఉన్న విషగ్రంథులను ఉత్తేజపరుస్తుంది. ఆ విధంగా మన రక్తంలో ముందే విషం ఉంటుంది.

WWW.MOHANPUBLICATIONS.COM

మీరాలాగ ప్రేమైక హృదయమైన వ్యక్తికి తనలోని విషగ్రంథులు మాయమై పోతాయి. ప్రేమతో నిండిన ఆ వ్యక్తి రక్తంలోకి విషం ప్రవేశించలేదు. పైగా మీరాకు తాను త్రాగుతున్నది విషం అన్న సంగతి తెలియదు. ఒకవేళ తెలిస్తే విషం తప్పక ప్రవేశించేది. ఇదొక విచిత్రమైన విషయం కానీ ఇది నిజం. మనను ఎలుక కరిచినా సరే, మనను కరిచింది పాము అనుకున్నామా, మనలోకి విషం ప్రవేశిస్తుంది. ఎలుకలో ఏ విషం లేకపోయినా సరే మన మరణం తథ్యం. మనను చంపడానికి విషం అవసరం లేదు, విషభ్రాంతి చాలు. అసలు పాములలో కూడా 3 శాతం పాములలో మాత్రమే విషం ఉంటుందట. అంటే నూటికి తొంభైఏడు పాములలో అసలు విషమే ఉండదు. కానీ సామాన్యంగా ఏ పాము కరిచినా మనిషి మరణించడం మనకు కనిపిస్తుంది. అక్కడ కూడా వారి చావుకు భ్రాంతే కారణం కాని విషం కాదు. ఆ భ్రాంతి వల్ల వారిలో ఉన్న విషగ్రంథులు విషం క్రక్కుతాయి. అందుకే పాముకాటుకు, తేలుకాటుకు చాలా కేసుల్లో మంత్రాలు పనిచేస్తాయి. ఎందుకంటే వారి భ్రాంతి మంత్రంపై విశ్వాసంతో తొలగిపోతుంది. నిజంగా విషమున్న పాము వ్యక్తిని కాటువేసినప్పుడు కూడా ఈ మంత్రం పనిచేస్తుంది. మనస్సులో అతడికి మంత్రంపై ఉన్న అచంచల విశ్వాసమే విషానికి అడ్డుగోడై నిలుస్తుంది.

ఏమిటీ! స్థూలంగా రక్తంలో కలుస్తున్న విషాన్ని నిలిపివేయగల శక్తి మనస్సుకు ఉందా? అని మీరు అడుగవచ్చు. నిజమే మనస్సుకు ఉన్న శక్తిని మనం పూర్తిగా ఉపయోగించుకోలేదనవచ్చు. ఒక వ్యక్తిని హిప్నటైజ్ చేసి ఆయన చేతిపైన ఒక చిన్న గులకరాయిని ఉంచి, "ఇది నిప్పురవ్వ, కాలుతుంది విడిచిపెట్టు" అనగానే వెంటనే అతడు విదిలిస్తాడు. ఆ రాయి పెట్టినచోట కాలినట్లుగా బొబ్బ లేస్తుంది. అదే చేతిలో ఒక నిప్పుకణికను పెట్టి ఇది మట్టిపెడ్డ అని అతడికి వివరిస్తే అది అతడిశరీరంపైన ఎటువంటి ప్రభావము చూపదు. దీనిపై వైజ్ఞానికుల నిర్ణయం ఏమిటంటే, మనస్సు ఏ భావంతో నిండివుంటే ఆ భావం వెనుకే శరీరం వెళుతుంది. మీరా హృదయం అంతా ప్రేమతో నిండి వుండటంవల్ల ఆమెకు అసలు విషమే కనిపించటం లేదు. మన మనస్సులో ఏ భావం వుంటే అదే కనిపిస్తుంది. మీరాకు జగత్తంతా అమృతమయంగా, కృష్ణమయంగా కనిపిస్తున్నది. కనుక ఆవిడ విషాన్ని కూడా కృష్ణభావంతోనే త్రాగింది. అందులో కూడా ఆవిడకు కృష్ణాస్వాదమే కలిగి ఉండి ఉంటుంది.

ప్రహ్లాదుడి విషయంలో కూడా ఇదే జరిగింది. ఎవరో భగవంతుడు అతడిని రక్షించడం అనేది కథ మాత్రమే. నేను అగ్నిలో తగలబడను, భగవంతుడు నన్ను రక్షిస్తాడు అనేది ప్రహ్లాదుడి భావదశ. ఇది ఎంతో లోతైన విశ్వాసం. పీర్ల

పండుగనాడు భక్తులు నిప్పులపైన నడవడం మనం చూస్తాం. వారికి ఏ మాత్రం సందేహం కలిగినా కాలడం ఖాయం. ఈ రోజు ప్రహ్లాదుడిని సృష్టించడం చాలా కష్టం. ఈ రోజు చిన్నపిల్లవాడు కూడా "ఇది ఎలా సాధ్యం" అంటాడు. ఆ రోజులలో వృద్ధుడు కూడా చిన్నపిల్లవాడే. ఇప్పుడు పిల్లవాడు కూడా సందేహవాదే. ఆ రోజు జీవితం చాలా సరళం. ప్రకృతికి అది ఎంతో దగ్గరగా ఉండేది. ఇప్పుడు భౌతిక విజ్ఞానం పెరిగింది. విజ్ఞానం అంతా సందేహంపై ఆధారపడి ఉంది. అనుమానం లేకపోతే విశ్లేషణ ఉండదు. విశ్లేషణ లేకపోతే ఆవిష్కరణ అంటే కొత్త విషయాన్ని కనుక్కోవడం (Invention) ఉండదు. ధర్మం విశ్వాసం పైన, విజ్ఞానం సందేహంపైన ఆధారపడి వుంది కనుక ఎవరన్నా ప్రయోగం ద్వారా ప్రహ్లాదుడి విషయంలోనూ, మీరా విషయంలోనూ జరిగింది నిజమేనా కాదా అని తెలుసుకుందామని ప్రయత్నిస్తే అది సాధ్యం కాదు. ప్రహ్లాదుడు అగ్నినుండి తప్పించుకున్నాడు కనుక నేను ఎందుకు తప్పించుకోలేను అని చేయిపెడితే కాలడం తథ్యం. ఎందుకంటే మనం వైజ్ఞానికమైన రీతిలో చెయ్యి పెట్టాము, ధార్మికమైన రీతిలో కాదు. ఎందుకంటే మీరు పరీక్షిస్తున్నారంటే మీకు అనుమానం ఉందన్నమాట. అనుమానం ఉంటే కాలితీరుతుంది. అందుకే ధార్మిక ప్రయోగాలు పునరుక్తం కావు, తిరిగి తోడబడవు. అదే వైజ్ఞానిక ప్రయోగాలు పునరుక్తమౌతాయి. ప్రపంచంలో ఏ మూలనన్నా సైన్స్ ప్రయోగం జరిగితే దానిని మళ్లీ మనం ఇక్కడ చేయవచ్చు. వీటికి ఆధారం సందేహం, విశ్వాసం కాదు.

ధర్మప్రయోగాలు వైయ్యక్తికమైనవి. ఎందుకంటే ప్రహ్లాదుడి మనోదశ మీవద్ద లేదు. ప్రహ్లాదుడు ఎవరుచేసిన ప్రయోగమో చేసి చూడటంలేదు. ఆయన పరమాత్మను పరీక్షించలేదు. కానీ మనం ప్రయత్నించినపుడు అది పరీక్ష అవుతుంది. పరీక్షలో అవుతుందో కాదో అనే సందేహం ఉంటుంది.

కానీ అదే జీసస్ విషయంలో వేరు. ఆయన ప్రహ్లాదుడు ప్రమాదాలన్నిటి నుండి బయటపడ్డట్టు బయటపడగలడా అనేది ప్రశ్న కాదు. అసలు ఆయన శిలువ వేయబడటాన్ని తనంతట తానే కోరుకున్నాడు. అది ఆయన ప్రణాళిక. ప్రహ్లాదుడికి గానీ మీరాకుగానీ అటువంటి ప్రణాళిక ఏదీ లేదు. అందుకే వారికి అనుయాయులు మిగలలేదు.

జీసస్ ప్రపంచ జనాభాలో దాదాపు సగంమందిని తన అనుయాయులను చేసుకునే విధానం ఆలోచించాడు. ఆయన ప్రపంచాన్ని మార్చదలిచాడు. తాను శిలువ వేయబడితే కానీ తన మాటకు విలువరాదని గ్రహించాడు. ఆయనకు శిలువ చావు కాదు, ఒక ఆట (శరీరధర్మానికి అతీతమైన మహాత్ములందరికీ మరణం ఒక క్రీడ మాత్రమే). అందుకే జీసస్ మాటకు ఎదురుచెప్పక ఆయన

జాడను శత్రువులకు తెలియజేయడానికి వెళుతున్న జూడాస్ కాళ్ళంటి నమస్కరించి అతణ్ణి ముద్దాడి పంపుతాడు జీసస్. చాలామంది అది దుష్టుడిపైన కూడా ఆ కరుణామయుడు చూపే ప్రీతి అనుకుంటారు, కానీ అది తన ఆజ్ఞ ఎంత కఠినమైనదైనా పాలించ సిద్ధపడ్డ తన శిష్యుడిపైన ఆయనకు కలిగిన ఎనలేని ప్రేమ ఇది. అతడే జీసస్‌కు సరియైన శిష్యుడనటానికి ప్రమాణం - జీసస్ శిలువపై ఎక్కించబడగానే ఆయన శిష్యులు అంతా పారిపోతారు. కానీ జూడాస్ మాత్రం ఉరిపోసుకొని చనిపోతాడు. ఇది కూడా అతడు పశ్చాత్తాపంతో చేశాడనుకుంటారు కానీ అతడికి జీసస్‌పై ఉన్న గాఢమైన ప్రేమ కారణంగా జీసస్ లేని జీవితం వ్యర్థంగా భావించి జూడాస్ మరణించాడు. అందుకే క్రైస్తవులు తమకు జీసస్‌పై ప్రేమ ఉన్నట్లు నటించినా వారికి ఆయనపైగాక ఆయన పడిన శిలువబాధపైనే ప్రేమ. "సోరెన్ కీర్క్‌గార్డ్" అనే ఒక మహాత్ముడు క్రిస్టియానిటీని "క్రాశ్చియానిటీ" అని పిలవమనేవాడు. అంటే క్రాస్ (శిలువ)ను ఆధారంగా చేసుకొని నిలిచిన మతం అని అర్థం.

ఇక సోక్రటీస్ యొక్క మనోదశ కూడా విచిత్రమైనది. ఆయన సాంప్రదాయ వాదానికి వ్యతిరేకంగా యువకులను ప్రేరేపిస్తున్నాడనే అభియోగంతో, నీవు విషం త్రాగి మరణించు, లేదా చావు తప్పించుకోదలిస్తే మాట్లాడటం మానివేయి అన్నారు. "మాట్లాడకపోతే, సత్యం చెప్పకపోతే బ్రతికి ఉండటం వ్యర్థం కనుక నేను విషం త్రాగి మరణించడానికి సిద్ధం" అన్నాడు. అంతేకాదు, ఆయనన్నాడు "మీనుండి విషం త్రాగటంవల్ల నేను అమరుణ్ణవుతాను, చరిత్రపుటల్లో శాశ్వతంగా నిలిచి పోతాను. నిన్ను కూడా నీ గొప్పతనం కారణంగా కాకుండా నాకు విషం ఇచ్చిన వాడుగా గుర్తుపెట్టుకుంటారు". ఆ విధంగా సత్యం కొరకు మృత్యువును ఆలింగనం చేసుకున్న సోక్రటీస్ అమృతత్వాన్ని పొందాడు. సోక్రటీస్‌లో ఉన్న ఆకర్షణ ఎటువంటి దంటే ఆయన వద్ద ఏ వ్యక్తి అయినా కొంత సమయం గడిపితే చాలు ఆయనను ప్రేమించకుండా ఉండటం సాధ్యం కాదు. అందుకే విషం తయారు చేయడానికి పూనుకున్న జైలరు, కావాలిన ఆలస్యం చేయడం మొదలు పెట్టాడు. సోక్రటీస్ ఆయనను తొందరపెడుతూ "నీవు నాపై పెంచుకున్న ప్రేమ కారణంగా కావాలిన ఆలస్యం చేస్తున్నట్లున్నావు కనుక కర్తవ్యం మరువకు, వెంటనే నాకు ఆ విషం అందివ్వు" అన్నాడు. ఆ జైలర్ అన్నాడు - "నీకేమైనా పిచ్చా? ఎందుకు చావడానికి తొందరపడతావు? నువ్వు ఈ భూమిపైన ఇంకా కొంత సమయం ఉండాలని ఆశించడం వల్లే నేను విషయం తయారుచేయడం ఆలస్యం చేస్తున్నాను". అప్పుడు సోక్రటీస్ - "జీవితం ఏమిటో చూశాను, ఇక మృత్యువును చూద్దామనుకుంటు న్నాను" అన్నాడు. సోక్రటీస్ లాంటి పరిశోధకుడు ఈ భూమిపై మళ్లీ పుట్టలేదు.

ఆయన భక్తుడు కాడు, అన్వేషకుడు. ఆయన మృత్యువెలా గుంటుందో చూస్తానంటాడు. "నువ్వు చావడానికి భయపడటం లేదా?" అని ఆయన్ని అడిగితే "అయితే నేను విషం త్రాగిన తరువాత ఉండను లేదా ఉంటాను. ఒకవేళ మిగలకపోతే ఇక భయపడేది ఎవడు? ఒకవేళ మిగిలాననుకో ఇక మరి భయ పడటం ఎందుకు? అందుకే నేను మృత్యువు గుండా వెళ్లి చూస్తాను ఏమవుతుందో. అనుభవం కలగనంతవరకు అది ఏమిటో ఎలా తెలుస్తుంది? అన్నాడు.

కనుక ఇటువంటి విభిన్న వ్యక్తులను పోల్చడానికి ప్రయత్నించడమే పొరపాటు. వారు తమ స్థానంలో మౌలికులు (Originals) వారు. ఎవరితోనన్నా పోల్చడానికి కార్బన్ కాపీలు కాదు.

పాత్రికేయుడు : మీరా విషయంలో మీరు చెప్పింది చూస్తుంటే, మందు అవసరం లేకుండానే వ్యక్తికి విశ్వాసం కలిగించడం ద్వారా విషం దిగిపోతుందని తెలుస్తున్నది. మరి ఇదే విషయం తక్కిన జబ్బులకు వర్తిస్తుందా? వర్తించేటట్లయితే మరి ఈ మందులు, వైద్యాలయాలు, ఈ డాక్టర్లు, ఇదంతా ఎందుకు?

స్వామి : లండన్‌లో ఒక పెద్ద ఆసుపత్రి (Hospital) లో ఒక వైజ్ఞానిక ప్రయోగం జరిగింది. ఒకే జబ్బు కలిగిన వందమంది రోగులలో ఏభైమందిని వేరుచేసి వారికి ఆ జబ్బు నయం కావడానికి టాబ్లెట్లు, ఇంజక్షన్లు ఇవ్వడం జరిగింది. రెండవవైపు ఏభైమందికి డిస్టిల్డ్ వాటర్ (Distilled Water) మాత్రమే ఇంజక్షన్‌గా ఇవ్వబడింది. కానీ ఆశ్చర్యం! ఆ రెండు వర్గాలవారిలోనూ రోగం తగ్గడమనేది సమానంగా జరిగింది.

దీనిపైన విశ్లేషించి చూడగా అర్థమైంది ఏమిటంటే మందు పనిచేయడం కన్నా ఎక్కువగా "నాకు మందు ఇస్తున్నారు" అనే భావం ఎక్కువగా పనిచేస్తుంది. అంతేకాదు, మందు ఎంత డబ్బు పెట్టి కొన్నాము అనే విషయం, ఎంత గొప్పవాడు (పేరున్న డాక్టర్) మందు ఇస్తున్నాడు అనే విషయం కూడా రోగిపై బాగా పనిచేస్తుంది. డాక్టరు వేసుకున్న బట్టలు, అతడి గాంభీర్యం, అతడి హాస్పిటల్ తీరు, అతడి పేరు వెనక ఉన్న డిగ్రీలు, అతడు వసూలు చేసే ఫీజు, అతడు వేసుకువచ్చే కారు, ఆయన అప్పాయింట్‌మెంట్ తొందరగా దొరకక అతడి డిస్పెన్సరీ ముందు గంటలకొద్దీ జనం నిలబడి ఉండడం మొదలైనవి అసలు మందుకన్నా, వైద్యానికన్నా ఎక్కువగా ప్రభావం చూపిస్తాయి. కనుక గొప్ప డాక్టరు కావడానికి, ఎక్కువగా చదువుకోవడం కన్నా ఎక్కువగా ప్రచారం (advertisement) చేయడం అవసరం.

ఫ్రాన్సులో ఎంక్వయిరీ చేసి చూడగా దాదాపు 80,000 మంది డాక్టర్లు, 1,60,000 మంది దొంగడాక్టర్లు (Quacks) ఉన్నారని తెలిసింది. రోగులు

WWW.MOHANPUBLICATIONS.COM

ఎప్పుడైతే ఈ డాక్టర్లనుండి మందులు వాడి వాడి విసుగెత్తిపోతారో అప్పుడు ఆ దొంగ డాక్టర్లను ఆశ్రయించి బాగవుతారు. వారివద్ద వైద్యవిజ్ఞానం లేకపోయినా, వారికి ఎలా విశ్వాసం కలిగించవచ్చో వారెరుగుదురు. ఒక మహాత్ముడు తన పుస్తకంలో ఇలా వ్రాస్తాడు - "నేను ఒక క్వాక్ (దొంగడాక్టరు)ను ఎరుగుదును. అతడికి ఏ విశ్వవిద్యాలయం నుండి కూడా డిగ్రీ లేదు. కానీ నేను అతడి దగ్గరికి పంపిన ప్రతి రోగికి రోగం నివారించడం నేను చూశాను. అంతేకాదు, ఎక్కడా నయం కాని క్రానిక్ జబ్బులను కూడా ఆయన నయం చేయగలిగాడు. ఆయన మనిషిని అర్థం చేసుకోవడంలో కుశలుడు. అతడు రోగిని పరీక్షించే విధానం (Diagnosis) తోనే అసలు రోగం సగం తగ్గిపోతుంది. ఆయన అందరు డాక్టర్లలాగా స్టెతస్కోప్ గుండెలపైన పెట్టి గుండె కొట్టుకోవడం వినడు. ఆయన ఒక గదిని కర్టెన్లు వగైరాలతో గంభీరంగా అలంకరించి పెట్టాడు. గది మధ్యలో ఒక పెద్ద బల్ల ఏర్పాటు చేశాడు. దానిపై రోగిని పడుకోబెడతాడు. ఒక స్టాండుకు రెండు గాజుగొట్టాలు (టెస్ట్‌ట్యూబ్‌లలాంటివి) ఏర్పాటుచేసి వాటిలో రంగునీళ్లు నింపి ఉంచాడు. వాటిని ఒక మామూలు స్టెతస్కోప్‌కు గుచ్చి ఉంచాడు. దానితో ఆయన హృదయవేగాన్ని పరీక్షిస్తుంటే ఆ రంగునీళ్లు ఎగిరెగిరి పడటం మొదలు పెడతాయి. అది చూసిన మరుక్షణం మనం ఎవరో చాలా పెద్ద డాక్టర్‌దగ్గరకు వచ్చాము అనుకుంటారు రోగులు. అతడిపై వారికి కలిగిన విశ్వాసంతో వారి రోగం అక్కడికక్కడే సగం తగ్గిపోతుంది.

అలోపతి డాక్టర్లు ప్రిస్క్రిప్షన్‌లు ఎవరికీ అర్థం కాకుండా వ్రాయడానికి కూడా కారణం ఉంది. అది మనం చదవగలిగితే ఓ! ఇదేనా, నేను ఇంకా ఏదో గొప్ప మందు అని అనుకుంటున్నాను అనే భావన మనస్సులో కలుగుతుంది. దానితో డాక్టరుపైనా, మందుపైనా కూడా చులకనభావం ఏర్పడుతుంది. అంతేకాదు, ఈ మందులపేర్లు కూడా గ్రీకు, లాటిన్ భాషలలో ఉంచవలసి వస్తుంది. ఇది మనకు తెలిసిన భాషలో ఉంచితే అదేమిటో తెలుస్తుంది. అది ఎంతలో తయారవుతుందో కూడా తెలుస్తుంది. దానితో రూపాయిపావలా మందుకు అతడు పదిరూపాయలు వసూలు చేస్తున్నాడని గ్రహిస్తాం. అప్పుడు అతనిపైన విశ్వాసం పోతుంది. ఆ మందు పనిచేయదు. అందుకే ఇన్ని ముసుగులు.

మేము సాధువులు, బాబాలు మొదలైనవారు మంత్రించి ఇచ్చే విభూతులపైనా, తాయెత్తులపైనా ప్రజలకున్న విశ్వాసాలవల్ల, అసలు మందులకన్నా వీటివల్లే జబ్బులు త్వరగా తగ్గుతున్నాయి.

పశ్చిమదేశాలలో "సైకియాట్రిజమ్" వారు చేసే మనోవిశ్లేషణ (psycho analysis) కు ఎంతో ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. అదే మేము (సాధువులు)

WWW.MOHANPUBLICATIONS.COM

చేస్తున్న పని కూడా. ఆ వచ్చిన భక్తుడు మా దగ్గర తన గోడంతా వెళ్లబోసుకుంటాడు. మేము ఓపికగా అన్నీ వింటాము. ప్రేమగా మాట్లాడతాం. ప్రాక్టికల్‌గా కనిపించే సమస్యలకు సాధ్యమైనంతవరకు ఏవైనా పరిష్కారాలు చెబుతాం. వారు మనస్సులోని బరువంతా దింపుకొని ఇదంతా మా మహత్తు అంటూ కీర్తిస్తూ వెళ్లిపోతారు. కనుక స్థూలంగా మీ మందులు ఎంత పనిచేస్తాయో అంతకన్నా ఈ మానసిక క్రియలు ఎక్కువగా పనిచేస్తాయి.

పాత్రికేయుడు : అయితే రోగాలన్నీఏమో నిజంగా ఉన్నాయి, కానీ మందులు, డాక్టర్లు మాత్రం చాలావరకు అబద్ధం అంటారు. మనస్సులో మర్మం గ్రహిస్తే అన్నిరోగాలు తగ్గుతాయంటారు, అంతేనా?

స్వామి : మనస్సులో మర్మం గ్రహిస్తే మానసికమైన, శారీరకమైన మన సమస్యలలో తొంభైశాతం వరకు జవాబు లభించడం తథ్యం. కానీ మీరన్నట్లు రోగాలు కూడా అన్నీ నిజం కాదు.

పాత్రికేయుడు : ఏమిటీ! దొంగడాక్టర్లు ఉన్నట్లుగా రోగాలు కూడా దొంగవి ఉంటాయా?

స్వామి : అవును. రోగాలలో ఏభైశాతం దొంగవే ఉన్నాయి. ప్రపంచంలో రోగాలు పెరగడానికి కారణం మనిషిలో అసత్యం పెరగటమే. ఆలోచించండి! బీదదేశాలలో రోగాలు పెరిగితే అందుకు కారణాలు ఇంకేమైనా ఉండవచ్చునేమో కానీ, ధనవంతమైన దేశాలలో రోగాలు ఎందుకు పెరుగుతున్నాయి? అందుకు కారణం మనిషికి అబద్ధం చెప్పే శక్తి పెరుగుతూ వస్తున్నది. మనిషి ఇతరులతో మాత్రమే కాదు, తనతో కూడా అబద్ధం చెబుతున్నాడు. అందుకే వాడికి తెలియకుండానే వాడిలోకి దొంగజబ్బు ప్రవేశిస్తుంది.

ఒకసారి ఒక వ్యాపారి దివాలా తీశాడు. ప్రతిష్ఠ కలవాడు కనుక నలుగురి ముందు దివాలా తీసినట్లుగా ఒప్పుకోలేకపోయాడు. ఇవ్వవలసినవారికి డబ్బు ఇవ్వలేక, వారికి ముఖం చూపలేక, బజారులోకి వెళ్లడానికి ధైర్యం సరిపోక ఘర్షణ పడుతూఉంటే అతడికి పక్షవాతం వచ్చిపడింది. ఇది అతడి స్వనిర్మిత (self created) రోగం. ఇది తన మనస్సే తనకు తెలియకుండా చేస్తున్న ట్రిక్కు అని గ్రహించలేక పోతున్నారు. ఇక ఎన్ని మందులు ఇచ్చినా, ఈ జబ్బు నయం కావడం లేదు. జబ్బు నిజమైనది అయితే కదా మందులిస్తే తగ్గటానికి.

ఒకసారి ఆ వ్యక్తి ఉన్న ఇల్లు అగ్నిప్రమాదానికి లోనయింది. ఇంట్లో ఉన్న వారంతా హడావుడిగా బయటకు పరుగెత్తుకు వచ్చారు. అప్పుడు అందులో ఒకడన్నాడు - "అయ్యో నాన్నగారు లోపల మంచంమీద ఉన్నాడే ఇప్పుడెలా?" అతడు ఇలా అంటూనే ఉన్నాడు, ఇంతలో ఇన్నిరోజులు పక్షవాతంతో మంచంమీద

WWW.MOHANPUBLICATIONS.COM

పడిఉన్న ఆ వ్యాపారి వారికి బయటకు పరుగెత్తుకు వస్తూ కనిపించాడు. వారంతా ఆయనచుట్టూ చేరి ఆశ్చర్యంగా మీరు ఎలా బయటకు పరుగెత్తుకు రాగలిగారు? అన్నారు. ఆయన కూడా ఆశ్చర్యపోతూ అవునూ, నేను ఎలా రాగలిగాను, లేచి నిలబడలేను కదా అంటూ మళ్లీ పడిపోయాడు. ఆ తరువాత అతడు ఎంత ప్రయత్నించినా లేచి నిలబడలేకపోయాడు. కొద్దిరోజుల తరువాత ఆయన మందులతో కాక హిప్నటిజమ్‌తో బాగుచేయబడ్డాడు.

ఇక స్త్రీలు, పిల్లల జబ్బులలో కూడా 50 శాతం దొంగవే. ఎందుకంటే తాము జబ్బుపడ్డప్పుడే ప్రేమించబడతాము అనే సంగతి వారు గ్రహించారు. భార్యం మంచం ఎక్కినపుడు భర్త ఆఫీస్ మానేసి మంచం ప్రక్కన కూచుంటాడు. అందుకే ఆవిడ భర్తను మంచం ప్రక్కన కూర్చోబెట్టుకోవడం కొరకు జబ్బు పడుతుంది. జబ్బుపడ్డ వ్యక్తి మొత్తం ఇంటికి ఏకచ్ఛత్రాధిపత్య నాయకుడవుతాడు. ఈ రకమైన జబ్బు తగ్గాలంటే వారికి జబ్బుపడకముందే కావలసినంత ప్రేమ అందించడం మంచిది.

కొందరు స్త్రీలకు ఒక్క జబ్బు వంకతో తప్ప అసలు బయటకు వచ్చే అవకాశమే ఉండదు. అందుకే వారు జబ్బులను బయటకు వచ్చే మార్గాలుగా ఎన్నుకుంటారు. ఇటువంటివారికి కావలసినంత స్వాతంత్ర్యము ఇవ్వడమే వారి జబ్బుకు మందు. ఈ విధంగా మనో కల్పితమైన అనేక దొంగ జబ్బులున్నాయి ఈ లోకంలో.

పాత్రికేయుడు : మనస్సుయొక్క మర్మాన్ని ఎంతో వివరంగా చెప్పారు. స్వామీజీ ఇక సెలవు. మళ్లీ ఎప్పుడైనా తమ దర్శనం చేసుకుంటాను.

స్వామి : అలాగే నాయనా, సంతోషం సెలవు.

## 90. స్వగురుం ప్రణమ్య

ఫకీర్ ఝుగాన్ ఉదయం లేస్తూనే "ఝుగాన్! ఝుగాన్!" అని పెద్దగా పిలిచేవాడు. ఆ కుటీరంలో ఆయన తప్ప ఇంకెవరూ ఉండేవారు కాదు. ఆ శూన్యకుటీరంలో ప్రతిధ్వనించే తన కంఠస్వరాన్ని స్వయంగా వినేవాడు. అతడి పిలుపును అతడి కుటీరం చుట్టూ ఉన్న వృక్షాలు వినేవి, వాటపై నిదురించే పక్షులు వినేవి; ప్రక్కనే కునికిపాట్లు పడుతున్న సరోవరం ఉలిక్కిపడి లేచేది. అలా అలా ప్రయాణించే పిల్లగాలులు నిలిచి వినేవి. స్వచ్ఛంగా సాధువులాగా ఉన్న మేఘాలు ఆగి వినేవి. ఝుగాన్ తన పిలుపుకు తానే జవాబిస్తూ "చిత్తం గురుదేవా! ఆజ్ఞాపించండి గురుదేవా!" అనేవాడు. ఆయన ప్రత్యుత్తరం విని పక్షులు ఫక్కున నవ్వేవి. చెట్లు గలగలా ఆకులను కదిలించేవి. సరోవరంలో తామర మొగ్గలు

WWW.MOHANPUBLICATIONS.COM

నవ్వినయ్యా అన్నట్లు విచ్చుకునేవి. తిరిగి ఝుగానే "కపటం విడు ఝుగాన్, కపటాన్ని వదిలిపెట్టు, నీ ముందు నువ్వు దోషిగానిలబడే పనేది చేయకు" అనేవాడు. తిరిగి తానే శిష్యుడై "అలాగే గురుదేవా" అనేవాడు. వింటున్న వృక్షాలు, పక్షులు, సరోవరం, మేఘాలు, గాలి గంభీరముద్రను దాల్చేవి. తిరిగి ఉపదేశం కొనసాగేది. "నిన్ను తెలుసుకోవడమే నీ కర్తవ్యమైనప్పుడు ఇతరుల నుండి దృష్టి మళ్లించి నీపై ఒక కన్నువేసి ఉంచడమే సాధన అవుతుంది" అనేవాడు. పక్షులు, వృక్షాలు మొదలైనవన్నీ ఒక్కసారిగా ఉలిక్కిపడి స్వరూప ధ్యానంలో మునిగిపోయేవి.

ఝుగానే మళ్లీ "అలాగే గురుదేవా, అలాగే గురుదేవా" అనేవాడు. రెండు నిముషాలు ఆగి కుటీరంలోనుండి బయటికి వచ్చి పక్షులు, వృక్షాలను, సరోవరాన్ని, గాలిని, మేఘాలను వరుసగా పేరుపేరున పిలిచి "విన్నావా? విన్నావా?" అని అడిగేవాడు. మళ్లీ పకపక నవ్వేవాడు.

ఈ ఏకపాత్రాభినయం ఆయన బ్రతికున్నన్ని రోజులు, రోజూ జరిగేది. ఇప్పటికీ ఆయన మాటలు, నవ్వులు వృక్షాలకు, పక్షులకు, సరోవరానికి, గాలికి, మేఘాలకు వినిపిస్తూ ఉందంటారు. మనుష్యులు మాత్రం ఆయన్ను ఎప్పుడో మరిచిపోయారు.

మన స్వరూపమే గురుదేవులు ; కపటరాహిత్యం, అన్యులపైగాక మనపైనే దృష్టిని నిలపడం-ఇది సాధన. కనుక రండి మనమూ చేద్దాం ఈ ఏకపాత్రాభినయం.

## 91. ఖాళీ పడవ

జీవితాన్ని రెండు రకాలుగా చూడవచ్చు ; ఒకటి - నేనే కేంద్రాన్ని, జగత్తు నా పరిధి. ఇది అజ్ఞానియొక్క దృష్టి. తాను ముఖ్యుణ్ణని, జగత్తంతా తనచుట్టూ, తన కొరకే తిరుగుతోందనుకుటాడు. సమస్త క్రియలు తనవల్లే అవుతూన్నయను కుంటాడు ఆ పిచ్చివాడు. "గుణాగేణుషు వర్తంతే" - ప్రకృతిగుణాలే అన్ని క్రియలకు కారణం అన్న సంగతి వారు తెలుసుకోలేరు. వీరి సంగతి రాజభవనం లోని బల్లి కథలాగా వుంది. ఒక బల్లి రాజుగారి సభాభవనంలో పై కప్పుకు అతుక్కుని ఉన్నదట. క్రింద వేలమంది సభాసదులు ఆసీనమై వున్నారు. వారిని చూచి ఈ బల్లి తన ప్రియమైన భార్యతో "నాకు ఇక్కడనుండి వెళ్లాలని వుంది, కానీ నేను పట్టు వదిలేస్తే ఈ కప్పు కూలి ఈ ప్రజలంతా చచ్చిపోతారే! ఎలాగా అని ఆలోచిస్తున్నాను" అన్నదట.

మూడువందల సంవత్సరాల పూర్వం ప్రజలు ఈ బ్రహ్మాండానికి భూమే కేంద్రమని, దీనిచుట్టూ సూర్య చంద్ర గ్రహ తారకలన్నీ తిరుగుతున్నాయని అనుకునేవారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


"కోపర్‌నికస్" అనే శాస్త్రజ్ఞుడు మొదటిసారిగా "భూమి చుట్టూ సూర్యుడు కాదు, సూర్యుడిచుట్టూ భూమి తిరుగుతోంది, సూర్యోదయ సూర్యాస్తమయ సమయాన్ని చూచి మోసపోకండి" అని ప్రకటించాడు.

"జార్జ్ బెర్నార్డ్‌షా" ఒకచోట ఉపన్యసిస్తూ "కోపర్‌నికస్" చెప్పింది అబద్ధం; సూర్యుడిచుట్టూ భూమి కాదు, భూమి చుట్టూ సూర్యుడు తిరుగుతున్నాడు అన్నాడు. సభలో నుండి ఒక వ్యక్తి లేచి, ఏమిటీ మీరు అంటోంది; కోపర్‌నికస్ చెప్పింది ఇప్పటికే నిరూపించబడింది కూడా. మరి మీరు ఆయనను ఖండించటానికి మీ వద్ద ఏదైనా ప్రమాణం వుందా? అన్నాడు. బెర్నార్డ్‌షా నవ్వుతూ "పిచ్చివాడా, వేరే ప్రమాణం ఎందుకు జార్జ్ బెర్నార్డ్‌షా ఏ భూమిమీదనైతే నిలుచుని వున్నాడో దానిచుట్టూ ఆ సూర్యుడు తిరుగవలసిందే కాని సూర్యుడి చుట్టూ భూమి ఎందుకు తిరుగుతుంది?" అన్నాడు. ఇదీ అహంకారి ఆలోచించే విధానం.

జ్ఞానియొక్క మనోదశ ఇందుకు పూర్తిగా భిన్నంగా వుంటుంది. కేంద్రం ఎక్కడన్నా ఉండనివ్వు, నేను మాత్రం పరిధిలో ఉన్నానంటారు. ఈ జగత్తు నాటకమని వారికి తెలుసు. ఆడించే సూత్రధారిపైనే అన్నీ విడిచిపెడతారు. జన్మ, మృత్యువు, జీవితము - దానికాధారమైన శ్వాస, అన్నీ ప్రకృతాధీనమేనని వారికి తెలుసు. కర్మ, విరాట్ చేతిలో ఉంది కనుక దానివల్ల వచ్చే జయాపజయాలు, సుఖదుఃఖాలు మొదలైన ద్వంద్వాలు కూడా ప్రకృతికే వదిలేస్తారు. ఇక వారిని ఆసక్తి అనే జబ్బు పీడించదు.

"చాంగ్‌టుజ్" అనే మహాత్ముడు దారిలో వెళుతుంటే, ఒక వ్యక్తి వెనుకనుండి వచ్చి ఆయనను కట్టెతో కొట్టి పారిపోయాడు. అతడు జారవిడిచిన ఆ కట్టెను తీసుకుని చాంగ్‌టుజ్" ఇదిగో నీ కట్టె తీసుకువెళ్లు" అంటూ అతడి వెంటపడ్డాడట. దారి ప్రక్క దుకాణంలో వ్యక్తి ఇది చూచి, నీకేమైనా పిచ్చా, ఆ వ్యక్తి నిన్ను కొడితే దానికి జవాబు చెప్పక, అతడి కట్టె వెనక్కు ఇచ్చే చింత ఎందుకు నీకు అన్నాడట. దానికి చాంగ్‌టుజ్ "ఒకసారి నేను చెట్టుక్రింద నిద్రించి ఉండగా ఒక ఎండుకొమ్మ విరిగి నా పైన పడింది. అప్పుడు నేను ఆ చెట్టును ఏమీ అనలేదు" అన్నాడట.

ఆ వ్యక్తి నువ్వు చెబుతున్నదేమిటో నాకు అర్థం కాలేదు అంటే, చాంగ్‌టుజ్ మళ్లీ యిలా అన్నాడు. If a man is crossing a river and an empty boat collides with his own ship, he will not become angry but if he sees a man in the boat, he will shout to him to steer clear - ఒక వ్యక్తి పడవలో నది దాటుతుండగా ఖాళీ పడవేదైనా వచ్చి ఆయన పడవను గుద్దుకుందా, ఒకవేళ అతడు కోపిష్టివాడైనప్పటికీ ఆ సమయంలో కోపగించడు ; కానీ అదే ఆ గుద్దుకున్న పడవలో ఎవరైనా వ్యక్తి వుంటే, వెంటనే సరిగా చూచి నడపలేవా? అని

WWW.MOHANPUBLICATIONS.COM

కోప్పడతాడు. కనుక If you can empty your boat crossing the river of the World, no one will oppose you. ఈ శరీరమనే పడవను ఖాళీ చేసుకుని (అహంకారమనే వ్యక్తిని పడవలో నుండి దింపి) సంసారమనే నదిని దాట ప్రయత్నించామా మనకెవరూ అడ్డురారు.

ఆలోచించండి! ఆ విరాట్ లీలలో పడవ, పడవ నడిపేవారు, ఇద్దరూ పాత్రధారులే ; కానీ మనం పడవనైతే క్షమించి వదులుతాము కానీ పడవ నడిపేవాడిని క్షమించలేము. ఒక తాగుబోతు మనను తిట్టినా క్షమించగలం. ఒక వ్యక్తి ఎవరైనా హత్యచేస్తే ఆ హత్య జరిగిన సమయంలో ఆ వ్యక్తియొక్క మానసిక ఆరోగ్యం బాగాలేదని నిరూపించగలిగితే కోర్టు అతడిని క్షమిస్తుంది. ఈ రెండు కేసులలోనూ వ్యక్తులకు కర్తృత్వాహంకారం లేదు. నేనీ పని చేస్తున్నాను అనే భావన లేదు. అందువల్ల మనం వారిని క్షమిస్తాం. కానీ క్రోధంతో ఎవరైనా ఆ పనిచేస్తే క్షమించం. కానీ నిజానికి క్రోధసమయంలో 'ఎడ్రినల్' అనే గ్రంథిలో విషం కలుస్తుందట. మరి అప్పుడు తాగుబోతులాగే ఆయన అక్కడ లేడు. ఇతడు బయటి సారా త్రాగకపోయినా లోపలి సారా త్రాగాడు. ప్రకృతిగుణం అతడిని ప్రేరేపించింది. ఈ సత్యాన్ని గుర్తించిననాడు తన కర్తృత్వాన్ని వదులుకోవడమే గాక ఇతరులను కూడా క్షమించగలడు.

"చాంగ్‌టుజ్" No self is true and the greatest man is nobody అంటాడు. అంటే అహం అంతమైనవాడే ఆత్మపురుషుడు. వ్యక్తిత్వం నశించినప్పుడే వ్యక్తి ప్రఖ్యాతుడయ్యేది. చరిత్రంతా అహంకార వర్ణనే. వ్యక్తిగతమైన, సాంఘికమైన, జాతిపరమైన అహంకారాన్ని వర్ణిస్తే అది చరిత్ర అవుతుంది. తనలో నేను అనే అహంత నశించినవాడిగుండా విరాట్ పనిచేయడం మొదలెడతాడు. అతడికి అహంకారం లేదు కనుక గుర్తింపు పొందాలనే ఆతృత లేదు. అటువంటి మహాత్ములు వాయువులాగా చరిస్తారు. వారు ఖాళీ పడవలు. పరమాత్మ అస్థిత్వమే వారి అస్థిత్వం. అహం లేనివారు చరిత్రలోకి ఎలా ఎక్కుతారు?

## 92. రతి ఎరిగిన రాయంచ

**మందార మకరంద మాధుర్యమున దేలు**
**మధుపంబు బోవునే? మదనములకు ;**
**నిర్మల మందాకినీ వీచికల దూగు**
**రాయంచ చనునే? తరంగిణులకు ;**

WWW.MOHANPUBLICATIONS.COM

**లలిత రసాల పల్లవ ఖాదీయై చొక్కు**
**కోయిల సేరునే? కుటజములకు ;**
**బూర్ణేందు చంద్రికా స్ఫురిత చకోరక**
**మరుగునే సాంద్ర నీహారములకు**
**అంబుజోదర దివ్యపాదారవింద**
**చింతామృతపాన విశేషమత్త**
**చిత్తమేరీతి సుందరంబు జేదదీర్చు?**
**వినుత గుణశీల! మాటలు వేయనేల!**

మందార మకరందాల తీపి మరిగిన తుమ్మెద ఉమ్మెత్తపూలను చేరు కుంటుందా? ఆకాశగంఆ తరంగాలలో ఉయ్యాలలూగే రాజహంస వాగులకు వంకలకు వెళుతుందా? తీయటి మామిడి చిగుళ్లు తిని పరవశించే కోయిల కొండమల్లెలను కోరుకుంటుందా? పండువెన్నెల ఒడిలో విహరించే చకోరం మంచుపొగలవైపు పోతుందా? లేదు! ఇది ఏనాటికీ సాధ్యం కాదు. వెయ్యిమాట లెందుకు, పరమాత్మను వలచిన మనస్సు విషయసుఖాలపైకి వెళ్లలేదు.

ఆటోమాటిక్ లేదా రిమోట్ కంట్రోల్ కలర్ టి.వి. చూచే చిన్నవాడు, మినీమోడల్ బ్లాక్ అండ్ వైట్ టి.వి. ముందు కూర్చుంటాడా? Modern Swimming Pool లో ఈతలు కొట్టే పంకజాక్షి మురికినీళ్ల కుంటల్లో, చెరువుల్లో మునుగుతుందా? ఫైవ్‌స్టార్ హోటల్ క్యాంటీన్‌లో కూర్చుని కేక్ పుడ్డింగ్ తినే మాధవరావు, మొక్కజొన్న కండెలు రోడ్డుమీద కొంటాడా? ఎండాకాలం ఊటీ కాశ్మీర్‌లలో కాలంగడిపే కాంతారావు కాకినాడ స్లమ్సులో కాళ్లూపుతూ ఆనందంగా కూర్చొనగలడా? ఎందుకిన్ని మాటలు! ఉన్నతమైనది పొందిన తరువాత నిమ్నమైనదాన్ని ఎవరూ కోరుకోరు, అనుభవించలేరు.

ఇదే విషయాన్ని కబీర్‌దాస్ తన మాటల్లో ఇలా అంటాడు - "హంసాపాయే మానససరోవర్ తాల్ తలయ్యా క్యోం డోలే" - హంసకు మానససరోవరం లభించగా ఇక మురికి గుంటల్లోకి, చెరువులలోకి ఎందుకు వెళుతుంది?

ఆ మందార మకరందం ఎక్కడ లభిస్తుంది? అనే ప్రశ్నకు ఇక్కడ సమాధానం ఇస్తున్నారు. మనస్సు అనే సరోవరంలోనే ఉందా మకరందం. మనం భార్యలోనూ, ధనంలోనూ, పదవిలోనూ, సంతానంలోనూ వెతుకుతున్నది అదే. పదవిలో నువ్వు వెతుకుతున్నవాడు పరమపదంలో లభిస్తాడు. వాడు క్షుద్రమైన సంసారంలో లభించడు. అయితే సంసారం వదలమంటారా? అది ప్రశ్నే కాదు. మందార మకరందాన్ని ఆస్వాదించటం ముఖ్యం కాని ఉమ్మెత్తపూలను వదలటం ముఖ్యం కాదు. సంసారం వదలటం గురించిన ఆలోచన వ్యర్థం. దాన్ని

WWW.MOHANPUBLICATIONS.COM

వదలటంలో (ఒక్కొక్కటి) ఎంతకాలం వ్యర్థం చేయగలవు? ఒక జీవితం సరిపోదు. పైగా దానికొరకు ఇంత శ్రమపడుతూ ఉన్నావంటే నువ్వు దానికి చాలా ప్రాముఖ్యత నిస్తున్నావన్నమాట. ఈ తుచ్ఛ సంసారం వదలడానికి కూడా సమయం వ్యర్థం చేయవద్దు. ఆ పరమాత్మను పొందటానికి ప్రయత్నించు. కబీర్, నానక్‌లు మనకు అందించిన సందేశం ఇదే. సన్యాసం ముఖ్యం కాదు, పరమాత్మ ప్రాప్తి ముఖ్యం. విరాట్ యొక్క ప్రాప్తిలో క్షుద్రం ఎప్పుడు జారిపోతుందో కూడా తెలియదు. ఉమ్మెత్త పూలను వదిలి పారిపోవలసిన పనిలేదు. వాటిని ధ్వంసం చేయవలసిన పనిలేదు. కానీ ఇంకా మందార మకరందం లభించనివాళ్లను ఉమ్మెత్త పూలతోనే ఆనందించనివ్వు. వారిని బాధపెట్టకు. ఇది దొరకకముందే అది వదిలాడా రెంటికీ చెడ్డ రేవడవుతాడు.

జీవితం రెండు రకాలుగా జీవించవచ్చు. ఒకటి నకారాత్మకం (నెగెటివ్), ఇంకొకటి విధాయకం (పాజిటివ్). అన్నీ వదిలేసే నకారాత్మక మార్గమెందుకు? మనకు అన్నీ తానై ఉన్న పరమాత్మను పొందే విధాయకమే మనకు సరియైన మార్గం.

మీరు ఇల్లు, వాకిళ్ళు, ధనము, సంపత్తి, భార్యా పిల్లలను విడవకండి, ఈ సుదీర్ఘ స్వప్నం నుండి మేల్కోండి. ఉమ్మెత్తపూలే సర్వస్వం అనే భ్రమను విడిచిపెట్టండి.

ఇరుకైన విషయ వస్తువుల గదిలో గాలి వెలుతురు లేక మగ్గిపోకండి, పాలిపోకండి. విశాలమైన విరాట్ గదిలోకి అడుగుపెట్టండి. ఆ తరువాత చిన్నగదిలోనికి వెళ్లినా బాధపడరు. ఎందుకంటే అందులోకి మీరే వెళతారు, అది మీలోకి రాదు.

భగవంతుని పాదాలను భజించటంలో మత్తెక్కిన చిత్తానికి మరో చింత వుంటుందా? తూచి తూచి అడుగు వేయడం సంసారంలో జీవించే పద్ధతి. మనిషి రేపటి గురించి ఆలోచించి లెక్కలు వేస్తాడు. ఈ లెక్కలు, పత్రాలు అన్నీ తాగినవాడికి ఉండవు. (అందుకే దుఃఖం మరచిపోవడానికి తాగుతారు). దుః ఖం అస్తిత్వంలో లేదు, తూచే మస్తిష్కములో ఉంది. ఈ దుఃఖం మరచిపోదామని తాగితే (మళ్లీ అది కూడా లెక్కించి) నిషా దిగినాక మళ్లీ మొదలు ... అందుకే శాశ్వతమైన మత్తు ఇచ్చేది, లెక్కకు అందని అనంత మాధుర్యం కలది అయిన ఆ పరమాత్మ చింతనలో మునమంటున్నాడు పోతన.

"సురతకలారీ భఈ మత్‌వారీ, మద్‌శా పీగఈ బిన్‌తోలే?'' తాగుబోతు లంతా ఎంత తాగుతున్నామనేది చూడకుండా మొత్తం మధుశాలనే త్రాగేశారట.

WWW.MOHANPUBLICATIONS.COM

ధ్యానం చేయడానికి ప్రయత్నించిన వాళ్లలో చాలామంది "మాకు ఏమిటో భయంగా ఉంది" అంటూ వస్తారు. మా దగ్గరకు ఎవరైనా ఆధ్యాత్మిక ఉపన్యాసాలు వినడానికి వచ్చినా, ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపినా, పూజ జప ధ్యానాలు చేసినా, కుటుంబ సభ్యులు భయపడతారు. అంటే ఈ రెండు కేసుల్లోనూ వీరు ఆనందం అనుభవించడానికి కూడా భయపడుతున్నారన్నమాట. ఈ ఆనందం కూడా తూచి తూచే అనుభవిస్తారు. "జపం ఎంతసేపు చేయవచ్చు? తక్కువలో తక్కువ ఎన్ని మాలలు జపం చేయవచ్చు? అని అడుగుతారు. దుఃఖంలో ఎంత భయభ్రాంతులౌతారో ఆనందంలో అంతకంటే ఎక్కువ భయభ్రాంతులౌతారు. ఎందుకంటే దుఃఖానికి మందుంది, ఆనందానికి లేదు. ఆనందంయొక్క విరాట్ రూపంలో జీవుడు అస్థిత్వాన్ని కోల్పోతాడు. అందుకే అదంటే భయమౌతుంది. ప్రాపంచిక విషయాలు తూచి తూచి చేయడం అలవాటైన మనం, ఆధ్యాత్మిక ఆనందం కూడా లెక్కబెట్టే అనుభవించడం మొదలుపెడుతున్నాం.

చిన్నప్పటినుండే మనకు ఆనందం నుండి భయపడటం నేర్పారు. అకారణంగా పిల్లవాడు నవ్వితే వెంటనే ఏయ్ ఏమిటి నవ్వుతావు, ఏముంది ఇక్కడ నవ్వడానికి? అని గద్దిస్తాం. మనం నోట్లు లెక్కబెడుతుంటాం; పిల్లవాడు అల్లరి చేస్తుంటే, నోరు ముయ్యరా, నాకు లెక్క తెలియడంలేదు అంటాం. వాడంటాడు- ఎందుకు డబ్బులు లెక్కపెట్టడం? ఈ రోజు నువ్వు, అమ్మ సినిమాకి వెళ్లాలి కదా మరి డబ్బులివ్వద్దా? మరి సినిమాలోనేమో బాగుంటుంది కదా! నవ్వొస్తుంది కదా! అంటే, మరి నేను ఇప్పుడే నవ్వుతుంటే వద్దన్నావు కదా అంటాడు. వాడు సినిమా చూడకుండా (కారణం లేకుండానే) నవ్వగలడు. దానికి కొలత ఉండదు. అదే మహాత్ముడియొక్క స్థితి కూడా. వస్తువుయొక్క ఆపేక్ష లేకుండానే నిత్యానందంలో మునిగి ఉండగలరు కనుక పరమాత్మను వలచిన చిత్తం, కొలతల కందే వస్తువులవైపు ఆకర్షించబడదు.

## 93. మృత్యుదేవత

మృత్యువెప్పుడూ మనను వెతుకుతూ వచ్చి చెప్పకుండా పట్టుకెళుతుంది. కానీ నచికేతుడు మాత్రం స్వయంగా వెళ్లి మత్యువు ఇంటితలుపు తట్టాడు. మృత్యువు మనకొరకొచ్చినప్పుడు మనం ఎక్కడ వున్నా దొరికిపోతాం. ఇంటివద్ద లేకపోతే రోడ్డుమీద, లేదా మార్కెట్‌లో, ఎక్కడో ఒకచోట అది మనను పట్టుకు తీరుతుంది. నేను ఇంట్లో ఉన్నప్పుడు రాలేదు కనుకక నేను వెళ్లను అని నువ్వు వాదించలేవు. ఏ కోర్టులోనూ నువ్వు కేసు పెట్టలేవు. కానీ అదే నచికేతుడు

WWW.MOHANPUBLICATIONS.COM

మృత్యువును వెతుకుతూ వెళితే మృత్యువు లభించలేదు. తండ్రి తనను మృత్యువుకిస్తానంటే "ఎందుకు నేనేం తప్పు చేశాను? నన్నెందుకు మృత్యువుకు ఒప్పజెబుతావు?'' అని నచికేతుడు ప్రశ్నించలేదు. "నేను మృత్యువును వెతకవలసిన అవసరం ఉన్నదన్నమాట? అందుకే మా నాన్న నన్ను మృత్యుదేవత కిస్తానన్నాడు కనుక నాకు మృత్యువు స్వీకారమే'' అనుకున్నాడు. ఆ మృత్యువు యొక్క పరమస్వీకారమే అతణ్ణి అమరుడిగా మార్చింది. జన్మనిచ్చిన తండ్రికి తనను మృత్యువుకొప్పజెప్పే హక్కు కూడా ఉన్నదనే ధర్మబుద్ధి, తండ్రి తనను మృత్యువుకిస్తానన్నాడంటే, మృత్యువుకు తన అవసరం ఏదో ఉండే ఉంటుందనే నచికేతుడి శ్రద్ధ, అతడిని శాశ్వతంగా రాబోయే తరాలు స్మరించేలా చేసింది.

మృత్యువును స్వీకరించిన వ్యక్తి అమృతంతో నిండిపోతాడు. మృత్యువుకు భయపడ్డవారిని అది వెంటపడి తరిమి చంపుతుంది. అంటే అసలు మృత్యువనేది ఒక అబద్ధం. జీవులను చంపుతున్నది మృత్యుభయమే కాని మృత్యువు కాదు. ఆ భయం పోగొట్టుకున్నవాడు స్వరూపగతంగా అమృతుడే. జీవులంతా బలవంతంగా ఈ జీవితం నుండి మృత్యువునుండి ఈడ్వబడుతున్నారు. అంటే దాని అర్థం - తృప్తిగా జీవించనన్నాలేదు, అప్పుడే మృత్యువొచ్చిపడింది. కాని నచికేతుడిలాగా ధైర్యంగా ధ్యానం లోతులలో మృత్యువు ఇంటివరకు వెళితే, వారిరువురి మధ్య సుదీర్ఘమైన వార్తాలాపం జరిగింది. ఆశ్చర్యం! నేను చావను బాబో, నాకు ఇంకా బ్రతకాలని వుందని మొత్తుకునేవాణ్ణి మృత్యువు కర్కశంగా వికటాట్టహాసం చేస్తూ లాక్కువెళుతుంది. కానీ తనను వెతుకుతూ వచ్చినవాడికి అదే మృత్యువు స్వయంగా జీవితమిస్తానంటుంది. రాజ్యాలు, సుఖాలు, భోగాలు, సంపదలు, నృత్యగానాలు మొదలైన అనేక ప్రలోభాలు చూపింది. ఎన్ని వుంటే ఏం, చివరకు ఏదో ఒకనాడు వీటినన్నింటినీ లాగివేసి నువ్వు నన్ను ఇక్కడికే పట్టుకొస్తావా లేదా? అని అడిగాడు నచికేతుడు. అది మాత్రం తప్పదన్నాడు మృత్యుదేవత. అయితే అశాశ్వతమైన దాన్ని గురించి ఇక మాట్లాడబోకు, శాశ్వతమైనదేదో ఇవ్వమన్నాడు తనకు.

మృత్యువు యొక్క భయంలో, పీడలో మనం మూర్ఛితులమై చనిపోతాం. అందుకే ఎన్ని వేలసార్లు చనిపోయినా మనకు మృత్యువు ఎలా వుంటుందో గుర్తేలేదు. అలాగే జన్మించేటప్పుడు కూడా మూర్ఛాగతులమై జన్మిస్తాము. అందుకే ఎన్ని వేలసార్లు పుట్టినా మనకు జన్మ అంటే ఏమిటో కూడా తెలియదు. చైతన్యం వీడిపోని జాగృతులుగా మరణించడమే సమాధి. ఇక అప్పుడు జన్మ మృత్యువులన్నీ శాశ్వతంగా అంతమౌతాయి.

WWW.MOHANPUBLICATIONS.COM

# 94. భిన్నత్వంలో ఏకత్వం

సూర్యుని కిరణాలు స్వచ్ఛంగా తెల్లగా ఉంటాయి. వాటిముందు ప్రిజమ్‌ను ఉంచామంటే అదే కిరణం ఏడురంగులుగా విభజింపబడుతుంది. ఎరుపురంగు ఆకుపచ్చ కాదు. ఆకుపచ్చ రంగు ఎరుపు కూడా కాదు. కానీ ఆ రెండు రంగులు స్వచ్ఛమైన ఆ తెల్లని కిరణంనుండే వచ్చాయి. చివరకు ఆ రెండూ మళ్లీ ఏకమౌతాయి కూడా. అవి విడిపోవడానికి ముందు ఒకటి, చివరకు కలిసినపుడు కూడా అవి ఒకటే. కానీ మధ్యలో మాత్రం ఆ రెంటి గుణం, వాటి స్వభావం పూర్తిగా భిన్నం. ఆ రెండు అలా విడిగా ఉండటంలోనే ప్రకృతియొక్క అందమంతా దాక్కొని ఉంది. ఆ భిన్నత్వంలోని మాధుర్యమే మనకు పులకింతను కలిగిస్తుంది. పచ్చటి చెట్లపైన ఎర్రటి పూలు ఎంత అందాన్ని కలుగజేస్తాయి? అదే ఆకులూ ఎర్రగా ఉండి, పూలు కూడా ఎర్రగా ఉంటే అసలవి కనపడతాయా?

"నత్వం స్త్రీ, న పుమాన్, న నపుంసకః"

ఓ పరమాత్మా! నీవు స్త్రీవి కావు, పురుషుడవు కావు, నపుంసకుడవు అంతకన్నా కావు అని ఉపనిషత్తు చెబుతుంది. పరతత్వం స్వచ్ఛమైన తెల్లని కిరణం. కానీ అదే తత్త్వం అస్థిత్వంగా లోకంలో ప్రకటమైనప్పుడు, ఆ అభివ్యక్తతలో ఎంతో భిన్నత్వం గోచరిస్తుంది. ఈ భేదాన్ని అంతం చేయకూడదు, దీనిని అలంకరించాలి. ఒక్క హైందవధర్మం తప్ప ఇతర మతాలు, వాదాలు (హేతువాదం, కమ్యూనిజం మొదలైనవి) ఈ భేదాలనన్నింటినీ అంత మొందిద్దామని ప్రయత్నించాయి. కానీ అది సాధ్యం కాలేదు. కమ్యూనిస్ట్ దేశాలు, క్రిస్టియన్ దేశాలు, ముస్లిం దేశాలు ఒకే సిద్ధాంతాన్ని, ఒకే ప్రవక్తను, ఒకే ఉపాసనా విధానాన్ని నమ్మే ప్రజలే పరస్పరం యుద్ధాలకు దిగుతూ ఉండటం మనకు కనిపిస్తుంది. కనుక మనకు కావలసింది భేదాలు అంతం కావడం కాదు, భిన్నత్వంలోనే ఏకత్వాన్ని దర్శించగల దృష్టి కావాలి.

"పిండే పిండే మతిర్భిన్నా కుండే నవ పయః
జాతౌ జాతౌ నవాచారః నవావాణీ ముఖేముఖే"

ఒక్కొక్క జీవిలో ఒక్కొక్క బుద్ధి ఉంది. ఒక్కొక్క బావిలో ఒక్కొక్కరకం నీరు ఉంటుంది. ఒక్కొక్క జాతి ఆచారం ఒక్కొక్కరకంగా ఉంటుంది. భిన్న ముఖాల నుండి విభిన్నవాణి వినిపిస్తుంది. ఆరువందల కోట్లమంది మనుష్యులు భూమిమీద నివసిస్తున్నారు. అయినప్పటికీ వీరిలో ఒకేవిధంగా ఉన్న ఇద్దరు దొరకరు; రూపంలో, వయసులో, ఆచారంలో, తెలివితేటల్లో, స్వభావంలో ఎంతో వైవిధ్యం కనిపిస్తుంది. ఈ వైవిధ్యమే ప్రపంచానికి సౌందర్యాన్ని సమకూర్చి పెడుతుంది. ఒక్కసారి ఆలోచించి చూడండి! ఇక్కడ కూర్చున్న అందరూ ఒకే

రంగు ఒకే ఆకారం కలిగి ఉన్నారనుకోండి, ఆ దృశ్యం బాగుంటుందా? వైవిధ్యం లోని సౌందర్యాన్నే మన కవులు మనోహరంగా వర్ణించారు. వైవిధ్యమే లేనట్లయితే సాహిత్యసృష్టి జరిగి ఉండేది కాదు. అందువల్లనే మన మహాపురుషులు "సృష్టిలోని వైవిధ్యమే సౌందర్యానికి మూలం, ఈ వైవిధ్యాన్ని నిర్మూలించరాదు'' అన్నారు.

వీణావాదకుడు తంత్రులను మీటుతాడు. ఆ రెండు చేతులే అన్ని తంత్రులనూ మీటుతాయి. ఏ తంత్రిని స్పృశించినా అతడే స్పృశిస్తాడు. కానీ భిన్నభిన్న స్వరాలు ఉత్పన్నమవుతాయి. "ఆహా! ఆ వైవిధ్యమే లేకుంటే అసలు సంగీతమనేదే ఉండేది కాదుకదా! ఒకే స్వరముంటే అది కర్ణహేయం కాదా! తల చేతబట్టుకొని కూర్చోమా!

ఈ సృష్టి ఎంతో అందమైనది. ఎందుకంటే ఇక్కడ ఎన్నో భేదాలలో అభేదం వుంది. సప్తస్వరాలలోనూ ఒకే కరస్పర్శ ఉంది. అన్నిటిమధ్య ఉన్న సంగీతజ్ఞుడు ఒకడే. సంగీత మాధ్యమమొకటేగానీ సంగీత తరంగాలలో ఎంతో భేదం ఉంది.

భేదాలను అంతం చేయకుండా స్త్రీ పురుషులిరువురిలోనూ ఒకే స్వరం మనకు గోచరించిననాడు మన కండ్లు సార్థకమౌతాయి. స్త్రీపురుషులిరువురూ భిన్న తరంగాలు. వీరిలో భిన్నత్వం మాత్రమే కావు వ్యతిరేకత కూడా ఉంది. పరస్పరం వీరు ప్రతికూల జాతి తరంగాలు. అందుకే వారు ఒకరికొకరు పరమ రహస్యాలుగా మిగిలిపోయారు. రహస్యాన్ని కొల్లగొట్టడం (plundering) మానవ నైజం. అందుకే వారిలో దగ్గరవుదామనే ఆకాంక్ష తీవ్రంగా ఉంటుంది.

పురుషుడు ముక్తిసాధనలో శ్రమించి పురుష కాఠిన్యాన్ని కోల్పోయి స్త్రీత్వాన్ని పొందుతాడు. స్త్రీ ముక్తిసాధనలో తన స్త్రీ సహజ కోమలత్వాన్ని సమర్పించి పురుషత్వాన్ని సంతరించుకుంటుంది. అందుకే కబీరు ముక్తిపొందిన మరుక్షణం తాను రాముడికి ప్రేయసినని చెప్పుకున్నాడు. ఆయన సమక్షంలో శిష్యుడు మాతృమూర్తి ఒడిలో శిశువు అనుభవించే వెచ్చదనాన్ని, ప్రేమను, మృదుత్వాన్ని, ఆప్యాయతను అనుభవించగలుగుతాడు. శారీరకంగా పురుషుడైనా ఆ మహాత్ముడి సత్సంగం మనకు మాతృత్వ మాధుర్యాన్ని అందిస్తుంది.

శీలము, సహనము మొదలైనవి స్త్రీల గుణాలు. పురుషుడిలో ఆత్రుత ఎక్కువ, ఓపిక సహనం తక్కువ. అందుకే పిల్లలను పెంచే పని పురుషులకు అప్పజెపితే లోకంలో అసలు పిల్లలే మిగలరు. గర్భధారణ బాధ్యతను ప్రకృతి పురుషులకు అప్పజెప్పి ఉంటే నూటికి ఒకరిద్దరు తప్ప అంతా గర్భపాతం చేసుకునేవారు. స్త్రీ అనంతంలో జీవిస్తుంది, పురుషుడు సమయంలో జీవిస్తాడు. స్త్రీలు సైన్యంలో చేరాలంటే వారికి చాలా ట్రైనింగ్ అవసరం. సాధుత్వ

WWW.MOHANPUBLICATIONS.COM

సముపార్జనకు వారికి శ్రమ అవసరం ఉండదు. ఒక శీలవంతుడైన పురుషుణ్ణి వెతకడం చాలా కష్టం. అతడి శీలసముపార్జన ఒక గొప్ప సాధన. శీలహీన స్త్రీని వెతకడం కూడా చాలా కష్టం. అటువంటివారు కనిపించినా వారిలో కూడా చాలామంది పురుషప్రభావానికి లోనయి శీలాన్ని కోల్పోవడం జరిగి ఉంటుంది.

పురుషుడికి సంఘర్షణ, యుద్ధం, స్వాభావికం
స్త్రీకి సమర్పణ, శాంతి స్వాభావికం.

జయించి కూడా ఓడిపోయేవాడు పురుషుడు. ఓడిపోయి జయించేది స్త్రీ. అందుకే స్త్రీ సమర్పణతో ముక్తి నాక్రమిస్తుంది. ఓడినట్లు కనిపించినా, ముక్తి నారీమణి వశమౌతుంది. సమర్పణతో ప్రారంభమై ఆక్రమణంతో అంతమౌతుంది. కనుక ముక్తనారిలో పురుషత్వ ఛాయలు కనిపిస్తాయి. జైనులయొక్క ఇరవైనలుగురు తీర్థంకరులలో ఒక స్త్రీ కూడా ఉన్నది. ఆవిడపేరు "మల్లిబాయి".

కానీ జైనులు ఇరవైనలుగురు తీర్థకంరులకు సూచనంగా వారి మందిరాలలో నిలిపే మూర్తులన్నీ పురుషరూపాలలోనే వుంటాయి. వారు మల్లిబాయిని 'మల్లినాథ' అని పిలుస్తారు. ఎందుకంటే దుస్తులు కూడా విసర్జించి కఠినమైన ఉపవాస దీక్షలతో శరీరాన్ని ఎండకూ గాలికీ వదిలిపెట్టి, నిలుచుని తపమాచరించటం పురుషసాధన. అటువంటి పురుషసాధనను స్వీకరించిన స్త్రీలు చరిత్రలో ముగ్గురే. ఒకరు 'మల్లిబాయి', రెండవవారు కర్నాటకంలో అవతరించిన 'అక్కమహాదేవి', కురుమద్దాలిలో నివసించిన 'అవధూత పిచ్చమ్మ'. అందుకే శారీరకంగా స్త్రీలైనప్పటికీ వీరిని పురుషులుగానే పేర్కొంటారు.

సమర్పణ సాధనలో తమ పురుషత్వాన్ని అంతం చేసుకొని స్త్రీలకన్నా ఎక్కువగా ఆ పరమపురుషుడితో రమించిన 'రామకృష్ణ పరమహంస', 'చైతన్య మహాప్రభు' వంటి పురుషులు లేకపోలేదు. తనకు సహజమైన ఈ సమర్పణ సాధనలో సఫలులై లోకప్రసిద్ధి గాంచిన మీరాబాయివంటివారేగాక అదే స్థాయికి చెందిన ఉత్తర భారతదేశానికి పరిమితమైన మరి యిద్దరు స్త్రీలు వున్నారు. వారు శ్రీచరణదాస శిష్యులైన 'దయాబాయి', 'సహజోబాయి'లు. "బినుఘనపరత పుహార్" అంటుంది దయాబాయి. అంటే మేఘాలు లేకుండానే వర్షం పడిందట. ఇది ఎలా సాధ్యం? లోకమంతా కార్యకారణ సంబంధంలో కనిపిస్తుంది మనకు. కారణమైన తల్లి లేకుండా కార్యమైన బిడ్డ, కారణమైన నిప్పులు లేకుండా కార్యమైన పొగ, కారణమైన మేఘాలు లేకుండా కార్యమైన వర్షం మనకు కనపడవు. కానీ మానససరోవరంలో మేఘాలు లేకుండానే మంచుపడటం మనకు కనిపిస్తుంది.

ఎందుకంటే ఇది బాహ్యజగత్తుకు సంబంధించింది కాదు. అంతర్ జగత్తులో అంతా అకారణంగానే జరిగిపోతుంది. కారణరహితమైన పరమాత్మలో

WWW.MOHANPUBLICATIONS.COM

ప్రవేశించిననాడు బుద్ధి, బుద్ధికి అందే తర్కం, తర్కబద్ధమైన జగత్తుకు అతీతమైన స్థితి కలుగుతుంది. దానినే దయాబాయి ఇక్కడ వివరిస్తోంది. ఇక సహజోబాయి "జగత్ తరయ్యా భోర్‌కీ" అంటుంది. అంటే తెల్లవారుజామున ఒకటొకటిగా తారలన్నీ విలీనమైపోయాయి. సూర్యుడుదయించబోతున్నాడు. తెల్లవార బోతోంది. ఆఖరితార నైట్‌ల్యాంప్‌లాగా కాసేపు బలహీనంగా వెలిగి ఆరిపోతుంది. ఆ నక్షత్రాన్ని మనం పరీక్షగా చూడాలన్నా చూడలేము. ఒక క్షణం ఉంది, మరోక్షణంతో అది లేదు. ఈ సంసారం కూడా ఆ నక్షత్రంలాగే అశాశ్వత మంటుంది సహజోబాయి. ఒకరు లోపలి ప్రపంచాన్ని గురించి మాట్లాడితే, మరొకరు బయట ప్రపంచాన్ని గురించి మాట్లాడారు. వీరు మాట్లాడిన తీరులో పురుషత్వం ఉంది. వారు తరించింది భక్తిలోనూ, సమర్పణలోనూ ; కానీ మాట్లాడింది మాత్రం వేదాంతం.

అసలు సాధన వల్ల ఇలా పురుషత్వం స్త్రీత్వంగానూ, స్త్రీత్వం పురుషత్వంగా ఎందుకు మారుతుందంటే, మన అందరిలోనూ స్త్రీ పురుషులిరువురూ ఉన్నారు. మనలో ఒక భాగం తండ్రినుండి, ఇంకొక భాగం తల్లినుండి వచ్చాయి. కాకపోతే పురుషుడిలో పురుషత్వంపైన, స్త్రీత్వం లోపల ; అలాగే స్త్రీలో స్త్రీత్వంపైన, పురుషత్వం లోపల దాక్కొని ఉంటాయి. సాధనలో చేతన వ్యక్తిత్వాన్ని చించుకొని, శాంతి కేంద్రంవైపు ప్రయాణిస్తుంది. అప్పుడు అక్కడ దాక్కొని వున్న తత్వం ప్రకటమౌతుంది.

ఇంతవరకు ప్రకటన కానిది తాజాగా ఉంటుంది. ఇంతవరకు ప్రకటంగా ఉన్నది పాతబడి వుంటుంది, దుమ్ముకొట్టుకొని వుంటుంది. అందుకే ముక్తపురుషుడిలో స్త్రీలోని మాధుర్యం, ప్రేమ కనిపిస్తాయి. ముక్తనారిలో తండ్రి దగ్గర ఉండే కాఠిన్యం, క్రమశిక్షణ, నియమబద్ధత కనిపిస్తాయి.

## 95. మాయ

ఇంద్రియాలతో గ్రహించేది ఏదీ సత్యం కాదు. రూపానికి కన్ను ప్రమాణం, అది ఇంకే ఇంద్రియం ద్వారా నిరూపించలేము. మరి కన్ను చెప్పేది సత్యమని నమ్మడం ఎలా? స్వప్నదృశ్యాలు కూడా ఈ కంటికే కనిపిస్తున్నాయి ; అవేవీ సత్యం కావు. మరి జాగ్రదవస్థ మాత్రం సత్యమని ఎలా నిరూపించగలం? ఇది కూడా స్వప్నమేనేమో?

తావోతత్త్వదర్శకుడు "చ్వంగత్సు" ఒకరోజు తాను సీతాకోకచిలకగా మారినట్లు కలగన్నాడు. తెల్లవారి లేవగానే ఆయన దిగులుగా మంచంమీద కూర్చుండిపోయాడు. పూర్తిగా తెల్లవారిపోయినా ఉపన్యసించడానికి రాని

WWW.MOHANPUBLICATIONS.COM

గురువుగారిని వెతుక్కుంటూ వచ్చి ఆయన శిష్యులంతా ఆశ్చర్యపోయారు. వారు ఆయనను అందుకు కారణం ఏమిటని అడిగారు. చ్వంగత్సు "రాత్రి నేను సీతాకోకచిలుకగా మారినట్లు కల వచ్చింది, అందుకే ఏడుస్తున్నాను" అన్నాడు. శిష్యులంతా నవ్వి "ఓ! కలలోనే కదా, మీరు నిజంగా సీతాకోకచిలుకగా కాలేదుగా దిగులెందుకు?" అన్నారట. ఆయన మరీ విచారంగా ముఖం పెట్టి "అది కాదు నా బాధ, చ్వంగత్సు నిదురించి తాను సీతాకోకచిలుకగా మారినట్లు కలగనగలిగితే, దానికి విరుద్ధంగా కూడా జరగవచ్చు కదా! అంటే సీతాకోకచిలుక నిదురించి తాను చ్వంగత్సుగా మారినట్లు కలగనవచ్చు కదా! మరి ఇందులో ఏది సత్యం? ఏది అసత్యం? నేను చ్వంగత్సునా లేక సీతాకోకచిలుకనా?" ఈ ప్రశ్నకు ఆయనకు జీవితాంతం జవాబు దొరకలేదట.

స్వప్నం కూడా అనుభవించేటప్పుడు సత్యంగానే కనిపిస్తుంది. కనుక ప్రస్తుతం సత్యంగా కనిపిస్తున్న జాగ్రదవస్థ కూడా సత్యమని నిరూపించలేము. రెండు అవస్థలలోనూ ఇంద్రియాలు పనిచేస్తుంటాయి కనుక అవి ప్రమాణం అనలేము. స్వప్నం దర్శించినప్పుడు సత్యంలాగే అనుభవిస్తున్నాము కనుక జాగ్రదవస్థను స్వప్నంగా ఎందుకు అనుభవించకూడదు?

దేనినయితే సత్యమనిగానీ లేదా అసత్యమని గానీ నిర్ధారించలేమో దానినే మాయ అన్నారు. కానీ సత్యాసత్యాలుగా నిర్ధారించలేని జాగ్రత్, స్వప్నాలను రెండింటినీ చూచేవాడు (ద్రష్ట) మాత్రం సత్యమయ్యే వుండాలి. ఆధారమైన సత్యం మూడు కాలాలు, అవస్థలలోనూ వ్యాపించి వుంటుంది. కనుక దీనిని బ్రహ్మ (పెద్దది, వ్యాపించి ఉండేది) అన్నారు. అన్నీ ఇందులో కదిలి వెళ్లిపోతూ వున్నా ఇది కదలదు కనుక కూటస్థం అన్నారు. మూడు గుణాలు ఇందులో ఆటాడుతున్నా ఇవేవీ దీనిని స్పృశించలేవు కనుక దీనిని గుణాతీతం అన్నారు. అన్నిటికీ ఆధారమై ఉన్న ఈ తత్వమే సత్యం. దీనిపై ఇంద్రధనుస్సులాగా వెలుగుతున్న చరాచరసృష్టిని సత్యాసత్యాలుగా నిరూపించలేము కనుక అది మాయ.

## 96. త్యాగేనైకే అమృతత్త్వమానశుః

త్యాగంచేత మాత్రమే అమృతత్వం ప్రాప్తిస్తుందని శ్రుతిమాత తెలుపుతున్నది. త్యాగం అంటే విడిచిపెట్టడం. విడిచిపెట్టడానికి నాదంటూ ఏదైనా ఉండాలి. కానీ మనం తల్లికడుపులో నుండి వచ్చేటప్పుడు ఏదీ వెంటబెట్టుకొని రాలేదు. మనదేదీ లేనప్పుడు మరి వదిలిపెట్టడం ఎలా సాధ్యమౌతుంది? విడిచిపుచ్చేది ఏదీ లేనప్పుడు, 'త్యాగంవల్ల మాత్రమే ముక్తి

సాధ్యమౌతుంది' అనే శ్రుతివాక్కు తప్పా? కాదు ; అయితే ఏదీ లేకున్నా ఉన్నట్టుగా ఏదో భావిస్తూ (కనిపిస్తూ) ఉండివుంటుంది. అదే అహంకారం.

జడంలో 'నేను' అనే స్ఫురణ లేదు. చేతనానికి 'అహం' తాదాత్మ్యం లేదు. జడచేతనాలయొక్క కలయిక సాధ్యం కాదు. మరి ఈ అమంకారం ఎక్కడనుండి వచ్చింది? "మానసంతు కిం మార్గణే కృతే నైవ మానసం మార్గ ఆర్జవాత్" ఈ మనస్సు (అహంకారం) ఏమిటీ అని వెతకడం మొదలు పెట్టినప్పుడు దానియొక్క అస్థిత్వమే కనబడదని శ్రీరమణమహర్షి చెబుతారు.

"యదాదిత్యగతం తేజః జగద్భాస యతేఖిలం"

సూర్యుడిలోని తేజస్సునై నేను మూడు లోకాలకు కాంతినిస్తున్నాను అంటాడు పరమాత్మ. సూర్యుడు లేనిది 'కిరణజన్యసంయోగక్రియ' జరగదు. ఇది జరగనిదే ఆకులలో పచ్చదనం ఉండదు. దానితో వృక్షజాలాలు నశిస్తాయి.

అంతటితో వృక్షాలపై ఆధారపడ్డ సమస్తజీవరాశి నశిస్తుంది. సూర్యుడు లేకపోతే వేడిమి ఉండదు. వేడిమి లేకపోతే అనంతంగా మంచు కురిసి జీవకోటి నశిస్తుంది. సూర్యుడు లేకపోతే సముద్రపు నీరు ఆవిరి కాదు. అంతటితో వర్షాలు పడవు. ఈ రకంగా కూడా ప్రాణులకు వినాశనం తప్పదు.

"గామా విశ్యచ భూతాని ధారయామి అహం ఓజసా" - చంద్రకిరణాల రూపంలో ఈ భూమిలోకి నేను ప్రవేశించి భూమిని ఓజస్సుతో (ఎరువు-సారం) నింపుతున్నాను అంటాడు పరమాత్మ. సూర్యకిరణ రూపంలో ఉన్న పరమాత్మ కారణంగా, చూచేదంతా పరమాత్మ అయితే మనం భుజించేది కూడా అన్నరూపంతో ఉన్న పరమాత్మనే అని తెలుస్తుంది. అంతేకాదు అగ్నిలోని తేజస్సును కూడా తానేనంటున్నాడు పరమాత్మ కనుక మనం ఆహారాన్ని వండి సిద్ధం చేసుకోగలుగుతుంది కూడా ఆయనవల్లేనని తెలుస్తుంది.

ఆహారం ఆయనే, దానిని వండేది ఆయనవల్లే ; బాగానే ఉంది కానీ తినేదైతే నేనే కదా! అంటే, కాదు" ప్రాణాపాన సమాయుక్తః పచామి అన్నం చతుర్విధం"- ప్రాణ అపాన వాయువులు సహాయంగా ఉండగా వైశ్వానరాగ్నినై ఆహారాన్ని నేనే పచనం చేస్తున్నానంటున్నాడు పరమాత్మ. ప్రాణవాయువువల్లే మన కదలికలు కలుగుతున్నాయి. దాని సహాయంతోనే చేతిని కదిలించి నోటిని ఆడించి భోజనం చేయగలుగుతున్నాము. ఆ తిన్న ఆహారం వల్ల రక్తం ఏర్పడగా, మళ్లీ దాని శుద్ధి కొరకు ప్రాణవాయువు ఉపయోగపడుతోంది. ఆ తిన్న ఆహారాన్ని పచనం చేస్తోంది కూడా పరమాత్మయే. ఆహారం పచనం కాగా మిగిలిపోయిన మలాన్ని విసర్జించే పని అపానవాయువు రూపంలో చేస్తోంది కూడా ఆ పరమాత్మయే.

WWW.MOHANPUBLICATIONS.COM

ఈ విధంగా విశ్లేషించిచూస్తే మన మనుగడంతా పరమాత్మపైనే ఆధారపడి వున్నదని అర్థమౌతున్నది. అందుకే అహంకారానికి అస్థిత్వమే కనబడదంటారు శ్రీ రమణమహర్షి.

అసలు లేకున్నా ఉన్నట్లు కనిపించే అహంకారం ఒక్కటి తప్ప త్యజించటానికి ఏదీ కనపడదు. మరి కనిపించనిదాన్ని త్యజించడం ఎలా? పరమాత్మ చరణ సన్నిధిలో శరణాగతి పొందడమే దీనికి మార్గం.

తేరీ ఇచ్ఛా హోతాహై జబ్ ప్రీతమ్ దిన్ రాత్
తో మేరీ ఇచ్ఛాకర్‌నేకే అబ్ రహీ కోన్‌సీ బాత్।
తేరీ ఇచ్ఛామే ప్రభో హై మేరా కల్యాణ్
మేరీ ఇచ్ఛా మత్‌కరో కె మై మూరఖ్‌నాదాన్॥

నీ ఇచ్ఛతోనే ఈ చరాచర జగత్తులోకి ప్రతి కదలిక ప్రవేశింప బడుతున్నప్పుడు, ఓ పరమాత్మ! నేను ఇచ్ఛగించడంవల్ల (కోరడంవల్ల) జరిగేదేమిటి? ఓ దయానిధీ! నీ ఇచ్ఛలోనే నా కల్యాణం (శుభం) దాగి వున్నది. పసివాడిని, అమాయకుణ్ణి, మూర్ఖుణ్ణి అయిన నా ఇచ్ఛగాక, సర్వజ్ఞుడవు సర్వశక్తిమంతుడవు క్షేమకారకుడవైన నీ ఇచ్ఛే విజయవంతమగుగాక!

## 97. భారత సావిత్రీ స్తోత్రము

మహాభారతంలోని స్వర్గారోహణపర్వంలో ఐదవసర్గ చివరిలో ఈ భారత సావిత్రీస్తోత్రం కనిపిస్తుంది. ఇందులో ఉన్నవి మొత్తం అయిదే శ్లోకాలు. మొదటి శ్లోకం, అనంత కాలప్రవాహంలో గానుగెద్దులాగా జీవుడు నిరంతరం అజ్ఞానస్థితిలో మళ్లీ మళ్లీ ఏం చేస్తున్నాడో వివరిస్తుంది. రెండవ శ్లోకంలో, అవే పరిస్థితులు, సుఖదుఃఖాల మధ్యన జ్ఞాని అస్పర్శయోగంతో ఏవీ అంటక ఎలా జీవిస్తున్నాడో వివరించబడింది. మూడు, నాలుగు శ్లోకాలలో ఆ జ్ఞానియొక్క స్థితిని చేరడానికి కావలసిన స్వధర్మాచరణ ఏ విధంగా సాధనగా ఉపయోగపడుతుందో చెప్పారు. ఐదవ శ్లోకంలో ఫలశ్రుతి వివరించబడింది. దీనిని నేను యథాశక్తి వివరించ ప్రయత్నిస్తాను.

**1. ఇదీ పరిస్థితి :**

**శ్లో॥ మాతా పితృ సహస్రాణి, పుత్ర దార శతానిచ।**
**సంసారేష్వనుభూతాని, యాంతి యాస్యంతి చాపరే॥**

వర్తమానకాలంలో ప్రతి జీవికి ఒక సంసారం గోచరిస్తున్నది. అందులో భార్యాపుత్రులు, తల్లిదండ్రులు, ఇల్లు వాకిలి, తోట దొడ్డి, భూమి పుట్ర, ధనధాన్యం మొదలైనవన్నీ అనుభవింపబడుతున్నాయి. అలాగే గడిచిపోయిన (భూత)

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


కాలంలో అనేక వేలసార్లు ఇవన్నీ అనుభవించాడు. అలాగే రాబోయే (భవిష్యత్) జన్మలలో కూడా అనుభవించగలడు.

ఏకకణ జీవినుండి మొదలైన సృష్టి, ప్రకృతి పర్యవేక్షణలో అచేతనం వికాసం పొందుతూ వచ్చింది. ఆ వికాసం యొక్క ఫలితమే మానవుడు. అంటే రాళ్లకన్నా చెట్లు, చెట్లకన్నా జంతువులు, జంతువులకన్నా మనుష్యులు ఎక్కువ వికాసాన్ని పొందారు. కానీ ఇదంతా మనిషి ప్రమేయం లేకుండానే ప్రకృతివల్లే జరిగిపోయింది. ఈ అచేతన వికాసం ఇక్కడితో ఆగిపోయింది (unconscious evolution ends with man). ఇక చేతన ప్రగతీ వికాసం ప్రారంభం కావాలి. అయితే ఈ వికాసం ఏ వ్యక్తి అయితే కోరుకుంటాడో అతడే పొందగలడు. ప్రకృతి కోతినుండి మనిషిని తయారుచేసినప్పుడు ఆ కోతులయొక్క ఇష్టానిష్టాలు అడగలేదు. అనివార్య స్థితిలో సహజంగా (యాంత్రికంగా) ఈ వికాసం జరిగింది. కానీ మనిషి ఇప్పుడు దైవత్వాన్ని లేదా బుద్ధత్వాన్ని పొందాలి అంటే ముందు అందుకు అతడు ఇష్టపడాలి.

జీవితం అంటేనే కదలిక (Life means movement). మనం ఉన్నచోటనే ఉండవచ్చు, అప్పుడు మనను జీవచ్ఛవాలు అనవలసివస్తుంది. ఈ ప్రగతి విషయం తెలిసినా తెలియకపోయినా, చేతనస్థితిలోకి, దైవత్వంలోకి, బుద్ధత్వంలోకి ఎదగాలి అనే కోరిక అంతర్గతంగా అందరు మానవులలోనూ ఉంటుంది. దానిచే ప్రేరేపించబడే కొందరు మత్తుమందులు స్వీకరిస్తారు, కొందరు కామోపభోగం చేస్తారు, కొందరు విపరీతంగా పరిశ్రమిస్తారు. వీటన్నిటిలోనూ శరీర తాదాత్మ్యం కొద్దిసేపు లేకుండా (శరీరం ఉన్నట్లు గుర్తుండదు) పోతుంది. కానీ ఇది క్షణికం. ఆ క్షణంలో శరీరరహిత స్థితిలో పొందిన ఆనందాన్ని పొందటం కొరకు మళ్లీ మళ్లీ ప్రయత్నిస్తారు. ఇలా మానవులు చేసే ప్రయత్నమే ఈ శ్లోకంలో వివరించ బడింది. ఇలా గానుగెద్దులా ఇళ్లూ, వాకిళ్లు, భార్యాపిల్లలు మొదలైనవాటిద్వారా పరమానందాన్ని పొందుదామని చూసి, ఒక జన్మలో అది దొరకకున్నా ఇంకో జన్మలో కూడా ఈ మార్గంలోనే ప్రయత్నిస్తూ, పుడుతూ, చస్తూ చస్తూ పుడుతూ ఉన్నారు. కానీ మరి ఇన్నిసార్లు ప్రయత్నించినా మనకు వీటిద్వారా శాశ్వత ఆనందం లభించలేదు అంటే ఇది ముఖ్యం కాదేమో అని ఆలోచించి, వాటిని విడిచి, ఉన్నత మార్గాలను మాత్రం అన్వేషించడం లేదు.

పశువులన్నీ నైసర్గికస్థితిలో, అంటే ప్రకృతికి అనుకూలంగా ఉన్నాయి. ఇలా అవి ఎందుకున్నాయంటే అవి అలా ఉండకుండా వ్యతిరేకించడానికి స్వాతంత్ర్యము ఇవ్వబడలేదు. మనిషికి ఈ స్వాతంత్ర్యము ఇవ్వబడింది. కానీ ఈ స్వాతంత్ర్యము ప్రకృతిని వ్యతిరేకించడం కొరకు కాదు. స్వాతంత్ర్యం ఇవ్వబడిన మనిషి కూడా

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


ప్రకృతినే అనుసరిస్తే ఇక మరి అతడికీ పశువుకూ భేదం ఏముంటుంది? అంటారు కొందరు. ఏమీ లేక అడుక్కుంటున్న బిచ్చగాడికీ, అన్నీ ఉండి కూడా వాటిని విడిచి భిక్షాపాత్ర చేబూనిన బుద్ధుడికీ ఎంత భేదం ఉంది? బుద్ధుడు తన బికారిత్వాన్ని స్వేచ్ఛగా స్వీకరించాడు. బుద్ధుడి బికారిత్వంలో సమృద్ధి ఉంది. బికారియొక్క బీదరికంలో రిక్తత ఉంది. బుద్ధుడి బికారిత్వం సామ్రాట్ స్థితి తరువాత వచ్చిన అవస్థ. కానీ బికారి ఇంకా సామ్రాట్‌ను కావాలి అని కలలు కంటున్నాడు. వాడి ఈ కోరికల కారణంగా బుద్ధుడెరిగిన జీవనసత్యాన్ని తెలుసుకోలేడు. వాడి తరువాత సామ్రాట్ స్థితిలో సమస్తభోగాల లంపటంలో ఉన్న రాజులు, భోగులు కూడా ఈ స్థితిని పొందలేరు. మళ్లీ ఇవన్నీ ప్రగతిలోని మూడు మెట్లు.

బుద్ధత్వం పొందిన మహాత్ముడు ముందున్నాడు. ఆ తరువాత ఉన్నాడు సంసారియైన మానవుడు. వాడివెనుక ఉన్నది పశువు. ఈ మధ్యలో ఉన్న సంసారే చస్తూ పుడుతూ బాధలు అనుభవిస్తున్నాడు. ఈ బాధలు పశువుకు లేవు. మహాత్ముడికి కూడా లేవు. ఈ మధ్యలో ఉన్న మానవుడు శాంతిని పొందాలంటే రెండు మార్గాలు. తిరిగి వెనక్కు జారి పశువుగా మారవచ్చు, అచేతనుడవవచ్చు. చాలామంది ఇలాగే మత్తుమందులు, కామం మొదలైనవాటి ద్వారా శాంతిని పొందుతున్నారు. ఒక పదిమంది మిత్రులు కూర్చుని త్రాగడం మొదలుపెడితే, ఒకగంట తర్వాత వారినుండి సభ్యత పారిపోతుంది. కండ్లలో బాధ్యతల కష్టాల బరువు దిగిపోతుంది. శరీరం పులకరిస్తుంది. మాటలలో ప్రేమ ఉప్పొంగుతుంది. ఇక ఎగిరి నృత్యాలు చేస్తారు, పాడతారు, కాసేపయ్యాక పశువులలాగే తన్నుకుంటారు.

ఇక శాంతికి రెండవమార్గం ధ్యానం. దీనిగుండా వచ్చినవాడు మహాత్ముడౌతాడు. ఇతడికి కూడా అదే స్థితి వస్తుంది. కండ్లలో తాగినవాడి మత్తు ఉంటుంది. పశువుల కండ్లలో ఉండే సరళత, నిర్దోషత ఉంటుంది. కానీ ఆయన త్రాగలేదు, పశువు అంతకన్నా కాదు. పశువు, త్రాగుబోతు అచేతన స్థితిలో ఉన్నారు. ఎక్కడ ఉన్నారో, ఎందుకున్నారో తెలియదు. కానీ మహాత్ముడు చేతనస్థితిలో ఆ ఆనందాన్ని అనుభవిస్తాడు. జాగృతుడైన ఈయన అహంకారిని దాని వికృతులను విడిచాడు, దానినుండి వచ్చే ఉపద్రవ కలహాన్ని త్యాగం చేశాడు.

మానవులు కొందరు ప్రకృతి తనకిచ్చిన స్వాతంత్ర్యాన్ని అనుభవించలేక ఇలా విడిచి మళ్లీ కృత్రిమమార్గాలద్వారా పశువులవుతుంటే, మరికొందరు ప్రకృతిని వ్యతిరేకించి, చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తూ, మానవజాతి వినాశనానికి కారకులౌతున్నారు. ఇది అజ్ఞాన మానవుల స్థితి. ఇక ధ్యానమార్గంలో శాంతిని పొందిన

మహాత్ముడు ఈ సంసారంలో మనతోపాటు ఉంటూనే ఎలా జీవిస్తున్నాడో ముందు వివరిస్తున్నారు.

**2) ఇలా కూడా ఉండవచ్చు :**

**శ్లో॥ హర్షస్థాన సహస్రాణి భయస్థాన శతానిచ ।**
**దివసే దివసే మూఢ మా విశంతి న పండితమ్ ॥**

మూర్ఖుడి జీవితంలో ప్రతిదినం అనేక వేలరకాల హర్షస్థానాలుంటాయి. అంటే సుఖవిషయాలను చూచి పొంగిపోతూ ఉంటాడు. అలాగే అనేక వందలసార్లు భయపడుతుంటాడు. పండితుడు (జ్ఞాని) అయినవాడి హృదయంలో ఈ ఒడుదుడుకులు ఉండవు.

దుఃఖం కావాలని ఎవరూ కోరుకోరు. అయినా జీవితంలో దుఃఖం అనివార్యం. సుఖం కావాలని అందరూ కోరుకుంటారు. అందుకే దుఃఖం, సుఖం ముసుగులో వచ్చి చేరుతుంది. ఇంకా జాగ్రత్తగా పరీక్షిస్తే మనకు ఇంకో విషయం అవగతమౌతుంది. అదేమిటంటే దుఃఖానికి వేరుగా అస్తిత్వం లేదు. అది సుఖంయొక్క ఛాయ. ఇంకా లోతుగా పరీక్షిస్తే, సుఖాలలోకి తొంగిచూస్తే, కనిపించేవన్నీ దుఃఖాలే. చేపలు పట్టేవాడి గాలానికి గ్రుచ్చి ఉన్న ఎరలాంటిది సంసారంలో సుఖం.

ఎవడైతే సుఖాన్ని కోరాడో, వాడికి దుఃఖం లభిస్తే, ఇక వాడు ఉద్విగ్నుడు కాడా? నిజానికి సుఖం కూడా ఉద్విగ్నతే. సంసార సుఖదుఃఖాల రెంటిలోనూ మనస్సు కంపిస్తుంది. లాటరీలో లక్షలు బహుమతి వచ్చి, అది తీసుకువచ్చిన సంతోషం తట్టుకోలేక, గుండె ఆగినవారు ఎందరో ఉన్నారు. అసలు దుఃఖాన్నయినా తట్టుకోగలం కానీ సుఖం మామూలు స్థాయిని మించి లభిస్తే అసలు తట్టుకోలేము. కారణం ఏమిటంటే దుఃఖం అనుభవించటం మనకు బాగా అలవాటయ్యింది. విపరీతమైన సుఖం ఎప్పుడోగాని రాదు ; అలవాటులేని సుఖం వస్తే మనం తట్టుకోలేము. పైగా ఇంకో విషయం : దుఃఖం అనుభవించేటప్పుడు రేపైనా సుఖం అనుభవించవచ్చు అనే ఆశ ఉంటుంది. ఆ ఆశలో మనం దుఃఖాన్ని తట్టుకోవడానికి సంసిద్ధమౌతాము. సుఖం అనుభవించేటప్పుడు ఇక భవిష్యత్ ఆశ ఏది? భవిష్యత్తు లేని జీవనం తట్టుకోలేడు, ఈ గుండె అందుకే ఆగిపోతుంది.

సుఖదుఃఖాలు రెండూ ఉత్తేజనలే అయినప్పుడు, సుఖాలను దుఃఖాలుగానూ, దుఃఖాలను సుఖాలుగానూ మార్చవచ్చు. మొదటిసారిగా మనిషి సారాయి త్రాగినప్పుడు అది రుచికరంగా ఉండదు. మిత్రుల వత్తిడితోనో, అందరికీ నచ్చినది తనకు నచ్చలేదు అనే ధైర్యం లేకో కండ్లు మూసుకొని గుటక వేస్తాడు. ఎంతో చేదుగా అనిపించిన ఆ విస్కీ పోనుపోను రుచికరంగా అనిపిస్తుంది. అలాగే

WWW.MOHANPUBLICATIONS.COM

సిగరెట్ కూడా ముందు నరకప్రాయంగా అనిపించింది తర్వాత సుఖంగా అనిపిస్తుంది. ఈ రెండు విషయాలలోనూ దుఃఖం సుఖంగా మారడం చూశాం. అలాగే సుఖం దుఃఖంగా మారడం ఎలాగోచూద్దాం. ప్రేమగా మిమ్మల్ని ఒక గొప్ప వ్యక్తి కౌగలించుకుంటే మీరు ఎంతో సుఖం అనుభవిస్తారు. కానీ అదే వ్యక్తి తన కౌగిలి పట్టు విడవకుండా అలాగే పదిపదిహేను నిముషాలు నిలుస్తే భరించడం అసంభవమౌతుంది. సుఖ ఉత్తేజనలు పరిచయమైనప్పుడు దుఃఖాలు గానూ, దుఃఖ ఉత్తేజనలు పరిచయమైనప్పుడు సుఖాలుగానూ మారుతాయి. కనుక లోతుగా చూస్తే ఈ రెండూ ఒకటే. మన మనోభావాలలోని మార్పు కారణంగానే ప్రపంచం ఈ రెండు రకాలుగా కనిపిస్తుంది.

ఈ సుఖదుఃఖాలనే ఉత్తేజనలు సంపారి అయిన ఈ మానవుడు ఒక్క రోజులోనే క్షణక్షణం వందలసార్లు వేలసార్లు అనుభవిస్తాడు. ఈ విధంగా ఉత్తేజంలోనే వాడికి జీవితం గడిచిపోతుంది. ఇక వాడికి శాంతి ఏది? కానీ జ్ఞానికి ఇవేవీ ఉండవు. ఈ ఉత్తేజాలు లేనివాడు జ్ఞాని అని కానీ, అవి వదిలేస్తే జ్ఞాని అవుతాడనిగానీ ఇక్కడ అర్థం కాదు. లోపల జ్వరం ఉంటే బయట శరీరం వేడిగా ఉంటుంది, అనేది ఒక సూచన, అది ఒక ఇంగితం. అంతమాత్రాన బయట వేడి తగ్గించడానికి మంచునీళ్లలో స్నానం చేయిస్తే జ్వరం పోకపోగా ప్రాణంపోయే ప్రమాదం ఉంది. అలాగే ధ్యానంలో బ్రహ్మానుభూతి పొందిన మహాత్ముడు సుఖదుఃఖాలయొక్క ఒడిదుడుకులకు లోనుకాడు.

ఇంకొక విషయం - జ్ఞాని కూడా మనతోబాటు ఇక్కడే ఈ ప్రపంచంలోనే జీవిస్తున్నాడు. కనుక మనలాగే ఆయనకు కూడా కష్టాలు తప్పవు. ఆయనకు కూడా ముల్లు గుచ్చుకుంటుంది ; వాతావరణం మారితే జలుబు చేయవచ్చు, జ్వరం రావచ్చు ; ఆయన ఇల్లు తగలబడవచ్చు. ఆయన కుమారుడు చనిపోవచ్చు. ఈ విధంగా మనకు వచ్చే కష్టాలన్నీ ఆయనకు కూడా వస్తాయి. కష్టం అనేది తథ్యం. మనం దానికి ఇచ్చే వ్యాఖ్య మాత్రం దుఃఖం. ఈ దుఃఖమనే వ్యాఖ్యానం జ్ఞాని ఇవ్వడు. కష్టం బయటినుండి వస్తుంది, దుఃఖవ్యాఖ్య లోపలినుండి మనస్సు ఇస్తుంది.

ఒక యువకుడు ఫుట్‌బాల్ ఆటలో పాల్గొన్నాడు. అతడి కాలికి పెద్ద గాయం అయింది. దానినుండి రక్తం స్రవిస్తోంది. చూచేవారందరికీ ఈ గాయం కనిపిస్తోంది కానీ అతడికి ఈ సంగతే తెలియదు. మొత్తం ఆట అంతా అయిన తరువాత అతడు కాలు పట్టుకుని కూర్చుంటాడు. ఇంత వరకు పరుగులు పెట్టిన ఆయనకు, ఇక నడవడం కూడా అసంభవమౌతుంది. ఇందుకు కారణం ఏమిటి? దెబ్బ తగిలితే ఆ సూచనను కాలు మనస్సు వరకు పంపలేదా? పంపింది

WWW.MOHANPUBLICATIONS.COM

కానీ మనస్సు ఆటలో నిమగ్నమై వుంది కనుక సమాచారం విని పట్టించుకునే వ్యక్తి అక్కడ లేడు. ఆట అయిన తరువాత గానీ మనస్సు ఈ విషయం వినలేదు. అలాగే మహాత్ముడి మనస్సు పరతత్వంలో (తన స్వరూపంలో) తన్మయత్వం చెందుతూ, తాను కరగిపోయి వుంటుంది. ఆయన అహంకార రహితుడు. 'నేను' అనే అహంకారం ఆయనలో చనిపోయింది. ఇక ఈ కష్టాలు, సుఖాల గోడు వినేదెవరు?

ఇదీ జ్ఞాని ఈ ప్రపంచంలో జీవించే విధానం. భారతం దృష్టిలో తక్కినవారంతా మూర్ఖులే. లౌకికమైన విద్యలు ఎన్ని నేర్చి, వారు ఎంత మహోత్కృష్టమైన పదవులలో ఉన్నప్పటికీ, పిహెచ్.డి.లు చేసినవారైనా, శాస్త్రజ్ఞులైనా అంతా మూర్ఖులే.

మరి మేమెలా జ్ఞానులం కాగలం అన్న ప్రశ్నకు జవాబు చెబుతోంది భారతం.

**3) ఇది దానికి మార్గం :**

**శ్లో॥ ఊర్ధ్వ బాహుర్విరౌమ్యేషనచ కశ్చిచ్ఛృణోతి మే ।**
**ధర్మాదర్థశ్చ కామశ్చ సకిమర్థం న సేవ్యతే ॥**

**శ్లో॥ న జాతు కామాన్న భయాన్నలోభాత్**
**ధర్మం త్యజే జ్జీవితస్యాపి హేతోః ।**
**నిత్యో ధర్మః సుఖ దుఃఖేత్వ నిత్యే**
**జీవోనిత్యః హేతురస్యత్వ నిత్యః ॥**

సాధారణ మానవులకు అర్థకామాలలో ఆసక్తి మెండు. వ్యాసభగవానులు చేతులెత్తి "ధర్మాచరణంవల్ల మీరు కోరే అర్థ కామాలు సిద్ధిస్తాయి. నా మాట ఎవరూ వినడం లేదు. వాటి సంపాదన కొరకు లౌకిక ఉపాయాల నాశ్రయిస్తున్నారే గాని ధర్మాచరణం చేయడం లేదు'' అని పెద్దగా చెబుతున్నారు.

ధర్మము నిత్యమైంది ; దానివలననే మోక్షసుఖం లభిస్తుంది. సుఖదుఃఖాలు (అన్ని ద్వంద్వాలు) అనిత్యాలు కనుక కామంవల్ల గానీ, భయంవల్లగానీ, లోభంచేతగానీ, ఆఖరుకు జీవితం కొరకైనా ధర్మాన్ని విడనాడకూడదు. జీవుడు నిత్యుడు, జీవత్వానికి కారణమైన అజ్ఞానము అనిత్యమైంది. అనిత్యమైన అజ్ఞానం నశించడానికి, శాశ్వతమైన ఆత్మను గ్రహించడానికి, ధర్మాచరణం అవసరం.

ధర్మం అన్న పదానికి అనేక అర్థాలున్నాయి ; వ్యవహార ధర్మం, కులధర్మం, మతధర్మం, రాజధర్మం, సేవకధర్మం మొదలైనవెన్నో. కానీ ఇవేవీ నిత్యధర్మాలు కావు ; నిరంతరం మారుతూనే వుంటాయి. వ్యాసులవారు అందుకే స్పష్టంగా ఇక్కడ "నిత్యమైన ధర్మం, మోక్షాన్ని ఇస్తుంది'' అంటే అన్ని బంధాలు తెంచుతుంది

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


అంటారు. అన్ని బంధాలు తెంచేదయితే మరి వ్యవహారం దెబ్బతింటుందేమో అంటే, కాదు వ్యవహారం అంతా అర్థకామాలపైన ఆధారపడి ఉంది, ఆ రెండూ కూడా నిత్య ధర్మాచరణవల్లే సమకూరుతాయి అంటారు.

"స్వధర్మం" అంటే 'స్వ' స్వరూపధర్మం. దీనిని విడవకుండా ఉండటం, ఇంకొకరిని కాపీ కొట్టకుండా ఉండటం, ప్రకృతితో పునరుక్తి లేదు. వివేకానందుడి లాగా అవుదామని చూడటం మూర్ఖత్వం. నిన్ను పరమాత్మ పుట్టించింది నీలా ఉండటం కొరకేగాని ఇంకొకరిలా ఉండటం కొరకు కాదు. "స్వతో రంజయతి శ్రోతృ చిత్తం సస్వరం ఉచ్యతే" - స్వ-స్వకీయంగా, రం-రంజించేది , కాన స్వరం అన్నారు. ఎవరి స్వరం వారిది. అంటే ఎవరి సంస్కారాలు వారివి. వానినిబట్టి కోరికలు, కోరికలనుబట్టి ఉద్రేకాలు అలజడులు, వాటినిబట్టి కకర్మలు నడుస్తాయి. అలా బ్రతకడంలోనే తృప్తి, శాంతి, ఆనందం - అంతేగాని ఇంకెవరినో చూచి అలా బ్రతుకుదామని ప్రయత్నించడంలో తృప్తి, శాంతి లేదు.

మనం ఎక్కడికన్నా వెళ్లాలంటే మనంగానే వెళ్లగలం గానీ ఇంకో మనిషి రూపంలోనో వేషంలోనో వెళ్లలేము. అక్కడకు వెళ్లాక 'స్వ' అంతరించవచ్చు. అది పరతత్వంలో విలీనం కావచ్చు. కాని అప్పటివరకు 'స్వ' ఉంటుంది. ఇది ఉన్నంతవరకు 'పర' ఉంటుంది. ఈ రెండూ ఒకదానిలో ఒకటి సమాహితమైన రోజు శాశ్వతధర్మం ఆవిర్భవిస్తుంది. అదే సనాతనం. అది సాగరం లాంటిది. మనం ఇంకా నదులం. ఈ నదిలాగే మనం సముద్రం చేరాలి అంటున్నారు వ్యాసులవారు. నీ మార్గాన్నే వెళ్లు, ఇంకొక నదిమార్గాన్ని అనుసరిద్దామని చూడకు. పరధర్మంలో బ్రతకడం కన్నా స్వధర్మంలో చావడం మేలు.

స్వరూపానుసంధానానికి, మీ స్వరూపాన్ని చేరుకోవడానికి మీ స్వధర్మానికి మించిన సాధన మరేదీ లేదు. మీ ధర్మానుసారమైన పనే మీరు చేస్తున్నట్టయితే, అందులో మీ మనస్సు లయం అవుతుంది. శరీర తాదాత్మ్యం (శరీర స్ఫురణ) ఉండదు. ఆ పనే మీకు సాధన అయ్యి మీకు సమాధిని ఇస్తుంది. బొమ్మలు దించుతూ సమాధి పొందిన చిత్రకారులు, నృత్యం చేస్తూ సమాధిని పొందిన నృత్యకారులు, ప్రయోగశాలలో ప్రయోగాలు చేస్తూ సమాధి పొందిన శాస్త్రజ్ఞులు ఎందరో ఉన్నారు. ఏ పనైనా సమగ్రంగా ప్రాణాలన్నీ అందులో పెట్టి మనస్ఫూర్తిగా శక్తినంతా పణంగా పెట్టి స్వధర్మాన్ని నిర్వర్తిస్తే, అక్కడే స్వరూపప్రాప్తి కలుగుతుంది.

బాగ్ మే లగ్‌తా నహి సరాహోసే ఘుబ్‌డాతాహై జీ,
అబ్ కహాలే జాకే బైఠే ఐసే దీవానే కో హమ్.

ఈ మనస్సు, పూదోటలో ఆహ్లాదితం కాదు. పోనీ శ్మశానంలో కూచుందామంటే భయమవుతుంది అంటుంది. ఈ పిచ్చి మనసును ఎక్కడకు తీసుకువెళ్లి కూర్చోబెట్టాలి?

ధ్యానం చేద్దామంటే మనస్సు నిలవదు, మనస్సు ఏకాగ్రం అయ్యే ఉపాయం ఏదైనా చెప్పండి అని అడుగుతుంటారు చాలామంది. విచిత్రమైన విషయం ఏమిటంటే, మనస్సు లేనిచోటే (లయమైన చోటే) మనం ఏకాగ్రం అవుతాము. మనం ఏదైనా పనిలో పూర్తిగా సంలగ్నమై పోయినప్పుడు మనోరహితస్థితికి చేరుకుంటాము. మనోతన్మయతయొక్క పరిణామమే ఏకాగ్రత. అంతేగాని ప్రయత్నం ద్వారా బలవంతంగా దానిని ఏకాగ్రం చేయలేము. ఏ పనిలోనయితే బలవంతపెట్టవలసిన అవసరం లేకుండా మనస్సు లయం అవుతూ ఉంటుందో అదే స్వధర్మం. అక్కడ మనస్సు తన్మయతలో మునిగి లుప్తమైపోతుంది. అదే మనస్సు ప్రకటమైనప్పుడు మాత్రం అనేకాగ్రంగానే ప్రకటమౌతుంది. ప్రకటమైన వ్యావహారికమైన మనస్సు ఏదీ ఇంతవరకు ఏకాగ్రమైనది లేదు. చేసే పనిని మనసారా ప్రేమించినప్పుడు రసోత్పత్తి అవుతుంది. ఈ రస పరిణామమే ఏకాగ్రత. "రసోవై సః" - ఆ పరమాత్మ రసస్వరూపుడు ; నవరసాలు ఆయనలో ఉన్నాయి. ఏ మార్గంగుండానైనా, ఏ పనిలోనన్నా రసోత్పత్తి అయినప్పుడు, ఆయనకు మనం చేరువవుతాము. మన స్వరూపమైన ఆయనను పొంది ఆ ఆనందానుభూతిలో మునిగి తేలుతాము.

"ఖా ఊం - పీ ఊం సోసేవా, ఉఠూం, బైఠూం సోపరికమా" - భోజన పానాదులే పరమాత్మసేవ. నేను లేచి కూర్చోవడాలే పరమాత్మకు ప్రదక్షిణలు. ఈ ప్రపంచంలో మనకు రసోత్పత్తి కలిగించని పని ఏదీ కూడా ఉత్తమమైంది కాదు. ఆ పని ఎంత గొప్పదయినా అది విసర్జించవలసిందే. గోరాకుంభార్, రైదాసుల లాంటి మహాత్ములకు కుండలు చేయడం, చెప్పులు కుట్టడం లాంటి మామూలు పనులే రసోత్పత్తి కారణంగా, పరమాత్మను చేరే సాధనాలై నిలిచాయి.

రస సిద్ధాంతంలో పనియొక్క ఫలితానికి ఏ మూల్యమూ లేదు, చేసే పనిలోనే మూల్యం ఉంది. పని చేసేటప్పుడు కలిగే తృప్తే దాని మూల్యం. పనిలో ఈ తృప్తి లభించనంతవరకు, దానివల్ల కోట్లకొద్దీ రూపాయల లాభం వచ్చినా కూడా అది వ్యర్థమే. మనం ప్రజలకు ఏకాగ్రత నేర్పాల్సిన పనిలేదు. రసాస్వాదన నేర్పాలి. వారి ధర్మానికి సరిపోయే రసమార్గం చూపగలగాలి.

"రథబాయిల్డ్" ప్రపంచ ప్రఖ్యాత ధనికులలో ఒకడు. ఆయన తన ఆత్మకథలో ఇలా వ్రాస్తాడు - "ఒక బిచ్చగాడు వచ్చి ఉదయం ఐదుగంటలకే కాలింగ్‌బెల్ నొక్కాడు. మంచి నిద్ర చెడిపోవడంతో నాకు చాలా కోపం వచ్చింది. సామాన్యంగా దానం కొరకు వచ్చినవారిని ఎవరినీ నేను కాదనను. కానీ దానానికి ఇది సమయం కాదు కదా! అన్నాను. అప్పుడా బిచ్చగాడు మీరు బ్యాంకింగ్ వ్యాపారం చేస్తారు, అందులో మీకెవడన్నా సలహా యిస్తే స్వీకరిస్తారా? స్వీకరించరు

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


కదా! అలాగే ఇది (అడుక్కోవడం) మా వ్యాపారం. అందులో సమయాసమయాల గురించి మీ సలహా నేనెందుకు స్వీకరించాలి? వెంటనే నేను లైటువేసి అతడి ముఖం చూచాను. ఆ ముఖంలో కాంతి బికారిది కాదు, సామ్రాట్టుది. నిజమే, నాకు అనుభవం లేని విషయంలో నేను ఎలా సలహా ఇవ్వగలను? దానం ఇస్తే ఇవ్వాలి లేదా వెళ్లమనాలి అనుకున్నాను". ఇది మనస్ఫూర్తిగా తనకు నచ్చిన పనిని (స్వధర్మం) చేయడం వల్ల కలిగే రసోత్పత్తి.

ఈ విషయమే ఇక్కడ రెండు శ్లోకాలలో వ్యాసభగవానులు వివరిస్తున్నారు. అర్థం, వ్యక్తి ఆకలిని తీరుస్తుంది. కామం సమష్టి ఆకలిని తీరుస్తుంది. తిండి తినకపోతే వ్యక్తి బ్రతుకడు (అందుకు ధనం కావాలి). కామం లేకపోతే సంతానోత్పత్తి ఉండదు కనుక జాతి మనుగడకు ఇవి అవసరం. కానీ ఈ రెండు అవసరాలు ఒక్క మనిషికే కాదు, సమస్త ప్రాణులకు ఉన్నాయి. అన్ని ప్రాణులకు ఇవి సమకూరుతూనే ఉన్నాయి. ఒక్క మానవుడు తప్ప ఏ ప్రాణీ ప్రత్యేకంగా ఈ రెంటి పూర్తికొరకు ఆరాటపడి, ఆతృతపడి, తలబద్దలు కొట్టుకుని, శక్తికి మించిన శ్రమ చేసి, మోసం దగా కుట్రలతో ఏడు తరాలకు సరిపోయే ధనం సంగ్రహించి వీలైనంతమంది స్త్రీలను కట్టుకోవడం లేదు. "స్వే స్వే కర్మణ్యభిరతః" - ప్రతి ప్రాణి తన ధర్మాచరణలో ఉంటే, ఈ రెంటికొరకు లౌకిక ఉపాయాలను ఆశ్రయించవలసిన అవసరమే రాదు.

లౌకికులైన సంసారులేమిటి, ఈ నగ్నసత్యాన్ని స్వస్వరూప అనుసంధానం కొరకు అన్నీ విడిచిన సాధువులు కూడా గ్రహించలేకపోతున్నారు. వారి ఆలోచనలు కూడా ఈ రోజు పరమాత్మ పైన ఉండటంలేదు. రేపు ఆశ్రమం నడపటం కొరకు కావలసిన ధనరాశిపైన ఉంటున్నాయి. "యోగక్షేమం వహామ్యహమ్" అన్న భగవద్వాక్యం కేవలం పారాయణానికే ఉపయోగిస్తున్నారు. దానిపై విశ్వాసం చాలా కొద్దిమందికే ఉంది. అందుకే వ్యాసభగవానుడు చేతులెత్తి మరీ గట్టిగా చెబుతున్నాడు. మీరు మీ స్వధర్మాచరణలో మునగండి, మీ యోగక్షేమాలు చూచే బాధ్యత పరమాత్మది. అర్థకామాలకు లౌకికమైన కపట యంత్రాంగాన్ని ఆశ్రయించకండి.

ఇక నాలుగవ శ్లోకంలో స్వధర్మాలను విడిచి, ధర్మచ్యుతులయ్యే కారణాలు వివరించి, వాటిని విడవమంటున్నారు వ్యాసభగవానులు. కామం, భయం, లోభం, ప్రాణహాని కేవలం ఈ నాలుగు కారణాలు లేదా వీటిలో ఏదో ఒక్క కారణంచేత ప్రజలు స్వధర్మం విడుస్తారు.

ఉన్నతంగా ఉన్న ఇతరులతో పోల్చుకున్నప్పుడు మనయొక్క నిమ్నత బయటపడుతుంది. అప్పుడు ఇంకా సంపాదించాలనీ, ఆర్థికంగానూ, సాంఘికమైన

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


గుర్తింపులోనూ, రాజకీయంగానూ, వారికన్నా ఉన్నతంగా ఎదగాలనే కోరిక (కామం) కలుగుతుంది. అందుకొరకు అధర్మ ఆచరణ ప్రారంభమౌతుంది. ధర్మాచరణలో కేవలం అవసరాలు మాత్రమే తీరుతాయి. ప్రకృతి సంగ్రహానికి అవకాశం ఇవ్వదు. అందుకే గొంతెమ్మకోరికలున్నవారు అధర్మాచరణలో పడతారు.

ఇక భయం ముఖ్యంగా రెండు రకాలుగా ఉంటుంది. భవిష్యత్తుపై భయం లేదా ఇతరుల నుండి భయం. ఆఫీసులో ఆఫీసర్ లంచగొండి అయితే అతడు చేయమన్న పనులు అధర్మమైనా ఉద్యోగం పోతుందన్న భయంతో ఆ పని చేయవచ్చు లేదా ప్రస్తుతం కావలసినంత ధనం ఉన్నా వృద్ధాప్యంలో డబ్బు లేకపోతే గడవడం కష్టం అనే భయంతోనూ అధర్మమార్గంలో డబ్బు సంపాదించే ప్రయత్నం చేయవచ్చు.

ఇక మూడవది లోభం. డబ్బు (సంపత్తి), వినిమయానికి పనికివస్తుందే కాని దానిని మనం తినలేము. నోట్లో, నాణాలో తిని బ్రతకలేము. వాటిద్వారా ధాన్యం, బట్టలు, ఇల్లు మొదలైనవి కొనుక్కుంటాము. ఈ సత్యాన్ని విస్మరించి నప్పుడు, జడమై మృతప్రాయమైన ధనానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. దీనినే లోభం అంటారు. దీని కారణంగా కూడా మనిషి అధర్మప్రవర్తన మొదలెడతాడు.

చివరది - మనిషి గొంతుమీద కత్తి పెట్టి కూడా అధర్మం చేయించవచ్చు. ప్రాణభీతితో ఆ ధర్మాత్ముడు ధర్మాచరణ విడుస్తాడు.

కానీ ఈ నాలుగు రకాలుగా కూడా ధర్మాచరణం విడువవద్దు అంటున్నారు వ్యాసభగవానులు. అందుకు కారణం ఈ నాలుగూ ఈ జన్మకు మాత్రమే సంబంధించినవి. జీవుడు శాశ్వతుడు ; వీడి గమ్యం తన స్వరూపాన్ని చేరుకోవడం. అశాశ్వతమైన ఈ నాలుగింటికొరకు తన శాశ్వతత్వాన్ని విడిస్తే, మొదటి శ్లోకంలో చెప్పినట్లుగా గానుగెద్దులాగా ఈ జన్మ-మరణ చక్రంలోనే పడుతుంటాడు జీవుడు. రాళ్ల సంపాదన కొరకు రత్నాలను పారేసుకునేవాడు మూర్ఖుడు కనుక శాశ్వత సత్యం కొరకు అశాశ్వతం త్యాగం చేసి స్వధర్మాచరణంలో తరించమంటున్నారు వ్యాసభగవానులు.

**4. ఇదీ ఫలం :**

**శ్లో॥ ఇమాం భారత సావిత్రీం ప్రాతరుత్థాయ యః పఠేత్ ।**
**సభారతఫలం ప్రాప్య పరం బ్రహ్మాధిగచ్ఛతి ॥**

ఈ పై నాలుగు శ్లోకాలకు భారతసావిత్రి అని పేరు. దీనిని ప్రాతః కాలంలో లేచి ఎవరు పఠిస్తారో వారు మహాభారత పారాయణ ఫలం పొందుతున్నారు. క్రమంగా పరబ్రహ్మ పరమాత్మను పొందుతున్నారు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


కేవలం ఈ నాలుగు శ్లోకాల పారాయణంవల్ల, లక్ష శ్లోకాలతో విరాజిల్లుతున్న మహాభారత ఇతిహాస పారాయణ ఫలం ఎలా లభిస్తుంది? అని కొందరు ప్రశ్నిస్తారు. అందుకు జవాబు "ఇది భారత చతుశ్లోకి, మొత్తం లక్ష శ్లోకాలలో చెప్పబడ్డ విషయంయొక్క సారం అంతా ఈ నాలుగు శ్లోకాలలో ఉంది''.

చిన్ని నా పొట్టకు శ్రీరామరక్ష, కడుపే కైలాసం, బొందే వైకుంఠం అంటూ బ్రతికే దుర్యోధన, ధృతరాష్ట్ర, దుశ్శాసనాదులు అన్ని కాలాల్లోనూ ఉన్నారు. ఈ అజ్ఞాన మానవుల స్థితి మొదటి శ్లోకంలో వివరించబడింది. వారి సమకాలంలోనే వారితోబాటే జీవిస్తున్న భీష్మ, విదుర, జనకాదులు స్థితప్రజ్ఞులై సుఖదుఃఖాలు అంటక ఉన్న మహాత్ముల విషయం రెండవ శ్లోకంలో వివరించబడింది. స్వధర్మాచరణం నుండి పడిపోకుండా అప్పటికప్పుడు శ్రీకృష్ణపరమాత్మ ద్వారా హెచ్చరించబడుతూ, ఉపదేశించబడుతూ, సాధనాపథంలో ముందుకు సాగుతున్న సాధకులైన పాండవుల విషయం మూడు, నాలుగు శ్లోకాలలో వివరించబడింది.

ఎన్ని కథలు చెప్పినా, ఎన్ని ఉపదేశాలు చేసినా, సారంగా భారతం చెప్పదలచుకున్న సత్యాలు ఇవే. ఇవన్నీ ఈ "భారతసావిత్రి''లో ఉన్నాయి. అందుకే దీని పారాయణంవల్ల, భారత ఇతిహాస పారాయణఫలం దక్కుతుంది. సాధనలో పెడితో ఇదే ముక్తికి కూడా మార్గమౌతుంది.

ఇతి శ్రీమహాభారతే శతసహస్రికాయాం సంహితాయాం
స్వర్గారోపణపర్వణి భారతసావిత్రీస్తోత్రం సంపూర్ణం

## 98. తత్వం - సత్యం

బౌద్ధిక తత్వవిశ్లేషణలు మనిషిని ఇంతవరకు ఏ గమ్యానికి చేర్చలేదు, ఇకముందు చేర్చబోవు కూడా. ఆలోచించే ప్రశ్నించే మనస్సు సత్యాన్ని పొందలేదు. అనంత కాలగమన ఒరవడిలో మానవుడు సృష్టించిన మహోద్గ్రంథాలు లెక్కించరానన్ని ఉన్నాయి. అయినా అవన్నీ కల్పనలు అనవలసివస్తుంది. అవన్నీ కనుగొనబడినవి (Discoveries) కావు, నిర్మించబడ్డవి (Invented). ప్రకృతి నుండి కనుగొన్నవి మాత్రమే సత్యాలు. మానవుడు మేధస్సుతో సృజించినవన్నీ కల్పనలు, నాశనకారకాలే. మానవుడి మేధస్సు అసంఖ్యాకంగా మతాలను, సిద్ధాంతానలు సృష్టించడంలో గొప్ప ప్రజ్ఞను చూపిస్తుంది. కానీ సత్యాన్వేషణకు ఇవేవీ పనికిరావు. ఇలా తార్కిక విశ్లేషణాసూచనా సంగ్రహంలో చిక్కుకున్న మనస్సులో ఇక జ్ఞానానికి (సత్యానుభూతికి) స్థలమేది? అందుకే అవిద్య నుపాసించేవారు (బౌద్ధిక విశ్లేషణలో మునిగినవారు) గాఢాంధకారంలోకి ప్రవేశిస్తారు

అంటుంది ఈశావాస్యోపనిషత్తు. ఎందుకంటే సంసార విషయవస్తు వాసనలు స్థూల బంధాన్ని కలిగిస్తే, తాత్విక విశ్లేషణలు మతపరపు ఆలోచనలు, భావోద్రేకపు ఆలోచనలు, సూక్ష్మ బౌద్ధిక బంధాన్ని కలిగిస్తాయి.

"తయో పక్షయాచ్ఛ" - జ్ఞానం (బౌద్ధిక విశ్లేషణ) అంతరించిన మరుక్షణం సత్య సాక్షాత్కారం అవుతుంది. రెండే మార్గాలు - ఏ విషయం గురించయినా చింతించవచ్చు లేదా అందులోకి ప్రవేశించవచ్చు. అనుభూతి వేరు, ఆలోచన వేరు. ఆలోచన మనస్సుకు, అనుభూతి హృదయానికి సంబంధించినవి. మానవుడిలో ఆలోచన పెరిగినకొద్దీ అస్థిత్వం నుండి దూరమైపోతాడు. ఎందుకంటే ఆలోచన ఎప్పుడూ భవిష్యత్తుయొక్క ఊహపైన లేదా భూత సంస్కారాల అనుభవాలపైన ఆధారపడి ఉంటుంది. ఇవి రెండూ అస్థిత్వంలో లేవు. అస్థిత్వంలో వర్తమానం పేరుతో పిలువబడే అనంతకాలం, ఈ స్థలం (ఇక్కడ) అని పిలువబడే అనంత ఆకాశం (అవకాశం) మాత్రమే ఉన్నాయి. వీటిని విడిచి ఈ కల్పితాలు, కేవల సంస్కారమాత్రమైన భవిష్యత్ భూతాలలోకి ప్రవేశించడం అంటే అస్థిత్వం నుండి దూరమవడమే. కనుక మనస్సు పరిపరివిధాల పోకుండా వర్తమాన కాలంలో ఈ స్థలంలో నిలవడమే సత్యం. ఎంత పవిత్ర గ్రంథమైనా మనను ఊహలోకి నెట్టివేసి ఈ సహజస్తితినుండి దూరం చేస్తుంది.

అయితే మతాలు, తత్వచింతనలు సత్యాన్వేషణకు వాహనాలుగా ఉపయోగపడవు, కానీ సత్యప్రాప్తి తరువాత సత్యాన్ని ఇతరులతో పంచుకోవడానికి ఉపయోగపడతాయి. కానీ అక్కడ కూడా జరిగే మంచికన్నా చెడే ఎక్కువ. ఎందుకంటే అజ్ఞానులైనా ప్రజలకు మహాత్ముడి భాష, భావం అర్థం కావడం చాలా కష్టం. ఆయన, సత్యాన్ని భాషలోకి పెట్టడానికి చేసే ప్రయత్నాన్ని ప్రజలు అర్థం చేసుకునేది తక్కువ, అపార్థం చేసుకునేది ఎక్కువ. అందుకు వారిరువురూ కారణం. అనుభవించిన సత్యాన్ని ఉన్నదున్నట్లు పూర్తిగా మాటల్లో పెట్టడం మహాత్ముడికి అసంభవం. తమ సంస్కారాలను బంధాలను విడిచి సంపూర్ణ శరణాగతితో ఆ మహాత్ముడు చెప్పేది అందుకోవడం అజ్ఞానులకు అసంభవం. ఇది ఎలా ఉంటుందంటే గుఱ్ఱమనే భాషపైన సత్యమనే రౌతును కూర్చోబెట్టి సందేశం పంపితే, శరవేగంతో గుఱ్ఱమయితే వచ్చి చేరుతుంది గానీ, దానిపైన కూర్చున్న సత్యమనే రౌతు ఎక్కడో పడిపోతాడు. తమవద్దకు చేరిన పంచకల్యాణి గుఱ్ఱం లాంటి భాషయొక్క ఒంపు సొంపులతోనే ప్రజలు తృప్తిపొంది అదే సత్యమనుకుంటారు.

భాష సత్యాన్ని ప్రకటించటానికి సాధనం కాగలదు (vehicle for expression) , కానీ సత్యోపలబ్ధికి మార్గం మాత్రం కాజాలదు (Not a means

towards the achievement of Realisation). తెలుసుకుందామని కుతూహలపడే మనస్సే సత్యప్రాప్తికి అడ్డు. ఎందుకంటే ఏమైనా తెలిసిందంటే దానితో అహంకారం పెరుగుతుంది. ఈ చెత్తంతా మనస్సులో నిండగా ఇక సత్యానికి స్థలమేది? సత్యప్రాప్తికి ఎరుక మార్గం కానీ సూచనా సంగ్రహం కాదు. మనస్సు ఖాళీ కావాలి, పరమ స్వీకారస్థితిలో అది కరగాలి.

సాధకుడు ప్రతిక్షణం తన అజ్ఞానస్థితియొక్క ఎరుకలో జాగరూకుడై నిలిచి ఉండాలి. భూత సూచనా సంగ్రహంతోనే అహంకరిస్తే, అదే సర్వస్వం అనుకుంటే తెలియని సత్యం (unknown truth) ఎలా అవగతం అవుతుంది? మొదట భూతస్మరణ వదలాలి. అంటే మతిమరపు రావాలని కాదు. అవసరమైనప్పుడు మాత్రమే స్మరించగలిగి అవసరం లేనప్పుడు భూతాన్ని ఆపి, వర్తమానాన్ని భూత సంస్కార స్మరణలతో వ్యర్థం కాకుండా ఆపగలగాలి ; భవిష్యత్తులోకి వెళ్లి పేకమేడలు కట్టకుండా చూడగలగాలి. భావి ప్రాకట్యంతో మాత్రమే భూతస్మరణ నిలిచి తక్కిన సమయాలలో అది బయటికి రాకుండా చూడాలి.

సత్యప్రాప్తి కలిగిన మహాత్ముడి వాక్కు మళ్లీ శాస్త్రమై నిలవదా? అని కొందరు ప్రశ్నిస్తారు. మహాత్ముడు దాన్ని శాస్త్రంగా మార్చడు. స్వీకరించిన అజ్ఞానులే దాన్ని అలా మార్చేది. మహాత్ములు తమ వాక్కును శాస్త్రంగా మార్చాలని ప్రయత్నించరు. ఎందుకంటే అనుభూతి (అనుభవాన్ని నకారాత్మకంగానే ) వెలువరించడం జరుగుతుంది. కాని ఉన్నదున్నట్లు ప్రతిపాదించబడదు. అంటే ఏది సత్యం కాదో చెప్పవచ్చు, ఏది సత్యమో చెప్పలేము. అనుభూతికి అందేది 'అవును', మాటలకందేది 'కాదు'. ఇంకోరకంగా చెప్పాలంటే అనుభూతికి అందే 'అవును' మాటలకందేది కాదు.

భూత సంస్కారాలలో తాదాత్మ్యం చెంది (ఏకమై) తానే ఆ సంస్కారాలు అనుకూంటూ, సుఖదుఃఖాలతో బ్రతకవచ్చు లేదా సంస్కారాలకు సాక్షిత్వం వహించి వాటినుండి విడిపోయి బ్రతకవచ్చు. ఇదే సత్యప్రాప్తికి మార్గమౌతుంది.

## 99. రబియా

సంత్ సఫియాన్, అబ్దుల్ వహీద్, హసన్ బసరీ అనే ముగ్గురు రబియాను కలవడానికి వెళ్లారు. "అమ్మా మీరు ఆనంద సామ్రాజ్య సింహాసనాన్ని అధిరోహించిన మహాత్ములు, దయచేసి మాకేమన్నా నేర్పండి" అన్నారు. ఆవిడ ఒక్కక్షణం వారి కండ్లలోకి లోతుగా చూసి, సఫియాన్‌కు ఒక కొవ్వత్తి, వహీద్‌కు ఒక సూది, హసన్‌కు ఒక తలవెంట్రుక ఇచ్చి 'అర్థం చేసుకోండి' అన్నది.

WWW.MOHANPUBLICATIONS.COM

సూఫీ సాహిత్యంలో ఈ కథకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. రబియా ఒక మర్మవాదిని. ఆవిడలో గొప్పతనం ఏమిటంటే తాను నిలబడి ఉన్న ఉన్నత శిఖరాలనుండే మాట్లాడింది కాని, అంధకారంలో సంపూర్ణం అజ్ఞానంలో మునిగి ఉన్నవారి స్థాయికి దిగిరాలేదు. అందుకే ఆవిడ చేష్టలుగానీ, జ్ఞానోపదేశాలుగానీ బుద్ధితర్కానికి అందవు.

సాధారణ మానవుడి భాషలోకి సత్యాన్ని దించడం అంటే సత్యాన్ని ఖండించటమే. సత్యంపైన అసత్యపు శబ్దాలనే పూతలు పూయక తప్పదు. అప్పుడు కూడా అవి మందుబిళ్లలే కాని పైన షుగర్ కోటింగ్ ఉంటుంది. పంచదార పూసిన బిళ్లలు నోరు చేదుకాకుండా సులభంగా గొంతునుండి జార్చవచ్చు. అందుకే సత్యం, ముందు చేదుగానూ, తరువాత తియ్యగానూ; అసత్యం ముందు తియ్యగానూ, ఆ తరువాత చేదుగానూ ఉంటుంది. సత్యం మనకు చేదుగా ఉండటానికి కారణం మనం అసత్యానికి అలవాటుపడ్డాము. అందుకే అసత్యపు మాయ మనకు నచ్చుతుంది.

ఎంతోమంది మహాత్ములు మందుబిళ్లలు మింగలేక రోగం (భవరోగం)తో బాధపడుతున్న మనను చూసి కరుణతో పంచదార పూతలు పూసి మన గొంతునుండి దిగేలా చేశారు. కానీ జరిగిందేమిటంటే మనం పంచదార చప్పరించి, నోటికి చేదు తగలగానే ఉమ్మేశాము. అందుకే మహాత్ములు చెప్పే వేదాంతంకన్నా, వారు చెప్పే కథలు, జోకులే ఎక్కువగా మనకు గుర్తుంటాయి. అంటే మనం మహాత్ములకన్నా తెలివిగలవాళ్ళంగా తయారయినాము. కానీ మన తెలివి మనకు ఉపయోగపడకపోగా హానే ఎక్కువగా చేసింది.

ఈ విధంగా కొందరు మహాత్ముల శ్రమ వ్యర్థమవడం చూసి ఇతర మహాత్ములు పంచదారపూతలేని మందుబిళ్లలాంటి జ్ఞానం ఇవ్వడం మొదలుపెట్టారు. ఇక ఇవి మనం మింగటం లేదు, కక్కటం అంతకన్నా లేదు. ఇది చేదు అని ముందే చెబుతున్నాము. కావాలనుకున్నవారే రండి, వచ్చిన తర్వాత చేదనకండి.

ఒక దృష్టితో చూస్తే పంచదార పూత పూసినవారే కరుణామయులు, తక్కినవారు కాదనిపిస్తుంది. కానీ వారికన్నా సూటిగా మందుబిళ్లనిచ్చేవారే కరుణామయులు. వీరు సత్యాన్ని అసత్యంలో ముంచినందుకు మానసిక వ్యధకు కూడా లోను కాలేదు. నిజమే కదా! చేపల బజారులో ఉన్నంతమంది రత్నాల ఆభరణాల షాపులలో ఉండరు కదా!

ధ్యానసముద్రంలోకి దూకటానికి ధైర్యం కావాలి. ఇది నిప్పుల కుంపటి అని, దవాగ్ని అని, చేదుమందు అని తెలిసి కూడా స్వీకరించడానికి వచ్చేవారికన్నా ధైర్యస్థులు ఎవరు ఉంటారు?

WWW.MOHANPUBLICATIONS.COM

ఈ కథ కూడా మనకు మింగుడుపడని చేదుమందు గుళికే. సఫియాన్‌కు ముందు సంత్ అన్న విశేషణం (adjective) ప్రజలుంచినా అతడు సంత్ కాలేదు. ఆయనకు రబియా ఒక కొవ్వత్తి ఇవ్వడంద్వారా "నీవు అప్పుడే సంత్ అయినావనే భ్రమలో పడబోకు, ఇంకా నీలో జ్యోతి వెలగలేదు'' అన్నది. ఆయన సంత్ అయి ఉంటే అతడు రబియాను తనకేదో నేర్పమని అడుగనే అడుగడు. ప్రజలలోకి వెళ్లి వాక్చాతురితో జనసమూహాలను చేర్చి వారిచేత పాదపూజలు పొందుతూ తాను వీరందరినీ ఉద్ధరిద్దామని వచ్చిన అవతారపురుషుణ్ణి అని ప్రచారం చేస్తూ పూజ్య గురుదేవులను బాహ్యంగా అనుకరిస్తున్న తనయొక్క ఒక శిష్యుణ్ణి మందలిస్తూ "నీవు నన్ను అనుసరిస్తున్నావా, అనుకరిస్తున్నావా?'' అని అడిగారు గురుదేవులు.

ఇక అబ్దుల్ వహీద్ గొప్ప దార్శనికుడు తర్కశాస్త్రంలో ప్రవీణుడు. అందుకే రబియా అతనికి సూది ఇచ్చింది. ఒకసారి ఒక సామ్రాట్టు 'సంత్‌ఫరీద్'ను దర్శించటానికి వెళ్లాడు. (సంత్‌ఫరీద్ సంత్ కబీర్‌దాసుయొక్క సమకాలికుడు. ఎందరో సాధకులను తరింపజేసిన మహాత్ముడు). ఆయన వెళుతూ తనవెంట మేలిమి బంగారంతో కళాత్మకంగా తయారుచేయబడిన, రత్నాలు మాణిక్యాలు పొదగబడ్డ ఒక విలువైన కత్తెర తీసుకు వెళ్లాడు (సంత్ ఫరీద్ పరంపరాగతంగా వచ్చిన దర్జీవృత్తి చేసేవాడు). ఆయనకు పనికివస్తుందనే ఉద్దేశంతో ఆ సామ్రాట్ కత్తెరను ఫరీద్ చరణాలవద్ద ఉంచాడు. ఫరీద్ నవ్వుతూ "కత్తెరతో నాకేం పని, నేను ఉపయోగించేది సూది'' అన్నాడు. సామ్రాట్ ఆయనను ఆశ్చర్యంగా చూస్తూ ఏమిటి నాకు అర్థం కాలేదు అన్నాడు. అప్పుడు ఫరీద్ "నేను కత్తిరించను కలుపుతాను'' అన్నాడు. తాము చదివిన ఉపనిషత్తుల జ్ఞానం, తర్కం ఉపయోగించి ఇంకొకరి జ్ఞానాన్ని, తర్కాన్ని ఖండిద్దామని చూస్తారు పండితులు. అందుకే వహీద్‌కు రబియా సూది ఇవ్వడం ద్వారా తర్కమనే కత్తెరను ఉపయోగించడం ఇక మానివేసి ధ్యానమనే సూదితో నీ జీవితాన్ని పరమాత్మతో కలిపి కుట్టు అని చెప్పింది. పూవులో సౌందర్యాన్ని చూడగల జ్ఞానదృష్టి రావాలి గాని దాని రెక్కలు కత్తిరించి దానిని పరీక్షించి విశ్లేషించగల వైజ్ఞానిక దృష్టి కాదు. కలిపేదాన్ని యోగం అంటారు. ధరించేదాన్ని ధర్మం అంటారు. కనుక మనకు సర్వాంతర్యామి అయిన పరమాత్మతో కలవడంవల్ల మాత్రమే, అన్నింటిని మనలో లయం చేసుకొని ఆత్మస్వరూపులమై అన్నింటిని ధరించే సత్యంగా నిలబడగలగడం వల్ల మాత్రమే శాస్త్రాలలో సమన్వయం కనిపిస్తుంది కానీ తర్కంతో కత్తించడంవల్ల కాదు.

WWW.MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


హసన్‌కు తలవెంట్రుక అందించడం ద్వారా రబియా "చైతన్య సంపర్కంలో చేతనవంతముగా కనిపిస్తున్న జడపరిధిలో ఆగిపోకు; పరిధి మృత్యువు, దీనిలో ఉన్న అమృతంలో మునుగు" అని ఉపదేశించింది. వెంట్రుకలు, గోళ్లు, శరీరాన్ని అంటిపెట్టుకొని ఉన్నంతవరకు మాత్రమే పెరుగుతూ చేతనవంతంగా కనిపిస్తాయి. కానీ కత్తిరిస్తే వాటి పెరుగుదల ఆగిపోతుంది. ఈ శరీరం కూడా అంతే. ఆత్మసంపర్కంతో ఉన్నంతవరకు ఇది చేతనవంతముగానే కనిపిస్తుంది. ఇది చేతనం కనుక దీన్ని పోషించడం, సుఖపెట్టడమే పరమార్థం అనుకున్నామా, అసలు అమృతాన్ని విడిచిపెడతాము. కనుక ధ్యానం ద్వారా శరీర తాదాత్మ్యాన్ని విడవండి అంటోంది రబియా.

ఒక సూఫీ కథ ఇలా ఉంది. ఒక ఫకీరు అర్ధరాత్రి చేతి లాంతరు ఒకటి పుచ్చుకొని అరణ్యంలోని కాలిబాటలో నడిచి వెళుతున్నాడు. ఆయనవెంట ఇంకొక యాత్రికుడు కూడా బయలుదేరాడు. ఆ ఇద్దరూ దారివెంట మాట్లాడుతూ, ఆ లాంతరు వెలుతురులో దారి చూసుకుంటూ జాగ్రత్తగా అర్ధరాత్రి వరకు నడిచారు. అక్కడ నుండి వారు వెళ్లవలసిన దారులు రెండూ వేరయినాయి. ఆ ఫకీరు, ఇక శెలవు నేను వెళ్లివస్తాను అంటూ తన లాంతరుతో సహా తనదారిన తాను వెళ్లిపోయాడు. అప్పుడు కాని ఈ బాటసారికి తన వెంట వెలుతురు లేదు అన్న సంగతి అర్థం కాలేదు. మన శరీరకాంతి కూడా ఇటువంటిదే. దీనిలో ప్రాణం ఉన్నంతవరకు, అమృతం ఉన్నంతవరకు ఈ మృతం అమృతంలాగా కనిపిస్తుంది. అది వదిలిపోయిందా, ఈ శరీరం కళావిహీనమై దుర్గంధభూయిష్టమై మిగులుతుంది.

## 100. వర్ధంతి

ఒక దుష్టవ్యక్తి, నలుగురిని బాధపెట్టినవాడి ప్రాణంపోతే, చచ్చాడు దుర్మార్గుడు అంటారు. చిన్ని నా పొట్టకు శ్రీరామరక్ష, కడుపే కైలాసం, బొందే వైకుంఠం అంటూ తనకొరకే స్వార్థంతో బ్రతికినవ్యక్తి ప్రాణంపోతే, చనిపోయాడు లేదా గతించాడు అంటారు. జీవితాంతం పరులకొరకే పాటుపడుతూ సంఘసేవలో బ్రతికినవారి ప్రాణం పోతే "కీర్తిశేషులైనారంటారు". అదే ఆత్మసాక్షాత్కారం పొందిన మహాత్ముడి ప్రాణం పోతే సమాధి పొందాడంటారు. ఒకరంటే రాగం కానీ ఇతరులంటే ద్వేషంగానీ లేక అందరిలోనూ సమమైన 'ధీ' (బుద్ధి) కలవాడైనాడు కనుక ఆయనకు అది సమాధి (సమ+ధి). ఈ విధంగా ఆయన జీవన్ముక్తుడై, అంటే ఈ శరీరంలో ఉండగానే ముక్తుడై (ఇక్కడ సమాధి అన్న పదంలో విదేహముక్తిని వివరించారు), రాగద్వేష సంస్కారరహితుడై శరీరం

విడిచాడు కనుక మళ్లీ తిరిగిరాడని, మరుజన్మ లేదని వివరిస్తారు. ఈ లోకంలో చాలామంది బ్రతికినా, కొందరే చిరస్మరణీయులు, ప్రాతఃస్మరణీయులు అవుతారు. వారు సమాధిపొందిన రోజును మనం వర్ధంతిగా పిలిచి, ఆ మహాత్ముడికి పూజలు చేస్తాం. విచిత్రంగా లేదు ఇది? ఆయన శరీరం విడిచి మనకు కనిపించకుండా వెళ్లినరోజు వర్ధంతి ఎలా అయింది? ఇది ఒక ఆశ్చర్యకరమైన లోకరీతి. మహాత్ముడు గతించాకే ఎక్కువగా ఆయన కీర్తి వ్యక్తమవుతుంది, నలుదిశల వ్యాపిస్తుంది. అవతార పురుషుల జన్మతిథికి పండుగ జరుపుకుంటారు. శ్రీరామనవమి, శ్రీకృష్ణజన్మాష్టమి మొదలైనవి ఈ కోవకు చెందినవే. కానీ మహాత్ముల సమాధిదినాన్ని స్మరిస్తారు. దానికి కారణం ఏమిటంటే ఈ భూమిపై జన్మించినప్పుడు వారు కూడా మనలాగే సామాన్యులు. ఈ జీవితంలో నిరంతర సాధన చేసి, వారు మహాత్ములైనారు. వారు ఎక్కడ పుట్టారో, ఎలా పెరిగారో కూడా తెలియకపోవచ్చు. కానీ వారు గతించినప్పుడు మహాత్ములుగా అందరికీ తెలుసు.

ఈ కోవకు చెందినవారిలో శ్రేష్ఠులు స్వామి తపోవన్ మహరాజ్. ఈ సృష్టిలో ఏ మొక్కగానీ, ప్రాణిగానీ లేక ప్రకృతిలోని ఏ చిన్న భాగమైనా అందంగా కనిపిస్తే, వెంటనే మనకు దానిని సృష్టించినవాడు గుర్తుకువస్తాడు. "ఈ రచనే ఇంత అందంగా ఉంది కదా మరి ఆ చిత్రకారుడు ఇంకెంత అందగాడో!" అనుకోమూ! పూజ్య గురుదేవులు స్వామి చిన్మయానందను చూడగానే, ఆయన యొక్క ఆధ్యాత్మ శరీరాన్ని మలిచిన శిల్పి మీకు గుర్తుకురాడూ? పూజ్య గురుదేవులలో కనిపించే ఆధ్యాత్మిక శక్తిలో ప్రతి అణువూ స్వామి తపోవనం యొక్క విభూతే.

శ్రీ తపోవనస్వామివారు మార్గశిర శుద్ధ ఏకాదశిన 1886లో 'కజోల్‌మున్నన్' అనే గ్రామం (కేరళ)లో అవతరించారు. శ్రీ స్వామి జనార్దనగిరి (కైలాస ఆశ్రమం-ఋషీకేష్) నుండి సన్యాసదీక్షను దాదాపు తన నలభై ఏండ్ల వయస్సులో స్వీకరించారు. ఆ తరువాత వారు సమాధిస్తులయ్యేవరకూ హిమాలయాలలో గంగాతీరాననే (గంగోత్రి, ఉత్తరకాశీ, ఋషీకేష్) కాలం గడిపారు. ఎంతోమంది జిజ్ఞాసులకు మార్గదర్శకులై, నిరంతర తత్త్వచింతనలో గడిపిన స్వామివారు, జనవరి 8, 1957లో అంటే దాదాపు 70 సంవత్సరాల వయస్సులో సమాధిని పొందారు.

శ్రీ తపోవనస్వామీజీ తన ఆచరణ ద్వారా మనకు అందించిన సందేశం ఒకటే.

మనస్సు, వచస్సు, కర్మ ఒక్కటిగా కలవారు మహాత్ములు. మనస్సొక విధంగా, వాక్కు మరోవిధంగా, కర్మ వేరొక విధంగా కలవారు దురాత్ములు.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్ర గ్రంథములకు
మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం రాజమండ్రి.


త్రికరణశుద్ధి గల ఆచరణ అంటే ఇదే. మనస్సులో ఒక ఆలోచనైతే, చెప్పేది ఒకటి, చేసేది ఇంకొకటిగా ఉండకూడదు. ఈ త్రికరణ శుద్ధి ఉన్నవాడు ఎక్కడ ఉన్నా మహాత్ముడౌతాడనడంలో సందేహం లేదు.

## 101. సృష్టి - నాటకం

బాగుందయ్యా నాటకం. నాలో కూర్చుని పలుకుతావా! వారిలో కూర్చుని వింటావా మళ్ళీ నువ్వే. అద్భుతంగా ఉంది అంటావా! ఏమిటీ దాగుడుమూతలు? ఎందుకీ చిలిపితనం?

ఝెన్ ఫకీరు 'బోకోజు'కు ఆత్మసాక్షాత్కారమైందట. ప్రజలు ఆయన్ను అడిగారు ...

"ఆత్మసాక్షాత్కారం అయిన వెంటనే మీరు ఏం చేశారు?" ఆయనన్నాడూ "ఓ కప్పు టీ తాగాను". వారు ఆశ్చర్యంతో "ఏమిటీ! ఆత్మ సాక్షాత్కారం.... తరువాత టీ తాగారా?" అన్నారు. ఆ మహాత్ముడు నవ్వుతూ "అవును మరి ఇన్నిరోజులు వెతికిందీ వాడే, దొరికినవాడూ వాడే అని తెలిశాక, చాల్లే ఈ చొప్పదంటు వ్యవహారం, ఒక కప్పు టీ అన్నా తాగుదాం అనిపించింది" అన్నారు.

ఒక స్కూల్లో ఉపాధ్యాయుడు పిల్లలకు "ఏనుగులు ఎక్కడ దొరుకుతాయో చెప్పండిరా పిల్లలు" అన్నాడు. "ఏనుగులు చాలా పెద్దవి సార్ అవి ఎక్కడా తప్పిపోవు కనుక దొరికే ప్రసక్తే లేదు" అన్నారు.

పరమాత్మను వెతుకుతూ వచ్చాం, ఎక్కడ లభిస్తాడు? అని అడుగుతారు కొందరు. మీరు ఎక్కడ పోగొట్టుకున్నారు ఆయన్ను?

"నాయనా తాళంచెవి పోయింది". వారు కూడా ఆవిడకు సహాయంగా వెతకడం మొదలుపెట్టారు. ఒక గంట తరువాత "అమ్మా నువ్వు సరిగ్గా ఎక్కడ పోగొట్టుకున్నావో ఆ స్థలం చూపుతే వెతకడం సులభం అవుతుంది. వీధిదీపం వెలుతురు పడుతున్న స్థలమేమో చాలా విశాలం, ఇక్కడ వెతకడం కష్టం". ఆవిడన్నది, నాయనా ఆ తాళంచెవి ఇంట్లో పోయిందిరా ఇక్కడ కాదు. ఆ వ్యక్తులకు నవ్వు, కోపం రెండూ కలిగాయి. వారన్నారు - ఇంట్లో పడిపోతే ఇక్కడెందుకు వెతుకుతున్నావు? ముసలమ్మ మీరెంత పిచ్చివాళ్ళు అన్నట్లు జాలిగా వారిని చూస్తూ "పిచ్చినాన్నలారా! ఇంట్లో దీపం లేదర్రా అందుకే ఇక్కడ వెతుకుతున్నా" అన్నది.

మనకు పరమాత్మ కనిపించకుండా పోయింది లోపల కానీ మనం లోపల వెతకడం లేదు. ఎందుకంటే అక్కడంతా చీకటి కనుక. బయట వెలుతురున్నదని అక్కడ వెతికితే మాత్రం ఆయన ఎక్కడ కనిపిస్తాడు?

WWW.MOHANPUBLICATIONS.COM

"వహీ రహతాహుఁ మై అబ్‌తక్ జహాఁ ఢూంఢా నహీ తూనే" మనం ఇంతవరకు ఆయనకొరకు వెతకంది మనలోనే. ఆయన అక్కడే ఉన్నాడు. లోపలికి వెళ్లి వెతుకుదామనుకుంటే అహంకారం ద్వారాని అడ్డంగా నిలిచివున్నది. కనుక అహం చస్తేగానీ ఆయన కనిపించడు. అహంకారం నశిస్తే ఇక మనం మిగలము, మిగిలేది ఆయనే. ఇక వెతికేదెవడు?

"ఉన్‌సే మిలకర్ మై ఉన్హీ మే ఖోగయా
జిందగీ మైనే హాసిల్ కీ హై మర్ జానే కే బాద్"

"ఆయన దర్శనం పొందిన నేను ఆయనలోనే కరిగిపోయాను. నా అహంకారం మరణించిన తరువాతే నాకు జీవనం లభించింది".

జపాన్‌లో "హోతేఈ" అనే ఫకీరు ఉండేవాడు. ఆత్మసాక్షాత్కారం తరువాత ఆయన తన నవ్వుకు ఆనకట్ట వేయడం అసాధ్యమని గ్రహించాడు. ప్రజలు ఆయన్ను ఎక్కడన్నా మందిరంలో కూర్చోబెట్టి ఏమైనా చెప్పమనేవారు. అతడు లేచి నిలబడి నవ్వుతాడు. నవ్వుతూనే "ఏం చెప్పాలి? వాడి గురించి చెప్పమంటున్నదీ వాడే, చెప్పలేక నవ్వుతున్నదీ వాడే, వెతుకున్నదీ వాడే, చివరకు లభిస్తున్నదీ వాడే. ఇక నేను ఎవరితో చెప్పాలి? ఏం చెప్పాలి? అన్నాడు.

వెతికేవాడు తాను జిజ్ఞాసువునన్న అహంకారంలో ఉంటాడు, తాను ముముక్షువుననే భావంలో ఉంటాడు. ఆ అహంకారమే వాడికి అడ్డు. అది తొలగిపోతే తాను అల కాదని సముద్రమేనని తెలుసుకుంటాడు. భక్తి పరమాత్మను వెతికే కళకాదు, తన అస్థిత్వాన్ని కోల్పోయే కళ. అది మృత్యుకళ. సర్వవ్యాపి కావడం కొరకు క్షుద్రుడిగా మరణించే కళ. ఒకసారి వాణ్ణి మన హృదయాలలో చూడగలిగామా ఇక అంతటా వాడే కనిపిస్తాడు. ప్రతి ఆకులోనూ, ప్రతి పిల్లగాలిలోనూ, ప్రతి పువ్వులోనూ, రెమ్మలోనూ ....

పరమాత్మను పొందటానికి మనకుమనమే అడ్డు. "Get out of your own way" నీ మార్గంలోనుండి నువ్వే అడ్డుతొలగు. దేవుడు లేడు, ఉన్నది దైవత్వమే. ప్రగతి (Evolution) లో వ్యక్తి తన నిమ్నత్వాన్ని విడిచినప్పుడు, నీచత్వాన్ని వదిలిచనప్పుడే, రాక్షసత్వం, మనుష్యత్వం వదిలినప్పుడే దైవత్వాన్ని గ్రహించేది. కనుక ఈ దైవత్వం మనిషియొక్క ఉన్నతస్థితే కాని, అతడినుండి వేరైంది కాదు.

ఆ అనుభూతి కలిగినవాడు స్తబ్ధుడౌతాడు. "హమ్ ఉనే దేఖాకియే జబ్‌తక్ హమే గఫ్‌లత్ రహే" ఎప్పటివరకైతే మనం స్తబ్ధస్థితి (మూర్ఛాస్థితి)లో ఉంటామో అప్పటివరకు ఆయన కనిపించడు.

WWW.MOHANPUBLICATIONS.COM

"పడ్‌గయీ ఆంఖోంపే పర్‌దా హోష్ ఆజానే కే బాద్"

మెలకువ రాగానే కండ్లపై తెర పడిపోయింది. పరమాత్మ స్థానంలో కుళ్ళు ప్రపంచం కనిపించడం మొదలెట్టింది.

దృశ్యాన్ని చూచిన కండ్లు మాట్లాడలేవు. మాట్లాడగల నాలుక చూడలేదు.

"హై ఐసీ హీ బాత్ జో చుప్ హూఁ
వర్నా క్యా బాత్ కర్‌నీ నహీఁ ఆతీ"

మాట్లాడటం చాతకాక కాదు. ఆ అనుభూతి అసలు మాటలకు అందేది కాదు. అందుకే అవాక్కై నిలిచిపోయాను.

మళ్లీ ఎప్పటిలాగా ఈ ప్రపంచ నాటకం మొదలయింది.

WWW.MOHNAPUBLICATIONS.COM